# తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల

గుంటూరు, ఆంధ్రప్రదేశ్.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies
Vol. 17 - Issue. 02 - Spl. Edition -
February 2020 - ISSN No. : 2456-4702

# సాహిత్యం - సమాజ హితం



## జాతీయ సదస్సు

తేది : 19 ఫిబ్రవరి 2020

నిర్వహణ :

తెలుగు, హిందీ, సంస్కృత విభాగములు

టి.జె.పి.యస్. కళాశాల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్.




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

**Journal of Literary, Culture & Language Study**

(సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 17 - Issue No. 3 - Spl. Edition - February 2020 - ISSN No. : 2456-4702**



**EDITORIAL BOARD**

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies
Universityof Heidelberg, Germany.

**ASSOCIATE EDITORS**

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Asst. Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Dr. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr.D.ESWARA RAO,** M.A.,
Associate Professor, Dept.of English,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr.P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr.K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, CIIL, Mysore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**COVER PAGE & PAGE SETTING**

**TENALI PRAKASH**, G.L.S. ENTERPRISES, Guntur. 9494 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar,
Guntur - 522 002. Ph. 9703301698.

# టి.జె.పి.యస్. కాలేజ్

గుంటూరు. ఆంధ్రప్రదేశ్.

# జాతీయ సదస్సు

నిర్వహణ :

తెలుగు విభాగం
టి.జె.పి.యస్. కాలేజ్
గుంటూరు. ఆంధ్రప్రదేశ్.

# సాహిత్యం - సమాజ హితం

# జాతీయ సదస్సు


**భావవీణ** ప్రత్యేక సంచిక

**ISSN No. : 2456-4702**

**RNI No. APTEL/2003/12253**

**UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35**

| | | |
|---|---|---|
| ప్రథమ ముద్రణ | : | **ఫిబ్రవరి 2020** |
| ప్రతులు | : | **500** |
| కాపీలకు | : | **ప్రిన్సిపాల్, టి.జె.పి.యస్. కళాశాల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్.** |
| | : | **డా॥. , శాఖాధిపతి, తెలుగు విభాగం, కె.వి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు – సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **హోలీ హౌస్ అపార్ట్‌మెంట్స్<br>పోస్టల్ కాలనీ, 4వ లైను,<br>గుంటూరు – 522 002.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్<br>జి.యల్.ఎస్. గ్రాఫిక్స్,<br>లేమల్లె, అమరావతి మండలం, గుంటూరు జిల్లా.**<br>సెల్ : 9494 660 509. |

# సాహిత్యం - సమాజ హితం
## జాతీయ సదస్సు - ప్రత్యేక సంచిక

*Chief Patrons :*

**శ్రీ పోలిశెట్టి శ్రీహరిప్రసాదరావు గారు,** కళాశాల అధ్యక్షులు.

**శ్రీ తెల్లాకుల శ్రీనివాసబాబు గారు,** కళాశాల కార్యదర్శి.

సదస్సు కన్వీనర్ :

**డా॥ వై.వి. శివప్రసాదరావు,** కళాశాల ప్రిన్సిపాల్.

నిర్వహణ కమిటీ :

**శ్రీ సిహెచ్. శ్రీమన్నారాయణ,** వైస్ ప్రిన్సిపాల్.

**డా॥. వి. వి. రవీంద్ర,** నాక్ కోఆర్డినేటర్.

**శ్రీ జె.వి. సుధీర్ కుమార్,** తెలుగు విభాగాధిపతి.

**శ్రీ పి. బలరామ్,** తెలుగు అధ్యాపకులు.

**శ్రీ సుభాష్ చౌహాన్,** హిందీ విభాగాధిపతి.

**డా॥. పి. దేవేంద్ర గుప్త,** సంస్కృత విభాగాధిపతి.

**డా॥. ఎ. అంజనీకుమార్,** సంస్కృత అధ్యాపకులు.

**శ్రీమతి ఆర్. జయశైలజ,** సంస్కృత అధ్యాపకులు.

# ముందుమాట

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. ప్రాచీన సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం | - డా॥. చెన్నమనేని పద్మ | 9 |
| 2. సాహిత్యం - సమ సమాజం | - ధీరావత్ లక్ష్మణ్ | 14 |
| 3. నదీ సాహిత్యం - పర్యావరణ పరిరక్షణ - ఒక పరిశీలన | - డా॥. ఏ. నాగజ్యోతి | 17 |
| 4. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు వేమన | - డా॥. ఏ.వెంకటప్రసాదు | 22 |
| 5. తిలక్ కథా సాహిత్యం - కుటుంబ జీవనం | - డా॥. నాగరాజు అసిలేటి | 25 |
| 6. ఎ.విద్యాసాగర్ భద్రాచలం మన్నెం కతలు - వస్తు వివేచన | - డా॥. పి. భగ్గు నాయక్ | 29 |
| 7. 'రేపూరు అనంత పద్మనాభరావు' కథా సాహిత్యం - స్త్రీ ప్రాముఖ్యత | - బోయపల్లి చిట్టెమ్మ | 36 |
| 8. బసివిని జీవితాల వాస్తవిక చిత్రణ - ముద్ర నవల | - డా॥. చెన్నమనేని పద్మ | 38 |
| 9. నన్నయ ఆంధ్ర మహాభారతం - వ్యక్తిత్వ వికాసం | - డా॥. ఈతకోట ఈశ్వరరావు | 41 |
| 10. నాటి జీవన విలువలే నేటి 'జీవన సమరానికి' దిక్సూచి | - డా॥. జి. వెంకట రమణ | 43 |
| 11. తెలుగు సాహిత్యం - సామాజిక దిక్సూచి | - శ్రీమతి జొన్నలగడ్డ శ్యామలాదేవి | 51 |
| 12. బెళ్ళూరి శ్రీనివాసమూర్తి - వివేకానందము - కావ్య వైశిష్ట్యం | - డా॥. కందిరాజు వేణుగోపాలరాజు | 54 |
| 13. నిగమశర్మోపాఖ్యానము- లోకజ్ఞత | - డా॥. పి. వి. లక్ష్మణరావు | 59 |
| 14. భారతం - సమాజ హిత మానవ ధర్మాలు | - డా॥. నల్లపనేని విజయలక్ష్మి | 65 |
| 15. ప్రాచీన సాహిత్యం చదవాలా? ఎందుకు? | - డా॥. పి.ఎ. సత్యనారాయణ | 70 |
| 16. సాహిత్యం - స్త్రీ ప్రాముఖ్యం | - డా॥. తాళ్ళపల్లి యాకమ్మ | 73 |
| 17. శతకములు - సమాజహితములు | - డా॥. వాసిరెడ్డి భవాని | 77 |
| 18. సాహిత్యం - స్త్రీ ప్రాముఖ్యత | - డా॥. వి. విజయ్ కుమార్ | 82 |
| 19. సాహిత్యం - సమ సమాజం - కాళోజి కవిత్వం | - డా॥. యమ్. విజయశ్రీ | 86 |
| 20. "మళ్ళీ మూలాల్లోకి..." లాక్కెళ్లిన జిగీషా కవిత్వం.... | - రామారావు గంజికుంట్ల | 88 |
| 21. ఆంధ్ర మహాభారతంలో స్త్రీ పాత్రల వైశిష్ట్యం | - శ్రావణి కత్తి | 92 |
| 22. మౌఖిక జానపద సాహిత్యం - పంబ ఆచారం | - డా॥. బూసి వెంకటస్వామి & కొమ్మాలపాటి శ్రీనివాసరావు | 95 |
| 23. దొర్నాదుల సుబ్బమ్మ రచనలు - మహిళాభ్యుదయం | - కొండయ్య కోసూరు | 98 |
| 24. సాహిత్యం కుటుంబ జీవనం | - లంకా అలేఖ్య | 102 |
| 25. సాహిత్యం - సమాజహితం | - యమ్. అనురాధ | 104 |

| | | | |
|---|---|---|---|
| 26. | రామాయణం మహాభారతంలోని అగస్త్యుని పూర్వగాథ | - యం. సుధ | 107 |
| 27. | కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ "ఊబి నాటకం - సమాజహితం" | మంచాల ప్రేమగీత | 109 |
| 28. | పరుచూరి వెంకటేశ్వరరావుగారి నాటకాలలో సామాజిక కాంక్ష | - బి. మేరికుమారి | 112 |
| 29. | స్త్రీవాద కవిత్వం - మహిళా సాధికారిత | - మామిడి మౌనిక | 114 |
| 30. | కలసి ఉంటే కలదు సుఖం | - సునీత నల్లమోతు | 118 |
| 31. | సంఘ సంస్కరణోద్యమ భావాలు | - ఉషారాణి పిల్లి | 124 |
| 32. | అంశం - సాహిత్యం వ్యక్తిత్వ వికాసం | - పోలపల్లి శ్రీకాంత్ మేరు | 127 |
| 33. | సాహిత్యం - స్త్రీ ప్రాముఖ్యం | - పొన్నాల ఉపేందర్ | 131 |
| 34. | "సమకాలీన కథా సాహిత్యంలో తపించే తల్లుల ఆత్మఘోష" | - పోతురాజు దుర్గాదేవి | 136 |
| 35. | కసిరెడ్డి సాహిత్యం - సామాజిక హితం | - నక్కల ప్రభాకర్ | 139 |
| 36. | మహాకవి గురజాడ - అభ్యుదయానికి అడుగుజాడ | - సాలి రాజా | 142 |
| 37. | భాష పరిణామం | - శిఖా స్వాతి | 145 |
| 38. | జానపద కళలు | - గుర్జకుంట స్వరాజ్ | 147 |
| 39. | సినీ గీతాలలో సామాజిక స్పృహ | - శ్వేత | 149 |
| 40. | పర్యావరణ పరిరక్షణ - మన కర్తవ్యం | - తాటిపర్తి వెంకటేశ్వర్లు | 154 |
| 41. | సాహిత్యం - వ్యక్తిత్వవికాసం | - వాడ్రేవు నాగమణి | 156 |
| 42. | సాహిత్యం - ధర్మపరిరక్షణ | - వనదుర్గ రోహిణి | 160 |
| 43. | "రేలపూలు" కథ - గిరిజనుల జీవన చిత్రణ | - డా॥. జి. వెంకట లాల్ | 165 |
| 44. | సాహిత్యం - సమాజ హితం | - ఆలూరు నటరాజకుమారి | 169 |
| 45. | మహాభారతము - మార్గదర్శనము | - డా॥. పఠాన్ ఖాసింఖాన్ | 174 |
| 46. | ప్రపంచీకరణ నేపథ్యంలో తెలుగు భాష | - డా॥. వెంకటరామయ్య గంపా | 178 |
| 47. | హరికథా సాహిత్యం - సామాజిక ధృక్కోణం | - చల్లా నరేందర్ | 182 |
| 48. | మను చరిత్ర - ప్రవరుని కుటుంబ జీవన చిత్రణం | - ఎం. వాహిని | 185 |
| 49. | సాహిత్యంలో వ్యక్తిత్వ వికాసం | - కవాడపు లలిత | 188 |
| 50. | साहित्यम् समाजहितम् | - गुदिमेल रडाचार्य | 194 |
| 51. | रघुवंश काव्ये सुपरिपालसा व्यवस्था | - डा. चुक्का प्रवीण | 197 |

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# ప్రాచీన సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం

- డా॥. చెన్నమనేని పద్మ, అసోసియేట్ ప్రొఫెసర్, సరోజినీ నాయుడు వనితా మహావిద్యాలయం, హైదరాబాద్.

భారతీయ సాహిత్యం వ్యక్తిత్వ వికాస సాగరం. వ్యక్తిత్వ నిర్మాణం నిరంతరం, అవిశ్రాంతంగా సాగే ఒక తపస్సు. వ్యక్తిత్వ నిర్మాణం అనంతంగా ప్రవహిస్తూ ఉపనదులు తనలో మిళితం చేసుకుంటూ సాగిపోయే ఒక మహానది ప్రయాణం.

ఈ తపస్సును, ఈ మహానది ప్రయాణానికి అర్థం చేసుకున్న భారతీయ మనస్తత్వ శాస్త్రవేత్తలు ఋషుల రూపంలో వ్యక్తిత్వవికాసానికి అమోఘమైన ఔషధాల్లాంటి సూత్రాలను అందించారు.

భారతీయ సాహిత్యం - వేదాలు,ఉపనిషత్తులు, పురాణాలు, భగవద్గీత, రామాయణం, మహాభారతం, వేమన, సుమతి, భాస్కర శతకాలు, ఇంకా అపారమైన ప్రాచీన సాహిత్యం వ్యక్తిత్వ వికాస సాగరం, ఆ సాగరంలో శోధిస్తే అద్భుతమైన వ్యక్తిత్వ వికాసమణులు కనిపిస్తాయి.

బాల్యంలోనే తల్లులు పిల్లలకు నీతి శతకాలు నేర్పించేవారు. దాంతో అనేక జీవితసత్యాలు పిల్లలకు ఈ పోటీప్రపంచంలో అడుగుపెట్టక ముందే తెలిసిపోయేవి. మానవ మనస్తత్వం, సామాజిక మనస్తత్వాల పట్ల అవగాహన కలిగించేది. వీటికి తోడుగా వారు వినే పురాణకథలు, జానపద కథలు వారి ఊహాశక్తిని పెంచి వారికి ఉత్తమాదర్శాలను అందించేవి. సత్యహరిశ్చంద్ర కథ ఇచ్చిన స్ఫూర్తి మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీని మహాత్మాగాంధీగా మార్చటం మనకందరికీ తెలుసు.

మారద వెంకయ్య రచించిన భాస్కరశతకంలో

**చేసిన దుష్ట చేష్టనది చెప్పక నేర్పున గప్పిపుచ్చితా**
**మూసిన యంతటన్ బయలు ముట్టక యుండదదెట్లు? రాగిపై**
**బూసిన బంగరున్ జెదరిపోవగడంగిన నాడు నాటికిన్**
**దాసిన రాగి గానబడదా జనులెల్ల రెఱంగ భాస్కరా ?**

రాగిమీద బంగారు పూత పూసి దాన్ని మొత్తం బంగారం అని చెలామణి చేస్తే, పై పూత తొలగిపోగానే అసలు బండారం బయటపడుతుంది. కాబట్టి నీచుడు ఒక దుర్మార్గం చేసి చెప్పకుండా దాచినా, కొన్నాళ్లకది ప్రజలకు తెలుస్తుంది అన్నది పద్య తాత్పర్యం.

మనకున్న సామెత "నిజం నిలకడ మీద తెలుస్తుందన్న దాన్ని ఈ పద్యం వివరిస్తోంది. అంటే మోసం చేసిఎప్పటికి మోసపుచ్చలేమని, నిజం నిలకడ మీద తెలుస్తుందని. కాబట్టి, మోసం చేసి ఏమి లాభం? మోసం చేసి సాధించే దేమిటి? అని

భారతీయ ధర్మవేత్తలు గమ్యంతో పాటు ప్రతి వ్యక్తి జీవితంలో ప్రతిక్షణం అనుసరించవలసిన విధులను, కర్తవ్యాలను క్షుణ్ణంగా, విపులంగా వివరించారు. సంఘర్షణలనుండి బయటపడేందుకు మార్గాలు శోధించారు. అందుకే భారతీయ ధర్మం ఒక జీవనవిధానం. మాతృగర్భంలో నుండి తుదిశ్వాస విడిచి పంచభూతాలలో విలీనమయ్యే వరకు వ్యక్తి జీవితంలో ప్రతిక్షణాన్నీ పరిగణనలోకి తీసుకుంటుంది భారతీయ ధర్మం. అణువణువూ తానే అయి వ్యక్తి తన లక్ష్యం వైపు ప్రయాణించేట్టు జాగ్రత్త పడుతుంది భారతీయధర్మం.

వ్యక్తి పరిపూర్ణ మానవుడుగా ఎదగడానికి వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించడానికి భారతీయధర్మం తోడ్పడుతుంది.

భగవద్గీతలో..

**యదా యద్ద హాయ్ ధర్మస్య గ్లానిర్భవతి భారత**
**అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం**

అంటే, భగవంతుని కన్నా ధర్మం గొప్పది. భారతీయ ధర్మంలో వ్యక్తిత్వ వికాసానికి, ధర్మపాలన రాజమార్గం అని స్పష్టమౌతుంది. ధర్మపాలన వ్యక్తిత్వ వికాసానికి

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

పర్యాయపదం అని తెలుతుంది. అందుకే పురుషులలో నేను ఉత్తముడిని అని శ్రీకృష్ణుడు ప్రకటిస్తే తన ద్వారా ఆ భావనను ప్రదర్శించాడు పురుషోత్తముడు శ్రీరామ చంద్రుడు. అందుకే, భారతీయ ధర్మానికి శ్రీకృష్ణుడు మార్గదర్శి. శ్రీరాముడు ఆదర్శం. ఇదే భారతీయ ధర్మంలో వ్యక్తిత్వవికాస స్వరూపం.

నిత్య జీవిక కర్మలను పాటిస్తూ కూడా ఎటువంటి వికారాలకూ లోను కాకుండా నిర్మలంగా తన జీవికను కొనసాగించే శక్తి భారతీయ జీవన విధానం అందిస్తుంది. ప్రతి ఉపనిషత్తుకూ ముందు శాంతి పాఠం ఉంటుంది.

**సహనావవతు సహనౌభునక్తు**
**సహవీర్యం కరవావహై**
**తేజస్వినావధీతమస్తు మావిద్విషావహై**
**ఓం శాంతిః శాంతిః శాంతిః**

అందుకే బాల్యం నుంచీ మనం శుభాన్నే వినాలి, శుభాన్నే చూడాలి. దేవతల స్తోత్రం గానం చేసేందుకు మనం పూర్తి ఆరోగ్యం, బలాలతో నియమిత ఆయుః కాలం గడపాలి అని వారికి మంచి వినాలి మంచి ఆలో చనలు చేయాలి. నిండా నూరేళ్లు బ్రతకాలి అని నేర్పు తున్నాం. చిన్నప్పటినుంచి కలిసి జీవించాలి, కలిసి భుజిం చాలి, కలిసి జ్ఞానం సంపాదించాలి అని నేర్పిస్తుంటాం. ఇది బాల్యంలోనే వేసే బలమైన వ్యక్తిత్వ వికాసపు తొలి అడుగు. బలమైన పునాది.

వ్యక్తిత్వవికాస విధానంలో వ్యక్తిలో ఉద్విగ్నత కలిగే అవకాశాన్ని బాల్యం నుంచీ తొలగించే ప్రయత్నాలు జరుగుతాయి.

మొక్కస్థాయిలోనే వంచడం అనేది శిశువుకు ఊహలు తెలిసే స్థాయి నుంచి మంచి నేర్పటం, మంచి చెడులను గుర్తించే విచక్షణ నేర్పటం, దీనికి తథాస్తు దేవతలు, శాంతి పాఠాలు ఒక దిశను ఇస్తాయి. పెద్దలను, సాటివారిని గౌరవించటం బాల్యం నుంచే నేర్పించే అంశాలు.

బాల్యంలో ఒక ఆలోచన బీజం వ్యక్తిలో నాటడం జరుగుతుంది. అనేక కారణాలవల్ల ఆ బీజం నిద్రాణ స్థితిలో ఉండిపోతుంది కానీ కొన్నాళ్ళకు హఠాత్తుగా తనకు తెలియకుండానే వ్యక్తిలో ఆ బీజం ఎదుగుతుంది. అదే వృక్షమౌతుంది. అతడి జీవనగమ్యాన్ని నిర్దేశిస్తుంది.

దీనికి ఉదా : గురూజీ గోల్వాల్కర్ జీవితం. బాల్యం లోనే ఆధ్యాత్మిక భవనాలు, వాటితోపాటు కర్తవ్య పరా యణత, వ్యక్తిగా ఎదుగుతూ సన్యసించాలనుకొని కాని పసితనంలోనే నాటిన కర్తవ్య పరాయణత, గురువు వాక్పరిపాలన వంటి బీజాలు వృక్షాలై సమాజ నిర్మాణానికి ఆయన జీవితాన్ని అంకితం చేసేందుకు తోడ్పడ్డాయి.

ప్రతి విషయాన్నీ ప్రశ్నించాలి, పరీక్షించాలి, నిగ్గు తేల్చు కోవాలి అంటుంది భారతీయ ధర్మం. కాని పెద్దలను గౌర వించటం, సృష్టికర్తపై అచంచల విశ్వాసం, వేదాన్ని విశ్వ సించటం అన్న విషయంలో ఎలాంటి రాజీలేదు. అంటే, దైవంపై వ్యక్తి విశ్వాసం ఆత్మ విశ్వాసాన్నిస్తుంది. ఆత్మ విశ్వాసం వ్యక్తిత్వ వికాసానికి ఆవశ్యకం.

బాల్యంలోనే ఒక సరైన ఆదర్శం ఏర్పడటం వ్యక్తిత్వ వికాసమార్గంలో అత్యంత ప్రాధాన్యం వహిస్తుంది. ఆదర్శం వ్యక్తి ఎదుగుదలలో అత్యంత కీలకమైనది.

నరేంద్రకు బాల్యం నుంచీ తల్లిదండ్రులు ఇచ్చిన సంస్కారం అతడిలో అన్వేషణాసక్తి రగిల్చింది. కానీ, రామకృష్ణ పరమహంస పరిచయంతో నరేంద్ర వివేకా నంద అయ్యారు.

అరబిందో ఆదర్శం మాతృదేశం దాస్యశృంఖలాలను ఛేదించటం, అందుకోసం విప్లవకారుడయ్యాడు. కానీ భారతీయధర్మం ఆయన జీవితాదర్శానికి మార్గదర్శనం చేసింది. అందుకే మహర్షి అయ్యాడు.

ఇక పురాణాలలో పరిశీలిస్తే కనబడేది సావిత్రి కథ. తాను నమ్మిన సంప్రదాయాల కోసం, సంస్కారాల కోసం యముడితో సైతం పోరాటానికి సిద్ధమైంది. పట్టుదలకు, ఆత్మవిశ్వాసానికి ఆదర్శంగా నిలిచింది.

కృష్ణభక్తిలో సర్వస్వాన్ని త్యజించింది మీరాబాయి. భగవదారాధనను పిచ్చితనంగా భావించినవారు చేసిన దూషణలన్నీ ఆమె చిరునవ్వుతో స్వీకరించింది. సృష్టికర్తపై ప్రేమకోసం విషాన్ని అమృతతుల్యంగా భావించి సేవించింది. మన సాహిత్యం సర్వం పిల్లవాడికి ఊహ తెలియక ముందునుంచే లాలిపాటలు పాడటంఆనవాయితీ. అదీ ''జో అచ్యుతానంద జోజో ముకుందా'' అంటూ పిల్లవాడిని నిద్రపుచ్చుతాం. ఆ పాటలవల్ల ఉత్తమ సంగీత జ్ఞానంతో పాటు పిల్లవాడిని భగవంతుని పేర్లతో పిలవటం వల్ల పిల్లవానికి తానెంత ఉన్నతుడో, ఎంత అపురూపమో అర్థమవుతుంది.

బాల్యంలో కృష్ణుడి అల్లరి చేష్టలు పిల్లవాడి ఊహా ప్రపంచానికి రెక్కలనిస్తాయి. తను సాహస కార్యాలు చేయాలనే ఆలోచన కలుగుతుంది. ధృవునికథ, అష్టావక్రుని కథ, సత్య హరిశ్చంద్రుడు, హనుమంతుడు వీరి సాహసాలు పిల్లలను ఆకర్షిస్తాయి.

కేవలం కథలు చెప్పడం ద్వారా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి బీజాలు వేసే వ్యవస్థ మనది. సాయంత్రం కాగానే పిల్లలను పోగేసి కథలు చెప్పేవారు. పురాణ కథలతో పాటు జానపద కథలూ వినిపించేవారు. చారిత్రక గాథలు చెప్పేవారు.

నెమ్మదిగా ఈ కథలు దేశభక్తుల కథలుగా రూపాంతరం చెందేవి. రాణాప్రతాప్ త్యాగం, శివాజీ సాహసం, భగత్ సింగ్ బలిదానం, ఝాన్సీ లక్ష్మి వీరత్వం. ఇలా ఆరంభం నుంచి పిల్లలముందు ఉత్తమాలోచనలు, ఉత్తమ ఆదర్శాలు నిలపటం జరిగేది.

పిల్లలు పాఠశాలకు వెళ్ళి కొత్త విషయాలు నేర్చుకొనే సరికి విచక్షణతో నిర్ణయాలు తీసుకొనే విజ్ఞానం వీరికి అందేది.

ఇక ప్రపంచ రీతిని, మానవ సమాజ మనస్తత్వాన్ని శతకాలు వివరించేవి. పంచతంత్ర కథలు మానవ మనస్తత్వాన్ని సులువుగా బోధించేవి.

ప్రాచీన సాహిత్యం ఉత్తముల జీవితాలను మాత్రమే ప్రతిబింబించేది. ఉత్తమ ప్రవర్తనను ఆదర్శంగా నిలిపేది. కథానాయకుడనగానే అందరిలోకి ఉత్తముడు అన్న భావన కలిగేది. శాంతి, నియమం, గౌరవం, విచక్షణ కథానాయకుడికి తప్పనిసరి లక్షణాలుగా ఉండేవి.

**ఎఱుకగలవారి చరితలు**
**గఱచుచు సజ్జనుల గోష్ఠి గదలక ధర్మం**
**బెఱుఁగుచు నెరిగిన దానిని**
**మఱువ కనుష్ఠించునది సమంజసం బుద్ధీ**

జ్ఞానుల జీవిత చరిత్రలు తెలుసుకోవటం, మంచివారి మాటలు వినటం, చర్చలలో పాల్గొనటం, తెలుసుకున్న దాన్ని నేర్చుకున్న దాన్ని తప్పనిసరిగా పాటించటం ఉత్తమ వ్యక్తిత్వ సాధనకు రాజమార్గం అన్న సత్యాన్ని ఈ పద్యంలో పొందుపరిచారు.

వ్యక్తిత్వ వికాసంలో మొదటి అంశం జ్ఞానుల జీవిత చరిత్రలు చదవటం.

ప్రపంచంలో అత్యంత గుణవంతుడెవరు? వీరుడెవరు? ధర్మతత్పరుడేవారు? సత్యవాక్పరిపాలకుడు, దృఢవ్రతుడు, సర్వజనుల హితాన్ని కాంక్షించేవాడు, విద్వాంసుడు, సమర్థుడు, విజ్ఞానవంతుడు, కోపాన్ని జయించినవాడు, శక్తిమంతుడు, భయరహితుడు, దయాళువు అయినవాడు ఎవరు? అని వాల్మీకి అడిగితే సమాధానంగా నారదుడు రామాయణ గాథను వాల్మీకికి చెప్పాడు. ఆ వాల్మీకి ఆ పురుషోత్తముడి చరిత్రను రచించి ప్రపంచానికి అర్పించాడు.

జన్మించినప్పటి నుండీ విజయం సాధించేవరకూ విశ్రమించని వారు, అడిగినవారికి లేదనకుండా దానమిచ్చేవారు, ధర్మాచరణకు ప్రాధాన్యం ఇచ్చేవారు, న్యాయమూర్తులు, సమయాసమయాల విచక్షణ కలవారు, ప్రజలకు పంచేందుకే ధనార్జన చేసేవారు, వాక్శుద్ధి కలవారు, అసత్యం ఆడనివారు, బాల్యంలో అన్ని కళలూ నేర్చుకొని, యౌవనంలో జీవితాన్ని సంపూర్ణంగా అనుభవించి,

వార్ధక్యంలో సన్యాసాశ్రమం స్వీకరించి సమయం రాగానే సంతోషంగా దేహాన్ని త్యాగం చేసినటువంటి రఘువంశ రాజుల కథను ప్రపంచానికి అందిస్తున్నానని కాళిదాసు వివరిస్తాడు.

అందుకే మన ప్రాచీన సాహిత్యమంతా ఉత్తమ వ్యక్తిత్వాలతో ఉన్నత విలువలతో నిండి ఉంటుంది. చదివే వారిలో భాషలో ప్రయోగాలు, భావ గాంభీర్యంతో ఆనందం కలిగించటమే కాదు, ఉత్తమాలోచనలందిస్తూ, వ్యక్తిత్వ వికాసానికి రాచబాటను నిర్మిస్తుంది మన సాహిత్యం.

మన పూర్వీకులు ఎంతో సులువుగా, సచ్ఛందంగా ఒక అద్భుతమైన కథను అమోఘమైన రీతిలో చెప్తూ కథ నడుమ మరపురాని రీతిలో మనోజ్ఞమైన వ్యక్తిత్వ వికాస సూత్రాలను పొందుపరిచారు. మణుల్లాంటి సత్యాలను ఆసక్తికరమైన కథ అనే సూత్రంలో అల్లి, మణుల హారం తయారుచేసి అందించారు.

మన పూర్వీకులు జ్ఞానుల చరిత్రల పఠనం వ్యక్తిత్వ వికాసానికి మొదటి మెట్టు అన్నారు.

**అనువుగాని చోట అధికుల మనరాదు**
**కొంచెముండుటెల్ల కొదువగాదు**
**కొండా అద్దమందు కొంచెమై ఉండదా!**

వ్యక్తిత్వ వికాసంలో సమయం, సందర్భం బట్టి సర్దుకుపోవడం ప్రధానపాత్ర వహిస్తుంది. కాబట్టి ఉన్నదాంతో సంతృప్తి పడుతూ, తన శక్తి సామర్థ్యాలను సరిగ్గా అంచనా వేసుకుంటూ ముందుకు సాగటం ఉత్తమ వ్యక్తిత్వానికి నిదర్శనం. ఈ ఉత్తమ వ్యక్తిత్వాన్ని నిర్వచిస్తుంది వేమన పద్యం " అనువుగాని చోట అధికులమనరాదు"

మొత్తం రామాయణం, దశరథుడు కైకేయికి ఇచ్చిన మాటపై ఆధారపడి ఉంది. ఈ కథ మనకు మాట ఇచ్చేటప్పుడు పాటించాల్సిన విచక్షణను స్పష్టం చేస్తుంది. మహాభారతంలో సైతం 'మాట ' ప్రాధాన్యత అడుగడుగునా కనిపిస్తూంటుంది. తల్లికి ఇచ్చిన మాట ప్రకారం అర్జునుణ్ణి తప్ప మిగతా పాండవులను హతమార్చగలిగిన అవకాశాం ఉండి కూడా వదిలేస్తాడు కర్ణుడు. మన పురాణాల్లో అడుగడుగునా మాటల ప్రాధాన్యాన్ని స్పష్టం చేసే సంఘటనలు, కథలు కోకొల్లలు.

వ్యక్తిత్వ వికాసంలో విజ్ఞానం, విచక్షణ, సత్సాంగత్యం, పట్టుదల, నిజాయితీలకు మంచి మాట తోడవ్వాలి ఇందులో ఈ అంశం లోపించినా వికాసం సంపూర్ణం కాదు.

**సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్**
**న బ్రూయాత్ సత్యమప్రియం**
**ప్రియం చ నానృతం బ్రూయాత్**
**ఏష: ధర్మః సనాతనః**

సత్యం చెప్పాలి, అది ప్రియంగా చెప్పాలి, ప్రియమైన సత్యం చెప్పాలి. అప్రియమైన సత్యాన్ని చెప్పకూడదు. అలాగని ప్రియమైందని అబద్ధం చెప్పకూడదు. ఇది వ్యక్తిత్వ వికాసానికి బ్రహ్మాస్త్రం వంటి సూత్రం. నిత్య జీవితంలో అనుక్షణం ఉపయోగపడే ఇటువంటి అమృత గుళికలు భారతీయ వాఙ్మయంలో కోకొల్లలు.

మాటను శక్తివంతం చేసే మరో ఆయుధం నిజాయితీ

**మాటకు బ్రాణము సత్యము**
**కోటకు బ్రాణంబు సుభటకోటి ధరిత్రిన్**
**బోటికి బ్రాణము మానము**
**చీటికీ బ్రాణంబు వ్రాలు సిద్ధము సుమతీ**

చీటికీ (ఆజ్ఞకు) సంతకం, కోటకు భటులు, పద్ధతికి మానం, మాటకు సత్యం ప్రాణం వంటివి అంటారు సుమతీ శతకకారుడు.

సత్యం పలకటమే మన ధర్మం. అందుకే "మాటను బట్టి మనిషి, మనిషిని బట్టి మాట" అన్నారు పెద్దలు.

భారతీయుడన్నవాడు నడుచుకోవలసిన ఆదర్శ ప్రవర్తనకు మనకు భాగవతంలో ఎన్నో పద్యాలు లభిస్తాయి.

ప్రహ్లాదుడు అత్యుత్తమ వ్యక్తిత్వం ఉన్న ఆదర్శ వంతుడు.

**ఏ పగిదివారు చెప్పిన**
**నాపగిదిం చదువుగాని యట్టిట్టని యా**
**క్షేపింపడు డా నన్నియు**
**రూపించిన విద్యాలని నిరూఢమనీషన్**

తనకు ఇష్టం ఉన్నా లేకున్న గురువులు చెప్పినది చదివాడు ఇదేమిటని ఎన్నడు ప్రశ్నించలేదు. తనకిష్టమైన విషయాన్ని వదలలేదు. ఎదుటివారి ఇష్టాన్ని ప్రశ్నించలేదు కాని తన స్వీయ వ్యక్తిత్వాన్ని మాత్రం నిలుపుకొన్నాడు.

**చదివించిరి నను గురువులు**
**చదివితీ ధర్మార్థ ముఖ్య శాస్త్రంబులు నే**
**జదివినవి కలవు పెక్కులు**
**చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ**

తండ్రి హిరణ్యకశ్యపుని వాదాన్ని ఖండించకుండా తన వాదాన్ని వినిపించాడు తన దృక్కోణాన్ని వివరించాడు. మూర్ఖుడి లక్షణాలు చెప్పి మూర్ఖుడు కావద్దని తండ్రికి హితబోధ చేశాడు. ఇంట చేయాలంటే మనిషికి ఎంత ఆత్మవిశ్వాసం ఉండాలి? ప్రహ్లాదుడు పలికిన పలుకులు ఎంత మధురమైనవంటే ప్రతి వ్యక్తీ నిత్యం పారాయణం చేయువలసిన అమృత తుల్యాలు. చదువు నిత్య జీవితంలో ఉపయోగపడుతుంది అది శరీరానికి విద్య, మనస్సుకీ, వ్యక్తి మనిషిలా ఎదగటంలో తోడ్పడుతుంది.

ఈ విధంగా ప్రాచీన సాహిత్యంలో ఎక్కడ తట్టి చూసినా వ్యక్తి ఎదుగుదలకు, సర్వతోముఖాభివ ృద్ధికి ఎన్నో అమ ృతగుళికలు దొరుకుతూనే ఉంటాయి.

ఓ వ్యక్తికి సాహిత్యంలో ప్రావీణ్యం సాధించాలని ఉండేది. ఎన్నోమార్లు చదవటం ప్రారంభించినా ప్రతిసారి అడ్డంకులు వచ్చేవి చదువు ఆగి పోయేది అలా 99 ఏళ్ళు గడిచాయి. అప్పుడు తీరిక దొరికింది చదవటం ఆరంభిస్తే అందరూ హేళన చేసారు, వెక్కిరించారు. ఈ వయస్సులో చదివి ఏం సాధిస్తావో అన్నారు

దానికి ఆయన సమాధానం మన భారతీయ జీవన విధానం ప్రాచీన సాహిత్యం వ్యక్తిత్వ వికాస తత్వానికి దర్పణం పడుతుంది. ఎన్నోమార్లు ఆరంభించాను, ఆపాను, ఆపిన దగ్గర నుంచి మళ్ళీ ఆరంభించాను. ఇప్పుడు నేను కాస్త నేర్చుకొని చచ్చిపోతాను. కానీ ఈ సంస్కారం నా ఆత్మను అంటుకొని ఉంటుంది. వచ్చే జన్మలో ఇక్కడి నుండి చదవటం ఆరంభిస్తాను అన్నారు. అయన ఇదే మన భారతీయ జీవన ధర్మ మార్గం.

మంచి చెడుల మధ్య తేడాను గ్రహించే విచక్షణను ప్రదర్శించి సంపూర్ణ వ్యక్తిత్వ సాధన మార్గంలో ప్రయాణిం చటంలో తోడ్పడే ఆలోచనలపై నియంత్రణ సాధించటం మన ప్రాచీన సాహిత్యంతోనే సాధ్యం.

**ఆధార గ్రంథాలు :**

1. పోతన భాగవతం
2. భాస్కర శతకం
3. సుమతి శతకం
4. కవిత్రయ భారతం
5. వాల్మీకి రామాయణం

★★★

# సాహిత్యం - సమ సమాజం

– **ధీరావత్ లక్ష్మణ్,** పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం. హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**సాహిత్యం :**

సమాజంలోని ప్రజలు పరస్పరం భావ వినిమయం చేసుకోడానికి వాడే ధ్వనుల సముదాయాన్ని భాషగా వ్యవహరిస్తున్నాం. ప్రపంచంలోని ఏ భాష అయినా మొదట ధ్వని రూపంలోనే ఉంటుంది. భాషలు పుట్టిన అనేక సంవత్సరాలకి వాటికి సంబంధించిన లిపులు ఏర్పడ్డాయి. భాష సహజంగా మానవుని దైనందిన వ్యవహారానికి సంబంధించిన అంశాలను ప్రకటిస్తుంది. అయితే ఈ రోజువారీ వ్యవహారాలు కాకుండా మానవుని అనుభూతిని ప్రకటించే రచనలను సాహిత్యంగా భావించవచ్చును. సంస్కృతంలో 'సహితయో: శబ్దార్థయో: భావ: సాహిత్యం' అని సాహిత్య శబ్దానికి వ్యుత్పత్తి ఉంది. దీనిని బట్టి ఏ రచనలో శబ్దార్థాలకు మిక్కిలి దగ్గర సంబంధం ఉంటుందో ఆ రచనను సాహిత్యం అనవచ్చు.

కాళిదాసు సాహిత్యంలోని శబ్దార్థాలకు ఉన్న సంబంధాన్ని వివరిస్తూ

**"వాగర్థా వివ సంపృక్తౌ వాగర్థ ప్రతి పత్తయే**
**జగత: పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ"**

(కాళిదాసు, రఘువంశమ్, శ్లోకం - 1)

అని అంటాడు. అంటే సాహిత్యంలోని శబ్దమూ, అది తెలియజేసే అర్థమూ ఎల్లప్పుడూ కలిసే ఉంటాయి అని అర్థం. నిత్య వ్యవహారంలో భాషను అనేక రకాలుగా ఉపయోగిస్తుంటాం. అనేక శాస్త్ర సంబంధ విషయాలనూ, వివిధ వస్తువుల పరిజ్ఞానాన్నీ భాష ద్వారా, లేఖనం ద్వారా భద్రపరుచుకొంటాం. అయితే ఈ రచనలకూ, సాహిత్యానికీ ఉన్న తేడాను గమనించాల్సి ఉంటుంది. సంగీత సాహిత్యాలు సరస్వతీదేవికి స్తనద్వయం వంటివి అనీ, వాటిలో ఒకటి (సంగీతం) ఆపాత మధురం కాగా, మరొకటి (సాహిత్యం) ఆలోచనామృతం అనీ చాటే ఒక శ్లోకం శాస్త్ర రచనల నుండి సాహిత్యాన్ని వేరు చేసి చూపుతుంది.

**"సంగీతమపి సాహిత్యం**
**సరస్వత్యా స్తన ద్వయమ్**
**ఏకమాపాత మధురం**
**అన్యదాలోచనామృతమ్"**

(ప్రాచీనాంధ్రకవుల సాహిత్యాభిప్రాయాలు, పు. 51)

- ఆలోచనలను కలుగజేసేదిగా సాహిత్యానికి విస్తృతార్థాన్ని ఈ శ్లోకం ఇస్తుంది. ప్రాచీన కాలంలో 'సాహిత్య' శబ్దం వేర్వేరు అర్థాల్లో ప్రయోగించబడుతూ వచ్చింది. ఈ పదాన్ని 'కావ్య' పదానికి సమానార్థకంగా వాడడం కొన్నిచోట్ల కన్పిస్తుంది. భర్తృహరి చెప్పిన "సాహిత్య సంగీత కలావిహీన: సాక్షాత్పశు: పుచ్ఛ విషాణహీన:" శ్లోకంలో సాహిత్య శబ్దం కావ్యం అనే అర్థంలో ప్రయోగించబడినట్లు కనబడుతుంది. అలాగే సాహిత్య శబ్దాన్ని వాఙ్మయం లేదా సాహిత్యశాస్త్రం అనే అర్థాల్లోనూ వాడడం కన్పిస్తోంది. అయితే వాఙ్మయము, సారస్వతము, సాహిత్యము ఇత్యాదులన్నీ సమానార్థకాలుగా ప్రయోగించబడినప్పటికీ వీటి మధ్య భేదం ఉండని కురుగంటి సీతారామయ్యగారు తమ 'నవ్యాంధ్ర సాహిత్య వీథులు''లో పేర్కొన్నారు.

"....వ్రాయబడే, పఠింపబడే, మాటలాడబడే సమస్త ప్రజలు అనగా ఒక భాష మాట్లాడే వారంతా అధికారులే.

........సాహిత్యము వాఙ్మయాంతర్భూతము, సాహిత్యము సారస్వతాంతర్భూతము.

.........సారస్వతాధికారి పండితుడూ కళాభిజ్ఞుడూను.

.......సాహిత్యానికి అధికారులు కవి, సహృదయుడు."

పై మాటలను బట్టి సాహిత్య పరిమితులు, పరిధులు అవగతమవుతాయి.

ఆంగ్లభాషలో సాహిత్య శబ్దానికి సమానంగా లిటరేచర్ (Literature) అనే పదాన్ని వాడతారు. ఈ పదం లాటిన్ భాషలోని 'లిటరే' అనే పదం నుండి పుట్టింది. ఈ పదానికి చక్కగా కూర్చిన వర్ణాలు కలది అన్న అర్థం చెప్పుకోవచ్చు. ఈ అర్థాన్ని బట్టి 'లిటరేచర్' అనే పదం కేవలం లిఖిత సాహిత్యానికే పరిమితం అవుతుంది. అయినప్పటికీ ఇతరత్రా సాహిత్యానికి అనగా మౌఖిక సాహిత్యానికి లేదా జానపద సాహిత్యానికి కూడా ఈ పదాన్ని వాడడం మనకు కన్పిస్తుంది.

## సాహిత్యం - సమాజం :

సాహిత్యం సమాజ జన్యం. సాహిత్యమే కాదు, ఏ కళకైనా మానవ జీవితం పునాది. కళలన్నీ మానవ సామూహిక జీవనం నుండి పుట్టినవే. ఇవన్నీ మానవ శ్రమకు ప్రతిరూపాలు. సమాజంలోని మానవ జీవితం, సంబంధాలు ఆ కాలం నాటి ఉత్పత్తి విధానాల మీద ఆధారపడి ఉంటాయి. శ్రమ నుండి ఏర్పడే ఉత్పత్తి విధానాల నుండే సమాజం ఏర్పడుతుంది. కళకూడా మానవ శ్రమలోంచి పుట్టినదే. సాహిత్య కళ కూడా మానవ శ్రమనుండే పుట్టింది. కాబట్టి మానవ సంబంధాలన్నీ సాహిత్యంలో ప్రతిబింబిస్తాయి. మానవ చైతన్యం నిరంతరం మార్పుచెందుతూ ఉంటుంది. ఇలా మార్పుచెందే మానవ చైతన్యం సాహిత్యంలో ప్రతిఫలిస్తుంది.

> **"సాంఘిక అస్తిత్వంలో అనుభవించే విరుద్ధ లక్షణాలను సర్దుకోటానికో, సమన్వయ పరచుకోటానికో మనిషికి దోహదంచేసేది సామాజిక చైతన్య కళారూపాల్లో అగ్రగామి**
> **అయిన సాహిత్యం॥**

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకూ/సమూహాలకూ వాటికి సొంతమైన చైతన్యం ఉంటుంది. అందుచేత సాహిత్యాన్ని అధ్యయనం చేసేటప్పుడు ఆ ఫలానా రచయిత ఫలానా కాలంలో, ఫలానా కావ్యంలో ఏ వర్గ చైతన్యాన్ని ప్రతిబింబిస్తున్నాడనేది ఖచ్చితంగా గ్రహించాలి.

ఎడ్మండ్ విల్సన్ అనే రచయిత ఒకచోట -

'ఏ కాలంలోని కళారూపమైనా సరే ఆ కాలంలోని మానవ జీవితాన్ని ఆర్థిక మూలాలను ఆధారంగా చేసుకొని ప్రభావితం చేస్తుంది' అని అంటాడు.

సమాజానికీ, సాహిత్యానికీ అవినాభావ సంబంధం ఉంది. సమాజం నుండే సాహిత్యం పుడుతుంది. ఆ సాహిత్యాన్ని సృష్టిచేసేవాడు కూడా సమాజంలోని వ్యక్తే కదా. సాహిత్యం మనుగడ సమాజంపైనే ఆధారపడి ఉంది. కాబట్టి సాహిత్యం సమాజం కోసమే అంటారు. ఒక సాహిత్యరచనని అంచనావేయడానికి ఆనాటి సామాజిక స్థితిగతులు ఎంతో తోడ్పడతాయి. అంటే సామాన్యంగా సాహిత్యంలోని సమకాలీన సాంఘిక పరిస్థితులు ప్రతిఫలిస్తాయి. అందుకే సాంఘిక చరిత్రకు సాహిత్యం బాగా తోడ్పడుతుంది.

సమాజం సజీవమైంది, శాశ్వతమైంది, ఉన్నతమైంది, విలక్షణమైంది. అది క్రమ పరిణామాలకు లోనవుతుంది. సమాజం ఎప్పుడూ ఒకేరకంగా ఉండదు. మార్పు చెందటం సమాజ లక్షణం. ఆవిధంగానే సాహిత్యం కూడా మారటం తప్పనిసరి అవుతుంది. సమాజానికి, సాహిత్యానికి, విడదీయరాని సంబంధం ఉంది. అవి ఒకదానితో ఒకటి పరస్పర సంబంధం కలిగి ఉంటాయి.

సమాజం పెడదారినపోతుంటే దాన్ని గురించి నిరంతరం ఆలోచిస్తూ, దాన్ని సరియైన మార్గంలో పెట్టడానికి ప్రయత్నించడం ద్వారా సాహిత్యం అనే కొత్త వ్యవస్థను ప్రక్రియను కనుగొన్నారు. సమాజంలో వచ్చే పరిణామాలకు అనుగుణంగా మారటం సాహిత్య స్వభావం. సాహిత్యం నూటికి నూరుపాళ్ళు సమాజానికి హితం చేకూర్చేదిగా ఉంటుంది. సమాజానికి పరిణామం ఉంది. కాబట్టి సాహిత్యానికి పరిణామం ఉంది.

సాహిత్యసృష్టికి సమాజమే ఆధారం. సమాజం నీరు అయితే సాహిత్యం అందులో జీవించే చేప వంటిది. ఏ కాలంలోనైనా, ఏ దేశంలోనైనా, సమాజానికి హితాన్ని

చేకూర్చేది సాహిత్యం. ఏ కవి అయినా దేశకాలాదులను విచ్ఛిన్నంగా రాయకపోతే, అది నాలుగు కాలాల పాటు నిలువదనటంలో సందేహమేమాత్రం ఉండదు. సంఘాన్ని యథాతథంగా చిత్రించేది చరిత్రయితే, కవితాస్పర్శతో భౌతికరూపాన్నేకాక సంఘంలోని వ్యక్తుల మానసిక విజ్ఞానాన్ని ప్రవర్తనలను మౌళికమైన భావాలలోని వైవిధ్యాన్ని పరోక్షంగా అందించేది సాహిత్యం. సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేస్తుండగా, రాజకీయ వ్యవస్థ సమాజాన్ని నడిపిస్తుంది. సమాజం ఆత్మ వంటిది రాజకీయ వ్యవస్థ దానికి శరీరం వంటిది. సాహిత్యం ఆంతరంగికంగా ప్రవహించే జీవశక్తి. రాజకీయం బహిరంగంగా కార్యరూపంలో కనిపించే ప్రజాశక్తి.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# నదీ సాహిత్యం - పర్యావరణ పరిరక్షణ - ఒక పరిశీలన

– **డా॥. ఏ. నాగజ్యోతి,** తెలుగు శాఖాధ్యక్షులు, శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల విజయవాడ.

వాఙ్మయ, సారస్వత, సాహిత్య శబ్దములు సమానార్థ కములుగ వ్యవహారం నందు కలవు. కాని సాహిత్యం విస్తృతార్థమున విస్తృతమై పరమార్థమైనది సాహిత్య శబ్దం. కాంతాసమ్మిత ఉపదేశం కావించునది సాహిత్యం.

కవుల చరిత్ర గూర్చి చర్చకు వస్తే కవుల చరిత్ర సాధనం. సాహిత్య చరిత్ర సాధ్యం. కవులది సోపాన పరంపర, సాహిత్య చరిత్ర మహాసాధనం. కవుల చరిత్ర ఫలమే సాహిత్య చరిత్ర సాహిత్య చరిత్రకు పరిణామ క్రమ వికాసం జీవనాడి. అది కాలాను క్రయణికను అపేక్షిం చును. కవితా సరస్వతిని నూతన వేషాలంకృతను జేసి సాహిత్యరంగమున అనేక ప్రక్రియలుగా సమాజంలో చైతన్యం కల్గించును. నన్నయ యుగం నుండి తెలుగు సాహిత్య ప్రవాహం అనేక విధాలుగా సుడులు తిరుగుతు పెక్కు మార్పులు, ప్రక్రియలుగా విరిజిల్లి చివరికి నేడు ప్రపంచీకరణ వలన విలక్షణమైన మార్పులతో ప్రభవి ష్తుంది. "సహితస్య భావ: సాహిత్యం" అన్నారు పెద్దలు. సమాజానికి అద్దం వంటి సాహిత్యంలో సంఘం యొక్క ప్రతిరూపం, ఆచారాలు, వ్యవహారాలు, మానవుని ప్రతి కదలికను చూపించకలదు. వీలైతే భూత, వర్తమాన, భవిష్యత్తుకి చెందిన అపారమైన జ్ఞాన సంపదనిచ్చేదే సాహిత్యం.

మంచి సాహిత్యం ఉపదేశసహితం. ఎందరో కవులు, రచయితల మనోనేత్రాలే ఎల్లలులేని సాహితీ ప్రక్రియలు. మానవుని అభిరుచి, నాగరికత, భాషా వైవిధ్యాలను బట్టి గాని, మానవుడు సంఘజీవి కాబట్టి తన ఆలోచనలు, భావాలు ఇతరులకు చెప్పుకోవాలి, వారివి కూడా వినాలి అన్న పరిస్థితుల్లో కూడా సాహిత్యంలో అనేక రకాలైన ప్రక్రియలు పుట్టుకొచ్చాయి.

సాహిత్యం అంటే మనోవికాసం కల్గించేది కాబట్టి, ఇది ఏ ప్రక్రియలో ఉన్నా దీని ప్రయోజనం చివరకు హితాన్ని. ఆనందాన్ని, మంచి కీర్తిని కల్గిస్తుంది. సాహిత్య పోకడలు ఆధునిక కాలంలో అనేక శాఖలుగా విస్తరించి ప్రజోపయో గాలకు తగినట్టుగా వివిధ రకాలుగా మానవలోకాన్ని ఆనందింపచేస్తుంది, ప్రతిభావంతులను చేస్తుంది.

నేటి పోటి ప్రపంచంలో చదువని వారికి, చదువుకున్న వారికి సైతం సాహిత్యపరంగా సాహిత్యం అర్థమయ్యే రీతిలో, ప్రపంచాన్ని కళ్ళముందుకు తెచ్చే 'ప్రచార సాధనాల' ద్వారా సాహిత్యవైశిష్ట్యం వర్ణనాతీతం.

సాధారణంగా ఒక వ్యక్తి ఇంకొక వ్యక్తితో తన ఆలో చనలు, వైశిష్ట్యం భావాలను పంచుకోవటాన్ని స్థూలంగా 'సమాచారాల చేరవేత' అని వ్యవహరిస్తున్నా. మాధ్యమాలు లేక మీడియా కోసం సాహిత్యపాత్ర అవిభాజ్యమైనది. మాధ్యమాలైన కొన్నింటిలో పత్రికలు, రేడియోలు, టెలివిజన్లు, కేబుళ్ళు, సినిమాలు వ్యాప్తిలోకి వచ్చాయి. స్వతహాగా కవి ఒక సన్నివేశాన్ని చూచి స్పందించి, ఊహా, కల్పనలతో వ్రాస్తారు. కాని మీడియా సాహిత్యం ఒక్కో రకంగా శిక్షణ, ప్రావీణ్యం, సృజనాత్మకతలు, శ్రద్ధలాంటివి అవసరం. వేయి సంవత్సరాల తెలుగు సాహిత్యంలో ఎనిమిది వందల సంవత్సరాల సాహిత్యం ప్రాచీన సాహిత్యం. మిగిలిన రెండువందల సంవత్సరాల సాహిత్యంపై సంస్కృత ప్రభావం, ఆధునిక సాహిత్యం పై ఆంగ్ల ప్రభావం భాగా కన్పిస్తుంది.

తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలు చోటుచేసు కున్నాయి. అందులో ముఖ్యమైనవి. ఇతిహాసం, పురాణం, కావ్యం, ప్రబంధం, పదకవిత, ద్విపద, ఉదాహరణం, శతకం, వచనం, చిత్రకవిత, కథాకావ్యం, దండకం, ద్వర్థి కావ్యం, అచ్చుతెలుగు కావ్యం, యక్షగానం, హరికథ,

బుర్రకథ, చాటువు, అవధానం, జానపదకవిత్వం, నవల, కథ, గల్పికలు, నాటకం, ఏకాంకిక, పాట, ఖండకావ్యం, గేయం, జీవితచరిత్ర, స్వీయచరిత్ర, మాత్ర చరిత్ర, వ్యాసం, పీఠిక, విమర్శ, లేఖాసాహిత్యం, అనువాదం మొదలైనవి, చాలా వరకు కొన్ని ప్రక్రియలు సర్వ జనాదరణ పొందినవి. తెలుగు సాహిత్యంలో విశ్వమానవ సంక్షేమాన్ని కోరే ప్రక్రియలు అసామాన్యమైనవి.

సాహిత్యం సామాజిక ప్రతిబింబం. సమాజం నిరంతరం మార్పునకులోను అవుతుంది. అదే విధంగా సాహిత్యంలో కూడా మార్పులు జరుగుతాయి. సమాజంలో అనేక కట్టుబాట్లు ఉంటాయి. అందరూ ఆ నియమాలకు లోబడి జీవించాలి. నీతి అనేది సంఘానికి సంబంధించినది నైతిక విలువల అంతిమ లక్ష్యం ఆదర్శ సమాజం.

నదిని ఎంత పూజ్య భావంతో చూస్తున్నామో, నదీ తీరాన వెలసిన సంస్కృతినీ, నాగరికనూ అంతకన్నా ఎక్కువ శ్రద్ధాసక్తులతో పదిల పరుచుకోవాలి. విస్తృత పరుచుకోవాలి. ఎందుకంటే ఆధునిక విజ్ఞానం కూడ నీరే జీవావరణానికి మూలం అంటుంది. నది బాగోగులు అంటే నది పర్యావరణం పరిశుభ్రతకు పరిరక్షించడానికి పుష్కరాలు వంటి పుణ్యకార్యక్రమాలు అవకాశం కల్గిస్తాయి.

జీవావరణానికంతటికి జలమే ప్రధానమైంది. జలానికి దేవతలరూపాన్నిచ్చి తల్లిగా ఆరాధించడం భారతీయ సంప్రదాయం తీర్థయాత్రలు, పుణ్యక్షేత్రాలన్నీ జలక్షేత్రాల సమీపంలోనే ఉంటాయి. జీవరాసులకు ప్రధానమైన నదీ జాలాలకు ప్రాముఖ్యాన్ని ఇవ్వడానికి, వాటి పట్ల మన ఆధ్యాత్మిక, బౌతిక స్పృహను, ధోరణులను పెంచటానికి ఉద్దేశించిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు పుష్కరాలు, కుంభమేళ వంటివి.

నదులు పుట్టుక ప్రకృతిపై ఆధారపడి వర్షాధారంగానో మంచు కొండలలోని మంచు కరగడం వల్లనో చిన్న పాయలుగా, వాగులుగా ప్రవహిస్తూ ఎంతో పురాణ ప్రశస్తి కల్గిన పుణ్యనదులు మనదేశంలో ప్రవహిస్తున్నాయి. వాటికి అనువైన సంబరాలు పన్నెండు సంవత్సరాలకొకసారి జరుపుకోవడం మనకు అవగాహన కలదు దానినే 'పుష్కర శోభ' అని కూడా వ్యవహరిస్తారు.

భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గౌరవం కలదు. అంతటి గౌరవోన్నతిని సాధించే శక్తి మనకు ప్రకృతి పరంగా మనకందించేవే ఈ పుణ్య నదులు. నీరు ప్రాణలుకు జీవనాధారం 'పంచ భూతములలో కూడ నీరు అసదృశ్యమైనది' నదులు, జీవనదులు, ఉపనదులు కూడా ఇలా ఎన్నొ విధాలుగా మానవులకు ప్రాణ ప్రదాలుగా అలరారుతున్నవి. గొప్పసంస్కృతి, ఆచారాలకు నెలవైన మనదేశంలో అనేక జీవనదులకు పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే దివ్యమైన కార్యక్రమం పుష్కరం అంటారు.

మనిషి మగడకు నీరు ముఖ్యం మనిషి జీవితంలో ఉదయం నిద్రలేచినది మొదలు రాత్రి పడుకునే వరకు నీరు ముఖ్య పాత్ర వహిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. అందుకే జలం జీవనాధారం నీరు మానవాళికి నిత్యవసరం. నీరు లేని ఊరును ఊహించలేము. జలజీవనం, ఫలం పోషణం, కలం చైతన్యం, కలాం ఆదర్శం, వరం మానవత్వం, జలం బాంధవ్యం, జయంజగద్ధితం సమస్త ప్రాణకోటికి జలమేప్రాణాధారం.

ఏ పని చేయాలన్నా మనలో ఉత్సుకత, కోరిక ఉండాలి. సందర్భాలనుసరించి మనకు తగిన శక్తిని సమకూర్చేదే స్ఫూర్తి, ఆలోచనబయటపెట్టకపోతే అతడి ప్రతిభ లోకానికి తెలియదు. చైతన్య శీలురు ప్రతిక్షణం ఈ సృష్టినుండి స్ఫూర్తి పొందుతుంటారు. ఈ సృష్టినుండి స్ఫూర్తి పొందుతుంటారు. వారే ఈ లోకానికి పూజనీయాలు. అటువంటి వారికి సైతం నదీ సందేశం మానవునికి తిరుగులేని స్ఫూర్తినందిస్తాయి. నది తన ప్రవాహవేగాన్ని మార్చుకుంటూ ముందుకు సాగుతుంటుంది. అంటే వాటి అలలు కూడ పడిలేచే తరంగం, మళ్ళీ లేచేందుకే స్ఫూర్తి నిస్తుంది. అంటే మానవులకు అంతులేని

ఉత్సాహం నింపుకొని జీవితంలో ముందుకు వెళ్లడమే ముఖ్యమని చాటుతుంది. పురాణ వచనాలు ప్రకారం 'నీరు నారాయణుడి రూపం' అన్నట్లు మనలో ఉన్న దైవస్వరూపమే నీరుగా, నదీ వదాలే మనశక్తి, జీవనాధారం జీవనాదం.

నదులకు మానవ జీవితతానికి అవినాభావ సంబంధ మున్నది. మహోన్నతమైన హిమాలయం నుండి అనేక నదులు ఉద్భవించినవి. పడమట కనుమల నుండి ప్రవ హిస్తు అనేక రకాల వనమూలికల సారమును నింపుకున్న నదీజలాలు త్రాగుటకు, పంటలకు నీటినిచ్చి, మనకు జీవితాన్ని ప్రసాదిస్తున్నాయి. అవే ఒక్కోసారి ప్రకోపించి నపుడు అతివృష్టిగా వరదలై పొంగి పొర్లి ప్రాణాలు తీస్తున్నాయి. మన దేశంలో జీవనదులను కన్న తల్లిగా పూజిస్తారు. గంగ, యమున, బ్రహ్మపుత్ర, నర్మద, తపతి, మహానది, గోదావరి, కృష్ణ, తుంగభద్ర, కావేరి, మందాకిని, స్వర్ణముఖి, పెన్నా నదులు ఉపనదులుగా మన దేశం నందు ప్రవహించుచున్నవి.

జీవనదులైనా, నదీ నదాలన్నీ సముద్రంలో కల్సి పోవటం మనకు తెలుసు. దీనివల్ల ఎంతో నష్టం కల్గు తుంది. నీటి వనరుల వల్ల మనకు ప్రాణాధారం, విద్యుత్తు, పంటలకు, భూగర్భ జలాలకు సైతం మన అవసరాలకు నిలయంగా కలవు. మానవుడు తన మేథస్సుతో నదులపై ఆనకట్టలు కట్టి, నిల్వ చేసి వినియోగించటం ప్రారంభించాడు. ఆంగ్లేయులు పరి పాలనలో గోదావరి, కృష్ణా నదులపై ఆనకట్టలు కట్టి అనేక రకాలుగా జీవన సాఫల్యం సాధించాడు. జీవులకు జీవాన్ని కల్గించే నదులకు మానవుని వలె రూప, గుణ, సౌందర్యాలు, భావోద్రేకాలు, పౌరుషాలు, చేర్చి కావ్య ప్రశస్తితో పాటు నదీ ప్రాశస్త్యాన్ని ఇనుమడింపజేసారు కవులు.

నదీ జలాలు ఉంటే సస్యశ్యామలం, లేకుంటే కరువు రక్కసి తాండవించిన దృశ్యాలను సైతం కరుణ రసాత్మ కంగా కవుల కలంనుంచి జాలువారిన కావ్యలు కలవు ఒక్కో కవి సందర్భానికి తగినట్లుగా తల్లిగా, తెలుగింటి కన్యగా, చిలిపితనం చూపే అందాల కన్యగా ఒక్కో భావా నికి ప్రతీకలుగా, రెండు వైపులా పదునున్న కత్తిలా, చక్కటి వర్ణనా వైవిధ్యంతో అలరించిన తీరు అమోఘమైనది.

మొదటిగా ఆదికవి నన్నయ ఆంధ్ర మహాభారతంలోని నాల్గవ ఆశ్వాసంలో 'గంగా శంతనుల కథ' లో గంగ అమర నదిగా, జహ్ను కన్యగా, దివ్యరూపం నుంచి, స్త్రీ రూపధారిణియై శంతనుని భార్యగా భీష్మునికి తల్లిగా, త్రిభువనపావనిగా వర్ణింప బడటం అపూర్వమైన ఘట్టం.

**"తరళాయతలోచనన**
**త్యురుకుచ౹దేజోభిరామ నుత్తమదివ్యాం**
**బరమాల్యమణిమయాలం**
**కరణోజ్వల వేష నొక్క కన్యక ..."**

ఆధునిక కవిత్వానికి యుగకర్తగా రాయప్రోలు సుబ్బా రావు బహుముఖ ప్రజ్ఞాశాలి, వీరి పేరు వినగానే భావ కవితోద్యమ మార్గదృకులన్న విషయం స్ఫురిస్తుంది. 'ఆంధ్రావళి' ఖండ కావ్యంలో జాతీయతా భావాలుగల ప్రబోధంలో తెలుగుదేశం, అందాలు వర్ణిస్తూ, తెలుగు నదులైన కృష్ణా, గోదావరి, పెన్నానదులు ఈ భూమండ లాన్ని సస్యశామలం చేస్తున్నాయని వర్ణించాడు.

''కృష్ణా తరంగ పంక్తిన్ త్రొక్కి త్రుళ్ళింత్‌న్'' అంటూ చేవగలిగిన, శక్తివంతమైన నదులుగా వర్ణించాడు. కృష్ణా నదీ అలలపై నౌకలు ప్రయాణిస్తుంటే, వ్యాపార ప్రపం చంలో పోటీకి నిలబడగల సామర్థ్యం కలదని ఇక్కడ నదీప్రాశస్త్యం వివరించాడు.

ఆధునిక సాహిత్య ప్రక్రియలో ఈ నదీ సాహిత్యంలో చోటు చేసుకున్న మరోగొప్ప వర్ణనా నైపుణ్యం కల కవి శ్రీవిశ్వనాథ సత్యనారాయణ. వీరి కలం నుంచి జాలు వారిన 'కిన్నెరసానినడకలు' నదీ వైభవానికే మచ్చు తునకలు. ఈ కిన్నెర వాగు పేరులోని ఆత్మీయ బంధాన్ని, తియ్యదనాన్ని తెలుగు వారికి అందించాలని మానవత్వం నుండి నదీత్వంగా మారిన తెలుగింటి కన్యను సృష్టించి,

నాయిక నదిగా మారి, జలలక్షణాలున్నప్పటికి, తన భర్తపై చూపే అనురాగం, ప్రేమ, దీనస్థితి, ఆమె నడక, రూపం, వర్ణించిన తీరు అసాధారణ మైనవి.

**"ఎంతవయ్యారియో, ఎంత నెమ్మది చానా**
**అంత వయ్యారమ్ము, అడుగడుగు పోయింది**
**అంత ఇల్లాలి నెమ్మది తనము చూపింది"**

విద్వాన్ విశ్వం రాయలసీమలో వెలసిన రత్నాల్లో ఒకరు. వీరి రచనల్లో 'పెన్నేటి పాట' అను ఖండకావ్యం, విశ్వంగారి ప్రతిభకు నిదర్శనం. 'పెన్నేటిపాటగా' ఏరు, వాగు, నదిగా ఇలా ఏ పేరుతో సంబోధించినా పెన్నా నదిని ఇక్కడ తల్లిగా రాయలసీమను సస్యశ్యామలం చేసినపుడు 'రాయలసీమ రతనాలసీమ' అయ్యింది. అనావృష్టిగా పెన్నమ్మ తల్లి ఎండిపోయింది. అప్పుడు కవి ఆ ప్రాంతంలోని దయనీయ స్థితిని 'రాళ్ళసీమ'గా వర్ణించాడు.

పెన్న నీరు తాగితేనే జన్మసార్థకత, ధర్మ దీక్షను కల్గిస్తుందని, పెన్న ఒడ్డున ఒకప్పుడు దేవతామూర్తులు సంచరించే వారని నది లేని ఆ ఏటి గట్టు నేడు పాములు, నక్కలు సంచరించటం వంటి దయనీయ పరిస్థితిని, పెన్న నదికి ఉన్న ఎంతో గొప్ప ప్రాశస్త్యాన్ని మనకు కవి చక్కగా తెలియ జేసారు.

**"అచటనొకనాడు పండే ముత్యాల చాలు"**
**"నీ పుట్టువునకు సార్థకత్వము, నిష్కల్మషత్వమబ్బు"**
**"వరరేఖలే లేవు, వట్టి వఱడులె తిరుగున్"**

ఆధునికాంధ్ర కవుల్లో అనుభవజ్ఞులు, 14 భాషల్లో ప్రతిభాశాలి అయిన శ్రీ పుట్టపర్తి నారాయణా చార్యులు కవిగా, విమర్శకులుగా కీర్తిని గడించారు 'మేఘదూతం' గేయకావ్యంలో ఆంధ్రరాష్ట్ర వైభవాన్ని, అభిమానాన్ని విశదీకరించారు. కథారీత్యా ఖైదీ చెరసాలలో నుండి తన ప్రియురాలికి ప్రేమసందేశాన్ని మేఘం ద్వారా పంపించు సన్నివేశాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రుల పౌరుషానికి నిలయమైన రాజ్యాలు, సంఘటనలు తెలియజేస్తూ, గోల్కొండ ప్రాంత విశిష్టతను వివరిస్తు ఆ దారిలో మేఘం వెళుతున్నప్పుడు అచ్చట ప్రవహిస్తున్న మంజీరానది సొగసులు, సోయగాలు వలికిస్తున్న వర్ణన అపూర్వమైనది.

**"మంజీర నిను జూచి**
**మంజు మంజీర శిం**
**జానముల దలపించునట్టి జలపక్షి**
**జాలరముల సొంపు గట్టీ నవ్వీని**
**శారశారముల శంబరమ్ముల కాంతి"**
**గలగలని చిఱునాదు**
**మొలనూలి మంజీర**
**తెలినీటి నగవు మంజీర మదదగ్గ**
**లలిత యానంపు మంజీరావగలాడి......."**

ఈ విధంగా 'గంగా స్నానం, తుంగ పానం, ఈ రెండింటి శక్తిని పెన్నమ్మ కల్గిస్తుందని, నదులు పుట్టుక తోనే కొన్ని పవిత్రమైనవికాబట్టి, ఆయా నదుల్లో పుష్కరుడు కొలువుండి, మరింత మహిమాన్విత జలాన్ని మనం ఉపయోగించి మోక్షప్రాప్తిని, పాపప్రక్షాళనంను చేస్తున్నాం, సాహిత్యపరంగా కవుల వర్ణనల్లో మానవసంబంధాలు జన్మసార్థకత కల్గినవిగా మనకందించిన కవులు ధన్యులు. వాటిని మనం తెలుసుకొని ధన్యజీవులమయినాము.

### పర్యావరణాంశాలు :

నదులు పరోపకారులు, పర్యావరణరక్షకులు నదీ జలాలు వలన పాడి పంటలు అభివృద్ధి చేందుతాయి. కాని నేడు మానవుడు నదులను కలుషితం చేస్తున్నాడు నదివడ్డున ఇసుకను తవ్వి వాపారం చేస్తున్నాడు. ఇలాంటి ధోరణులను ఆపండి అని, నదీమ తల్లులు కన్నీరు కార్చినా అవి అవగాహన చేసుకోలేని స్థితిలో ఉన్నాము మనం. నదులు అనేవి ప్రపంచంలో ప్రకృతి సహజంగా ఏర్పడినవి వీటి ప్రాముఖ్యత ఇవి సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నవి, వీటివల్ల కలిగేటటువంటి ఉపయోగం ప్రస్తుత సమాజంలో నదులు వైభవం ఇవన్నీ తెలుసుకోవటం ఎంతో అవసరం. పర్యావరణంలో భాగమైనటువంటి నదులు సాంస్కృతికంగా కూడా ఎంతో

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

సాహిత్యాన్ని అందిస్తున్నాయి. పర్యావరణంలో జీవరాశి పైగాలి, నీరు వలన అనేక రకాలుగా కాలుష్యం జరుగుతుంది. తాగునీటి నాణ్యత విషయంలో చాలాజాగ్రత్తలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య అధికంగా కనిస్తూ ఉంటుంది. నీటిలో ఫ్లోరిన్ శాతం వల్ల కూడా అనేక వ్యాధులు కన్పిస్తున్నవి. నదీస్నానాలు చేసే సమయంలో తెలుసుకోవాల్సిన విషయంలో నదులను జీవనదులను గురించి, వాని విశిష్టత తెలుసుకోవాలి. వర్తమాన సమాజం పర్యావణాన్ని పరి రక్షించుకునే బాధ్యత ఎంతగానో ఉంది అని స్పష్టంగా చ్పెవచ్చు.

★★★

# మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు వేమన

– డా॥. ఏ. వెంకటప్రసాదు, సహాయ ఆచార్యులు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, వనపర్తి.

వేమన సాహిత్యంలో సమాజహితం కోరే అంశాలెన్నో వున్నాయి. మూఢనమ్మకాలు అందులోనిదొకటి. తెలుగు నాట మూఢనమ్మకాలపై వ్యతిరేకంగా పోరాడిన వారిలో వేమన ఆద్యుడు, మరియు తరువాత వారికి మార్గదర్శకుడయ్యాడు. అయితే వేమనకు ముందే పల్నాటిసీమలో బ్రహ్మనాయుడు చాపకూడు ద్వారా వర్ణవ్యవస్థను విచ్ఛినం చేయటానికి ప్రయత్నించాడు. వేమన కవితా విశేషాలను విదేశీయుడైన సి.పి.బ్రౌన్ సేకరించి ప్రచురించి తెలుగు వారికి అందించే వరకు వేమన యెక్క విశిష్ఠత మనవారికి అర్థం కాలేకపోయింది.

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు 'వేమన' పీఠికలో ఇలా పేర్కొన్నారు. "వేమన ఆంధ్రులలో సాటిలేని వ్యక్తి. అతీంద్రియములైన తత్త్వములను దెలిసికొనవలెనను నాశ, వానిననుభవపూర్వకముగా సాధించు సాహసము, తనకు దెలిసిన వానిని నిర్భయముగా ప్రపంచమునకు బోధించు ధైర్యము, దానికి సాధనమైన యిరుప్రక్కలందును మఱుగులేని మంచి పదనుగల చురకత్తివంటి కవితాశక్తి దానికి మెఱుగిచ్చునట్టి సంకేతదూషితముకాని ప్రపంచ వ్యవహారములందలి సూక్ష్మదృష్టి, గాయపు మందు కత్తికే పూసికొట్టినట్లు తిట్టుచునే నవ్వించు హాస్య కుశలత".

ఆచార్య గంధంఅప్పారావు గారు "మనకు కావలసినది ఈతని కవిత్వము, ఈతని మానవతావాదము" అని పేర్కొన్నారు. తెలుగు కవిత్వములో ఇన్ని గుణాలకలయిక కల కవి మరొకరు లేరు. అయితే వేమన సంప్రదాయాలను, ఆచారాలు పాటించకపోవటం వల్ల కవిగా గుర్తింపు పొందలేకపోయాడు.

వేమన గురించి జి.వి.కృష్ణారావు గారు "కుల, మత, జాతి విచక్షణలనే సరిహద్దుల్ని చెఱిపివేసే ఆయన మానవతా దృక్పథం అందులో ప్రథమస్థానం అలంకరిస్తుంది. మానవుల మధ్య సమానత్వం సౌభ్రాత్రాలను నింపే ఆయన అమరసందేశం రెండవది. ఇక మూడవది ఆయన స్వచ్ఛమూ, సరళమూ, హృదయావర్జితమూ అయిన భావప్రకటన. కాని వేమనకున్న దృక్పథమే వేరు. పుస్తకాల కళ్ళజోడు తగిలించుకొని జీవితాన్ని పరిశీలించడం. పరోక్షజ్ఞానంతో దాన్ని వివరించడు. అపరోక్షానుభూతి ఒక్కటే అతనికి దివ్యజ్యోతి" అని పేర్కొన్నారు.

వేమన సర్వమానవతావాదం, తరువాతివారికి మార్గదర్శకమయింది. వేమన హిందూమతావలంబి. వీరశైవుడయినప్పటికీ, మతగ్రంథాలలోని నీతులను, వేదాలను, సాంప్రదాయాలను అనాదిగా వస్తున్న ఆచారాలను మూఢనమ్మకాల క్రింద జమకట్టాడు. సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలను కూకటివేళ్లతో పెకిలించటానికి పూనుకోవటమే కాక ఆనాటి సమాజంలోని అసమానతలను, సాంఘిక దురాచారాలను, కర్మకాండలను ఖండించటము వాటిపై తన ఆగ్రహాన్ని కోపావేశాలను ప్రకటించాడు.

వేమన విగ్రహారాధనను నిరసించాడు. రాతి బొమ్మలకు గుడులు, గోపురాలు నిర్మించి నైవేద్యాలు, బలులు, ఆడంబరాలు అక్కరలేదంటాడు.

**రాతిబొమ్మ కేల రంగైన వలువలు**
**గుళ్ళు గోపురములు కుంభములును**
**కూడు గుడ్డ దాను గోరునా దేవుడు**
**విశ్వదాభిరామ వినుర వేమ.**

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

భగవంతుని పేరుతో జరిపే ఆడంబరాలు వ్యర్థమని, ఆ భగవంతుడు గుళ్ళు, గోపురాలు, కూడు, గుడ్డ కోర తాడా? అంటాడు.

**రాతి ప్రతిమ దెచ్చి రాజసంబుగ నుంచి**
**పూజసేయ నరుడు బుద్ధి మాలి**
**భావమందు నరుడు భావింప నేఱడు**
**విశ్వదాభిరామ వినుర వేమ.**

మన మనస్సే మనకు భగవంతుడు, మన భావము మనకు పరమాత్మ కాబట్టి అలాంటి భావాలను వదిలి రాతిప్రతిమలకు పూజచేయటం భావ్యము కాదంటాడు.

వేమన సహపంక్తి భోజనాలను కోరుకున్నాడు.

**ఉర్వి వారి కెల్ల నొక్క కంచము బెట్టి**
**పొత్తు గుడిపి కులము పొలియ జేసి**
**తలను చేయి బెట్టి తగునమ్మ జెప్పరో**
**విశ్వదాభిరామ వినుర వేమ.**

మనిషికి - మనిషికి మధ్య వున్న అంతరాలను ఎత్తి చూపేవి కులం, వర్ణం, ఆహారం, పానీయాలు, ఆచారాలు కాబట్టి అట్టి కులం, వర్ణాలను తొలగించటానికి సహపంక్తి భోజనమే మేలని వేమన భావించాడు.

అస్పృశ్యత నిరసిస్తూ వేమన,

**మాలవాని నేల మఱి మఱి నిందింప**
**నొడలు రక్తమాంస మొకటి గాదె**
**వానిలోన మెలంగు వాని కులంబేది**
**విశ్వదాభిరామ వినుర వేమ.**

అంటరాని వారిని నిందించే వారిని వేమన సూటిగా ప్రశ్నిస్తూ అందరి శరీరాలలోని రక్తమాంసాలు ఒకటే అయినపుడు, ఒక కులం ఎక్కువ మరోకులం తక్కువ అనే ప్రశ్న ఎక్కడా? అంటాడు.

ఆనాడు, ఈనాడు కూడ వివాహవ్యవస్థకు, ఆర్థిక వ్యవస్థకు సంబంధముంది. నాటి కన్యాశుల్కం నేటి వర కట్నంగా చలామణిలో వుంది. ఆనాటి వయోభేద వివాహాలు, బహుభార్యత్వాన్ని వేమన నిరసిస్తూ,

**కలిమి జూచి యీయ క్రయ మిచ్చినట్లుండు**
**సమునకీయ మంచి సరస గుణము**
**పేదకీయ మనువు పెనవేసినట్లుండు**
**విశ్వదాభిరామ వినుర వేమ.**
**" ముద్దరాలికేల ముసలి మగడు" .....**
**ఈడుగాని దాని తోడుకు పాల్పడి**
**జోడు గూడు టేమి సూటి గాదు ....**
**సకల సంపదలను సారస్యముల జూచి**
**వలచి యిచ్చు మనువు వాడిపోవు**

అంటూ ఆనాటి వివాహవ్యవస్థను నిరసించాడు.

వేమన శకునాలను ఖండిస్తూ, మానవుడు తాను ఆచరించే కర్మనుబట్టి పనులు జరుగుతాయి తప్ప శకునాల వల్ల మార్పు జరుగదంటాడు.

**మంచి శకునములను ఎంచి పెండ్లాడిన**
**వారలున్న వారె కోరి చూడ**
**జనుల కర్మములకు శకునముల్ నిలుచునా**
**విశ్వదాభిరామ వినుర వేమ.**

పశువులు, పక్షులు, క్రిమి కీటకాదులను శకున ఫలాలుగా భావించకూడదంటాడు.

**పాలపక్షి శకున ఫలమిచ్చునందురు**
**పాలపక్షి కేమి ఫలము దెలియు**
**తనకు మేలు కీళ్ళు తన తోడు నుండగా**
**విశ్వదాభిరామ వినుర వేమ.**

కర్మకాండలను, పితృదేవతలకు సమర్పించే పిండ ప్రధానాలను విమర్శిస్తూ పక్షులలో కాకి నీచమైనది. మరి దానికి పిండాలు పెట్టి నమస్కరించటమెందుకు అంటాడు?

**కాకి పక్షులందు కడునీచ మందురు**
**కాకి పెండ్లి వేళ గదియనీరు**
**దానికన్నమిడుచు దండంబు లిడుటేల**
**విశ్వదాభిరామ వినుర వేమ.**

కాకులకు పిండాలు పెట్టి అవి తమపెద్దలకు అందుతాయని భావించే వారిని గాడిదలంటాడు.

**పిండములను జేసి పితరుల దలపోసి**
**కాకులకును బెట్టు గాడ్దెలారా**
**పెంటదినెడి కాకి పితరుడెట్లాయెరా**
**విశ్వదాభిరామ వినుర వేమ.**

అన్నాన్ని కాకులకు కాకుండా ఆకలిగొన్న వారికి బీద లకు పెట్టమంటాడు.

**ప్రేత యన్నమునకు ప్రీతితో పిలిపించి**
**కాకులకు నిడుదురు కర్ములారా**
**కాకులకది యేల ఘనులకు బెట్టుడీ**
**విశ్వదాభిరామ వినుర వేమ.**

ఈ మూఢ నమ్మకాలు ఆనాటి వ్యవస్థలోనే కాకుండా ఈ నాటి వ్యవస్థలో కూడ అక్కడక్కడ అలాగే కొనసాగు తున్నాయి.

ఆనాటి నమ్మకాలు మూఢమైన, మూర్ఖమైన కొన్ని మంచివే అయినప్పటికి ఇవన్ని తెలిసిన ఈనాటి వ్యవస్థ ఇంకా నాటి మూర్ఖపు నమ్మకాలను పాటిస్తుందంటే వేమన పద్యాలనీతి, నైతిక అంశాలను నేటి సమాజము తెలుసు కోవలసిన అవసరమెంతైన వుంది. సాహిత్యము సమాజ హితమును కోరి దాని శ్రేయస్సుకు, చైతన్యానికి పాటు పడుతూనే వుంది. కాబట్టి వేమన సాహిత్యము సమాజా నికి, సమాజ మూఢనమ్మకాలను పారదోలడానికి ఎంతో అవసరమున్నది. ఇది సాహిత్యానికే సాధ్యమన్నది నిర్వి వాదాంశము.

**ఆధార గ్రంథాలు :**


1. వేమన - రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ.
2. వేమన పద్యరత్నాకరము.
3. వేమన - డా॥ జి.వి.కృష్ణారావు.
4. వేమన - బ్రౌను ప్రతి.
5. వేమన - నేదునూరి గంగాధరం .
6. వేమన - యస్.వి.గోపాల్ అండ్ కో.
7. తెలుగు సాహిత్యంలో మూఢనమ్మకాలు - కాగిత ఆంజనేయులు.


★★★

# తిలక్ కథా సాహిత్యం - కుటుంబ జీవనం

- డా॥. నాగరాజు అసిలేటి, యు.జి.సి. పోస్ట్ డాక్టరల్ ఫెలో, హైదరాబాదు విశ్వవిద్యాలయం.

**పరిచయం :**

తెలుగు సాహిత్యంలో పరిచయం అక్కర్లేని విశాల దృక్పథం ఉన్న కథారచయిత బాలగంగాధర్ తిలక్ ఈయన 1921 ఆగస్టు 1న పశ్చిమగోదావరి జిల్లాలో మండపాక జమీందారు వంశీకుడుగా జన్మించాడు. చదువును అర్ధాంతరంగా ముగించిన కథలూ, కవితలూ, నాటకాలు, నాటికలు రచించారు. వీరి కవితా సంపుటి "అమృతం కురిసిన రాత్రి" కి 1969లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, 1971లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు లభించాయి.

'మధ్యతరగతి మందహాసాలు, కింది తరగతి చిందు లాస్యాలూ, ఉన్నత వర్గాల ఉన్మత విలాసాలూ వెరసి సమాజంలో కొడిగట్టి పోతున్న మానవత్వం దీపం చుట్టూ మోగుతున్న ఆశా, పేరాశా, దురాశా, స్వార్థం, మోసం, క్రౌర్యాల మరణమృదంగ ధ్వానాలను తన కథల ద్వారా వినిపించిన విశిష్ట కథకుడు తిలక్.

"ప్రతి జీవితం ప్రత్యేక జీవితం ఒకరికి మరొకరకి సంబంధం లేదు" అని ఓ కథలో తిలక్ అన్నట్టు తన కథలోని పాత్రలన్నీ అనేకానేక సామాజిక సమస్యల వలయాల్లో తమతమ వ్యక్తిత్వాలను సందర్భానుసారంగా ప్రకటిస్తూ మానవత్వం భిన్న కొణాలను ప్రదర్శిస్తాయి. ఇలా ఉండడం చూసి ఎలా ప్రవర్తించి ఉంటే సమాజం ఉన్నత పదాలవైపు వెలుతుందో ఆలోచించుకోమన్న సూచన పాఠకులకందిస్తాడు.

"ఎవర్నీ నమ్మకు ఈ మనుషులందరూ దొంగ వెధవలు - విష సర్పాలన్నది". తిలక్ సగటు పాత్రలు అభిప్రాయం "స్వార్థం కన్నా గొప్ప శక్తి ప్రపంచంలో లేదని తెలిసిపోయింది నాకు. ఈ ఆదర్శాలు, ఆశయాలు అన్నీ ప్రాథమిక స్వార్థానికి అంతరాయం కల్గించనంత వరకే" అన్నది. "సముద్రం లాంటిదే దరిద్రం కూడా అవతల ఒడ్డు కలబడదు". అన్నది దాన్ని అంటిపెట్టుకొని ఆవరించే ఆకలిని గురించి "రోగిష్ఠి ఆరోగ్యాన్ని గురించీ, ఆకలితో ఉన్నవాడు రుచికరమైన పిండి వంటల గురించి ఆలోచించకుండా ఏ చట్టమూ శాసించలేదు". అన్నది తిలక్ దుర్భిణి చూపుతో పసిగట్టిన సామాజికాంశాలు.

ఈ సందర్భంలో తిలిక్ 'కథా సాహిత్యం - కుటుంబ జీవనం' అనీ అంశంపై నా పరిశధన పత్రాన్ని రూపొందించ దలిచాను. ఇందులో భాగంగా, 'యవన్యం', అన్నకథలో కుటుంబ జీవితాన్ని విశ్లేషిస్తాను.

యవ్వనం - వివాహం ఐన తొలిరోజుల్లో దంపతులు ఒకర్ని విడిచి ఒకరు ఉండడానికి ఇష్టపడరు. అనే అంశం అంతర్లీనమై ఈ కథ సాగుతుంది. మనుషుల మన స్థత్వాల్ని అందునా స్త్రీ అంతరంగాన్ని అనుభవం కొద్దీ గుర్తించిన తిలక్. అనుభవ సారాన్ని ఈ కథలో అక్షరాలతో దృశ్యీకరించాడు బాలగంగాధరం.

ఈ కథలో ఉన్నవి రెండెప్రధానమైన పాత్రలు. అవి విశాల (భార్య) భర్త శాస్త్రీ. ఈ రెండు ఒకదానితో మరొకటి పోటిపడేట్లు చేసి రచయిత కథకు గొప్ప వన్నె తెచ్చాడు.

కథలోని విశాల ఈ విశ్వంలో ఉన్న సౌందర్యాన్ని అంతటిని తనలో ఈముడ్చుకున్న సొగసరి చూసేందుకు "ఆమే నడకలోని వయ్యారమూ, పెదవుల్లో పరవశించే మెరుపూ, పెద్ద వాల్జడలో కిలకిల నవ్వే పువ్వులూ, ఇవన్నీ రోజూ చూస్తూండే భర్త శాస్త్రీ హృదయంలోనే గిలిగింతలు పెట్టినై. ఆఫీసుకు సెలవు పెడదామా అని యోచిస్తూ బాధ్యత కుర్తోచ్చి వెనక్కు తగ్గాడు. అందాన్ని దాచుకోనే వీలుంటే దాచుకొందును అనుకొంటాడు అంతటి మనో హరి ఆమె". ఈ వేళ ఎంతో బావుందండి. సెలవుపెట్టండి" అంది విశాల వొళ్ళోకి జరుకుతూ. అంతే వెంటనే ఆలో

చల్లో పడ్డాడు శాస్త్రి. "సరే, కలం, కాగితం తీసుకురా" అన్నాడు. విశాల తీసుకు వచ్చింది. శాస్త్రి ఆమె కళ్ళల్లోకి చూశాడు. విశాల సౌందర్యం నవ్వింది. ఉత్తరం ముగిస్తుండగా శాస్త్రి ముఖకవలికల్లో మార్పులొచ్చాయి. పెద్ద ఇంజనీరు ఇన్‌స్పెక్షన్‌కి వస్తాడెమోనని తన ఉద్యోగం ఊడితే ముష్టెత్తుకోవాలనిపించి భరించలేని బాధకల్గింది. వెన్నెల, వెన్న చేతులతో రా, రా అని పిలుస్తుంటే, చీకటి మొండి దేహాన్ని కౌగిలించుకుంటున్నట్లుగా అనిపించింది తప్పని స్థితిలో వెళ్ళటానికి నిశ్చయించుకొని ఆమే గడ్డం పట్టుకొని ముద్దిడికొని విశా రేపే వచ్చేస్తాగా అంటూ యుద్ధ సైనికుడిలా గుమ్మందాటాడు. విశాలకు కోపం వచ్చింది ఉద్యోగం మీద. యవ్వనులకి ఉద్యోగమేమిటి అందుకే అడవుల్లో వుంటె ఏంత బావుండుననుకోని తన పిచ్చి ఆలోచనలకి తానే నవ్వుకుంది. ఉబుసుపోక బీరువా లోంచి పుస్తకాలు తీసి తిరిగి బీరువాలోకి విసిరింది. వెంటనే పెరట్లోకెళ్ళి రకరకాల పూలు కోసి కొన్ని జడ్లో తురుముకొని మరికొన్ని మంచంపై విసిరేసింది. తర్వాత ఊయలలో ఊగుతూ ఆకాశాన్ని అంటుకోవాలని తపించిది. ఈ క్రమంలో భర్త డ్రాయరు తెరచింది. పాటైపోయిన ఫౌంటెన్ పెన్నూ కాగితపు ముక్కలూ, స్నేహితుల ఫోటో ఉన్నాయి. వాటితో పాటు మరో కవరుంది. క్యూరియాసిటి ఎక్కువై తీసి చదివింది. "శ్రీమతి రత్తమ్మకు" అని వుంది ఆమె చెయ్యి వణికింది కళ్ళెర్రబడ్డాయి. ఈ రత్తమ్మ ఎవరూ? ఎంత చపలత్వం, ఎంత దొంగ బుద్ధి ఈ మగవాళ్ళది? అసూయతో, భయంతో కవరుచించి ఉత్తరం ఇలా చదివింది. శ్రీమహాలక్ష్మి సమానురాలైన రత్తమ్మ అత్తయ్యకు...... ఫక్కున నవ్వింది విశాల. ఎంత అనూమాన పడింది తనైతే- ఎప్పుడైనా భర్తకి ద్రోహం చేస్తుందా ఇంకా ఏం రాశారో ఈ ఉత్తరంలో....... నా భార్యా, నేనూ సుఖంగా ఉంటున్నాము. ఇదంతా నీ అశీర్వాద ఫలితం. నిజంగా అటువంటి పెర్ఫెక్టు - అంటే ఆదర్శ పూర్వకమైన ఎవరికీ లేదు. నాపూర్వజన్మ సుకృతం... (యవ్వనం)

ఆయనేంత మంచివారో.... కాకినాడ చేరి వుంటారు అక్కడ రోడ్డు కంకరా, గింకరా వేయిస్తారుట. ఇదేం ఇనస్పెక్షనూ బొగ్గుల ఇనస్పెక్షనూ, నేనే రాణినయితే - ఈ ఉద్యోకాలు తీయించేస్తాను. యవ్వనులకి తోటలూ, సరస్సులూ ఉన్నచోట నివాసం ఏర్పరుస్తాను. అబ్బ గడియారం ఒకటి కొట్టింది. విశాల మెల్లగా నిద్రలో జారుకుంది. మెల్కోనే సరకి ఐదు అయ్యింది. ఆమె కళ్ళలో లేత ఎరుపు ఛాయలు లోన అణగివున్న కోర్కెల తీవ్రతని ప్రకటిస్తున్నాయి. ఆమే ఊహల పరంపరలో ఏటో కొట్టుకోపోయి వివారించి ప్రపంచాన్నంత ఆమాంతగా హత్తుకోవాలని అనుకొని ఆకోరికకు భయపడి తనని తానే నిందించుకొని ఫిడెలు మ్రోగించింది.

ఇంతలో తలుపు చప్పుడైంది. ఫిడెలు ఆపి తలుపు తీయగా ఎదురుగా ఓ అందమైన యువకుడు.

"ఈ యింటి వారున్నారా అండి?"

"యెవరూ?"

"వెంకట్రామయ్యగారు"

"వెంకట్రామయ్యగారా... వెంకట్రావా..... పెద్ద బొజ్జ....."

విరగబడి నవ్విది విశాల (యవ్వనం)

యువకుడు నిశ్చేష్టుడై తెరుకుని నవ్వాడు. 'విశాల కొంటెగా' లేరండి అంది - ఆ గొంతులో పిలుస్తోన్న వేయి చేతులు కనబడ్డాయి ఆ యువకుడికి. ఎకడికైనా బస మార్చారా అన్నాడు! అవును ప్రక్కవీధిలో వుంటున్నారు. అతడు కదల్లేక తదేకంగా చూస్తుండిపోయాడు. ఆమె సిగ్గుపడి కళ్ళు పైకెత్తి దింపింది, పెదవులు వణికాయి. అతడు మళ్ళీ వస్తానంటూ నవ్వుతూ వెళ్ళాడు. విశాల ఒక్కసారిగా పునరాలోచనలో పడింది. ఒక్కసారిగా భయము, పశ్చాత్తాపము ఏకకాలంలో కలిగాయి. అద్దం ముందుకెళ్ళి కళ్ళుపైకెత్తి దించగా ఇంకేముంది అదే అర్థం స్ఫురించింది. ఎంత ద్రోహం అనుకుంటూ... వాడొస్తాడా? వస్తే చంపేస్తా అనుకుంటూనే పాపం అందగాడు అని తలుపులన్ని బిగించుకుంది.

ఆకలిగా ఉండటంతో సృష్టిగా భోంచేసి పొందాను లోంచి తమలపాకులు తిసి వేసుకుంది. లైట్లు ఆర్పింది తిరిగి ఆన్ చేసింది. బొమ్మలు పత్రిక తీసి చదవడం మొదలు పెట్టింది. ఐనా ఆమేలో ఆందోళన పోలేదు. వాడు వస్తాడేమో.... కాని తలుపులన్నీ గడియపెట్టింది కదూ! ఎనిమిది, తొమ్మిది, పది అయ్యింది. ఇంక వాడు రాడేమో అనుకొని వీధి తలుపుకేసి చూసి నిర్భయంగా పడుకుంది. ఇంతలో సముద్రములో చిన్న నావ, దాంట్లో తనూ, భర్త.... తుఫాను. నావ తలక్రిందులైంది. ఆ కలకి ఆమె అదిరిపడింది కన్ను విప్పింది. ఎదురుగ్గా అతను... నొక్కునొక్కుల జుట్టూ సిల్కు లాల్చీ... చేతికి వాచి'' (యవ్వనం)

ఎవరు నువ్వు, ఎందుకొచ్చావు, ఎలా వచ్చావు అంటు అరిచింది.

విశాలా! భయమేలా దొడ్డితలుపు తెరిచి ఉంటే నువ్వెలా ఉన్నావో అని చూద్దామని వచ్చా. వెళ్ళక ఉంటానా అన్నాడు ప్రేమగా.

''వెళ్ళిపోండి వెళ్ళిపోండి''

''నువ్వెందుకు పిలచావు?''

''పోండి లేకపోతే అపాయం... బుద్ధి వుండక్కర లేదూ?''

''తిట్టటానికి పిల్చావా? పోనీ వెళ్తాను'' అంటాడు ఆమెనే చూస్తూ... బదులివ్వలేదు ఆమే దాంతో నవ్వుతు మీద చేయి వేశాడు. ''ఫో నీచుడా'' అని అరిచింది కాని ఆస్పర్శ ఆమెలో తీవ్ర సంచలనం కలిగించింది అతను చాతుర్యంతో ఆమెను ఒడిలోకి తీసుకున్నాడు. ఆమె లొంగిపోయింది.

తెల్లారి లేచేసరికి ఆమె హృదయం బరువెక్కింది. తెలియని ఆవేదనతో, దోసివలె, ఆమే నీడను ఆమె చూసుకొని భయపడింది. దుఖంకట్టలు తెంచుకుంది. ఏడ్చిఏడ్చి సొమ్మసిల్లి పోయింది. మధ్యాహ్నానికి కళ్ళు తెర్చింది. ఎంతో బలహీనంగా ఉంది, గత రాత్రి సంగతి స్ఫూరణకు వచ్చింది. పాపభయమూ పశ్చాత్తాపమూ రెండు కలిగాయి. ఆకలి సంగతి పక్కన పెట్టి ఏడుస్తూ పడుకుంది.

ఈ క్రమంలో ''విశాలా'' అనే కేక వినబడి తుల్లిపడి లేచింది. ఎదురుగా నిప్పులు కక్కుతూ భర్త నిల్చోనిను న్నాడు. విశాలా! గజ గజ వణుకుతూ కంగారుగా కాళ్ళపై పడిపోయింది. ''క్షమించడి నేను తప్పు చేశాను శిక్షించండి. తెలియక - తెలియక చేశాను'' (యవ్వనం) అన్నప్పటికి శాస్త్రీ ఆమె జుట్టు పట్టుకుని వీధిలోకీడ్చి వేశాడు. ఆమె 'క్షమించరూ' అని వేడుకుంటున్నా శాస్త్రి తలుపు గడియ వేశాడు.

వారం గడిచాక శాస్త్రీ కి ఒక ఉత్తరం వచ్చింది. అందులో ''మరచిపోయారా మీ గత జీవితాన్ని. ఎవరి జీవితంలో లేవు యీ తప్పులు? అయినా మిమ్మల్నే ప్రేమించాను. ఈ ఉత్తరం మీకు చేరేటప్పటికి గోదావరి తల్లి ఒడిలో వుంటాను. ఆ పవిత్ర జలం అనేక మంచి పాపులకు ఆశ్రయమిచ్చింది నాకున్నూ.....

ఉత్తరం పట్టుకొన్న అతని చెయ్యి వణకింది.

తిలక్ ఈ కథను రాసి దాదాపు ఎనిమిది దశాబ్ధాలు కావస్తుంది ఐన నేటికి ఇది సరికొత్త కథే. కుటుంబ వ్యవస్థని, కట్టుబాట్లని, మానవ సంబంధాల్ని, విలువల్ని, ఆచారాల్ని, సాంప్రదాయాల్ని నిత్య నూతనంగా చెప్పడం తిలక్ విశిష్టత.

కథలో స్త్రీ లాలిత్యాన్ని మృధు మధురంగా పరికిస్తూ ఈ 'యవ్వనం' కథను మలిచినారు. దీంతో పాటు అదుపు చేసుకోలేని శారీర కోర్కెలున్న భార్య బాధకి ఆ కోర్కెల్ని తీర్చలేని భర్తగాడని ఇమిడ్చి కథను నడిపిస్తునే ఆలుమగల మధ్య అనురాగాన్ని, ఆరాధన భావాన్ని భారతీయ వివాహవ్యవస్థ ప్రత్యేకతని దెబ్బ తీయకుండా చిత్రించారు. దాంతో పాటు భర్తె సర్వస్వం అనుకున్న విశాల శారీరక వాంఛల తాకిడికి తాళలేక అదుపుతప్పి తప్పటడుగు వేసి

క్షమించమంటు ప్రధేయపడే స్త్రీమూర్తులు ఉన్నారని చేప్తూనే భార్యను బయటకు తోసేసి తలుపులు మూసేసిన శాస్త్రీ వంటి భర్తలున్నారని తెలియ జేశారు. ఈ లోకంలో తప్పులు చేయనివారంటూ ఉండరు. ఆ తప్పుల్ని సరిదిద్దుకొని మనుషులుగా మెసలుకుంటే అందరూ మహనీయులు కాగలరనే దృక్పదంతో తిలక్ ఈ కథను నడిపించడం ప్రశంశిలు దగ్గ విషయం. ఇటువంటి కథలు రాయడంలో ఇయనకి ఇయనే సాటి.

★★★

# ఎ.విద్యాసాగర్ భద్రాచలం మన్నెం కతలు - వస్తు వివేచన

– డా॥. పి. భగ్గు నాయక్, పోస్ట్ డాక్టోరల్ ఫెలో, తెలుగు శాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

డా.అంగులకుర్తి విద్యాసాగర్ గారు రచించిన "భద్రాచలం మన్నెం కతలు" జనవరి 1993లో ప్రియదర్శిని ప్రచురణలు ద్వారా మొదటి ముద్రణ పొంది, 2006వ సంవత్సరంలో మూడవ ముద్రణ పొందింది. ఈ కథలు రాయడానికి ముఖ్య కారణమైన వారు కోయలు, కొండరెడ్డి గిరిజనులు తమ సమస్యలకు తామే పరిష్కారం చూపిన స్ఫూర్తిమంతమైన నాయకులని, వారిని ప్రోత్సహిస్తే తమ గిరిజన సీమలను తామే, తమకవసరమైన రీతిలో తీర్చి దిద్దుకోవడానికి పూనుకుంటారని అధికారి అయిన రచయిత స్వీయ అనుభవం ద్వారా చెబుతున్నాడు.

గిరిజనులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చెప్పిన వారిలో సున్నం చంద్రమ్మ, సొందల గంగిరెడ్డి, చినరామయ్య, సున్నం సిరిమప్ప, సీతమ్మ, పాయం పున్నమ్మలు అధికారి దగ్గరకు వచ్చి తమ సమస్యలను, వాటికి అవసరమయ్యే పరిష్కారాలను వాళ్ళే సూచించిన గిరిజనులు. ప్రకృతి ఒడిలో హాయిగా బతికే తమకు అధికారులు ఏమి చేయాల్సిన అవసరం లేదని, తమ మానాన తమను ఒదిలేస్తే తమ బతుకును తాము హాయిగా బతుకుతామని మెజారిటి గిరిజనులు అభిప్రాయపడడాన్ని గమనిస్తే వారి అనుభవ వెతలు ఏ విధంగా ఉన్నాయో, వాటికి పరిష్కార మార్గాలు వెతికే క్రమంలో ఎదురైన అనుభవాలను రచయిత ఏ విధంగా చిత్రించాడో పరిశీలించడమే ఈ పత్రం ఉద్దేశం.

## వస్తు వివేచన :

గిరిజనులు చెప్పిన అనుభవ వెతలను తెలియజేసిన ఈ భద్రాచలం మన్నెం కథలలో తీసుకున్న వస్తువును విశ్లేషణ చేస్తాను.

## ఫారెస్టు అధికారులు పెట్టే ఇబ్బందులు :

కూటూరు సర్పంచి బిడ్డ అయిన చంద్రమ్మ గిరిజనాభివృద్ధి సంస్థ వారు ప్రోత్సహిస్తున్న వెదురు బుట్టల తయారి కార్యక్రమాన్ని కోయలు, కొండరెడ్ల తరపున నిర్వహిస్తుంటుంది. గిరిజనులు నివసించే గూడెంలు కొండ పైన ఉండడం, గిరిజనాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన వెదురు డిపో కొండ కింద ఉండడంతో గిరిజనులు రోజు కొండ దిగి వెదురును ప్రభుత్వం దగ్గర తీసుకొని కొండ మీదకు తీసుకుపోవడమనేది "కొండకు కట్టెలు మొయ్యడం" లాంటిదని వాపోయిన సున్నం చంద్రమ్మతో "అది కాదమ్మా నాకు కాస్త వివరంగా చెప్పు. కొండకు కట్టెలు మొయ్యడమేమిటి? అర్థం లేని పని కదా! ఎవరన్నారు అలా చెయ్యమని" అని కాస్త ఆశ్చర్యంగా అడిగాన్నేను.

"అట్లేనే ఉన్నట్టుంది సారూ, ఫారెస్టు సార్లు జెప్పే మాట, కొండ కింద డిపోల కొచ్చి ఎదురు బొంగులు తీసుకోవాలంట. లేకుంటే బుట్టలల్లొద్దంట"

యిప్పటికి నాకర్థమయ్యింది సమస్యేమిటి అనేది ఒకే ప్రశ్నకు ఉండే రెండు జవాబుల్లో ఎంత తేడా? ఇక్కడే గిరిజనులకూ, చట్టాన్నీ, నిబంధనలనూ సమయోచితంగా అర్థం చేసుకోలేని ప్రభుత్వ అధికారులకూ పేచీ వచ్చేది" (విద్యాసాగర్, 2006:41) అంటూ ఐటిడిఏ పివో గారు గిరిజనుల బాధల్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలని, గిరిజనులు అడవిలో వెదురు బంగులు కొట్టి అల్లిన బుట్టలను సంతలో అమ్ముకొని వారికి కావలసిన వస్తువులు కొనుక్కుంటారు. గిరిజనుల దగ్గర తక్కువ దరకు బుట్టలు కొని అంతకు ఐదు రెట్లకు వ్యాపారులు అమ్ముకుంటుండడంతో, గిరిజనులకు గిట్టుబాటు ధర

ఇవ్వడం కోసం గిరిజనాభివృద్ధి సంస్థ వారే గిరిజనుల దగ్గర బుట్టలు కొని, సింగరేణి కాలరీస్‌కి సరఫరా చేస్తు న్నారు. అయితే రాయల్టి కట్టకుండా వెదురు బొంగులు కొట్టొద్దని అటవీ శాఖ వారు చెప్పడంతో, గిరిజనులు వెదురు కొట్టుకోవడం, బుట్టలు అల్లుకోవడం, వాటిని అమ్ముకోవడం మాకు వ్యాపారం కాదు, అది మా జీవనం అంటారు గిరిజనులు.

అయితే గిరిజనులు అడ్డదిడ్డంగా వెదురు నరుకు తారని, అలా అయితే కొన్నాళ్ళకు అడవి అంతరిస్తుందని ఫారెస్టు అధికారులు అంటే "పేపరు బోర్డోళ్ళు నరికిన ఎదురు తోపులు జూడండి సారు. అక్కడ మళ్ళీ ఎదురు మొలుస్తదా? మేము మా తాతల తండ్రునాట్నుంచి ఎదురు కొడ్తున్నమా లేదా? మేము ఎదురుగొట్టిన దగ్గర ఆడివెండిందా? రోజుకు లారీలకు లారీలు పేపరు బోర్డోళ్ళు కొట్టుకుంటే ఎండని అడవి మేము పొట్టకూటికి రోజుకు పది బొంగులు గోడితే ఎండుద్దా? తరుగుద్దా?" (విద్యాసాగర్, 2006 : 42) పేపరు మిల్లు కోసం కూలీలు కొట్టిన వెదురు పొదను, బుట్టలల్లడం కోసం గిరిజనులు కొట్టిన వెదురు పొదను చూపిస్తూ గిరిజనులు కొట్టిన పొద మళ్ళీ చిగురిస్తుందని తాత ముత్తాతల కాలం నుండి వెదురు కొట్టి జీవిస్తున్నమని అప్పుడు నాశనం కాని అడవి ఇప్పుడెలా అంతరించిపోతదని అధికారులను అడుగు తారు గిరిజనులు.

ఇటు అటవీ శాఖ వారి వాదనలు, అటు గిరిజనులు చెప్పిన విషయాలను గురించి ఆలోచించి చివరకు కూన వరం దగ్గర వెదురు ఫారం ఏర్పాటు చేయడానికి అధి కారికి అడుగడుగున ఆటంకాలు ఏర్పడగా గిరిజనులతో మంచిగా మెలిగితే వారే తమ సమస్యలను తెలుపుతారని విషయాన్ని "మొత్తానికి అడవిలో ఫారం చేసింగ్రు సారూ" అనడాన్ని కొండకు కట్టెలు మొయ్యమంటరా సారూ? కథ తెలియజేస్తుంది. గిరిజనుల గురించి ఆలోచించి వారికి ఆసరాగా నిలవడం వారి జీవితాలలో వెలుగులు నిండాలని కోరుకోవడం అధికారి నిబద్ధతను చాటి చెబు తుంది.

అదేవిధంగా "శాపలు దాగి సెరువెండుద్దా సారూ" కథలో పాయం పున్నమ్మ ఆధ్వర్యంలో లక్ష్మీపురంకు చెందిన గిరిజన స్త్రీలు ఐటిడిఏ పివోను లోను ఇవ్వమని అడిగి

"బర్రెల లోను ఇస్తే అందరం మంచిగా మేపుకొని పాలు అమ్ముకుంటామని చెప్పగా, పాలు ఎక్కడ అమ్ము తారని అడిగితే "మేం పాల్టెక్కిక్కు సార్లకమ్ముతం. నువ్వవు నంటె యింత మంది పాలమ్మితే కొనే వాళ్ళుండాల గదా బూర్గంపాడు దగ్గరెకద. కొంతమంది అడికిబయి అమ్ము కుంటం. భద్రచలం దార్లో లాగే మలుపులో వోటల్లున్నయి గద. వాళ్ళక్కూడ బోస్తం" అంది తెలివిగా పున్నమ్మ.

తమకేది అనుకూలమో, దాన్ని ఎలా నిర్వహించు కోవాలో, ఏమైనా యిబ్బందులస్తే వాటినెలా ఎదుర్కోవాలో యింత జాగ్రత్తగా ఆలోచించుకొని అది యిస్తే మేము ఖచ్చితంగా ఏదో సాధిస్తామంటూ తామంతా కలిసి ఏదో ఒక పని చేయదలుచుకున్న ఈ కోయ మహిళ ఉత్సా హాన్ని యింకా పరీక్షించడం అనవసరం అనిపించింది" (పుట : 73) ఒక ప్లాన్ ప్రకారం పనిని కేటాయించుకోవడం, అందర్నీ ఒప్పించి ముందుకు వెళ్ళడం, సమిష్టి నిర్ణయాలు తీసుకోవడం నాగరిక ప్రపంచంలోని వాళ్ళలాగా తెలివిగా, హుందాగా ఒక గిరిజన మహిళ పక్కా ప్రణాళిక ప్రకారం అధికారి ముందు ధైర్యంగా చెప్పడంతో గిరిజన స్త్రీ చైతన్యాన్ని చూసిన అధికారి వాళ్ళలో మార్పు కోసం చేస్తున్న ప్రయత్నాలు సఫలమవుతాయనే భరోసా కలుగుతుంది. అయితే అధికారులకు ఉండే అధికార పరిధి, పరిమితుల దృష్ట్యా అందరికి బర్రెలు ఇవ్వడం కుదరదని అనడంతో మేకలన్న ఇవ్వమని అడుగుతారు. అప్పుడు పివోగారు మేకలను మేపడం వలన అడవి అంత రించిపోతుందని, మేకలను అడవిలో అనుమతించొద్దని ప్రభుత్వం చేసిన విధాన నిర్ణయాన్ని తెలిపినప్పుడు పాయం పున్నమ్మ "బాగ జెప్పినవు సారు ఫారెస్టు సార్లొం చ్చింతరవాత బుట్టినాయి మేకలు? తాతలు ముత్తాతల నాట్నుంచి మేకల్లేవు? అయి అడవిలో మేస్తలేవు?

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

యిప్పుడు ఫారెస్టు సార్లు మేకలు మేస్తే అడవి దరుగుదంటే శాపలు దాగి సెరువెండిందన్నట్టుంది నాయనా'' (పుట : 76) అని అనేసరికి అధికార్లు ఏం మాట్లాడాలో తెలియక అలాగే ఉండిపోవడాన్ని స్థానికుల అవసరాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకోక పోవడం వలన ఇలాంటి ఇబ్బందులు కలుగుతాయని, అడవిలో ఉండే వాళ్ళను దృష్టిలో పెట్టుకొని ఏ నిర్ణయమన్న ఉండాలనే విషయాన్ని ''శాపలు దాగి సెరువెండుద్దా సారూ'' కథ తెలియజేస్తుంది.

## సంస్కృతి-ఆచారం :

ఐటిడిఏ భద్రాచలం పరిధిలోని పైడిగూడెంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రంలో భూములు పంచాలని నిర్ణయించే మీటింగుకు సొందల గంగిరెడ్డి ఇద్దరు భార్యలతో వచ్చి ఉండడం చూసిన పివోగారు మీటింగుకు ఇద్దరు భార్యలను తీసుకొని వచ్చావని ''అంటే నీవు వాళ్ళిద్దర్నీ చేసుకున్నావా? అవును ఇద్దర్ని చేసుకోకూడదని చట్టముంది తెలుసా? అన్నాను కొంచెం తెచ్చిపెట్టుకున్న కోపంతో నిజానికి నాకు అతని అమాయకత్వానికీ, ధైర్యానికి ఆశ్చర్యం కలిగింది.

''తెలవదు అయినా యిద్దరుంటే తప్పా? ఇద్దరుండాల సారు. పతివాడికి యిద్దరుండాల. ఊరు బయలు ఎల్లినప్పుడు ఎంట ఉండే దానికొకరు. యిల్లు జూసుకొనే దానికొకరు''......

''నాగరికులమని చెప్పుకునే మన పద్ధతులూ, కట్టుబాట్లూ, ఆచార వ్యవహారాలూ వాటిని సమర్ధిస్తూ ఒక్కోసారి మన మనస్సుకు తప్పు చేస్తున్నామని తెలిసినా సంఘం కోసం, సంఘం మెప్పు కోసం తప్పులనే ఘనంగా సమర్థించుకొనే మనకూ, చేసే ప్రతి పనిలో ప్రయోజనమేంటో సహజంగా చూపించగలిగే అనాగరికులని చెప్పబడే ఈ సహజమైన మానవులకూ ఎన్ని తరాల తేడా యోచనల్లో? వ్యక్తీకరణల్లో? ఎంత మామూలుగా చెప్పాడితను ఇద్దరుండాల సారూ అని'' (పుట : 53)

దీని వలన గిరిజనులలో బహూభార్యత్వం ఉందని, రెండు పెళ్ళిళ్ళు చేసుకోవడం నేరం కాదని తెలుస్తుంది. గిరిజన గూడెంలలో ఇంటిని చూడడానికి ఒకర్ని, పొలం పనులు చేయడానికి మరొకరిని గిరిజనులు పెళ్ళి చేసుకుంటారని ఈ ''ఇద్దరుండాల సారూ'' కథ ద్వారా తెలుస్తుంది. అందుకే మరొక చోట మనిషిని మనిషి వంచించనంత వరకూ, మనిషిని మనిషి హింసించనంత వరకూ ఏ ఆచారమూ, ఏ నమ్మికా తప్పు కాదేమో!...ఒక జాతి నమ్మకాలు, ఆచారాలు తప్పు, ఒప్పు అని చెప్పడానికి మనమెవరం? అని అంటాడు రచయిత. దీని వలన ప్రభుత్వాలు, చట్టాలు తెలియని గిరిజనులు తమ అవసరాలకు, ఆచార వ్యవహారాలకు, నమ్మకాలకు, కట్టుబాట్లకు అనుగుణంగా తమ వివాహ పద్ధతులను అనుసరిస్తున్న తీరును ఈ ''ఇద్దరుండాల సారూ'' కథ తెలియజేస్తున్నది.

## అటవీ రక్షణ :

అదేవిధంగా కూసున్న కొమ్మ కొట్టుకుంటామా సారూ? కథలో కూడా అడవిలో నివసిస్తున్న గిరిజనులు తమ అవసరాల కోసం చెట్లను కొట్టి ప్రకృతికి హాని కలగని విధంగా వ్యవహరిస్తే, అక్రమార్జనే ధ్యేయంగా అక్రమంగా బడా బాబుల అండతో ఇష్టమొచ్చిన రీతిలో కలపను అక్రమ రవాణా చేసేవారు గిరిజనేతరులు, కాంట్రాక్టర్లని ప్రభుత్వ అధికారి తెలుసుకొనే కథ ఇది.

గిరిజనులు నివసిస్తున్న అడవిలో గిరిజనులకు పోడు కొట్టుకునే హక్కు లేదు. అవసరం కోసం చెట్టు కొట్టుకునే అవకాశం లేదు. కాని గిరిజనేతరుడు, గిరిజన గూడెలలో, అడవిలో వచ్చి గిరిజన్నునే కూలీగా చేసుకొని అడవి నరుకుతున్న పట్టించుకొనే నాథుడు ఉండడని, రచయిత వీరాస్వామితో చెప్పిస్తాడు. గిరిజనులను ప్రభుత్వం అడవుల నుండి పంపేస్తున్నది. అనవసర కేసులు పెట్టి హింసిస్తున్నారు. ఎండిపోయిన చెట్ల మొదళ్ళను అడవి జంతువుల నుండి రక్షణ కోసం, చీకటిలో వెలుగు కోసం కాల్చడం కూడా నేరమేననే అధికార్ల కంటికి రాత్రికి రాత్రే

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

మాయమవుతున్న వన సంపదకు కారణం మాత్రం కనుక్కోలేని పైనాన్ని గిరిజనుల ద్వారా తెలుసుకోవాలను కున్న అధికారి రాజీవ్ నగర్ చిన్నరామయ్యతో మరి చెట్లు గొడుతున్నారు గద అంటే "సారూ సెట్లు గొడుతున్న మాట నిజమే గానీ, ఒక్క కోయలు గొడతలేరు సారూ. మేం కొడితే కేసులు బెడతారు, దండగేస్తరు. కాలనీలిచ్చింద్రు గవర్మెంటోళ్ళు దానిగూడ కొయ్య గొట్టనిస్తలేరు. యిన్నీ సెక్కుపోస్టులుండీ నాన్‌ట్రైబు లారీలకు లారీలు సెట్లు దోల్తడు. మేం బతకడానికి పోడు గొడితే ఫారెస్టు సార్లు కేసులు బెడతరు" (పుట:101) నాన్‌ట్రైబుకు అడవి నరుక్కో నికి అవకాశం ఇచ్చి, ఆ తరువాత టేకు, నీలగిరి చెట్లు నాటితే వాటి కింద గడ్డి కూడా మొలవకుండా ఉంటుం దని, అమ్ముకునేటోడికి అడవిని ఇచ్చి, బతకడానికి చెట్లు కొట్టినోళ్ళ మీద కేసులు బనాయిస్తారని పైగా గిరిజనులకే చెట్లు పెంచమని చెబుతున్నారని, మరి నాన్‌ట్రైబుకు ఎవరు చెబుతున్నారని చినరామయ్య తన ఆవేదనను అధికారికి తెలియజేస్తాడు.

అదేవిధంగా పోడుగొడితే అడవి తరుగుతుంది గదా" అని ఆఫీసరు అడిగిన ప్రశ్నకు వసంతవాడ వెంకటేశ్వర్లు "నేనొప్పుకోన్సార్ కోయలు గొడితే అడివెండే పనైతే మా తాతల నాటికే అడివెండును గద సార్. యింటికి వాసాల కోసం గొడతరు. దున్నుకోను గొడతరు. అయినా అవి కూడా గొట్టద్దని ఫారెస్టు సార్లు జెప్పబట్టింద్రు గదా. కొట్టినొల్ల మీద కేసులు బెడతుండరు గద. ఎప్పుడో మా తాతల కాలం నుండి పోడు గొట్టిన భూములకు యిన్నేండ్లకూ మాకు పట్టలిస్తలేరు సార్. ఈ లోపల నాన్ ట్రైబు ఆ భూమి దీసుకుంటడు. ట్రైబు ఎక్కడికి బోతడు సార్. భూవెదుక్కుంట యింకాస్త అడవిలోకి బోతడు".

మరి కొత్తగా యింకాస్త అడవి గొడతడు గద" అన్నాన్నేను.

"కొట్టకేం జేస్తడు సార్. మా మండలం గోదారి పక్కనే ఉండది గద. మాకెంత మందికి భూములున్నాయి గోదావరి పక్కన. ఆ భూములన్ని ఒకప్పుడు మావే గద యిప్పుడు నాన్‌ట్రైబు చేతిలో ఉన్నాయి. మేం అడవిలో బుట్టినం. కూసున్న కొమ్మ గొట్టుకుంటమా సార్. అడవి కాపాడుకోవాలని మాకు దెలుస్సార్. కాని మా మాట యినేటోడెవడు (పుట : 99) అని ఒక సామాన్య గిరి జనుడు ఆవేదన చెందుతాడు. అంతేగాకుండా అడవి లేకపోతే కోయలకు జిగురు, ఇప్పపువ్వు దొరకదనిఅవి లేకుండా గిరిజనులు బతకరని తెలుసునని అందుకే మీరు చెప్పినట్టు మేం నడుచుకుంటున్నామని, కాని రాత్రికి రాత్రే నాన్‌ట్రైబు, కాంట్రాక్టరు వచ్చి గిరిజనుల చేతనే అడవి కొట్టించుకొని కోటీశ్వరుడు అవుతున్న అడిగేవారు లేరని, గిరిజనులు పొట్టకూటి కోసం, బతకడం కోసం అడవిని నరుకుతున్నారని వారి వలన అడవికి ఏ మాత్రం హాని లేదని "కూసున్న కొమ్మ కొట్టుకుంటామా సారూ?" కథ ద్వారా తెలియజేస్తున్నాడు.

## గిరిజన స్త్రీ మోసపోవడం :

ఐటిడిఏ అధికారి దగ్గరకు ఆశ్రమ పాఠశాల టీచర్ భార్య రత్నకుమారి వచ్చి తన భర్త కోయ పిల్ల వలలో వేసుకొని మూడేళ్ళ బిడ్డను కనిందని, తనకు అన్యాయం జరిగిందని పిర్యాదు చేస్తుంది. అంతేకాకుండా తల్లీ బిడ్డను నువు చూసుకుంటావా లేదా అని ఆ గూడెపోళ్ళు నా భర్తను బెదిరిస్తున్నారని, కోయలు బాణాలు వేసి చంపుతరట కద అన్న గిరిజనేతర స్త్రీ మాటల్లోని కోయల పట్ల కసి, ఏవగింపును, అభిప్రాయాన్ని తెలుసుకున్న రచయిత ఆలోచనలో పడతాడు."గిరిజనేతరుడైన పర పురుషుణ్ణి వలలో వేసుకోగలిగే కోయ స్త్రీలున్నారా? ఆ సంబంధం వల్ల పిల్లలు పుడితే ఆ తల్లీ బిడ్డలను చూసు కోకపోతే కోయలు బాణాలు వేసి చంపుతున్నారా? యివి రెండు జరిగే పనైతే కోయలు ఈనాడు కోయలుగా ఉండేవారు కాదు గదా! సరే, ఏమైనా తన భర్త తప్పు జరిగిందని తెలిసినా ఏ భార్య నోటి గుండా తన భర్త, తప్పు చేశాడనే మాట వస్తుంది? అందుకే తగినసహాయం చేస్తాలేమ్మా అని చెప్పి ఆమెను పంపించి వేశాను" (పుట : 86, 87) అని ఆవేదన చెందుతాడు.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కోయ స్త్రీ రాజమ్మను తనకు వివాహం కాలేదని నమ్మించిన టీచర్ బాలకృష్ణ ఆమెను ఒక బిడ్డకు తల్లిని చేసిన మూడు సంవత్సరాల తరువాత అతనికి ముందే భార్యాపిల్లలు ఉన్నారని తెలుసుకొన్న గిరిజన స్త్రీ, అంత మోసం చేసినా నికృష్టుడితో పట్టణానికి వెళ్ళడానికి భయపడిన కోయ రాజమ్మ హాస్టల్లో ఏదో ఒక చిన్న ఉద్యోగం ఇమ్మని ఐటిడిఏ పివోను అడుగుతుంది. ఆమె వెంట వచ్చిన రామారావుతో ఏమంటావని అడిగితే "ఏమనేది సార్, మగవాడు తప్పు గట్టేస్తే ఆడపిల్ల కొచ్చిన మచ్చ మాసిపోతుందనుకునే అమాయకపు జాతి సార్ వీళ్ళది" ఈ అమ్మాయి అతనితో తిరిగేటప్పుడే మీ సంగతేమిటి అని అతన్ని నిలదీసి ఉంటే ఒక బిడ్డ పుట్టే దాకా వచ్చి ఉండకపోవును. యిట్లా జరిగిందని తెలిసినాక ఊరికి తప్పుగడితే ఆపైసల్తో వీళ్ళు తిని, తాగి జరిగిందంతా మర్చిపోతారు. అట్లానే మర్చిపోయినారు కూడా"(పుట:91) కోయకన్నెలు మోస పోయే తీరును, వారి అమాయకత్వాన్ని కోయ వాళ్ళ సంప్రదాయం ప్రకారం ఎంతో కొంత డబ్బు ఇస్తే చేసిన తప్పుకి పరిహారం లభించినట్లుగా భావిస్తారని తెలుసుకొని రాజమ్మ కూతురు పేర పదివేల రూపాయలు బాలకృష్ణ చేత ఫిక్స్డ్ డిపాజిట్ చేయించి,కూతుర్ని ఎప్పుడైనా చూడొచ్చని కాని రాజమ్మతో ఇక ఎలాంటి సంబంధం ఉండదని తీర్పు ఇస్తాడు.

కాని ఒక స్త్రీ మోసపోతే పదివేల రుపాయలు ఆ అన్యాయాన్ని అరికట్టకలవా? గిరిజన ప్రాంతంలో భూమి కోసం కోయ స్త్రీలను పెళ్ళి చేసుకొని, బానిసలుగా చాకిరీ చేయించుకుంటున్న పరిస్థితులను తెలుపుతూ, గిరిజనేతరుడు తప్పు కట్టేస్తే ఎంత మంది స్త్రీల జీవితాలైనా బలి కావలసిందేనా? అనే అంతర్మథనం చెందడాన్ని చూస్తే గిరిజన సమాజపు స్త్రీలు పడుతున్న అగచాట్లు, మోసపోతున్న తీరును "కోయకన్నె" కథ కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది. గిరిజన సమాజాన్ని చాలా దగ్గరగా పరిశీలించి, విశ్లేషణ చేసిన తీరును ఈ కథ తెలియజేస్తుంది.

## గిరిజనుల భూమి సమస్య :

కొత్తగూడెం దగ్గర గరిమెళ్ళపాడులోని గిరిజనులకు ఉద్యానవనాలు, పట్టుపరిశ్రమల్లో శిక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫారానికి పోయిన అధికారికి నడుం వంగినా పనిచేస్తున్న చింత మల్లమ్మ కనిపించగా ఈ వయసులో పని చేయగలుగుతున్నావా అంటే "కన్నపేగూ, బూవి తల్లీ వొదిలిపెట్టవయ్యా అందుకే యిక్కడున్న. కొడుకున్నడు మొగుడు కాలం జేసిండు. కొడుకు కలేరిలో బగ్గు బాయల పన్జేస్తడు. దున్నెటోడు లేడు గాని యింటి పేరూ, కాస్త బూవీ నిలబడాలని ఎప్పుడనిపిస్తది. అందుకే యి బాధంతా అంది దాదాపు అరవై ఏళ్ళు పై బడిన మల్లమ్మ" (పుట : 65) భూమి తల్లితో గిరిజనులకు ఉన్న అనుబంధం మల్లమ్మ మాటల్లో వ్యక్తమవుతున్నాయి. ఎంతో కొంత భూమి ఉండాలని ప్రతి గిరిజనుడు తపన చెందుతాడు. కొంత భూమి కోసం, అందులో పండే పంట కోసం గిరిజనుడు పడే అవస్థ వర్ణనాతీతం. ఆరుగాలం శ్రమించి, రెక్కలు ముక్కలు చేసిన భూమి తనది కాకుండా పోతే ఆ బాధ చెప్పుకోలేని విధంగా ఉంటుంది. అందుకే మల్లమ్మ ఫారంలో కలిసిపోయిన భూమిలో పనిచేస్తుంది. ఆ భూమిని తిరిగి ఇవ్వడానికి వీలవుతుంది? అని అడిగిన అధికారికి అలా అయితే డెబ్బై రెండెకరాల్లో సగం భూమి ఇవ్వవలసి వస్తుంది సార్ అంటారు కింది స్థాయి అధికారులు. అంటే గిరిజనుల భూమిని గిరిజనేతరులే కాదు అధికారులు కూడా తీసుకోవడాన్ని ఈ "భూమికోసం" కథ తెలియజేస్తుంది. భూమిని అధికారులు ఎందుకు తీసుకుంటున్నారో కూడా తెలియని అమాయక గిరిజనులను భయపెట్టి ఎలా తీసుకున్నారో మల్లమ్మ మాటల్లోనే "గవర్నమెంట్ సార్లొచ్చిన్రు. యామన్నరంటె మాకేవెరిక మసుకూరోల్లని దొలిచ్చినరు పట్టా చేతికియ్యమన్నరు. ఏం యింత కాడికొస్తదనుకున్నమా పట్టదీసుకొని అంగూటం జెయ్యి అంగూటం జెయ్యి అన్నరు.

మరి ఎందుకు తీసుకొంటున్నారో మీకు చెప్పలేదా? మాకు జెప్పలే అంగూటం జెయ్యమన్నరు. బూవులు

వొయినయ్యన్నరు.. (పుట : 68) గిరిజనులంటే అమాయకులని, లోకం పోకడ తెలియని వాళ్ళని భావించే అధికారులు వాళ్ళ భూమిని ఎందుకు తీసుకుంటున్నారో కూడా చెప్పకుండా, భూమి పట్టాలను లాక్కోని సంతకాలు తీసుకొని మీ భూములన్ని పోయినవి అని చెప్పడం ద్వారా గిరిజనులు ఎలా మోసపోయారో తెలుస్తున్నది. ఉన్న భూమి కాస్తా పోయిన తరువాత పోడు కొట్టిన గిరిజనులను ఫారెస్టు అధికార్లు పెట్టిన కేసులతో చివరకు జైలు పాలైన గిరిజనుల దీనగాథ ఇది.

అధికారులు ఇస్తామన్న భూమి ఇవ్వలేదు, కొత్తగా కొట్టుకోనీకె అవకాశం లేక ఫారంలో పనిచేస్తున్న గిరిజనులను చూసిన తరువాత "బీదవాళ్ళకున్న కాస్త భూమి ఎప్పుడు పోయినా, ఎలా పోయినా పోయే పద్ధతి మాత్రం ఒకటేనేమో! కాకుంటే పోగొట్టుకునేవాళ్ళ పేర్లు మారుతూ ఉంటాయి. భూమి తీసుకునే వాళ్ళ చక్కటి ప్రమాణాలూ, వాటిని నమ్మి భూమి యిచ్చేసే వాళ్ళ పిచ్చి నమ్మకమూ, ఉన్నది కాస్తా పోయినాక ఆశ చావక చేసే యత్నాలూ, పోలీసు స్టేషన్లూ, సబ్‌జైలుతో అణగారిపోతే, కొత్తగా వచ్చిన నాయకుడో, అధికారో ఆ భూములను గురించి అడిగితే ఆశ మళ్ళీ మొగ్గ తొడుగుతుంది.(పుట:70)అని ఆవేదన చెందుతాడు. కారణాలు తెలియకుండానే తమ భూములు కోల్పోయిన గిరిజనుల ఆరాటాన్ని, పోరాటాన్ని "భూమికోసం" కథ తెలియజేస్తున్నది.

## గిరిజనుల నమ్మకాలు :

పొట్ట కూటి కోసం కట్టెలు కొట్టడానికి అడవికి వెళ్ళిన సీతమ్మ భర్తను ఎలుగుబంటి దాడి చేసి ముఖంపై దాడి చేసి ఒక దవడను పూర్తిగా గాయపర్చగా రోడ్డుపై తిరుగుతున్న గిరిజనులను కానిస్టేబులు ఐటిడిఏ ఆఫీసరు దగ్గరికి తీసుకొస్తాడు. అప్పుడు ఆఫీసర్ సీతమ్మతో "ఏమ్మా, మరి ఏకంగా పట్నం దీసుకొనిపోతే మంచిది.అక్కడ డాక్టర్లతో మాట్లాడతాము. మరి తనతో ఉంటావా? అని అడిగాను. ఉండకుంటె జరుగుతాది? ముసిలోడు యిట్ట యిండు, పట్నం నాకేమెరిక, బిడ్డ యింట్లో ఉండె. అల్లుడేమో యిప్పుడె యింటికి బాయె. నాకు దప్పుతాది? అయినా ముసిలోడి మొకం మళ్లస్తాది సారు? అంటూ చాలా దైన్యంగా అడిగింది సీతమ్మ. మీకు కావలసిన డబ్బు సాయం చేస్తానమ్మా తనతో నువ్వుండాల్సిన అవసరం ఉంది కదా" అన్నాను. పట్నం నాకేమెరిక. ఎవురన్న దోలకపోయి దవకాన్లో వదిలిపెడితె ముసిలోడ్ని జూసుకుంట నేనక్కడుంట. అల్లుడు గూడొస్తడు. తన కష్టాలకు తాను బాధపడుతున్న తన కర్తవ్యాన్ని, భార్య భర్తల బంధాన్ని మర్చిపోని ఆ కోయ స్త్రీ వ్యక్తిత్వం మమ్మల్ని మెప్పించింది"(పుట:127) భర్తను విడువకుండా సేవలు చేయడానికి సరేనన్న గిరిజన మహిళ ధైర్యాన్ని, ఆమె భార్యాభర్తల బంధానికి ఇస్తున్న విలువను, తన భర్తను కాపాడుకోవాలని ఆమె పడుతున్న ఆరాటాన్ని, మనస్సులోనే మెచ్చుకున్న పివోగారు కొంత డబ్బు ఇచ్చి హైదరాబాదులోని ఉస్మానియా హాస్పటల్‌లో చేర్పించడానికి ఒక అధికారిని పంపించగా, మళ్ళీ నాలుగు రోజులలో తిరిగి ఆఫీసర్ దగ్గరికి వచ్చిన గిరిజనులతో "ఏమ్మా మరి యీ రకంగా మధ్యలో తిరిగొస్తే, మొకం రమ్మంటే ఎట్లస్తుంది చెప్పు. సారూ, మొకమొస్తదో రాదో గానీ, దేశం గాని దేశంలో నేనెందుకు జావా. నేనీడెందుకుంట. నన్నూరికి దీసుకపోంౘ్రి అని ముసిలాయనొకటె వొర్లబట్టె. పట్నంల దవకాన్ల బెడ్డు లేదని కింద బండబెట్టిరి. పొద్దునొక డాకటేరు జూసి పోతే మళ్ళీ జూసెటోడు లేకపోయె. ఏదన్న గావాలంటె నేనేబోతె ముసిలోడి దగ్గర మనిసిలేకపోయే. సస్తే సచ్చినం. ఉన్నూర్ల జస్త. నన్ను దీసకపోంౘ్రి అంటె దిక్కుదోసక మళ్ళీ దెచ్చినం యీడికె. మీరిచ్చిన పైసలు ఆడికయిపోయినయి అంది"(పుట:128) ఆసుపత్రిలో మంచం లేదని కిందనే పడుకోబెట్టి పొద్దున్నే డాక్టరు వచ్చి చూస్తారని చెప్పి వెళ్ళిపోగా, వాళ్ళను ఎవరు పట్టించుకోరు. ఊరు కాని ఊర్లో చనిపోవడం ఇష్టంలేక సీతమ్మ భర్త ఒకటే గోల పెడుతుండడం, చేతిలో ఉన్న డబ్బులు కూడా అయిపోవడంతో తిరిగి వచ్చేశామని చెబుతుంది.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

ఏ ప్రదేశంలో ఉన్న, ఎన్ని వసతులు కల్పించినా సహజసిద్ధంగా ప్రకృతి ఒడిలో స్వేచ్ఛాయుత జీవితమే తమ జీవన స్వర్గమనే గిరిజనుల నమ్మకాలను ఈ సంఘటన తెలియజేస్తుంది. చస్తే ఉన్న ఊర్లోనే చస్తానని సీతమ్మ భర్త చెప్పడం అతనికి ఉన్న ఊరుపై ఉన్న నమ్మకాన్ని, ఇతరులంటే నమ్మని గిరిజన నైజాన్ని తెలియ చెప్తున్నది. ఆరునెలల తరువాత సాయం చేసిన చేసిన అధికారి, వైద్యం చేసిన డాక్టరుతో పాటు కంటికి రెప్పలా తనను కాపాడుకున్న తన భార్య వలన "నా ముఖం మల్లొచ్చింది సారూ" అని అంటాడు.

**ముగింపు :**

గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవ హారాలలో వస్తున్న మార్పుల నేపథ్యంలో వారి బతు కులపై జరుగుతున్న దోపిడి, అణిచివేతలకు, ప్రపంచీ కరణ ప్రభావాలను గురించి వస్తున్న కథలలో ఈసంపుటి ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రభుత్వ అధికారిగా పనిచేస్తూ అక్కడి గిరిజనులతో మమేకమై, వారు చెప్పిన విషయాలనే కథలుగా మలచడం వలన అక్కడి గిరి జనులు ఎదుర్కోంటున్న సమస్యలు, మోసపోతున్న తీరును తమ జీవనంలో భాగమైన అటవీ వారికి ఎలా దూరమవుతుందో చాలా వివరంగా తెలియజేశారని చెప్పవచ్చు. గిరిజనులు ముఖ్యంగా గిరిజన స్త్రీలు ముందుకు వచ్చి తమ సమస్యలకు తామే పరిష్కార మార్గాలు చూపించేటంతగా చైతన్యవంతులైన, గిరిజనేత రుల చేతిలో మోసపోయి బానిసలుగా బతుకీడుస్తున్న కోయకన్నెల మరో పార్శ్వాన్ని కూడా చెప్పడం వలన గిరిజన సమాజం తరతరాలుగా ఎదుర్కోంటున్న సమస్యలు, అణచివేతలకు గురవుతున్న పరిస్థితులను తెలియజేశారు. ఈ విధంగా గిరిజనులను చైతన్యపరిచే విధంగా అనేక కథలు రావల్సిన అవసరం ఎంతైనా ఉంది.

★★★

# 'రేవూరు అనంత పద్మనాభరావు' కథా సాహిత్యం - స్త్రీ ప్రాముఖ్యత

– **బోయపల్లి చిట్టెమ్మ**, పరిశోధక విద్యార్థిని, తెలుగు విభాగం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

"హితేన సహితం సాహిత్యం" సమాజానికి హితవు చేకూర్చేది సాహిత్యం. రచయితలు, కవులు ఎలాంటి రచనలు రాసినప్పటికీ దాని ముఖ్య ఉద్దేశం సమాజానికి ఒక విలువైన సందేశాన్ని అందించడమే. కవిత, కథా, నవలా రూపంలో గాని వస్తువు ఒకటే అయినప్పటికీ శిల్పం విషయంలో ఆయా రచయితలు వారి యొక్క సృజనాత్మకతను, వారి పరిసర వాతావరణాన్ని, వారు పెరిగిన ప్రదేశాలను దృష్టిలో పెట్టుకొని శిల్పంలో వైరుధ్యాలను ప్రదర్శిస్తుంటారు. అటువంటి సిద్ధాంతాల మీద ఆధారపడిన అనంత పద్మనాభరావు గారు కథా సాహిత్యంలో స్త్రీ పాత్ర ప్రాముఖ్యతను గురించి తనదైన శైలిలో కథను ముగించడం జరిగింది.

రచయితలు, కవులు పురాతన కాలం నుండీ కూడా స్త్రీని నిజ జీవితంలోనూ, కవులు ఎంచుకున్న వస్తువులోనూ, కథ, నవల వస్తువుగా బానిసగానే ఎంచుకున్నారు. ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ధైర్యవంతురాలిగా, ఆత్మవిశ్వాసం కలిగిన స్త్రీ గా, పరిస్థితులను ఎదుర్కొనేది గా పద్మనాభరావు గారు తన కథలల్లో స్త్రీని ఉన్నతంగా చిత్రీకరించారు.

సాధారణంగా కథను చదివే పాఠకుడు తన మనస్సులో ఏదో ఒక భావంతో ఈ కథ ఇలా ముగుస్తుంది అని అనుకుంటాడు. అది పాఠకుడు అనుకున్నట్టుగానే జరగాలని నియమం లేదు. కవి స్వేచ్ఛాజీవి. "కవయః క్రాంత దర్శినః", "రవి కాంచనిచో కవి గాంచునే కదా" అనేవి కవిత్వం విషయంలో జరుగుతుంది. కథా విషయానికి వస్తే కథకుడు ఎలా ముగిస్తాడు అనేది అతడి భావజాలం మీద, అతని మానసిక సిద్ధాంతాల మీద, చుట్టూ పెరిగిన వాతావరణం మీద, సమాజ పరిశీలన, ప్రభావం మీద ఆధారపడి ఉంటాయి.

**పడగ నీడ :**

కథకు తగిన శీర్షికను పెట్టడం ఔచిత్యవంతంగా ఉంది. పాము పడగనీడలో జీవిస్తున్న వ్యక్తికి అది ఎప్పుడు కాటు వస్తుందో తెలియక నిత్యం భయపడుతూ జీవిస్తుండాలి. అత్తగారిది పాముపడగ అనీ, ఆ నీడలో కోడలు జీవిస్తుందని కథకుడు ధ్వనింపజేశాడు. భర్త సరైనవాడు కాకపోతే భార్యకు కష్టాలు తప్పవు.

ఒకప్పుడు అన్ని ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. నేడు వేరు కాపురం అనేది సర్వసాధారణమైన విషయం. అత్తతో కలిసి ఉండలేని కోడలు బలవంతంగా వేరే కాపురం పెడదామని భర్తను అడగడం ఒక రకం, లేదంటే భార్య ఆత్మహత్యకు పూనుకోవడం ఒక రకం, కష్టాలకు ఓర్చి అదే ఇంట్లో సర్దుబాటు ధోరణితో జీవించడం మరో రకం. కానీ రచయిత "పడగ నీడ" కథలో ముగింపుగా "మాంగల్యం తీసి రఘు ఫోటో వద్ద పెట్టి వెళ్ళడం" అనేది ఆమె స్థిర నిర్ణయానికి ఉదాహరణ. నా కర్మ, నా జీవితం ఇంతేలే అని చూస్తూ ఊరుకోకుండా నా జీవితం, నా బ్రతుకు నాది అని రఘుతో తెగతెంపులు చేసుకుని ముందుకు సాగింది.

**తలపుల తలుపు :**

భర్తలేని స్త్రీల పట్ల సమాజం చూపు ఏ విధంగా ఉంటుందో ఈ కథలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. స్త్రీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమాజంలో ఏ విధంగా నిలదొక్కుకొని నిలబడాలో రచయిత సందేశం ఇస్తున్నట్లు కనిపిస్తుంది.

రోడ్డు ప్రమాదంలో భర్త ఆకస్మిక మరణంతో శాంత ఒంటరిదవుతుంది. ఆర్థికంగా శాంత ధనవంతురాలు అయినప్పటికీ ఒంటరిగా ఉన్న మహిళలను పురుషాధిక్య సమాజం ఏ విధంగా లోబరుచుకోవాలని చూస్తుందో ఈ కథలో సుధాకర్, రంగనాథ్ పాత్రల ద్వారా రచయిత తెలియజేశాడు.

రంగనాథ్, శాంతభర్త స్నేహితులు. ఇద్దరూ కారులో వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరుగుతుంది. అందులో శాంత భర్త మరణిస్తాడు. రంగనాథ్ శాంతను పరామర్శిస్తాడు. కాని బ్రహ్మచారి అయిన రంగనాథ్ పురుష మనస్తత్వం ''నేను నిన్ను పెళ్లి చేసుకుంటాను''అని శాంతను అడగడంలో బయట పడుతుంది. శాంతను వ్యంగ్యంగా, ద్వందార్థాలతో మాట్లాడుతూ, శాంతను మానసికంగా వేధించేవాడు. 'నేను మళ్లీ పెళ్లి చేసుకోలేను' అని శాంత స్పష్టంగా రంగనాథ్ తో చెప్పింది. ఇక్కడే రచయిత కథను మరోమలుపు తిప్పాడు. శాంత కంపెనీలో సుధాకర్ ఫైనాన్షియల్ ఆఫీసర్. అపర చాణక్యుడు. కంపెనీని లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేసాడు. ఆ చనువుతోనే ఒంటరిగా జీవిస్తున్న శాంతను లోబర్చుకోవాలని ఒక పాచికను విసిరాడు. 'పశువుగా జీవించలేను' అంటూ శాంత అతడి ఆలోచనలకు అడ్డుకట్ట వేసింది.

ఈ కథలో మూడు పాత్రల్ని పరిశీలిస్తే శాంత ప్రవర్తన, నడుచుకున్న విధానం, ఆలోచనాత్మకంగా ఉంటుంది. ఆర్థికంగా స్థిరపడిన భర్త ఆకస్మిక మరణంతో శాంత ఒక్కసారిగా నిరాశ, నిస్పృహలకు గురవుతుంది. పురుషాధిక్య సమాజంలో జీవిస్తూ వారి బలహీన, మానసిక ప్రవృత్తు లకు లోబడకుండా ఆమె స్వతంత్ర నిర్ణయం తీసుకోగల సమర్థురాలు. అందుకే తనవంటి నిస్సహాయులకు తోడునీడగా నిలిచేందుకు ''సువిధ హెూం''ని తన కంపెనీ లాభాలతో నిర్వహించాలని తీర్మానించుకుంది.

**"నిరాశ్రయే నశోభంతే**
**కవితా వనితా లతా"**

కవిత్వం, వనిత, లత ఆధారం లేకుండా జీవించలేరని అర్థం. నిరాశ్రయులైన వారికి ఆధారంగా ''సువిధ హెూం'' ను ఏర్పాటు చేసింది శాంత. సమాజంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగిపోకుండా, స్వతంత్రంగా తమ కాళ్లపై తాము నిలబడి కామవాంఛలకు లొంగిపోకుండా, ఇతరులకు సహాయపడే తత్వం గల స్త్రీలు ఈనాటి సమాజానికి అవసరం అని రచయిత సూచించాడు.

## విధి నిర్వహణ :

ఈ కథలో పెళ్ళిచూపుల్లో పార్వతిని కాదని వెళ్ళిన సుందరం పార్వతి వద్దకు టీచర్ గా చేరడానికి వచ్చినప్పుడు కసి తీర్చుకుంటది. ఇది సహజంగానే అనిపించినప్పటికీ మారుతున్న సమాజానికి ఈ కథ నిదర్శనంగా నిలుస్తుంది. అబ్బాయిలు ఏదో కారణంతో, ఏదో ఒక విషయంలో చివరి నిమిషంలో కూడా అమ్మాయి జీవితంతో ఆడుకునే వాళ్ళు ఉంటారు. కానీ ఇక్కడ రచయిత అమ్మాయిలు కూడా పెళ్లి చూపుల్లో 'అబ్బాయిలను తిరస్కరించవచ్చు' అనే అంశాన్ని తెలియజేశారు. పశ్చాత్తాప హృదయంతో సుందరం పార్వతిని క్షమాపణ కోరుకున్నాడు.

రచయిత స్త్రీ ప్రాముఖ్యతను గురించి ఆయా సందర్భాలలో, కథలలో సందర్భోచితంగా చెప్పాడు. ఇలాంటి కథల వల్ల సమాజంలో స్త్రీలు ఆలోచనాపరులుగా మారి, వారి వారి జీవితాలను ఆనందమయం చేసుకుంటారని, సమాజంలో మార్పు తెచ్చే కథలు వెలువడాలి అని కోరుకుంటున్నాను.

## ఆధార గ్రంథాలు :

1). కథా మందారం - ఆర్ అనంత పద్మనాభరావు
2). గోరింట పూచింది - ఆర్ అనంత పద్మనాభరావు
3). కథా కమామీషు - ఆర్ అనంత పద్మనాభరావు

★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# బసివిని జీవితాల వాస్తవిక చిత్రణ - ముద్ర నవల

– డా॥. చెన్నమనేని పద్మ, అసోసియేట్ ప్రొఫెసర్, సరోజినీ నాయుడు వనితా మహావిద్యాలయం, హైదరాబాద్.

నవల జీవితానికి ప్రతిబింబంలాంటిది. జీవితాన్ని నిర్వచించడం ఎవరికీ సాధ్యం? జీవితంలో ఎంత వైవిధ్యం ఉందో నవలలోను అంత వైవిధ్యం సంభవం. ఇది వాస్తవిక జీవితాన్ని గురించిన కాల్పనిక కథ అన వచ్చును. మనోరంజితమే దీని ధ్యేయం. ఇది సామాన్యుని వలె నిరాడంబరంగా వుంటుంది. జీవితంవలె సత్యం అయింది. ప్రకృతివలె సుందరం అయింది. ఆకాశంవలె విశాలం అయింది. సూర్యునివలె తేజోవంతం అయింది. వాయువువలె సర్వవ్యాప్తం అయింది అన్నారు కవులు.

నిన్న మొన్నటి దాకా దాసి వికారం తెలంగాణా ప్రాంతంలో కొనసాగుతూనే ఉంది. డా॥. కట్టమంచి రామ లింగారెడ్డి ముసలమ్మ మరణం. ముసలమ్మ అప్పుడే ఈడొచ్చిన ఆడపిల్ల, వర్షాలు కురవక నేల బీడువారితే కప్పల పెళ్లిళ్లు చేస్తారు, గ్రామదేవతలకు కొలువులు చేస్తారు. కన్నెపిల్ల ఒంటిమీద నూలుపోగు లేకుండా, భక్తిభావంతో వూరంతా ప్రదక్షిణం చేస్తే చెరువులు నిండుతాయని ఒక నమ్మకం. ఆ విధంగా ముసలమ్మ ఊరి సంక్షేమానికి ప్రాణత్యాగం చేస్తుంది. ఈ విధంగా రకరకాల పేర్లతో మహిళలు అనాది నుంచి వివక్షకు గురి అవుతూనే ఉన్నారు.

వి.ఆర్. రాసాని గారి రచనల్లో రాయలసీమ ప్రాంత ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన స్థితిగతులు, సంప్ర దాయాలు రాయలసీమ యాసలో, ప్రాసను వీరి రచనల్లో మనం చూడవచ్చును.

రాసానిగారి ముద్ర నవలలో రాయలసీమ ప్రాంతంలో ఇప్పటికి ఆచరించబడుతున్న ఒక దుష్ట ప్రచారం, సంప్రదాయం బసివినులుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన స్త్రీలను మార్చడం. ఈ ఆచారం తెలుగుదేశం లోని అనేక ప్రాంతాలలో వేరు వేరు పేర్లతో అమలు అవుతున్నది. బసివిని, మాతంగిని, జోగిని, దేవదాసి, కన్నెరికంలాంటి పేర్లతో ఈ దురాచారం కొనసాగుతూనే ఉంది.

బసివిని వ్యవస్థలకు బలయ్యే స్త్రీలు ఎక్కువగా దళిత వర్గాలకు చెందిన యువతులే, బసివినిగా మాఅర్చబడిన స్త్రీలమీద ఒక ముద్ర వేస్తారు. ముద్దరేసి వదలడం అనే మాట రాయలసీమ ప్రాంతంలో తరచుగా వినబడే మాట. అగ్రవర్ణ పురుషులు బసివినులుగా ముద్రపడిన వాళ్ళతో వారి శారీరక అవసరాలు తీర్చుకుంటారు. ఈ నవలలోని ప్రధాన ఇతివృత్తం ఇదే.

ఈ నవలలో రచయిత తన నైపుణ్యాన్ని ప్రదర్శిం చారు. నవల ప్రారంభమైన దాకా క్రమంగా పాత్రలను ప్రవేశపెట్టడం, సన్నివేశాలకు రూపకల్పన చేయడం, ముందేం జరగబోతున్నదోనన్న ఉత్సుకతను పోషిస్తూ నవలను కొనసాగించటం, చివరకు వంద రూపాయల నోటును చేతుల్లో పెట్టుకొని ఓబులమ్మ మరణించటం నవలలో పఠనాసక్తిని పెంపొందిస్తుంది.

ఈ నవలలో రాయలసీమ ప్రాంతంలోని బసివిని వ్యవస్థ దౌష్ట్యాన్ని, అమానుషత్వాన్ని, ఆ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన స్త్రీల జీవితాలను రాయలసీమ పలుకుబళ్ళతో ఏంటో సహజంగా, పాఠకుల హృద యాలు స్పందించి ద్రవించేలా చిత్రించారు రాసాని గారు.

కోటమ్మ దళిత యువతి, తమకు లొంగలేదన్న కసితో ఆ ఊర్లోని సర్పంచ్ ముసలయ్య, పూజారి శాస్త్రితో కుట్రపన్ని ఆమెను బసివినిగా మార్చడం ఈ నవలలోని ప్రధాన అంశం మన హృదయాలను పిండివేస్తుంది. నవల ప్రారంభంలో హసీనాగా పరిచయమైన స్త్రీయే కోటమ్మ అని తెలిసినప్పుడు సంతోషంతో ఉప్పొంగి పోతాం. తన కూతురి జీవితాన్నైనా బాగు చేయాలన్న

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

పట్టుదలతో ఆమె సమాజంతో చేసిన పోరాటం ఆమె తెచ్చిన నిశ్శబ్దవిప్లవం ఎందరో దళితవర్గాలకు చెందిన స్త్రీలకూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. ముందు తరాలకు మార్గదర్శనం అయింది.

రాసానిగారు రాయలసీమ పలుకుబళ్ళను ఎంతో సహజంగా పాఠకుల హృదయాలను ద్రవించేలా చిత్రించారు. నాగరికం తెలిసిన బిడ్డె మాదిరుండాది.

**కన్న కష్టంబడి పద్నాలుగేండ్లు సాకి సంతరించిన బిడ్డెను కాస్నోనిపాలు జెయ్యాల**
**సేతులారా బిడ్డెను పల్లోళ్ళ పరం జేయాల సర్వనాశనం జెయ్యాల**
**అన్నెం పున్నెం ఎరగని బిడ్డె ఆశారం పేరుతో అవిసి తీసేసిరి**
**మిమ్మల్ని రక్తపెంజరి పెరకా,మీ నొసటన నల్ల నాగుబాములు పటక్కన కరవు నా నీ**

అని ఎన్నో పలుకుబడ్లను వినియోగించారు.

బుడ్డమ్మను కోటమ్మను ఏనాటికైనా మరచిపోగలమా వీరు కేవలం పాత్రలు కారు, మనలోనే శ్వాసిస్తూ ఉన్న సామాజికులు.

ఈ నవల మూడు భాషల్లో కన్నడం, హిందీ, తెలుగు భాషల్లో అపురూప ఆదరణ పొంది ప్రజల గుండె లోతుల్లో నిలిచిపోయింది.

ముసలి ఓబులవ్వ, సాయిబులమ్మ, హసీనా తరువాత కథను నడిపించడం ప్రత్యేక అంశం.

ఊరి చివర దళితవాడలో బసివిని గుడిసె, వృద్ధ యాచకురాలు ఓబులవ్వ నివాసం, అటువైపు ఎవ్వరూ రాకపోవడానికి కారణముంటుంది. ఊళ్లోని మాతమ్మ ఆచారానికి ఎందరో ఆడపిల్లలు బలైంది అక్కడే . ఆమె కూడా ఒకప్పుడు బసివినిగా ముద్రపడి చివరికలా అనాథగా మారింది అక్కడే. అక్కడే ఓ రాత్రి గుడిసెలోకి వచ్చిన హసీనా నాలుగు రోజులు ఉండడానికి వంద రూపాయలిస్తుంది. కథంతా నాలుగు రోజుల వ్యవధే, ఇద్దరు స్త్రీలు మాట్లాడుకోవడంలోనే కథంతా ఉంటుంది.

అందులో ఒక స్త్రీ హసీనా ఎవరనేది చివరి వరకు సస్పెన్స్. దురాచార సర్పదష్టురాలయిన కోటమ్మ మొదట తనకు లొంగలేదని ఊరి సర్పంచి ముసలయ్య, శాస్త్రితో కలిసి కుట్రపన్ని ఆమెని బసివినిగా మార్చి ఓ బిడ్డ తల్లిని చేస్తాడు. అంతటితో ఊరుకోక తన అవసరాల కోసం తార్చబోతాడు. తప్పించుకున్న ఆమెపై హత్యాయత్నం కూడా చేస్తారు. దాంతో బిడ్డను తల్లిదండ్రులకు వదిలేసి పొలం పనులలో పరిచయమైన తమిళ వలస కూలీ మణితో కలిసి రైలెక్కుతుంది. కన్నమ్మ అని పేరు మార్చుకొని అతని భార్యగా తమిళనాట ఓ పల్లెలో వుంటుంది. మని మొదటిభార్య అలివేలుతో అవమానం, కులవివక్షకు గురై, భర్త మని నిరాదరణకు గురై అక్కడినుండి వెళ్ళిపోతుంది. ఐస్ క్రీమ్ అమ్ముకునే సలీం మాయ మాటలకు లొంగి అతని ఇంటికి చేరి ఉర్దూ నేర్పించి హసీనాగా పేరు మారుస్తాడు. కువైట్ అని చెప్పి ముంబయిలోని వేశ్యాగృహానికి అమ్మివేస్తాడు. ఎన్నో ఏళ్ళు గడుస్తాయి. తనలాగే మోసపోయి వచ్చిన 'విజయ అనే తెలుగు అమ్మాయిని చేరదీస్తుంది. షేర్ ఖాన్ సహాయంతో తానూ విజయ తప్పించుకుంటారు. తన ఊళ్లోని గుడిసెకు చేరుకొని తన కథను ఓబులమ్మకు వినిపిస్తుంది. అప్పటి ఆ కోటమ్మే హసీనా.

చిన్నప్పుడే వదిలిన కూతురు ఏమైంది అని తెలుసుకొని ఊరు బాగు పేరిట తన కూతురు అరుణను బసివినిగా మార్చాలని ముసలయ్య కొడుకు శంకరయ్య ఆలోచనలకు అడ్డుతగిలి ఆడవాళ్ళలో నిశ్శబ్ద విప్లవాన్ని తెస్తుంది. కోరుకున్న అబ్బాయితోనే కూతురుకి పెళ్లి జరిపిస్తుంది.

తన మైల జీవితం కూతురిపై పడకూడదని రాత్రికి రాత్రి ఊరొదిలి చీకటిలో కలిసిపోతుంది.

ఆ మర్నాడే ఓబులమ్మ శవంగా మారిపోతుంది. హసీనాలాగ వచ్చి కోటమ్మ ఇచ్చిన వంద నోటు ఆ ముదుసలి చేతిలో రెపరెపలాడుతుంది. - ఇదీ నవల సారాంశం.

ముద్ర నవలలో తొలినుంచీ ఆసక్తికరమే. కోటమ్మ కంటే ముందే పన్నెండేళ్ల బుడ్డమ్మను బసివినిగా మారుస్తారు. ముసలయ్య కన్నెరికం చేస్తాడు. కొందరు పువ్వులా నలిపేసి చంపేసి ఆత్మహత్యగా నిరూపిస్తారు, మూగగా కోటమ్మ ఆరాధించే కిట్టయ్య తాగుబోతు గుండెకాయలోడు, వందనోటును చేతబట్టుకొని ఓబులమ్మ చనిపోవడం సమాజంలోని అన్ని దురాగతాలకు డబ్బే మూలం అని ప్రస్ఫుటమవుతుంది.

### ప్రతీకాత్మకమైన ముగింపు :

పాత్రానుగుణంగా వాడిన చిత్తూరు మాండలికం. తెలుగు-తమిళ భాషల కలబోత యాసలూ చదువరుల్ని ఆకట్టుకుంటాయి. లోతుగా ఆలోచించేలా చేస్తుంది ముద్ర నవల.

మచ్చుకు కొన్ని వర్ణనలు :

**చరచరా చర్మాన్ని కొరడాలా చరిచేస్తున్న మంచు**
**ఎదురుగా కాటుక కొండలు మొలిచినట్లు ఒకటే చీకటి**
**మళ్ళీ ఆ గుడిసే చీకటి సముద్రంలో కలిసిపోయింది.**
**చలిపులి శబ్దం చేయకుండానే శరీరాలను నమిలేస్తోంది.**
**చూర్లో కీచురాళ్ళు కర్ణ కఠోరంగా గీపెడుతున్నాయి.**
**మళ్ళీ నిశ్శబ్దం గుండెల్ని చీల్చే నిశ్శబ్దం.**

ముండనాబట్టా సెప్తావుంటే ఇంగితం లేదంట్రా నీకు కులమనేది పేర్లో , పుటుకలో గాదురా, గుణంలో వుండాల తూ నీ బట్టతలా

**నా కడుపులో నెత్తురు గుడ్డును సంపుకోను**
**శీలం చెడిపోతుందనా ? బసిని దానికి శీలమేముండాది**
**యేయమ్మీ నా మీద రోసపడితివా ? పోనీలే బిడ్డె ఎట్టుండాది.**
**రెక్కమాను వంగింది. రెక్కమాన్లో ఎర్రలైటు మాయమై పచ్చ లైటు వెలిగింది.**
**ఆయమ్మే నవతా అంత కబళం యేస్తుంది తల్లీ**
**యుగాలు గడుస్తున్నా, తరాలు మారుతున్నా, స్త్రీ గతి దుర్గతేనా?**

ఆచారాలు, సంప్రదాయాల పేరిట వారిని బాధించడం, శ్రమ, లైంగిక దోపిడీలకు పాల్పడడం అన్ని సమాజాల్లోనూ కన్పిస్తున్నదే , పల్లెలనుంచి నగరాలదాకా హింస, బసివిని, మాతంగిని, జోగిని, దేవదాసి, కన్నెరికం పేరేదైతేనేం ? వనితల బతుకుల్ని ఊరుమ్మడి సొత్తుగా మార్చేయడం. ఈ కథా వస్తువులో బసివినిగా మరీనా కోటమ్మ పాత్రలో సమాజంలో నిశ్శబ్దవిప్లవాన్ని తెచ్చి తన కూతురిని రక్షించుకునే విధానం ఒక నూతన శకానికి నాంది. ఈ నవల ద్వారా కవి సమాజంలోని దుర్మార్గాలకు చక్కని పరిష్కారాన్ని చూపించి బాధితులలో స్ఫూర్తిని, చిరు ఆశను కల్పిస్తూ, సమాజాన్ని ఆలోచనలో పడవేసి ఈ దుష్ట వ్యవస్థను మార్చాలనే సంకల్పం కలిగించడంలో రచయిత సఫలీక ృతం అయ్యారు. మనసు పొరల్లో చిరస్థాయిగా నిలిచే నవల ముద్ర.చాలాసార్లు చదివినప్పుడు లోతుగా ఆలోచించేలా చేసింది ముద్ర.

### ఆధార గ్రంథాలు :

1. ముద్ర నవల - డా॥. రాసాని
2. నవలానులోకం - డా॥. నళిని

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# నన్నయ ఆంధ్ర మహాభారతం - వ్యక్తిత్వ వికాసం

– డా॥. ఈతకోట ఈశ్వరరావు, పోస్ట్ డాక్టోరల్ ఫెలో, తెలుగు విభాగం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

తెలుగు ప్రాచీన సాహిత్యం అనగానే గుర్తుకువచ్చేది 'ఆంధ్రమహాభారతం'. మనకు కవిత్రయంగా చెప్పుకునే నన్నయ, ఎర్రన, తిక్కన గుర్తుకువస్తారు. వీరు రచించిన అష్టాదశ పర్వాలు కలిగిన భారతం స్మరణకు వస్తుంది. ఆదికవి నన్నయ 11వ శతాబ్దానికి చెందినవాడు. నన్నయ మహాభారతంలోని ఆది, సభా, అరణ్యపర్వంలోని కొంత భాగం రచించాడు. భారతం బుద్ధిగతమైనది. వ్యక్తిత్వ, నైతిక విలువలను పెంపొందింపచేసే రచన. భారతీయ సాహిత్యంలోనే అత్యున్నతమైన ఇతిహాసం. సంస్కృత సాహిత్యంలో వాల్మీకి ఆదికవి. కన్నడ సాహిత్యంలో పంపడు ఆదికవి. తెలుగు సాహిత్యంలో ఆదికవి నన్నయ. ఆంధ్రమహాభారతం రచించటం కోసమే అవతరించాడా అన్నట్లు నన్నయ భారత రచనావతరణకు పూనుకున్నాడు.

నన్నయ రచించిన ఆంధ్రమహాభారతంలో ఆదిపర్వం లో 8 ఆశ్వాసాలు, సభాపర్వంలో 2 ఆశ్వాసాలు అరణ్యపర్వంలోని 4వ ఆశ్వాసంలోని 141 పద్యం వరకు రచించాడు. ఆదిపర్వంలో 'శ్రీవాణీ గిరిజాశ్చిరాయ దధతో వక్షోముఖాఙ్గ షు యే'... అనే మంగళశ్లోకంతో ప్రారం భించాడు. ఈ శ్లోకంలో త్రిమూర్తులు శ్రేయస్సును కలి గించే వారిగా ప్రస్తుతించాడు. తరువాత కావ్యావతారికలో తన కవితా గుణాలను పేర్కొన్నాడు. భారత రచనను నన్నయ అక్షర రమ్యతతో, నానరుచిరార్ధసూక్తితో, ప్రసన్న కథాకలితార్థయుక్తితోను చేసెను. ఇదే విషయాన్ని 'సార మతీ కవీంద్రులు....' అనే పద్యంలో వివరించాడు. రాజ రాజ నరేంద్రుని కోరిక మేరకు, నారాయణభట్టు సహా యంతో సంస్కృత వేదవ్యాసుని కృతమైన జయసంహిత మనే కావ్యాన్ని తెలుగులో రచించినట్లుగా చెప్పుకున్నాడు.

ఆదిపర్వం 8 ఆశ్వాసాల్లోను, సభాపర్వం 2 అశ్వా సాల్లోను, అరణ్యపర్వం 4 అశ్వాసలోని 141వ పద్యం వరకు వివిధ అఖ్యానాలతోను, ఉపాఖ్యానాలతోను కల్ప వృక్షం వలే పెంచి పెద్ద చేసినాడు. ఉత్తర అభిమన్యుల కుమారుడు పరీక్షిత్తు మహారాజు ఒకరోజు ఒక మృగమును వేటాడుతూ దాని ఆచూకీని తెలుపమని అక్కడ తపస్సు చేసుకుంటున్న శకకుడనే మునిని అడుగుతాడు. తపో ముద్రలో ఉన్న ఆ ముని ఏమి చెప్పకపోవటంతో అక్కడే చచ్చిపడి ఉన్న ఒకపాముని ఆ ముని మెడలోవేసి వెళ్ళిపోతాడు. విషయం తెలుసుకున్న ముని కుమారుడు శ్రంగీ శాపం కారణంగా తక్షకుడి విషాగ్నికి ఆహుతి అవుతాడు. పరీక్షిత్తు కుమారుడు జనమేజయుడు ఉదంకుని ద్వారా విషయం తెలుసుకుని, తన తండ్రి మరణానికి కారణమైన సర్పజాతిని నాశనంచేయాలని సర్పయాగం చేస్తాడు. వ్యాసుడు శిష్యుడైన వైశం పాయునుడు మహాభారతకథను చెబుతుండగా జనమే జయుడు ఆలకిస్తాడు.

ఆదిపర్వంలో పరీక్షిత్తుని మరణం, వ్యాసుని జన్మ వృత్తాంతం, భీష్మ ప్రతిజ్ఞ, కర్ణుని జన్మరహస్యం, పాండవ కౌరవ జననం, పాండవులపై కౌరవులకు కలిగే అసూయా ద్వేషాలు, గురు దక్షిణ, లక్కా గృహ దహనం, పాండవ వివాహం, ఇంద్రప్రస్థపురం, సుభద్రార్జునుల వివాహం మొదలగు అఖ్యానాలు, ఉపాఖ్యానాలు 8 అశ్వాసాల్లోను తెలియచేసాడు. సభాపర్వంలోని రెండు ఆశ్వాసాల్లోను.... మయసభ, రాజసూయయాగం, జరాసంధుని వధ, శిశు పాలవధ, హంస డింభకుల సంహారం, మయసభ, సుయోధుని అసూయ, మాయా ద్యూతం, ద్రౌపది వస్త్రా పహరణం, అనుద్యూతంతో ముగుస్తుంది. పాశుపతాస్త్ర సంపాదనం, ఘోషయాత్ర, సైంధవ పరాభవం, కర్ణుని దానవీరం, యక్ష ప్రశ్నలు-ధర్మజుని సమాధానాలు మొదలగు అంశాలతో అరణ్యపర్వంలోని నాలుగు ఆశ్వా సాల్లో 141వ పద్యం వరకు నన్నయ భారత రచన చేసాడు.

మన భారతీయ సాహిత్యంలో మన పురాణాలు, మహా భారతం, రామాయణం వంటి ఇతిహాస గ్రంథాలు వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించి, మానవ జీవిత పురోభివృద్ధికి దోహదం చేస్తూనే ఉన్నాయి. మహాభారతంలో ప్రతీ కథ, కథలోని ప్రతి పాత్ర వ్యక్తులు ఎలా ఉండాలో? ఎలా ఉండ కూడదో? మనకు సూచిస్తాయి. మహాభారతంలో భీష్ముడుకో వ్యక్తిత్వం ఉంటుంది. కృష్ణుడుకో వ్యక్తిత్వం, పంచ పాండవుల్లో, కౌరవుల్లో... పలురకాల వ్యక్తిత్వాలు, కుంతీ, గాంధారి, ద్రౌపది.. స్త్రీ పాత్రల్లో భినపార్శ్వాలు.

ఇలా భారతంలో ప్రతీ పాత్రను, ప్రతీ సన్నివేశాన్ని గురించి పరిశీలనాత్మక దృష్టితో అధ్యయనం చేస్తే ఎన్నో కొత్త అంశాలను సాహిత్యలోకానికి తెలియజేయవచ్చు. మానవ జీవితం పరస్పర విరుద్ధ శక్తుల సంఘర్షణలు, ధోరణుల కలబోత మంచి-చెడు, ప్రేమ-ద్వేషం, ఆశ-దురాశ, ఉత్సాహం - నిరుత్సాహం, నైతికత-అనైతికత, ధర్మం-అధర్మం, జ్ఞానం అజ్ఞానం, ఇలాంటి అనుకూల, ప్రతికూల అంశాల మధ్య మనిషి సతమతమవుతున్నాడు. కొన్ని ప్రతికూల అంశాలపై విజయం సాధించి వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూనే, చేయకూడని పనులు చేస్తూ తన మనో వికాసాన్ని కోల్పుతున్నాడు. దుష్ట లక్షణాలపై విజయం సాధించిన మానవుడు తనదైన వ్యక్తిత్వ వికాసాన్ని నిలుపు కుంటున్నాడు.

మహాభారతంలోని కథలన్నీ వ్యక్తిత్వ వికాసానికి పాఠ్యగ్రంధాల వంటివి. అయితే నేను నన్నయ భారతం లోని కొన్ని అంశాలను సంక్షిప్తంగా ప్రస్తావించ దలచాను.

ఆదిపర్వం ప్రథమాశ్వాసంలోని పరీక్షిత్తు మహారాజు పనికిమాలిన పని చచ్చిన పామును ముని మెడలో వేసి శాపానికి గురౌతాడు. ఇలాంటి అవసరంలేని పనులు చేయకూడదు. చేస్తే కలిగే పరిణామం మరణం, అతనిలో ఓపిక పాళ్ళు తక్కువ. రెండవ కథ 'ఉదంకోపాఖ్యానం' వ్యక్తిత్వ వికాసాన్ని తెలియచేస్తుంది. ఉదంకుడు, పైలుని శిష్యుడు విద్యాభ్యాసం ముగించుకుని గురుపత్ని కోరిక మేరకు గురుదక్షిణగా పౌష్యమహారాజు భార్య అయిన పౌష్యమహాదేవి కర్ణాభరణాలు తెచ్చి ఇవ్వటంలో ఉదం కుని కృతజ్ఞత భావం వ్యక్తమవుతుంది. కార్యానికి పూను కునే సమయంలో ఎన్నో ఆటంకాలు ఎదురైతే ఒత్తిడికి గురికాకుండా ప్రతీ ఆటంకాన్ని అధిగమిస్తాడు. పౌష్య మహరాజు శాపానికి గురౌతాడు. తక్షకుడనే సర్పం తస్క రించిన కుండలాలను నాగస్తుతి చేసి పొందుతాడు. కార్యారంభంలో నుండే ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికి మొక్కవోని దీక్షతో కార్యాంతం కావిస్తాడు. ఉదంకుని వ్యక్తిత్వం నేటి సమాజానికి ఎంతో అవసరం.

నన్నయ భారత రచనను అధ్యయనం చేసి తెలుగు ప్రాచీన సాహత్యం ద్వార కొంత ఈ ఆధునిక సమాజానికి అవసరమయ్యే కొన్ని అంశాలను నా వంతు కార్యనిర్వహణ వహిస్తాను. తెలుగు ప్రాచీన సాహిత్యానికి సంభందించిన ఎలాంటి పరిశీలనైనా కేంద్రంలోని సంస్థ వారి సలహా సూచనలతో నా కర్తవ్యాన్ని కొనసాగిస్తానని ఈ సంక్షిప్త పత్రం ద్వారా తెలియజేసుకుంటున్నాను.

★★★

# నాటి జీవన విలువలే నేటి 'జీవన సమరానికి' దిక్సూచి

– డా॥. జి. వెంకట రమణ, తెలుగు అధ్యాపకులు, అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ, కృష్ణా జిల్లా.

రావూరి చిన్న కథలు యదార్ధమైన బతుకు దృశ్యాలు. ఆయన పాత్రలు అట్టడుగున పడి ఉన్న, ప్రాముఖ్యత లేని వ్యక్తులు, దీనులు, హీనులు, అభాగ్యులు వారి జీవన ప్రతిబింబాలే ఈ చిన్న కథలు. వీటిని చదివితే ప్రతి పాఠకుడు కొంత ఉద్వేగానికీ తప్పక లోనవుతాడు. ఏడుస్తాడు, ఎగిరి గంతేస్తాడు. నవ్వుకుంటాడు. నలిగి పోతాడు. కొన్ని వందల ఉద్వేగానుభవాలకు, కొన్ని వేల ఉద్రేకానుభూతులకు లోనవుతాడు. నిజానికి ఈ కథల్ని చదువుతూ ఉండే ప్రతిదానిలో నన్ను నేను చూసుకుని ఊరట చెందాననే చెప్పాలి. రావూరి వారికి పాదాభి వందనం. ఆయన ఓ గొప్ప జీవితానుభవాల సారం. మహానుభావుడు. ప్రతి ఒక్కరూ ఈ కథలను చదవాలి. ఇలాంటివి రాయాలంటే గుండెకాయ కావాలి. ధైర్యం ఉండాలి. ఇవి జీవితంలో అన్ని పాట్లు పడినోనికే ఉం టాయి. అలా రావూరి అనుభవాలు అన్నీ ఇన్నీ కాదు. వారి కథల్ని కొన్ని పరిచయం చేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్యోద్దేశం.

### అన్నమో రామచంద్రా! :

అన్నం బండి తోసే అన్ని జమ్మ కథే ఈ 'అన్నమో రామచంద్రా!' ఈ కథలో ప్రధానపాత్ర అంజమ్మ. ఆమె పుట్టిన మూడేళ్ళకు మనకు స్వరాజ్యం వచ్చిందట. అంజమ్మ తండ్రి పేరు నరసారెడ్డిగారు అమ్మపేరు యల్లమ్మ. ఆ కాలంలో ఆయన పేరు మోసిన దేశ భక్తుడు కాదు. ఆయన ఉన్న వాతావరణంలో ఖాదీ కట్టడమే గొప్ప. చుట్టూ ఉన్న వారిని బలవంతం చేయడం ఇంకా గొప్ప. పోలీసుల్ని కాదని, సభల్లో పాల్గొనడం, ఉప న్యాసాలివ్వడం మరే గొప్ప. ఇవి మన దృష్టిలో గొప్ప కాని సర్కారు వారి దృష్టిలో నేరాలే. ఆయన శిక్ష అను భవించాల్సి వస్తుంది.

అంజమ్మ నాలుగేళ్ళప్పు వాళ్ళ నాన్న నరసారెడ్డి యద్ధంలో చనిపోతాడు. పోయిందంతా పోగా కాస్త భూమితో యల్లమ్మ సంసారాన్ని నెట్టుకొస్తూ ఉంటుంది. అంజమ్మ కాక ఆమెకింకా ముగ్గురు పిల్లలు ఉంటారు. నరసారెడ్డిగారి ప్రత్యర్థులు యల్లమ్మను నానా కష్టాలపాలు చేస్తారు. సాగు కిందన్న భూమిని లాక్కుని నరసారెడ్డిగారు ఎవరికో అమ్మేశారని చెబుతారు. ఇది అన్యాయాన్ని యల్లమ్మ 'ఋజువు' చేసు కోలేకపోతుంది. దీంతో యల్లమ్మ సంసారం వీధిన పడుతుంది.

తర్వాత కొంతకాలానికి అంజమ్మకి వెంకురెడ్డితో పెళ్ళ వుతుంది. ఆయన పళ్ళ కమీషన్ కొట్లలోకల పనిచేసే వాడు. ఏడెనిమిదేళ్ళు సంసారం బానే జరిగాక ఒకరోజు తాగి ఉన్న డ్రైవరు బండిని అడ్డగోలుగా తిప్పడంతో వెంకురెడ్డి లారీకిందపడి నుజ్జునుజ్జయిపోతాడు. అప్పటికే అంజమ్మకు ముగ్గురు కొడుకులుంటారు. అంజమ్మ చనిపోదామనుకుంటుంది. పసిబిడ్డల్ని వదిలి చావలేక పోతుంది.

ఎవరో దయామయులు చందాలేసుకుని బండి కొని పెడితే కొంతకాలం బండిమీద ఉల్లిపాయలు, చింత పండు, మినపకాయలు, కూరగాయలు పెట్టి అమ్మి బతు కీడ్చేది. అప్పులు కూడా పెట్టాల్సి వచ్చేది. దాంతో తల నొప్పి భరించలేక ఆ పని అంజన్న.

మళ్ళీ ఇబ్బందులూ, కష్టాలు అంజమ్మను ముసురు కొంటాయి. చిన్నబిడ్డలు ఆకలికి తాళలేక, చిన్న చిన్న దొంగతనాలు చేసేవారు. ఆ సమయంలో ఈ పని దొరికింది. మొదట్లో 5 గురి కన్నా అన్నం తెప్పించుకొనే వారు కాదంటా. ఇప్పుడు 22 మంది దాకా దొరికారయ్య. పెద్ద పిల్లలు ఇంటికెళ్ళి సంచులు, టిఫెను గిన్నెలూ పట్టుకోస్తారు. దోవలో ఉన్న ఇళ్ళ నుండి నేనే తీస్కుంటా.

సమయానికి అన్నం ఇవ్వకపోతే అయ్యలకు కోపం. ఇంటి దగ్గరేమో 'ఇదిగో వస్తా - అదిగో వస్తా' అని ఆలస్యం చేస్తారు.

ఎండలయ్యేది, వరదొచ్చేది, సలి ఓక్కుతీసేది నేను మాత్రం మానుకోను నాయనా. ఎందుకైనా మంచిదని నా పెద్దోడిక్కూడా నేర్పించా. దూరాన్ని బట్టి రేటు ఉంటుంది బిడ్డా. 1 నుండి 10 రూపాయిలు దాకా వస్తాయి. అయ్యలు తినిపోగా మిగిలిందాన్ని నేను మూటగట్టుకుని నా బిడ్డలకు పెట్టుకుంటాను నాయానా.

'అద్దెకొంప ముప్పయ్ ఇస్తున్నా పిల్లలకూ చదువులేదు. చట్టు బండలూ లేదు. ఇంకెప్పుడన్నా రా బిడ్డ అన్ని వివరంగా చెబుతా' అంటూ అన్నం బండిని తోసుకు పోయింది అంజమ్మ.

### మరుగున పడిన మానవత :

ఊహకు, వాస్తవానికి మధ్య, భావనకు, బతుక్కూ మధ్య కొద్ది తేడాలుండటం వేరు, అపారమైన భేదాలుండటం వేరు. రెండవ స్థితి అమానుషంగా ఉంటుందని అనడానికి 'సావిత్రి' జీవతమొక మచ్చు ముక్క.

'ఇప్పుడిట్లామాడిపపోయాను గానండి చిన్నప్పుడు బొద లాడుతూ, నీడలు తేలుతూ ఉండేదాన్నటండీ. బాగా పాడీ పంటా ఉన్న కుటుంబం' అన్నది సావిత్రమ్మ. అలాంటి కుటుంబం బాగా చిదికి పోయింది. ఊహ తెలిసే సరికి అమ్మానాన్న కూలీ చేసి బ్రతుకుతున్నారు. వాళ్ళతో పాటు తనూ కూలిపని చేసింది.

మొదట్నుంచీ నా బతుకు కష్టాల బతుకే అయిందండీ. సుఖమన్నది ఇంతవరకూ లేదు అన్నది. చుట్టం వర సాయన బస్తీ నుండి వస్తే తన పెళ్ళి విషయం అమ్మ ప్రస్తావించింది. వారం రోజుకల్లా ఇంకో పాతికేళ్ళ కుర్రాణ్ణి వెంటబెట్టుకొనివస్తాడు. అతగాడు గుంటూరులోపని చేస్తాడు. సంపాయిస్తాడు. సావిత్రికి అతనికి పెళ్ళయి పోయింది.

ఆ తర్వాత గానీ నాకు మాయ తెలియలేదయ్యా అన్నది. పెళ్ళి చేసుకున్న ఆ దౌర్భాగ్యుడు ఆమెను గుంటూరు తీసుకెళ్ళి, 2 రోజుల తర్వాత రాజమండ్రికి తీసుకెళ్ళి అక్కడ ఒక కంపెనీకి అమ్ముకున్నాడు. రాజమండ్రి నుండి అమాలాపురం, తెనాలి, కాకినాడ, విజయవాడ తనను ఊరురా తిప్పారు. 5 సంవత్సరాల్లో తను నాశనమైంది.

విజయవాడలో పారిపోయే అవకాశం కలిగింది. ఆమెనెవరో రౌడి నా కొడుకులు వెంటబెట్టారు. భగవంతుని దయవల్ల తప్పుకున్నా, ఏడాది క్రిందటే ఈ సినిమాలు పక్కకొచ్చాను.

ఆవిడ ఈ ఊరురాగానే ఆదరించినవాడు వెంకటేశం. ఆ మహారాజే నాకింత నీడ చూపించాడయ్యా' అన్నది సావిత్రమ్మా. మొదట్లో చాతకావుట వంట కాలేమి. ఒకటో, రెండో చెడ్డాక ఇప్పుడు ఆరి తేరానంటున్నదామె.

మిర్చిబజ్జీ, ఆలుబజ్జీ, మసాలావడ, చక్కెరాలు, జంతికలు, అప్పడాలు, బూందీ అన్నీ చేస్తాను. సాయంకాలం 5 నుండి 11 గంటలదాకా బేరం ఉంటుంది. అన్నది సావిత్రమ్మా.

'మసాల వడకు సెనగపప్పే వాడాలండి. కల్తీ నూనె వాడననీ గిరాకీ తక్కువుంటుందని అలా చేస్తే' చెప్పింది. వెంకటేశానికి ముగ్గురు పిల్లలు భార్య చనిపోయింది. ఆ పిల్లలే నా పిల్లలు అనుకుంటున్నా. వాళ్ళ కోసే ఇందంతా, నారాత ఎలాగు నాశనమైంది. వచ్చే జన్మలోనైనా సుఖ పడితే చాలన్నది? మిరపకాయ బజ్జీలను, బాణిలోంచి పైకితీస్తూ...

### రెక్కాడినా డొక్కాడదు :

వేలాది సంవత్సరాల కిందట, రాతి కొడవళ్ళనూ, కత్తులనూ వాడిన మాట నిజమే. అంతకన్నా ముందు రాతి పనిముట్టను వాడేదశ, చాలా మెరుగయిందనడంలో సందేహం లేదు. గట్టి దెబ్బ తగిలితే, రాతి గొడ్డలి - ముక్కలు కావచ్చు. కాని ఇనప గొడ్డలి కక్కుపోతుంది,

లేదా వొంగిపోతుంది అంతేగాని ముక్కలైపోదు. ఈ రోజుల్లో పని ముట్లను ఏవిధంగా తయారు చేసేవారో, అప్పుడు దాదాపుగా అదే పంపిణీ మీద తయారు చేస్తున్నారనీ శ్రీరాములును చూస్తే తెలుస్తుంది.

శ్రీరాములది ఈ ఊరే కాదు. వారి పూర్వీకులు భీమ వరం ప్రాంతంలో ఉండేవారట. అక్కడ పొట్ట జరక్క కంచం, మంచం, నెత్తినేసుకుని, బెజవాడదాకా వచ్చారు. కమ్మరం, శ్రీరాములుకు అసలే కొత్తకాదు. ఆయన తాత, తండ్రి గారు అదే పని చేశారు. ఆయన తాత, తండ్రి గారు అదే పని చేశారు. శ్రీరాములు పన్నెండో ఏటనుండి కొలిమి దగ్గర కూచుంటున్నాడంటే, ఆయనకు కొలిమి తోనూ దాగలితోనూ అక్కడి పనితోనూ, పావు శతాబ్ది అనభవం ఉన్నదన్న మాట.

'నా పనిలో రెండు రకాలున్నాయండీ. నా అంతట నేను కొడవళ్ళు, గీత కత్తులు, చెరకు కత్తులు తయారు చేసి అమ్ముతూ ఉంటాను. ఇంకో రకం సానాడించి, పదును బెట్టడం. ఈ రెండు రకాల పనులు నా దగ్గర కాస్తాయండి? అన్నాడు శ్రీరాములు.

ఏ కలిగినయ్య దగ్గరో నోటురాసి డబ్బు తెచ్చుకుని, ఉక్కు పలకల్ని, ముక్కల్నీ కొంటాడు. వాటిని పనిముట్ల కింద మార్చి అమ్ముకొంటూ ఉంటాడు. ఒక్కోసారి సరచ వలసిన అవసరం ఉండదండీ! కొడవలి ఎక్కడా కక్కు పోదు. కానీ చస్తే తగదు. అలాండప్పుడు సానపడితే సరి పోతుందండీ! సాన పట్టడానికీ ముప్పావలా తీసు కుంటాను.

ఇవన్నీ, వొక్కరెక్క మీద తయారు కావండీ. కొలిమి పనిచేసే వాడికి పది రూపాయలివ్వాలి. సమ్మెట వేసే వాళ్ళు, ముగ్గురన్నా ఉంటే తప్ప, పనులు కావండి. వారికైతే మనిషికి రోజుకు ఏడు దాకా ఇవ్వాల్సిందేనండి అన్నాడు. తన పనివాళ్ళనందరినీ పరిచయం చేస్తూ, వాళ్ళూ, 'ఈసురో' మంటు కళ్ళల్లో ప్రాణాలు పెట్టుకుని బతుకుతున్నారనిపించింది.

కొలిమి వేడికి నెత్తురంతా ఆవిరయిపోయింది. మలాటాతో సరిచి, రెక్కలు ముక్కలు, చెక్కలపోయాయి. ఇన్నేళ్ళూ వచ్చినా తిన్నదంతా అరుగుతుంది గానీ బాబూ, తృప్తిగా తినడానికీ నాకేమి ఉండదండి! అన్నాడు శ్రీరాములు. అలా అంటున్నప్పుడు అతని బక్క పేగులు గురు గురుమన్నట్లనిపించింది.

**'గాజు పెంకుల నడుమ బూజు బతుకును చూడు'**

నాగయ్యది గుంటూరు జిల్లాలోని గురజాల దగ్గరున్న చిన్న పల్లెటూరు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కడుతున్న ప్పుడు నాగయ్య రాళ్ళు మోసే కూలీగా చేరాడు. రోజుకు 495 సంపాదించుకునేవాడు. కుడిగట్టున చిన్నపాక వేసుకుని అక్కడే నాలుగేళ్ళు కాలక్షేపం చేశాడు. ఆ ప్రాజెక్టులో అక్కడి రాళ్ళతో, ఆ గాలితో, ఆ రోదలతో నాగయ్య కలిసిపోయాడు. 'అప్పుడే వీడు నా కడుపున పడ్డాడయ్యా' అన్నది ఆదెమ్మ.

నాగయ్య కష్టజీవి. భార్యను ఆప్యాయంగా చూసు కొనేవాడు. ఆయన తాగుడు, నీచు ముట్టుకోడూ. ఎప్పుడున్నా 'పులిజూదం' మాత్రం ఆడేవాడు. మంత్రి గారెవరో ప్రాజెక్టు చూడ్డానికొస్తున్నారట. గబగబా పనులు పూర్తి చేయాలిట నాగయ్య అక్కడికి రాలేననే అన్నాడు. కాని గుత్తదారు, రాకపోతే చర్మం వలిచేస్తా, రూపాయికి రుపాయి ఎక్స్ట్రా అని ఆశ చూపి తీసుకెళ్ళాడు.

అసులు సులుగావున్న, అడితీల మీదుగా రాళ్ళు తీసుకోడుతున్నప్పుడు సర్వీకడ్డీ విరిగి అడితి కూలి పోయింది. అడితిమీద అప్పటికున్న ఆరుగురు కూలీలు కిందకి రాలపోయారు. అంతెత్తునుండి పడుతున్నప్పుడు వారు చేసిన ఆర్తనాదాలు. యంత్రాలు రణగొణ ధ్వను లులో కలిసిపోయాయి.

ఇక్కడ బతుకుదామని వచ్చానయ్యా. నాలుగిళ్ళలో అంట్లుతోముతా. మా అత్త మాకాడనే ఉంటున్నది. బిడ్డ చేతికి అక్కరకొచ్చాడు. నాకు సదువు రాదు. మరేమో అమ్మే - నాన్న - బల్లోకి పంపియ్యదుగా' అన్నాడు ముత్యాలు.

పగిలిన సీసాపెంకులు, ప్లాస్టిక్ తుంపులు, మేకులు, అట్టలు, కలం గొట్టాలు, ప్రేమలు ముత్యాలుకు పనికి వస్తాయి. ఇవన్నీ, వాడు ఏరతాడు. ఇంటికి తెస్తాడు. అమ్ముకుంటారు.

'ఒక్కోసారి - ఎంత వెతికినా దొరకవుగా' అన్నాడు ముత్యాలు వీటన్నింటికంటె సీసా పెంకుల బిజినెస్ బాగా ఉన్నదన్నాడు ముత్యాలు. ఈ పెంకుల్లోనూ అన్నా పనికి రావు. తెల్లసీసా పెంకులు కిలో 15 పైసలకు కొంటారుట. కాఫీరంగు సీసా పెంకులకయితే ఇంకో 5 పైసలు అద నంగా ఇస్తారటా.

పొద్దున్నే సద్దన్నంతింటానూ. మరే తిన్న తర్వాతనేమో వొగ్గె తీస్కుని, సంచి బుజానేసుకుని బజార్లెంబడి పడతా. మధ్యాహ్నం దాకా తిరుగుతూ - కాసేపు కూసుంటా. మాల్లా మాపిటాల దాకా తిరుగుతూ......మా అమ్మే రోజు 10 పైసలిస్తుందిగా అది బెట్టి తిమ్మిరిబిళ్ళ కొనుక్కతింటా' అన్నాడు ముత్యాలు.

ఒకవేళమనవారు చిత్తశుద్ధిగా కృషిచేసినా మన మీద కోపం కొద్ది ఆ సోషలిజమే, మనదాకా రానంటున్నదేమో కూడా మనకు తెలీదు. ఆ సమసమాజమో, చట్టుబండలో తొందరగా రావాలి. అలా వస్తే తప్ప - ముత్యాల్లాంటి అక్షలాది పసిబిడ్డల బతుకులు, ఈ గాజుముక్కల్లోంచి బూజు గుడిసెల్లోంచి బయటపడవు.

## ఖరీదు కట్టే షరాబు లేడు :

రాతి శిల్పాలుగా చెక్కే ఆగమయ్యను గురించి రాసిన కథే ఈ "ఖరీదు కట్టే షరాబు లేడు" అనే కథ. మన ప్రతిభా ప్రాభవాలకు శిల్ప సంపద చక్కని ప్రతీక. ఈ ప్రతిభా ప్రాభవాలకు వారసుడే మన ఆగమయ్య. ఈతని చేతిలో నల్లరాళ్ళు నలువ రాణులుగా మారతాయి. బండ రాళ్ళు అందాల బొమ్మలుగా రూపెత్తుతాయి. ఏ రాయి ఏ శిల్పానికి పనికొస్తుందో కంటితో చూసి చెబుతాడు.

ఆగమయ్య తండ్రి బనగానపల్లె నవాబుకు రాతితో మంచం చేసియిస్తాడు. తండ్రి దగ్గరే ఈ పని చేర్చాడు ఆగమయ్య. ఒక అమ్మవారి విగ్రహం నాలుగడుగులకు పైగా ఉంటుంది. దాని కాలివేళ్ళ మట్టెలు చెక్కు తున్నప్పుడు సగానికి పాదం విరిగి ముందుపడుతుంది. అందుకోసం కుంగిపోతాడు. రెండు రోజులు గంగ ముట్టడు. తర్వాత దేవాలయం ముందే కూర్చుని, నెల రోజుల్లో అమ్మ విగ్రహం తయారు చేస్తాడు. అన్ని రోజులు ఒంటిపూట భోజనమే చేస్తాడు. ఒక విశ్వాసంతో, నమ్మకంతో దీక్షతో ఆ పని పూర్తి చేస్తాడు. ఇప్పుడు మాత్రం తరచుగా నాలుగు మెతుకులు ఒకపూటే నంజుతూ తింటున్నాడు ఆగమయ్య. ఇందుకు కారణం దీక్ష, విశ్వాసం కాదు గానీ అక్షరాల దరిద్రం అని మాత్రం చెప్ప వచ్చు.

ఈ వృత్తి వల్ల లాభం లేదనీ, ఈ వృత్తినే నమ్ముకుంటే పొట్ట గడవదనీ తెలుసుకుంటాడు. ఉన్న గుళ్ళూ గోపురాలే మాగుడేసి పోతుంటే కొత్తవెవరు కట్టించి తనలాంటి వారికి పని కల్పిస్తారని బాధపడతాడు.

అందుకే రాళ్ళకూ, కందలకూ 'కక్కు' కొడుతూ పాత్రలు తయారు చేస్తుంటాడు.

ఇదీ లాభం లేదనీ, ఒక రోలు కొంటే రెండుతరాలు గడుస్తుందనీ, ఒక పాత్రంలో పది కుటుంబాలు గడుపు కుంటాయనీ, ఇందులోనూ బోల్డెంత పోటియనీ, ఒక్కో సారి కూలిగూడా గిట్టదనీ అంటాడు ఆగమయ్య.

ఈ జానెడు పొట్టకూ గంజో గుటో, ఇంత పొయ్యాల్సి ఉంది గదా. అందుకోసం అతను రాళ్లుకొట్టే పనిక్కూడా వెనుకాడడు. ఆగమయ్యకి ముగ్గురు పిల్లలు. పెద్ద మ్మాయిని మేనల్లుడికే ఇచ్చి పెళ్ళి చేసాడు. అతనికి సైకిల్ షాపు ఉంటుంది. దాని ద్వారా వాళ్ళ గంజి వాళ్ళు తాగుతున్నారని సంతృప్తిగా చెబుతాడు ఆగమయ్య.

మిటమిటలాడే ఎండలో, చెమటలు కక్కుకొంటూ, బండరాళ్ళను బద్దలు గురించి మాట్లాడరు. వారి శ్రమకు తగిన ఫలితం లభిస్తుందా అని ఆలోచించరు.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

## ఇంతేలే పేదల బతుకులు :

రాములు వయస్సు 34సం॥ దాటాలేదంటే మనం నమ్మలేం. మనిషి తీగలా ఉన్నా, ఒంటిమీద కురికెడు మాంసం దొరకదు అంన్నట్లుంటాడు. రెండు పల్లికలకు సరిపడే ఒంద్రుపెళ్ళను పెకలిస్తున్నప్పుడు, అతని నరాలు చర్మాన్ని, తొలుచుకుని, బయటికొస్తాయేమో ననిపిస్తుంది. ఉన్న, కండలన్నీ, నడుంమీద నుండి భుజాల మీదకి జరిగి, పెళ్ళను విరవడంలో అతనికి సాయపడుతున్నా యేమోననిపిస్తుంది. అంత దిట్టంగా ఉంటాడు రాములు.

ఒక్కొ గునపం పోటు కస్సుమని భూమిలోకి దిగు తుంటే, ఆ సమయంలో రాముని శరీరం మీద చెమట తళతళ మంటూ కనిపిస్తుంది. విరామం లేకుండా గడ్డ విరగదీస్తు ఉంటాడు. మానితే నోరు' తిండిని మానే యాల్సోస్తుందేమో అన్న భయం.

మహబూబ్‌నగర్‌లో ఉండే రాములు బతుకుదెరువు కని అయిదారేళ్ళ కిందట కుకట్‌పల్లి ప్రాంతానికి వస్తాడు. అతను ఇటుకలు సప్లై చేస్తూ ఉంటాడు. అందరూ సవగ్గా అడుగుతారు. ఇయ్యకపోతే బువ్వెల్లదు. ఊరికే ఉంటే పొట్టగడవదు. అందుకోసం తన భార్యనూ, ఇద్దరు బిడ్డల్నీ, కూడా పనిలో పడేస్తాడు రాములు.

కొన్ని వేల ఇళ్ళకూ ఇటుకల్ని సరఫరా చేసిన రాములు, చిన్న పూరిగుడిసెలో కాపురముంటాడు. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్ముడన్నట్లు - అతను శ్రమ పడుతున్నాడు. ఫలితాన్ని అందరూ అనుభవిస్తున్నారు. ఇలాంటి రాములు, కూకట్‌పల్లి దగ్గర్లోనే కాదు. దేశంలో ఏ మూలకెళ్ళినా మసుకు కనపడుతూనే ఉంటారు.

## తాజ్‌మహల్ నిర్మాణానికి.....

గన్నవరం విమానాశ్రయం, రాజమండ్రి దగ్గర బారేజి, తెనాల్లోని రైల్వేబ్రిడ్జి, హైదరాబాదులోని హొటల్ చూసిన వారికి శేషయ్య పేరు తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే వీటి నిర్మాణంలో పాల్గొన్న వందలాది కూలీల్లో శేషయ్య ఒకడు. అందుకే అతనికో ఊరంటూ లేదు. పుట్టింది తెనాలి గంగానమ్మా గుళ్ళో. శేషయ్య పుట్టిన వారం రోజుల కల్లా తన తండ్రి బెజవాడ వచ్చేస్తాడు. అక్కడ 5 సం॥ ఉంటారు. తన తండ్రిమీద, అతని పనితనం మీద శేషయ్యకు చాలా గౌరవముంటుంది.

తన తండ్రి లాంటి పనివాణ్ణి మళ్ళీ ఆ శేషయ్య చూడలేదు. చిన్న మలాటాతో నరుకుడురాయి అంచుకొట్టి మూలమీద నుంచో బెట్టాడంటే, మూల మట్టానికి సరిపోయేది. కొన్ని వందల బిల్డింగులు ఆయన కట్టాడు. జవరంగా, గజం బద్దకు సరిపోతుందే తప్ప నూలువాసి కూడా తేడా ఉండటానికి వీల్లేకుండా కడతాడు.

శషయ్య చుట్టకాలుస్తూ ఉంటాడు. ఆ అలవాటు తనకు చిన్నతనం నుండి ఉండేది. చిన్నప్పుడు ఉబ్బసం వల్ల వైద్యుడు చెబితే అప్పట్నించి అలవాటు. ఒక ఊళ్లో స్థిరంగా ఉండే అవకాశం లేకపోనందువల్ల అసలే బళ్ళోకి వెళ్ళలేదు శేషయ్య. ఎప్పుడున్నా అనిపిస్తుంది శేషయ్యకి - అయ్యో చదువుకోలేదే అని. కానీ చదువుకున్నా ఉద్యో గాల కోసం పడే బాధలు చూస్తుంటే, చదువులేకపోవడమే మంచిదనిపిస్తుంది శేషయ్యకి.

తన తమ్ముణ్ణి చదువులో వేస్తారు. వాడికి ఉద్యోగం రాదు. అహం మాత్రం బాగా ఉంటుంది. కట్టినబట్ట నలగనీయుడు.

శేషయ్య చిన్నతనం నుండి కష్టపడి పనిచేసేవాడు. మరీ చిన్నతనంలో ఒక్కో ఇటుక తెచ్చి అయ్యకిస్తూ ఉండేవాడు. ఇసుకా, సిమెంటు, ఏ పాళ్ళల్లో కలపాలో, ఎలా కడితే గోడ పదికాలాలు ఉంటుందో అనుభపూర్వ కంగా నేర్చుకుంటాడు. శ్రద్ధ, గురి ఉండాలంటాడు.

ఇప్పుడు శేషయ్యకు రోజుకు 15రూ॥ వస్తాయి. కాని అన్ని కాలాల్లోనూ పనులుండవనీ, ముఖ్యంగా వర్షాకాలం 4 మాసాలు ఏం ఉండవనీ అంటాడు.

తనేమి నిలవలో లేనని, ఒక్కడి సంపాదనతో ఇంతమంది సాకడమే కష్టమని, అప్పులు మాత్రం లేవనీ చెబుతూ ఉంటాడు. పండక్కీ, పబ్బానికీ కూడా తాగడు.

తను తాగేదల్లా చుట్ట మాత్రమే ఇది అతని జీవన విధానం. తన చేతుల మీద వందల కొద్దీ ఇళ్ళు కట్టిన శేషయ్య, ఇన్నేళ్ళ తర్వాత కూడా తనకో సొంత ఇల్లంటూ ఏర్పాటు చేసుకోలేకపోతాడు. ఇక్కడ శ్రీ శ్రీ మాట జ్ఞాపకమొస్తోంది. తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు? అని.

## బతుకు పూలబాట కాదు :

కాలం కలిసిరాక. నాగరాజు హీరో కాలేకపోతాడు. చిత్రమేమిటంటే, హీరోకి కావల్సిన లక్షణాలన్నీ తనకున్నాయని నాగరాజు నమ్ముతూ ఉంటాడు. తనకి చిన్నతనం నుండే నాటాకాలంటే పిచ్చి. ధ్రువ, హరిశ్చంద్ర, మొదలైన వేషాలేసి బహుమతులు గెలుచుకుంటాడు. ఆ నాటకాల పిచ్చిలో పడి చదువు సాగదు.

నాగరాజు పాటలు బాగా పాడేవాడు. శంకరాభరణం, ఆనంద భైరవి, మాండబిళహరిరాగాలు అతనికి బాగా ఇష్టమైనవిఅంటాడు నాగరాజు. మీరు నమ్మరేమోకానీ, ఈ నాటాకాలడం పెద్ద పిచ్చిలాంటిది. ఆ తిక్క వొదిలించడానికి అతని తండ్రి అతన్ని చితక బాదతాడు. కూడూ, నీళ్ళు పెట్టకుండా, కొట్టంలో పడేస్తాడు. అయినా వదిలింది కాదు. ఆ నాటకాల పిచ్చి.

ఊరూరా తిరుగుతున్నప్పుడే సినిమాల మీదకి దృష్టి పోతుంది. రెండుసార్లు మద్రాసు వెళ్ళివస్తాడు. అడ్రసు ఇచ్చి వెళ్ళి, కబురు పెడదాం అని చెప్పిన వారు ఎన్ని మాసాలైన జాడేలేదు.

నాగరాజుకి తన టాలెంట్స్ మీద అపారమైన విశ్వాసాలుంటాయి. ఏదోనాటికి అతని ప్రతిభను తెలుగు దేశం గుర్తించి తీరుతుందని అంటాడు. చివరకలాంటి ఛాన్సు వస్తుంది. ఏదో చిత్రంలో నటించటానికీ నూతన నటీమణీలు కావాలని ప్రకటన కనిపిస్తుంది. నాగరాజు మరునాడు అక్కడికి వెళ్తాడు. వారు వేషం ఇస్తానంటారు. కథ చెప్తారు. కానీ షరతు. తమ కంపెనీలో 10 వేల రూపాయలు షేర్లు కొనమంటారు.

ఈ ధనం కోసం, తండ్రితో భాగాలు పంచుకుని, నాలుగుకుంటల భూమిని అమ్మేస్తాడు. ఒకరోజు ఉదయం తనతో ఉన్న నలుగురు తప్ప ప్రొడ్యూసర్ కనబడడు. వాడు బొంబాయి పారిపోతాడు. ఈ అనుభవంతో అతనికి నసాళం అదురుతుంది. సినిమా పిచ్చి వదులుతుంది. మోజు కూడా తీరిపోతుంది. ఇది మా మేనమామ గారి షాపేనండి! ఇక్కడే ఉంటున్నా. మొదట్లో పువ్వులు అమ్మడమంటే, చచ్చినచావుగా ఉండేది. కాని కడుపు మండుతుంటే ఏం చేస్తాం చెప్పండి. ఇప్పడీ వ్యాపారం లోని లజ్జగుజ్జులన్నా, నాకు తెలుసు అంటాడు నాగరాజు.

ఓ మల్లెతోటను గుత్తకు తీసుకుంటాడు. గాలివానకు కూలిపోయి నష్టాలొస్తాయి. అందుకనీ మారు బేరానికి పూలు తెచ్చి అమ్ముతుంటాడు. సినిమాల శతదినోత్సవాలకు, పెళ్ళిళ్ళప్పుడు, ఎన్నికలప్పుడూ మంత్రులు వచ్చినప్పుడు గిరాకీ బాగా ఉంటుంది.

తనకో స్వంత కొంప ఏర్పాటు చేసుకోవాలని ఉన్నదనీ, ఇక జన్మలో సినిమాల జోలికి పోనని నాగరాజు అంటాడు.

## చచ్చులూ, పుచ్చులూ...

యాదగిరి పూర్వీకులది ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి దగ్గరున్నవో చిన్న గ్రామం. తప్పుడెప్పుడో వారికి కొంత భూమి కూడా ఉంటుంది. ఆ భూమిని సాగుచేసేద్దామనుకుంటాడు. అప్పు చేసి దున్నపోతుల్ని కొంటాడు. విత్తనాలకూ, గొడ్లమేతకూ, పొట్టకూ, బట్టకూ అప్పులు చేస్తాడుబాకీలు పోశయ్య పీకదాకా వస్తాయి.

అప్పులిచ్చిన 'దొర' ఇంక అప్పులివ్వడం మానేయడమే కాకుండా, పోశయ్య మళ్ళీ అప్పుచేసి, వ్యవసాయం చేసి, నష్టపోతాడేమోనన్న జాలికొద్దీ, ఆ పొలాన్ని అతన్నుండి తీసేసుకుంటాడు. వెంకటేశ్వర్రావు తండ్రి అతని కంటే మంచివాడుగనుక బాకీని చాకిరి చేసి తీర్చుకోమని చెప్పాడు. పోశయ్య సరేనంటాడు. చాకిరి చేసి చేసి పోశయ్య చనిపోతాడు. ఆ ఋణం యాదగిరికి లభిస్తుంది.

యాదగిరి కూడా 50 సం॥ పనిచేస్తాడు. అయినా ఋణం తీరదు.

ఈలోగా వెంకటేశ్వర్రావు తండ్రి చనిపోతాడు. అయిన యాదగిరి తండ్రి చేసిన బాకీ తీరలేదు. అందేం అప్పో! మేం సచ్చినం ! సస్తున్నం అంటాడు యాదగిరి.అతడు పొద్దున్నే దొరగారింటికి పోయి, నీళ్ళు తోడిపోసి, జొన్నటు తొక్కి, దొర తిరిగిన చోటల్లా వెకనాలే తిరిగేవాడు. మళ్ళీ సాయం కాలం లాంతర్లు తుడవడం, గాస్ నూనె పోయడం, కంచాలు కడగటం, దొర కాళ్ళు వొత్తడం, రెండుసార్లు స్నానం చేయించడం చేసేవాడు.

వెట్టి చాకిరి నిర్మూలన మన్నది, నినాద దశను దాటి, ఆచరణలో పెట్టక తప్పని దశ వస్తుంది. ప్రభుత్వం బాగా కృషి చేసింది. ఫలితంగా విముక్తి పొందిన 'బాండెడ్ లేబర్స్'లో యాదగిరి అతని భార్య కూడా ఉంటారు.

'బానిసత్వం' నుండి బయటపడినా బతికే మార్గం కనిపించదు. జిల్లా కలెక్టరు 300 రూపాయలు ఋణ సదుపాయం కల్పిస్తారు. దాంతో కూరగాయల బండ పెట్టిన... కొనటం, అమ్మటం, తెలియదు. దానివల్ల నష్టమొస్తుంది. సద్దామనుకుంటే ముసలిది ధైర్యం చెప్తుంది.

యాదగిరి కూరగాయలు తుంచి, తట్టలో పోస్తే సత్తెమ్మ ఇళ్ళ దాకా తీసుకొచ్చి ఇస్తుంది. కరెక్టుగా తుస్తాడు.ఓ పైసా తక్కువే తీసుకుంటాడు.

"మంచియన్నీ మందికమ్ముతాడు. చచ్చులు పుచ్చులు మాకుంటాయంటాడు యాదగిరి.

## పదివేళ్ళూ పనిచేస్తాయి :

బాలయ్య బాల్యం, రంగరంగ వైభవంగా లేదు కానీ, అష్టకష్టాల మయం కూడా కాదు. బాలయ్య తండ్రి పేరు నాగయ్య. అతను తన జీవితాన్ని, పొలాల్లో ప్రారంభిస్తాడు. పశువుల కాపరిగా కొంతకాలం పనిచేస్తాడు. వ్యవసాయ కూలీల సంఘంలో పనిచేస్తాడు. దానివల్ల ఆ ఊళ్ళో ఏ రైతుదగ్గరా పని దొరకదు.

ఎంతకాలం పస్తుంటాడు. పాడిగెదెను, పూరిపాకను అమ్మేస్తాడు. ఆ డబ్బును పెళ్ళాంకిచ్చి సత్తెనపల్లి పంపిస్తాడు. ఆమె వాళ్ళన్నయ్య కిళ్లీకొట్టు ఉంది దాంట్లో కొంత కాలముంటుదను కుంటాడు. అతను ముఠాకూలీల్లో చేరతాడు. తర్వాత కూలీల్ని గుత్తకు తీస్కునీ, లారి మీద సరుకుల్ని ఎత్తడంలో మంచి పేరు సంపాదించు కుంటాడు.

రాత్రింబవళ్ళు లారీల మీద పనిచేస్తాడు. ఈలోగా కూలీపని మానేసి నానావస్థలు పడి డ్రైవింగ్ లైసెన్స్ సంపాదించుకుంటాడు. 14 సంవత్సరాలు లారిని నిర్విరామంగా నడుపుతాడు. అలా ఊరూరూ తిరగడంతో నాగయ్య కొడుకు బాలయ్యకు చదువు అబ్బదు. కొడుకును లారి డ్రైవరు చేయాలని కలలు గంటాడు. బండిని నడపడంలో మెలకులన్నీ కొడుక్కి నేర్పుతాడు. క్రమంగా బాలయ్య కూడా దోవన పడతాడు.

ఒకసారి లారీ నిండుగా కూరగాయలతో బెజవాడ నుండి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు. వాన మొదలై తీవ్రమవుతుంది. ఏమైందో క్షణంలో లారీ జారి, కింద పల్లంలోకి బోల్తా పడుతుంది.

నాగయ్య అక్కడే చనిపోతాడు. బాలయ్య మోకాలు విరుగుతుంది. తనింకా డ్రైవరుగా పనికిరాడు. కోలు కోవడానికి ఆరు నెలలు పడుతుంది.

లారీ ఓనర్ బాలయ్యకు ఈ కుర్చీల అల్లకంపని నేర్పిస్తాడు. ఏడాది అక్కడే పని చేర్చుకుంటాడు.

అతను ప్లాస్టిక్ కేనతో కుర్చీలు, టీపాయలు, బల్లలు, మంచాలు అలుతుంటాడు. సులువుగా చేస్తే రోజుకు 3 కుర్చీలు కూడా అల్లవచ్చుననీ కానీ పనిమాత్రం తిన్నగా ఉండదంటాడు బాలయ్య.

తను సంపాదించిన పది రూపాయల్లోనూ, కొట్టు అద్దెకింద మూడు, మిగిలిన ఆరురూపాయాలూ ముద్దర సుద్దిగా తల్లికిస్తున్నానంటాడు బాలయ్య. ఎప్పుడోగాని సినిమాలు చూడడు.

పదివేళ్ళతో పనిచేసినా, ఐదువేళ్లూ నోటికి చేరని, నాలాంటి వాడికి సినిమాలెందుకండీ అని ప్రశ్నిస్తాడు. వీరి జీవితమే వాఖ్యానం. విశ్లేషణ అక్కర్లేని కథ.

**ముగింపు :**

రావూరి భరద్వాజ కథలలోని పాత్రలు పాటించిన నైతిక విలువలు సార్వకాలిమైనవి. నేటి తరానికి దిక్సూచిలా ఉపయోగపడతాయని కష్టపడి పనిచేసే వారికి మరింత చైతన్యాన్ని అందిస్తాయి. ఖచ్చితంగా చెప్పవచ్చు. అలాంటి మహత్తర కథలని అందించిన కావూరి వారు జ్ఞానపీఠులై మన హృదయ ఫలకాల్లో ఉంటాయి.

**ఉపయుక్త గ్రంథ సూచిక :**

1. జీవన సమరం : కావూరి భరద్వాజ - అరుణోదయ పబ్లిషింగ్ హౌస్ - విజయవాడ.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# తెలుగు సాహిత్యం - సామాజిక దిక్సూచి

– శ్రీమతి జొన్నలగడ్డ శ్యామలాదేవి, తెలుగు శాఖాధిపతి, వి.ఆర్.యస్. & వై.ఆర్.యన్. కళాశాల, చీరాల.

"సహితస్య భావ: సాహిత్యమ్" "హితేన సహితం సాహిత్యమ్" హితంతో కూడినది, హితాన్ని చేకూర్చేది సాహిత్యం. "విశ్వశ్రేయ: కావ్యమ్". సమాజానికి మేలు చేకూర్చేది సాహిత్యం.

సాహిత్యానికి సమాజానికి అవినాభావ సంభందం ఉంది. సమాజంలోంచి సాహిత్యం పుడుతుంది. సాహిత్య సృష్టి చేసే వారు కూడా సమాజంలోని ఒక వ్యక్తేగదా సాహిత్యం మనుగడ సమాజం పైనే ఆధారపడి వుంది. కాబట్టి సాహిత్యం సమాజం కోసమే. ఒక సాహిత్యరచన అంచనా వెయ్యటానికి ఆనాటి స్థితిగతులు ఎంతో తోడ్పడ తాయి.

వైదిక మత పునరుద్ధరణ కోసం, వేదధర్మ ప్రచారం కోసం నన్నయ చేత రాజరాజు మహాభారతం రచింప చేశారు. తిక్కన హరిహరద్వైతం కోసం మహా భారతాన్ని అందించారు. రాయల యుగంలోని సాహిత్యం భోగ జీవితాన్ని విలాస జీవన విధానాన్ని వ్యక్త పరిస్తే, శివకవుల రచనల్లో శైవ మత ప్రాబల్యం దర్శనమిస్తుంది.

శతకాలలో బహుముఖాలుగా ఉన్న సంఘం ప్రతిఫలిస్తుంది. ఆధునిక సాహిత్యంలో, సామాజిక తపన, మానవత్వ కాంక్ష సమతా భావన చోటు చేసుకున్నాయి.

నవ్యాంధ్ర సాహిత్య ప్రక్రియల కన్నింటికి, స్థితిని, ప్రాచుర్యాన్ని కలిగించిన అఖండ సాహితీ స్రష్ట, సంఘ సంస్కరణ దీక్షా దక్షులు వీరేశలింగం పంతులు గారు, సంఘ సంస్కరణకు సాహిత్యం అనే ఆయుధాన్ని ప్రయోగించి సారస్వతలోకాన్ని, జాగృతం చేసి ఆధుని కాంధ్ర సాహిత్యాన్ని క్రొత్తదారులు త్రొక్కించిన మూల పురుషుడు వీరేశలింగం పంతులుగారు క్రీ.శ.1874లో వివేక వర్ధని పత్రికను ప్రారంభించి సంఘంలోని లోపా లను తీవ్రంగా విమర్శించటానికి పూనుకున్నారు. రాజశేఖర చరిత్రలో, బాలవితంతువులు, స్త్రీ విద్య గురించి వీరేశలింగం పంతులు గారు ఈ నవలలో విశధీకరిం చారు.

సమాజాన్ని అప్రతిష్టపాలు చేసే దురాచారాల పరిస్థితిని కళ్ళముందు నిలబెట్టి, నైతిక భావాల ఉన్నత ప్రమాణా లను ప్రాచూర్యంలోనికి తేవటమే సాహిత్యానికి ఉత్తమ మైన ప్రయోజనం అని భావించిన గురజాడ అప్పా రావు గారు, కన్యాశుల్కం నాటకంలో, బాల్య వివాహాలు వితం తువుల దీనావస్థలు, దొంగ సంస్కర్తలు, కోర్టు పక్షులు, సామాన్యుల మూర్ఖత్వం ఆనాటి సమాజంలోని కుళ్ళూ వీటన్నింటిని చిత్రించారు. గురజాడ గారు ఒక సామాజిక భాద్యతతో ఎగరవేసిన బావుటా కన్యాశుల్కం నాటకం.

అనితరసాధ్యమైన తిరుగుబాటు ధోరణిలో కవిత రచించి సాహిత్యంలో మరో ప్రపంచానికి బాట వేసిన కీర్తి శ్రీశ్రీకె దక్కింది. సమాజంలోని విభిన్నాంశాలపై శ్రీశ్రీ కలం ప్రసరించింది. జమిందారీ సమాజంలో రైతులు, కార్మికులు దోపిడికి గురి అయ్యారు. శ్రీశ్రీ శ్రమశక్తి విలువను ఎలుగెత్తి చాటారు. "పొలాలనన్నీ, హలాలదున్నీ ......................, ఘర్మజలానికి ధర్మజలానికి ఖరీదు కట్టే షరాబు లేడోయ్" అని నిర్వేదాన్ని ప్రకటించారు.

తెలుగు సాహిత్యంలో సామాజిక దృక్పథంతో రచనలు చేసిన వారిలో గుర్రం జాషువా ఒకరు. సాహిత్యానికి సామాజిక తాత్వికతను జోడించి రచనలు చేసిన జాషువా సాహిత్యం సమాజం కోసమని తన రచనల ద్వారా వెల్లడిం చారు. వేమన మార్గంలో పయనించిన జాషువా సమాజం లోని అసమానతలను, అస్ప ృశ్యతను, అన్యాయాలను తన రచనల్లో సూటిగా అవిష్కరించారు. సామాజిక రుగ్మ తల్ని ఎండగట్టారు. సాహిత్యంలో పద్యాన్నే ఆయుధంగా చేసుకుని రచనలు చేసిన జాషువా ఆ మేరకు గొప్ప

సాహిత్యాన్ని సృష్టించారు. పలు సామాజిక అంశాలను తన రచనల్లో ఎత్తి చూపారు. జాషువా ఏది రాసినా దాని కొక సామాజిక తాత్త్వికతను అద్దారు. పద్యాన్ని సూటిగా, ఘాటుగా ఆవిష్కరించడంలో జాషువా దిట్ట. ఘాటుగా చెప్పడమే కాదు పద్యాన్ని వేగవంతగా నడిపించిన పద్య శిఖామణి జాషువా.

జాషువా పీడితుల, బాధితుల పక్షాన నిలబడి సాహిత్యాన్ని సృష్టించిన కవి. భావ కవిత్వపు జోలికి పోకుండా సామాజిక కవిత్వాన్ని ఆవిష్కరించిన సామాజిక నిబద్ధత కల్గిన కవి. సమాజంలోని అసమానతలను, అసమ తుల్యతను తన పద్యాలలో మేల్కొలిపి, సాహిత్యంలో సామాజిక స్పృహను చైతన్యవంతంగా ఆవిష్కరించగలిగారు. తన రచనల్లో వస్తువైవిధ్యాన్ని ప్రదర్శించగలిగారు. ఆర్తిని, ఆవేదనను, ఆర్ద్రతను తన పద్యాలలో కవిత్వీకరించిన తీరు ఆలోచింపజేస్తుంది.

తెలుగు సాహిత్యంలో కాలపరీక్షకు నిలిచి గెలిచిన వారు జాషువా. అందుకే ఆయన పద్యాలన్నీ వేమన పద్యాల్లాగా, జనం నాలుకలపై నాట్యం చేస్తాయి. అనేక సామాజిక సమస్యలను వస్తువుగా స్వీకరించి రచనలు చేసిన జాషువా జనంకవిగా తెలుగు సాహిత్యంలో విశ్వనరుడయ్యారు. సమసమాజాన్ని కాంక్షించి పద్యరచనలు చేశారు. జనజీవన గాథల్ని సజీవంగా ఆవిష్కరించారు.

జాషువా సామాజిక కవిగా సామాజిక కవిత్వాన్ని ఆవిష్కరించిన కవి కోకిల. ఆనాటి సామాజిక పరిస్థితుల్ని ఆకలింపు చేసుకుని కవితా దర్శనం కావించారు జాషువా. ఏది రాసిన సామాజిక కోణంలోనే రాశారు. ఇందుకు వేమన జాషువాకు మార్గదర్శకుడయ్యారు. కులాధిపత్య భావనను నిరసించారు. అంటరానితనాన్ని అసహ్యించుకున్నారు.

**తే.గీ. ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి**
**యినుప గజ్జెల తల్లి జీవనము సేయు**
**గసరి బుసకొట్టు నాతని గాలిసోక**
**నాల్గు పడగల హైందవ నాగరాజు**
**(గబ్బిలం మొదటి భాగం)**

అన్న పద్యంలో నాల్గుపడగల హైందవ నాగరాజు వేయిపడగలతో అంటరానితనాన్ని బుసకొడుతున్నదంటారు. ఇందులో జాషువా ఒక జీవితసత్యాన్ని ఆవిష్కరించారు. సమాజంలోగల అంటరానితనమనే రుగ్మతను ఎత్తిచూపారు. ఒక బలమైన సామాజిక అంశాన్ని ఇందులో జాషువా బలంగా చెప్పారు. ఇలాంటి జీవిత సత్యాలెన్నింటినో జాషువా తన కవిత్వంలో చెప్పుకున్నారు.

**ఉ॥ ముప్పు ఘటించి వీని కులమున్ గబళించి దేహమున్**
**బిప్పి యొనర్చు నీ భరతవీరుని పాదము కందకుండగా**
**జెప్పులు గుట్టి జీవనము సేయునుగాని నిరాకరింపలే**
**దెప్పుడు నప్పువడ్డది సుమీ భరతావని వీని సేవకున్ (గబ్బిలం మొదటి భాగం)**

ఈ పద్యం భారత, సమాజంలోని కులవ్యవస్థను చిత్రీకరించింది. ఇందులో గబ్బిలం కావ్యనాయకుడి జీవన వ్యవస్థను అభివర్ణించారు. దళితుని ఆత్మవేదనను వ్యక్తీకరించారు. సమాజంలో వర్ణవ్యవస్థపై పైచేయి సాధించడంలో అస్పృశ్యుడు అంటరానివాడుగానే మిగిలిపోతున్నాడంటారు.

జాషువాకు చారిత్రక అవగాహన ఎక్కువ. భారత దేశాన్ని ఆయన చారిత్రక నేపథ్యంలో విశ్లేషించారు. గబ్బిలంలో మొత్తం భారతభూమిని సామాజిక కోణంలో వీక్షింపజేశారు. ప్రాచీన కవులు హంస, మేఘం వంటి వాటిని సందేశహరులుగా చిత్రిస్తే, ఆధునిక కవి అయిన జాషువా గబ్బిలాన్ని పీడితుల పక్షాన కావ్యనాయకుడిగా చిత్రించిన తీరు ఆయన సామాజిక కవితా దృష్టికి తార్కాణంగా నిలుస్తుంది. అందుకే గబ్బిలం కావ్యం సజీవంగా తెలుగు సాహిత్య చరిత్రలో అగ్రశ్రేణి కావ్యాల సరసన నిలబడింది.

మతమౌఢ్యం కులతత్వం నిండిన భరతభూమిలో సమానత్వం, మానవత్వం కనిపించడం దుర్లభమంటారు

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

జాషువా. మనిషిని మనిషిగా చూసే సంస్కృతి భారత దేశంలో లేదంటారు. ఒక మనిషిని కులంతో గుర్తించడం మానవత్వం అనిపించుకోదంటారు. తక్కువ కులంలో ఎంత పండితుడైన గుర్తించకపోవడం, అగ్రవర్ణంలో జన్మించిన పామరుడైన పండితుడిగా కీర్తించడం మానవ నైజాన్ని వెల్లడిస్తుంటారు. ప్రతిభను బట్టి కాక కులాన్ని, మతాన్ని బట్టి అంచనా వేయడం దురహంకారమంటారు

సీ. కవి గారికిదె నమస్కారంబనెడు వాడు
కళకు లెమ్మని పరోక్షమున బలుకు
కవనంబునకు మేనుగరగి మెచ్చినవాడు
కవి చెంత బెఱబెఱికముగ మసలు
విద్యాకళంకంబు వెదక జాలనివాడు
జాతిలేదని నోరు చప్పరించు
శాఖీయులకు సహస్రములు బోసిన దాత
అన్యుల మధుర వాక్యముల దనువు
జీవకళలు చెక్కు శిల్పిని నిరసించి
శిల్పమునకు పూజసేయునట్టి
వక్రచరితులైన వ్యక్తులు గలచోట
కళల కకట ప్రేత కళలగతులు

(గబ్బిలం 2వ భాగం)

అన్న ఈ పద్యంలో కులతత్వాన్ని నిరసించి సామాజి కాంశాలను సమాజంలోకి ఎక్కుపెట్టారు. జాషువా స్వయంగా అనుభవించిన వేదనను, ఆవేదనను ఈ పద్యంలో చిత్రీకరించారు. ఒక దళితుడిగా అంచె లంచెలుగా ఎదుగుతున్న క్రమంలో కులరక్కసి ఎలా కాటువేసిందో తను పడిన బాధలను ఇందులో చక్కగా దృశ్యీకరించారు.

విశ్వశ్రేయ: కావ్యం అన్న నానుడిని జాషువా అక్షరాల పాటించారు. కవిత్వం సమాజ శ్రేయస్సు కోసమేనంటూ సామాజిక కావ్యాలను సృష్టించారు. జాషువా రాసిన ప్రతి ఖండకావ్యాలలో కథానాయకుడిని ఉదాత్తమునిగా గౌర వించారు. ఒక సమున్నతమైన వ్యక్తిత్వాన్ని ఆపాదించి కావ్యగౌరవం నిలిపారు.

ముసలివాడైన బ్రహ్మకు బుట్టినారు
నలుగురు కుమారులనుట విన్నాము గాని
పసరమున కన్న హీనుడభాగ్యుడైన
యైదవ కులస్థుడెవ్వరమ్మా సవిత్రి ॥

(ఖండకావ్యం రెండవ భాగం)

జాషువా గుండెల్లోంచి ఉబికి వచ్చిన పద్యరవ్వలివి. వర్ణవ్యవస్థ గురించి జాషువా ఆవేదనాభరితంగా ప్రశ్నించిన కవితాకరవాలమిది. ఇందులో ఒక సామాజికార్థి ప్రతిధ్వని స్తుంది. జాషువాకున్న సామాజిక దృక్పథాన్ని ఈ పద్యం వెల్లడిస్తుంది.

చం॥ కనుపడలేదు దైవతముగాని పదార్థము భారతంబునన్
కనుపడలేదు సత్కులముకన్న మహాకళ భారతంబునన్
గనుపడలేదు వర్ణమునకన్న పిశాచము భారతంబు నన్
గనుపడలేదు పంచమునికన్నను నీచపుజంతు వేదియున్?

(గబ్బిలం 2వ భాగం)

## ముగింపు :

జాషువా రచనలు సమాజంలోని ప్రతి విషయాన్ని స్పృషిస్తాయి. తన రచనల ద్వారా ఆదర్శ సమాజం కోసం కృషిచేశారు. తన అనుభవసారాంశాన్ని తన రచనల్లో మేళవించి సమాజాన్ని అనేక కోణాల నుంచి పరిశీలించి నిర్మాణాత్మకమైన సమాజాన్ని కోరుకున్నారు. జాషువా సమాజాన్ని ఆలోచింపచేసే సాహిత్యాన్ని సృజించి తెలుగు సాహిత్యంలో తన కంటూ ఒక విశిష్ట స్థానాన్ని సంపాదిం చుకున్నారు.

తన రచనల్లో సామాజిక సాహిత్యాన్ని ఆవిష్కరించిన జోషువా నిజంగా విశ్వనరుడే. సుకవి జీవించు ప్రజల నాల్కల యందు అన్నట్లు తెలుగు బాష ఉన్నంత వరకూ జాషువా ప్రజల నాల్కల యందే కాదు. ప్రజల మధ్య కూడా జీవించే ఉంటారు. ★

# బెళ్ళూరి శ్రీనివాసమూర్తి - వివేకానందము - కావ్య వైశిష్ట్యం

– డా॥. కందిరాజు వేణుగోపాలరాజు, జూనియర్ లెక్చరర్, తెలుగు విభాగం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామకుప్పం, చిత్తూరు జిల్లా.

ప్రముఖకవి బెళ్ళూరి శ్రీనివాసమూర్తిగారు బహుముఖ ప్రజ్ఞాశాలి. అనేక ప్రక్రియలలో రచనలు చేసిన సరస్వతి పుత్రులు. ఈయన 1910 ఫిబ్రవరి 4వ తేదీన అనంతపురం జిల్లా పెనుగొండ తాలూకా తలమర్ల గ్రామంలో జన్మిం చారు. వీరి తల్లిదండ్రులు సీతమ్మ హనుమంతరావుగార్లు. భారతీయ సంస్క ృతి పట్ల విశేషమయిన అభిమానం కలిగిన బెళ్ళూరి శ్రీనివాసమూర్తిగారు స్వామి వివేకా నందుని గూర్చి విశిష్టమయిన కావ్యాన్ని 1964లో రచిం చారు. వారు రచించిన "వివేకానందము" అనే కావ్య వైశిష్ట్యాన్ని ఈవిధంగా గమనించవచ్చు.

బెళ్లూరి శ్రీనివాసమూర్తిగారి కావ్యాలలో ద్విపదలలో రచించబడిన వివేకానందము మొదటిది. శ్రీనివాస మూర్తిగారిలో క్రమపరిణామంలో వచ్చిన ఆధ్యాత్మిక చింతనకు వారి వివేకానందము ఉదాహరణ. భారతీ యత, భారతీయ మత సంప్రదాయాలు పాశ్చాత్యుల దృష్టిలో గౌరవనీయ స్థానమును ఆక్రమించని సమ యంలో జన్మించి, పాశ్చాత్య దేశాలలోను హిందూమత ఔన్నత్యాన్ని సంపూర్ణంగా నిరూపించిన ఘనత వివేకా నందస్వామిదే. ఆనాటికే ప్రసిద్ధుడైన రామకృష్ణ పరమ హంసకు ఉత్తమ శిష్యుడై ఆధ్యాత్మిక తత్త్వ చింతనతో విశిష్టతను చాటి ఉన్నత స్థితికి ఎదిగిన వాడు వివేకా నందస్వామి ఒకడు. ఈ వివేకానంద కావ్యము ద్వారా వివేకానందస్వామి జీవితం, ప్రబోధం ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత శ్రీనివాసమూర్తిగారిది. ఈ కావ్యాన్ని శ్రీనివాసమూర్తిగారు ఏడు సర్గలలో కూర్చి నియతిని సాధించారు. వాస్తవానికి ఈ సర్గలు అనేవి సంస్క ృత కావ్య పద్ధతి. కాని శ్రీనివాసమూర్తిగారు తెలుగులో కూడా ప్రయోగించారు. ఇందులోని ఇతివృత్తం ఆయాపాత్రల శీలవృత్తాలు కవితా వైభవం పరిశీలనార్హాలు.

ఈ కావ్యాన్ని ద్విపదలో వ్రాయటానికి గల కారణాన్ని వారే చెప్పుకొన్నారు ఇలాగ.

**నా కవితాకన్యను అర్థించెమున్ను - సాకల్యముగ వృత్త సరణి పాటించి;**
**ద్విపద కవిత్వమాంధ్రికి సమర్పింప - తపియింప సాగె డెందము క్షణ క్షణము.**

**ద్వి॥ "అనదృశంబు నుదాత్తమై యనాఘాత -**
**కుసుమమై రచనానుకూలమై యొప్పు**
**నల వివేకానందు అద్భుతచరిత - తలకెక్కె:**
**కవితగా దానికై సేతు."**

కవి ప్రతిభావంతుడై క్రాంత దర్శనుడై ఉండాలి. మనోజ్ఞమై వైవిధ్యభరితమై కవిత్వం ఉన్నప్పుడే సహృదయాలు ఆనందిస్తాయి. ఇదే విషయాన్ని కవిగారు కూడా పేర్కొన్నారు.

**ద్వి॥ కవివాణి హృదయ మాకర్షింప వలయు -**
**ప్రవిమల భావసంపద గూర్ప వలయు**
**ధ్వనులు - వ్యంగ్యములు - సంధానింపవలయు**
**- అనుభూతిమై లోక మాడింపవలయు**
**ద్వి॥ కనులగట్టుచుమనోగతి నాచి కొనుచు -**
**అనుపమంబై శిల్పమమరిపోవలయు**
**భాషా ప్రవాహంబు పాత్రోచితంబు - భూషణంబై**
**రస స్ఫూర్తి దేవలయు**

అని కవిగారు భావించి తదుచిత రీతిని వివేకానంద కావ్య రచన చేశారు.

ఈ కావ్యాన్ని మానవ సేవా ధురంధరుడయిన ఎద్దీ రప్ప దంపతులకు అంకితం చేశారు. అనాథ శరణాలయం, ప్రసూతి గృహం అనంతపురం పట్టణంలో నెలకొల్పి మానవసేవయే మాధవ సేవగా భావించి ఉత్తమ కృతు

లను అంకితం పుచ్చుకొన్న ఎద్దీరప్ప దంపతులు సంస్మరణీయులు.

వివేకానంద కావ్యంలో ముచ్చటగా మూడు అంశాలు పరిశీలనార్హాలు. 1. ఇతివృత్తం, 2. వివేకానంద స్వామిగా నరేంద్రుడు మారి, హైందవ మత ప్రచారం పాశ్చాత్య దేశాలలో చేసి విశిష్టతను తెచ్చిన విధానాన్ని తెలుసుకోవడం లేదా వివరించడం. 3. వివేకానందము కావ్య సంబంధి కావ్య గుణాలను పరిశీలించడం. తద్వారా బెళ్ళూరి శ్రీనివాసమూర్తిగారి మత తాత్త్విక దృష్టితోపాటు కావ్య రచనా వైవిధ్యాన్ని ద్విపదలలో చేసిన తీరును గమనించగలుగుతాం.

## ఇతివృత్తం :

ఇతివృత్తగుణ ఔన్నత్యాన్ని బట్టి కావ్యం కూడా విశిష్టమౌతుంది. కావ్య గుణాలు ఎంత గొప్పగా ఉన్నాయని పేర్కొన్నా, అందులోని కథావస్తువు విశిష్టం కాకపోతే కావ్యానికి గౌరవం రాదు. బెళ్ళూరి శ్రీనివాసమూర్తిగారు కావ్య గౌరవాన్ని ఆశించి వివేకానంద స్వామి జీవితం, ప్రచారం అనే అంశాలను స్వీకరించి వివేకానందమనే కావ్య రచన ద్విపదలలో చేయడం జరిగింది.

### ప్రథమ సర్గ :

భారతదేశం అతి ప్రాచీనమైనది. ఆర్ష ధర్మానికి ఆలవాలం. వేదాలు నినదించి, ఉపనిషత్తులు పాడబడి, తత్త్వచింతనా పరతని నెలకొల్పిన ఘనత ప్రాచీన ఋషులది. భారతదేశానికి ఉత్తర ప్రాంతంలో పవిత్రమైన గంగా నది, కాశీ మొదలైన పుణ్యక్షేత్రాలు భారతీయ ఆధ్యాత్మికతను నిరూపించగలిగాయి. అతి ప్రాచీనులయిన వ్యాస వాల్మీకులు మహాకవులు. అలాగే దక్షిణదేశంలో కూడా శంకర రామానుజ మధ్వాచార్యులనే ఆచార్య త్రయం వైదికమత పునరుద్ధరణ కావించటం విశేషం. భారతదేశం మనోహరమైన వనవాటికలతో ఒప్పారుతూ ఉంటుంది. శాంతికి నిలయం. ముక్తికి నిధానం.

### రెండవ సర్గ :

భారతదేశంలో వంగభూమి విశిష్టమైనది. అందలి ప్రజలు చైతన్యవంతులు. సంపన్న వంశాలలో దత్తవంశం ముఖ్యమైనది. ఆ వంశంలోని దుర్గాచరణ దత్తునకు విశ్వనాథుడు జన్మించాడు. అతని ధర్మపత్ని భువనేశ్వరి దేవి. ఈ పుణ్యదంపతుల నోము ఫలం నరేంద్రుడు. తల్లి నరేంద్రునికి బాల్యం నుంచే ఆధ్యాత్మికతను ఉగ్గుపాలతో రంగరించి పోషించిందట. నరేంద్రుడు పెరిగే కొలది సంగీత సాహిత్యాలు ఒకవైపు, శారీరక సౌష్ఠవం మరొకవైపు అబ్బటం వలన పిల్లల అందరిలో తలమానికంగాఉండేవాడు. తన జీవితంలో రాబోయే కష్టాలను ఊహించుకొని, దైవప్రార్థన చేసేవాడు.

### మూడవ సర్గ :

నరేంద్రుని బాల్య దశలోని విశేషాలను, అతనికి అబ్బిన మధుర సంగీతాన్ని గూర్చి సాధు సజ్జన సేవ, సన్యాసాశ్రమ అపేక్ష, మాతృ సపర్య మొదలైన అంశాలను గూర్చి కాళి ఘట్టంలో చర్చింపబడేవి. ఒకానొక రోజు క్రైస్తవ మతాచార్యుడు హిందూ మతాన్ని దూషిస్తూ ఉండగా నరేంద్రుడు అది సహించలేక, ఆర్య సంస్కృతిని గురించి ఉపన్యసించి, క్రైస్తవ ఆచార్యుని నోరు మూయించారు. సత్యాన్వేషణాపరుడై ఉన్న సమయంలో ఒకానొక వేశ్యాంగన అతని పొందు కోరుతుంది. అతడు విశ్వ ప్రేమని గూర్చి వివరించి, ఆమెకు జ్ఞానోదయం కలిగిస్తాడు. ఆ వెనుక తన బంధువు రామదత్తుని సూచన మేరకు, తనకు కలిగిన సంశయాలను దక్షిణేశ్వరంలోని రామకృష్ణ పరమహంసను దర్శించాలని ఆసక్తితో ఉంటాడు.

### నాల్గవ సర్గ :

ఆనాడు రాణీ రాసమణీదేవి కాళి ఘట్టంలో దక్షిణేశ్వరాన ఒక కాళికాలయాన్ని నిర్మించింది. అందలి అర్చకుడు గదాధరుడు అనబడే రామకృష్ణ పరమహంస. అతడు కాళీమాతను ప్రార్థిస్తూ నరేంద్రుని కోసం కలవరిస్తూ ఉంటాడు. చిన్న తనంలోనే గదాధరునకు శారదా దేవితో వివాహం జరిగింది. నరేంద్రుడు సురేంద్రనాథుని ఇంటిలో మొట్టమొదటిసారి రామకృష్ణ పరమహంసను దర్శించాడు. నరేంద్రుని మధురగానానికి ముగ్ధుడైన రామకృష్ణుడు

కాళికాలయానికి ఆహ్వానించాడు. నరేంద్రుడు వెళ్ళగా సాదరంగా ఆహ్వానించాడు. చాలా అమాయకంగా నరేంద్రుడు రామకృష్ణునితో మీరు భగవంతుణ్ణి చూశారా? అని ప్రశ్నించాడు.

నిన్ను చూసినట్టే ఈశ్వరునితో నేను మాట్లాడాను అని సమాధానమిచ్చాడు. చూస్తావా భగవంతుణ్ణి అని తన పాదం నరేంద్రుని తలపై మోపాడు. అప్పుడు నరేంద్రునికి కలిగిన దివ్యానుభూతితో మైమరచిపోయాడట. మళ్ళీ గురుని హస్తస్పర్శతో మామూలు స్థితికి వచ్చాడట. ఇలా కొనసాగుతూ ఉండగా, పరమహంసకు కంఠంలో వ్రణం ఏర్పడింది. చికిత్సలు ఏవి పనికిరాకపోయాయి. పరమహంస పరమపదించారు.

**ఐదవ సర్గ :**

గురువు మరణానంతరం భారత ధర్మ ప్రబోధం కోసం ఉత్తరదేశ యాత్ర కొనసాగించాడు నరేంద్రుడు.

తరువాత రాజస్థాన్‌లో ప్రవేశించి మహమ్మదీయ పండితునితో పరిచయం ఏర్పరుచుకొని ఇస్లాం మత రహస్యాలను బోధించి శిష్యునిగా స్వీకరించి, అతని ఆతిథ్యాన్ని స్వీకరించారు. తరువాత ఆళ్వారు సీమలో ప్రవేశించి, అచటి రాజుకు విగ్రహారాధనలోని మర్మాలను బోధించి జ్ఞానోపదేశం చేశాడు.

**ఆరవ సర్గ :**

అమెరికాలోని చికాగో నగరంలో విశ్వమత మహాసభ జరుపనిశ్చయించి, దేశ దేశాలకు ఆహ్వానాలు పంపించారు. ఆ సమయంలో క్షేత్రీపతి నరేంద్రుని సేవించటం వలన సంతానవంతులై కృతజ్ఞత నరేంద్రునికి ధనమిచ్చి వివేకానందుడు అనే పేరుతో విశ్వమత మహాసభకు వెళ్ళిరమ్మని ప్రార్థిస్తాడు. అట్లే చెన్నపురి శిష్యులు కూడా డబ్బు ఇచ్చారు. తల్లి ఆజ్ఞకోసం ఎదురు చూస్తున్నాడు. ఇంతలో చేకూరిన డబ్బునంతటిని అనాథలకు పంచిపెట్టాడు. తల్లి ఆజ్ఞ రాగానే మళ్ళీ చెన్నపురి పౌరులు ఇచ్చిన డబ్బుతో అమెరికాకు పయనమయ్యాడు. అమెరికాలో ఒకానొక మహిళ వివేకానంద స్వామిని ఆదరించి, మహాసభకు అనుమతి పత్రం తెప్పించి ఇచ్చిందట. ఆ మహాసభలో వివిధ మతాలకు చెందిన విద్వాంసులు ప్రసంగించారు. చివర వివేకానంద స్వామి ప్రసంగానికి సభాధ్యక్షుడు ఐదు నిమిషాలు అవకాశం ఇచ్చాడు.

వివేకానంద స్వామి మేఘ గంభీర స్వరంతో వేదాల విశిష్టతని, వైదిక మత ప్రాధాన్యాన్ని, లోకాధార మూల శక్తిని, సత్య సారాన్ని ఆత్మ నిత్యమని, కర్మ ప్రాముఖ్యాన్ని గూర్చి గంభీరమైన ప్రసంగం చేశారు. ఆయన ప్రసంగమే సోదర సోదరీమణులారా! అని సంబోధించటంలోనే సభాసదులందరూ విస్తుపోయి చూస్తూ ఉండిపోయారట. మానవుడు ఆత్మ విశ్వాసంతో సువిశాల దృక్పథాన్ని అలవరచుకొని, జీవితం సాగించాలని ప్రబోధించారు స్వామి. తనను ఎదిరించిన ఒక నాస్తికుని వాదనా పటిమతో ఓడించారు. అమెరికాలో ఈ విధంగా ప్రజా హృదయాన్ని చూరగొని అనేక సన్మానాలు పొంది, విజయశంఖం పూరించాడు.

**ఏడవ సర్గ :**

వివేకానంద స్వామి కీర్తి దశదిశలా వ్యాపించింది. నివేదిత అనే ఆంగ్ల కన్య స్వామి శిష్యురాలయింది. అమెరికా వారి పునరాహ్వానమందుకొని వివేకానంద స్వామి రెండవసారి అమెరికా పర్యటన చేసి, తన వాక్పటిమతో ప్రజలను మెప్పించి, అనేక సన్మానాలను పొందడం జరిగింది. తరువాత పాశ్చాత్య దేశాలు అనేకం పర్యటించి చైనా, జపాన్, సింహళం, మొదలయిన దేశాలన్నింటిని దర్శించుకొని వచ్చాడు. హైందవమతాన్ని ధిక్కరించిన క్రైస్తవ ఆచారిని తనవాద పటిమ చేత అతని సిద్ధాంతాలను ఖండించి వైదికమత ప్రాధాన్యాన్ని చాటుతాడు. నరేంద్రుని గాన మాధుర్యాన్ని శరీర సౌష్ఠవాన్ని చూసి మురిసిపోయిన ఒకానొక మహిళ

**"ధనరాశినిత్తు, నీ దారిద్ర్య దుఃఖ – మనునయించు**
**కొనంగ నాధారమిద్ధి;**
**తనువు నర్పింతు సంతత శుభాస్పదము – నను జేరదీసి**
**మన్నన సేయు మనిన**

**తొలిచూపులోన నా తొయ్యలి తలఁపు – మలి మాటలోన**
**ముమ్మరమైన వలపు"**

అని ఈ విధంగా వనిత తనంత తావలచి వచ్చిన నరేంద్రుడు లెక్క చేయక తల్లీ క్షమించమని భారత ధర్మాన్ని అనుసరించి, దాంపత్యజీవనం అనుభవించమని నరేంద్రుడు తిరస్కరిస్తాడు. విశ్వప్రేమను విశదీకరించి సర్వప్రాణులను సమంగా ప్రేమించమని ప్రబోధిస్తాడు. తరువాత రామక ృష్ణుని దర్శనంతో ఆధ్యాత్మిక చింతన, భగవద్భక్తి తత్త్వం అవగతం చేసుకుంటాడు. రావయితివే నరేంద్ర అని గురువుగారి చేత అనిపించుకొన్న శిష్యుడు నరేంద్రుడు. రామకృష్ణుని ప్రేమ పూరితమైన బోధనలతో ఉన్నత ఆధ్యాత్మికపరుడిగా నిరూపించుకొన్నాడు నరేంద్రుడు. కాళిమాత అనుగ్రహంతో ఉన్నతమైన భారతీయ తత్త్వాన్ని గ్రహించిన ఘనుడు వివేకానందుడు. గురువు దివ్యధామము చేరిన తరువాత తల్లి ఆజ్ఞతో దీక్షాపర తంత్రుడై భారతదేశం సందర్శించి, హిమవత్పర్వతంలో ప్రగాఢ తపస్సు చేసి దివ్యజ్ఞానం పొంది అత్యంత ఆధ్యాత్మికపరుడిగా నిరూపించుకొన్నాడు. ఆ వెనుక అమెరికా చికాగోలో భారతవాణిని వినిపించి భారతీయతను ప్రకటించిన ఘనుడు వివేకానంద స్వామి. విశ్వమత సభలో సభాధ్యక్షుడు చివర ఐదు నిమిషాలలో మాత్రమే ప్రసంగించమని ఆదేశించాడు. వివేకానందస్వామి పాశ్చాత్యులకు అపురూపమైన మాటలతో తన ప్రసంగాన్ని ప్రారంభించాడు.

ద్వి॥ **"సోదరీ మణులార! సోదరులార! – మధుర ప్రేమ**
**సమ్మిళితాత్ములార!**
**వైదేశికుడ; దివ్యభారత భూమి – ఆదర్శభూమి**
**నాయది జన్మభూమి"**
**స్వామి సంబోధించు సరణికాత్మీయ – కోమల**
**భావనాగుంఫితగతికి**
**పరవశులైపోయి కరతల ధ్వనుల – మొరయింప,**
**వారించి మోహన సూక్తి**
**సముదయంబున సభాస్థానంబునెల్ల – ప్రమ**
**దంబులో దేల్చి, పర్వమ్మొనర్చి**
**ఆ వివేకానందు డావిష్కరించె."**

ఈ విధంగా భారతీయ వాణిని అపురూప సరణిలో వివేకానంద స్వామి ఆవిష్కరించిన తీరు పాశ్చాత్య లోకంలో కనువిప్పు కలిగించింది.

ఆ సందర్భంలోనే భారతభూమి ఋషులభూమి, మోహన భూమి, తాత్త్విక భూమి, మోక్షప్రదాయిని అంటూ...

ద్వి॥ **త్వరపడుఁడాత్మవిద్యా విచారమున – విశ్వజనీనతా**
**విభవంబుగాంచి**
**విశ్వేశ్వరుని జూపు విమల మతంబు – విశ్వసహి**
**ష్ణుతా విజ్ఞానగరిమ**
**శాశ్వతరీతి సంశాసించు మతము – వైదిక**
**మతము – దివ్యర్షి సమ్మతము**
**స్వాదుమతంబు నాస్వాదింతు నిజము –**

ద్వి॥ **"మతములన్నిటి యందు మా అభిమాన –**
**మతిలోక మనుపయంబై విరాజిల్లు"**
**"ఆపరాత్పరులోన నైక్యమైపోయి – ప్రాపించు**
**నద్వైత రమణీయసిద్ధి" –**

ద్వి॥ **"ఆద్యంత శూన్యమై యార్ష సిద్ధాంత – విద్యుత**
**పాతంబు వేద సంచయము" –**

ద్వి॥ **"వేదంబులన గ్రంథ వితతులు గావు; – వేదంబు**
**లధ్యాత్మ విధి విధానముల పూర్ణనిక్షేపముల్"**

ద్వి॥ **"కలదు చరా చరంబుల నిండిపోయి – కలదు**
**స్వద్భువనైకగతి యఖండముగ;**
**కలదెందు గల్గొన్న; కలదు మీలోన కలదు**
**నాలోన; నిశ్చల మాదిశక్తి" –**

అని భారతీయ తాత్త్విక చింతనను భగవత్ మహిమను వేదాంతర్గతమై ఉన్నదని పాంచజన్య మూది ప్రకటించాడు వివేకానందుడు. ''అలాగే విశిష్టమైన సత్వ ప్రాధాన్యాన్ని, ఆత్మ నిత్యమన్న అంశాన్ని చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

**ముగింపు :**

బెళ్ళూరి శ్రీనివాసమూర్తిగారు హైందవ సంస్కృతిని దశ దిశలా చాటి చెప్పిన వివేకానందుని ఆలోచన విధానాన్ని బోధనలను వివేకానందము అనే ఈ కావ్యంలో సహృదయ రంజకంగ సామాజిక ప్రబోధాత్మకంగా రచించారు.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# నిగమశర్మోపాఖ్యానము- లోకజ్ఞత

– డా॥. పి. వి. లక్ష్మణరావు, సహాయక ఆచార్యులు, తెలుగు శాఖ, ఆర్.జి.యు.కే.టి., నూజివీడు, కృష్ణా జిల్లా.

**తెనాలి రామకృష్ణుడు (16 వ శతాబ్దం) :**

తెనాలి రామకృష్ణుడు మొదట రామలింగడు. వైష్ణవం స్వీకరించి రామలింగడు కాస్తా రామకృష్ణుడైనాడు. తెనాలి రామకృష్ణుడనగానే వందలాది కొంటె కథలు, జన బాహుళ్యంలో ప్రచారంలో వున్నవి, మనసుకు తోస్తాయి. ఆ కథలు ఎంతవరకు నిజమో కాని, అవి రామకృష్ణుని సమయస్ఫూర్తినీ, సద్యోవిక్రాంతినీ చక్కగా తెలియ పరుస్తాయి. తెలుగులో వుండే కొద్దిపాటి హాస్యకథల్లో రామకృష్ణునికి సంబంధించిన కథలే సింహభాగం ఆక్ర మిస్తాయి. ఇంత హాస్యప్రసక్తికి మూలవిరాట్టు అయినా, ఈయన రచించిన పాండురంగమాహాత్మ్యములో మాత్రం ఎక్కువ హాస్యం లేక పోవడం చిత్రంగానే వుంటుంది. హాస్యం లేకపోయినా ఒకటి రెండు చోట్ల అతని కొంటె తనమూ, వేళాకోళమూ కనిపిస్తాయి.

రామకృష్ణుడు విజయనగర ప్రభువైన శ్రీకృష్ణ దేవ రాయల ఆస్థానకవి. ఆ మహారాజు ఆస్థానంలోని అష్ట దిగ్గజాల్లో ఒకరిగా చెప్పబడ్డవాడు. ఈయన రచించిన ఈ పాండురంగ మాహాత్మ్యము తెలుగు పంచ మహా కావ్యాలలో ఒకటి. ఇది బాగా ప్రసిద్ధి చెందిన కావ్యం. "పాండురంగ విభుని పద గుంఫనం" అని పెద్దలు ఈ కవి పదనైపుణిని ప్రశంసిస్తారు. చాలా చక్కని పద్యాలున్న ఈ ప్రబంధంలో పండరీపురంలోని పాండురంగ విఠలుని మాహాత్మ్యమూ, లీలలూ, ఆయన భక్తుల కథలూ మొదలైనవి వర్ణించబడ్డాయి. క్షేత్రమహాత్మ్యాన్ని వర్ణించే కావ్యాల్లో పాండురంగమహాత్మ్యానికి ప్రత్యేకస్థానముంది. ఇతడు ఉద్భటారాధ్యచరిత్ర అనే కావ్యాన్ని కూడ వ్రాసినట్లు తెలుస్తుంది.

ప్రబంధ పరిచయం: ప్రబంధ రచనకుఆద్యుడు ఎర్రన. ఇతిహాసమైన భారతారణ్య పర్వశేషంలో సావిత్ర్యు పాఖ్యానాన్ని, హరివంశంలో ఉషానిరుద్ధుల కథను ప్రబంధాలుగా ఎర్రన తీర్చిదిద్దాడు. ఎర్రన ప్రత్యేకించి లక్ష్మీనృసింహపురాణాన్ని ప్రబంధంగా రచించాడు. ఇదే తర్వాత ప్రబంధయుగంలో వెలువడిన పాండురంగ మహాత్మ్యాది ప్రబంధాలకు మార్గదర్శకమైంది. అలాగే ఎర్రన ప్రబంధపరమేశ్వరుడుగా ప్రఖ్యాతి వహించాడు. తర్వాత ప్రబంధకవులకు మార్గదర్శకుడయ్యాడు. పాండు రంగ మహాత్మ్యం ఇతర మహాత్మ్య గ్రంథాల వంటిది కాదు. ఇది ప్రౌఢ ప్రబంధాలలో పేరెన్నిక గాంచినది మను చరిత్ర, ఆముక్తమాల్యద, పారిజాతపహరణం, పాండు రంగమహాత్మ్యం, వసుచరిత్ర అనే ఆంధ్ర పంచకావ్యాలలో చోటు సంపాదించుకొన్నది. పాండురంగమహాత్మ్యానికి కృతిభర్త విరూరి వేదాద్రిమంత్రి. తెనాలి రామకృష్ణకవి తన చరమదశలో తరుణోపాయంగానూ (తరింపజేసేది) తన కవిత్వ పరీక్షకు నికషోపలగాను (గీటురాయి) ప్రౌఢ ప్రబం ధమైన పాండురంగ మహాత్మ్యాన్ని రచించాడు.

తెలుగింటి అక్కగా పుట్టింటి నిర్వహణ:తెనాలి రామ కృష్ణుని పాండురంగ మాహాత్మ్యము అనే ప్రబంధ0లోని తృతీయాశ్వాసంలో ఉన్న నిగమశర్మఅక్క పాత్ర అజ రామరమైనది. పుట్టిల్లు క్షేమంగా ఉండాలని కోరుకునే ఒక పేరులేని తెలుగింటి ఆడపడుచు ఈమె. సోదరుడు చెడుమార్గంలో నడుస్తున్నాడని పిల్లపాపలతో పుట్టింటికి వచ్చి అతనికి మంచి మాటలు చెప్పి, సరైన పద్ధతిలో నడుచుకునేటట్లు చేయాలని ప్రయత్నించి భంగపడిన ఇల్లాలు. ఈ కథలో ఒక స్త్రీ హృదయం చక్కగా ఆవిష్కృ మవుతుంది, తెలుగు వారి కుటుంబాలలో జరిగే సన్ని వేశాలు సహజంగా చిత్రించబడ్డాయి. సమకాలీన పరిస్థితు లను అద్దంపట్టి చూపించడం, కుటుంబ బాధ్యతలను గుర్తు చేయడం, వేశ్యల దుశ్శీలతను స్పష్టం చేయడం,

చెడు నడతవలన కలిగే దుష్పరిణామాలను వెల్లడించడం ఈ కథలోని ప్రత్యేకతలు.

పూర్వం పిఠాపురంలో నిగమశర్మ అనే ఒక బ్రాహ్మణ యువకుడుండేవాడు. పేరు మాత్రం గొప్పగా నిగమశర్మ (నిగమములు - వేదములు) అని వుంది కాని అతనికి లేని పాడు బుద్ధులు లేవు. జూదరి, వేశ్యాలంపటుడు. వాడి ప్రవర్తన మార్చడానికి వాడి భార్యా, తల్లీతండ్రులూ ఎంతో శ్రమపడతారు. కానీ వాడిది పిల్లి శీలము. చదువులు చిలుక చదువులు. వాడు తాత తండ్రులు సంపాదించిన ఆస్తి అంతా వేశ్యలకు ధారపోశాడు. తల్లి నగలు తాకట్టు పెట్టాడు. దొరికిన చోట్లల్లా అప్పు చేశాడు. బంధువులను యాచించాడు. వేదాధ్యయన సంపన్న, శిష్టాచార పరాయణ నిత్యాగ్నిహోత్రులైన పరమోత్తమ వంశంలో పుట్టిన పండితోత్తముడు, సకలజనులచేత, రాజుల గౌరవాదరాలను పొందిన తండ్రి కడుపున పుట్టి, తాను స్వయంగా సకల శాస్త్రాలు, వేద-వేదాంగాలు అభ్యసించి కూడా చెడు సావాసాలు చేసి, భ్రష్టుడై, చోరుడై, జారుడై, విశ్వాస ఘాతకుడై అన్ని విధాలా పతనమై పోయిన పరమ నికృష్టుడు 'నిగమశర్మ'.

**ఉహ్వాని హోమాగ్ని యూఉద నొల్లఉడుగాని/ విరహజ్వరార్తితో వెచ్చనూర్చు**
**సంధ్యకుఉ బ్రార్థనాంజలి ఘటింపఉడుగాని/యెరఉగు నీర్ష్యాకషాయితల కర్థి**
**నాగమవాదంబు లౌఉగాదనఉడుగాని/విటవాదములు తీర్చు వేగిలేచి**
**కంబుభృత్పాదోదకంబు గ్రోలఉడుగాని/యౌవతాధర శీధువాని చొక్కుఉ**
**బుణ్యచిహ్నంబు లపఘనంబున ఘటింప/సిగ్గుపడుఉ గాని కరనఖశిఖర లసిత**
**జాతనూత్నక్షతాంకముల్ సమ్మతించు/నారజము మీరి యా దుర్నిహార హారి.**

నిగమశర్మ హోమాగ్నిని ఊదడటబీ కానీ విరహమనే జ్వరం యొక్క బాధతో వెచ్చని నిట్టూర్పులూరుస్తాడట. సంధ్యావందనం చేయడటబీ కానీ ఈర్ష్యాకషాయితలకు (తాను ఇతర స్త్రీల సాంగత్యం చేస్తున్నట్లు తెలుసుకొని ఈర్ష్యతో కళ్ళెర్రచేసే తన ఉంపుడుగత్తెలకు) మాత్రం మక్కువతో నమస్కరిస్తాడట. వేద చర్చలలో ఔను-కాదు అనడు - పాల్గొనడుబీ కానీ పెందలకడనే లేచి విట వాదములను తీరుస్తాడట. శంఖధారి అయిన విష్ణువు యొక్క పాద తీర్థమును త్రాగడు కానీ యువతీజనం యొక్క అధర శీధువు (చెఱకురసపు కల్లు) అని (త్రాగి) చొక్కున్ పరవసిస్తాడట. పుణ్యచిహ్నాలైన తిరుమణి, తిరుచూర్ణములు మొదలైనవి శరీరం మీద ధరించడానికి సిగ్గుపడతాడు కానీ వారకాంతలు తమ చేతిగోళ్ళ వాడి మొనలచే చేసే కొత్త గుర్తులను ప్రదర్శించడానికి సమ్మతిస్తాడట. ఇంపుమీరగా చెడునడతకు ఓడిన (తల ఒగ్గిన) ఆ నిగమశర్మ!

ఈ విధంగా తమ్ముడు ఇల్లు పట్టకుండా చెడు తిరుగుళ్ళు తిరుగుతున్నాడు. తల్లిదండ్రులు ముసలివారు. మరదలు చిన్నపిల్ల. అట్టి పరిస్థితుల్లో ఆ ఇల్లు ఎలా వుండాలో అలానే వున్నది. ఈమె వచ్చి తల్లిదండ్రులను ఊరడిస్తూ ఉపచారాలు చేస్తూ కొంత కొంత వారికి ఉపశమనం కలిగించింది. వెనక బట్టిన దేవతార్చనను పునరుద్ధరించింది. అతిథి అభ్యాగతులను ఆదరించడం మొదలు పెట్టింది. తల్లి తన దగ్గర తమ్ముడికి కనబడకుండా వుంచుకున్న డబ్బులను జాగ్రత్త చేసింది. దాసదాసీలను అభిమానంగా దగ్గరకు తీసింది. పశుపోషణాదికాన్ని స్వయంగా పర్యవేక్షించడం ప్రారంభించింది. ఇంట్లో పెద్ద గ్రంథాలయం వున్నట్లున్నది - పుస్తకాలను వరసగా పేర్చడమూ, ఇతరులు తీసుకుపోయిన పుస్తకాలను తిరిగి రాబట్టడమూ, చినిగినవాటిని మరమ్మత్తు చేయడమూ - దాని పనులను భర్తకు పురమాయించింది. ఇంటి మరమ్మత్తులకు - మెత్తడమూ, అలకడమూ,సర్దడమూ - స్వయంగా పూనుకుంది. రాజానుగ్రహంతో వచ్చిన గ్రామభోగాలను స్వాధీనంలోకి తెచ్చుకున్నది. తప్పిదారిన మడీ మట్రా, చేనూ చెట్టూ - వీటికి జాగ్రత్తగా కాపలా

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

నియమించింది. ఇదీ, ఆమె పుట్టింటికి వచ్చిన తర్వాత కావించిన నిర్వహణ.

ముఖ్యంగా మన తెలుగిండ్లలో ఆడపడుచులకు వుండే స్వతంత్రం చెప్పనలవి గానిది. పెండ్లయి అత్తింటికి పోయినా పుట్టింటి ధ్యాస వుంటూనే వుంటుంది వారికి. అన్నలూ, తమ్ములూ, వారి కాపురాలూ క్షేమంగా వుండాలని కోరుకునేది ఆడబడుచే. పుట్టింట్లో ఏ శుభకార్యం జరిగినా, అన్ని మర్యాదలూ దర్జాగా జరిపించుకొని, ఇతరులకు చెప్పుకుని మురిసిపోయేది ఆడబడుచే. ఆ స్వతంత్రంతోనే తమ్మునికి బుద్ధి గరపడానికి వచ్చింది ఆమె. ఆ చొరవతోనే ఇల్లంతా ఒక దోవకు తెచ్చింది మళ్ళీ.

ఇంతలో ఒకరోజు ఉన్నట్టుండి "చుక్క తెగిపడిన వడుపున" ఇంటికి వచ్చాడు నిగమశర్మ. చాలా రోజుల తర్వాత చూసింది గదా అని కౌగిలించుకోబోయింది కాని, వాడి వంటినిండా నఖక్షతాలున్నాయిట. వాటిని చూసి అసహ్యించుకుంది. పాపం మనసులో కూడా అపవిత్రతకు తావీయక దేవతార్చనలు గావించుకునే ఇంటి ఇల్లాలు గదా. ఐనా వాడిని విముఖుని చేసుకోరాదనే సంగతి తెలుసు. మేనల్లుని ఎత్తుకోమని అందించింది. నిమిషంలో శాకపాకాలు తయారు చేస్తాను, మీ బావతో కలిసి భోంచేద్దువు గాని, స్నానం చేసి రమ్మంది. అతనికి చేయవలసిన ఉపచారాల కోసం మరదలికి కనుసైగ చేసింది. అభ్యంగన స్నానం చేయించింది. ఉతికిన ధోవతీ, ఉత్తరీయమూ ఇప్పించింది. తల తానే శుభ్రంగా తడి లేకుండా తుడిచింది. ఒంటికి గంధం రాచింది. తలలో పూలు తురిమింది. బావా తలిదండ్రుల పంక్తిలో కూర్చోబెట్టి షడ్రసోపేతమైన భోజనం వడ్డించింది.

అనంతరం, అరుగు మీద కూర్చుని వుండగా మరదలి చేత తాంబూలపు చిలకలు ఇప్పించింది. తనూ తమ్ముని దగ్గరకు చేరింది. చంటి పిల్లవాడిని ఎత్తుకుని, వాడికన్నా ముందువాడు తన పక్కపక్కనే తిరుగుతూ వుండగా, తమ్ముడి తలముడి విప్పింది. ఈరువానతో (పెద్ద పండ్లు గల దువ్వెన) తలవెండ్రుకల చిక్కు తీసి దిగ దువ్వి, కుచ్చు విడదీసి పైకెత్తి, పేలను గాలించి గోరుముక్కులతో నలిపింది. లేచి శుభ్రంగా (గరగరగా) చేతులు కడుక్కొని వచ్చింది. మరదలు తనకు తాంబూలం ఇస్తే నోట పెట్టుకున్నది. మరదలు విసనకర్రతో విసురుతూ పక్కన నిలబడి వుండగా, దాసీ తెచ్చిన పీటపై కూర్చుని, బిడ్డ చనుబాలు త్రాగుతూ వుండగా, కుడివైపుకు కొంచెము ఒత్తిగిల్లి, పద్మవనంలో కొలువున్న లక్ష్మీదేవిలా కూర్చొని, తమ్మునికి హితబోధ ప్రారంభించింది. ఇది రెండో నేపథ్యం. ఎంతో సహజంగా, మనోహరంగా, సాంసారికంగా, ఆత్మీయంగా వున్నది గదా ఈ దృశ్యం. ఇంత చక్కని ఛాయాచిత్రాలతో, ఎంతో ప్రతిభతో నిగమశర్మ అక్కను తెలుగు సాహిత్యంలో చిరంజీవిని చేశాడు రామకృష్ణ కవి.

తమ్ముడికిఅక్క ఉపదేశం:తమ్ముడు చెడుతిరుగుళ్ళు మరిగి పిత్రార్జితం అంతాతగలేస్తున్నాడని తెలిసి తమ్ముడికి బుద్ధి గరపి సన్మార్గంలో పెడదామని వచ్చిన అక్కతమ్ముని సంబోధిస్తూ బుద్ధి గరిపేసందర్భంలో మాట్లాడిన తొలి మాటలను వివరించే పద్యం ఇది.

**శా. ప్రారంభించిన వేదపాఠమునకున్ బ్రత్యూహ మౌనంచునో**
**యేరా! తమ్ముడ! నన్నుజూడ జనుదే వెన్నాళ్ళనోయుండి, చ**
**క్షూరాజీవయుగంబు వాచె నిను గన్గోకున్కిబీ మీబావయు**
**నీరాకల్ మది గోరు జంద్రుపొడుపున్ నీరాకరం బుంబలెన్.**

ఏరా తమ్ముడా! (అలా పిలవడం మన సంసారాల్లో ఉండే చనువుని తెలుపుతుంది.) మొదలుపెట్టిన వేద పాఠాలకి విఘ్నం (ప్రత్యూహము) కలుగుతుందనా నువ్వు చాలా కాలంగా నన్ను చూడ్డానికి రాలేదు!? (వాడు భ్రష్టు పట్టిపోయాడన్న విషయం తనకి ఇంకా తెలియదని అతడనుకోవాలని). నిన్ను చూడక కలువ పువ్వుల్లాంటి

నా రెండు కళ్ళూ (చక్షూరాజీవయుగంబు) వాచిపోయాయి. ఇక నీ బావగారు కూడా నీ రాక కోసం పున్నమి చంద్రుడి కోసం సముద్రుడు వేచి యున్నట్టు, మదిలో చాలా వేచి చూశారు. నీ శ్రేయం కోరేవాడు తండ్రి. అతని మాటలు నువ్వెట్లా వినడం లేదు? అక్కా బావలు, తలిదండ్రుల తర్వాత అంతటివారు. నీ శ్రేయస్సు కోరేవారు. నీ ఉన్నతిని కాంక్షించేవారు. నీ అభ్యుదయానికి ఆనందించే వారమైన మా మాటలయినా విను నాయనా, అని ధ్వని.ఏరా తమ్ముడా, నీ కోసం చూసి చూసి కళ్ళు రెండూ వాచాయి లాంటి సామాన్య పదజాలంతో, చక్షూరాజీవ యుగంబు, రాక అనే శ్లేషతో (రాక అంటే రెండర్థాలుబీ ఒకటి వచ్చుట, రెండు - పూర్ణిమ) సాహిత్య చమత్కారాలు చేశాడు కవి.

ఒక్కసారి, ఆమె ప్రవర్తనా, ఆమె గృహ నిర్వహణ చేసిన తీరూ, మాట్లాడే ధోరణీ, కూర్చున్న వైఖరీ - ఇవన్నీ మనసులోకి తెచ్చుకొని, ఆమె చెప్పిన ఈ పద్యం తలచుకుంటే ఎంతో ఉజ్వలంగా కన్పట్టక మానదు. ఆ పద్యంతో ప్రారంభించి ఒక పది పద్యాలలో అతని వంశ ప్రతిష్ఠనూ, ఇంటి దుస్థితినీ, భార్య పరిస్థితినీ, వచ్చిన దుష్కీర్తినీ వివరించి, అతను కాదనడానికి వీల్లేని పరిస్థితిని కల్పించి, తాత్కాలికంగానైనా తన మాటలకి ఒడబడేటట్లు మాట్లాడింది - అదీ నిగమశర్మ అక్క అంటే. అక్కడ ఆమె చేత ఉపదేశం చేయించిన తీరూ, మనం పైన అనుకున్న రెండు నేపథ్యాల కల్పనా - ఇవి రామకృష్ణుని అద్భుత ప్రతిభకూ, లోకజ్ఞతకూ నిదర్శనాలు.

ఉపదేశం తిట్టడంతో గానీ, తప్పులెంచడంతో గాని, ఆమె మొదలు పెట్టలేదు. ఏరా తమ్ముడూ, మా ఇంటికి రావడమే మానేశావు. నీకోసం నేనూ, మీ బావా కళ్ళు కాయలు కాచేట్టు ఎన్నో రోజుల్నించీ ఎదురు చూస్తున్నాము, నెలపొడుపు కోసం సముద్రం ఎదురు చూస్తున్నట్లు. కొత్త వేదపాఠాలేమైనా ప్రారంభించావా? వాటికి ఆటంకం కలుగుతుందనా రావడం మానేశావు. నిన్ను చూసి ఎంత కాలమయిందో గదా! అంటూ ప్రారంభించింది. ఆత్మీయతను చూపిస్తూనే ఎంతో సున్నితంగా ఎత్తిపొడుస్తూ, వాడి మనస్సు విరగకుండా మొదలు పెట్టింది.ఈ ఒక్క పద్యమే కాదు, ఆ సందర్భంలోని పద్యాలన్నీ ఆణిముత్యాలే!

**పరమేష్ఠి నుండి నీతరముదాక విశుద్ధ/ తరమైన వంశంబు దలపవైతి**
**తతి దక్కియున్న యీ తల్లిదండ్రుల జాల/ పఱచవై సంతోషపఱచవైతి**
**నగ్నిసాక్షిగ బెండ్లియాడిన యిల్లాలి/ నిల్లాలితాకార నొల్లవైతి**
**ధర్మశాస్త్రార్థ విత్తముల విత్తములచే/నలరించి విఖ్యాతి నందవైతి**
**శీల మఖిలంబు నిది పిల్లిశీల మనుచు/జదువు లివియెల్ల జిల్కలచదువులనుచు**
**దోడివారలు నవ్వ నాతోడ! యేల/ బేల వైతివి ? యీగుణం బేల నీకు!**

బ్రహ్మమొదలుకొని నీ తరంవరకు నిర్మలమైన వంశాన్ని గురించి ఆలోచించకపోతివి. వయసైపోయిన తల్లిదండ్రులను సంతోషపెట్టక అల్పుడవైతివి. అగ్ని సాక్షిగా పెళ్ళాడిన మనోహరమైన భార్యను ఏలుకోకపోతివి. ధర్మశాస్త్రాల్లోని అర్థాలను వివరించే పండితులను ధనంతో సత్కరించి పేరు తెచ్చుకోకపోతివి. అర్థజ్ఞానం లేని నీ చదువులు చిలుక చదువులనీ కపటమైన నీ ప్రవర్తన పిల్లి శీలం వంటిదని నీ తోటివారు పరిహాసం చేస్తుండగా మూర్ఖుడివైతివి తమ్ముడా! నీకు ఇలాంటి గుణమెందుకు వచ్చింది, ఎలా వచ్చిందని ఎంతో బాధతో ప్రశ్నించింది.

**నాదు సహోదరుండు సుజనస్తవనీయ నయ ప్రసక్తి బ్రహ్మాదుల మెచ్చుడేడే నతని యజ్ఞమునం గడుఉ బూజ్యూరాలనై**
**వేదియలంకరింతునని వేపురిలోపల నాడుకొందు నీ వేదియు లేక సర్వగుణహీనుడడ వౌట యెఱుంగడ దమ్ముడా!**

ఇక బాహాటంగా మందలించడం మొదలుపెట్టింది. "నేనేమో నా తమ్ముడు సుజనులందరూ మెచ్చుకుంటూ ఉండగా యజ్ఞం చేసి తనని అగ్రస్థానంలో కూర్చోపెట్టి గౌరవిస్తాడని అక్కడ పలుమందికీ సగర్వంగా చెప్పు కుంటూ ఉంటే, నువ్విలాగ ఏమీ లేకుండా గుణ హీనుడవౌతా వనుకోలేదురా తమ్ముడా" అని వాపోయింది.

**విడు మికనైన నిట్టి యవివేకము, మామకబుద్ధిపద్ధతిన్**
**నడువుముబీ నీకు గావలసెనా హరికౌస్తుభమైన దెచ్చెదన్**
**గడుసరి యచ్చకూళ పలుగాకుల వీడుము చేయి మీదుగా**
**నడచిన పూర్ణ కాముడవు నా యనుజన్మడ విట్లు సేయుదే!**

నా తమ్ముడా! ఇటువంటి తెలివి తక్కువతనాన్ని ఇకమీదనైనా విడిచిపెట్టు. నేను చెప్పిన మంచి పద్ధతిలో నడుచుకో. అలా నడుచుకుంటే నీకు కావాలంటే హరి కౌస్తుభమైన తెచ్చి ఇస్తాను. అసాధ్యపువాళ్ళు, నీచులు, దుష్టులు అయిన వారిని విడిచి పెట్టు. చెడు పద్ధతిలో నడుచుకోవడం నీకు తగినదేనా? నీవు గొప్పగా నడుచుకుంటే కోరిన కోర్కెలు నెరవేర్చుకోగలవు. అక్కగారు ఇంత బోధించినా తమ్ముడు పెడచెవిన పెట్టాడు. ఆవిడ సొమ్ములతో సహా, ఇల్లంతా ఊడ్చి దోచుకొని ఉడాయిం చాడు. అతగాడు దోచుకుపోయిన వస్తువుల్ని ఈ చక్కటి పద్యంలో కవి చెబుతున్నాడు.

**గోమేధికోపలాంకుర మానితంబులు/ పుష్యరాగచ్ఛటా పుంఖితములు**
**వైఢూర్య సంధాన వర్ణనీయంబులు/ హరినీల కీలనాభ్యంచితములు**
**కురవింద సందర్భ గురుతరంబులు చతు/ ర్విధ వజ్రదళ సమావేల్లితములు**
**మహనీయ తర హరిన్మణి పరీతంబులు/ కలుష స్థూల మౌక్తిక యుతములు**
**పద్మరాగ పరీరంభ భాస్వరములు/ దంత విద్రుమకృత సముద్గక భృతములు**
**మాతృభూషలు నత్రికా మండనములు/ నిజయువతి దాల్చు సొమ్ములన్నియు హరించి**

ఒకనాటి రాత్రి పడుకునే పడకకు కూడా చెప్పకుండా గాఢ తమోనికరము (చిమ్మ చీకట్ల సముదాయమే) తన తోడుగా ఒక్కడే పేరడవిత్రోవ (కారడవి దారి)లో పరి గెత్తుకుంటూ వెళ్ళాడట. అడవిలో దొంగలు ఇతగాడిని చావబాది, ప్రాణావశిష్టంగా వదిలి అతని సొమ్మంతా దోచుకుపోయారు. ఆ దారిని పోతున్న కాపు ఒకడు దయతలచి అతడ్ని రక్షించి తన ఇంటికి తీసుకువెళ్ళి వైద్యం చేయించి బ్రతికించడమే కాకుండా సొంత కొడుకులా చూసుకోసాగాడు. ఈ కృతఘ్నుడు ఆ కాపు కోడల్ని లేవదీసుకుపోయి అడవిలో కాపురం పెట్టాడు. కొన్నాళ్ళకు ఆ కాపుస్త్రీ నిస్సంతుగా మరణించింది.

తదుపరి నిగమశర్మ వేరొకచోట రూపాజీవ (అందమే జీవనాధారంగా కలది - పడుపు వృత్తి చేసుకొనేది) అయిన ఒక ప్లవకన్యను (ఛండాలస్త్రీని) పెండ్లి యాడాడట. ఆ భార్యద్వారా పిల్లల్ని కూడా కన్నాడట. అడవికి వెళ్ళి వేటాడి మృగాలని చంపి తెచ్చేవాడట. ఆమెతో కలిసి కల్లు కూడా సేవించేవాడట. ఆ ప్రకారం ఆమెతో సంసారం సాగిం చాడు. ఒకనాడు అతడు యధాప్రకారం వేటాడి తిరిగి వెళ్ళేసరికి అతని ఇల్లంతా అగ్నికీలలచే ఆక్రమించబడి తగులబడి పోయింది. కల్లు మత్తులో ఉన్న అతని భార్యా పుత్రులు యావత్తూ ఆ మంటలకు ఆహుతి అయినారు.

**ఈ కడజాతి నాతి కిహిహీ! మహిదేవుడు చిక్కెనంచు నన్**
**రాకకుఁ బోకకున్ జన పరంపర కెంపగు చూడ్కిఁ జూచి యం**
**బూకృతమాచరించుటకు బుద్ధి దలంకఁ గలంక ముక్త చం**
**ద్రాకృతిఁ బొల్చు నీ ముఖమునందమృత స్థితిఁ గాంచి మించుటన్**

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

చనిపోయిన భార్య గురించి నిగమశర్మ దఃఖించిన పద్యం ఇది. ఇహిహీ అనడంలో వెక్కిరింత, నవ్వేవారి ఆక్షేపణ అంతా కనబడుతోంది. అలా దుఃఖించి, దుఃఖించి, నిర్భోజనుడై (భోజనము చేయనివాడై) నిరంబుభజనుండునై (నీరుత్రాగనివాడైన) ఆ కుజనుండు (ఆ దురాత్ముడు) పుండరీ క్షేత్రాన్ని చేరుకున్నాడు. మిక్కిలి పచేళిమమై (పరిపక్వమైనదై) తనను సమీపిస్తూన్న పూర్వ సంస్కార తపఃఫలము కారణంగా అతడు పాప సమూహములను నాశనం చేసేదైనట్టి సంగమ తీర్థంలో స్నానమాచరించి అక్కడ నరసింహస్వామిని దర్శించు కున్నాడు.

ఇక నిగమశర్మ సారూప్య మోక్షం పొందే దశ సమీ పిస్తూందట. సారూప్యమోక్షం అంటే భక్తుడు సాక్షాత్తూ శ్రీమహావిష్ణువు యొక్క రూపాన్ని పొందడమన్నమాట. ఎడతెగని ఉపవాసాలతో అతని చెవులు గడియలు (దిబ్బళ్ళు) పడ్డాయట. మేను వణికిందిట. కాలము గడవక అతడు వడిగా చెడి (ఆరోగ్యం క్షీణించి) పుడమిని పడి విగత జీవుడయ్యాడట.అతిహీనమైన యాతని దేహమును తీసుకెళ్ళడానికి నల్లగాఉన్న దండధరానుచరులు (యమభటులు) బయలుదేరి వచ్చారట. అదేసమయానికి విష్ణుదూతల సమూహం వచ్చి దివ్య విమానంపై కూర్చుండపెట్టి, విష్ణుసారూప్యం చెందిన నిగమశర్మను వైకుంఠపురానికి తీసుకువెళ్ళారట.

ఉపసంహారము: పాండురంగమాహాత్మ్యంలోని నిగమశర్మ అక్కను గురించి విపులంగా ముచ్చటించుకొని తీరాలి. ఎందుకంటే, ఈమె తెలుగు సాహిత్యంలో మర్చిపోలేని పాత్రల్లో ఒకటి. తెనాలి కవి ఈమెకు పేరేమీ పెట్టలేదు. అయినా ఏమి, ఎంతో పేరు ఆమెకు ఆమే సంపాదించుకున్నది. పెద్దన వరూధినిలాగా, తిమ్మన సత్యభామలాగా, గురజాడ మధురవాణిలాగా, కలకాలం గుర్తుండిపోయే పాత్ర ఈ అక్కది. ఇప్పుడు చెప్పుకున్న మిగతా నాయికలందరూ ఆయా కావ్యాల్లో చాలా దీర్ఘమైన కార్యక్రమాలే నిర్వహించారు గాని, నిగమశర్మ అక్క మాత్రం కావ్యంలోని ఒక చిన్న ఉపాఖ్యానంలో ఒక క్షణం పాటు జిగేల్మని మెరిసి పోయిన మెరుపు మాత్రమే. అయినా మరపు రాని మగనాలు. పుట్టింటికి వచ్చిన ఎన్నో రోజుల తర్వాత గాని తమ్ముడు ఇంటికి వచ్చి ఆమెను కలవడు. ఈ లోపల ఆమె ఆ ఇంట్లోనిర్వహించిన వ్యవహారం - ఒక ముఖ్యమైన నేపథ్యం. ఆ తర్వాత, తమ్ముడు వచ్చిన పిమ్మట అతనితో మాట్లాడబోయే ముందు జరిగిన తతంగం మరో నేపథ్యం. ఈ రెండు నేపథ్యాలూ ఆమె పాత్రను ఎంతో అద్భుతంగా చిత్రీకరి0చాయి.

**ఉపయుక్త గ్రంథ సూచి :**

1. పాండురంగమాహాత్మ్యం- తెనాలి రామకృష్ణుడు.
2. ఈమాట - https://eemaata.com/.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# భారతం - సమాజ హిత మానవ ధర్మాలు

– డా॥. నల్లపనేని విజయలక్ష్మి, తెలుగు ఉపన్యాసకురాలు, ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), గుంటూరు.

ధర్మ శబ్దం 'ధృ' అనే ధాతువు నుంచి పుట్టిందని వ్యాకరణవేత్తలు నిర్వచించారు. 'ధృ' అంటే పట్టి ఉంచేది అని అర్థం. ధర్మం దేనిని ఏ రకంగా పట్టి ఉంచుతుంది? అన్న ప్రశ్నకు "ధరతి లోకానితి ధర్మ:' (లోకములను ధరించేవి ధర్మం), "ధ్రియతే వాజ నైరితి" (జనులను పట్టి ఉంచేది ధర్మం) అనే నిర్వచనాలు ఇవ్వబడ్డాయి. మొత్తం మీద ధర్మం అనేది "ఒక క్రమ పద్ధతిలో మానవుని పట్టి ఉంచి సత్క్రమ మార్గాన నడిపించేది, పురోగతికి దారి చూపేది" అని తెలుస్తున్నది.

జన్మను బట్టో, జాతిని బట్టో, వయసును బట్టో, స్త్రీ, పురుష భేదాన్ని బట్టో పాటించవలసిన ధర్మాలు వేరుగా ఉండవచ్చు. అయితే మానవులందరూ పాటించవలసిన ధర్మాలు కొన్ని ఉంటాయి. వాటిని పాటించడం వలన ఆయా వ్యక్తులకు, సమాజానికి కూడా మేలు కలుగుతుంది. క్రోధాన్ని విడిచిపెట్టడం; కామాన్ని విడిచిపెట్టడం; సత్యమహిమను, అహింసాస్వరూపాన్ని, ధర్మస్వరూపాన్ని గుర్తించడం, తదనుగుణంగా నడుచుకోవడం; ఆశను పరిత్యజించడం మొదలైనవాటి వల్ల మానవుడు పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని సంతరించుకొని సమాజోపయోగకారిగా మారతాడు. మనిషిని మనీషిగా తీర్చిదిద్దే ఆయా అంశాల ప్రస్తావన భారతంలో వివిధ సందర్భాలలో కనిపిస్తుంది.

## క్రోధ వర్జనం :

**క్షమలేని తపసి తపమును**
**భ్రమత్తు సంపదయు ధర్మ బాహ్య ప్రభురా**
**జ్యము భిన్నకుంభమున తో**
**యము లట్టుల యధ్రువంబులగు నివియెల్లన్**

(ఆది-2-173)

"క్షమాగుణం లేనివాని తపస్సు, మదించి మత్తెక్కిన వారి సంపద, ధర్మం తప్పి ప్రవర్తించే ప్రభువు రాజ్యము చిల్లి కుండలోని నీటి వలె క్షీణిస్తాయి" అని క్రోధం వల్ల క్షమాగుణం లేకపోవడంవల్ల కలిగే అనర్థాలను శమీకుడు, శృంగిల కథ ఆధారంగా భారతం వివరిస్తుంది.

ఆదిపర్వం తృతీయాశ్వాసంలో కనిపించే శర్మిష్ఠ, దేవయానుల కథలో కోపాన్ని విడిచిపెట్టవలసిన అవసరం శుక్రాచార్యుని చేత బోధించబడింది. రాక్షసరాజు వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠతో కలసి దేవయాని జలకేళి చేస్తుండగా కొలను గట్టున ఉంచిన వారి చీరలు సుడి గాలి వల్ల కలసిపోయాయి. సరస్సు నుండి ఒకరి కంటె ఒకరు ముందు బయటకు రావాలనే తొందరలో శర్మిష్ఠ దేవయాని చీరను కట్టుకొన్నది. దేవయాని శర్మిష్ఠ చీరను ఏవగించుకొని కట్టుకోవడానికి ఇష్టపడలేదు. శర్మిష్ఠ కోపంతో చెలికత్తెలతో కలసి దేవయానిని ఒక నూతిలోకి త్రోసివేసి వెళ్ళింది. ఆ సమయంలో వేటకు వచ్చిన యయాతి నూతిలో ఉన్న దేవయానిని గమనించి పైకి తీశాడు. తన నగరానికి వెళ్ళిపోయాడు. దేవయాని శర్మిష్ఠ చేసిన అవమానానికి బాధపడి జరిగిన వృత్తాంతం తన చెలికత్తె ద్వారా తండ్రియైన శుక్రాచార్యునికి తెలియజేసింది. శుక్రుడు వచ్చి కోపంతో రగిలిపోతున్న దేవయానిని శాంతపరచడానికి ప్రయత్నించాడు.

"సాటిలేని నియమాలతో, గొప్ప దక్షిణలతో వేలకొద్దీ యజ్ఞాలు చేసిన వారికంటె కూడా కోపం లేనివాడే మిక్కిలి గొప్పవాడని పరమార్థం తెలిసినవారు చెప్తారు" అంటూ

**అలిగిన నలుగక యెగ్గులు**
**పలికిన మఱి వినని యట్ల ప్రతివచనంబుల్**
**వలుకక బన్నము వడియెడ౹**
**దలఁపక యున్నతఁడె చూవె ధర్మజ్ఞుఁడిలన్**

(ఆది - 3-147)

అని పలికి కుమార్తెకు ధర్మాన్ని బోధించాడు. బుద్ధిమంతులకు కోపం తగదని అనునయించాడు. భారతంలోనే వేఱొక చోట క్రోధం కలిగిన మనిషి అగ్ని ఉన్న గృహంలో నివసించినట్లని, అది అతడిని దహించి వేస్తుందని చెప్పబడింది.

సమాజంలోని మనిషి జీవితం సుఖశాంతులతో సాగి పోవాలంటే కోపాన్ని విడిచిపెట్టాలన్న సత్యం ఇలా భారతంలో పదే పదే బోధించబడింది

## సత్యమహిమ :

శాంతిపర్వం, చతుర్థాశ్వాసంలో భృగుమహాముని భరద్వాజునికి సత్యమహిమను ప్రబోధించడం కనిపిస్తుంది.

**సత్యమ బ్రహ్మము దపమును**
**సత్యమ ప్రజలను సృజించు సత్యములోక**
**స్థిత్యాధానముఁ జేయును**
**సత్యం బనృతంబు చేత సంపిహితమగున్**

**(శాంతి - 4 - 100)**

"సత్యమే వేదం. సత్యమే తపస్సు. సత్యవ్రతాన్ని పాటిస్తే తపస్సు చేసినట్లే. సత్యమే ప్రజానీకాన్ని సృజిస్తున్నది. లోకం నిలిచి ఉండడానికి సత్యమే కారణం. ఈ విధంగా లోక సృష్టికి, లోక స్థితికి ఆధారమైన ఈ సత్యం అసత్యం వలన కప్పబడిపోతుంది. ధర్మాధర్మాలు, జ్ఞానాజ్ఞానాలు, స్వర్గనరకాలు, సుఖదు:ఖాలు, తేజస్తిమిరాలు అనే విద్వజ్జనుల వ్యవహారంలోని మాటల అర్థాలు కూడా క్రమంగా సత్య అసత్యాలే. అంటే సత్యమంటే ధర్మం, జ్ఞానం, సుఖం, కాంతి అని అర్థాలు. ఆ విధంగానే అసత్యమంటే అధర్మం, అజ్ఞానం, నరకం, దు:ఖం, చీకటి అని గ్రహించాలి.

సత్యాసత్యాలు యదార్థంగా ఉన్నవి ఉన్నట్లుగా కనిపిస్తే నరులు సామాన్యంగా సత్యాన్నే ఎన్నుకొంటారు. అయితే అసత్యం సత్యం వలె భ్రాంతిని కలిగిస్తుంది. దు:ఖ స్వరూపమైన ఈ అసత్యాన్ని అణచగోరి పండితులు ఎంతో ప్రయత్నం చేస్తారు. మోహాన్ని తొలగించే నియమాలను ఎల్లప్పుడూ దీక్షతో ఆచరిస్తారు" అని భృగు మహాముని సత్యమహిమను వివరించాడు.

## ఆశా పరిత్యాగం :

శాంతిపర్వం, తృతీయాశ్వాసంలో ధర్మరాజు ఆశకు అంతూపొంతూ ఉండదని, ఆ ఆశ తీరకపోతే దానిని మించిన బాధకలుగుతుందని, ఆశను అణచుకోవడం కష్టమని భీష్మునితో అన్నాడు. అప్పుడు భీష్ముడు ఆశ అనే దోషాన్ని ఏ విధంగా పోగొట్టుకోవాలో తెలిపే ఋషభ, సుమిత్రుల సంవాదాన్ని ధర్మరాజుకు వినిపించాడు. అందులో భాగంగా ఈ ఉపదేశం కనిపిస్తుంది.

**ఒడఁబడి యీనివానియెడ నుల్లమునందుఁ**
**గృతఘ్నుతం గడుం**
**జెడుగగు దుర్వినీతునెడఁ జిత్తము కోర్కికిఁ బట్టు సేసి లే**
**వడి యగు నీచకాంతయెడ వారక యాసలు సాఁగు నిట్లు పె**
**క్కెడలను బాఱు నానగమియెల్లఁ దొఱం**
**గుము సౌఖ్య మొందెడున్**

**(శాంతి - 3 - 167)**

తప్పక ఇస్తానని మాట ఇచ్చి ఇవ్వకపోతే అతడి మీద క్రోధం కలుగుతుంది. గర్వాంధకారంతో కన్నుమిన్ను కానని వానిని అడిగినప్పుడు కోరిక తీరక అవమాన పడవలసి వస్తుంది. నీచ స్త్రీల మీద విపరీతానురాగాన్ని పెంచుకొంటే దుఃఖమే మిగులుతుంది. ఆశ వల్లనే క్రోధం, అవమానం, దుఃఖం మొదలైన వానికి లోబడవలసి వస్తుంది. కనుక ఆశాపరిత్యాగమే సుఖవ్యాప్తికి ఏకైక హేతువు."

ఆరణ్యపర్వం ప్రథమాశ్వాసంలో ధనాశా పరిత్యాగానికి సంబంధించిన శౌనకుని ఉపదేశం కనిపిస్తుంది. ధర్మరాజాదులు అరణ్యవాసానికి బయలుదేరి అరణ్యంలో కొంతదూరం ప్రయాణించారు. గంగానదీ తీరంలోని

'ప్రమాణం' అనే మర్రి చెట్టు క్రింద విడిదిచేసి అక్కడు ఒక పగలు, రాత్రి గడిపారు. తెల్లవారే సమయంలో బ్రాహ్మణోత్తములంతా బంధువులు, శిష్యులతో సహా వచ్చి ధర్మరాజాదులను కలిసి తాము కూడా అరణ్యవాసం

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

చేస్తామన్నారు. తాను ఎంత వారించినా వారు వినక పోవడంతో ధర్మరాజు అరణ్యంలో వారికి తగిన భోజన సదుపాయాలు కల్పించలేని తన స్థితిని తలచుకొని బాధపడ్డాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న శౌనకుడు ధర్మరాజుకు జనక గీతాలలోని పరమార్థాన్ని బోధించాడు.

బంధువులు, మిత్రులు, ధనం మొదలైన వాటిపట్ల మమకారాన్ని, విపరీతాశను విడిచిపెట్టాలి. స్నేహం వల్ల అనురాగం (అభిమానం), దానివల్ల కామం (కోరిక), కామం వల్ల కోపం, కోపం వల్ల అత్యాశ (తృష్ణ) పుడతాయి. తృష్ణ సమస్త పాతకాలకు, సకలదోషాలకు హేతువు. దానివల్లనే దుఃఖాలన్నీ కలుగుతున్నాయనే ఎరుక కలిగిన సజ్జనులు దానిని తొలగించుకొని సుఖపడుతున్నారు.

ధనం మీద తృష్ణతో కలతపడేవాడు చెట్టుతొర్రలోని అగ్ని వల్ల దగ్ధమయ్యే చెట్టువలె నశిస్తాడు. ధనకాంక్ష గలవాడు శుభాలను పొందలేడు. ప్రాణులకు మరణం వలన భయం కలుగుతున్నట్లుగా, ధనం కలవారికి రాజుల వల్ల, దొంగల వల్ల, చుట్టాల వల్ల, నీటి వల్ల, నిప్పు వల్ల భయం నిత్యంగా ఉంటుంది. నీటిలోని చేపలు, ఆకాశం లోని పక్షులు ఏ విధంగా మాంసాన్ని భక్షిస్తాయో అదే విధంగా మానవులంతా ధనవంతుని చుట్టూచేరి పీడించి అతడి ధనాన్ని అపహరిస్తారు.

**అర్థమ యనర్థ మూలం**
**బర్థమ మాయా విమోహనావహము నరుం**
**డర్థార్జన దుఃఖమున న**
**పార్థీకృత జన్ముఁడగుట పరమార్థమిలన్**

(ఆరణ్య - 1 - 28)

అన్ని అనర్థాలకూ ధనమే మూల కారణం. "అట్టి యర్థంబు వలన దర్ప కార్పణ్య మాన భయోద్వేగంబులు పుట్టు." కనుక ధన సంపాదన చేయాలనే కోరికను పెంచు కోవద్దు. అందం, వయసు తెచ్చే పొంగు, సంపద, ఇష్టమైన ఇంటిలో నివసించడం అనేవి తాత్కాలికమైనవి. ప్రాజ్ఞులు అట్టివాటిని గురించి భ్రాంతిని పొందరు." అని జనక గీతాలలోని సారాన్ని ధర్మరాజుకు వినిపించిన శౌనకుడు బ్రాహ్మణ సంరక్షణ కొరకు ధన సంపాదన చేయాలను కుంటాడేమోనని ముందుగానే ఊహించి అన్ని అనర్థాలకు ధనమే కారణమని, దాని పట్ల ఆశను విడిచి పెట్టమని ప్రబోధించాడు.

## పరుల సొత్తు మీది ఆశను విడిచిపెట్టడం :

ఆరణ్యపర్వంలో మార్కండేయమహర్షి బ్రాహ్మణ మహిమను వివరిస్తూ వామదేవమహాముని వృత్తాంతాన్ని ధర్మరాజుకు వినిపించాడు. శల మహారాజు వామదేవుని వద్ద నున్న ఉత్తమాశ్వాలను ఎరవుగా పుచ్చుకొని తిరిగి ఇవ్వకపోవడం వల్ల వామదేవుని కోపానికి గురై మరణిం చాడు. ఆ కథలో భాగంగా పరుల సొత్తు నాశించరాదని వామదేవుడు శలునికి చేసిన ప్రబోధాన్ని మార్కండేయుడు ధర్మరాజుకు వినిపించాడు.

**.... కడులో**
**భమ్మున నొండుల సొమ్ములు**
**రమ్మనినన్ వచ్చునే ? యెరవు సతమగునే ?**

**(ఆరణ్య - 4-346)**

లోభంతో పరుల సొమ్ము ఆశించినంత మాత్రాన అది సొంతం కాదు కదా ! ఎరవుగా పుచ్చుకొన్నది ఎల్లకాలం ఉంచుకోవడానికి వీలుకాదు కదా ! అని వామదేవుడు తన అశ్వాలను తనకు అప్పగించమని శలుని అడిగాడు.

**పరధన హరణము దురితము**
**పరికింపుము వరుణుచేతి పాశంబుల ని**
**ష్ఠురముగఁ గట్టువడకుని**
**ర్భర నరక కృశాను శిఖలఁ బడకుము మీఁదన్**

**(ఆరణ్య - 4 - 347)**

ఇతరుల సొమ్మును అపహరించడం పాపం. అటు వంటి పాపం చేసినవారు వరుణపాశాల చేత కఠినంగా బంధించబడతారు. పిదప భరించరాని నరకలోకంలోని అగ్నిజ్వాలలలో పడిపోతారు అని చెప్పి వామదేవుడు పరుల సొత్తును ఆశించకూడదని ప్రబోధించాడు.

## కామ వర్జనం :

శాంతిపర్వం పంచమాశ్వాసంలో వ్యాసుడు అరిషడ్వర్గాలలో ఒకటైన కామాన్ని క్షయింప చేసుకోవలసిన అవసరాన్ని శుకునికి వివరించాడు.

**బంధనంబులలో నెల్లఁ బరమ బంధ**
**నంబు గామంబు దద్వర్జనమున నాత్మ**
**యభ్ర పటలంబు వాసిన యమృత కిరణ**
**పూర్ణ మండలమును బోలెఁ బొలుచు నసఘ**

**(శాంతి - 5 - 190)**

జీవుడిని సంసారంలో బంధించే బంధనాలన్నింటిలోనూ కామమనే బంధనం చాలా గట్టిది. దానిని వదిలించుకోగలిగితే మబ్బులను విడిచిన పూర్ణచంద్రుని వలె ఆత్మ ప్రకాశిస్తుంది.

**పరతత్త్వోపాసన త**
**త్పరుఁడై సంక్షీణ కామభావత నున్నం**
**బురుషు సుఖమొందు వృద్ధిం**
**బొరయుచు వపు వమృతకిరణుఁ బొందిన మాడ్కిన్**

**(శాంతి - 5 - 191)**

పరతత్త్వాన్ని ఉపాసించడం ద్వారా కామ భావాలను క్షయింపజేసుకోవాలి. అలా చేయగలిగితే శుక్లపక్షంలో చంద్రుడు నిత్యాభివృద్ధిని పొందిన విధంగా పురుషుడు శాశ్వత సుఖాన్ని పొందగలుగుతాడు. కామమనే వృక్షం ఏ విధంగా వృద్ధి చెందుతుందో దానిని ఎలా తొలగింపజేసుకోవాలో కూడా వ్యాసుడు విపులంగా తెలిపాడు.

**విను మోహబీజ సంజనితంబుగామ ద్రు**
**మంబు ప్రమాద జలంబు దనకుఁ**
**బరిషేచనంబుగఁ బెరుఁగు నజ్ఞాన స్థి**
**రాధార కలితమై యందసూయ**
**పత్రసంపద యది చిత్ర తరంబు మా**
**న స్కంధ దృఢత నున్నతి వహించు**
**శోక శాఖంబు ననేక చింతోప శా**
**ఖంబు బురాకృత కర్మసార**
**ఘనముఁ దృష్ణాలతా పరిగతము నగుచుఁ**
**బొలుచుఁ దత్ఫలములకు లుబ్ధులు గడంగి**
**ప్రాఁకి పడుదురు విడుపు శస్త్రముగ నది వి**
**ఖండితము సేసి బుధుఁడు దుఃఖములఁ దొఱఁగు**

**(శాంతి - 5 - 199)**

"కామమనే వృక్షం మోహబీజం నుండి మొలకెత్తి ఏమరుపాటు అనే నీటితో పెరుగుతుంది. అజ్ఞానమనే గట్టి వేళ్ళతో అసూయ అనే ఆకులతో చిత్రంగా ఉంటుంది. అభిమానమనే కాండంతో దృఢపడి ఆ వృక్షం ఎదుగుతుంది. శోకమే కొమ్మలుగా, అనేక చింతలే రెమ్మలుగా, పూర్వం చేసిన కర్మల బలమే బలంగా పెరుగుతుంది. ఆశలనే తీగలతో ఆ చెట్టు చుట్టబడుతుంది. లోభులు ఆ చెట్టు పండ్లను ఆశించి ఎక్కి చివరికి పతనమైపోతారు. ఆత్మజ్ఞానం గల పండితుడు త్యాగమనే కత్తితో ఆ చెట్టును తెగనరికి దుఃఖాలకు దూరమౌతాడు." అని చెప్పి కేవలం ఆత్మ జ్ఞానం కలవారు మాత్రమే నిస్సంగత్వంతో, కర్మ పరిత్యాగంతో కామ బంధనాల నుండి బయటపడగలరని తేల్చి చెప్పాడు.

## అహింస :

ఆరణ్యపర్వం పంచమాశ్వాసంలో కామ్యకవనంలో నివాసమేర్పరచుకొన్న పాండవుల వద్దకు మార్కండేయ మహర్షి వెళ్ళాడు. పాండవులకు ధర్మవ్యాధోపాఖ్యానాన్ని వినిపించాడు. ఆ కథలో భాగంగా అహింసాస్వరూపాన్ని వివరించాడు.

"విను మహింస ధర్మ వితతి కెల్లనుమేటి" అని అహింస ధర్మాలలో కెల్లా గొప్పదని, అది సత్యంతో కూడినప్పుడు మరింతగా ప్రకాశిస్తుందని ధర్మవ్యాధుడు కౌశికునికి తెలిపిన అహింసామార్గం యొక్క శ్రేష్ఠత్వాన్ని మార్కండేయుడు ధర్మరాజుకు తెలిపాడు. ఆ తరువాత ధ్మర్మవ్యాధుడు కౌశికునికి వివరించిన అహింసా స్వరూపాన్ని తెలియజెప్పాడు.

ఇది హింస, ఇది అహింస అని స్పష్టంగా నిర్వచించి చెప్పడం ఎవరికీ సాధ్యం కాదు. పండ్లు, వేర్లు, ధాన్యాలు,

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

కూరలు, వివిధ జంతుసంతతులు మొదలైన వాటిని ప్రాణులకు ఆహారంగా బ్రహ్మదేవుడు ఏర్పరిచాడని వేదాలు చెపుతున్నాయి. శిబి చక్రవర్తి తన శరీరంలోని మాంసాన్ని కోసి ఇంద్రుడికి, అగ్నిహోత్రునికి ఇచ్చాడు. రంతిదేవుడనే మహారాజు పూర్వం వేయి సంవత్సరాల పాటు ప్రతిదినం రెండువేల ఆవులను వధించి సంత ర్పణం చేశాడు. వేదవేదాంగ పారంగతులైన బ్రాహ్మణో త్తములు యజ్ఞయాగాదులలో పశువులను సంహరిస్తు న్నారు.

వారందరికీ పుణ్యలోకాలు సమకూరాయి. పితృ దేవత లకు శ్రాద్ధక్రియలలో నైవేద్యంగా మాంసం సమర్పిం చడం సరైన పద్ధతని, ఆ శ్రాద్ధాలలో నివేదించిన తరువాత మిగిలిన మాంసాన్ని ఆహారంగా స్వీకరించవచ్చని ఋషులు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల మాంసా హారాన్ని స్వీకరించడం హింసగా పరిగణించడానికి వీలు లేదు.

నాగలితో రైతు భూమిని దున్నేటప్పుడు, మనుజులు నేలపై నడిచేటపుడు కూడా అనేక ప్రాణులు చనిపోతు న్నాయి. నీరు, భూమి, ఆకాశం అన్నీ ప్రాణుల సమూ హాలతో నిండి ఉన్నాయి. కాబట్టి అన్ని పనులలోను ఎంతో కొంత హింస జరగక తప్పదు. ఇక కేవలం అహింసావ్రతాన్నే పాటిస్తూ అరణ్యాలలో నివసిస్తున్నవార మనుకొని కంద మూల ఫలాలను ఆహారంగా స్వీకరించే మునులు కూడా నిజానికి అహింసావ్రతం పాటించేవారు కాజాలరు. కంద మూల ఫలాలలో కూడా ప్రాణం ఉన్నది. అది కూడా జీవహింసే అవుతుంది. కాబట్టి ఈ లోకంలో హింస చేయని వాడు ఒక్కడైనా ఉండడు. హింసను విడిచి పెట్టినవాడు దేహయాత్రకే విఘాతం కలుగుతున్నది.

**హింస సేయని వాఁడు లేఁడిజ్జగమున**
**నొక్కఁడైనను దమతమ యోపినట్లు**
**హింస తెరువున కెడఁగల్గి యేఁగవలయు**
**నదియ చూవె యహింసనా నతిశయిల్లు**

**(ఆరణ్య - 5 - 60)**

కనుక వీలైనంతవరకు హింస చేయకుండా జీవయాత్ర సాగించాలి. ఆ విధంగా యథాశక్తి ప్రాణపీడన చేయక పోవడమే 'అహింస' అని చెప్పవచ్చు అని అహింసా స్వరూపాన్ని తెలియజెప్పాడు. అహింసా మార్గాన్ని అనుసరించదలచినపుడు మనసులో ఏర్పడే సందిగ్ధాన్ని తొలగించి ఇలా నడుచుకోవడమే అహింసా పద్ధతి అన్న తెలివిడిని కలిగిస్తుంది భారతంలోని ఈ ఘట్టం.

మానవ మనస్తత్వాన్ని చక్కగా అధ్యయనం చేసిన వ్యాసుడు అతడు ఏ ఏ గుణాలను వర్జిస్తే సమాజ హిత కారిగా మారతాడో భారతంలో వివరించాడు. కామాన్ని, క్రోధాన్ని, స్వార్థాన్ని, లోభాన్ని విడిచిపెట్టి అహింసా మార్గాన్ని తెలుసుకొని నడుచుకొనే మనుషుల వల్ల సమాజం సుఖశాంతులతో అభివృద్ధి పథంలో నడుస్తుంది. కనుకనే సందర్భం కల్పించుకొని మరీ వ్యాసుడు సమాజ హిత మానవ ధర్మాలను భారతంలో పదే పదే బోధిం చాడు. సాహిత్యం యొక్క పరమ ప్రయోజనం సమాజ హితమే. ఆ ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని వ్రాసిన గ్రంథాలలో అత్యుత్తమమైన గ్రంథం భారతం.

★★★

# ప్రాచీన సాహిత్యం చదవాలా ? ఎందుకు ?

- డా॥. పి.ఎ. సత్యనారాయణ, సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), రాజమహేంద్రవరం.

మధ్యయుగంలోని భాష, భావజాలం ఇప్పుడు పాతబడిపోయి, పాడుపడిపోయి పనికి రాకుండా పోతుంది. దాని భావజాలమయితే ప్రజాస్వామయుగంలో రాజ్యాంగ విలువల వెలుగులో అపరాధిలా తలదించు కుంటుంది.

దాని భాష కాలాంతరంలో పరాయిదైపోతుంది. మచ్చిక చేసుకోవాలంటే దాన్ని పరాయి భాష అధ్య యనంలో ప్రత్యేకంగా అధ్యయనం చేయాల్సిఉంటుంది.

మూల భాషనుంచి వేరు వేరు భాషలు పుట్టడానికి ప్రాదేశికపరమైన దూరమేకాదు, భూతానికి, వర్తమానానికి మధ్య నిడివి కూడా కారణం అవుతుంది. అంటే ఒక భాష నుండి వేరువేరు భాషలు పుట్టడానికి సీమాసమ యాలు రెండూ కారణమవుతాయన్నమాట.

ఒక భాషకాలాంతరంలో ఆ భాష కాకుండా పోతుంది. భాష పరిణామశీలం కలిగినది. నదిలో పాతనీరు కొట్టుకు పోయి కొత్తనీరు వచ్చినట్టుగా అదే నది కాని నీరు దానిది కాదు, అదే భాష కానీ పదజాలం నిర్మాణం దానిది కాదు. అంటే అదే నది కానీ ఆ నది కాదు. అదే భాష కానీ ఆ భాష కాదు.

పాత కాలపు భాషను వారసత్వంగా గల ప్రజలకు, కాలం గడిచినకొద్దీ దానితో పరిచయం తగ్గిపోయి, చివరకి అది వాళ్ళకు అపరిచితం అయిపోయింది. ఈ ప్రాచీన భాషకు దాని సాంస్కృతిక వారసులకు మధ్య సమకాలీన అడ్డు తెర అవుతుంది.

పాత కాలపు భాషాసాహిత్యాలు ఆధునికులకు పరాయి భాషాసాహిత్యాలవుతున్నాయి. నూత్న జనానికి నూత్న జీవజీవాలు కావాలి. అరిగిపోయిన కాలం చెల్లిన భాషా, భావ, సామాగ్రిని నూత్న కాలపు భోగిమంటల్లో పారేయాల్సిందే!

పరిణామాన్ని సింహావలోకనం చేయడానికి చరిత్రగా దాన్ని మూలనపెట్టి భద్రపరచాల్సిఉంటుంది. కాని దాన్ని సాంస్కృతిక వైభవ చిహ్నంగా నెత్తికెక్కించుకోవడం, అంటే ప్రగతిశీలపథం నుంచి పక్కకు తప్పుకున్నట్టే పైగా తిరోగ మించినట్టు కూడా !

రచనను పొరలుగావింగడించి చూస్తే భాష, భావ జాలం, రచనా చట్రాలు, ఊహలు, భావాలు శైలి, శిల్పాలు, పాత్ర నేపథ్యం, సన్నివేశ చిత్రణలు వగైరా కనిపిస్తాయి.

కావ్య ప్రపంచానికి కవే ప్రజాపతి కాబట్టి కావ్యంలో కవి ఆడింది ఆట, పాడింది పాట అవుతుంది. కావ్య నిమ్నోన్నతాలను నిర్ధారణ ఎంత వస్తుగతమో అంత వ్యక్తిగతం. మరీ మాటాడితే పూర్తి వైయక్తికం. కావ్య ఉన్నతి దాని సమకాలీన ప్రాబల్య శక్తుల నిర్ణయానికి లోబడి ఉంటుంది.

అంటే భాష, సాహిత్యం దాని వస్తువు, అభివ్యక్తి వాటి కాలపు సమాజ స్వభావానికి అనుకూలంగా మారిపోతా యన్నమాట. ఒక నాటిభాషా సాహిత్యాలు, వాటి ప్రాధ మ్యాలు ఆనాటి సమాజాన్ని ప్రతిబింబిస్తాయి.

ఎడ్లబండి నుండి విమానం దాకా, నియంతృత్వ వవస్థ నుంచి ప్రజాస్వామ్య వవస్థ దాకా, ఆటవికతనుంచి ఆధునికత దాకా సమాజ రూపురేఖలు, భావజాలం, సిద్ధాంతాలు మారుతూవస్తున్నాయి.

నాటి తాతగోచీ నేటి మనుమడికి ముప్పదు. ఫాంటు, సూటు బూటు ఇవాళటి ఆహార్యం. పాత ఆహార పద్ధతి, నేటికి నిషిద్ధం. పాడిన పాటే పాడే పాతకాలపు పాచి పళ్ళ దాసరి అనుకరణలు, పరాధీనతలు, అప్సరసల చక్రవర్తుల ఊడిగాల పోకడలు ఇప్పుడు నిషేధం.

వస్తువు దానికి తగిన భాషను వెతుక్కుంటుంది. అభివ్యక్తి దానికి సరిపడే వస్తువైశాల్యాన్ని పొదివి పట్టుకుంటుంది. వస్తువు, అభివ్యక్తి తమ ఈడూ జోడుల్ని ఆవాహన చేసుకుంటాయి.

అంటే సమాజ స్వభావం దాని వస్తువును నిర్ణయిస్తే, వస్తువు దాని అభివ్యక్తిని నిర్ణయిస్తుంది. నది ఉదృతి,నది ఆకృతిని మలచినట్టుగా అన్నమాట.

కాలాంతరంలో ఒక ప్రాదేశిక సమాజపు భౌతిక రూపు రేఖలతో పాటు, దాని మౌలిక స్వభావం కూడా మారి తీరుతుంది. స్వభావం మారితే స్వరూపమూ మారుతుంది.

ప్రాంతాన్నిబట్టి, ప్రదేశాన్ని బట్టి, సన్నివేశాన్ని బట్టి ఉడుపులు మారినంత సహజంగా సమాజ స్వభావ స్వరూపాలు మారతాయి. బలవంతులు బలహీనుల మధ్య అసమానతలు, పీడకుడు, పీడితుల మధ్య తేడాలు రోజు రోజుకీ తగ్గుముఖం పట్టడమే ఇవాళ ప్రగతి. మత్స్య న్యాయం ఒకప్పటి ఆటవికత స్వభావం అయితే, హక్కులు, బాధ్యతల సమతూకం ఇప్పటి ఆధునికత స్వభావం.

అంటే ఒక ప్రదేశంలోనే ఒకప్పటి సమాజం వేరు, ఇప్పటి సమాజం వేరన్నమాట, ఒక సమాజం దాని స్వభావాన్ని మార్చుకుంటే అది మరొకటి అవుతుంది.

సమాజ స్వభావం దాని వస్త్వభివ్యక్తులు ఒకే గూటికి చెంది ఉంటాయి.

ఆధునిక సమాజాల్లో ముగ్ధ, ముసలి మొగుణ్ణి కట్టుకుంటే విడ్డూరం, వైపరీత్యం. పాతతిత్తిని కొత్త ద్రాక్షరసం పెకల్చివేస్తుంది.

కొత్త వస్తువుకు పాత అభివ్యక్తి బొత్తిగా పనికిరాదు. కుంటి ఎద్దును మంచి ఎద్దుతో కాడికడితే సమతూకం, సామరస్యం దెబ్బతింటాయి. అదేవిధంగా పాత వస్తువుకు కొత్త అభివ్యక్తి అసలే పొసగదు. ముసలి హీరోకి మేకప్ వేసినట్టు ఉంటుంది. కొంతమంది ఇరవైలలో అరవైల వాళ్ళు పాత వస్తువుకు పాత అభివ్యక్తితో జమలీ వేసి కొత్త వేదిక మీద పానకంలో పుడకల్లా కనపడతారు. పాత కాలపు బానిస సంస్కారం నిబిడీకృతంగా ఉన్న సమాజాల్లో వాళ్ళు ఆదరణ పొందుతారు. అయినా పంచెకట్టుపైన కోటు వేసుకునే వాళ్ళ ఎబ్బెట్టు విదూషకత్వం ఎగతాళి చేయబడుతుంది.

చాదస్తానికి ఆధునికత మరణశయ్యే మరి. అంటే సంప్రదాయ సమాజపు వస్తువు ఆధునిక సమాజానికి, దాని అభివ్యక్తికి, పనికి మాలినవి అవుతాయన్నమాట. అలాగే ఆధునిక సమాజపు వస్తువు సంప్రదాయ సమాజానికి మింగుడు పడక రాళ్ళతో కొట్టబడుతుంది. సిలువేయబడుతుంది. విషం తాగి చావాలనిపిస్తుంది. పాత కాలపు ఉడుపులు నేటి కాలపు వ్యక్తి వల్ల ఉపేక్షించబడతాయి. సంప్రదాయ సమాజానికి ఆధునిక వస్తువు అతిక్రమణలా అనిపిస్తుంది.

వస్తుపరంగానయినా, అభివ్యక్తిపరంగానయినా సంప్రదాయ ఆధునికతల మధ్య పరస్పర వికర్షణ వాటి మౌలిక స్వభావం. కాలాంతరంలో ఒక ప్రాదేశిక నియతిలోని సమాజం దాని స్వభావాన్ని అదే మార్చుకుంటుంది. స్వభావం స్వరూపాన్ని నిర్దేశిస్తుంది. ఇక్కడి స్వభావం అంటే సాహిత్యపరంగా వస్తువు, స్వరూపమంటే దాని అభివ్యక్తి. అంటే మారే కాలాన్ననుసరించి సమాజ స్వభావం దానితో పాటు దాని భౌతికస్వరూపం కూడా మారుతుంది. అదే సాహిత్యంలో వస్తుపరంగా, అభివ్యక్తి పరంగా ప్రతిఫలిస్తుంది.

అంటే ఒకజాతి మార్చుకున్న తన వేషభాషలు దాని స్వరూపాన్ని నిర్దేశించినట్టుగా, దాని భావజాలం దానిగతినీ, ప్రగతిని నిర్ధారిస్తుంది. అదే ఆ జాతి సాహిత్యంలో ప్రతిఫలిస్తుంది. ఇంతకీ, వస్తువుకీ, అభివ్యక్తికీ ఈడూ జోడూ కుదరాలని, ఈడు జోడుకు గీటురాయి సమకాలీనతేనని, ఓల్డు గోల్డు కాదని, పాత, రోతని, అడుగడుగునా మార్పే మైలు రాయిగా, మజిలీగా అవిచ్ఛన్నంగా కొనసాగుతుందనీ, పాత, కొత్తకు పునాది కాదని కాబోదనీ, పాత కొత్తకు పూర్వ పక్షం మాత్రమేనని, పాత, కొత్తకు

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

పనికి రాదని, వస్తు, అభివ్యక్తి, భాషాపరిణామాలకు పరస్పర విరుద్ధ శక్తుల సంఘర్షణేనని తెలుస్తుంది. పరస్పర విరుద్ధ శక్తుల మధ్య పరస్పర ప్రభావం ఉండ దని ఉండబోదని పోరాటం మాత్రమే ఉంటుందని నొక్కివక్కాణించడం ఆవశ్యం. ప్రభావం కనిపించింది అంటే అదిచర్విత చర్వణం అన్నమాట. ఒకగూటి పిట్టలన్న మాట. పాత కాలపు సాహిత్యం పాత కాలపు సమాజాన్ని దాని స్వభావాన్ని దాన్ని ప్రతిబింబించిన దాని సాహిత్య వస్తువును, అభివ్యక్తిని, పరిణామ దృక్కోణంలో చూడటా నికి మాత్రమే పనికి వస్తుందని, పాత వస్తువు కొత్త అభివ్యక్తితో కొత్తవస్తువుకు పాత అభివ్యక్తితో జోడీ అసంబద్ధం అసహ్యం అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

**ఆధార గ్రంధాలు :**

1. ఒక వస్తువు భిన్న సందర్భాలు - డా॥ పి.ఎ.సత్యనారాయణ
2. ఆధునిక సాహిత్య విమర్శ సూత్రం - ఆచార్య కొలకలూరి ఇవాక్
3. ఆధునికాంధ్రకవిత్వము సంప్రదాయములు - ప్రయోగములు - డా॥సి.నారాయణరెడ్డి

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# సాహిత్యం - స్త్రీ ప్రాముఖ్యం

- డా॥. తాళ్ళపల్లి యాకమ్మ, మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ.

"స్త్రీకి కూడా శరీరం ఉంది. దానికి వ్యాయామం ఇవ్వాలి. ఆమెకి మెదడు వుంది. దానికి జ్ఞానం ఇవ్వాలి. ఆమెకి హృదయం ఉంది. దానికి అనుభవం ఇవ్వాలి అని కొన్ని దశాబ్దాల క్రితమే సిద్ధ రచయిత గుటిపాటి వెంకటాచలం అన్నారు. అయితే ఆ రోజుల్లో ఎంత మంది ఆయన మాటను అనుసరించారన్నది అనుమానమే. స్త్రీ స్వాతంత్ర్యం వంటి సంప్రదాయ విరుద్ధ భావనలను ఆనాటి సంప్రదాయ సాహిత్యలోకం అరాచక దోరణులుగా గుర్తించింది. అయితే కాలం మారింది. కాలంతో పాటు మార్పుల్ని సంతరించుకున్న సామాజిక స్థితి గతులకు అనుగుణంగా సాహిత్య లోకంలోనూ కొత్తదనం చోటు చేసుకుంటుంది. ఈ క్రమంలో వెలుగు చూసింది స్త్రీవాదం లేదా ఫెమినిజనం. ఆనాడు స్త్రీ వేదనలను ప్రతిబింబించే రచనలు చేసింది చలం ఒక్కరే. కానీ ఈనాటి స్త్రీవాద రచయిత్రులు, కవయిత్రుల సంఖ్య ఎంతో ఎక్కువ. వారి సిద్ధాంతాలను సంపూర్ణ లేదా పాక్షిక స్థాయిల్లో సమర్థించే పురుష మేధావులు, సాహితీ వేత్తలు ఎంతో మంది,చలం మాటలు నేటి వాస్తవ స్థితికి దర్పణం పడుతున్నాయి. స్త్రీల యొక్క మౌన వేదలను ప్రకటిస్తున్నాయి. ఈ నాటి స్త్రీ వాదుల రచనల్లో ఆలోచనలలో వర్తమానంతో పాటు భవిష్యత్తు ఆకాంక్షలు కూడా కనిపిస్తున్నాయి.

గత చరిత్ర పుటల్లోకి వెళ్ళి క్షుణ్ణంగా పరిశీలించినపుడు కొన్ని వాస్తవాలు బయటకు వస్తాయి. స్త్రీ - పురుషుల మధ్యవివక్ష అన్నది అనాది కాలం నుండి కనిపిస్తున్నది. అతి ప్రాచీన కాలం నాటి నదీ నాగరికతల్లోనూ ఎంతో కొంత స్త్రీల పట్ల వివక్షత కనిపిస్తుంది. గ్రీకు రోమన్ ఈజిప్షియన్ సుమేరియా, చైనా , సింధూ నాగరికతలన్నీ ఇంచు మించుగా ఈ వాస్తవాన్ని చెబుతున్నాయి. ఆర్యుల కాలంలో కొద్దిమంది స్త్రీలు మేధోపరమైన ఉన్నత స్థానాలను సాధించుకోగలిగారు అని చెబుతుంటారు. అయితే వీరి సంఖ్య పరిమితమేనన్నది మరో విషయం. లోపాముద్ర, గార్గి, మండన మిశ్రుడి సతీమణి ఇట్లా కొంత మంది స్త్రీల పేర్లను తరచుగా ఉటంకించడం మనకు తెలిసిన విషయమే.

చరిత్ర నిర్మాణ నేపద్యంలోనూ పురుషులకు ఇచ్చిన ప్రాధాన్యత మహిళలకు ఇవ్వలేదు. వివిధ రాజవంశాల రాజుల పేర్లు మనకు తెలుసు. అయితే ఈ రాజుల జీవిత భాగస్వాములుగా ఉన్న రాణుల పేర్లను ఎవరైనా నమోదు చేశారా, కనీస స్థాయిలోనైనా ఆ ప్రయత్నం జరిగిందా, ఐరోపా సమాజాల వారు ఎంతో ఘనంగా చెప్పుకునే పునరుజ్జీవన యుగంలోనూ మహిళకు దక్కిన స్థానం ఎంత, భారత జాతీయోద్యమంలో అజ్ఞాత స్థాయిల్లో త్యాగాలు చేసిన మారుమూల మహిళా లోకాన్ని ఎంత మంది ప్రస్తావిస్తున్నారు. స్వాతంత్ర్యానంతర కాలంలో సైతం అధికార రాజకీయ రంగాల్లో స్త్రీలకు సముచితమైన వాటా దక్కిందా, కొన్ని రకాలైన వృత్తి ఉద్యోగ రంగాలలో ఇప్పటికే మహిళా నిషేదం. వివక్ష వంటివి సాగుతున్నాయన్నది వాస్తవం కాదా..! అని మహిళా లోకం సంధించిన ప్రశ్నలు. వీటన్నిటికి జవాబు చెప్పడం దాదాపు అసాధ్యమే అవుతుంది.

ప్రాచ్య సమాజంతో పోల్చినపుడు పాశ్చాత్య ప్రపంచం ఎంతో ముందున్నదని చెపుతుంటాము. ఆర్థిక వైజ్ఞానిక శాస్త్ర సాంకేతిక విషయాల్లో వారు ఎంతో ముందున్నారు. ప్రజాస్వామ్యంలో పార్టీ రాజకీయాలు పునాదులు అవుతాయి. పాశ్చాత్య దేశాలలో రాజకీయ రంగం పురుషాధిక్య పద్దతిలోనే నేటికి సాగుతుంది. నేటి ప్రపంచంలో ఏకైక అగ్రరాజ్యమైన అమెరికాకు ఇప్పటి వరకు చాలా మంది

అధ్యక్షులయ్యారు. ఇందులో ఒక్క మహిళా లేరు. 1984 మినహా ఇటీవలి కాలంలో కనీసం ఆ దేశ ఉపాధ్యక్ష పదవికి పోటీపడిన మహిళా కనిపించదు.

తెలుగులో 1980వ దశకంలో స్త్రీవాద దోరణి కనిపించింది. అయితే అంతకు ముందు వెలువడిన రచనల్లోనూ స్త్రీ వాద మూలాలు కనిపిస్తాయని చెప్పవచ్చు. మైదానం వంటి నవలలను రచించడం ద్వారా స్త్రీ జాతి స్వేచ్ఛను ప్రకటించిన చలంను మించిన స్త్రీ వాది లేరని కొందరు వాదించారు. అది నిజమేనని వాదించే వారు కొందరు. చలం స్త్రీ స్వేచ్ఛను కోరారు. ఇప్పటి ఫెమినిస్టులు చెబుతున్న కుటుంబ వ్యతిరేకత ఆనాడే చలం రచనల్లోనూ దర్శనమిచ్చింది. అంతమాత్రాన చలాన్ని స్త్రీ వాదిగా గుర్తించగలమా అనేది ఒక మీమాంస. చలం కలం పట్టుకునే నాటికి ప్రపంచం మొత్తం మీద స్త్రీ వాద సాహిత్యం స్వరూపమే లేదు. ఇందుకు అవసరమైన స్థూల స్థాయి సూత్రాలు కూడా లేవు ఈ నేపథ్యంలో చలానికి స్త్రీ వాదాన్ని ఆపాదించడం జరిగింది. అయితే ఆ నాటి రచయితలందరికి భిన్నంగా చలం స్త్రీ సమస్యలను స్పర్శించాడని చెప్పవచ్చు.

రంగనాయకమ్మ రచించిన జానకి విముక్తిలోనూ స్త్రీ వాద ఛాయలున్నాయని అంటారు. అయితే 1980-90వ దశకంలో వికసించిన స్త్రీవాద దోరణిలో రంగనాయకమ్మ గొంతు వినిపించలేదు. ఆమె స్త్రీవాదులకు దూరంగానే ఉన్నారు. ఆమె స్త్రీ వాదాన్ని పూర్తిగా వ్యతిరేకించలేదు, అలాగని సమర్థించను లేదు. 1960వ దశకానికి పూర్వమే అచంట శారదాదేవి గారు రచించిన నవలల్లో, అటు తర్వాత కాలంలో అబ్బూరి ఛాయాదేవి, డాక్టర్ పి. శ్రీదేవి, వాసిరెడ్డి సీతాదేవి రచించిన నవలల్లో స్త్రీవాదం కనిపిస్తుంది. పై రచయిత్రులందరూ తను నవలల్లో స్త్రీ వ్యక్తిత్వం గుర్తింపును పొందాలని గట్టిగా ఆకాంక్షించారు. అయితే ఈ రచనలు స్త్రీ వాద సూత్రాల చట్రంలో ఇముడుతాయా అన్నదే ప్రశ్నగా మారింది. ప్రబంధ యుగంలో రచన చేసిన తాళ్ళపాక తిమ్మక్క "సుభద్రా కళ్యాణం" లో బుండారు అచ్చమాంబ సంకలనం చేసిన 'అబలా సచ్చరిత్రమాలలో స్త్రీ వాదాన్ని అన్వేషించే ప్రయత్నం జరిగింది. ఏ దృష్టితో చూసినా అవి అమూర్త రూపాలే అవుతాయి.

"పితృస్వామ్య వ్యవస్థకూ సాహిత్యానికీ మధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని గుర్తించి ధిక్కరించే క్రమంతో స్త్రీ వాద సాహిత్యం పుట్టింది" అని సి. మృణాళిని తార్కిక నిర్దేశనం చేశారు. ఈ సూత్రాన్ని అనుసరించి తెలుగులో వచ్చిన స్త్రీ వాద సాహిత్యంలో అధిక భాగం కవిత్వ ప్రక్రియతోనే చేరుతుంది. తెలుగులో ఆధునిక యుగంలో కవయిత్రుల సంఖ్య బాగా స్వల్పంగా ఉండేది. నాయని కృష్ణకుమారి, ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ వంటి ఒకరిద్దరు కవయిత్రులు 1980వ దశకం దాకా కొన్ని రచనలు చేశారు. అయితే స్త్రీ వాద విస్తరణ, తర్వాత అనూహ్య స్థాయిలో కవయిత్రుతల సంఖ్య పెరిగింది. తెలుగులో తొలి స్త్రీవాద కవయిత్రి ఎవరు అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానమే లభించింది. ఆ కవయిత్రి రేవతీదేవి అని చెప్పవచ్చు. ఈమె చిన్న వయస్సులోనే కన్నుమూశారు. 1979-81 మధ్య ఈమె అనేక కవితలు రాశారు. అప్పుడు సాహిత్యాభిమానులు ఈ రచనలను సంకలనం చేశారు. ఈ సంకలనాన్ని 'శిలాలోలిత" పేరుతో ఆవిష్కరించారు. ఈ సంకలనానికి 1983 వ సంవత్సరపు ప్రతిష్టాత్మక ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం లభించింది. సంజీవ్‌దేవ్ ఈ సంకలనంపై తన అభిప్రాయాన్ని వెలువరించారు. స్త్రీ వాద సాహిత్యం అధికమైన తరుణంలోనే ఈ కవితా సంకలనానికి తగిన గుర్తింపు రావడం గమనించదగిన అంశం. చేకూరి రామారావు ఈ కవితలపై తన ప్రశంసాత్మక అభిప్రాయాన్ని వెల్లడించారు. 'శిలాంతర్లోలిత రేవతీదేవి" పేరుతో వ్యాసాన్ని రచించారు. అనుభవాల సాంద్రత సాత్విక చింతన చింతన, తననావరించి ఉన్న ప్రపంచంతో సంబందం ఈమె కవిత్వంలో ఉన్నాయని చేరా వ్యాఖ్యానించారు.

1984లో ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురితమైన 'బందిపోటు' సావిత్రి గారు రచించిన కవిత ఎంతో

మందిని ఆకట్టుకుంది. "ఆఫీసులో మొగుడున్నాడు, సెలవు ఇవ్వడని అన్నప్పుడే అర్ధమైంది" అంటూ సాగిన ఈ చిన్న కవిత పురుషాధిక్యత సమాజపు విశ్వరూపాన్ని అభివర్ణించింది. వ్యంగ దోరణితో ఈ వ్యవస్థను అధిక్షేపించింది. విమర్శకుల అభిప్రాయం ప్రకారం ఈ కవిత తెలుగు స్త్రీవాద సాహిత్యంలో ఒక మైలురాయివంటిది. అయితే, శిలాలోలిత కావ్యం, బందిపోతు కవితలు వెలువడే నాటికి తెలుగు సాహితీ లోకానికి స్త్రీ వాదం అనే పేరు పెద్ద తెలియదు. ఎక్కడో ఒకచోట సాహితీ చర్చల్లో ఫెమినిజం అనే మాటను వాడేవారు. 1987లో మొట్టమొదటి సారి ఫెమినిజానికి స్త్రీవాదమనే తెలుగు పర్యాయ పదాన్ని వాడడం కనిపించింది తెలుగుస్త్రీవాద కవయిత్రుల్లో ప్రముఖ స్థానాన్ని పొందిన జయప్రభ తాను రచించిన "భావ కవిత్వంలో స్త్రీ" అనే ఎం.ఫిల్ సిద్ధాంత వ్యాసంలో మొటి ఈ పద ప్రయోం చేశారు. ఆమె తన వ్యాసంలో భావ కవుల దృక్పథాన్ని నిరసించారు. 1987 తర్వాత కాలంలో స్త్రీ వాద విస్తృత ప్రాచుర్యాన్ని పొందింది.

1987-89 ల మధ్య తెలుగులో పలు స్త్రీ వాద కవితలు వచ్చాయి. స్త్రీ వాద కవిత్వాన్ని వీలైనంత సమగ్రంగా పలు వ్యాసాలు రచించారు. ఇవి "చేరాతలు" శీర్షికలో దర్శనమిచ్చాయి. "ఇటీవలి కాలంలో స్త్రీ చైతన్య సాహిత్యం తగిన మోతాదులోనే వస్తున్నది. కొన్నిటిలో వేదన కనిపిస్తున్నది కొన్నిటిలో వాదన వినిపిస్తుంది. కొన్నిటిలో ఉత్త ఫ్యాషన్ బడాయి జడిపిస్తున్నది" అని చేరా అభిప్రాయపడ్డారు. పురుష స్వామ్య వ్యవస్థ పట్ల ఆగ్రహం, లైంగిక వివక్షపై నిరసన, నూతన అభివ్యక్తి, అనుభవాలు - అనుభూతులను ప్రకటించడంతో నిర్మొహమాట తత్వం తెలుగుస్త్రీ వాద కవయిత్రతుల రచనల్లో స్థూలంగా కనిపించే లక్షణాలు కవయిత్రి విమల విప్లవ కవిత్వాన్ని రచించారు. ఆమె రచించిన "అడవి ఉప్పొంగిన రాత్రి" పలువురు విమర్శకుల మన్ననలు పొందింది. విమల గారు రాసిన కొన్ని కవితల్లో కవితా సాంద్రత ఉంది, స్త్రీ వాద సాహితీలలోకం కోరుకున్న వ్యంగం వుంది. వీరి కవిత్వంలో విప్లవ స్త్రీ చైతన్యం ఉంది. విమల గారు రచించిన "వంటిల్లు" కవిత చాలా గొప్ప కవితగా మన్ననలు పొంది, "వంటింట్లో ఉండేది మా అమ్మ - కానీ వంటింటి గిన్నెలన్నిపైనా మా నాన్న పేరే వుంటుంది" అనే విమల గారి సందేహం వంద వ్యంగ్య బాణాలతో సమానం, ఆమె రచించిన సౌందర్యాత్మక హింస అనే రచన అందాల పోటీల్ని శక్తివంతమైన భాషలో నిరసించారు.

తెలుగు స్త్రీవాద కవయిత్రుల్లో జయప్రభ స్థానం ప్రత్యేకమైనది. ఆమె చిరకాలం నుండి రచనలు చేస్తున్నారు. 'వామనుడి మూడో పాదం', 'యశోధరా నీకు వగపెందుకే', ఇక్కడ కురిసిన వర్షం ఎక్కడి మేఘానిది', 'చితల నెమలి' తదితర రచనలతో ఆమె తెలుగు సాహితీ ప్రపంచంలో తన స్థానాన్ని స్థిరపరుచుకున్నారు.

పూర్తిగా మడతలు పడిపోయిన తల్లి ముఖాన్ని తీపి ఖర్జూరపు పండుతో పోల్చి కవితాత్మక ప్రతిభను చాటుకున్న జయప్రభ గారు రాసిన ఒకటి రెండు కవితలు సాహితీలోకంలో పెను సంచలనాన్ని సృష్టించాయి. తెలుగు స్త్రీ వాద కవిత్వంలో వాడుతున్న భాషను, ప్రతీకల్ని గురించి తీవ్రమైన విమర్శలు వెలువెత్తిన సమయంలోనూ సమర్ధవంతమైన రీతిలో వాటిని ఎదుర్కొన్న విమర్శకురాలు జయప్రభ. తెలుగు స్త్రీ వాదులు ఫెమినిజాన్ని మరింత లోతుగా అధ్యయనం చేయాలని కోరుతున్న ఈ కవయిత్రి తన సిద్ధాంత వ్యాసం "నాలుగో గోడ' ను కూడా స్త్రీ వాద దృక్పథంతోనే రచించినట్లు స్పష్టంగా తెలుస్తుంది.

జయప్రభతో సమాన స్థాయిలో సాహిత్య సృజన చేసిన కవయిత్రి రచయిత్రి ఓల్గా. పలు ప్రక్రియా రచనల ద్వారా, సైద్ధాంతిక స్థాయిల్లోనూ స్త్రీ వాద సాహిత్య ప్రచారానికి ఆమె తనవంతు కృషి చేశారు. 'రచయితలు మేధావులుగా ప్రకాశిస్తారు. రచయిత్రులు ఎంత మేధావులైనా వాళ్ళు తను అందమైన శరీరాలతో ప్రకాశించాలని మార్కెట్

నిర్దేశిస్తుంది. అభ్యదయం పేరుతో ప్రగతి పేరుతో స్త్రీల సాహిత్య కృషి పురుషుడు నిర్మించిన సాహిత్యోద్యమ రథచక్రాల కింద పడిపోయింది" అని స్పష్టంగా అభిప్రాయ పడిన ఓల్గా 'మెహిందీ స్త్రీల విజ్ఞప్తి" పేరులో ఒక శక్తి వంతమైన కవిత రాశారు. ఈ కవితకు నేపథ్యం వుంది. హైదరాబాద్ నగరంలో మెహిందీ పేరుతో ఒక పురాతన వేశ్యావాటిక ఉంది. ఒకసారి ఒకానొక యువకుడు ఈ వేశ్యా వాటికకు వచ్చి మరణించాడట. ఈ సంఘటన తర్వాత పోలీసులు ఆ వేశ్యా వాటికకు రావడం, అక్కడి స్త్రీలపై దౌర్జన్యపరంగా ప్రవర్తించడం జరిగిపోయాయి. కవయిత్రి ఈ సంఘటన పట్ల స్పందించారు. "బ్రతికేందుకు నానా చావూ చస్తున్నవాళ్ళం చచ్చేందుకు మా దగ్గరకు రాకండి" అని ఓల్గా తన కవితల్లో చెప్పింది. కవయిత్రి ఈ కవితలో వాడిన కొన్ని పదాలు అప్పటి దాకా ఎవరు ఉపయోగించనివి కావడంతో సంచలనం ఆరంభమైనది. అయితే ఓల్గాను కవయిత్రి కన్నా రచయిత్రి గానే పరిగణించవలసి వుంటుంది.

స్త్రీవాద కవయిత్రుల్లో కొండేపూడి నిర్మల ప్రత్యేక స్థానాన్ని పొందారు. ఆమె రచించిన 'ఇల్లు ఖాళీ చేసినపుడు' కవితలో వస్తు వైవిధ్యం దొరుకుతుంది. నడిచే గాయాలు, సందిగ్ధ సంధ్య వంటి కవితా సంకలనాలు వెలువరించిన కొండేపూడి నిర్మల లేబర్ రూం, మరణ వాగ్మూలం మదర్ సీరియస్ కర్ణుడు మునిగిన దు:ఖ గంగయిది వంటి కవితలతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఘంటసాల నిర్మల " ఏ కాల్ గర్ల్స్ మోనోలాగ్" అనే కవిత కూడా శక్తివంతమైందే. అప్పటి దాకా ఎవరూ పెద్దగా గుర్తించని ఈశ్వరి కవిత్వాన్ని 1988 లో చేకూరి రామారావు తెలుగులోకి తెచ్చారు. ఈమె కవిత్వంపై చేరాతల్లో ఒక వ్యాసం రాశారు. " బాధకు పర్యాయపదం ఈశ్వరి కవిత్వం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈశ్వరి కవిత్వం అటు తర్వాత ప్రచురించబడింది.

మహాజబిన్ " ఆకురాలే కాలం" మందరపు హైమవతి "సర్ప పరిష్వంగం" పాటిబండ్ల రజని "అబార్షన్ స్టేట్ మెంట్" కవితలు కూడా తెలుగు స్త్రీ వాద సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని పొందాయి. కె.గీత వంటి కొంత మంది కవయిత్రులు తమ రచనల్లో తీవ్ర అభివ్యక్తిని ప్రవేశ పెట్టారు. అయితే స్త్రీవాద కవిత్వం వెనుక సామాజికోద్యమాల బలం ఏమి లేదని స్పష్టమవుతుంది. "ఈ వాదం ప్రభావం మన రాష్ట్రంలో మధ్య తరగతి స్త్రీలపై ఉంది. శ్రామిక వర్గంపైఈ ప్రభావం లేదు" అన్న విమర్శకుల విశ్లేషణ సరియైనదే, "కేవలం సాహితోద్యమాలు స్త్రీలను చైతన్యవంతం చేస్తాయేమో కానీ సామాజికోద్యమాలను సృష్టించవు. పటిష్టమైన నిర్మాణ కార్యక్రమాలు కూడా చేపట్టకపోతే స్త్రీవాదం కాగితాలకే పరిమితమవుతుంది" అని 1993 లోనే డాక్టర్ రావి భారతి గారు హెచ్చరించారు.

**ఆధార గ్రంథాలు :**

1) మైదానం - గుడిపాటి వెంకటాచలం
2) భావకవిత్వంలో స్త్రి - ఎం.ఫిల్ సిద్దాంత వ్యాసం - జయప్రభ
3) చేరాతలు - చేకూరి రామారావు
4) స్త్రీ వాద కవిత్వం - ఒక పరిశీలన - అద్దెపల్లి రామమోహరావు.

★★★

# శతకములు - సమాజహితములు

– డా॥. కొసిరెడ్డి భవాని, అధ్యాపకురాలు, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేబ్రోలు, గుంటూరు జిల్లా.

"సహితస్య భావం సాహిత్యం" సమాజమునకు హితవు నేర్పేది సాహిత్యము. " హితం మనో హారిచదుర్లభం వచః" హితవు వినడానికి యింపుగా వుండకపోవచ్చు. కానీ జీవితానికి దారిచూపిస్తుంది. సమాజానికి హితవు చెప్పాలంటే ధైర్యం కావాలి. ఆచరణలో చూపించి చెప్పగలగాలి. విమర్శలకు తావివ్వని స్థాయిలో వుండాలి. "తత్కాల సుఖకరం ప్రియం అనీ" "పరిణామసుఖకరం హితం" అని ఆర్యోక్తి అనగా ప్రియము వినగానే రుచిస్తుంది. హితవు జీవన గమనంలో తోడుగా వుంటుంది. ఈ విధంగా సమాజ హితాన్ని కోరుతూ మానవులలోని చెడును దృష్టాంతాలతో ఎత్తిచూపించి మంచిని పెంపొందించడం కోసం మన తెలుగు భాషలో అనేక శతకాలు వెలసినాయి.

తెలుగు సాహిత్యంలో శతకప్రక్రియకు ఎంతో విశిష్ఠమైన స్థానం వున్నది. తెలుగులో పన్నెండవ శతాబ్దంలో ఈ శతక ప్రక్రియ ఆవిర్భవించినది. గడిచిన ఈ ఎనిమిది వందల ఏండ్లలో శతకవాఙ్మయం శాఖోపశాఖలుగా విస్తరించినది. శతక లక్షణాన్ని పరిశీలిస్తే " శతేన శతకం ప్రోక్తమ్" వందపద్యాలు కలిగి వుండాలని చివర మకుటాన్ని కలిగి వుండాలని ఉదా :- వినురవేమ ! సుమతీ! భాస్కరా! ఏ పద్యానికి ఆపద్యమే తప్ప ఒక పద్యానికి మరొకపద్యానికి అన్వయంవుండదు ఏకసూత్రతవుండదు. ఆత్మకు సంబంధించినట్లుగా వుండే ఈ శతకసాహిత్యమును ఆత్మాశ్రయ కవిత్వముగా చెప్పవచ్చునని ఆచార్య జి. నాగయ్య గారు చెప్పియున్నారు. తెలుగు శతకం నీతిని మానవీయ మూల్యాలను సాంస్కృతిక విలువలను అపూర్వంగా ప్రబోధించింది. భక్తి, వేదాంత, నీతి, ధర్మ, మార్గాలలో చక్కనిహితబోధచేసి మానవునిలో దివ్యగుణాలను బహిర్గతం చేయడానికి తోడ్పాటు నిచ్చింది.

ఈ శతక సాహిత్యంలో భక్తిశతకాలు, నీతిశతకాలు శృంగార వైరాగ్య శతకాలు దేశభక్తిశతకాలు అని విభజించుకోవచ్చును. మానవుడు మోక్షం పొందడానికి భక్తి మార్గమే ముఖ్యం కనుక తెలుగులో భక్తి శతకాలు పుట్టాయని చెప్పవచ్చును. కీర్తన గుణరూపాదుల వర్ణన, లీలా వర్ణన, వైరాగ్యం, ఆర్తి పశ్చాత్తాపం మొదలైన అంశాలు భక్తిశతకాలలో కన్పిస్తాయి. భక్తిశతకాలతరువాత అత్యంత ప్రాముఖ్యం సంతరించుకొన్నవి నీతిశతకాలు. లోకానుభవంతో మానవజీవన విధానాన్ని వడపోసి ధర్మపరిరక్షణ కొరకు నిర్దేశించబడినవి నీతిశతకాలు. ఈ శతకాలలో రాజనీతి, గృహనీతి, లోకరీతితో ప్రభోధాత్మకంగా వుంటాయి. ఈనీతిశతకాలు సమాజానికి ఎటువంటి హితవునందించినాయో వేమనశతకం, సుమతీశతకం , కాళహస్తీశ్వరశతకం, భర్తృహరి సుభాషితములను తెలుగు చేసిన ఏనుగులక్ష్మణకవి పద్యాలను మనము పరిశీలించవచ్చును.

## వేమన శతకము :

మట్టిలో పుట్టిన మాణిక్యం, చెట్లలో గంధపుచెట్టు, రాళ్ళలోనిరత్నాలు, పువ్వులలోని గులాబీపువ్వు మృగాలలో మృగరాజు వలె పురుషులలోనే పుణ్యపురుషులు పుడతారు. ఆకోవకు చెందిన వాడే వేమన. మనుషుల మధ్య తిరుగుతూనే మానవజీవిత సత్యాసత్యాలను నిత్యాన్వేషణ శీలంతో దర్శించి, విమర్శించిన వివేకి ఆయన. తన అన్వేషణలో అందివచ్చిన అనుభవాలను ఆటవెలదుల్లో అలవోకగా లోకానికి అందించాడా మహానుభావుడు. వేమన పద్యం ఒక్కటైనా నోటికిరాని తెలుగు వాడుండడు. అక్షరజ్ఞానం లేని వారుకూడా వినికిడిశక్తితో వేమన పద్యాలను ఉదాహరణలుగా చెబుతూవుంటారు "తనకు తెలిసిన వానిని నిర్భయముగా ప్రపంచమునకు

చాటిచెప్పిన మహాను భావుడు ప్రజాకవి వేమన. వేమన పద్యాలను వేదంతో సమానంగా భావించి ఉదహరించే వారీ తెలుగు దేశమున లేకపోలేదు. వేమన కవిత్వంలోని నీతి పద్యాలను కొన్నింటిని పరిశీలించిన

**"చంపదగినయట్టి శత్రువుతనచేత**
**జిక్కెనేని కీడు సేయరాదు**
**పొసగమేలు చేసి పొమ్మనుటెచాలు.**

ఈ పద్యం ద్వారా వేమనలోని మహనీయమైన మాన వత్వాన్ని మనం గమనించవచ్చును. ఈ పద్యంలోని భావం గమనించినట్లయితే ఎంతటి శత్రువునైనా క్షమించగలిగిన దయాగుణం కలిగివుండాలనీ శతృత్వాన్ని మరచి సహాయం చేసినట్లయితే తనతప్పు తెలుసుకుంటాడనీ చెప్పాడు.

**భాస్కరశతకం :**

**"ఇనుము విరిగెనేని యినుమారు ముమ్మారు**
**కాచియతుక నేర్చు కమ్మరీడు**
**మనసు విరిగెనేని మరియంట నేర్చునా**

మన ప్రవర్తన, మనమాట ఎదుటివారిని గాయపరచ కూడదు అలా ఎదుటివారిని అశాంతికి గురిచేసినపుడు మనం ఎన్నిమంచి పనులు చేసినా అవి వృధాగానే మిగిలి పోతాయని ఈ పద్యం ద్వారా తెలియచేశాడు.

**"జీవి జీవి జంపి జీవికవేయగా**
**జీవి వలన నేమి జిక్కియుండె**
**జీవహింసకులకు జిక్కునా మోక్షంబు"**

ఈ పద్యంలో జీవికిజీవి ఆహారం కాకూడదని తనలోని అహింసావాదాన్ని తెలియచేశాడు.

**"కోపమునను ఘనత కొంచెమైపోవును**
**కోపమునను గుణము కొరతవడును**
**కోపమడచనేని కోరిక లీడేరు**

కోపము వల్ల మనిషి తన కీర్తిని తానే కొంచెం చేసుకొంటాడు. వున్న సుగుణాలుకూడా కోపంవల్ల దాగి వుంటాయి. కోపం అణుచుకుంటే మన కోరికలు సిద్ధిస్తాయి.

**"నీచ గుణములెల్ల నిర్మూల మొనరించు**
**కొదువ లేదు సుజన గోష్ఠి వలన**
**గంధమలదమేని కంపడంగినరీతి"**

గంధపు పూతవలన చెమటవాసన పోయినట్లు సుజను లతో సహవాసం చేస్తే నీచగుణాలుపోతాయి. "సత్సం గతాని నిధనాన్యపి కారయంతి" అని కదా ఆర్యోక్తి మంచి వానితో మైత్రి మరణాన్ని కూడా తప్పిస్తుందని దీని అర్థము.

**అనువుగాని చోట నధికులమనరాదు**
**కొంచెముండుటెల్ల కొదువగాదు**
**కొండయద్ద మందు కొంచెమైయుండదా**

పరిసరములను కూలించనప్పుడు మన ఆధిక్యతను ప్రదర్శించకూడదు తగ్గి మాట్లాడితే మనకు పోయేదిలేదు. పెద్ద కొండైనా అద్దంలో చిన్నదిగానే కన్పిస్తుందిగదా.

**"ఉర్వివారికెల్ల నొక్క కంచము బెట్టి**
**పొత్తుగుడిపికులము పొలియచేసి**
**తలను చెయ్యిబెట్టి తగనమ్మ జెప్పరా"**
**"మాలవాని నేల మరిమరి నిందింప**
**ఒడలనున్న మాంసమొకటిగాదె**
**వానిలోన వెలుగు వాని కులంబేది"**
**"మాట తిరుగువాడు మాలగాక"**

ఈ విధంగా వర్ణ వ్యవస్థపైన, అస్పృశ్యతపైన మొట్ట మొదటగా పద్యాస్త్రం వదలిన వాడు వేమన. మానవుల మధ్య భేదాలను శాశ్వతంచేసే కులపు గోడల్ని కూల ద్రోయాలనేది వేమనవాదం. అజ్ఞానం వలనే మానవుడు హేతువాదాన్ని వదిలేశాడనీ, ప్రజల అజ్ఞానాన్ని మతబోధ కులు, ప్రచారకులు, గురువులు స్వార్థానికి వాడుకుంటా రని వేమన చెప్పాడు. ఈ విధంగా సమాజాన్ని మేడిపండు పొట్టవిప్పిన పురుగులు కనిపించేటట్లు చూపించాడు.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

## సుమతీ శతకం :

వేమన శతకము తరువాత ప్రజాదరణ పొందిన నీతి శతకము సుమతీశతకము. దీనిని బద్దెన రచించాడు. తెలుగు వారికి ఎంతో పవిత్రమయినది సుమతీశతకము భాషా సాహిత్యశైలికి బోధనా విదానమునకు ప్రతీకగా నిలచినది సుమతీశతకము. సాహిత్యంలో రీతులు, అభిరుచులు మారినా సుమతీశతకంమాత్రం తరతరాల వారినీ అలరిస్తూనే వున్నది. సుమతీశతకకారుడు ప్రజల పక్షాన నిలబడ్డాడు. రాచరికాన్నికూడా ధైర్యంగా విమర్శించాడు ప్రజలెలావుండాలో ప్రభువు లెలావుండాలో వ్రాశాడు.

**అడిగిన జీతం బియ్యని**
**మిడిమేలపుదొరను గొల్చిమిడుకుటకంటెన్**
**వడిగల యెద్దులగట్టుక**
**మడిదున్నక బ్రతకవచ్చు మహిలో సుమతీ**

అడిగినా జీతమివ్వని రాజును కొలువకూడదు. వెట్టి చాకిరీ కూడదని ఆనాడే తెలిపాడు. ప్రజలగోడుని, బాధల్ని వినేవాడే రాజు. స్త్రీని గురించి ఆమె పవిత్రత, ప్రాముఖ్యతను గూర్చిచెబుతూ

**“కులకాంతలతోడనెప్పుడు**
**కలహింపకు వట్టితప్పుఘటియింపకుమీ**
**కలకంఠ కంఠికన్నీ**
**రొలికన సిరియింటనుండ నొల్లదుసుమతీ**

అని స్త్రీలపట్ల గౌరవం చూపించడమేకాక భార్యతో చీటికి మాటికి కలహించవద్దన్నాడు. స్త్రీ కన్నీరు చిందించిన చోట సంపదవుండదని చెప్పాడు.

**“ఎప్పుడు సంపదగలిగిన**
**నప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నం**
**దెప్పలుగ చెఱువునిండిన**
**కప్పలుపదివేలు చేరుగదరాసుమతీ**

సంపదవున్నచోట జనం మూగుతారని చెఱువునిండా నీళ్ళు వున్నప్పుడే కప్పలు వుంటాయికదా అనే దృష్టాంతాన్ని చెప్పాడు.

**పుత్రోత్సాహము తండ్రికి**
**పుత్రుడు జనియించినపుడే పుట్టదు జనులా**
**పుత్రుని కనుగొని బొగడగ**
**పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ**

కొడుకు పుట్టాడనగానే సంతోషించినా జనులందరూ ఆపుత్రుని ఘనతను గనుగొని పొగిడినపుడు ఆతండ్రి నిజమైన పుత్రోత్సాహాన్ని పొందుతాడు. అలాగే కనకపు సింహాసనమున, తనకోపమె తనశత్రువు, కమలములు నీటిబాసిన, అనేక పద్యాలలో వివిధరకములైన నీతులు మనోజ్ఞంగా వర్ణించిచెప్పబడ్డాయి. ఎన్నోమంచిమంచి ఉపమానాలు లోకోక్తులు, హృద్యంగా వర్ణించి చెప్పడం వల్ల మన తెలుగు వారి గుండెల్లో సుమతీ శతకానికొక ప్రత్యేకస్థానం కల్పించబడింది.

## శ్రీకాళహస్తీశ్వర శతకము :

శ్రీ కాళహస్తీశ్వర శతకాన్ని అష్టదిగ్గజాలలో ఒకనిగా ప్రసిద్ధి చెందిన ధూర్జటి మహాకవిచే రచింపబడినది. ఈ శతకాన్ని కవి జీవితంలోని వెలుగుచీకట్లను ఎదుర్కొని జ్ఞానసముపార్జనానంతరం రచించాడు. ఈ శతకంలో కవి మనోవేదన మనకు కన్పిస్తుంది.

**“అంతామిథ్యతలంచిచూచిన నరుండటౌటెఱింగిన్ సదా**
**కాంతల్పుత్రులు నర్థమున్ తనువు నిక్కంబంచు మోహార్ణవ**
**భ్రాంతింజెంది చరించుగాని పరమార్థం బైననీయందు తా**
**చింతాకంతయుచింతనిల్పడుగదా శ్రీకాళహస్తీశ్వరా !**

ఇహలోక విషయాలను స్థిరాలుగా భావించి చిక్కులలో చిక్కుకునేకన్నా, సంసారాన్ని పక్కకు పెట్టి భగవంతునిపై ధ్యాస వుండాలని చెప్పాడు.

**“ఏ వేదంబు పఠించెలూత భుజగంబే శాస్త్రముల్సాచెతా**
**నే విద్యాభ్యసనం బొనర్చెగరి చెంచేమంత్ర మూహించె బో**
**ధావిర్భావ నిధానముల్ చదువులయ్యా కావు నీ పాదసం**
**సేవా సక్తియెకాక జంతు తతికిన్ శ్రీకాళ హస్తీశ్వరా**

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

సాలెపురుగు ఏ వేదం చదివింది? పాము ఏ శాస్త్రాలు పరిశీలించింది? ఏనుగు అభ్యసించిన విద్య ఏది? చెంచు వాడైన తిన్నడు ఏ మంత్రాలు జపించాడు వారందరూ మోక్షప్రాప్తిని పొందారు కదా భక్తిలో నిబద్ధతే ముఖ్యమైన దని ఈ పద్యంలో చెప్పడం జరిగింది.

**రాజుల్ మత్తులు వారిసేవ నరకప్రాయంబు వారిచ్చునం**
**భోజాక్షీ చతురంతయాన తురగీ భూషాదులాత్మవ్యథా**
**బీజంబుల్ తదపేక్షచాలు పరితృప్తింబొందితిన్ జ్ఞానల**
**క్ష్మీజాగ్రత్పరిణామ మిమ్ము దయతో శ్రీకాళహస్తీశ్వరా !**

మొదటతాను రాజప్రాపకంలోని సర్వసుఖాలు అనుభ వించి కొన్ని చేదునిజాలను జీర్ణించుకోలేక రాజులను తూర్పారబట్టాడు. కవులందరికీ కనువిప్పు కలిగేలా ఎవరి స్థాయిలో వారు వుండడం మంచిదని గుర్తుచేశాడు. ఈ విధంగా ధూర్జటిలోకానికి హితవు పలికాడు.

### భాస్కరశతకం :

భాస్కరశతకంలో చక్కని నీతిని లోకరీతిని తెలిపే పద్యాలను కొన్నింటిని పరిశీలించినట్లయితే

**చదువది యెంతగల్గిన రసజ్ఞతయించుక చాలకున్ననా**
**చదువు నిరర్థకంబు గుణసంయుతులెవ్వరు మెచ్చరెచ్చటం**
**బదునుగమంచి కూర నలపాకము జేసిన నైన నందు నిం**
**పొదవెడు నుప్పులేక రుచిపుట్టగ నేర్చునటయ్య భాస్కరా!**

ఎంత చదివిననూ రససిద్ధి లేకపోయినట్లయితే ఆ చదువు వ్యర్థమవుతుంది. పెద్దలెవ్వరూ దానిని మెచ్చుకోరు తాజాకూరగాయలను తెచ్చి స్వయముగా నలుడే వండి ననూ ఆకూరకు రుచిపుట్టించే ఉప్పు వేయకపోతే వ్యర్థమే కదా అని కవి చమత్కరించాడు. నిశ్చలమైన బలోన్నతుని గూర్చి

**ఒక్కడెచాలు నిశ్చలబలోన్నతుడెంతటికార్యమైనదా**
**జక్కనొనర్ప గౌరవులసంఖ్యులు పట్టినధేనుకోటులన్**
**జిక్కగనీక త్రస్పబలసేన ననేక శిలీముఖంబులన్**
**మొక్కవడంగ జేసి తుదముట్టడె యొక్క కిరీటి భాస్కరా**

ఈ నాలుగు పాదాలపద్యంలో విరాటపర్వమునందలి ఉత్తర గోగ్రహణ ఘట్టాన్ని చక్కగా కన్నులకు కట్టినట్లుగా వర్ణించాడు అంతేకాక మానవులలో ఆత్మవిశ్వాసాన్ని నింపేప్రయత్నం చేశాడు.

### భర్తృహరి సుభాషితాల :

ఏనుగు లక్ష్మణకవి తన అపూర్వమైన అనువాద శిల్పచాతుర్యంతో భర్తృహరి సుభాషితాలను తెలుగు వారికి అపురూప కానుకగాయిచ్చాడు. వీటిని సంస్కృతం అను వాదాలని తెలుసుకోలేని విధంగా రచించాడు. ఈ సుభా షితాలలో లోకరీతితోపాటుగా చమత్కారము, శౌర్యము, మానవరక్షణ, దేశభక్తి మనకు కన్పిస్తుంటాయి.

**సత్యసూక్తి ఘటించు ధీజడిమమాన్పు**
**గౌరవమొసంగు జనులకుగలుషమడచు**
**గీర్తిప్రకటించు చిత్త విస్ఫూర్తిజేయు**
**సాధుసంగంబు సకలార్థసాధనంబు**

సజ్జన సహవాసం సమస్తప్రయోజనాలను కలుగజేస్తుం దని ఈ పద్యంలో కవి హృద్యంగా వర్ణించాడు.

**మొదలజూచిన గడుగొప్ప పిదపగుఱుచ**
**యాదిగొంచెము తర్వాత నధికమగుచు**
**దనరు, దినపూర్వపరభాగ జనితమైన**
**ఛాయపోలిక గుజన సజ్జనులమైత్రి**

చెడ్డవానిస్నేహం ఉదయపు నీడవలె ఎక్కువకన్పించి క్రమంగా క్షీణిస్తుంది. సజ్జనులమైత్రి సాయింత్రపు నీడవలె మొదట కొంచెమున్ననూ క్రమంగా వృద్ధిచెందుతుంది. దీనిలో ఏది యుక్తమో విజ్ఞతతో ఆలోచించమని చెప్పాడు.

**ఆపదలందు ధైర్యగుణ మంచితసంపదలందు దాల్మి యున్**
**భూపసభాంతరాళమున బుష్కలవాక్చతురత్వ, మాజిబా హాపటుశక్తి యున్ యశము నందనురక్తియు విద్యయందునాం**
**భావరివృద్ధియున్, బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.**

ఈ పద్యంలో సజ్జనునియొక్క లక్షణాలను చక్కగా విశదీకరించి ఎక్కడ ఎలామసలుకోవాలో వివరించాడు.

విద్యయొక్కగొప్ప తనాన్ని గూర్చియిలా.

**" హర్తకు గాదుగోచరమహిర్నశమున్ సుఖపుష్టిసేయుస**
**త్కీర్తి ఘటించు విద్యయను దివ్యధనంబఖిలార్థికోటికిం**
**బూర్తిగ నిచ్చినన్ బెరుగు బోదు యుగాంతపు వేళనైన భూ**
**భర్తలు తద్ధనాధికుల పట్టున గర్వము మానుటొప్పగున్**

విద్యను దొంగలు దోచుకోలేరు ఎంతయిచ్చినా తరిగి పోదు సరికదా వృద్ధిచెందుతుంది. ప్రళయకాలంలోకూడా నశించదు. కనుక ఈ విద్యాధనవంతుల యెడల రాజులు తమగర్వాన్ని ప్రదర్శించకూడదు. అని ఇటువంటి లోక సహజ విషయాలను ఎంతో చమత్కారంగా మనసుకు హత్తుకునే విధంగా సుభాషితాలలో చెప్పడం జరిగింది.

ఈ శతకములు మైత్రీ భావంతో ప్రజలకు మంచి, చెడులను పాపపుణ్యములను సుజన, దుర్జనులను పండిత పామరుల ప్రాముఖ్యమును చక్కగా తెలియ జేయడం వలన ఇవి సమాజానికి ఎంతో మేలు చేస్తున్నాయి కనుక ఇవి సమాజ హితములుగా మనము చెప్పుకొనవచ్చును.

★★★

# సాహిత్యం - స్త్రీ ప్రాముఖ్యత

– డా॥. వి. విజయ్ కుమార్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఎ.పి.యం.యస్. తిమ్మాపురం.

## సాహిత్యం - పరిచయం :

సాహిత్యం, సారస్వతం, వాఙ్మయం అనే పదాలను సామాన్యంగా ఒకే అర్థంలో ఉపయోగిస్తుంటారు. భారతీయ అలంకారిక సాంప్రదాయంలో వీటికి అర్థవిస్తృతి కన్పిస్తుంది. సాహిత్యం అనే పదానికి సహిత్యస్య భావ సాహిత్యం'' హితేన సహితం సాహిత్యమ్'' అనే నిర్వచ నాలున్నాయి. హితంతో కూడినది హితాన్ని చేకూర్చేది అని అర్థం. సకల శాస్త్ర విషయంతో కూడుకొన్నది సాహిత్యం.

సమాజానికి మేలుచేకూర్చేది సాహిత్యం అవుతుంది. సాహిత్యానికి సమాజానికి అవినాభావ సంబంధం వుంది. సమాజంలోంచి సాహిత్యం పుడుతుంది. సాహిత్య సృష్టి చేసేవాడు కూడా సమాజంలోని వ్యక్తి కాబట్టి సాహిత్యం మనుగడ సమాజంపై ఆధారపడి వుంటుంది. అందువలన సాహిత్యం సమాజం కోసమే అని అంటారు.

## స్త్రీవాద సాహిత్యం - పరిచయం :

ఇంగ్లీషులో ''Feminism'' అనే మాటను తెలుగులో స్త్రీవాదం అంటున్నాం. ఈ దృక్పథంతో ఆలోచించేవారిని స్త్రీవాదులని, వారి రచనలని స్త్రీవాద సాహిత్యం అని వ్యవహరిస్తున్నాం.

ఇప్పటివరకు పురుషుడు దృష్ట్యా ఉన్న మానవ ప్రపంచాన్ని స్త్రీలు తమ దృష్ట్యా చూడటం, మాట్లాడటం, రాయడం అంతిమంగా మార్చటం స్త్రీ వాదం. పురుష సాహిత్యవేత్తలు కూడా స్త్రీల పట్ల సమాజపు వివక్షను గమనించారు. ''మానసమాజంలో కొందరు తక్కువ కులల్లో పెడతారు. అనేక మంది మీదల కడుపున పుడతారు. మరికొందరు ఆడవాళ్ళుగా పుడతారు - అని కొడవటి కుటుంబరావు తన ''ఆడజన్మ'' నవలలో వివరించారు. స్త్రీల పట్ల ఇలాంటి పక్షపాత ధోరణీ స్త్రీవాదుల ఉద్దేశ్యానికి కారణం అని చెప్పుకోవచ్చు.

## స్త్రీ ప్రాధాన్యం - పరిచయం :

ప్రాచీన కావ్యాల్లో స్త్రీ పతివ్రతాశిరోమణిగా, కడుపూజ్య రాలిగా కన్పిస్తుంది. మరొకదశలో స్త్రీని భోగవస్తువుగా అంగాంగ వర్ణనలలో వర్ణించినప్పటికి ప్రాచీన సాహిత్యం లోనే స్త్రీవాదానికి భీజములు కనపడుతాయి.

''మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిధి దేవోభవ అని చెప్పే సందర్భంలో ముందుగా తల్లినే దైవంగా భావించమని వేదాలు చేప్తాయి. పురాణాలలో కూడ ''కార్యేషు దాసీ. కరణీషు మంత్రి రూపేచాలక్ష్మీ క్షమయాధరిత్రీ భోజ్యేషుమాతా శయనేషురంభా'' షట్కర్మయుక్తాకుల ధర్మపత్నీ అని స్త్రీ యొక్క గొప్పధనాన్ని తెలియజేస్తాయి. ఇక ఇతిహాసాలలో ఆదికావ్యం రామా యణంలో సీతాదేవి, పంచమవేదంగా ప్రసిద్ధిపొందిన మహాభారతంలో ద్రౌపది మహాపవిత్రులుగా కీర్తించ బడ్డారు. ఈ విధంగా మన భారతీయ సారస్వతంలో స్త్రీని ఎంతోగొప్ప శక్తిస్వరూపిణ్ణిగా వర్ణించారు మన కవులు. స్త్రీని శక్తి స్వరూపిణిగా భావించారు. కనుకనే పరమేశ్వరుడు అర్థనారీశ్వరుడుగా, మహావిష్ణువు తన హృదయంలో శాశ్వతంగా కొలువుంచుకున్నారు. అసలు స్త్రీ అన్న అక్షరాన్ని చూస్తే పద్మంలో కూర్చున్న సరస్వతిలా అనిపిస్తుంది. మన భాషలో ఏకాక్షర పదంలో పిలువబడేది స్త్రీ ఒక్కటే.

నాటి ప్రాచీన సాహిత్యం నుండి నేటి ఆధునికోత్తర సాహిత్యం వరకు ఒకసారి పరికించి చూసినట్లయితే ఎందరో కవులు, పండితులు, రచయితలు, స్త్రీ ఔన్నత్యాన్ని తమతమ కావ్యాల్లో, నాటకల్లో కథల్లో, కవితల్లో, నవలల్లో, వివిధ ప్రక్రియల్లో చూపించినట్లుగా తేటతెల్లమౌతుంది.

## గురజాడ రచనల్లో స్త్రీ ప్రాధాన్యం :

గురజాడ వారు స్త్రీలు సమాజంలో ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను తన రచనల ద్వారా ఎలుగెత్తిచాటారు.

ఆనాటి కాలంలో సమాజంలో వున్న బాల్యవివాహాలు, సతీసహగమనం, కన్యాశుల్కం వంటి ఎన్నో దూరాచారాలకు వ్యతిరేకంగా తన రచనలో వెలయించి సమాజంలోని ప్రజానికాన్నీ, మేధావులను ఆలోచింపజేశారు.

## పూర్ణమ్మ :

ముక్కుపచ్చలారని అతిపిన్నవయస్సులో పండు ముసలి మొగవాళ్ళకు భార్యలై కుమిలిపోయేవారు. ఇలాంటి పరిస్థితిని పూర్ణమ్మ కవితా ఖండికల్లో ద్యోతకమౌతుంది.

**మేలిమి బంగారు మెలతల్లారా !**
**కలువల కన్నుల కన్నెల్లారా**
**తల్లుల గన్న పిల్లల్లారా**

విన్నారమ్మ యీ కథను - అంటూ ముత్యాలసరాల మాత్రా ఛందస్సులో సాగిన గేయకవిత.

**కాసుకులోనై తల్లిదండ్రీ, నెనరు న్యాయం విడదాడి**

పుత్తడి బొమ్మ పూర్ణమ్మను వొక ముసలి మొగుడుకు ముడివేసిరి - తమ బిడ్డలకీ కాదు, పరుల ఆడపిల్లలకు కూడా యింత కష్టం రాకూడదని బాధపడేవారు.

“కన్నుల కాంతులు కలువలజేరెను, మేలిమిజేరెను మేనిపసల్! హంసలజేరెను నడకల బెడుగులు, దుర్గను జేరెను పూర్ణమ్మ” సమాజంలో పూర్ణమ్మలాంటి అభాగ్యులనులు అర్థాంతరంగా తనువుచాలించారు.

## కన్యక :

పట్టణమేలే రాజు కండకావరానికి బలెపోయిన పరిస్థితిని ఈ ఖండిక తెలియజేస్తుంది. కన్యక బాగా అలంకరించుకొని చెలికత్తెలలో కలసి గుడికి బయలు దేరుతుంది. వీధిలో పట్టణమేలే రాజుచూసి ఆమె అందానికి మోహితుడౌతాడు. దానితో బలవంతంగా ఆమెను పట్టుకొడానికి ప్రయత్నిస్తాడు.

**“పట్టపగలె, నట్టవీధిని**
**పట్టబోరే జారబోరులు**
**పట్టదలచితి వంకనీవొక**
**పట్టమేలే రాజువట!**

- అని కన్యక అతనిని తిరస్కరించింది.

**పట్టమేలే రాజువైతే**
**పట్టునన్నిపుడనుచు కన్యక**
**చుట్టు ముట్టిన మంటలోనికి**
**మట్టితాజనీయే ”**

- అగ్ని గుండంలోకి ప్రవేశించింది. అంతటితో రాజు గర్వం వట్టి గతిసె కొటపేటలు కూలి నక్కలకు నివాసస్థానమైంది.

## కన్యాశుల్కం :

తెలుగు సమాజం మీద కన్యాశుల్కం నాటకం ఎంతో ప్రభావాన్ని చూపింది. బాల్యవివాహాల మీద, వితంతు పుణర్వివాహ సంస్కరణ మీద గురజాడ సంబంధించిన బాణం కన్యాశుల్కం. ఇందులో గిరిశం, మధురవాణి లుబ్దావధాన్లు, రామప్పపంతులు పాత్రలు సర్వకాలీనమైనవి. ఈ నాటి స్త్రీవాద సాహిత్యానికి కూడా గురజాడ రచనలే స్ఫూర్తినిచ్చేవి.

## గుడిపాటి వెంకటాచలం :

స్త్రీని మనిషిగా పురుషునితో సమానంగా గుర్తించాలని తపన చెంది రచనావ్యాసాంగాన్ని కొనసాగించినవారు చలం. స్త్రీకి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అవసరమని, ఆమెకు మనస్సు ఉంటుందని దానికి ప్రాముఖ్యత ఇవ్వాలని మొదట చెప్పినవాడు చలం. చలం నవలల్లో ముఖ్యమైన అంశం స్త్రీ, పురుషుల సంబంధాల చిత్రణ ముఖ్యంగా స్త్రీల సమస్యలని దృష్టిలో పెట్టుకొని రాసినవి.

ఇంకా త్రిపురనేని గోపిచంద్, బుచ్చిబాబు, కొడవటిగంటి కుటుంబరావు మొదలగువారు తమ నలలో స్త్రీల సమస్యల గురించి చిత్రించిన పురుష పుంగవులు.

## స్త్రీవాదం కోసం స్త్రీలు చేసిన కృషి :

స్త్రీవాద సాహిత్యం కోసం కృషిచేసిన స్త్రీ వాదులు ఓల్గా, జయప్రభ, కొండెపూడి నిర్మల, పాటిబండ్ల రజని,

ఘంటసాలనిర్మల, చర్లపల్లి స్వరూపారాణి, కాత్యాయని విద్మహె, విమల, కె.గీత, ముప్పాల రంగనాయకమ్మ, సావిత్రి, ఇల్లిందల సరస్వతీదేవి, వాసిరెడ్డి సీతాదేవి, పి. సత్యవతి, కుప్పిలి పద్మ, సి. మృణాళిని, ఆచార్య శరతో జ్యోత్స్నరాణి, ఆచార్య విజయలక్ష్మి, డా॥ ఇరపని మాధవి గారు ప్రధానంగా కన్పిస్తారు.

పురషాధిక్య ప్రపంచాన్ని కూకటి వేళ్ళతో పెకిలించ డానికి ప్రయత్నిస్తున్న స్త్రీవాదులు సాహిత్యంలోని ఒకే ప్రక్రియకు పరిమితం కాకుండా కవిత, కథ, నవల, వ్యాసం, అన్ని ప్రక్రియల్లో రచనలు చేస్తున్నారు. స్త్రీలు రాసినటువంటి కవితలను 1993లో 'అస్మిత' సంస్థవారు నీలిమేఘులు' కవితా సంకలనంగా తీసుకొచ్చారు.

ప్రతి స్త్రీ ఒక నిర్మల కావాలి అని ఓల్గారాసిన కవిత (1972) మొట్టమొదటి కవితగా చెప్పవచ్చు. పాంచాది నిర్మల పురుష అహంకారానికి గురికావడాన్ని తీవ్రంగా నిరశిస్తూ -

**"నేను పతివ్రతామ తల్లినికాను**
**ప్రబంధ కన్యను గాను**
**పంచాదార చిలుకను గాను**
**ప్యాషన్ పేరేడ్ బొమ్మను కాను**

............................

**పాంచాది నిర్మల వారసురాలని**

- అంటూ స్త్రీజాతిలో భావవిప్లవం తీసుకరావడానికి ప్రయత్నించింది.

## సావిత్రి – బందిపోట్లు :

సావిత్రి బందిపోట్లు కవిత సమాజంలో గొప్ప సంచ లనం ఆడువారిలో ఈ కవిత పెనుమార్పులు తీసు కొచ్చింది. ఈ కవితలో పెళ్ళిని, పురుషాదిక్యతను నిరసించిన తీరు ఆమోఘం.

**"పాఠం ఒప్పచెప్పకపోతే పెళ్ళిచేస్తానని**
**పంతులుగారనప్పుడే భయంవేసింది.**
**ఆఫీసులో నామొగుడున్నాడు**
**అవసరమొచ్చిన సెలవివ్వడని**
**అన్నయ్య అన్నప్పుడే అనుమానం వేసింది.**

...........................................

**పెళ్ళంటే పెద్దశిక్షని**
**మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడని**

మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే మమ్మల్ని విభజించి పాలిస్తోందని - వాపోయింది.

## జయప్రభ – పైటను తగలెయ్యాలి :

పితృస్వామిక వ్యవస్థను మతృతరహాలో నివసించిన కవిత పైటను తగలెయ్యాలి

**పైటకొంగును చూస్తే**
**నాకెందుకో**
**పాతివ్రత్యం గుర్తుకొస్తుంది.**
**భుజాలనుండి వేలాడే**
**గుదిబండలా అదెప్పుడు**
**నన్ను లొంగదీయాలని చూస్తుంది.**

....................................

**నేను నడిచే శవాన్ని కాకుండా ఉండాలంటే**
**ముందుగా ఈ పైటను తగరెయ్యాలి.**

## సుమతి – మిత్రవైరుధ్యమా ?

వర్గ శత్రువు కంటే లింగశత్రువే ప్రమాదకరమని సుమతి పేర్కొన్నారు.

**"వర్గశత్రువు నాశ్రమనీ దోచుకుంటాడు**
**ఈ దుష్ట శత్రువు నా బ్రతుకే దోచుకుంటాడు**
**పెళ్ళినాడు పురోహితుడి చూపే**
**అరుంధతి నక్షత్రంలా**
**ఆకాశంలో సగాన్ని చూపి**
**మోసం చేస్తున్నాడు వాడు"**

- అని జండర్ వివక్ష అన్ని వివక్షల కన్నా, దోపిడీల కన్నా ప్రమాదమైందని పేర్కొన్నారు.

## విమల – వంటిల్లు :

రకరకాలశవాలు నిండినశ్మశానంలా వంటిల్లు

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

**భయంభయంగా నిశబ్ధంగా, నిరాశగా**
**మా అమ్మొకు ప్రేతంలా తేలుతూ వుంటుందక్కడ**
**..........................................**
**ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మేరాణి**
**అయినా చివరకు వంటింటి గిన్నెలన్నిటిపైనా**
**మానన్నపేరే**
**"గరిట తిప్పటంగా చేసిన ఈ వంటిళ్ళను ద్వంసం**
**చేద్దాంరండి !!**

## ముగింపు :

ప్రాచీన కాలంనుండి ఆధునిక కాలంవరకు సాహిత్యంలో, సమాజంలో స్త్రీ ఎంతో గుర్తింపును పొంది నప్పటికి స్త్రీలకు తగిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కల్పించ లేదన్నది అక్షరసత్యం. ఇప్పటికి కవులు తమకావ్యాల్లో స్త్రీ పాత్రలను పౌడర్ అద్దినట్లుగా అద్దడం పరిపాటి అయ్యింది. షావుకారి జానకి గారు అన్నట్లు సినిమా చివర్లో సెల్యూట్లన్ని హీరోలకీ హీరోయిన్లకు ఏమిలేదు అని చెప్పడం వెనకున్న ఆంతర్యం ఇదే.

సమత, మమత, సహనం మూడింటి కలయికే స్త్రీ మూర్తి అమ్మ ప్రేమలో అమృతంవుంది. భరతమాత బిడ్డలంటే జాతి పులకరిస్తుంది. ఢిల్లీకి రాజైన తల్లికి బిడ్డ, గృహసీమకు ఆమె కర్పూర కళిక, ఇల్లాలే జగలీక వెలుగు - ఈ విషయాలన్నింటిని గుర్తించి "ఆకాశంలో సగం" అయిన స్త్రీలపట్ల మర్యాదగా, నడుచుకోవాలి, వారికి తగిన గౌరవం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఇవ్వాలి - ఈ విధంగా కవులు, రచయితలు తమ సాహిత్యంలో స్త్రీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను.

★★★

# సాహిత్యం - సమ సమాజం - కాళోజి కవిత్వం

– డా॥. యమ్. విజయశ్రీ, సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, జె. కె. సి. కళాశాల, గుంటూరు.

సమాజానికి మేలు చేకూర్చేది సాహిత్యం. మాన వతకు పట్టం కట్టేది. సమభావనను కలుగచేసేది సాహిత్యం. సాహిత్యానికి సమాజానికి అవినాభావ సంబంధం ఉంది. సమాజంలోంచి సాహిత్యం పుడు తుంది. సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. మానసిక పరివర్తనకు దారి చూపేది సాహిత్యం. శ్రీ శ్రీ రచనల వల్ల చాలామంది అభ్యుదయం వైపు మళ్ళారు. నేటి స్త్రీ వాద, దళిత వాద సాహిత్యం ఎప్పుడూ అవసరమే. మంచి సాహిత్యం కోసం సమాజం మంచి సమాజం కోసం సాహిత్యం అనటం సమంజసం.

## కవి పరిచయం :

కాళోజి నారాయణరావు గారు 9 సెప్టెంబరు 1914లో వరంగల్‌లో జన్మించారు. ప్రజాకవి, కాళన్న, ప్రజాకవి అనే పేర్లు కూడా కలవు. తెలంగాణా ప్రభుత్వం వారు కాళోజీ జన్మదినాన్ని తెలంగాణా బాషా దినోత్సవంగా ప్రకటిం చారంటే వారి గొప్పతనం తెలుస్తుంది.

కులతత్వం, మతతత్త్వం, ప్రాంతీయ వాదం లేనిది సాహిత్యం. అందుకే సాహిత్యం దృష్టిలో అందరూ సమానులే. సాహిత్యం పంచిన పరిమళం అన్ని వైపులా చేరుతుంది. సమ సమాజ నిర్మాణానికి సాహిత్యం నిరంతర వాహినిలా ప్రవహిస్తూనే ఉంది.

**అన్నపురాసులు ఒక చోట, ఆకలిమంటలు ఒకచోట,**
**వాంసతూలికలొకచోట. అలసిన దేహాలొకచోట**
**సంపదలన్ని యొక చోట, గంపెడు బలగంబొకచోట**

అని నిర్భయంగా చెప్పగల కవి కాళోజి నారాయణరావు గారు.

కాళోజి యెక్కడ ఉన్నా యేవి చేసినా ఆయన ప్రజల మనిషి - ప్రజల గొడవే కాళోజి గొడవ. ప్రజల సమస్యలే ఆయనను కవిగా పలికించినవి. ప్రజల భాషలో ప్రజల హృదయాలను ప్రదర్శించిన నేటి మేటి తెలుగు కవి కాళోజి అని దేవులపల్లి రామానుజరావుగారన్నారు.

కాళోజి నారాయణరావు గారు ఎవరంటే వారి మాటల్లోనే సమాధానం ఈ క్రింది విధంగా.

నేను ప్రస్తుతాన్ని - గతానికి శిఖరాన్ని
వర్తమానాన్ని - భావికి ఆధారాన్ని
నేను కవనాన్ని - నేను ప్రస్తుతాన్ని
నేను అక్షరాన్ని - నేను సాగేదాన్ని ఇచ్చారు.

కాళోజి నారాయణరావు గారు తన కవితాల్ని ''నా గొడవ'' పేరుతో ఏడు సంపుటాలుగా ప్రచురించారు. ఖలీల్ జిబ్రాన్ భావాలను తొలిసారి కాళోజి ''జీవనగీత''గా తెలుగు వారికి అందించారు. తన అనుభూతులకు మాటలు తొడిగి సరికొత్త రూపకల్పన చేసి నిర్మొహ మాటంగా పఠితల గుండెల్లోకి సూటిగా దూసుకుపోయే విధంగా కాళోజి కవితా రచన చేశాడు.

**"ప్రతి చాదస్తం ఒక దేవుడే**
**ఏదో ఒక రూపంలో గోకుడే**
**పుట్టుకలోనే పుట్టు పుండు**
**అగపడక అంతరంగాననుండు"**

అని విగ్రహారాధనని, మూఢభక్తిని, మతల మందునీ నిరసిస్తారు. మనవ్యవస్థ ఎంత' అధ్వాన్నంగా ఉందో ''పోటీ పడి కాటులాడ'' అనే ఖండికలో చూపిస్తారు.

చాపచింపు, సామ్రాజ్యం - కోడిగుడ్డు, కోహినూరు పాటిమన్ను, ప్లాటినం - బస్సుసీటు బ్రహ్మరధం ఏదైతేం? ఏదైతేం.......అని సాగుతుంది ఈ గీతం.

విపణి నీది - తపోవనం

| | |
|---|---|
| చాకిరేవు | - శాసనసభ |
| సానికొంప | - సాధుమఠం |
| మూత్రశాల | - యాత్రస్థలి |
| ఎచటైతేం | - ఎచటైతేం |

పోటీపడి కాటులాడ ఎచటైతేం? అని ముగుస్తుంది....... ఇందులో సమాజంలోని అన్ని కోణాలను చూపించారు.

**అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు**
**సకిలించు ఆంధ్రుడా! చావవెందుకురా ?**
**ఏ భాషరా నీది యేమి వేషమురా ?**
**ఏ భాష ఈ వేషమెవరి కోసమురా**

అని తెలుగురాదు అనిన తెలుగువాడిని ఎండగట్టారు.

**ఉదయం కానేకాదనుకోవడం నిరాశ.**

ఉదయించి అట్లానే ఉండాలనుకోవడం దురాశ అన్న సందేశాన్ని ఇచ్చిన కాళోజి అచ్చమైన ప్రజాకవి అభ్యుదయ భావాలు లేని కవిత కాళోజి రాయలేదు.

**ముగింపు :**

అభ్యుదయ భావాలలో చేసిన రచనలు ప్రజలను చైతన్యవంతులను చేస్తాయి. చదివిన పాఠకులకు ఆలోచనా పరిధి పెరుగుతుంది. సమసమాజంలో తోడ్పాటుకు సహకరిస్తారు. సమాజ శ్రేయస్సును కాంక్షిస్తారు. అందుకే ఆరోగ్యకరమైన సాహిత్యం సమసమాజ స్థాపనకు కారణమవుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రజలను చైతన్య పరచే కాళోజి నారాయణ రావు గారు "పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది" అన్నారు. 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందారు. నవంబరు 3, 2002లో మరణించారు. కాని కాళోజి సాహిత్య సృష్టి ద్వారా జీవించే ఉన్నారు. సాహిత్యం ఉన్నన్ని రోజులు కాళోజి ఉంటారు.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# "మళ్ళీ మూలాల్లోకి..." లాక్కెళ్లిన జిగీషా కవిత్వం....

- రామారావు గంజికుంట్ల, పరిశోధక విద్యార్థి, కాకతీయ యూనివర్సిటీ, వరంగల్, తెలంగాణ.

సులానగరానికి చెందిన జిగీష ప్రముఖ రచయిత జూపూడి దేవప్రియుడి కుమార్తె. తండ్రి నుండి సంపాదించుకున్న గాత్రాన్ని సాహిత్యంలో "కలిపి రాణిస్తున్నారు "కృపానిధి" 2012లో వెలువరించారు 2019లో "మళ్ళీ మూలాల్లోకి" అనే ద్విభాషా, కవితా సంపుటిని వెలువరించారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన మొట్టమొదటి ద్విభాషా దళిత కవితా సంపుటి జిగీష "మళ్ళీమూలల్లోకి" కావడం విశేషం. ఆమె ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా ఉంటూ, తెలుగు సాహిత్యంలో రాణించడం అభినందించదగ్గ విషయం.

"మళ్ళీ మూలాల్లోకి" (2019) ద్విభాషా కవితా సంపుటి. జూపూడి జిగీష తన రెండవ సంపుటిగా దీన్ని వెలువరించారు. ఈ ద్విభాషా కవితా సంపుటిలో మొత్తం 22 కవితలు ఉన్నాయి.

"మళ్ళీ మూలాల్లోకి" కవితా సంపుటిలో స్త్రీవాద కవిత్వము, దళితవాద కవిత్వమూ, ధిక్కార ధోరణి, పోరాటపటిమ ఉన్నాయి. ప్రతి కవితను తానే స్వయంగా ఆంగ్లానువాదం చేసిన తీరు అభినందనీయం. రచయిత్రి జూపూడి జిగీష ఆంగ్ల ఉపాధ్యాయురాలు అయివుండి, తెలుగు సాహిత్యంలో దూసుకువెళుతోంది. యెదలో కదిలే భావాలను అక్షర రూపంగా మారిస్తే కవిత్వం అవుతుంది. వచనమైనా, పద్యమైనా, సాహితీప్రక్రియ ఏదైనా నిబద్ధతలో రాసినప్పుడు అందులో సజీవ దృశ్యాలు, ఆధిపత్య ధోరణులు, అణచివేయబడిన నిమ్నవర్గాల ఆవేదన, భావోద్వేగాలు అన్నీ కలగూర గంపలా ఉంటాయి. జిగీష ప్రముఖ రచయిత దేవప్రియుడి కుమార్తె. వీరు 1975లోనే "వెలిగేమిన్నులు", 2001లో అరణ్యంలో కోలాహలం" అనే కవితా సంపుటాలను వెలువరించారు.

జూపూడి దేవప్రియుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పేరెన్నికగన్న కవి. ప్రత్యూష కలం పేరుతో సాహితీ వ్యవసాయము చేసిన రచయిత డా॥ దిలావర్, రామడుగు నరసింహాచార్యులు, హీరాలాల్ మోరియా కవి రాజమూర్తి, కొలిపాక మధుసూదన రావు, రావెళ్ళ వెంకటరామారావు తరానికి చెందిన కవి. దేవ ప్రియుడి నలుగురు ఆడపిల్లల్లో రెండవ కుమార్తె జిగీష. తండ్రి నుండి సంక్రమించిన గాత్రం, సాహిత్యం పుణికి పుచ్చుకుంది. ఉద్వేగము, ఉద్రేకమ, ఆవేదనను కలగలపి పాఠకులని "మళ్ళీ మూలాల్లోకి" లాక్కువెళ్ళే కవిత్వము ధారగా జూపూడి జిగీష కలము నుండి జాలువారింది.

"హేమలతలు" అనే కవితలో అమానవీయ మనువాద దాష్టికాన్ని వేల యేండ్లుగా మోసీ, మోసీ నడుములు వొంగి, గూడలు విరిగి శిథిలాలుగా మారిన కోటాను కోట్ల ఆక్రందనలు. పురాణాల శిథిలాల కింద సమాధి అయిన వేళ ఏళ్ళ మౌన చరిత్రకు దళిత కవిత్వం అక్షర రూపాన్ని ఇచ్చింది. జిగీష లాంటి కవులు, రచయితలు దళిత కవిత్వానికి విస్తృత దృష్టిని ఇస్తున్నారు. కవిభావజాల స్పృహ సామాజిక చైతన్యం కవి ఎవరి పక్షం వహించారో, ఎలాంటి సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఏ మార్పుని ఆకాంక్షిస్తున్నారో చెబుతుంది.

**"జనారణ్య మార్కెట్లో**
**పోగులయిన కులాలు**
**వేళ్ళాడే గబ్బిలాలు**
**వేళ్ళూనుకున్న అంటరాని తనం**
**మధోన్మాద మారణకాండ**
**యథేచ్ఛలలోనీచ కీచకపర్వాలు**
**అకృత్యము, ఆగడాలకు, పలకాలి పరిసమాప్తి"**

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

మారణకాండను నిలదీసే గొంతులు కావాలి ఇవాళ అనడంలో జిగీష అస్తిత్వ వేదన ఉంది. ఈమె వర్ణించిన జీవన సంఘర్షణలు ఈ నాటివి కావు. సమాజంలో జరిగే అసమానతలపై తీవ్రంగా స్పందించి ఈ అరాచకాలకు, ఆకృత్యాలకు స్వస్తి పలకాలని తీవ్రమైన స్వరంతో తూటాల్లాంటి సమాధానం, తూటాలే జవాబులిస్తయి అంటుంది.

జిగీష గొంతులో ఆగ్రహం, ఆర్ద్రం రెండూ వున్నాయి. ప్రకృతి గురించో, కాలం గురించో మాట్లాడినప్పుడు జిగీష గొంతు ఎంత సావధానంగా ఉంటుందో కులవివక్ష గురించో, స్త్రీల గురించో మాట్లాడాల్సి వచ్చినప్పుడు అంత కరుకుదనం, ఆవేశం ప్రతి వాక్యంలో దట్టించిన భాస్వరంలా కణకణలాడుతుంది. అమ్మాయిలు బొమ్మలు కాదు. అంగడి సరుకూ కాదు. మానవ మృగాల కోసం మాంసం ముద్దలు కాదు, తరతరాలు నిలబెట్టే తరం గిఙులు. కణకణ మండే నిప్పురవ్వలు అంటుంది. జూపూడి జిగీష కవిత్వం అనవసరపు ఆర్భాటాలు, హంగులు లేకుండా స్వచ్ఛంగా ఉంది.

ఈ కవితా సంపుటిలో ఎక్కువగా స్త్రీల సమస్యల పైన, హక్కుల పైన రచయిత్రి స్పందించింది. ఆడ పిల్లలను ఆశగా చూసే వారికి తూటాలతోనే సమాధానం ఇస్తామంటుంది. కట్నం కోసం పెళ్ళిళ్ళు చేసుకునే అత్త మామలు భర్తలకు హెచ్చరికలు జారీ చేసింది. స్త్రీలంతా వెర్రి మొర్రి ఆహార్యాలకు, ఆచారాలకు స్వస్తిపలికి చదువలమ్మ వారసులుగా తయారు కమ్మని ఉద్బోధ చేస్తుంది. నింగి, నేలలో సగమైన మనం కోడలిలో కూతుర్ని చూసి, మహిళకు మహిళ శత్రువు కాదనే నానుడిని తిరగరాద్దాం అంటుంది జగీష.

''అబలలు - సబలలు'' అనే కవితలో వరకట్న దురాచారం ఇంటిపేరు నిలపాలనే మగ సంతానేచ్ఛ, మారిన తల్లిదండ్రుల దుర్మార్గమైన ఆలోచనా విధానమూ వెరసి ఆడపిల్లల పాలిట శాపంగా పరిణమించింది. కడుపులో కడతేర్చడం, అంగడి సరుకులా అమ్మేయడం అత్యంత హేయంగా కొనసాగుతుంది అందుకే సహనంలో భూదేవితో పోల్చబడిన మాతృమూర్తికి కూడా తన బిడ్డ మోయలేని బరువై పోతున్నది. ఎక్కడైతే స్త్రీ చైతన్య మూర్తిలా భాస్వరమై మండుతుందో అక్కడ పురుషాధిక్యత మాడిమసైపోతుంది అంటుంది రచయిత్రి.

**"మాంత్రికుని బలికోసం**
**పుట్టకముందే స్కానింగ్**
**అంజనంలో**
**నెత్తురోడుతున్న పసిగుడ్లు**
**సంతలో అమ్ముడు పోతున్న**
**తీగకు భారమైన కాయలు**
**...............**
**నువ్వు తొడిమనుండి రాలిపోకూడదు**
**మగ తుఫానుల తాకిడికి తట్టుకొని**
**రెక్కలు మొలిచిన చైతన్యానివై**
**బతుకు కొమ్మవై ధైర్యంగా నిలవాలి"** అంటుంది.

రచయిత్రి బాల్యమంతా బొగ్గుట్ట సమీపంలోని టేకుల పల్లి మండలం సులానగర్‌లో సాగింది. ఆ ప్రాంతమంతా అడవులు అందాలు, ప్రకృతి సోయగాలు ఎంతో మనోహరంగా ఉండేవి. జిగీష ఖమ్మంలో స్థిరపడినా మూలాలు మర్చిపోకూడదు అంటూ ''తంగేడుపువ్వు'' అనే కవితలో తండాల అందాలు, పూల కాంతులు, ఆహారపు అలవాట్లు వివరించింది రచయిత్రి.

**"నా తండాల తంగేడు**
**పూల కాంతులు రెక్కలు ముక్కలు**
**నాడు సంబరాలు, కొండెక్కి**
**సరిగమలు మీటుతుండే**
**గిన్నెల జొన్నగట్కాయి వుడికింది**
**తంగేడు కట్టె**
**ఎక్కువ తక్కువల గ్రేడులు దెలియవు**
**నా తంగేడుకి"**

అంటూ తాను పెరిగిన ప్రాంతాన్ని ఈ కవితలో వివరించింది. ఆ పరిశర ప్రాంతాలలో ఎక్కువ తక్కువలు

అనే తారతమ్యాలు లేనే లేవు. కానీ పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాలల్లో కులాల కుమ్ములాటలతో, వర్గాల పోరులో బడుగుల బతుకులు ఛిద్రమైపోతున్నాయి అంటూ వాపోయింది.

కంచికచర్ల, చుండూరు, కారంచేడు, ప్రాంతాలల్లో మాల, మాదిగలపై అఘాయిత్యాలు, దాడులు జరిగినప్పుడు అంతా ఏకమై ఒకరికొకరు అండగా నిలబడ్డారు. ఎప్పుడైతే ఎం.ఆర్.పి.యస్. మాలమహానాడు వేరు వేరు కుంపట్లు ఏర్పడ్డాయే, అప్పటి నుండి మళ్ళీ పాతరోజులు పునరావృతం అయ్యాయి. ఎవరిదారి వారిది అయ్యింది. తన్నుకునే వంతు మాల మాదిగలది, తంతు చూసే వంతు దాడులు చేసే వారిది అయ్యింది. ఇక దళిత సమస్యలు అన్నీ అటకలెక్కాయి. అందుకే రచయిత్రి ఐక్యత మన బలం అంటుంది.

''ధ్యేయం ఐక్యం'' అనే కవితలో

**"చుండూరు చరితలు**
**కారంచేడు కొట్లాటలు**
**ఎన్నో ఎన్నెన్నో సజీవ సాక్ష్యాలు**
**ఆధునిక అంటరాని తనం**
**మార్పు చెందని మనిషి తనం**
**మాల మాదిగల అగ్ని పోరుగు**
**ఆజ్యం పోసి చోద్యం జూసే**
**కూలిపోవాల్సిన అంటుగోడలు**
**తిరిగి నిర్మించుకుంటున్నాయి**
**పిల్లర్లతో, కొత్త మనువులు**
**క్రొంగొత్త పోకడలు**
**............**
**చర్విత చరణాల చరిత్ర మాకొద్దు**
**ఉన్న శాతాన్ని పెంచుకుందాం**
**రిజర్వేషన్ల పోరు**
**మారాణ హోమాలనాపుదాం**
**కలవాలి, కలుద్దాం ! ఏకమువుదాం**
**మన ఏకైక ధ్యేయం ఐక్యపోరాటం**

అంటూ వర్గీకరణ కోసం పోరాటం మాని, దళితుల సమస్యలపై పోరాటం చేద్దాం అంటుంది. మనం ఇలా కొట్లాడుకుంటుంటే, జనాభాలో అతి తక్కువగా ఉన్న కులాలు గద్దెనెక్కి మనల్ని పాలిస్తున్నాయి. కులాల మధ్య కుంపట్లు పెట్టి దాదాపు 85% ఉన్న దళిత బహుజనులు ఏకమై రాజ్యాధికారాన్ని, అంబేద్కర్ అందించిన ఫలాలను అందుకోవాలని, అందుకే అంతా ఏకమై మన రిజర్వేషన్ శాతాన్ని, ఐక్యతను సాధించుకోవాలని పాలకుల కుట్రలో, మోసపూరిత ఊబిలో చిక్కుకో వద్దంటుంది జూపూడి జిగీష.

కుల వివక్షత ఎంత భయంకరమైనదో, గ్రామీణ జీవనంలో నేటికి దళితవాడలు, ఊరికి చివరనే ఉంటున్నాయి. పట్టణాల్లో సైతం ఇంటి అద్దెల్లో కులం వెక్కిరింపు. కులానికో స్కూలు, కులానికో హాస్టల్, కులానికో కార్పోరేషన్ ఇలా అధికారులే వేరు చేసుకుంటూ పోతే సమసమాజం, కులాలు లేని సమాజం ఏర్పడేది కలేనా. కులాలు లేని సమాజం అందని ద్రాక్షాగా తయారు చేసింది. ఖచ్చితంగా నేటి నాటి స్వార్థ రాజకీయ నాయకులే అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణం తను ఓ అంబేద్కరిస్టు కావడమే ఆ కుల వివక్ష గ్రామం నుండి, పట్టణం దాటి ఓ చివరకు సెంట్రల్ యూనివర్సిటీని కూడా కబళించింది. కులం ఓ మహమ్మరి చికిత్స లేదు. దాన్ని నామరూపాల్లేకుండా చెయ్యాలి అంటుంది రచయిత.

''జై భీం జైజై భీం'' అనే కవితలో

**"మొక్కలో తుంచబడే జీవితాలు**
**నాకోపంలో శిక్షనాకే**
**నా కోపానికి జైలునాకే**
**హితమతులంతా రోహితులే**
**మట్టి ముద్దల మృదుకరాలెత్తుదాం**
**అందని ఫలాల నందుకుందాం**
**............................**

**ఆశల సౌధపు నిచ్చెనలై**
**చదువు పూల బాటలోకి**
**మట్టిలోంచి పూర్ణమానవులై**
**ముగ్ధ మనోహరాలై అందరూ**
**అంబేద్కరులవ్వాలి**
**జై భీం...జైజై భీం"....** అని నినదిస్తుంది.

మనుషులు మానసికంగా పరివర్తన చెందకుండా, జ్ఞానం లేకుండా, గుడ్డిగా ఏ పోరాటం చేసినా, ఏ వాదము వినిపించినా, అవి నగరంపై కురిసిన వానలా నిష్ప్రయోజనం అవుతుంది. అందుకే ఆస్తిత్వాన్ని నిలుపుకుంటూ, తన జాతి చైతన్యం కోసం స్త్రీ జాతి ఔన్నత్యం కోసం సమసమాజ నిర్మాణానికి పాటుపడుదాం అంటుంది జిగీష. "మళ్ళీ మూలాల్లోకి" మనిషి మనిషిగా మారి తన ఆలోచనా విధానములో మార్పు మూలాల్లోంచే రావాలి అంటుంది రచయిత్రి.

గుర్రం జాషువా, బోయజంగయ్య, కె.జి. సత్యమూర్తి, విజయభారతి, బొజ్జాతారకం, కత్తి పద్మారావు లాంటి అంబేద్కర్ వాదులు దళిత చైతన్యం కోసం తమ జీవితాల్ని ధారపోశారు. కలాన్ని ఖడ్గంలా ఝుళిపించి అణగారిన బడుగుల బతుకుల్లో నూతన జవసత్వాలను నూరిపోశారు. జూపూడి జిగీష కలము గళము రెండూ శక్తివంతాలే. అందుకే ఆ కవుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని తానొక చైతన్య బావుటా అయి కవితా ఆకాశంలో విహరించటానికి అడుగులు వేస్తోంది.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# ఆంధ్ర మహాభారతంలో స్త్రీ పాత్రల వైశిష్ట్యం

– శ్రీవళి కత్తి, పరిశోధక విద్యార్థిని, తెలుగు విభాగం, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, గుంటూరు జిల్లా.

మహాభారతం భారతీయ సంస్కృతికి మూలకందంగా రూపు దిద్దుకొన్నది. వ్యాసకృత మహాభారతాన్ని తెలుగులోకి తీసికొని వచ్చిన కవిత్రయ కవులు నన్నయ, తిక్కన, ఎర్రన తమ కాలాలకు అనుగుణంగా కథను తీర్చిదిద్దినారు. అయితే వీరిది పూర్తిగా స్వతంత్ర రచన కాదు. ముఖ్యంగా పాత్రల విషయంలో వీరు వ్యాసకృత మహాభారతంలో ఉన్నట్లుగానే పోషించారు. అక్కడక్కడ ఆ పాత్రల స్వభావాలను మరికొంచెం స్పష్టంగా బోధపడేటట్లు చేశారే కానీ పూర్తిగా మార్చే ప్రయత్నం చేయలేదు.

మహాభారతాన్ని జాగ్రత్తగా అధ్యయనం చేస్తే నాటి భారతీయ సమాజం స్పష్టంగా కనిపిస్తుంది. మహాభారత కథ ఇప్పుడు మనకు లభిస్తున్న గ్రంథంలో జరిగినట్లుగానే జరిగి ఉంటుందని ఘంటాపథంగా చెప్పలేం కాని అలా జరిగి ఉండడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. అయితే మహాభారతంలో ఉపాఖ్యానాల పాత్ర కూడా చెప్పకోదగ్గదే. అసలు అవి లేకపోతే అది మహాభారతమే కాకుండా పోతుంది. అవి మహాభారతానికి విశిష్టతను సంపాదించి పెట్టాయి. ప్రధాన కథలో కనిపించే పాత్రలు ఒక రకం అయితే ఉపాఖ్యానాలలో కనిపించే పాత్రలు మరొకరకం. ఇవి ధర్మోపదేశాలు చేసే సందర్భంలో చెప్పబడే నీత్యుపదేశ బోధకాలైన చిన్న కథలలో కనిపించే పాత్రలు ఇంకొకరకం. ప్రాధాన్య వివక్షను బట్టి ఆయా పాత్రలు పోషించబడ్డాయి. ఆ దృష్టితోనే ఉపాఖ్యానాలలోని స్త్రీ పాత్రలను మనం విశ్లేషించి చూడవలసి ఉంటుంది.

## ఉపాఖ్యానాలలో కనిపించే స్త్రీ పాత్రలు :

### కద్రువ వినతలు :

కశ్యప ప్రజాపతి భార్యలు. సపత్నీ మాత్సర్యం తీవ్రస్థాయిలో కనిపిస్తుంది. కద్రువ నాగమాత. వినత గరుత్మంతుని తల్లి. తల్లుల మధ్య వైరం పుత్రులకు సంక్రమించింది. కద్రువ మాత్సర్యం మూర్తీభవించిన స్త్రీ వినతను చూచి ఓర్వలేని తనంతో పందెం కడుతోంది. ఉచ్చైశ్రవం ఇంద్రుని గుఱ్ఱం శ్వేతవర్ణం కలిగినది. దానితో కలో నలుపు ఉందని కద్రువ లేదని వినత వాదించుకుంటారు. కద్రువకు తెలుపు, నలుపు లేదని కాని ఎలాగైనా వినతను అతి బలవంతుడైన ఆమె కొడుకు గరుత్మంతుడిని తనకు, తన కుమారులకు లొంగి ఉండేటట్లు చేసుకోవలనే పన్నాగంతో పంతానికి దిగుతుంది. కద్రువ కుమారులైన నాగులు ఒప్పుకోకపోతే జనమేజయుడు చేయబోయే సర్పయాగంలో చనిపోవాలని శపిస్తుంది. అంత తీవ్రమాత్సర్యం ఆ తల్లిది. వినత బానిస అవుతుంది. ఎంతో కాలం గడిచాక గరుత్మంతుడు పెరిగి పెద్దవాడై నాగుల కోరిక ప్రకారం అమృతం తెచ్చి యిచ్చి తమతల్లి దాస్య విమోచనం చేస్తాడు అది ఆమె పాత్రలోని వైశిష్ట్యం. వినతలో కూడ ఒక అసహనం ఉన్నట్లు తెలుస్తుంది.

### శకుంతల :

ఇంక ప్రధానమైన ఉపాఖ్యానాల విషయానికి వస్తే శకుంతల విశిష్ట వ్యక్తిత్వం కలిగిన స్త్రీగా కనిపిస్తుంది. ఆశ్రమంలో కణ్వుడి చేత పెంచబడిన శకుంతల కోమలమైన స్వభావం కలిగినదే కాని దుష్యంతుడిని వివాహమాడినపుడు ఆమెలో స్వతంత్రవర్తనం కనిపిస్తుంది. ప్రేమించినవాడిని పెళ్ళాడడానికి వెనుకాడదు. సత్యం యొక్క గొప్పదనాన్ని భారతదేశంలో చాలాసార్లు చెప్పించినా శకుంతల చెప్పినంత సూటిగ, విస్పష్టంగ మెరెవరూ చెప్పలేరు. అదే సందర్భంలో పుత్రగాత్ర పరిష్వంగ సుఖాన్ని గూర్చి స్త్రీ యొక్క ఔనత్యాన్ని గూర్చి గొప్పగా చెప్పంది. స్త్రీని ఏమాత్రం తక్కువగా చూడరాదని బోధించింది.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

అశరీరవాణి అప్పుడు నిజం చెప్పిందని భారతంలో ఉంది. అశరీరవాణి పలికిందో ఆత్మప్రబోధం పనిచేసిందో కాని దుష్యంతుడు శకుంతలను భార్యగ స్వీకరించి మంచివాడుగ మిగిలిపోయాడు. శకుంతల మాటలలో నిర్భీతి, స్థిరత్వం, స్పష్టత, వాక్పటిమ గోచరిస్తాయి. శకుంతలది ఒక అద్భుత వ్యక్తిత్వం.

**దమయంతి :**

దిక్పాలకులను కూడా కాదని నలుడిని ప్రేమించి వివాహమాడిన అసమాన సౌందర్యవతి దమయంతి. పరిస్థితులు ప్రతికూలంగా మారినపుడు నలునివెంట అరణ్యవాసానికి సిద్ధపుడుతుంది. కాని పుట్టింటికి వెళ్ళదు. అయినా నలుడు ఆమెను నట్టడవిలో ఒంటరిగా విడిచిపెట్టి వెళ్ళాడు. కారడవిలో కిరాతకునిచే బలాత్కరింపబడబోతున్నప్పుడు పాతివ్రత్య శక్తిచే బయటపడి తండ్రి ఇంటికి చేరింది. నలుడిని ఎలాగైనా రప్పించుకో దలచి పునఃస్వయం వరాన్ని చాటింపజేసింది. తండ్రిని ఒప్పించి, అనుకొన్నట్లుగానే నలుడు వచ్చాడు. ఆ కాలంలో పాతివ్రత్య మహిమ, తండ్రి తోడ్పాటు ఉన్న దమయంతి తన భర్తను తాను తిరిగి పొందలగలిగింది. పునఃస్వయం వరం ఆలోచన చేసిన దమయంతి మేథోసంపత్తి ఆమె సౌందర్యాన్ని మించిపోయింది. నలుడు అర్ధాంతరంగ అడవి మధ్యలో నిద్రపోతున్న భార్యను వదలిపోవడమే శోచనీయం స్త్రీ శక్తికి, మేథో సంపత్తికి గొప్ప ప్రతీక దమయంతి.

**సావిత్రి :**

యముడినే మెప్పించి భర్త ప్రాణాలను వెనక్కి తెచ్చుకొన్న పతివ్రతా శిరోమణిగ సావిత్రి సుపరిచితమైన భారతపాత్ర. సత్యవంతుడిని అనుసరించి అడవలకేగింది సావిత్రి. బలహీనమైన మనస్తత్వం ఎంత మాత్రం లేని స్త్రీ సావిత్రి. ఆమె మనోబలం ముందు దైవం కూడా తలవంచింది అనే సారాంశం సావిత్రి కథ ద్వారా మన కందుతుంది భర్త ప్రాణాలు కోల్పోతే జీవితాలను అంతం చేసుకొనే ఆడవాళ్ళే అధికం అయిన భారతదేశంలో ఆ కాలంలో ఆ పాత్ర సృష్టి అపూర్వం. యముని పేరు వెంటేనే వణికిపోయే మనుషులున్న సమాజంలో సావిత్రి ఒక శక్తి స్వరూపిణి అనిపిస్తుంది. యముని వరాలు కోరేటప్పుడు ఆమె తన అత్తమామల కంటి చూపును, తల్లిదండ్రులకు పుత్ర సంతానాన్ని, ప్రసాదించమని ముందుగ అడుగుతుంది. తనవారి పట్ల ఆమెకున్న బాధ్యతాయుతమైన దృష్టికి ఇది తార్కాణం. స్త్రీ మనోబలానికి మేరలేదు. స్త్రీ అబల కానే కాదు సబల అని నిరూపిస్తుంది సావిత్రి. ధైర్యం మూర్తీభవించిన వ్యక్తి సావిత్రి.

**చంద్రమతి :**

సత్యహరిశ్చంద్రుడి కీర్తి సౌదానికి మూలస్తంభం చంద్రమతి. కష్టాలు వచ్చినప్పుడు క్రుంగిపోయి సుఖాలు వచ్చినప్పుడు పొంగిపోయే స్త్రీలు అసంఖ్యాకంగా ఉంటారు. ఏకకాలంలోనైనా, అలాంటి సహనం కొండంత గలిగిన స్త్రీ చంద్రమతి. సంపదపోయినా సహనం చూపిస్తుంది. కొడుకును కోల్పోయినా పల్లెత్తదు. అమ్ముడు పోయినా అడ్డుకోదు. భర్తను అనుసరించడమే ధ్యేయంగా బ్రతికిన ఆకాలపు స్త్రీలకు అచ్చమయిన ప్రతినిధి చంద్రమతి. అయినా హరిశ్చంద్రుడికి వచ్చిన కీర్తిలో భాగ స్వామి కాలేదు. ఇది ఆ కాలంలోనే కాదు ఏ కాలం లోను స్త్రీ ప్రశ్నించడం అపరాధంగా భావింపబడింది. అలా ప్రశ్నించిన స్త్రీలు ఏ ఇద్దరో ముగ్గురో మాత్రమే మనకు కనిపిస్తారు. ఆడినమాట తప్పలేదు కాని హరిశ్చంద్రుడు ఆలిని మాత్రం అమ్ముకొన్నాడు. ఇంత క్షమ, సహనం, ఆమెకెలా సాధ్యమైంది అనిపింపజేసే స్త్రీ చంద్రమతి.

**మాధవి :**

గాలవ్యోపాఖ్యానంలో ఈ రాకుమార్తె ఒకే రకమైన అశ్వాలు 800 కావల్సి వచ్చిన గాలవుడికి కానుకగా ఇవ్వ బడుతుంది. తండ్రిచేత ఈ సందర్భంలో తండ్రిని కూడా తప్పుబట్టక తప్పదు. ఆ ఋషి ఆయా రాజులకు ఆమెను ఒక్కొక్క ఏడు అర్పించి తనకు కావలసిన 800 గుఱ్ఱాలను సేకరించి గురువుకు దక్షిణగ సమర్పిస్తాడు. మాధవి

మనోభవాలు ప్రత్యేకంగా చెప్పబడకపోయినప్పటికీ దౌర్భాగ్యకరమైన ఆ పద్ధతి దారుణంగా కనిపిస్తుంది. స్త్రీ శీలానికి తండ్రి, ఋషి ఆమెతో కలసి ఉన్న ఆయా రాజులు కట్టిన విలువ కొన్ని గుఱ్ఱాలతో సమానం అన్న మాట. ఆమె ఆంతర్యం అర్థం చేసుకోవడానికి కూడా ఎవరు ప్రయత్నించలేదు. కనీసం రచయిత కూడా ఈ అమానుష కార్యాన్ని ఖండించలేదు. స్త్రీ పెంచుకున్న పాడిపశువు కంటే నీచాతి నీచంగా చూడబడడం హేయం. స్త్రీ పురుషుడి పురుషార్థ సాధనలో సహాయపడే వ్యక్తిగా కాక ప్రాణంలేని ఒక పరికరంలాగా చూడబడినదీ వృత్తాంతంలో భారతంలో ప్రస్తావించబడిన స్త్రీ పాత్రలలో దయనీయమైనది మాధవి పాత్ర. దిక్కరించడం చేతకాని అబల.

**ముగింపు :**

భారతంలోని స్త్రీ పాత్రలను వాటి స్వభావాదులను, ఆ పాత్రల నేపథ్యాన్ని ఇంకా కూలంకషంగా విచారించి చూస్తే అనేక విషయాలు బోధపడతాయి. స్త్రీలు సమాజంలో చాలా దయనీయంగా బ్రతుకున్నారు. స్త్రీ శీలానికి కూడా రక్షణ లేకుండా పోతుంది. స్త్రీల పట్ల అన్యాయాలు చాలా జరుగుతున్నాయి. పూర్వం రోజులలో స్త్రీల పట్ల జరిగిన అన్యాయాలను అమానుష చర్యలను ఏ దాపరికం లేకుండా చూపిన ఏకైక గ్రంథం మహా భారతం. కానీ ఈ కాలంలో స్త్రీల పట్ల అన్యాయాలను ఎత్తిచూపే వారు లేకుండా పోతున్నారు. స్త్రీని గౌరవించకుండా ఒక బానిసలాగా చూస్తున్నారు. పనిచేసే యంత్రం లాగా చూస్తున్నారు. స్త్రీ అబల కానే కాదు సబల అని నిరూపించే వారు ఈనాటి సమాజంలో చాలామంది ఉన్నారు. శకుంతల ప్రేమించినవాడిని పెళ్ళాడడానికి వెనకాడలేదు. ఇప్పుడు ఉన్న కాలంలో ప్రేమించిన వాడిని పెళ్ళిచేసుకుంటే కొద్ది రోజులలోనే నరికి చంపేస్తున్నారు. కాబట్టి స్త్రీలు ముందు చూపు ఆలోచన కలిగి ఉండాలి. స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయాలను తెలియజేస్తూ అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలి. స్త్రీలు తమపట్ల జరుగుతున్న దౌర్జన్యాన్ని గుర్తించి ప్రశ్నించటం ధిక్కరించడం అవసరమైతే పోరాడడం చేశారనేది ఈ అధ్యయనంలో తేలిన సారాంశం. స్త్రీ చైతన్య మూలకమైనది మహాభారతం.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. వ్యాస భారతం
2. కవిత్రయ భారతం

★★★

# మౌఖిక జానపద సాహిత్యం - పంబ ఆచారం

- డా॥ బూసి వెంకటస్వామి
శాఖాధిపతి, తెలుగు విభాగం, పెదనందిపాడు ఆర్ట్స్ &
సైన్స్ కళాశాల, పెదనందిపాడు, గుంటూరు.

- కొమ్మాలపాటి శ్రీనివాసరావు
పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

దేశమంటే ప్రజలు. ప్రజలే తమ చరిత్రను సృష్టించుకొన్నట్టు, ప్రజలే తమ సాహిత్యాన్ని సృష్టించుకొంటారు. ఆదినుండీ మానవులు భూమికోసం, భుక్తికోసం, లేమి నుండి విముక్తికోసం, ప్రకృతి శక్తులతో పోరాడుతూనే ఉన్నారు. ఆ పోరాటాల విజయపరంపరలే నాగరికత, నాజూకు బతుకులు. ఇవి సాహిత్యంలో ప్రతిఫలిస్తాయి. ఇందులో వివిధ వర్గాల సాజాత్య వైజాత్యాలు స్ఫుటంగా వెల్లడవుతాయి. పామరులు, పాడుకొన్న నోటిపాటలూ, కల్పనాశక్తిగల గ్రామీణ కవులు కైగట్టి తర్వాతి తరాలకు అందించిన గేయాలు కాలగర్భంలో కలిసిపోకపోయినా, కాలవశాన మార్పులు చెందినా ఏదో ఒక రూపంలో నేటికీ సజీవంగానే ఉన్నాయి. సామెతలు పొడుపు కథలు ప్రాచీన విజ్ఞానానికి, ఒకనాటి సాహిత్యానికి గనులు.

నేటి ప్రపంచంలో అనాగరికులనబడు ఏ ఆటవిక జాతికైనా వాగ్రూప భాష అనేది ఉంటుంది. వారి భాషకు లిపి లేకపోయినా వారు పాడుకునే గేయాల ద్వారా ఆనందోత్సహాలు పొందుతారు. ఏ భాషలోనైనా కవితా పరిణామంలో గేయమే ప్రథమ దశ అని, ప్రాథమిక గేయమునందే కవిత్వ బీజాలుంటాయని భావించుట వలన తెలుగులో కూడా ప్రాచీన కాలంలోనే గేయకవిత జానపదుల నోళ్ళలో వెలిసి ఉంటుందని ఊహించవచ్చు.

ప్రధానంగా మనది గ్రామీణ సంస్కృతి. గ్రామాన్ని మనం ప్రాచీనకాలంలో 'జనపదం' అని వ్యవహరించుకున్నాం. గ్రామీణ ప్రజలకు సంబంధించిన భౌతిక, మానసిక, సాంస్కృతికాంశాల విశేష రూప సముదాయమే జానపదం. కాలానుగుణంగా మారుతున్న సామాజిక పరిణామాలన్నిటినీ విశాల దృక్పథంతో పరిశీలిస్తే పల్లెజనులు, గిరిజనులు, నగవాసులు అందర్నీ జానపదులు అని వ్యవహరించవచ్చు.

జనపద ప్రజానీకానికి విశ్వాసాలు, నమ్మకం, ఆచారాలు అతి ప్రాచీనకాలం నుండి వున్నట్లు చారిత్రక ఆధారాలవల్ల తెలుస్తుంది. కాంశ్యయుగపు నాగరికతగా పేరొందినది "సింధూనాగరికత". ఇది క్రీస్తు పూర్వం 3000 నుండి 1500 సం॥ల మధ్య విలసిల్లిన ప్రాచీనమైన గొప్ప పట్టణ నాగరికత. ఆనాటి ప్రజల మత విశ్వాసాలు ప్రత్యేకమైనవి. మాతృస్వామిక సమాజం శిఖరాయమానంగా వర్ధిల్లిన కాలమది. వారి ప్రధాన దైవం "అమ్మ తల్లి"గా పిలువబడి, కొలవబడిన గొప్ప జానపద దేవత. ఆ స్త్రీమూర్తితోపాటు శివునికి పూర్వీకుడైన "పశుపతి నాథుడు" కూడా పూజలందుకున్నాడు. దేవతారాధన ఉన్నప్పటికీ ప్రత్యేక దేవాలయాలు లేవు. వీరిలాగే ప్రకృతిలో అంతర్భాగమైన రావి, మర్రి, జువ్వి, బిల్వ, మారేడు, నేరేడు మొదలగు వృక్షజాతులు, నిరాకార శిలలు, వివిధ సర్పజాతులు, ఎన్నోరకాల పక్షులు, ఎద్దు వంటి జంతువులు కూడ పూజింపబడినవి. ప్రతిదానికి పవిత్రత ఆపాదించబడింది. దీనినిబట్టి ప్రాచీనకాలం నుండే గ్రామీణ ఆచారాల్లో గ్రామ దేవతారాధన అంతర్భాగమైనట్లు చెప్పవచ్చు.

జానపదులు వారి విశ్వాసాలను బట్టి గ్రామదేవతలకు ఇప్పటికీ ఉత్సవాలు చేస్తున్నారు. ఈ సందర్భంలో కుల, జాతి, వర్గ, ప్రాంత, మతభేదం లేకుండ, ఈర్ష్యా ద్వేషాలకు అతీతంగా ప్రజలు ఐక్యతగా ఉత్సవాలు,

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

జాతరలు నిర్వహించడంలో సంతోషంగా పాల్గొంటారు. ప్రజల్లో నానుడిని బట్టి గ్రామ దేవతలు మొత్తంగా "నూటఒక్కమంది" అని తెలుస్తుంది. ఈ సంఖ్య నేటి కాలాన ఇంకా ఎక్కువగా వున్నట్లు తెలుస్తుంది. దీనికి కారణం వేర్వేరు ప్రాంత ప్రజల మధ్య ఆచార సంప్ర దాయాలు, నమ్మకాల ఆదాన ప్రదానాలేనని చెప్పవచ్చు. వీరందరికి ఏకైక సోదరుడు "పోతురాజు". అత్యంత వైభవంగా, శోభాయమానంగా జరిగే జాతర్ల కొలుపుల్లో పంబ, బైనీడి, ఆసాది, కొమ్ము కథకులు కథాగానాన్ని ప్రదర్శిస్తారు.

భౌతిక సంస్కృతి, జానపద కళలు కలిసి జానపద విజ్ఞానంగా ప్రాచుర్యం పొందింది. మానవుడు తనకు తానే సృష్టించుకున్న సాహిత్యం జానపద సాహిత్యం. తన అనుభవాల నుండి స్వయంగా ఆవిష్కరించుకున్న కళలే జానపద కళారూపాలు. ఒకదేశ సాంస్కృతిక జీవనంలో ఆహ్లాదకరమైన పరిమళాన్ని వెదజల్లే సహజమైన కళలే జానపద కళలు. వీనిలో చాలా వరకు మౌళికంగా వినోదాత్మకాలు. ఇటువంటి జానపద కళలు ఎన్నో విభిన్న రూపాల్లో కనిపిస్తున్నాయి. అవి తోలుబొమ్మలాట, యక్ష గానం, హరికథ, బుఱ్ఱకథ, వీథినాటకం, జముకుల కథ, పగటి వేషాలు, భాగవత మేళం, పంబకథ, రుంజలు, బైనీడికథ, కొమ్ముకథ, ఆసాదికథ, వీరవిద్యావంతులు, తంబుర కథ, భజనలు, దొమ్మరాట, గంగిరెద్దుల ఆట, పులివేషాలు, పిచ్చుకగుంట్లు, గరగాట, కర్రసాము, పాములాట, కోలాటం, బుట్టబొమ్మలాట మొదలైనవి. వీనిలో చాలా కళలు ప్రజలపై ప్రత్యక్ష ప్రభావం కలిగి నటువంటివి. కాని పంబ, బైనీడి, ఆసాది, కొమ్ము కథకులు, వీరవిద్యావంతులు వివిధ గ్రామదేవర్లు, ఇంటి దేవర్ల పేరుతో జరిగే కొలుపుల్లో పాల్గొని ఆచారస్తులకు అస్తిత్వాన్ని బోధిస్తూ వారి ఉనికిని శాశ్వతం చేసిన మౌఖిక కథాగాన ప్రదర్శన కళాకారులు.

ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చెయ్యడంలో జానపద కళారూపాల స్థానం తిరుగులేనిది. ఆంధ్రదేశం లోని కోస్తా ప్రాంత జిల్లాల్లో కళారూపాల విషయంలో ప్రకాశం జిల్లాకు ఒక ప్రత్యేకత ఉంది. అనేక కళా రూపాలతో ఉగ్రూతలూగిన ఈ ప్రాంతంలో నేటికీ ఇరవైకి పైగా పరిమిత సంఖ్యలో కళారూపాలు మనుగడ సాగిస్తున్నవి. వీనిలో మౌఖికమైన పంబకథ, దానిని ప్రదర్శించే పంబ కళాకారులు వాద్యాలు ఆచారస్తుల సంప్రదాయాలు, వారు వివిధ రూపాల్లో పూజించే అంకమ్మ దేవర కొలుపులు, వారి ఆచారం ప్రత్యేకమైనవి.

పంబలవారు శైవాచారంలోని శక్తి సంబంధమైన శాక్తేయ సంప్రదాయానికి వారసులు. అంకమ్మ దేవతకు జ్యేష్ఠ మాసం నుండి శ్రావణమాసం వరకు మిరాసి గ్రామాల్లో ఆచారస్తులు నిర్వహించే కొలుపుల్లో వీరు పాల్గొని తంతులు జరిపిస్తూ, మౌఖిక కథాగానం చేస్తూ భక్తి విశ్వాసాలను ఇనుమడింప చేస్తారు. కొలుపుల్లో ప్రతి అంశంలో అడుగడుగునా ఆచార సంప్రదాయాలు నిండుగా వెల్లివిరుస్తాయి. పంబలవారు ఆచారాన్ని నిలబెడుతున్న సాంస్కృతిక వారసులు, మాత్రారాధన సంరక్షకులు. వీరిని యాచకులుగా పరిగణించరాదు. వీరు లేనిదే ఆయా కొలుపులు కొనసాగవు. సంప్రదాయాల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. ఎందుకంటే పంబలవారికి ఆచారస్తుల అవసరం ఎంత ఉందో, పూర్వపు తరతరాల ఆచారవ్యవహారాలు నిలబెట్టడంలో, కొనసాగించడంలో పంబలవారి యొక్క అవసరం ఆచారస్తులకు అంతకంటే ఎక్కువ ఉంది.

శక్తి పురాణాన్ని పశ్చిమ చాళుక్యులైన మారాస రాజుల కథలను మౌఖికంగా పంబజోడు అనే ప్రధాన వాద్య సహకారంతో "పంబకథ" గానం చేయువారు దళితుల్లోని మాలలు. వీరిని "శక్తి గాయకులు" అంటారు. వీరు ప్రత్యేక ఆచారవంతులు. కొన్ని గ్రామాలలో మిరాశి హక్కు ఉం టుంది. ఆయా గ్రామాల్లో వారు కాకుండా వేరొకరు కథా గానం చేయుటకు వీలులేదు. ఆంధ్రప్రదేశ్‌లోని "ప్రకాశం జిల్లా"లో ఈ కళాకారులు అధికంగా ఉన్నారు. పంబను వాయిస్తూ శక్తి కథను గానం చేయుటవలన వీరికి

పంబలవారు అను పేరు వచ్చింది. వీరు "శైవ సంప్రదాయానికి" చెందినవారు. వీరి కులదైవం ఆదిశక్తిగా పేరొందిన "అంకమ్మతల్లి". ఈమె కథలను ప్రదర్శిస్తారు. ఈ కథాగానంలో అంకమ్మ లేక అంకాళమ్మ తల్లి పుట్టు పూర్వోత్తరాలు, శక్తులు, మహిమలు, ఆచారాలు, భక్తి శ్రద్ధలు, నమ్మకాలు మొదలగు విశేషమైన సంగతులెన్నో రసవత్తరమైన గానం ద్వారా అద్భుత అంశాలెన్నో ప్రదర్శిత మౌతాయి.

ప్రధాన కథకుడు ఎనిమిది మూరల మల్లు గుడ్డతో తలపాగ చుట్టి, దానిపై కలికితురాయి, చంద్రవంక ధరిస్తాడు. చక్కని తలకట్టుతోపాటు కుంకుమబొట్టు, తెల్లని అంగీ లేదా చొక్కా పంచె ధరించి, నడుముకు కాశికోకను దట్టీగా కట్టుకొంటాడు. కాళ్ళకు గజ్జెలు, కుడి చేత వీరఖడ్గం, ఎడమచేత డాలు ఉంటాయి. అలాంటి చక్కని రూపంలో రాజకుమారునిలా దర్శనమిస్తాడు. కథకునితోపాటు వంతలవారు సాధారణ వేషధారణతో ఒకరు పంబజోడు, మరొకరు తిత్తిని ధరిస్తారు. అలాగే ఒకరు లేదా ఇద్దరు వంత పలికేవారుంటారు. వీరంతా మౌఖిక కథాగాన ప్రదర్శన ద్వారా ప్రేక్షకులను ఆద్యంతం ఆకట్టుకుని మంత్రముగ్ధుల్ని చేస్తారు. ఈ కథలు గ్రంథస్థమైన ఆనవాళ్ళు లేవు. "అంకమ్మ కథలు లేదా పంబ కథలు"గా వ్యవహరిస్తున్న ఈ కథల్లోని పదజాలం చాలా వరకు నిఘంటువులకు లొంగదు. కథలో గానీ, జానపదుల నిత్యవ్యవహారంలో గానీ వాడబడే అసంఖ్యాక పదజాలం వారికే సొంతం. అంకమ్మ దేవర సుమారు 18 రకాలుగా ఆరాధించబడుతున్నది. ఒక్కో రూపానికి ఒక్కో రకమైన కొలుపు, అందులో వేర్వేరు తంతులు ఉంటాయి. ఇవన్నీ పంబలవారి మౌఖిక ఆదేశానుసారం ఆచారస్తులు నిర్వహిస్తారు. ఆ సందర్భంగా వాడే పదజాలం, వ్యవహార శైలి నాగరిక సమాజానికి అందని అంతుచిక్కని ప్రత్యేక విధానమని చెప్పవచ్చు.

## ముగింపు :

నేటి నాగరిక సమాజంలో వేళ్ళూనుకున్న ప్రపంచీకరణ దృక్పథం, తద్వారా పెరిగిన విపరీత ధోరణుల వలన ప్రజాకళల్లో ఇప్పటికే చాలావరకు నశించాయి. కొన్ని క్షీణదశలో ఉన్నవి. అయినప్పటికీ ప్రాచీన సమాజ మూలాలు నమ్మకాలు, ఆచారాలు, విధులు, జీవన స్థితిగతులను, వాస్తవికత, స్థానికత మొదలగు అమూల్య అంశాలను కళ్ళకు కట్టినట్లు చూపించే సజీవ కళారూపం పంబకథ ప్రదర్శన. ఇటువంటి కథారూప మౌఖిక సాహిత్యం ఏదైనప్పటికీ పదికాలాలపాటు నిలిచి వెలుగొందాలంటే వానిని ఆదరించే ప్రజలు, కళాకారులే అందుకు తగినవారు. జానపద కళారూపాలను కాపాడటమంటే అమ్మభాష మూలాలను సంరక్షించడమే. ఇదంతా భావితరాలకే కాదు మనకు మనమే చేసుకునే మేలు అవుతుంది.

★★★

# దొర్నాదుల సుబ్బమ్మ రచనలు - మహిళాభ్యుదయం

– కొండయ్య కోసురు, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం, మధురై, తమిళనాడు.

సింహపురి పరిధిలో ఆత్మకూరు మండలవాసి దొర్నాదుల సుబ్బమ్మ 'మోడుపడిన మూడు గుండెలు' (1958) నవలతో రచనకు శ్రీకారం చుట్టి రచనా సాహిత్యంలో తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సుబ్బమ్మ ఇంతవరకు కథలు, కథానికలు, కవితలు, వ్యాసాలు, పాటలు, లేఖలు, నవలలు, శతకం, జీవిత చరిత్ర రాశారు. ఈమె రచనలన్నీ మహిళా నేపథ్యాన్ని కలిగి ఉండడం విశేషం. ముప్పై ఎనిమిది సంవత్సరములుగా విసుగు, విరామం లేకుండా ఉద్యమ కారణిగా, మహిళా మండలి అధ్యక్షురాలిగా, కవయిత్రిగా, రచయితగా మహిళాభ్యుదయం కోసం నిరంతరం పోరాటం సాగించారు దొర్నాదుల సుబ్బమ్మ.

సమకాలీన సమాజంలోని సగటు స్త్రీ జీవితాన్ని కేంద్రంగా చేసుకొని, మహిళాభ్యుదయానికి మానవత్వాన్ని జోడించి రచించిన కథలు దొర్నాదుల సుబ్బమ్మ రచనల్లో ప్రధానంగా కనిపిస్తాయి. కథలు, మినీ కథలతో పాటుగా సుబ్బమ్మగారు కవిత్వం, లేఖా సాహిత్యం, యాత్రా రచనలు వంటివి కూడా రచించారు. ఆధునిక సమాజంలో మానవుడు నాగరికంగా ఎంతో పురోభివృద్ధిని సాధించినప్పటికీ సాటి మహిళల పట్ల మాత్రం సమానత్వం, స్వేచ్ఛ, ఆత్మవిశ్వాసం మొదలైన విషయాలలో ఇప్పటికీ విచక్షణను చూపుతున్న నైజాన్ని ప్రశ్నిస్తూ, స్త్రీ సమాజానికి చిరకాల వాంఛితాలైన సమానత్వం, స్వేచ్ఛ అనేది అందివచ్చే కాలాన్ని కాంక్షిస్తూ సుబ్బమ్మగారు వెలువరించిన రచనలు స్త్రీజాతి విముక్తి పట్ల ఆమెకు గల చిత్త శుద్ధికి నిదర్శనాలు.

స్త్రీ స్వేచ్ఛకు, ఆత్మగౌరవానికి, వారి కనీస హక్కులకూ భంగం కలిగిస్తూ ఎదురయ్యే అనేకానేక అవాంతరాలను, అంటే సమస్యలను, అణచివేతను, పీడనను, దోపిడీలను, దౌర్జన్యాలను మొదలైన అంశాలను ఎన్నింటినో గురించి దొర్నాదుల సుబ్బమ్మగారి రచనలు మనకళ్ళ ముందు ఉంచుతాయి. సుబ్బమ్మగారి రచనల్లో కనిపించేటువంటి వివిధ రకాల విషయాలు, సందేహాలు, సమస్యలు, పరిష్కారాలు, సూచనలు, సలహాలు, మహిళాభ్యుదయాన్ని కాంక్షిస్తూ మహిళా లోకానికి బాసటగా నిలుస్తున్నాయి. సుబ్బమ్మగారు ఆమె రచనల్లో స్త్రీ జీవితంలోని అన్ని పార్శ్వాలనూ స్పృశించారు. సుబ్బమ్మగారి రచనల్లో వ్యక్తమైన మహిళాభ్యుదయ కాంక్షను గురించి ఇందులో వివరించబడుతుంది.

స్త్రీ జీవితానికి సంబంధించి సుబ్బమ్మగారు తమ రచనల్లో ప్రస్తావించిన మహిళాభ్యుదయ భావాలు ప్రధానంగా కుటుంబ సంబంధమైనవి, సామాజిక జీవితానికి సంబంధించినవి గానూ గుర్తించవచ్చు.

### కుటుంబం :

భారతీయ జీవన విధానంలో కుటుంబం ఎంత ప్రధానమైనదో, అందులో స్త్రీకి కూడా అంతే ప్రాధాన్యత ఉన్నది. భారతీయ కుటుంబ వ్యవస్థ స్త్రీ మూలకేంద్రంగా నిర్మితమైనది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భారతీయ సమాజంలోని కుటుంబాలన్నీ స్త్రీల భాగస్వామ్యం మీదనే ఆధారపడి వర్ధిల్లుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్నప్పటికీ కుటుంబ వ్యవస్థలో నేటికీ మహిళలకు సంపూరణ్ణమైన సాధికారత మాత్రం అభించకపోవడం గుర్తించదగిన అంశం. కుటుంబంలో స్త్రీల భాగస్వామ్యం ఎంత ప్రధానంగా వుందో, దాని కంటే ఎక్కువగా వారి అస్వతంత్రత, ఆంక్షలతో కూడిన, వివక్షా పూరితమైన యాజమాన్య బాధ్యతులు కూడా కల్పించబడుతున్నాయనేది యదార్థ సత్యం.

స్త్రీని పూజించే దేశంలోనే ఆమెకి ఆంక్షల సంకెళ్ళు వేసి బంధీని చేసింది మన సమాజం. కుటుంబంలోని స్థాయిల్లోనూ బాధ్యతల బరువును మోసేది సాధారణంగా తల్లులే అనే నగ్నసత్యం అందరికీ తెలుసు. కానీ నిర్ణయాధికారం మాత్రం అంతిమంగా కుటుంబ పెద్ద లేక యజమాని అయిన పురుషుడిదే అవుతుంది. అయితే బాధ్యతలు, బంధుత్వాల నడుమ శారీరకంగా అలసిపోయి, మానసికంగా నలిగిపోయేది స్త్రీలే అని గుర్తించలేని, గౌరవించలేని మానసిన దౌర్బల్యంగల సమాజంలో మనం జీవిస్తున్నామని గుర్తు చేసుకోవడం విచారించదగిన విషయం.

దోర్నాదుల సుబ్బమ్మగారి రచనల్లో కుటుంబంలోని బరువు బాద్యతలను మోస్తూ, మానసికంగాను, శారీరకంగానూ నలిగి పోతున్నటువంటి అనేక రకాల స్త్రీమూర్తులు మనకు కథల్లోను, కవితల్లోనూ దర్శనమిస్తున్నారు.

'మరో వసంతం కోసం' అనే లేఖా సంపుటిలో 'జీవితంలో స్త్రీ భాగస్వామా? భోగ వస్తువా?' అనే లేఖ కుటుంబంలో స్త్రీకి జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తుంది. న్యాయవాదిగా పనిచేస్తున్న పద్మ దగ్గరికి వచ్చిన ఒక యాభై సంవత్సరాల ముస్లిం స్త్రీ తన బాధను పద్మతో చెప్పుకొంటుంది. ఆ విషయాన్ని పద్మ తన స్నేహితురాలైన సుస్మితకు రాసిన లేఖలో ఈ విధంగా ప్రస్తావించింది.

ఆమె పదహారేళ్ళ వయస్సులో 'నిఖా' కట్టిన భర్త గురించి తప్ప ఇంకేమీ తెలియకుండానే పదేళ్ళు కాపురం చేసి ఇద్దరు పిల్లలకు తల్లి అయింది. ఐదేళ్ళ తర్వాత భర్త ఇంకో పెళ్ళి చేసుకొని ఆమెకు, పిల్లలకు తిండి పెట్టడం కూడా దండగని సూటిపోటి మాటలతో బాధిస్తున్న సమయంలో భర్తలేని సమయంలో వచ్చిన ఒక వ్యక్తితో పరిచయం ఆమె జీవితానికి కొత్త ఆసరాని, భరోసాని ఇస్తుందని నమ్మి అతనితో వెళ్ళిపోతుంది. పాతిక సంవత్సరాల తర్వాత, పిల్లలకి పెళ్ళిళ్ళు అయి సొంత కాపురాలు చేసుకుంటున్న సమయంలో ఆమె కూతురు, కొడుకులు వచ్చి తల్లిని చెడిపోయిన మనిషని తిట్టిపోతారు. రెండో భర్త ఆస్తి మొత్తాన్ని మొదటి భార్య కొడుకులకి ఇచ్చేశాడు.

'ఇన్నాళ్ళు నేను కలిసి కాపురం చేసినందుకు యిదేనా ఫలితం?' అని అనుకోగానే నా గుండె బద్దలైంది. నేనూ భార్యనేనన్నాను. అది సెల్లదని, ముస్లిమ్‌కి, హిందూకి యింకేదో చట్ట ప్రకారం పెళ్ళి జరిగితేనే అది పెళ్ళవుద్దట. అని వెటకారం చేశారు; నన్ను. కోర్టు ఏం చెప్పుద్దో - దానికి కర్చులెవరు ఇస్తారు? నేను బతికి తప్పు చేశానా? పిల్లలకింత విషంపెట్టి నేను తిని చనిపోయి వుంటే బాగుండేదా ? అదొక్కటే నా చేతిలో వుండేది. దాన్ని సెయ్యలేదు ....'' అంటూ ఆవేదన వ్యక్తం చేసిన యాభై సంవత్సరాల అభాగ్యురాలైన ఆ మహిళ దుస్థితి ఎవరికైనా ఆవేదనను కలిగిస్తుంది.

**సమాజం :**

మానవుడు సంఘజీవి. మనుషులు సమూహంగా ఇతరులతోపాటు కలసిమెలసి జీవనాన్ని సాగిస్తారు. కుల, మత, వర్ణ, లింగ, జాతి, ప్రాంతీయ విచక్షణలు ఉన్నప్పటికీ వీటన్నింటిని అంతర్లీనంగా కలిపే ఒకానొక సూత్రం సంఘజీవనంలో ఉంటుంది. అందువలన వివిధ రకాల వ్యక్తులు ఒకచోట చేరి కలిసిమెలిసి జీవించే వ్యవస్థని మానవ సమాజంగా మనం చెప్పుకోవచ్చు. కలిసి జీవించే క్రమంలో ఆయా వ్యక్తుల మధ్య రాగద్వేషాలు, కోపతాపాలు, ఆప్యాయతానురాగాలు, ఈర్ష్యాద్వేషాలు మొదలైన మానసిక ప్రవృత్తులు తలెత్తుతూ, తరిగిపోతూ కూడా ఉంటాయి. మానవ జీవన క్రమంలోని ఈ సంకీర్ణమైన, సంక్లిష్టమైన వ్యవస్థనే మనం మనచుట్టూ వుండే సమాజంగా గుర్తిస్తున్నాం. మానవ సమాజం భిన్న వ్యక్తులతో పాటు, భిన్నమైన మనస్తత్వాలను కూడా నిరంతరం ప్రదర్శిస్తూనే ఉంటుంది. అటువంటి మానవ సమాజంలో సగభాగమైన, బరువు బాధ్యతలను మోయడంలో సగం

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

కంటే ఎక్కువైన స్త్రీ జీవితం చాలా క్లిష్టతరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నదని చెప్పవచ్చు. స్త్రీకి పురుషుడు శత్రువు అనడం సాధారణమే అయినప్పటికీ, అసాధారణంగా 'స్త్రీకి స్త్రీయే శత్రువు' అనే ప్రచారం అనాదిగా మన సమాజంలో వినిపిస్తూనే ఉన్నది.

సమాజంలో స్త్రీకి గల ప్రాధాన్యతను మరిచి, సమాజ నిర్మాణంలో ఎంతో క్రియాశీలకమైన ఆమె పాత్రను నిర్లక్ష్యం చేస్తూ, నేటికీ స్త్రీని సమాజం ఎన్ని విధాలుగా పీడనకు, అవమానాలకు, మానసిక క్షోభలకు గురి చేస్తున్నదో తెలిపే సందర్భాలు, సన్నివేశాలు దోర్నాదుల సుబ్బమ్మగారి రచనలలో ఈ విధంగా కనిపిస్తున్నాయి.

'వికసించని విరిబోణులు' అనే కథలో పెద్ద కుటుంబాలలోని ధనవంతులైన మహిళలు ఒకచోట చేరి ఉబుసు పోవడానికి చెప్పుకునే కబుర్లలో సాటి స్త్రీ, నలుగురికీ మంచి చేసేదీ అయిన మీనాక్షి గురించి, ఆమె కట్టుకునే సాధారణమైన చీరను గురించి చులకనగా మాట్లాడుకోవడం, ఆమె బాహ్య వేషధారణను, నిరాడంబరతను అవహేళన చేయడం గురించి అక్కడే వున్న కథా రచయిత్రి అయిన వైచిత్రి మౌనంగా వింటుంది. అప్పుడు అక్కడ చేరి వున్న మహిళా సేవాదళ సమితి సభ్యులైన ఆ మహిళలందరూ ఎదురుగా లేని సాటి స్త్రీలను గురించి తమ మనస్సులోని అక్కసును ఈ విధంగా వెళ్ళగక్కుతారు.

"అసలు ఆడవాళ్ళకు అందం, చందం, అభినయం అనేవి ఉండి తీరాలి. ఏమోనండీ నాకు మాత్రం బయట అడుగుపెట్టాలనుకొన్నప్పుడు కొత్త చీరలో కనపడాలనిపిస్తుంది. సాధ్యమైనంత వరకూ అలాగే వస్తుంటాను. "ఆమె నంటిపెట్టుకొని ఇంకొకామె ఉంది చూడూ..... సరస్వతి - మ్యాచింగ్ జాకెట్ ఎప్పుడైనా తీసినట్టు చూశారా! ఫ్యాషన్ తెలిసిన ముఖాలు కాదు!" "ఇటువంటి వాళ్ళవల్లనే స్త్రీజాతి అంటే చిన్నచూపు ఏర్పడింది" అంటూ అక్కడికి మహిళా సేవాదళ సమితివారి సన్మాన కార్యక్రమానికి వచ్చిన రచయిత్రి వైచిత్రిని మహిళామండలి సభ్యులు ఆమె అభిప్రాయం చెప్పమని అడిగారు. వైచిత్రి మాత్రం ప్రశాంతంగా వాళ్ళతో, 'ఆమె చీరవల్ల ఎదుటివారికి వచ్చిన నష్టమేమిటని ప్రశ్నిస్తుంది. ఆమె మాటలువిని,

"ఏంటోనండి మాకలాంటి వారంటే నచ్చదు, గిట్టదు. అటువంటి వారితో మాట్లాడాలన్నా మనస్సంగీకరించదు. అంత గతీ గత్యంతరం లేనప్పుడు నలుగురిలో తిరగాలనుకోవడం చాలా పొరపాటు. ఏదైనా పని సాధించాలన్నా, చెయ్యాలన్నా కొంత తాహతుండాలి. మంచం వున్న వరకే కాళ్ళు ముడుచుకోవడం బాగుంటుంది" అంటూ నాటి స్త్రీ పట్ల అసూయను ప్రదర్శిస్తున్న, సంఘంలో గొప్పవారిగా, సేవాదళ సమితి సభ్యులుగా ఆడంబరాలు ఒలకబోస్తున్న మహిళల తీరును గ్రహించిన వైచిత్రి సన్మాన సభను విడిచి వెళ్ళిపోతుంది.

మహిళల మనసుల్లో సాటి మహిళలపట్ల గల దురభిప్రాయాలు, చులకనభావం, అసూయాద్వేషాలు తొలిగిపోయి, పరస్పరం స్నేహభావం కలిగే రోజు త్వరలోనే రావాలని వైచిత్రి ఆశిస్తుంది. వికసించని మానసిక స్థితి కలిగిన మహిళల అంతరంగాలను చిత్రించిన వైచిత్రి కథానికకు మొదటి బహుమతి వచ్చిన ఆనందం కన్నా కూడా, సాటి స్త్రీపట్ల స్త్రీలకు గల దురభిప్రాయం మారాలనే ఆకాంక్ష వైచిత్రికి ఎక్కువ ఆనందాన్ని కలిగిస్తుందని ఆమె మాటల వలన తెలుస్తుంది.

## ముగింపు :

ఈ విధంగా దోర్నాదుల సుబ్బమ్మగారి రచనలలో స్త్రీ జీవితంలో ఒక ముఖ్య సందర్భమైన పిల్లలు కలగడం, సంతానవతి లేదా మాతృమూర్తి కావడం అనే విషయాన్ని గురించిన చిత్రణ, పిల్లలు లేనంత మాత్రాన కుమిలిపోవలసిన అవసరం లేదని, ధైర్యాన్ని తెలియచెప్పే విధానం, ఆత్మహత్య అన్ని సమస్యలకు పరిష్కారం కాదు అని వివరించిన తీరును గురించి చెప్పుకోవచ్చును.

దోర్నాదుల సుబ్బమ్మగారు ఏ ప్రక్రియ చేపట్టి రచన చేసినప్పటికీ అందులోని ప్రధాన వస్తువు స్త్రీని గురించే

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

ఉంటుంది. ఆమె రచనలన్నీ ప్రధానంగా స్త్రీని కేంద్రంగా చేసుకునే రచించబడినవి అనే విషయం సుబ్బమ్మగారి రచనలను పరిశీలిస్తే స్పష్టంగా బోధపడుతుంది. దోర్నాదుల సుబ్బమ్మగారు అభ్యుదయవాది, ప్రగతిశీల భావాలు మెండుగా కలిగిన రచయిత్రి, కవయిత్రి. అంతకన్నా ముందు ఆమె మహిళాభ్యుదయం గురించి నిరంతరం పరితపించే స్త్రీవాది అని చెప్పుకోవడం సమంజసం. ఆమె కథను రాసినా, కథానికను కల్పించినా, కవిత్వాన్ని వెలువరించినా, లేఖను రచించినా, రుబాయిల వంటి వచన పద్యాలను అలవోకగా అల్లించినా, విహారయాత్రను విరచించినా, జీవిత చరిత్రను చిత్రించినా అందులో స్త్రీ స్వేచ్ఛ, సమానత్వం, స్త్రీ సంక్షేమ సంబంధమైన ఆదర్శాలు, ఆశయాలు వర్ణ రంజితంగా పరిమళించే తీరు ఆకట్టుకుంటుంది. అతి సాధారణమైన ఇతివృత్తాలు, అంతే సామాన్యమైన పాత్రలు, అత్యంత సహజమైన సంభాషణలు, సజీవమైన సంఘటనలు, సన్నివేశ కల్పన, భావోద్వేగాల చిత్రణ దోర్నాదుల సుబ్బమ్మగారి రచనలలో మహిళాభ్యుదయం పరమావధిగా రచించ బడినవని చెప్పడానికి కావలసినన్ని నిదర్శనాలను ఈ అధ్యాయంలో పేర్కొన్న ఉదాహరణల ఆధారంగా మనం గ్రహించవచ్చు. ఈ విధంగా దోర్నాదుల సుబ్బమ్మగారి రచనలలో చిత్రించబడిన మహిళాభ్యు దయం గురించి, దాన్ని వ్యక్తీకరించేందుకు సుబ్బమ్మగారు కల్పించిన పాత్రలు, కథా సన్నివేశాలు, సంఘటనలు, వర్ణనలు, సంభాషణలు మొదలైన అంశాలు దోహదపడిన తీరుతెన్నులను గురించి చెప్పుకోవచ్చును.

## ఆధార గ్రంథాలు :

1. ఏసురత్నం, అంకం. 2013. సహృదయిని. సాహితీ శ్రీలేఖ ప్రచురణలు, ఆత్మకూరు, నెల్లూరు.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# సాహిత్యం కుటుంబ జీవనం

**– లంకా అలేఖ్య,** పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు జిల్లా.

సాహిత్యం అనేది మంచిని తెలియజేసేది. సాహిత్యం అనేది మనుషుల మనస్సులను మార్చేది. సాహిత్యాన్ని ఆదర్శంగా తీసుకుని జీవనాన్ని సాగిస్తే అటువంటి ఉన్నతమైన కుటుంబం ప్రపంచంలోనే ఎక్కడా ఉండదు. సాహిత్యంలోని హితాన్ని స్వీకరించి ఏది మంచి, ఏది చెడు అని తెలుసుకుని కుటుంబ జీవనం చేస్తే అటువంటి కుటుంబంలో కలహం అనే మాట మచ్చుకయినా వినపడదు. సాహిత్యంలోని లోలోతులను పరిశీలించి అధ్యయనం చేసి భార్యభర్తలు తమ కుటుంబాలను అన్వయించుకుంటే వారి సాహిత్య జీవనంలో కోర్టు, విడాకులు అనే ప్రస్తావన వారి జీవితం అంతం వరకు రానే రాదు. సాహిత్యంలోని పురాణేతిహాసాలు ఇక ఆధ్యాత్మిక గ్రంథాల్లా కాకుండా సాహిత్యంలోని భాగాలుగా గుర్తించి వీటిని చదివి వాటిలోని నైతిక విలువలను మన కుటుంబ జీవితాలకు సందర్భానుగుణంగా ఎలా అన్వయించుకోవచ్చో చూద్దాం.

రామాయణంలో రాముడిని ఒక దైవంగా కాకుండా ఒక మనిషిగా భావిస్తే ఆయన ద్వారా మనం కుటుంబంలో ఒక భార్యతో ఎలా ఉండాలి ఆమెకు తగిన అవసరాలు ఎలా తీర్చాలి... అమ్మతో ఎంత వినయంగా ఉండాలి.. ఒక తమ్ముడిని ఒక కొడుకు లాగా ఎలా చూసుకోవాలి.. ఒక తండ్రి మాటను అనుసరించి ఎలా ఉండాలి అనే విషయాలను గుర్తించి మన కుటుంబ జీవితాలకు అన్వయిస్తే ఆ కుటుంబం ఉమ్మడి కుటుంబంగానే ఎన్నటికీ ఉంటుంది.

అలాగే మహాభారతాన్ని తీసుకుంటే మహాభారతమే మన జీవితమా అనిపిస్తుంది. ఈ రోజుల్లో ఒక పిల్లవాడు తల్లి మాట వినడం చాలా కష్టం. అది యవ్వనస్తుడైనా కావచ్చు. కానీ ధర్మరాజు తండ్రి లేకపోయినా తల్లి చెప్పిన మాటను తాను నేర్చిన వేదంలా భావిస్తూ ఎన్ని కష్టాలకోర్చి తన తల్లిని కంటికి రెప్పలా చూసుకునే వెన్నపూస మనసు కలవాడు. ఇలాంటి గుణం మనం మన కుటుంబ జీవితానికి ఉపయోగిస్తే ఏ తల్లి కూడా వృద్ధాశ్రమాలకు వెళ్లరు. అవి అసలు ఉండవలసిన అవసరం కూడా రాదు.

అలాగే మహాభారత కథలో ఉన్న సావిత్రిదేవి గురించి ప్రస్తావిస్తే పెళ్లి అయిన తర్వాత అత్తవారిల్లే తన పుట్టిల్లుగా భావించి ఏ పనిచేసినా అత్తమామల ఆశీర్వాదాలతో మొదలు పెడుతూ వారితో నాకేమిటిలే అని అనుకోకుండా వారితో తనను కన్న తల్లిదండ్రులుగా చూసుకుంటూ ఉండేది. ఈ విధంగా ఏ కోడలైనా సరే తన జీవితంలో అత్తమామలను ఒక సొంత తల్లిదండ్రులుగా చూసుకునే మనసు అలవరుచుకుంటే అటువంటి కుటుంబం ఆనందాల నిలయంగా ఉండి అందరికి ఆదర్శంగా ఉంటుంది.

ఈ విధంగా సాహిత్యంలోని లోలోతులు మన కుటుంబ జీవితాలకు అన్వయించుకుంటే సమస్యలే లేని సుఖవంతమైన జీవనాన్ని మనం చేయగలం. సాహిత్యంలోని హితాన్ని ఏ సందర్భంలోనైనా, ఏ ప్రదేశంలోనైనా, ఎప్పుడైనా సరే తమ జీవితాలకు ఉపయోగించగలిగితే కలహం లేని కుటుంబ జీవనాన్ని రుచి చూడగలం. ఒక కుటుంబంలో ఎవరైనా మనస్తాపానికి గురైతే వారు సాహిత్య అంతర్భాగాన్ని పఠిస్తే సాహిత్యం అనే స్నేహితుడు కచ్చితంగా వారి మనస్తాపాన్ని మార్చి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పగలడు.

## సాహిత్యానికి శక్తి :

సాహిత్యాన్ని అనుసరించి జీవనం చేసే కుటుంబంలో పిల్లలను సాహిత్య విలువలను నేర్పితే వారు విలువైన వజ్రాల్లా తయారవుతారు. సాహిత్యాన్ని ఆసరాగా చేసుకుని

కుటుంబ జీవనం చేసే కుటుంబంలో పెద్దల మనసులే కాక పిల్లల మనసులు కూడా ఎంతో ఆప్యాయతాను రాగాలతో కూడుకుని ఉంటుంది. సాహిత్యం మన కుటుంబ జీవనాన్ని బంగారు కుటుంబ జీవనంగా మారుస్తుంది. కుటుంబం అనే చిన్న మొక్కకు సాహిత్యం అనే నీరు పోసి పెంచితే విలువలు అనే కొమ్మలతో ప్రేమానురాగాలు అనుబంధాలు అనే మహా వృక్షంలా మన కుటుంబం తయారై ఇతరులకు ఆదర్శంగా ఉండి వారి కుటుంబ జీవనాన్ని కూడా మార్చే అవకాశం, శక్తి సాహిత్యానికి ఉంది. సాహిత్య సంసార సాగరంలో ప్రేమలు, బంధాలు, అనుబంధాలకే చోటు ఉంటుంది. కానీ కలహాలకు, కపటాలకు దారి లేనిది కాబట్టి ఈ సాహిత్య సాగరంలో హాయిగా కుటుంబ జీవనం చేయ వచ్చు.

### ఓర్పు.. నేర్పు :

విలువైన సాహిత్య జీవనాన్ని ఆడపిల్లలు తమ పుట్టింటి కుటుంబ జీవనంలోనే అలవరుచుకుంటే వారు వివాహ అనంతరం అత్తవారి ఇంటిలో అర్థం చేసుకునే అనుకూలవతిగా ఓర్పు, నేర్పుతో ఉండడం అలవడు తుంది. ఆడవారు ఓర్పు, సహనం పూర్తిగా మర్చిపోతున్న ఈ రోజుల్లో కుటుంబ జీవనాల్లో గొడవలు తలెత్తుతు న్నాయి. చదువులు తెలియని పూర్వపు రోజుల్లో ఆడవారు ఎంతో సంస్కారంతో, వినయంతో ఓర్పుతో ఉండేవారు .కాబట్టి పూర్వ రోజుల్లో కుటుంబ జీవనం ఉమ్మడిగా ఆనందంతో హాయిగా ఉండేది. చదువు రాకపోయినా పూర్వపు రోజుల్లో ఆడవారికి వెలలేని సాహిత్య విలువలు తెలుసు కాబట్టి కుటుంబ జీవనం పూర్వపు రోజుల్లో చూడముచ్చటగా ఉండేది. ఏది ఏమైనా సాహిత్యం అనేది కుటుంబ జీవనానికి ఒక సలహాదారుడిగా ఎన్నడూ ఉంటుంది. కానీ సాహి త్యాన్ని మర్చిపోయే రోజుల్లో, సాహిత్యాన్ని చులకనగా చేసే ఈ రోజుల్లో ఒక కుటుంబ వ్యవస్థను మంచి దారిలో పెట్టేది ఒక సాహిత్యం మాత్రమే.

సాహిత్యాన్ని అర్థం చేసుకుని జీవితాలకు ఉప యోగించుకుంటే అర్థవంతమైన జీవితం మన కుటుంబ జీవనంలో అలవడుతుంది. సాహిత్యం ఒక కుటుంబానికి ఒక సలహాదారుడిగా, ఒక స్నేహితుడిగా, ఒక ఉపకారిగా ఎప్పుడూ మంచినే చేస్తుంది. ఈ విధంగా సాహిత్యం కుటుంబ జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. సాహిత్యాన్ని ఆదరించేవారు లేకపోయినా సాహిత్యం మాత్రం మనల్ని మన కుటుంబాన్ని ఆదరిస్తూనే ఉటుంది.

★★★

# సాహిత్యం - సమాజహితం

**– యమ్. అనురాధ,** పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు జిల్లా.

సాహిత్యం ప్రజలకు చైతన్యపరుస్తుంది. ఆ రోజుల్లో ఆంగ్లేయులు కబంధ హస్తాల నుండి బయటపడేందుకు ఎందరో కవులు దేశభక్తి గీతాలను రాసి ప్రజలను చైతన్యవంతులను చేసారు. కథైనా, నాటకమైన సమాజం లోని సమస్యలను వెలికితీయడమే ప్రధాన ఉద్దేశ్యం.

ఆధునిక తెలుగు కథానిక 1910 సంవత్సరంలో మహాకవి గురుజాడ అప్పారావు చేతిలో ఆవిర్భవించింది. ఒకప్పుడు కాలక్షేపానికి పరిమితమైన కథానిక నేడు సామాన్య మానవ జీవిత పరిధిలోనికి చొచ్చుకుపోయి సమాజంలోని లోతుపాట్లును ఎత్తిచూపుతూ దిశానిర్దేశం చేస్తోంది. ఈ మధ్యకాలంలో ముఖ్యంగా కొత్త రచయితలు సమాజంలోని సంఘటనలను పరిశీలించి ఎంతో గొప్పగా కథలు రాస్తున్నారు. మీడియా ప్రభావంవల్ల కొంత కాలం పాటు పాఠకులు పుస్తక పఠనానికి దూరమైనా ఇటీవల కాలంలో పుస్తకాలను చదివే పాఠకుల సంఖ్య పెరిగింది. మానవుడు తల్లి గర్భంలోనుండి భూమిపై పడ్డ 3,4 సంవత్సరాల నుండి కథలతో సాన్నిహిత్యం ఏర్పడు తుంది. అమ్మ పాడే ఆ పాటలోనూ సాహిత్యం ఉంది. ఆ తర్వాత కొంత కాలానికి బాలల పత్రికలు చదవడం అలవాటు చేసుకొంటారు. ఆ పత్రికల్లో ప్రచురించబడ్డ కథలే పిల్లలను సన్మార్గం వైపు నడిపించే కరదీపికలవు తాయి. ఈ విధంగా మనిషికి ఊహ తెలిసినప్పుడే మొదలైన కథకు ఎప్పుడూ చేద్దరోజులు రాలేదు. కాకపోతే పటుత్వమైన కథలు ఎక్కువగా రావడం లేదు. కొన్ని కొన్ని కథలు మళ్ళీమళ్ళీ చదివించేవిగా ఉంటాయి. ఇక మీడియాపరంగా పరిశీలిస్తే కొన్ని చానళ్ళు సాహిత్యంపై ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం శుభ పరి మాణం. సాహిత్యం ద్వారా ప్రజల్లో మార్పు వస్తుందా? అంటే చెపడం కాస్త కష్టమైనా మర్పురావడానికి తప్పని సరిగా ఉపయోగపడుతుందనే చెప్పాలి. బాల్య వివా హాలు జరిగే రోజుల్లో గురజాడ అప్పారావు కన్యాశుల్కం రచన చేసారు. డబ్బుకోసం ఊహ తెలియని చిన్నారులను వృద్ధులకిచ్చి వివాహం జరిపించేవారు. ఆ సమస్యను తీసుకుని గురుజాడ ఎంతో కరుణ రసాత్మకంగా పుత్తడి బొమ్మ పూర్ణమ్మను రచించారు. పూర్ణమ్మ రచన చదివిన వారికి కళ్ళుచెమర్చక మానవు. బాల్య వివాహారపై తన రచన పుత్తడిబొమ్మ పూర్ణమ్మ రచన ద్వారా ధ్వజమెత్తాడు గురుజాడ. కథ, కవిత, నవల, నాటకం ఏ రచనైన కానీయండి వాటి ద్వారా సమాజాన్ని మార్చగలిగేందుకు ప్రయత్నిస్తే చాలా మంచిది. అసలు సమాజమంటే ఏమిటి? మారే స్వభావం కలదే సమాజం. మానవ స్వభావాలు మారినట్లే సమస్యలు కూడా ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఆ సమస్యలకు పరిష్కారం అను గుణంగా రచనలు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. సమాజంలో మారుతున్న సమస్యలతో పాటు ఎప్పటికీ మారని సమస్యలు కూడా ఉన్నాయి.

### సాహిత్యం - సమాజహితం :

క్రీ.శ. 17 వ శతాబ్దం వాడైన వేమన సమాజాన్ని వ్యాధి గ్రస్తం చేస్తున్న కుల మతాలను నిరసించాడు. సమాజాన్ని కుల మతాల ముళ్లకంచెలతో చీల్చి, అశాంతిమయం జేసి, మనుషుల మీద పెత్తనం చేయడానికి దోపిడీని కొన సాగించడానికి మనువాదులు చేస్తున్న కుట్లలను కుతం త్రాలను వేమన తన పద్యాల్లో ఎండగట్టాడు. వేమన సాంఘింక అసమానతలు లేని సమాజాన్ని సముద్ధరించు కోవాలంటే కుల మత రహిత సమాజం కోసం కలగన్నాడు గనుకే,

**ఉర్విజనులకెల్ల నొక్క కంచము బెట్టి**
**పొత్తుగుడిపి కులము పొలయజేసి**

**తలను చేయి బెట్టి తగనమ్మ జెప్పరా**
**విశ్వదాభిరామ వినురవేమ!**

అంటూ హితవు పలికాడు.

1910 లో ముత్యాలసరాలు రాసిన 'గురుజాడ' అస్ప్రృశ్యతన్ని ననిరసిస్తూ మంచి చెడు అన్నది రెండే కులాలు అంటూ "యెల్ల లోకము వొక్క యిల్లై వర్ణ భేదాములేల్ల కల్లై/వేల నెరుగని ప్రేమ బంధము, వేడుకలు కరియ/ అంటూ సర్వమానవ సమానత్వాన్ని, విశ్వమాన ప్రేమను ఆకాంక్షిస్తూ..."మతములన్నియు మాసిపోవును/ జ్ఞాన మొక్కటి నిలిచి వెలుగును" అంటూ భవిష్యత్తులో జ్ఞానం మాత్రమే నిలిచి ఉంటుంది అనే దార్శనికతను వ్యక్తికరించాడు. మానవ సమైక్యతను కాంక్షిస్తూ 'చెట్టపట్టాల్ పట్టుకొని/దేశస్థులంతా నడవవలెనోయ్/ అన్నదమ్ముల వలెను జాతులు/ మతములన్నీ వేలగావలేనోయ్ - అంటారు.

కులమత పంజారాల్లో కవులు బందీ కాకూడదు. విస్వ నరునిగా కవి హృదయ విశాలత కలిగి వుండాలి. అదేవిధంగా సమాజాన్ని ఉద్ధరించడానికి హితవు పలకాలి. అలాంటి హితవు కవి షాదుషా గుర్రం జాషువా పలికాడు.

**"కుల మతాలు గిచుకొన్న గీతాలచొచ్చి**
**పంజారాన కట్టుపడను నేను**
**నిఖిల లోకమెట్లు నిర్ణయించిన, నాకు**
**తిరుగులేదు విశ్వనరుడ నేను" అంటారు.**

మతము ఎంత దుర్మార్గంగా మనష్యుల మధ్య చిచ్చు పెట్టి అనైక్యతకు దారిచుపుతుందో, మతము మానవ హితాన్ని ప్రోత్సహించకుండా మానవ హననానికి దారి తీస్తుందనే భావనతో 'కవిరాజు' త్రిపురనేని రామస్వామి చౌదరి ఇలా చెప్పారు.

**"మతము ప్రతి దేశమునందు సౌజన్యము, సౌభ్రాతృత్వము**
**సమానత్వమును చిందరవందర చేసి, మానవులను అల్లకల్లోలము జేసి, ప్రపంచశాంతి లేకుండా జేయుటయే కాకుండ**
**మహాపురుషులనెందరినో తన పోత్త పెట్టుకున్నది" అంటారు.**

కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రీ సనాతనవాది. అయినా కుల మతాలను గర్హించాడు. "కుప్పలు బడ్డా కుల భేదాన్ని / కళ్ళానేనసి నురిపిడి జేసి / భారత భూమిపై పాటలు పాడుచు / నీ చేతులతో తూర్పెత్తాలోయ్" అంటూ అగ్రజాతులు ఆత్మల లోపల / అంటూకుపోయిన అస్ప్రృశ్యతని / అతుక్కుపోయిన అంధత్వాన్ని / పోలి కట్టలతో తుడిచేయమని కరుణశ్రీ సంఘానికి పిలుపునిచ్చారు.

ఇట్లా ఎందరో కవులు జాతి సమైక్యతకు కుల మతాలు అడ్డుగా నిలుస్తూ, సంఘ విద్రోహశక్తులు చేతుల్లో పావులుగా సాహిత్యం సువిశాలమైన భావనపటిమతో, లోతైన ఆలోచనలతో ఉండాలి. కనుక సాహిత్యం పాత్ర జీవితమంతా విస్తృతమైంది. సాహిత్యం శాస్త్ర పరిజ్ఞానాన్ని, సాంకేతిక విజ్ఞానాన్ని, హేతుబద్ధమైన ఆలోచన జ్ఞానాన్ని అందించేదిగా ఉండాలి.

మనిషికి అస్తితత్వం కోసం, వ్యక్తిత్వం కోసం, హక్కుల కోసం, ఆకలి తీర్చే మెతుకుల కోసం పోరాటం అనివార్యమైంది. ప్రతిఘటన కీలకమైన చర్యగా మారింది. ఈ మార్పును తీర్పుగా చెప్పాడు డా. సి. నారాయణరెడ్డి ఒక కవితలో "గుండెలు సవాలుజేస్తునాయి / తుపాకి గుండ్లను / తలలు ప్రతిఘాతిస్తున్నాయి / లాఠీల మొనలను మడిమలు ప్రవిహిస్తున్నాయి/ చెరసాలలు మునిగేటట్టు / మేడలు పరాక్రమిస్తున్నాయి / ఉరికొయ్యలు అరిగేటట్టు" అంటూ అభివర్ణించాడు. ఈనాడు సాహితీ వేత్తలు ఎక్కువ మంది కీర్తి వెంట పడ్డారు. కీర్తి సాహితివేట్టల వెంట పడడంలేదు. ఏదో విధంగా దొడ్డిదారినైనా పదిమందికి తెలియాలని, వార్తల్లోకెక్కాలనేది కొందరి కవులు మనోవాంఛ. నలుగురి నోళ్లల్లో నానాలనే దురాశతో

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

రాయకూడని రాతలు రాసి వార్తల్లోకి ఎక్కుతున్నారు. సమాజంలో అల్లకల్లోలాలను సృష్టిస్తున్నారు. ఈ విధా నాన్ని ఎత్తిచూపుతూ నిజమైన కీర్తి / మృత్యు బాహువుల కందలేనిదే/ నిత్యమైన కీర్తి / డప్పులు డబ్బులు కొని తెచ్చే ఆ మెప్పులకేంగానీ / రొచ్చు ఊబ్బిలో ఉబికోచ్చేదే స్వచ్ఛమైన కీర్తి / చిచ్చు అంచుపై నడిచోచ్చేదే మచ్చలేని కీర్తి'' అంటాడు ప్రపంచ పదుల్లో మహాకవి సినారె. ఎందులో మన ముందుతరం కవులు కుల మతాలను నిరసించారు. మానవత్వాన్ని ప్రేమించారు. మంచిని ఆరాధించారు. చౌకబారు కీర్తికోసం వాళ్లెవరు వెంపర్లాడలేదు. పదిమందికి తెలియాలంటే సమాజంలో పాపులర్ కావాలంటే సామాజిక రుగ్మతలను ఎండగట్టె నిజాయితితో కూడిన కవిత్వం రాయాలి. చీప్ పాపులారిటీకోసం పాకులాడే సాహితీవేత్తలు వివాదాస్పదమైన, కుల మతాల్లో కుమ్ములాటలు పెట్టె రచనలు చేస్తుంటారు. అవి వారి స్వార్థానికి పనికివచ్చినా సమాజానికి చేటు తెస్తాయి. పాత పుండు కోతిపుండవుటుంది.

సాహిత్య రంగంలో సాహితీవేత్తలకు సమాజం యెడల ఒంటి కంటి చూపు పనికిరాదు. కవులు రచయితలు విశాలమైన దృక్పథం కలిగి వుండాలి. శాస్త్రీయమైన, హేతుబద్ధమైన, సైద్ధాంతిక అవగాహనతో నడుస్తున్న కాలాన్ని అర్థం చేసుకుంటూ మెలకువగా సాహితీవేత్తలు కలం కదపాల్సి వుంది. నిరాధారమైన పరనిందలు, అసత్య ప్రచారాలు, సాహిత్యాన్ని దిగాజర్చుతాయే కాని స్మజాలంలో నిలదొక్కుకొని నిలువజాలవు. కల మాట వర్గ విషమ్యాలను ఎగదోసే రాతలు పనికిరావు. అవి సాహితీవేత్తల వ్యక్తిత్వాన్ని దిగాజార్చుతున్నాయి. దళారీ రాజకీయ వర్గాల జోక్యంతో సాహిత్య రంగంలో రేగిన వివాదం కోతిపుండై కూర్చుంటుంది. సమాజంలో అమాయకుల హననానికి కరణవౌతుంది. సాహిత్య విలువలకే మచ్చ అవుతుంది.

ప్రపంచీకరణ, అగ్రరాజ్యాల వ్యాపార సుస్థిరతను కాపాడేందుకు బడుగు బలహీన దేశాల్లో వస్తు వ్యామోహాన్ని పెంచింది. మనిషి అనుబంధాలన్నీ ఆర్థిక బంధాలుగా మర్చివేయబడ్డాయి. దేశంలో చన్న పెద్ద తేడాలేకుండా జనమంతా డబ్బు జపం చేస్తున్నారు. నీతి నియమాలకు నైతిక విలువలకు తిలోదకాలిచ్చారు. మనిషి అంటే డబ్బు అనే జబ్బుకు లోనై సమాజం అవినీతితో కుళ్లిపోతుంది. నేటి సాహితీవేత్తలు ఈ విషయాల్ని పరిగణనలోకి తీసుకుని సామాజిక విధ్వంసక మూలాలను ఎత్తిచుపాల్సి వుంది. మనిషికి అక్రమార్జనే ధ్యేయంగా సాహితీవేత్తలమీద వుంది. అన్ని రంగాల్లో అట్టుడికి పొత్తున అవినీతిని ఎండగట్టె చైతన్యాన్ని సాహిత్యం అందించాలి. ఏది ఏమైనా సాహిత్యవేత్తలు వాళ్ళ ఎథిక్స్ ను విడనాద కూడదు. సాహిత్యం ఎప్పుడూ సమాజంహితాన్ని కోరుతుందనే సత్యాన్ని సాహితీవేత్తలు మరచిపోరాదు.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# రామాయణం మహాభారతంలోని పూర్వ గాధలు - అగస్త్యుని పూర్వగాధ

– యం. సుధ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు జిల్లా.

సాహిత్యము ఆవిర్భవించటానికి రామాయణ మహాభారతాలే కారణం అంటారు. రామాయణం, మహాభారతంలో ఉన్న చిన్న చిన్న కథలే ఈ సాహిత్యానికి జీవం పోశాయి. ఆది కవి నన్నయ మొదలుకొని ఇప్పటివరకు ఎందరో సాహిత్య కవులు కథలు, నాటకాలు, నాటికలు రాయడానికి ఈ రామాయణ, మహాభారతాలే కారణం అని చెప్పవచ్చును. రామాయణం, మహాభారతంలోని కొన్ని పూర్వ గాధలను పరిచయం చేస్తాను.

**జననం :**

సూర్యవంశజుడైన ఇక్ష్వాకుని కుమారుడు కిమి అతడు రాజ్యాధికారాన్ని చేపట్టే ముందు ఒక గొప్ప యాగం తలపెట్టి వశిష్టుని ఆ కార్యభారాన్ని నిర్వహించమని కోరగా అదే సమయంలో ఇంద్రుడు చేసే యాగానికి వశిష్టుడు వెళ్ళవలసి వుండి అంగీకరించలేదు. అందుకు కిమి కోపపడింది. గౌతమ ముని కుమారుడైన సతానందుని సహాయంతో ప్రారంభించగా వశిష్టుడు కిమిని అతని శరీరం నుండి జీవి బయటకు పోవునట్లు శపించాడు. కిమి కూడా అదే విధంగా వశిష్టున్ని శపించాడు. ఆకాశంలో శరీరం లేని వశిష్టుడు సంచరిస్తూ బ్రహ్మను ఓ శరీరాన్ని కోరగా మిత్రా వరుణులకు జన్మిస్తావని అభయమిచ్చెను. మిత్రావరుణులు ఒకే శరీరంతో సంచరిస్తూ సముద్రపు ఒడ్డున అందాల ఊర్వశిని చూసి ఆమెను కౌగిలించుకొనగా వశిష్టుని అంశ ఊర్వశి గర్భమునజేసెను. ఆ తర్వాత మిత్రావరణులు విడివడి ఎవరి శరీరాకృతి వారు ధరించిరి. వర్ణుడు ఊర్వశిని మొహించగా ఆమె తిరస్కరించి మిత్రుని మాత్రమే అంగీకరించెను. అది చూసిన వర్ణుడు అతి మొహంతో వీర్యస్కలనం చేసుకొనెను. అది చూసిన ఊర్వశి వర్ణుడి పై మోహం చెందడం వల్ల ఆమె గర్భంలోని మిత్రాస్కలనం కూడా భూమి పై పడెను. వీరి వీర్యాలను కుండలో భద్రపరచగా కొన్నాళ్ళకు అది విడివిడి ఇద్దరు పిల్లలు జన్మించారు. వారే అగస్త్య వశిష్టులు.

**వివాహము :**

మహాభారతం అగస్త్యుడు చాల కాలము బ్రహ్మచర్యమునే అనుసరించెను. ఒకనాడు అగస్త్యుడు అడవిలో సంచరించుచుండగా తలక్రిందులుగా వ్రేలాడుతున్న దంపతులను చూసి కారణమేమని అడుగగా తన వంశము వాడు అయిన అగస్త్యుడు వివాహం చేసుకోకుండా ఉన్నాడు. అందుకని మాకు ముందు గతి లేక ఉన్నాము అంటారు.

అగస్త్యుడు దీనిని గ్రహించి తన వరప్రసాదముగా జన్మించిన లూపాముద్రను తనకిచ్చి వివాహము చేయమని విదర్భరాజును కోరెను. కురూపి అయిన అగస్త్యునికి తన కుమార్తెనిచ్చుటకు అంగీకరించలేదు. లూపాముద్ర అందుకు అంగీకరించి అగస్త్యుని వివాహమాడెను.

అగస్త్యునికి మన్మధ తాపంతో తన భార్య లూపాముద్రను కలవదలచెను. అందుకు ఆమె నిరాకరించి ఈ నార చీరతో అలంకారము ఆభరణములు లేనిదే అంగీకరించక వాటిని కోరెను. అగస్త్యుడు అందుకు ఉపక్రమించి శృతపర్చుడను రాజు దగ్గరకు వచ్చెను. అతని వద్ద తగినంత ధనము లేక ఇద్దరు కలిసి ప్రదశ్యుని వద్దకు పోయి అక్కడ సరిపడ ధనము లేక ముగ్గురు కలసి త్రసధస్యుడను రాజు దగ్గరకు పోయిరి. అక్కడకు

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

సరిపడ ధనము లేక ఇల్వలుడి వద్ద ఎక్కువ ధనం కలదని వాని దగ్గరకు పోయిరి. ఇవ్వలుడువాతాపి అను రాక్షసుని మేకను చేసి వీరికి ఆహారముగా పెట్టెను. ఇది గమనించిన అగస్త్యుడు "వాతాపి జీర్ణం జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం" అనగానే వాతాపి జీర్ణం అయ్యెను. ఇది ఇల్వలుడు బ్రాహ్మణులను చంపుటకు పన్నాగము ఇల్వలుడు దీనికి భయపడి తన దగ్గర ఉన్న సంపదను, ఆభరణములను అగస్త్యునికి ఇచ్చి పంపించెను. ఆగస్త్యుడు వాటిని తన భార్య లూపాముద్రకిచ్చి తన కోరిక తీర్చుకోనగా వారికి ధృడస్తుడను కుమారుడు, రాజస్వి అను పుత్రిక కలిగెను.

**అగస్త్యుని శక్తి :**

నారధుని సలహ మేరకు వింధ్యా పర్వతములు తమ శిఖరములను ఆకాశమునంటునట్లు పెంచి మేరు పర్వతము గర్వము అణచదలచెను. అందువల్ల సూర్య చంద్రులు ప్రయాణమునకు అంతరాయము కలిగి భూ మండలమంతయు అంధకారములు అలుముకోనెను. దేవతలు వచ్చి వింధ్య నడుగగా అది తిరస్కరించెను. అప్పుడు దేవతలు అగస్త్యుని శరణు వేడిరి. అగస్త్యుడు వింధ్యను చేరి నేను దక్షిణ పదమునకు పోవలయును దారి ఇవ్వమని కోరగా వింధ్య భయభ్రాంతులై దారి వదిలెను. తరువాత అగస్త్యుడు దక్షిణా పదము నుండి తిరిగి రాకుండుటచే ఆ దారి ఆ దారి అట్లాగే ఉండెను.

నహుషుడు ఇంద్రత్వము నొంది తన భార్య కోరిక పై బ్రాహ్మణులను తన పల్లకి మోయ మనటమే గాక వారిని "సర్ప సర్ప" అని వేధించెను. అందుకు అగస్త్యుడు కోపితుడై నహుషుని మహాసర్పము కమ్మని శపించెను. నహుషుడు తనను శాపవిముక్తుడను చేయుమని అగస్త్యుని ప్రార్ధించగా ధర్మజుని ధర్శనములో అతనికి శాపవిమోచనము కలుగుతుందని చెప్పెను.

★★★

# కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ "ఊబి నాటకం - సమాజహితం"

– మంచాల ప్రేమగీత, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు జిల్లా.

తెలుగు సాహిత్యంలో నాటక రంగానికి విశిష్టమైన స్థానం ఉంది. సాహిత్య ప్రక్రియల్లో 'నాటకం' అత్యంత శక్తివంతమైన సాధనం. తెలుగు సాహిత్యంలో క్రీ.శ 1816 - 1900 సంవత్సరంలో నాటక ప్రక్రియ ప్రారంభమై జల ధారలా ముందుకి ప్రవహిస్తూ, సమకాలీన సమస్యల పట్ల స్పృహను పెంపొందిస్తూ నాటక ప్రక్రియగా రూపు దిద్దుకుంది. నాటకం అనేది వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందిస్తూ సమాజ చైతన్యానికి వారధిగా ఉంటుంది. నాటకాలలో మానవ జీవన విధానాన్ని సంక్లిష్టంగా తెలుపుటకూ, అందులో ఉన్న భావజాలాన్ని గ్రహించ డానికి అవకాశం ఉంటుంది. భరతుని దృష్టిలో నాటకం ఉత్తమమైన రూపకమని తెలుస్తుంది. ఎంతో మంది ప్రముఖులు నిఘంటువులను, కొన్ని గ్రంథాలను పరిశీ లించి ఎన్నో నాటకాలు రచించారు.

నేటి ఆధునిక కాలంలో సమాజహితం కోసం నడుం బిగించిన వారిలో శ్రీకాటూరు రవీంద్ర త్రివిక్రమ్. సమాజ హితమైన సాహిత్యాన్ని నేటి సమాజానికి అందించాలన్నదే రచయిత ప్రధాన ఉద్దేశం. ప్రస్తుత సమాజంలో అగమ్య గోచరంగా వెంటాడి వేధించే సమస్యలను నిర్మూలించి, తన రచనల్లో సమకాలీన సమస్యలపట్ల ఆకర్షితుడై సమాజహితం కోసం చేసిన రచయిత శ్రీ కాటూరు రవీంద్ర త్రివిక్రమ్.

### శ్రీ కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ :

శ్రీ కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ శ్రీమతి అనసూయదేవి, వేంకట సుబ్బారావు పుణ్యదంపతులకు కృష్ణాజిల్లా కాటూరు గ్రామంలో జన్మించారు. తండ్రి వేంకట సుబ్బారావు బహుముఖ ప్రజ్ఞాశాలి మరియు స్వాతంత్ర్య సమరయోధులు. తెలుగు, హిందీ, ఆంగ్లం, సంస్కృత భాషలో సుబ్బారావు గారికి చక్కని పాండిత్యం ఉండేది. ఈ నేపథ్యం రవీంద్ర త్రివిక్రమ్ గారి సాహిత్య జీవితానికి చక్కని పునాదులు వేసింది.

త్రివిక్రమ్‌గారు ఏడుగురు సోదరులు. తండ్రి సంతానంలో వీరు నాలుగవ కుమారుడు. వీరికి ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. త్రివిక్రమ్‌గారికి తమ సోదరీ మణులు మరియు బావగార్లనుండీ సాహిత్యపరంగా విశేష మైన ప్రోత్సాహం ఉండేది. త్రివిక్రమ్‌గారికి వారి పెద్దన్నయ్య నుండి సాహిత్య కృషి అపారమైన ప్రోత్సాహం లభించేది. ఇదివారి సాహిత్య ప్రగతికి మూలకారణంగా త్రివిక్రమ్‌గారు తరచూ చెప్తుంటారు. త్రివిక్రమ్‌గారు తమ రచనా వ్యాసంగానికి ప్రోత్సాహం ఇచ్చినవారిలో శ్రీ విశ్వ నాథ సత్యనారాయణ ఒకరు.

త్రివిక్రమ్ ఎక్కువ సమయం తండ్రి గారితో గడుపుతూ సారస్వత పరిజ్ఞానాన్ని క్రమంగా పెంచు కున్నారు. 1955 సంవత్సరం నుండి రచనా వ్యాసంగం ప్రారంభించారు. సుమారు వందకు పైగా నాటకాలు, కథలు, నవలలు, నాటికలు, కవితలు, వార్తావ్యాఖ్యలు వంటివి రచిస్తూనే ఉన్నారు. 1965, 1971 సంవత్సరా లలో జరిగినయుద్ధాలలో పాల్గొన్నారు. పదవీ విరమణ తరువాత ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదిగా, సాహిత్య సామాజిక సేవాతత్పరతతో జీవన ప్రస్థానం సాగిస్తున్న వీరికి జహీరాబాద్ హిందీ సంస్థవారు "సాహిత్య వాచస్పతి" అవార్డును బహూకరించారు.

### ఊబి నాటకం - ఇతివృత్తం :

వీర్రాజు, ప్రసాదు ఇద్దరు మంచి స్నేహితులు. గొప్ప సంపద కలిగినవారు. వీరిద్దరు ఎప్పుడు మద్యంతోనే జీవితాన్ని గడుపుతుంటారు. కుటుంబాలు గురించి ఏమి పట్టించుకోరు. వీర్రాజు, ప్రసాదుకి బాడీగార్డుల్లా వాళ్ళు చెప్పిందే చేస్తూ వాళ్ళ దగ్గరే ఉంటారు. వీరు కూడ

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

మద్యానికి బానిసైనవారే. వీర్రాజుకి మంచి స్నేహితుడు భాస్కరు అనే వ్యక్తి ఉంటాడు. భాస్కరు మాత్రం భార్యను బిడ్డలను చక్కగా చూసుకుంటూ మంచి ఉద్యోగంలో స్థిరపడతాడు. భాస్కరునికి ఎలాంటి చెడు వ్యసనాలు ఉండవు. భాస్కర్‌కు మరొక స్నేహితుడు కుమార్ ఉంటాడు చాలా మంచి స్వభావం కలవాడు. కుమార్, తన స్నేహితుడు వీర్రాజు, ప్రసాద్ మాయలో పడకుండా ఎప్పటికప్పుడు సలహాలిస్తూ, స్నేహితుడి సన్మార్గం కోసం వివాహం కూడా చేసుకోడు. తన భార్యను చెల్లెలిగా భావిస్తూ, వాళ్ళ ఇంటిలోని ఉండేవాడు. ఒకరోజు వీర్రాజు భాస్కర్‌కు ఫోను చేసి వెంటనే రమ్మంటాడు. అక్కడకు వెళ్ళిన భాస్కర్‌కు మాయమాటలు చెప్పి మద్యం అలవాటు లేకపోయిన బలవంతంగా తాగిస్తారు. అలాగే సిగరెట్ త్రాగడం నేర్పిస్తారు.

ఆరోజు రాత్రి ఇంటికి భయంగా వెళతాడు. భార్యను క్షమాపణ అడిగి మరొకసారి ఆ ''ఊబిలో'' పడను అని ఒట్టేసి చెపుతాడు. ఈ విషయం తెలిసిన కుమార్ ఎంతో కలత చెంది మరొకసారి అటువైపుకి వెళ్ళవద్దంటాడు. అంతలో మళ్ళీ ఫోను మోగుతుంది. అర్జెంటుగా పని ఉందని పిలుస్తారు. మళ్ళీ బలవంతంగా పెగ్గ్ మీద పెగ్గ్‌లు త్రాగించి కుమార్‌కు భాస్కర్ భార్య లలిత మధ్య సంబంధం ఉన్నట్లు కథ రూపంలో చెప్పి, భార్యపై అనుమానం పుట్టిస్తారు. తాగిన మైకంలో భాస్కర్ తన స్నేహితుడైన కుమార్‌ని నా భార్యతో నీకు అక్రమ సంబంధం ఉందని అనరాని మాటలు అంటాడు. ఆమాటలకు కృంగిపోయిన కుమార్ స్నేహితుడుని మంచి మార్గంలోనే ఉంచాలనే ఉద్దేశంతో వివాహం కూడా చేసుకోలేదు. భాస్కర్ నన్ను అపార్థం చేసుకున్నాడని ఇంటి నుండి వెళ్ళిపోయి భాస్కర్‌కు ఒక ఉత్తరంరాసి దానిని తప్పక చదవాలనీ, బాల్యం నుంచీ మనిద్దరం ఒకే మాట, ఒకే బాటగా నడిచిన వాళ్ళము. నీలోనే అమాయకత్వం, ఆవేశం గమనించి ఎప్పటికప్పుడు నిన్ను కాపాడుకొంటూ వచ్చాను. నీ మనసుని ఎవరు విషమయం చేసారో తెలుసు. నువ్వు పసువుగా మారిపోవడం అతి సులభంగా జరిగిపోయింది.

నీలో వివేకం కళ్ళు తెరవాలంటే, నీ కాపురంలో కలతలు నశించాలంటే మన స్నేహంలోని నిజాయితీ శాశ్వతంగా తప్పుకోవాలి. భార్యాబిడ్డలు లేని, ఒంటరి మనిషిని. అందువల్ల నాకెలాంటి నష్టము ఉండని రాసిన లేఖను చూసి భాస్కర్ పశ్చాత్తాపపడి, మిత్రుడుని బ్రతికించడానికి ఎన్నో ప్రయత్నాలు చేసిన కుమార్ గమనించి విషం సేవించి మరణిస్తారు.

## నాటకం - సమాజహితం :

ఏ సంస్కృతి, ఏ కులం అయినా మంచి మార్గంలో నడవాలని సందేశం ఇస్తుంది. మన సమాజంలో ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలని చెపుతుంది. దాని ప్రభావంతో నేటికి మన కుటుంబవ్యవస్థ అనేక దేశాలలో ప్రశంసలు అందుకుంటుంది. భార్యా భర్తల మధ్య అనుబంధం కలకాలం నిలిచి ఉండాల్సి ఉంటుంది. కాని స్నేహితుల ప్రభావం వల్ల మద్యానికి బానిసై కుటుంబాన్ని చిన్నా భిన్నం చేస్తుంది. ప్రతి ఒక్కరికి స్నేహితులు ఉండటం సహజం. వాళ్ళకున్న చెడు వ్యసనాలను ఇరుగు పొరుగు వారిపై ప్రభావం చూపించడం ఎంత వరకు సమంజసం?

ఎలాంటి చెడు వ్యసనాలు లేని స్నేహితులను మద్యపానం అనే ''ఊబి''లో దించి వదిలి వేయడం ఎంత వరకు న్యాయం? ఈ సమాజంలో స్నేహితుల యోగక్షేమాలు కోరుకునేవారు కొందరు ఉంటే, చెప్పుడు మాటలకు బానిసై కట్టుకున్న భార్యను సైతం స్నేహితుడుతో అక్రమ సంబంధం అంట గట్టడం ఈ సమాజంలో ఎంతోమందిని చూస్తూనే ఉంటాము.

ఈ ''ఊబి'' నాటకంలో వీర్రాజు ప్రసాదు భాస్కర్‌ని చెడు వ్యసనానికి బానిసను చేసినట్లే ఎంతో మంది తమ మిత్రులను మద్యానికి బానిసను చేసి కుటుంబ వ్యవస్థకు దూరంగా ఉంటున్నారు. ముఖ్యంగా ఇలాంటి ప్రభావం యువతలపై చూపుతుంది. ఈ నాటకంలో కుమార్ తన

మిత్రుడు భాస్కర్ అపార్థం చేసుకున్నందుకు విషం సేవించగా హాస్పటల్ నుండి భాస్కర్‌కు ఫోను వచ్చి నప్పుడు తన తప్పును తాను తెలుసుకుని స్నేహితుడి వద్దకు రాగా అతనిలో మిత్రుడులేని లోటు కనిపిస్తుంది. పెద్దలు అన్నట్లు "చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం". భాస్కర్ పశ్చాత్తాపంతో చెడు వ్యసనాల నుండి బయట పడతాడు. ఈ ఆధునిక ప్రపంచంలో ఎంతో మంది ముఖ్యంగా మద్యానికి, స్మోకింగ్‌కి అలవాటు పడి చిన్న వయస్సుల్లోనే నిండు నూరేళ్ళ జీవితాన్ని వ్యర్థం చేసు కుంటున్నారు. మనకున్న చెడువ్యసనాలను ఇరుగు పొరుగు వారిపై ప్రభావం చూపకుండా వాళ్ళ వ్యక్తిత్వానికే వదిలేస్తే సమాజం కొంత వరకైనా బాగుంటుందని చెప్పవచ్చు.

**ఉపసంహారం :**

శ్రీ కాటూరు రవీంద్ర త్రివిక్రమ్‌గారు సమాజహితానికి సంబంధించిన అనేక నాటకాలు రాశారు. ఈ నాటకం చదివిన ప్రతీ ఒక్క పాఠకుల హృదయాలలో కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి. ''మద్యం సేవించడం హానికరం'' అంటూనే దాని మత్తులో మునిగిపోయే వాళ్ళకు పరి ష్కారం, సంఘర్షణాత్మక అంశాలు ఈ "ఊబి" నాటకంలో ఉన్నవి. సాహిత్య పరంగా ఈ నాటకాన్ని అధ్యయనం చేసినప్పుడు సమాజహితంగా ప్రతి ఒక్కరినీ ఆలోచింప చేస్తుంది. ఈ విధంగా "ఊబి" నాటకం ద్వారా రచయిత తాను ఆశించిన సమాజహితాన్ని సాధించుటలో సఫలీ కృతులయ్యారని చెప్పవచ్చు.

★★★

# పరుచూరి వెంకటేశ్వరరావుగారి నాటకాలలో సామాజిక కాంక్ష

– **బి. మేరీకుమారి,** తెలుగు శాఖాధ్యక్షులు, జె.యం.జె. మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), తెనాలి.

'సహితస్య భావం సాహిత్యం' అంటే సాహిత్యము సమాజ హితమును కోరుకునేది. ఈ సాహిత్యం నాటకాలు, కథలు, కావ్యాలు, కథానికలు, కవితలు, వ్యాసాలుగా అనేక రకాలుగా వుంటుంది. సమాజంలో మార్పు రావడానికి కవులందరు తమ బాణితో తాము ఎన్నుకున్న అంశాన్ని వివిధ రకాలుగా చూపించారు. అలాంటి వారిలో పరుచూరి వెంకటేశ్వరరావు ఒకరు. వీరు నటుడు, రచయిత, అనేక సినిమాలకు మాటల రచయితగా పేరుపొందారు. వీరు రాసిన నాటకాలు సినిమాలుగా కూడ తీయటం జరిగింది. ఈయన రాసిన నాటకాలలో సమాజంలో వున్న దురాచారాన్ని ఎత్తి చూపుతూ దానికి మార్గం కూడ చూపించిన వ్యక్తి.

సమస్యా? నీకు నూరేళ్ళు! నాటకంలో వరకట్నం అనేది వంద సంవత్సరాల నుండి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారమని దాన్ని రూపుమాపాలనే ఉద్దేశ్యంతో రచయిత ఈ నాటకం రాశారు.

అన్నపూర్ణ నాటకంలో కథానాయక, నాయకుడు, తాను డిగ్రీ చదువుకుంటుంది. సమాజంలో మార్పు తీసుకురావాలని, ఆలోచనలతో, అభ్యుదయ సంఘాన్ని స్థాపిస్తుంది. ఈ సంఘం యొక్క ఆశయాలు, వరకట్నం తీసుకోకుండా, వర్ణాంతర వివాహాలు జరిపించడం తన క్లాసుమేట్, వేరే వర్ణానికి చెందిన వివేకానందుని వివాహం చేసుకుని సంస్థ ఆశయాలకు నాంది పలకాలనుకుంటుంది. వివేకానంద ఇంటిలో తల్లిదండ్రులకు ఎదురు చెప్పలేక మేనమామ కూతురిని వివాహం చేసుకుంటాడు. నా ప్రమేయం లేకుండా పెండ్లి పనులు జరిగిపోయాయి. పెద్దవాళ్ళు కులాంతర వివాహానికి అంగీకరించలేదు అని రాసిన ఉత్తరాన్ని అన్నపూర్ణ మేనత్త కొడుకు గోపాలం చదివి అన్నపూర్ణ ప్రేమ గురించి వాకబు చేసినప్పుడు 'నేనతనిని ప్రేమించలేదు, అభిమానించాను. ఎంతోమంది మహాపురుషుల ఆశయాల్ని ఆచరణలో పెడదామని ప్రయత్నం చేశాను గాని, వెఱ్ఱిగా అతనివెంట బడలేదు. అని నిక్కచ్చిగా చెబుతుంది. గోపాలం నన్ను వివాహం చేసుకోవచ్చుగదా అని అడిగినప్పుడు మన ఇద్దరిది ఒకే కులము అంటుంది. ఆమె మాటలకు విలువ ఇచ్చి జోగయ్య కూతురును వివాహం చేసుకుంటాను అన్న గోపాలంతో మా సంస్థ నీకు ఉద్యోగం చూపిస్తుంది అని చెప్తుంది. నీవు జైలుకు వెళతావని నిన్ను పెండ్లి చేసుకోవటంలేదు. మీ చెల్లెలు పెండ్లికి నీవు జైలుకు వెళ్ళటానికి నీవు సిద్ధపడ్డ విషయం నాకు బాగా నచ్చింది అని సాంబశివరావుతో చెప్తుంది. నలుగురిలో నవ్వుల పాలవటం ఇష్టంలేక సాంబశివరావుని అల్లుడుగా చేసుకోవటానికి ముందు ఇష్టపడి, అన్నపూర్ణ అబద్ధం చెప్పిందని తెల్సుకుని, అతనిని చంపటానికి వెనుకాడడు. అతడుకు పెట్టిన ప్రసాదంలో విషం కలుపుతాడు. నీలకంఠం చేసిన దానికి అమాయకుడైన ఆనంద్ చనిపోతాడు. అందుకే సాంబశివరావు అన్నపూర్ణను ఆదర్శానికి ముగింపు ఉండకూడదు. ఈ ప్రాణం లేని శవం సాక్షిగా మన పెండ్లి జరుగుతుందని చెప్తాడు.

ఈ నాటకం పరిశీలించి నట్లైయితే అభ్యుదయ భావాలు కలిగిన యువతిగా అన్నపూర కన్పిస్తుంది. తాను స్థాపించిన సంఘానికి తానే నాందిగా ఉండాలని ఏరి, కోరి సాంబశివరావు వివాహం చేసుకుంటుంది. వరకట్నం దురాచారమును, కులాంతర వివాహాన్ని ప్రోత్సహించాలని

రచయిత తన అభిప్రాయాన్ని అన్నపూర్ణ చేత చెప్పించడం జరిగింది.

## సమాధికడుతున్నాం - చందాలివ్వండి :

ఈ నాటకంలో చంద్రయ్య కథానాయకుడు, చదువుకున్నవాడు. తనప్రాంత ప్రజలు, తనవారు బాగుపడాలని ఎన్నికలలో నిలబడాలని సిద్ధమౌతాడు. పార్టీ హైకమాండ్ వారు యం.యల్.ఏ. సూరయ్యకు సీటు ఇవ్వకుండా తక్కువ కులం వాడైన చంద్రయ్యకు టిక్కెట్టు ఇవ్వాలని నిర్ణయించుకుంటారు. సూరయ్య చంద్రయ్యను ఎన్నికలలో నుండి తప్పించాలని చంద్రయ్య గూడెం వాళ్ళతో మీటింగ్ పెట్టి అందరికి సారాయి పోయించి మాట్లాడిస్తాడు. ముల్లును ముల్లుతో తీయమన్నట్లు ఆ సభకు అధ్యక్షుడుగా చంద్రయ్య తండ్రి పున్నయ్యను చేస్తాడు. వారందరు త్రాగిన మత్తులో ఉండగా వేలిముద్రలు వేయించి సూరయ్య గారికీ సీటు ఇవ్వాలని హైకమండ్‌కు పంపిస్తాడు. దీనిని బట్టి సూరయ్య ఎంత ఆలోచన పరుడో అర్థం అవుతుంది. చంద్రయ్య తన వాళ్ళకి, ప్రజాస్వామ్యం గురించి, ఓటుహక్కు గురించి ఉపన్యాసాలు చేసినా, వారు పట్టించుకోరు. నీవు ఇంతగా చదువు కోటానికి ఆ సూరయ్య దేవుడికి, మనము చేసేది ఏముంది. ఆయన ఒక్క ఓటేకదా అని పున్నయ్య, కొడుకును అడగటంతో అతని అమాయకత్వం బయట పడుతుంది. ఒక్క అర్జునుడు మాత్రము చంద్రయ్య మనవాడు మన మంచికోసం చెప్తున్నాడు అతని మాట వినండి అని చెప్పినా, ఎవ్వరూ పట్టించుకోరు. సూరయ్య చంద్రయ్యతో ఎన్నికలలో నిలబడటానికి కావల్సింది మతం, కులం, డబ్బు అని చెప్తూ మన ఇద్దరి మతాలు ఒకటే కనుక తేడాలేదు. నీ కులం వాళ్ళు ఎంతమంది ఉన్నారో నా కులం వాళ్ళు కూడ అంతేమంది ఉన్నారు. ఇహపోతే డబ్బు - అవి నీకన్న నాకు ఎక్కువ అందువల్ల నేనే గెలుస్తాను అంటాడు.

పారిజాతం కూడ సూరయ్యవల్ల నష్టపోయానని, తనను పావుగా వాడుకుని పైకి వచ్చాడని, అతనివల్ల తన జీవితం నష్టపోయిందని చెప్తుంది. అతడు యం.యల్.ఏ.గా ఉండి ప్రజలకు చేసింది ఏమీలేదని, అతని భార్యను ఆరోగ్యపరంగా ఫారిన్‌లో చూపించటం, కొడుకును ఆస్ట్రేలియాలో చదివించటం ఈరెండే చేశాడని చెప్తుంది. సూరయ్య ఎన్నికలలో నిలబడనని, పోటీ నుండి తప్పుకుంటున్నానని చంద్రయ్యతో చెప్తాడు. అమాయకుడైన చంద్రయ్య అతని మాయమాటలు నమ్మి పార్టీ ఆఫీసులో కూర్చోపెట్టి ప్రచారానికి వెళ్తాడు. చంద్రయ్య వెళ్ళటంతో తన మనుష్యులైన కోటేశుతో గూడెంను తగలబెట్టి, గూడెం ప్రజలు చంద్రయ్యకు ఓటు వెయ్యరనే ఉద్దేశ్యంతో చంద్రయ్య గూడెంను తగలబెట్టాడని కోటేశుతో అబద్ధ సాక్ష్యం చెప్పిస్తాడు. రాము, అంతయ్య సూరయ్య మాట ప్రకారం చంద్రయ్యను కొట్టుకుంటూ తీసుకువచ్చి సూరయ్య కాళ్ళ దగ్గర పడేస్తారు. సూరయ్య తన కాళ్ళతో చంద్రయ్య గొంతును నలుపుతూ ఉండగా ప్రజాస్వామ్యం ధనవంతుడి కబంద హస్తాలలో ఉన్నదని చెప్తూ, నేను ఓడిపోయాను అని ఒప్పుకుంటాడు. ఏమీ తెలియనట్లు చంద్రయ్య మంటలలో పడి చనిపోయాడని, అతని సమాధికి చందా వసూలు చేస్తాడు.

మొదటి నుంచి పాలేరుగా పనిచేస్తున్నవాళ్ళు. వాళ్ళ చేత ఎంతపని చేయించుకున్నారో వారు వారికి ఏమి ఇస్తున్నారో తెలిసికోవడం లేదు. తమ కులం వాడే మిమ్మల్నందర్ని బాగుచేస్తాను, మీ జీవితాలు మారుస్తాను అని చెప్పినా విన్పించుకోరు. తమ అజ్ఞానం వల్ల ఆ ధనవంతుడే తమకు దిక్కు అని అతని మాట నమ్మి వారి గొయ్యి వారు తీసుకుంటున్నారు. ఇలా సూరయ్య లాంటి యం.యల్.ఏ. లు మన సమాజంలో ఉన్నారని వారిని గుర్తించి మనము ఓటు వెయ్యాలని రచయిత ఉద్దేశ్యం. చంద్రయ్య లాంటి చదువుకున్న వాడిని తన వారిని పైకి తీసుకురావాలని తలంపుతో ఉన్నవారిని గుర్తించి ఓటు వేయమంటాడు. అంతేగాక మనకున్న ఓటు హక్కును ఒక ఆయుధంగా వాడుకొని సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తి ఎన్నుకోవాలని ఈ నాటకం తెలియజేస్తుంది.

★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# స్త్రీవాద కవిత్వం - మహిళా సాధికారిత

– మామిడి మౌనిక, పరిశోధక విద్యార్థిని, తెలుగు విభాగం, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం.

## ప్రవేశిక :

తెలుగు సాహిత్యం ఎంతో విశిష్టమైన చరిత్రగల అత్యంత ప్రాచీనమైనది. నాటి ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక యుగం వరకు ఎందరో కవులు, ఎన్నో రచనలు, వివిధ ప్రక్రియలు, విభిన్న ఉద్యమాలు, అనేక కళా రూపాలతో వెల్లివిరిసిన అమూల్యమైన సంపద మన తెలుగు సాహిత్యం. అంతేకాదు "హితేన సహితస్య భావ సాహిత్యం" అని సాహిత్యానికి ఒక నిర్వచనం చెప్పబడింది. అంటే హితాన్ని బోధించేది, ధర్మాన్ని ఉపదేశించేది, ధర్మాది సకల శాస్త్ర రహస్యాలతో కూడింది సాహిత్యం అని చెప్పవచ్చు. సమాజంలో ఏర్పడిన అనేక సమస్యలే సాహిత్యంలో వివిధ ఉద్యమాలుగా రూపుదిద్దుకోవడానికి ప్రధాన ఆధారాలుగా నిలిచాయి.

## ఉద్దేశ్యం :

తెలుగు సాహిత్యంలో వచ్చిన అనేక ఉద్యమాలలో స్త్రీవాద ఉద్యమం విశిష్టమైంది. ఏ ఉద్యమం రావడానికైనా ప్రధాన కారణంగా ఆనాటి సమాజంలో గల సమస్యలు, పరిస్థితులు ప్రధానంగా నిలుస్తాయి. సమాజాన్ని సంస్కరించేందుకు వచ్చిందే సంఘసంస్కరణ ఉద్యమం, భారతదేశ గొప్పదనాన్ని చాటిచెప్పింది జాతీయోద్యమం, దళితులు వారి సమస్యల పరిష్కారానికి చేసిన పోరాటం దళిత ఉద్యమం. ఈ విధమైన బాటలోనే కొనసాగిన ఒక విలక్షణమైన ధోరణితో నడిచింది స్త్రీవాద ఉద్యమం. తెలుగుసాహిత్యంలో స్త్రీవాద ఉద్యమాన్ని ప్రతిభింబిస్తూ అనేక నవలలు, కథలు, నాటకాలు, వ్యాసాలు, కవిత్వాలు రచింపబడ్డాయి. స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యను, స్త్రీ ప్రాధాన్యతను, స్త్రీవాద కవిత్వం ద్వారా మహిళా సాధికారతను తెలియచేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

## స్త్రీవాద కవిత్వం :

1980 సం॥రానికి స్త్రీవాద ఉద్యమం ఒక నిర్దిష్టమైన రూపం పొందినప్పటికీ అంతకు ముందునుంచే స్త్రీవాద చైతన్యం అనేక ఉద్యమాలలో భాగస్వామ్యం పొందినది. 1975 సం॥రాన్ని ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) "మహిళా సంవత్సరం"గా ప్రకటించింది. అదేవిధంగా 1975 - 85 దశాబ్దాన్ని "మహిళా దశాబ్దాం"గా ప్రకటించింది. 2001వ సం॥రంను భారతప్రభుత్వం మహిళా సాధికారిత సంవత్సరంగా ప్రకటించి, అనేక సంక్షేమ పథకాలను రూపొందించింది. 1980 తరువాత స్త్రీవాద సాహిత్యం విస్తృతంగా వ్యాపించింది. 1972 ఓల్గా వ్రాసిన "ప్రతీ స్త్రీ ఒక నిర్మల కావాలి" తెలుగు సాహిత్యంలో స్త్రీవాదానికి ప్రారంభంగా భావించవచ్చు. 1990లో త్రిపురనేని శ్రీనివాస్ సంకలనం చేసిన "గురిచూసి పాడేపాట" తెలుగులో మొట్టమొదటి స్త్రీవాద కవితా సంకలనంగా చెప్పవచ్చు. ఎందరో కవయిత్రులు, కవులు తమ కవితల ద్వారా స్త్రీవాద ఉద్యమాన్ని ప్రోత్సహించారు.

## స్త్రీ జన్మ :

ఆడపిల్ల పుట్టడమే పెద్ద పాపంగా భావించే ఈ సమాజాన్ని గురించి "శ్రీమతి" గారు వివరిస్తూ...

**నేనమ్మలో ఉన్నప్పుడు - నేను కావాలని అమ్మ కోరుకుంటున్నట్లు**
**నాన్నకు తెలియగానే - ఈడ్చి చెంపగలగొట్టిన నాన్న దెబ్బకి**
**నేనెవరో నాకు తెలిసింది - నేనొక స్త్రీ ని**
**నేనొక నిషిద్ధ జీవిని - మొన్నటిదాకా నా నవ్వు నిషిద్ధం**
**నిన్న నా చదువు నిషిద్ధం - నేడు నా బ్రతుకు కూడా నిషిద్ధం.**

ఆడపిల్ల పుడుతుందని తెలిసినా, ఆడపిల్ల పుట్టినా బాధపడే పితృస్వామ్యక వ్యవస్థను శ్రీమతి వివరించారు.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

స్త్రీ జీవితమంతా ఎల్లప్పుడు ఆంక్షలతోనే కొనసాగిపోతూ వుంటుంది. అమ్మాయి చదువు చదివినా తప్పే, నవ్వినా తప్పే, చివరికి స్త్రీకి జీవించే హక్కు కూడా ఇవ్వడం లేదనే ఆవేదన ఈ కవితలో కనిపిస్తుంది. స్త్రీ తన పుట్టుకలోనే వివక్షతను చూసి, అది జీవితం చివరి వరకు ఉండే విధానాన్ని ఇటువంటి ఎన్నో కవితలు తెలియచేస్తు న్నాయి. మారుతున్న సమాజ పరిస్థితులకు అనుగుణంగా ఆడపిల్ల పుట్టడం గర్వంగా భావించే ఈ రోజులలో కూడా, ఆడపిల్ల పుట్టిందని బాధపడేవారు లేకపోలేరు.

## స్త్రీ వివాహం :

స్త్రీ తన వివాహం తరువాత ఎన్ని విధాలుగా తన జీవితాన్ని గడుపుతుందో "హైమావతి" గారు వివరిస్తూ...

**కుక్కర్ విజిల్స్‌తోనే మనోజ్ఞ సంగీతం వింటాను**
**పతిదేవుని టేబుల్‌పై కాఫీ కప్పుగా**
**మీల్స్ కేరియర్‌గా, పిల్లల లంచ్ బాక్స్‌లుగా**
**బహుపాత్రాభియనం పోటీలో నా చేతులకెప్పుడు ఫస్ట్ ప్రైజే**

వివాహం తరువాత స్త్రీ చేసే పనులన్నింటికి కూడా చక్కని కవితలో వివరించారు హైమావతి పెళ్ళైన తరువాత స్త్రీ కుటుంబ సేవకే ఎక్కువగా పరిమితమవ్వాల్సి వస్తుంది. భర్తకు సేవలు చేస్తూ, పిల్లల సంరక్షణా భాధ్యత స్వీకరిస్తూ, ఇంటి పనులు నిర్వహిస్తూ స్త్రీ ఎప్పుడు బహు పాత్రాభినయం చేస్తుంటుంది. కుటుంబ నిర్వహణ మరియు సమాజ అభివృద్ధిలో స్త్రీ తనవంతు ముఖ్య పాత్ర పోషిస్తుంది. అందువలనే స్త్రీ సంబంధిత పథకాలు అమలుపరిచి, స్త్రీ సంక్షేమానికి కృషి చేసినప్పుడు అది సమాజ సంక్షేమానికి కూడా దోహదపడుతుంది.

## వంటిల్లే ప్రపంచం :

మన కుటుంబ వ్యవస్థలో గల చాకిరి విధానాన్ని గురించి "విమల" గారు వివరిస్తూ

**మా అమ్మను చూస్తే గరిటలానో, పెనంలానో ఉంటుంది**
**అసలు మా అమ్మే నడుస్తున్న వంటగదిలా ఉంటుంది**
**ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి**
**అయినా చివరకు వంటింటి గిన్నెలన్నింటిపైనా మా నాన్నపేరే**

స్త్రీవాద కవిత్వంలో స్త్రీ కుటుంబ సమస్యలపై, హింస లపై, స్త్రీ ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక కవితలు వచ్చాయి. దానిలో భాగంగానే విమల గారు స్త్రీ కుటుంబంలో పడే హింసకు వంటిల్లును ఒక ఉదా హరణగా తీసుకొని "వంటిల్లు" అనే కవిత రాశారు. స్త్రీ తన కుటుంబంలో జరిపే వెట్టి చాకిరి విధానానికి వంటిల్లు ప్రత్యక్ష నిదర్శనంలా కనిపిస్తుంది. ఆడవారి జీవితంలో సగ భాగం వంటింట్లోనే సరిపోతుందంటే ఆశ్చర్యపడనవసరం లేదు. అంతగా వంటింటికి స్త్రీ అంకితమైనప్పటికీ ఆధిపత్యం మాత్రం పురుషునికే ఉం టుందని విమల తెలియచేసారు.

## పురుషాధిక్య సమాజం :

స్త్రీ పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు తన జీవిత మంతా పురుషాధీనమేనని ఈ కవిత వివరిస్తూ

**బాల్యం నుండి బానిసత్వాన్ని జీర్ణించుకొని - బానిస గానే పెళ్ళి చేసుకొని**
**యవ్వనాన్ని కూడా బానిసత్వంగా - భర్త ముందుంచి బ్రతుకీడుస్తుంది**
**మృత్యువుతో వణుకుతున్న - వృద్యాప్యాన్ని కూడా**
**తన బిడ్డల చేతుల్లో పెట్టి - తను బానిసగానే తనువు చాలిస్తుంది**

ఈ సృష్టిలో ఆమె స్వేచ్ఛగా బ్రతికేది తల్లి కడుపులో మాత్రమే...

స్త్రీ జీవితమంతా కూడా పురుషుని ఆధిక్యతతోనే కొనసాగిపోతుంటుంది. పుట్టినప్పటి నుండి తండ్రి ఆధీనంలో, పెళ్ళి తరువాత భర్త ఆధీనంలో, వృద్ధాప్య చివరిదశలో కూడా తన కొడుకు ఆధీనంలో స్త్రీ తన జీవితాన్ని కొనసాగిస్తుంది. స్త్రీ ఏం మాట్లాడాలో, ఏం మాట్లాడకూడదో కూడా పురుషుని ఆజ్ఞలు అనుసరించే ఉంటాయి. అందుకేనేమో స్త్రీ ఈ సృష్టిలో స్వేచ్ఛగా

బ్రతికేది తల్లి కడుపులో మాత్రమేనని కవి భావించారు. స్త్రీ జననం నుండి మరణం వరకు కూడా అనుభవించే అనేక సమస్యలలో వివిధ కవితల ద్వారా స్త్రీవాదం తెలియచేసింది.

## స్త్రీ ప్రాధాన్యత :

స్త్రీవాద రచయిత్రులు, కవులే కాకుండా ఇతర కవులు కూడా స్త్రీ ప్రాధాన్యతను గుర్తించి, వారి రచనల ద్వారా తమ అభిప్రాయాలను తెలియచేసారు. ఎందరో ప్రసిద్ధ కవులు తమ రచనల ద్వారా సమాజంలో స్త్రీ ఆవశ్యకతను వివరించారు. వీరు స్త్రీ గొప్పదనాన్ని, ఆమె ప్రాధాన్యతను, తన గుర్తింపును గురించి అనేక పాత్రల ద్వారా పరిచయం చేశారు.

ఆరుద్రగారు స్త్రీజాతి పట్ల తన విధేయతను తెలియచేస్తూ ...

**"చూలాలినెవరినైనా చూడగానే నేను**
**జోడిస్తాను చేతులుఏ పూజిస్తాను మనసులో**
**మానవజాతి ఇక మరణించబోదని**
**మౌనంగా హామీ ఇస్తుంది ప్రతీ గర్భవతి"**

చలం గారు స్త్రీ యొక్క గుర్తింపును వివరిస్తూ...

**"స్త్రీకి శరీరముంది, దానికి వ్యాయమం ఇవ్వాలి**
**ఆమెకు మెదడు ఉంది, దానికి అనుభవం ఇవ్వాలి"**

శివసాగర్ గారు ప్రతీ రంగంలో లాగానే ఉద్యమాలలో కూడా స్త్రీ పాల్గొనాలని ఆహ్వానిస్తూ ...

**"ఆకాశంలో సగం నీవు సగం నేను**
**మనమిద్దరం కలిసి ఉద్యమిస్తే ఉప్పెన**
**విప్లవిస్తే విజయం".**

## మహిళా సాధికారిత - సంస్కర్తల కృషి :

స్త్రీవాద ఉద్యమానికి స్త్రీలే ప్రధానంగా అధిక శాతం ఉండి సాహిత్యాన్ని వికసింపచేసిన, వీరితోపాటు కొందరి పురుషుల రచనలు కూడా స్త్రీ అభ్యున్నతికి కృషి చేసాయి. దీనిలో కందుకూరి వీరేశలింగం ప్రథమంగా చెప్పదగిన వారు. స్త్రీ అభ్యున్నతికి కృషి జరిపి వితంతు పునర్వివాహాలు, స్త్రీల కోసం పత్రికల ఏర్పాటు, బాలికా పాఠశాలలు, మహిళా కళాశాలలు ఏర్పాటు మొదలగునవే కాకుండా వీరి రచనలు కూడా స్త్రీ ఉన్నత స్థానాన్ని కాంక్షించాయి. తరువాత గురజాడ అప్పారావు సాహిత్యం, నేటి స్త్రీ సమస్యలను కళ్లకు కట్టినట్లుగా చూపింది. స్త్రీ ఆవశ్యకతను గుర్తించి, స్త్రీ అభివృద్ధిని నిత్యం కాంక్షించి, తన సాహిత్యమంతటిని స్త్రీ అభ్యున్నతికి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి చలం. పురిపండ అప్పలస్వామి, కుందుర్తి ఆంజనేయులు, పట్టాభి, దాశరథి వారు, తిలక్, శ్రీశ్రీ మొదలగు వారి రచనలలో కూడా స్త్రీని కవితా వస్తువుగా స్వీకరించి స్త్రీ ప్రాధన్యతను తెలియచేసారు. "ఆధునిక మహిళ దేశ చరిత్రను తిరగరాస్తుంది" అని వీరు ప్రకటించిన విశ్వాసం నేడు సాధ్యమైనదిగా భావించవచ్చు.

## ముగింపు :

"మాతృదేవోభవ" అని తల్లికి ప్రథమ స్థానాన్ని అందించాయి వేదాలు. "జననీ జన్మభూమిచ్ఛా - స్వర్గాదపీ గరీయసి" అని వాల్మీకి రామాయణం వివరించింది. అంటే జన్మనిచ్చిన తల్లి, జన్మనిచ్చిన భూమి స్వర్గం కంటే గొప్పవని అర్థం. మానవుని శరీరంలో సగ భాగం భార్యగా మన పెద్దలు చెబుతారు. ఇంతగా స్త్రీలకు ఒక గుర్తింపును కలిగించిన మన సమాజంలోనే స్త్రీ పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించవలసిన విషయం. అన్నీ రంగాల్లో స్త్రీలు ముందుకు సాగుతున్న నేటికీ స్త్రీలపై అత్యాచారాలు, వరకట్నం వేధింపులు, హత్యాప్రయత్నాలు, లైంగిక వేధింపులు, వివక్షతను చూపడం వంటి సమస్యలు కొనసాగుతూనే వున్నాయి. వీటన్నింటిని నియంత్రించడానికి మనం ఏ ఒక్కరిని ప్రత్యేకంగా చూపనవసరం లేదు. ప్రతీ ఒక్కరి ఆలోచనావిధానంలో మార్పు కలిగినప్పుడు మాత్రమే ఇది సాధ్యపడుతుంది. అనేక చట్టాలు రూపొందించినంత మాత్రాన ప్రయోజనం ఉండదు. వాటిని ఖచ్చితంగా అమలు జరిపినప్పుడు మాత్రమే ఆ మార్పు మనకు కనిపిస్తుంది.

**"యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్రదేవత:"**

ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ సమస్త దేవతలు అనుగ్రహిస్తారని ఆర్యోక్తి. ప్రస్తుత మన సమాజ పరిస్థితులలో స్త్రీ పూజింపబడనక్కర్లేదు, ఆమె వెళ్లే ప్రతీ చోట గౌరవింపబడాలని ఆశిద్దాం.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగుసాహిత్య ప్రక్రియలు - ధోరణులు - ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు
2. తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య వెలమల సిమ్మన్న
3. తెలుగు సాహిత్య చరిత్ర - డా॥ ద్వానా శాస్త్రి

★★★

 

# కలసి ఉంటే కలదు సుఖం

– సునీత నల్లమోతు, పరిశోధక విద్యార్థిని, తెలుగు విభాగం, కాశీ హిందూ విశ్వ విద్యాలయం, వారణాసి.

భారతీయ సామాజిక వ్యవస్థలో కుటుంబ జీవన విధానానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ విషయాన్ని సామాజిక శాస్త్రమే కాకుండా మత గ్రంథాలు సైతం కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యం గురించి ఎంతో గొప్పగా తెలియజేశాయి. మన దేశంలో ప్రపంచవ్యాప్తంగా కుటుంబ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత, గౌరవాదరాలు ఉన్నాయి. ముఖ్యంగా కుటుంబాలే సమాజ నిర్మాణానికి పునాదులు. సమాజంలో కుటుంబీకులు తమ తమ విధులు నిర్వర్తించకపోతే కనక ఆ సమాజం శిథిలమై పోతుంది. ఎందుకంటే కుటుంబాన్ని ఆధారంగా చేసుకుని మాత్రమే వ్యక్తి సమాజానికి తనవంతు రుణాన్ని తీర్చు కోగలడు. కుటుంబంవల్లనే వ్యక్తులు సమాజంతో ఆనందించేందపకు సాధనమవుతుందని కుటుంబ జీవనం గురించి ఆచార్య ఆనందరామన్ వెలిబుచ్చిన అభిప్రాయం ఎంతో విలువైనది.

భారతీయ సామాజిక వ్యవస్థకు కుటుంబమే ఆధారం. ఇది భారతీయుల జీవన విధానానికి, సంస్కృతికి నిలువు టద్దం. ఆదినుంచి ఈ వ్యవస్థ కొన్ని నీతినియమాకు, కట్టుబాట్లకు, ఆచారవ్యవహారాలకు లోనై భారతీయ తత్వానికి అద్దం పడుతూ వచ్చింది. ఈ వ్యవస్థ ఉత్కృష్టతను వేదకాలంనుంచి నేటివరకు కొన్ని కావ్యనాటకాది సాహితీ గ్రంథాలు వివరించాయి. వీటిలో వివాహ వ్యవస్థ, వివాహానంతర విధానాలు సాంఘిక మర్యాదలు, ఆచార వ్యవహారాల కలబోత వల్ల సాంఘికంగా మానవుడు ఏ విధంగా ప్రవర్తించాలో ఇదమిత్థంగా తెలుస్తుంది. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యత వహిస్తుంది. అయితే ఈ కుటుంబ వ్యవస్థలో ఆర్థిక, రాజకీయ, సామాజికాది పరిస్థితుల ప్రభావం ప్రత్యక్షంగా ప్రతిఫలిస్తుండడంవల్ల అంతకు ముందుకంటే కుటుంబ వ్యవస్థలో నేడు కనీ వినీ ఎరుగని అనూహ్యమైన మార్పులు వచ్చాయి. కుటుంబ సభ్యుల మధ్య అనురాగాలు ఆప్యాయతలు రాను రాను సడలిపోతున్నాయి. తండ్రీ కొడుకుల మధ్య, తల్లీ కూతుళ్ళమధ్య, భార్యాభర్తల మధ్య పరస్పర అవగాహన కొరవడుతున్నది. వీటి ప్రభావం వల్ల వ్యక్తిగత అభివృద్ధి జరిగిన కుటుంబ వ్యవస్థలో అనేక వినూత్న సమస్యలు చోటు చేసుకుంటున్నాయి. ఆయా అంశాల్ని ఇతివృత్తంగా తీసుకుని ఎంతో మంది రచయితలు, రచయిత్రులు ఎన్నో కథలు రాశారు. ఆయా కథలలో కుటుంబ జీవన అంశాల్ని వాళ్ళ వాళ్ళ అనుభవాల ఆధారంగా చిత్రించడం కనిపిస్తుంది.

ప్రస్తుత కథారచయిత తోలేటి జగన్మోహనరావుగారు కుటుంబ వ్యవస్థకు సంబంధించి ముఖ్యమైన అంశాల్ని ఇతివృత్తాలుగా గ్రహించి తమదైన ప్రత్యేకత పరిశీలనను జోడించి మంచి కథా సాహిత్య సృష్టించారు. ది. 02. 12. 1945వ తేదీన పాలకొల్లులో శ్రీమతి తోలేటి వేంకట వరలక్ష్మీ నరసమ్మ, సుబ్బారావు దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించారు. రాజకీయ, సామాజిక, కుటుంబ కథలు వంటివి దాదాపు అర్ధశతానికిపైగా కథాసృజన చేశారు. ప్రస్తుతం వీరి జీవిత బంధమనే దానిలో దాగున్న కుటుంబ కథావిశ్లేషణ చేయడమైనది.

**జీవిత బంధం :**

రచయిత ఈ కథను 1997లో రాశారు. అదే సంవత్సరం జీవిత బంధం కథ జనవరి నెల ఇండియాటుడే పక్ష పత్రికలో ప్రచురించబడింది. అటు తరువాత రెండు వేల తొమ్మిదిలో తోలేటి కథల సంపుటిలో ఒక కథగా ప్రచురించబడింది.

శేఖరం, సంధ్యలు భార్యాభర్తలు. ఇద్దరూ చదువు కున్నవాళ్ళే. శేఖరం ఉద్యోగం చేస్తుంటాడు. సంధ్య

ఎక్కువగా స్త్రీవాద సాహిత్యం చదువుతుంటుంది. వంటలు సరిగ్గా చేతకాదు. వంటలు ఇంకా బాగా చేయడం పూర్తిగా నేర్చుకోలేదు. శేఖరం ఏమైన మాట్లాడితే బదులుకు బదులుగా మాట్లాడుతుంది. సంధ్యకు టిఫిన్స్ చేయడం కూడా చేతకాదు. అందువల్ల ఆమె ఇంట్లో పూరీ, చపాతి, ఉప్మా, పెసరట్టులాంటి టిఫిన్లు సంధ్య ఎప్పుడూ చేయదు. కేవలం నూడిల్స్, కేరట్లాంటి సలాడ్లు, బ్రెడ్ లాంటివి ఎక్కువగా టిఫిన్స్ స్థానంలో వాడు తుంటారు. ఏదన్నా శేఖరం మాట్లాడితే అలా మాట్లాడ వద్దని హుంకరిస్తుంది. అలా ఓ సంవత్సరం నెట్టుకొస్తారు.

పెళ్ళై సంవత్సరం అవ్వడంవల్ల పెళ్ళి రోజున సరదగా గడపాలనుకుంటాడు శేఖరం. సంధ్య కూడా మొదట అలాగే అనుకుంటుంది. ఆ రోజు సంధ్య స్వయంగా ఉప్మా చేస్తుంది. ఏదైనా తన భర్తకు వెరైటీగా వండాలని మైసూర్‌పాక్ స్వీట్ చేస్తుంది. శేఖరం ఉప్మా తినబోతూ చూస్తే అందులో నీళ్లు ఎక్కువై ఉంటాయి. ఇక స్వీటు మైసూర్‌పాక్ గురించి చూస్తే చాలా గట్టిగా ఉంటుంది. దాన్ని శేఖరం ముక్కలు చేయబోతుంటే అది ఎగిరిపోయి కిటికీలోగుండా బయటపడుతుంది. అలా బయటపడే సమయంలో పెరటితోటలో నిలబడి ఉన్న కింది పోర్షన్ యజమాని శర్మగారి తలకి తగులుతుంది. దెబ్బ తగిలి రక్తం కారుతుంది. ఆ దెబ్బ తగిలినప్పుడు శర్మ చేసిన చిన్న ధ్వని విని శేఖరం కిందికి వెళ్తాడు. శర్మగారికైతే తలనుండి రక్తం కారుతుంది గాని దెబ్బ ఎలా తగిలిందో తెలీదు. శేఖరం శర్మకి దెబ్బ తగిలింది తన భార్య సంధ్య చేసిన మైసూర్‌పాక్ వల్లనేనని గమనించి అతన్ని ఆస్పత్రికి తీసుకువెళ్లి కట్టు కట్టించి తీసుకువస్తాడు. భార్యతో మాట్లాడుతూ మధ్యలో బయటకు వెళ్ళిపోయిన శేఖరాన్ని బయటకు ఎందుకు వెళ్లావని అడుగుతున్న ధోరణిలో సంధ్య గదమాయిస్తుంది. వెంటనే సంధ్యతో నీ మైసూర్ పాక్ ముక్కకు శర్మ బలైయ్యాడు అనేసరికి సంధ్యకు కోపం వస్తుంది. కొంత సేపటికి పరిస్థితి మామూలుగా మారిపోతుంది. శేఖరం మ్యారేజ్‌డే అని తను ఇష్టపడి ఒక డ్రెస్ తెచ్చుకుంటాడు. సంధ్య ఆ డ్రస్ బాగోలేదనీ నాకు తెలీకుండా డ్రెస్ ఎందుకు కొన్నావని చర్చ పేరుతో రచ్చ ప్రారంభిస్తుంది. దానికి తగ్గట్టు శేఖరం తెల్లటి షూ వేసుకుంటాడు. ఆ షూ కూడా ఆ డ్రెస్ మీద సూట్ కాలేదంటుంది. ఇలా ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి శేఖరాన్ని సంధ్య చింపాంజి అంటుంది. సంధ్యను శేఖరం కంచర గాడిద అంటాడు. ఇలా గొడవ పడి రచ్చచ చేసుకుని ,అల్లరిపాలై, సంధ్య వాళ్ల ఊరికి బయలు దేరుతుంది. సంధ్య అలా భర్తమీద అలిగి వెళ్ళిపోవడం పక్కనున్న రెండు మూడు కుటుంబాలవాళ్లకి తెలుస్తుంది. ఆ కుటుంబాలలో కొంతమంది భార్యాబాధిత సంఘ సభ్యులుంటారు. వాళ్ళు వచ్చి శేఖరాన్ని వాళ్ల సంఘంలో చేరమంటారు. శేఖరానికి కొన్ని సలహాలు ఇస్తుంటారు.

సంధ్య పుట్టింటికి ఉదయాన్నే వెళ్ళిపోతుంది. శేఖరం అక్కడక్కడా తిరిగి సాయత్రం ఏడు, ఎనిమిది గంటలకు ఇంటికొచ్చేసరికి సంధ్య వచ్చి ఇంట్లో వుంటుంది. సంధ్యతోపాటు వాళ్ళ బామ్మగారు వస్తారు. బామ్మగారు అంటే బంధువులకు, చుట్టాలందరికీ భయం. ఆవిడ బాగా చదువుకుని లెక్చరర్‌గా రిటైరయ్యారు. ఆమెను చూసేసరికి శేఖరం గుండెలో రాయి పడుతుంది. ఆవిడ ఎదురుగానే భార్యభర్త ఇద్దరికీ చిన్న చిన్న ఆర్గ్యుమెంటులు జరుగు తాయి. వాటిలో కుటుంబం గురించి, స్త్రీ స్వేచ్ఛ గురించి, వివాహ వ్యవస్థ గురించిన అంశాలుంటాయి. ఆ చర్చల్లో బామ్మగారు కూడా పాలు పంచుకుంటుంటారు. చివరికి బామ్మ సంధ్యకు నీ భర్త చాలా మంచివాడు, కాబట్టి సర్దుకుపోవాలని సలహా చెబుతుంది. దాంతో తమ తమ తప్పులు తెలుసుకుని సర్దిచెప్పుకుని వారిద్దరూ ఒకటవుతారు. ఇది కథా పరిచయం.

నేటికాలంలో చాలా కుటుంబాలలో కొన్ని కొన్ని విషయాలలో భార్యాభర్తలకు ఏదో ఒక అంశం మీద చర్చలు బాగా జరుగుతుంటాయి. అవి కొన్ని సార్లు తీవ్ర వాదోపవాదాలకు దారి తీసి భార్యభర్తలిద్దరూ కొంతకాలం ఎడమొహం పెడమొహంగా ఉండేలా చేస్తాయి. ఒక్కొక్క

సారి ఆ చర్చలద్వారా భేదాభిప్రాయాలు ఏర్పడి భార్యా భర్తలు శాశ్వతంగా ఒకరికొకరు దూరమైపోతుంటారు. కథలో అలాంటి రెండు జంటల వృత్తాంతాల్ని కథా రచయిత ఈ కథ ద్వారా పరిచయం చేశారు. శేఖరం, సంధ్యలది ఒక జంట కాగా సంధ్య వాళ్ల బామ్మగారు బామ్మగారి భర్తది మరోజంట. ఈ జంట స్థితిగతులు, ప్రవర్తనలు ఇలా ఉన్నాయి. సంధ్య వాళ్లబామ్మ ముందుతరానికి ప్రతినిధి. అంటే ఆ కాలంలో ఆడపిల్లలకు పదమూడు, పద్నాలుగుయేళ్ళ వచ్చేసరికి పెళ్ళిళ్లు చేసేవారు. బామ్మగారి పరిస్థితి అలాంటిదే. బామ్మగారికి పదమూడో యేట తల్లిదండ్రులు పెళ్ళి చేస్తారు. అప్పుడు తన భర్త వయస్సు ఇరవైతొమ్మిదేళ్ళు. ఆ విషయం బామ్మ తల్లిదండ్రులు పట్టించుకోకుండా పెళ్ళి చేశారు. పదమూడో యేటనే కాపురానికి వెళ్లిన బామ్మ అత్తవారింట్లో తెల్లవారింది మొదలు రాత్రి పదకొండు అయ్యేవరకు ఏదో ఒక చాకిరి చేయవలసి వచ్చేది. దానికి తోడు తిండి, నిద్ర ఉండేవి కావు. రోజూ తన పరిస్థితి తలచుకొని ఏడ్చుకుంటూ ఉండేది. తల్లిదండ్రులు బాగా పేదవాళ్ళు అవడంవలన తనగురించి తను పడే బాధలగురించి ఏమీ మాట్లాడలేక పోతుంటారు. దాంతో ఒక్కోసారి ఆత్మహత్య చేసుకుంటే బాగుండునేమో, ఈ కష్టాల్ని అలా ఆత్మహత్య ద్వారా తొలగించుకోవచ్చునేమో అని ఆలోచించినా, కాని పుట్టిన బిడ్డను చూచి ఆ ఆలోచన విర మించుకునేది. అత్త మామలు ఇంట్లో ఆవిడ పడుతున్న కష్టాల్ని చూచిన బామ్మ మేనమామ బామ్మను వాళ్ళింటికి తీసుకువస్తాడు. బామ్మతో పాటు పుట్టినబిడ్డను కూడా. మేనమామ మంచివాడే అయినా తల్లీకొడుకులకు తిండి పెట్టడానికి మేనత్త ఇష్టపడేది కాదు. సూటిపోటీ మాటలంటుండేది. పరిస్థితి గమనించి పక్కింటి పంతులుగారు బామ్మ పడుతున్న కష్టాలు చూచి నువ్వు చదువుకుంటే నీ పరిస్థితులు మారిపోతాయి అని సలహా ఇస్తాడు. ఆ పంతులుగారు పలకా పుస్తకాలు కొని బామ్మకు చదువు చెప్తారు. బామ్మ అలా అలా చదువు నేర్చుకోవడం ఎంతగానో ఆనంద పడుతుంది. తరువాత చదువు మీద బాగా ఆసక్తి కలిగి ఒక్కోమెట్టు ఎక్కి జీవనోపాధి పొంది కుటుంబాన్ని అభివృద్ధిలోకి తెచ్చుకుంటుంది. తరువాత కొడుకుని ప్రయోజకుణ్ణి చేసుకుంటుంది. ఆ కొడుకే సంధ్య తండ్రి. బామ్మ అది మొదలుకొని భర్త ముఖం చూడలేదు. భర్త మరణించాడని తెలిసి పట్టించుకోలేదు సరికదా ఆయన పోయాక బొట్టు, గాజులు పక్కన పెట్టలేదు. అందువల్ల బంధువులందరూ కూడా దయాదాక్షిణ్యాలు లేని మనిషని అంటారు. నిజానికి ఆవిడలో దయాదాక్షిణ్యాలు లేకపోవడంకాదు. భర్త వాళ్ళింట్లో ఎన్నోకష్టాలుపడి సమయానికి తిండి, రాత్రులు నిద్ర లేకపోవడం జరుగుతుంటే భర్త సహకారం అందించవలసింది పోయి తల్లితో సహా బామ్మను శారీరకంగా, మానసికంగా బాధ పెట్టడం వల్ల బామ్మకి భర్తమీద విరక్తి కలిగింది. అందువల్ల బామ్మకు కుటుంబం అంటే ఏమిటో తెలుసు. భార్య భర్తలు ఎలా ఉండాలో తెలుసు. అన్నీ కూడా అనుభవ పూర్వకంగా నేర్చుకుంది.

రెండో జంట శేఖరం, సంధ్యలు. ఇద్దరూ యూనివర్సిటీ చదువులవరకు వచ్చినవారే. చదువుతో పాటు సంధ్య స్త్రీవాద సాహిత్యాన్ని బాగా వంట పట్టించుకుంటుంది. సంధ్యకు వంట వండడం చేతకాదు. దాంతో భర్త ఇబ్బందులు పడుతుంటాడు. వంట బాగాలేనప్పుడు ఎందుకు బాగా లేదో తెలుసుకోదు. భర్తకు ఏ వంటలు, ఎలాంటి వంటలు ఇష్టమో కూడా పట్టించుకోదు. ఒకవేళ తెలిసినా అవి చేయడానికి చేత కాదు. ఉదాహరణకు వాళ్ళ పెళ్ళిరోజు చేసిన ఉప్మాలో నీళ్ళు ఎక్కువ పోస్తుంది. అలాగే మైసూర్‌పాక్ చూస్తే అది గట్టిరాయిలా తయారు చేస్తుంది. భార్యాభర్తలమధ్య ఏదైనా పొరపొచ్చాలు వస్తే సంధ్య వెంటనే తన స్త్రీ వాద చర్చను మొదలు పెడుతుంది. ఆమాటలు ఇలా ఉంటాయి. "మిమ్మల్ని పెళ్ళి చేసుకున్న రోజునుంచి నాబతుకు దుర్భరం అయి పోయింది. చీటికిమాటికి నీవు ఏదన్నా అంటుంటే పడి ఉండటానికి నేను నీబానిసను కానంటుంది. తనకు

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

మూడ్ లేనప్పుడు పైనచేయివేస్తే రేప్ చేయబోతున్నావ"ని అంటుంది. దాంతో శేఖరం భార్యపరంగా ఇలా బాధ పడుతుంటాడు. తన సంసారంలో ఉండాల్సిన సహ జత్వం, చురుకుదనం, సద్యస్ఫూర్తి వంటివి లేవని ఏ సమయంలో ఏం మాట్లాడితే భార్యవల్ల ఏ ప్రమాదం ముంచుకొస్తుందేమోనని భయపడిపోతుంటాడు. నిజానికి సంధ్య చేసిన మైసూర్‌పాక్ వాళ్ల కింది పోర్షన్‌లో ఉండే శర్మకి పొర పాటున తగిలి గాయం అవుతుంది. దాన్నిబట్టి ఆవిడ చేసేవంట ఎలా ఉంటుందో అర్థం చేసు కోవచ్చును. కాని ఆవిడలోనే ఉన్న ఈతరహాలోటుపాట్లను, లోపాల్ని సంధ్య ఒప్పుకోదు సరికదా! భర్తమీద అలిగి, అల్లరి చేసి, యాగీ చేసి పుట్టింటికి వెళ్ళిపోతుంది.

బామ్మ పాత్రను పాతకాలపు భార్యకు ప్రతీకగా, సంధ్య వర్తమానకాలానికి సంబంధించిన భార్యపాత్రకి ప్రతీకగా పేర్కొనవచ్చును. రచయిత ఈ సందర్భంగా కథలో కుటుంబజీవనం, అందులో జరిగే ఆటుపోట్లు, భార్యాభర్తల మధ్య స్పర్థలు, అవి రూపుమాపడానికి అవసరమైన పరిష్కారాలు ఈ కథలో బామ్మపాత్ర ద్వారా తెలియజేస్తున్నారు. బామ్మ సంధ్య, శేఖరంతో వివాహం, కుటుంబం గురించి భార్యాభర్తల స్వేచ్ఛను గురించి ఇలా అంటుంది. ఎంత ఆదర్శవంతమైన సమాజం అయినా సరే ఎవరికి తోచినట్లు వాళ్ళు ప్రవర్తించే స్వేచ్ఛ ఎవరికీ వుండదు. అలాగే కుటుంబంలో కూడా ఇష్టం వచ్చినట్లు జీవించే స్వేచ్ఛ ఆడదానికీ లేదు. మగవాడికిలేదు. కుటుంబం ఇద్దరిస్వేచ్ఛకు పరిమితులు విధిస్తుంది. అవధులు లేని స్వేచ్ఛ జీవిత పరమావధి అని భావించే వారు. నిరభ్యంతరంగా వంటరిగా ఆ స్వేచ్ఛ అనుభవించ వచ్చునేమో, కాని భార్యాభర్తలు స్వేచ్ఛపేరుతో ఎవరికి తోచిన దారిలో వారు పోతుంటే ఆ సంసారం నిలబడదు అని అంటుంది. అలాగే వివాహ వ్యవస్థలో ఏదైనా లోపాలుంటే వాటిని సాధ్యమైనంతలో ఎలా నివారించాలో తప్ప వివాహ వ్యవస్థను పూర్తిగా తిరస్కరించడం మంచిది కాదంటుంది. వివాహం అంటే అది పవిత్రమైన బంధమని, ఎలాంటి పరిస్థితుల్లోనూ అలాంటి బంధం తెగిపోకూడ దని పెద్దలు అంటుంటారు. అయితే ఆ రచయిత బామ్మ పాత్ర ద్వారా ఇలా అంటున్నారు. సాధ్యమైనంతలో పవిత్రమైన వివాహబంధం తెంచుకుని పోవడం మంచిది కాదు. అయితే ఏ కారణాలవల్లనైనా భార్యాభర్తలమధ్య అగాధం ఏర్పడినప్పుడు ఆ భార్యభర్తలు ఇక కలిసి ఉం డడం అసంభవం అనుకున్నప్పుడు ఆ భార్యభర్తలు విడిపోవచ్చు అంటారు. అందువల్ల జీవితం అంటే ఒక సమగ్ర దృక్పథం ఏర్పరుచుకుని పంతాలకు పట్టింపులకు పోయి బతుకు నాశనం చేసుకోవద్దు. అది ఎంతో అవసరం అయితే తప్ప. అని రచయిత ఈ సందర్భంగా తెలియ జేస్తున్నారు.

కథలో సందర్భానుసారంగా సంధ్యపాత్ర పురుషహం కారం సమాజంలో బాగా ప్రబలిపోయిందని ప్రస్తావిస్తుంది. దానికి సమాధానంగా రచయిత బామ్మపాత్ర చేత ఇలా చెప్పిస్తాడు. పురుషహంకారం కొంతమందిలో ఉంటే ఉండవచ్చు కాని దానిగురించి పురుషులందరినీ ఒకే గాటికి కట్టకూడదంటుంది. ఎందుకంటే స్త్రీలగురించి ఒకవైపు మగవాళ్ళు చెడుగా మాట్లాడవచ్చును. కాని సహాధ్యాయులు, సహోద్యోగులలో ఎక్కువమంది స్త్రీలు వెనుకాముందు ఆలోచించకుండా ఏదైనా చిన్న విషయం గురించి చిలువలు, పలువలు కల్పించి మాట్లాడు కుంటుంటారు. అలాంటి చోట స్త్రీకి స్త్రీయే శత్రువుగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఏదైనా స్త్రీకి సంబంధించిన నీలి వార్తలు వ్యాపింపజేసే వారిలో ఎక్కువమంది స్త్రీలే ఉం టారని రచయిత బామ్మపాత్ర ద్వారా గుర్తించగలగాలి.

అలాగే పెళ్ళి సంబంధాలు చూసే సమయంలో ఆడ పిల్లల ఆలోచనల్ని మగవాళ్ళ ఆలోచనలలో కొన్ని విషయా లలో కొన్ని కొన్ని అభిప్రాయాలను కలిగి ఉంటారు. ఆ విషయం గురించి చెబుతూ బామ్మగారు ఇలా అంటారు. సమాజంలో ఆడవాళ్ళకు, మగవాళ్ళకు నమూనా లున్నాయి. ఉదాహరణకు యువతి ఆలోచన ఎలా ఉం టుందంటే తనకు కాబోయేవరుడు తనకు సమానమైన

వాడు కాని తనకంటే తక్కువస్థాయి అయితే పరవాలేదు అనుకుంటాడు. అది పరవ్వాలేదు. కాని తనకంటే అన్ని విధాల అధికురాల్ని భార్యగా అంగీకరించలేడు. అందు వల్ల స్త్రీకి కావలసింది చదువు అటుతర్వాత ఆర్థిక స్వాతంత్ర్యం ఉంటే కొద్ది రోజులకు కుటుంబవ్యవస్థలో ఉన్న చాలా లోపాలు వాటంతట అవే రూపు మాపిపోతా యని అంటాడు. దీన్నిబట్టి రచయిత కుటుంబవ్యవస్థలో ఉన్న లోపాల్ని సాధ్యమైనంతలో పరిష్కరించుకుంటూ పోవాలి తప్ప ఆడ మగ, నీవు గాని నేను గాని. నీవు తక్కువ నేను ఎక్కువ అనే భావాల్ని సాధ్యమైనంతవరకూ రానీయకూడదన్న అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. ముఖ్యంగా మగవాళ్ళు నేను సంపాదిస్తున్నాను కదా! నా మాట నెగ్గాలనుకోవడం స్త్రీకి సంపాదన లేదు కదా! అని తక్కువ చేసి మాట్లాడటం మంచిది కాదని పాఠకులకు అర్థమవుతుంది.

రచయిత ఈ కథలో బాగా చర్చించిన అంశం కుటుంబ జీవన విధానంలో ఎదురయ్యే సమస్యల్ని గురించి స్త్రీవాదులు ఎలా మాట్లాడుతున్నారో వారి అభి ప్రాయాలు ఎంతవరకు ఆమోదయోగ్యమో అన్న అంశం గురించి కూడా ఈ కథలో చర్చించారు. అదికూడా బామ్మ పాత్ర ద్వారా అవగతమౌతుంది.. కుటుంబం సమాజానికి ప్రతిబింబంలాంటిది. సమాజ చిత్రం అస్తవ్యస్తంగా వుంటే, ప్రతిబింబం కూడా అస్తవ్యస్తంగానే ఉంటుంది. సమాజాన్ని వదిలేసి ప్రతిబింబం మీద కత్తులు దూస్తున్నారు స్త్రీవాదులు. మనదేశంలో స్త్రీలలో మూడొంతులమంది నిరక్షరాస్యులు. నూటికి ఎనభైమందికి జీవనోపాధి లేదు. బిందెడు నీళ్ళకోసం, పొయ్యిలో పుల్లకోసం స్త్రీ మైళ్ళకు మైళ్ళు నడవాల్సొస్తున్న వెనుకబడినతనం మనది. ఆస్పత్రి మెట్లుమీద ప్రసవించి గర్భిణీ స్త్రీ, బిడ్డా దిక్కులేని చావు చస్తున్న దేశం ఇది. ఈ దుస్థితికి పిత ృస్వామ్య వ్యవస్థ, పురుషాధిక్యత కారణమందామా, లేక మరేమైనా కారణా లున్నాయా అని ఆలోచిద్దామా? దిక్కులేని స్త్రీలందరికీ జీవనోపాధి కల్పించి వారి పరిస్థితి మెరుగుపర్చాలంటే ప్రస్తుతం ఉన్న వ్యవస్థతో తలపడాలి. ఇది కొండకేసి తల బద్దలుకొట్టుకోడంలాంటిది. ఈ దారిన నడిస్తే తలలు పగులుతాయి కానీ, గుర్తింపు రాదు. దానికంటే తేలిక మార్గం ఎన్నుకున్నారు ఈ నాయకురాళ్ళు. వీళ్ళ స్త్రీవాదం, మొగుణ్ణి డ్రాయింగు రూంలోంచి జుట్టు పట్టుకుని వంటింట్లోకి ఈడ్చుకొచ్చి, తాను వంటింటినుంచి విముక్తి పొందాలన్న సగటు మధ్యతరగతి స్త్రీ ఆకాంక్షలకి రూపం. వాళ్ళఉద్యమం వంటింటికీ, పడకటింటికీ పరిమితం. వీళ్ళకి భార్యాత్వం బానిసత్వంగానూ, సంసారం లైంగిక హింసగానూ, మాత ృత్వం స్త్రీపై మోపబడిన శిలువలాగా కనిపిస్తుంది. విశాల ప్రపంచం కనిపించదు. వీళ్ళ పరిధి సంకుచితం. వీళ్ళ ద ృష్టి సంకుచితం. వీళ్ళ ఆలోచనలు సంకుచితం. వీళ్ళ యుద్ధం నీడలతో. వీళ్ళు సెమినార్లలో, వర్క్ షాపుల్లో, టీ కప్పుల్లో సృష్టించే విప్లవాలూ, మీడియాలో తీసుకొచ్చే తుఫానులూ సామాన్య స్త్రీకి ఒరగ బెట్టేదేవీ లేదు అని బామ్మపాత్ర ద్వారా అనిపించడం చూస్తే నేడుస్త్రీవాదులు మనదేశంలో ఉన్న స్త్రీ పురుష సంబంధాల్ని, వివాహవ్యవస్థల్ని సరిగ్గా అర్థం చేసు కోకుండా మాట్లాడుతున్నారని తెలియజేస్తున్నారు. అందువల్ల స్త్రీవాదులకు రచయిత ఇచ్చే సలహా ముందు మనచుట్టూ ఉన్న ప్రపంచాన్ని మనకళ్ళతో చూస్తే పరిస్థితి ఏమిటో చక్కగా అర్థం అవుతుందనేది సమాజానికి కథకుడు అందించిన విలువైన, పదునైన సూచన. భార్యా భర్తల్లో ఎవరూ పంతాలు, పట్టింపులకు తావులేని సమ న్వయ ధోరణిలో సంసార బండిని కొనసాగిస్తూ జీవితాన్ని ఆనంద డోలికల్లో తేలియాడేలా పండించుకోవాలని కవి మార్గనిర్దేశనం చేశారు.

రచయిత ఈ కథలో మనదేశంలో వివాహవ్యవస్థ, కుటుంబ వ్యవస్థల గురించి వాటి మధ్య ఏదైనా చిన్నతేడా వచ్చినప్పుడు ఎలా ఉండాలో తన అభిప్రాయాల్ని తెలియ జేస్తున్నారు. ముఖ్యంగా భార్యభర్తమమధ్య స్నేహబంధా లుండాలని ఏదో భార్యాబాధితుల సంఘం సపోర్టు చేస్తున్నది కదా! అని భర్తలు భార్యల్ని ఇబ్బంది పెట్టేవారిగా

చూడడం, అలాగే స్త్రీవాదులు ఏదో కొత్త అభిప్రాయాలు చెబుతున్నారు కదా స్త్రీలు తమ భర్తల్ని అకారణంగా నిందలికి గురి చేయడం మంచిది కాదంటారు. కుటుంబం అంటే భార్యాభర్తలిద్దరూ ఒక సమగ్ర అనుకూల దృక్పథం ఏర్పరుచుకుని పంతాలకు పట్టింపులకు పోయి కుటుంబంలోని ప్రశాంత వాతావరణాన్ని అశాంతితో చెడగొట్టుకోకూడదంటున్నారు. అలాగే మన భారతదేశ కుటుంబ వ్యవస్థ స్త్రీకి, పురుషుడికి భార్యాభర్తలిద్దరికి తమ సంతానానికి ఓ మంచి భద్రతాభావం కల్గిస్తుంది. అలాగే సమాజంలో ఒంటరిగా కాక కష్టాలలో, సుఖాలలో నావారు ఉన్నారన్న ధైర్యం కల్గిస్తుంది. అందువల్ల మన భారతీయ కుటుంబ జీవన విధానాన్ని మన భారతీయ దృక్పథంతో మాత్రమే చూడాలి తప్ప వేరేలా చూడగూడదని గపర్తించాలి. మంచి చెడు అనేది. ఆడ, మగ ఇద్దరిలోనూ ఉంటుంది. కాబట్టి మనం పురుషాహంకారం అని ఇంకోటి ఏదో అని మగవాళ్ళను స్త్రీలు, మాట వినడం లేదని ఆడవాళ్ళనూ అనడం ఒకరికొకరు తక్కువ చేసి మాట్లాడుకోవడం మంచిది కాదంటారు. ఇలా మన కుటుంబవ్యవస్థ, వివాహవ్యవస్థలనేవి బండికున్న రెండు చక్రాలవంటివని గుర్తించి తమ వంతు బాధ్యతతో మసలుకోవాలి. అందుకే భారతీయ వివాహ వ్యవస్థ కలికితురాయివంటిది.

★★★

# గురజాడ అప్పారావు కథలు - సంఘ సంస్కరణోద్యమ భావాలు

– ఉషారాణి పిల్లి, ప్రిన్సిపాల్, తెలుగు విభాగాధిపతి, యస్.జి.వి. ఓరియంటల్ కళాశాల, తిమ్మసముద్రం.

ఆంధ్రదేశంలో సంస్కరణ భావాల వ్యాప్తి 19వ శతాబ్దిలో కనిపిస్తుంది. అవి బాల్య వివాహాలు, కన్యాశుల్కం, వరకట్నం, స్త్రీ అవిద్య, వితంతువులు సమాజంలో ప్రధానమైన స్త్రీ సమస్యలు. ఈ సమస్యల వల్ల పుట్టుకొచ్చే నైతిక, నిరాశా పూరిత దౌర్భాగ్య జీవితాలు సమాజాన్ని పట్టి పీడించాయి.

కులభేదాలు, అంటరానితనం సంఘానికి పట్టిన చీడపురుగులు. ఆశ్రిత పక్షపాతం, లంచగొండితనం అధికారవర్గాన్ని ఆవరించాయి. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగే స్వాతంత్ర్య సంగ్రామం ప్రజలందరికి సౌఖ్యాన్ని, సామ్యవాదాన్ని తెస్తుందని చాలామంది కలలుగన్నారు. ఇటువంటి పరిస్థితులలో సంస్కరణను వీరేశలింగం ఉద్యమస్థాయిలో నడిపారు. వ్యాసాలు, ఉపన్యాసాలు, ప్రహసనాలలో వీరేశలింగం సంస్కరణలకు సాహిత్య రూపం ఏర్పడింది. ఆ తర్వాత సంస్కరణను తెలుగు సాహిత్యంలో నడిపింది మాత్రం గురజాడ అప్పారావు.

“సంస్కరణోద్యమ సాహిత్యం అనగానే ముందు గుర్తొచ్చే పేరు గురజాడ అప్పారావు. ఆ మాటకొస్తే తెలుగు సాహిత్యంలో కొన్ని ప్రక్రియలను తలచుకున్నా ముందు గుర్తొచ్చేది గురజాడ వారే. అలాంటి ప్రక్రియల్లో తెలుగు కథ ఒకటి. ఏ ఉద్యమమైనా అది ముందు కెళ్ళటానికి కనీసం ఒక వర్గపు ప్రజల్లోనైనా ప్రచారం పొందటానికి సాహిత్యం ఎంతో ఉంటుంది. సంస్కరణోద్యమ భావాలను ప్రజల మధ్యకు తీసుకువెళ్ళటానికి సాహిత్యాన్ని ఆధారం చేసుకున్నాడు గురజాడ.” (రజత రంజని: పుట: 48)

గురజాడ అప్పారావు రాసింది ఐదు కథలు మాత్రమే. మొదటి కథ “దిద్దుబాటు’ (1910) “ఆంధ్రభారతి’ పత్రికలో అచ్చయింది. ఈ ఐదు కథలే తెలుగు కథా సాహిత్యానికి తలమానికమైన, ఆరోగ్యకరమైన పునాది వేశాయి. ఈ ఐదు కథలు సంస్కరణోద్యమంలోని ఐదు అంశాలకు ప్రతీకలు. అయితే సంస్కరణోద్యమానికి పర్యాయ పదాలైన బాల్య వివాహాలను ఖండించడం, వితంతు వివాహాలను ప్రోత్సహించడం అనే వస్తువు ప్రధానంగా గురజాడ అప్పారావు ఒక్క కథ కూడా రాయలేదు. ఆ విషయమై అప్పటికే సమగ్రంగా “కన్యాశుల్కం’ నాటకంలో రాసినందు వల్ల ఆయా విషయాలకు తన కథల్లో స్థానం కల్పించకపోవచ్చు.

“దిద్దుబాటు’ కథ స్త్రీ విద్య, వేశ్య సమస్యను ప్రతిబింబించిన కథ. వేశ్యల హృదయ ఆవేదనలను పలికించి, ఈ సమస్యను సామాజిక దృక్పథం నుంచి కాక వైయక్తికంగా ఆలోచించే మూర్ఖమేధావులకు “సంస్కర్త హృదయం’ అనే కథ ద్వారా చురక వేశాడు. ఈనాటికీ చర్చనీయాంశంగానే మిగిలిపోయిన స్త్రీ స్వేచ్ఛను, పురుష దురహంకారాన్ని నిలదీసి ప్రశ్నించే కథ “మెటిల్డా’. సామాజిక పరిణామ దశలో మతాలకున్న డొల్లతనాన్ని వ్యంగ్యంగా చూపించిన కథ “పెద్ద మసీదు’. మూఢ నమ్మకాలను, కులాల ప్రసక్తిని, మూఢ దైవభక్తిని వ్యంగ్యంగా ప్రశ్నించిన కథ “దేవుళ్ళారా మీపేరేమిటి?’.

సంస్కరణోద్యమంలో ఆయా అంశాలను స్పృశించిన ఈ ఐదు రూపాలు తదనంతర కాలంలో ఐదు ప్రవాహాలుగా మారి ఒక్కొక్క వస్తువు ప్రధానాంశంగా అనేక

కథలు వెలువడ్డాయి. స్త్రీ స్వేచ్ఛకు చలం ప్రతినిధి అయ్యాడు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, ముద్దుకృష్ణ, టేకుమళ్ళ కామేశ్వరరావు, కరుణకుమార మొదలైన రచయితలు గురజాడ అప్పారావు తడిమిన ఒక్కొక్క అంశాన్ని లోతులకు పోయి పరిశీలించి కథలు రాశారు. వీరిలో కొంతమంది వితంతు వివాహాలను సమర్థిస్తూ, బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే దుర్భర పరిస్థితులను వివరిస్తూ కథలు రాశారు. వీళ్ళందరిలో చలం దృష్టికోణం, శైలి ప్రత్యేక తరహాకు చెందినవి. ఆయన దృష్టి మరింత విశాలమైనది.

## వేశ్యా సమస్య :

సంస్కరణోద్యమంలో మరో ముఖ్యమైన సమస్య 'వేశ్య'. వేశ్యల సమస్య, వేశ్యా సమస్య. ఈ రెండు అంశాలు గురజాడ 'సంస్కర్త హృదయం'లో వివరంగా చర్చించబడ్డాయి. వేశ్యా సమస్యను 'దిద్దుబాటు' కథలో కొంత వరకు చర్చించాడు. కన్యాశుల్కంలో 'వేశ్యలు విద్యలు నేర్చి యితరవృత్తుల వల్ల సత్కాలక్షేపం చేయరాదా' అన్న సౌజన్యరావు పంతుల్ని 'అట్లా చేస్తే తమవంటి వారు వాళ్ళను వివాహమాడుదురా' అని నిలదీసింది మధుర వాణి. అలానే రంగనాథయ్యరును "నా వంటి భోగం పిల్లను ఏ మర్యాదస్తుడు పెళ్ళాడతాడో చెప్పండి మీరే!" (ఈశ్వరరావు సెట్టి (సంక) : 2009 : పుట : 73) అని ప్రశ్నించింది సరళ - సంస్కర్త హృదయంలో. నిజానికి ఈ రెండు సందర్భాల్లో ఈ సమస్యకు పరిష్కారం చూపలేదు గురజాడ. అయితే చలం దీనికి సమాధానంగా 'భోగం మేళం' వంటి కథలో చూపిన పరిష్కారం నిజానికి పరిష్కారం కాదు. అందులో పెళ్ళికొడుకు వెతుక్కున్న మార్గం వ్యక్తిగతమైందే కానీ సామాజికమైంది కాదు. 'దురాశ' ఇంకా కొన్ని కథల్లో ముద్దుకృష్ణ సమాజాన్ని ఈ విషయమై వ్యంగ్య ధోరణిలో నిలదీస్తాడు. వాళ్ళ జీవితాల్లోని చీకటి వెలుగులను ఆత్మీయతతో స్పృశిస్తాడు. అంతేకాని సమాధానం మాత్రం దొరకదు.

## స్త్రీ విద్య :

గురజాడ అప్పారావు రాసిన 'దిద్దుబాటు' కథలో ప్రధాన వస్తువు - స్త్రీ విద్య. భార్య కమలిని చదువుకున్న యువతి. భర్తను దారిలోకి తేవటానికి తనకు చదువు వల్ల అబ్బిన సంస్కారాన్ని, జ్ఞానాన్ని ఉపయోగిస్తుంది కమలిని. "మొగోర్లాగా రాతలూకోతలూ మప్పితే ఉడ్డోరం పుట్టదా, బాబూ?" (ఈశ్వరరావు సెట్టి (సంక) : 2009 : పుట : 49) అన్న అసిరిగాడి ప్రశ్నకు "ఓరీ మూర్ఖుడా! భగవంతుని సృష్టిలోకల్లా ఉత్కృష్టమైన వస్తువు విద్య నేర్చిన స్త్రీ రత్నమే" (ఈశ్వరరావు సెట్టి (సంక) : 2009 : పుట : 49) అని గోపాలరావు సమాధానం. గురజాడ డైరీలో, లేఖల్లో స్త్రీ విద్య గురించి చర్చించిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

గురజాడ అనంతరం స్త్రీ విద్య గురించి ఎక్కువ కథలు రాసింది శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, టేకుమళ్ళ కామేశ్వర రావు. శ్రీపాద రాసిన 'కీలెరిగిన వాత' కథలో స్త్రీలకు చదువుతో పాటు కలిగే ఆత్మస్థైర్యాన్ని ప్రధాన వస్తువుగా రాసిన కథ. స్త్రీ తన కాళ్ళ మీద తాను నిలబడటానికి విద్య అవసరమని, అది లేకుంటే పురుషుల చేతిలో బానిసకాక తప్పదని హెచ్చరించే కథ. 'అన్నంత పనీ జరిగింది', 'కొత్తచూపు' మొదలైన ఇతర కథల్లో కూడా శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి ఈ విషయాన్నే చర్చించాడు. టేకుమళ్ళ కామేశ్వరరావు 'మొగుడు పెళ్ళాం కబుర్లు', 'విద్య వింత పశుత్వం' మొదలైన కథల్లో కూడా విషయం ఇదే. అయితే ఈ విషయాన్ని తమ భార్యలకు వివరించటంలో భర్తలు ప్రదర్శించే దురహంకార వైఖరిని ఈ కథల్లో చర్చించాడు.

## కుల, మత సమస్య :

ఈ రోజుకీ దేశాన్ని కులమతాల జాడ్యం పీడిస్తూనే ఉంది. అసెంబ్లీ సీట్ల నుండి కాలేజీ సీట్ల వరకు, ఉద్యోగాల నుండి మంత్రి పదవుల వరకు కుల మతాలే శాసిస్తున్నాయి. పెట్టుబడిదారీ విధానం, పారిశ్రామికీకరణ

తీసుకువచ్చిన కొన్ని ఆధునిక భావాల వల్ల అంటరానితనం వంటి కొన్ని అంశాలు కొంత మరుగున పడి ఉండవచ్చు కానీ అంతకన్నా దారుణంగా కులాలు, మతాలు మధ్య కొట్లాటలు తారాస్థాయికి చేరి దేశాన్ని కుదిపేస్తున్నాయి. ఇదే వస్తువును స్వీకరించి గురజాడ అప్పారావు 'దేవుళ్ళారా మీపేరేమిటి?', 'పెద్దమసీదు' కథలు రాశాడు. హిందువుల మధ్యనే (వైష్ణవ-శైవ) విభేదాలు ఏర్పడి కొట్లాటలు ఏర్పడే స్థితిని, మూఢ నమ్మకాలపై వ్యంగ్యంగా వదిలిన బాణం 'దేవుళ్ళారా మీ పేరేమిటి?'. సామాజిక పరిణామ దశలో మతం అనే అడ్డుగోడ అనివార్యంగా తొలగిపోగలదనీ, తన ఉనికి కోసం మనిషి రాజీపడగలడని వివరించే కథ 'పెద్దమసీదు'. ఇందులో సద్బ్రాహ్మణుడు అవసరం కొద్దీ తురకల్లో కలిసి మసీదుకు కాపలాకాస్తాడు. అంటే మనిషి సామాజిక పరిణామాల్తో ఎంతగా రాజీపడగలడో ఈ కథలో చూపాడు రచయిత. ఈ వందేళ్ళకాలంలో కులమతాలను నిరసిస్తూ అనేక కథలు వచ్చాయి. వీటిలో ముప్పయవ దశకంలో వచ్చిన శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి రాసిన 'ఇలాంటి తవ్వాయి వస్తే' కథ చెప్పుకోదగ్గది. బ్రాహ్మణులు, తురకలు ఒక చెరువులో నీళ్ళు తాగగాలేంది తమకెందుకా అవకాశం దొరకదు? అని ఆలోచించిన హరిజనులు తురక మతం పుచ్చుకుంటే అదిరిపోయి గుడ్లు తేలేస్తుంది అగ్రహారం. అలాగే కరుణ కుమార రాసిన 'పొలయ్య', 'అంటు జాడ్యం' అనే కథలు కూడా ఈ అంటరానితనం గురించినవే.

మొత్తంగా చూస్తే ఈ సంస్కరణోద్యమ పరిధి చిన్నదే అయినా దాని ప్రభావం మాత్రం ఎంతో గొప్పది. అటు సామాజికంగా పరిశీలించిన ఇటు తెలుగు సాహిత్యాన్నీ, మరీ ముఖ్యంగా కథల్ని పరిశీలించిన ఈ విషయం అర్థమౌతుంది. ఈ సాహిత్యం వల్ల సనాతన బ్రాహ్మణుల్లో చెప్పుకోదగ్గ మార్పు వచ్చింది. నూతన ఆలోచనలను పెద్ద వ్యతిరేకత లేకుండానే ఆహ్వానించటం మొదలైంది. ఈ విషయం ఆ తర్వాత వచ్చిన కథలను పరిశీలిస్తే అర్థమౌతుంది.

ఈ సంస్కరణోద్యమ ప్రభావంతో ఏర్పడ్డ నూతన భావాలు దానికి అనుగుణంగా వచ్చిన మార్పు జాతీయోద్యమానికి మంచి ఊపునిచ్చింది. తర్వాత కాలంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన ప్రజా ఉద్యమాలకు ప్రజల నుండి ఆదరణ లభించటంతో ఈ ఉద్యమాల ప్రభావం కొంతైనా ఉంది. సాహిత్యపరంగా చూసుకున్నా, ఈ కాలంనాటి రచనలు సాహిత్య రంగంలో చోటుచేసుకున్న విశాల భావాలకు ప్రాతిపదిక అయ్యాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ సంస్కరణోద్యమ ఫలితాలు భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు నేపథ్యమయ్యాయి.

★★★

# అంశం - సాహిత్యం వ్యక్తిత్వ వికాసం

– పోలపల్లి శ్రీకాంత్ మేరు, సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, సారంగపూర్, తెలంగాణ యూనివర్శిటీ, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ.

సమాజహితమైన సాహిత్యాన్ని నేటితరానికి అందించాలన్న ముఖ్య ఉద్దేశాన్ని దృష్టిలో పెట్టుకొని “ సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం” అన్న అంశాన్ని ఈ శీర్షికలో మీ ముందుంచే ప్రయత్నం చేస్తున్న......

సాహిత్యం అంటే మన కళ్ళముందు ఉండీ మనం చూడని చూడజాలని విషయాలనేకం ఉంటాయి. కొన్ని ఒక బలమైన భావాజాలం ప్రభావం వల్ల మన ఎదుట ఉండే మనకు కన్పించవు. ఒక్కొక్క సారి మనకు అలవడిన దృక్కోణం వల్లగానీ, మనం ఎంచుకున్న దృక్కోణం వల్ల గానీ కొన్ని విషయలు కళ్ళ ముందే ఉండీ కన్పించవు వీటిలో విడివిడి విషయలే కావు సామాజిక క్రమాలు కూడా ఉంటాయి వీటిని మనకు చూపించడం సాహిత్యం చేసే పనుల్లో ఒకటి - కె.బాలగోపాల్.

వ్యక్తిగత జీవితంలో విద్యార్థులు మంచి పౌరులుగా తయారుకావడానికి ఉపయోగపడేదే వ్యక్తిత్వ వికాసం. ఇది కేవలం చదువు చేత వచ్చేది కాదు. వికాసం అనగా క్రమక్రమంగా విచ్చుకొనుట అని అర్థం దీనిని పువ్వు విషయంలో వాడతాం అది విచ్చుకున్నపుడు అనేక రేకులతో ఉంటుంది ముందు మొగ్గగా ఉంటుంది, మొగ్గగా ఉన్నపుడు బలవంతంగా విప్పే ప్రయత్నం చేస్తే అందులో నుండి పసరిక వాసన వస్తుంది, కాని అదే మొగ్గ సూర్యకిరణముల యొక్క స్పర్శ చేత వికసనం పొంది “ జలజాత స్థిత ఖండికన్ తిరిగిరా సంఘంబులై యున్న రేకుల చందంబున కృష్ణుడున్ తిరిగా కూర్చుండు వీక్షించుచున్” అంటారు పోతన గారు. ఈ విదంగా ఆ మద్యలో ఉన్న బొడ్డు చుట్టూ ఆ రేకులన్నీ ఒక క్రమ పద్ధతిలో విచ్చుకుంటే ఆ విచ్చుకున్నటువంటి పువ్వు సువాసనలు వెదజల్లుతూ ఎంతో అందంగా ఉంటుంది. అలా వ్యక్తిత్వాన్ని పొందినటువంటి కారణం చేత అంటే కొన్ని సుగుణములను జీవితంలో అలవర్చుకున్నటువంటి కారణం చేత ఆ వ్యక్తి ఏ పదవిలో కూర్చున్నాడు అన్నదాంతో సంబందం లేకుండా ఆ వ్యక్తి ఎక్కడున్నా, ఏ అనుబంధాన్ని కల్గి ఉన్నా సరే అతని వలన ఒక మార్గదర్శనం లభిస్తుంది. వ్యక్తి మంచి గుణములను సంతరించుకునే ప్రక్రియకు వ్యక్తిత్వ వికాసం అని పేరు. ఇవి అందరికీ పుట్టుకతోనే వచ్చేగుణాలు కావు. కొన్ని కొన్ని సమాజంలో ప్రయత్న పూర్వకంగా తెలుసుకొని జీవితంలో అనుసరించేటట్లు చేసుకోవాలి. ఇది లేనపుడు చదువు ఎంత ఉన్నా సరే దాని వలన ఉపయోగం ఉండదు సరికదా ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఉదాహణకు చదువుకోకుండా జులాయిగా తిరిగే వ్యక్తి చేయగలిగిన గొప్ప నేరం మహా అయితే దొంగతనం చేస్తాడు. అతనికి ఇదే పెద్ద నేరం. అదే బాగా చదువుకున్న వ్యక్తి వికాసంలేని వ్యక్తి చాలా పెద్ద స్థానంలో కుర్చున్నా సరే తన క్రింద పనిచేస్తున్న కొన్ని వందలమందికి మార్గదర్శనం చేయ వల్సిన వ్యక్తి తన ప్రవర్తన ద్వారా దోషభూయిష్టంగా ప్రవర్తించి తప్పులు చేసి తప్పులు తప్పులు కావని తనకున్న మేధస్సుతో ఒప్పుఅని నిరూపించే ప్రయత్నంచేస్తే ఎన్ని అనర్థాలకు దారితీస్తుందో ఆలోచించుకోవాలి. అందుకే చిన్నప్పటి నుండే వ్యక్తిత్వ వికాసాన్ని చదువుతో భాగంగా నేర్పడం ఎంతైన అవసరం. అందుకే బాగా చదువుకోవడం ఒక ఎత్తైతే మంచిలక్షణాలు, మంచిగుణములు కల్గి ఉండడం మరోఎత్తు దిన్నే వ్యక్తిత్వ వికాసం అంటారు.

కావున చదువుతోపాటే మంచిగుణములను కల్గి ఉండాలి అపుడే సంపూర్ణ మూర్తిమత్వం అతనికి సిద్ధిస్తుంది. అందరికంటే ముందు జాగ్రత్తతో కూడుకున్న

జీవనం అవసరం. బాగా చదువుకున్న / చదువుకుంటున్న వ్యక్తులకే వుండాలి ఇది సత్యం. వ్యక్తిత్వ వికాసం నందు ప్రధానంగా 5 లక్షణాలు ఉంటాయి. మొదటిది - ఆరోగ్యం, రెండవది - అధ్యవసాయం, మూడవది- ఆలోచన యందు సునిశిత ప్రజ్ఞా, నాల్గవది - ఆవేశం నందు సమతుల్యం, ఐదవది - ఆధ్యాత్మిక ప్రగతి - ఈ ఐదింటిని ఎవరైతే పూర్తిగా అలవాటు చేసుకుంటారో వారే స్థిత ప్రజ్ఞులుగా చెప్పవచ్చు. ఇది నిరంతర ప్రక్రియగా ఉంటుంది. అనగా బ్రతికున్నంత కాలం ఈ ఐదు కొన సాగుతూ ఉంటాయి. దీని వల్ల వికాసం బాగా జరిగి అత్యున్నత స్థానంలో నిలబెట్టడానికి అవకాశం ఉండే ప్రక్రియ కనుక ఆ వ్యక్తి వ్యక్తిత్వవికాసం పొందిఉన్నాడని చెప్పవచ్చు.

'ఈ అనంత విశ్వంలో మీ వంటి వ్యక్తి మరొకరు ఇదివరకు లేరు అలాగే రాబోయే తరాల్లో ఉండబోరు, మీరు ఒక స్వచ్ఛమైన అరుదైనవారు, మీలోని ఆ ప్రత్యేకతల్ని ఆనందమయంగా అనుభవించండి - శ్రీశ్రీ.

ఇలా వ్యక్తిత్వ వికాసం జరగడానికి ముందు నీగురించి నీవు తెలుసుకో, నీవు ఏ స్థానంలో ఉన్నవో మననం చేసుకో ఇలా మనలో మనం మనతో మనం పరిశీలించుకోవడానికి కొంత సమయం ఖాళీగా ఉండడం అలవాటు చేసుకోవాలి వికాసం జరగాలంటే కనీసంరోజుకి అరగంటయినా మనకి మనం కేటయించుకొని మట్లాడుకోగలగాలి. మన గురించి చేప్పిన విషయాలను ఒక్కసారి మననం చేసి చూడండి మన స్థానం ఏంటో తెలుస్తుంది అప్పుడే మంచిలక్షణాలను అలవరుచుకోగల్గుతాం ఇలా మంచి గుణములు అలవాటు చేయడానికి ఈ వ్యక్తిత్వ వికాసం తోడ్పడాలి అప్పుడే ఒక మనిషి గొప్పవ్యక్తి అవుతాడు.

వ్యాసుడు దృతరాష్ట్రుని కొలువులోఉన్న సంజయుడికి "దివ్యదృష్టి" ప్రసాదించడానికి కారణం మంచిలక్షణాలు అని గుర్తుపెటుకోవాలి. దృతరాష్ట్రుడికి ఇవ్వకుండా సంజయుడికి ఇచ్చాడంటే అర్థం మన స్థాయి ఏది అని కాదు (రాజు, మంత్రి, సేవకుడు) నీలో ఉన్న సద్బుద్ధి, మంచి లక్షణాలు, ప్రవర్తించే తీరు, ఎదుటివారు ప్రవర్తించే విధానం ఇవన్నీ ఉంటే అన్ని పరిస్థితుల్లో విజయం నీ వెంటే ఉంటుంది ఇదే వ్యక్తిత్వ వికాసం జరగాలంటే మానసిక నియంత్రణ ముఖ్యం ఇదే విషయాన్ని శ్రీ కృష్ణుడు భగవద్గీతలో మనస్సును నియంత్రించడం గూర్చి ఆరవ అధ్యాయయులో వివరించడం జరిగింది. మనస్సు అద్భుతమైన శక్తి, రెండు వైపుల పదునున్న కత్తిలాగా పాసిటివ్‌శక్తిగా, నెగెటివ్‌శక్తిగా పనిచేస్తుంది. ఈ రెండింటిలో పాసిటివ్‌శక్తిని పిల్లలకి అందించే ప్రయత్నం చేస్తే మనిషి మనిషిలాగా తయారౌతాడు. పాసిటివ్‌శక్తితో ఉన్నపుడు మానసిక ప్రశాంతత, ఆనందంగా, ఆహ్లాదంగా మన జీవితాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతుంది అదే నెగెటివ్‌గా మార్చితే అపజయాలను, అదోగతిని కల్గిస్తుందనే విషయాన్ని గమనించాలి అందుకే ఈ ఉరుకుల, పరుగుల జీవితానికి ఈ సాహిత్య వ్యక్తిత్వ వికాసం ఎంతైనా అవసరం. మనస్సు నియంత్రణ గూర్చి భగవద్గీతలో ఆరవ అధ్యాయం 34, 35 శ్లోకాల్లో అర్జునుడు మరియు శ్రీ కృష్ణుడికి మద్య జరిగిన ఆసక్తికర అద్భుత సంభాషణను ఈ విదంగా ఉన్నవి - అర్జునుడు యుద్దరంగంలో సర్వశక్తులను కలిగి ఉన్నప్పటికీ మనస్సు బలహీనంగా, దు:ఖంగా, చంచలంగా, భయంగా ఉండటంవల్ల అర్జునుడు కృష్ణున్ని సూటిగా తన మానసిక బలహీనత గూర్చి బయటపడే మార్గం సూచించమని అడగడం 34వ శ్లోకంలో మనకు కనిపిస్తుంది.

"చంచలంహి మనోకృష్ణ ప్రమాదీ బలవద్దృతం తస్యాహీ నిగ్రహం మన్యే వాయేరినా సుదుష్కరం" దీని అర్థం మనస్సు చంచలంగా ఉందని మనస్సును ప్రాపంచిక విషయాల నుంచి మళ్లించడానికి దాని నుండి బయటపడే మార్గం చెప్పుమాధవా అని వేడ్కొనగా ఇలా అర్జునుడు తన మనస్సులో ఉన్న సమస్యలను స్పష్టంగా చెప్పాడు. ఇలా మనం మన పిల్లలకి కూడా సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలి. ప్రశ్నించే తత్వాన్ని నేర్పాలి

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

కించపర్చకూడదు అడిగిన ప్రతీ ప్రశ్నకి సమాదానం ఇవ్వాలి. కృష్ణుడు శిక్షణలో సర్వోత్తముడైనందున అర్జునుడడిగిన ప్రశ్నకి ఒక్కొక్కటిగా మంచి పరిష్కార మార్గాన్ని భగవద్గీతలోని 6వ అద్యాయములో 35వ శ్లోకంలో సూచించాడు.

"అసంశయం మహబాహో, మనో: దుర్నిగ్రహంచలం, అభ్యాసేనదు:ఖౌంతేయ, వైరాగ్యేన చగృహ్వాతే" దీని అర్ధం మనస్సు చంచలమైంది, నియంత్రించడం కష్టమైనదే కానీ అర్జునా "ధ్యానాన్ని" అభ్యసించడం ద్వారా మరియు "లౌకికమైన విషయాలమీద అనాసక్తి ప్రదర్శించడం" ద్వారా మనస్సును ఖశ్చితంగా వశం చేసుకోగలవు అని చాలా స్పష్టంగా వివరిచడం జరిగింది. ఇలా మన పిల్లల్ని పాసిటివ్ థింకింగ్ వైపు పయనింపజేయాలి. ధ్యానం వల్ల అనగా ఆత్మశక్తితో మనస్సు, మెదడు, శరీరం వందశాతం రీచార్జ్అయ్యి అశాంతి, అలసట, అలజడి, ఆందోళన, అసంతృప్తి, అపజయం దగ్గరికి రాకుండా మహావ్యక్తిగా, మహోన్నతుడిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తుంది ఇటువంటి విషయాలు పిల్లలు ఒంటబట్టిచ్చుకునే విదంగా చేయడం తల్లిదండ్రుల, ఉపాద్యాయుల బాద్యతగా గుర్తెరగే విదంగా చేసేది వ్యక్తిత్వవికాసం.

వ్యక్తిత్వవికాస సాహిత్యంలో జీవితం పాత్రలమయం. అందుకే మనం పాత్రోచిత వ్యక్తిత్వాన్ని కల్గి ఉండాలి. అవి శరీర సంబంద పాత్రలు (Cognitive domain) - దేహసంబందం, మనస్సు సంబంద పాత్రలు (Psychomotor domain) - మేదస్సు సంబందం, హృదయ సంబంద పాత్రలు (Affective domain) - ఆనందానుభూతి సంబందం, ఆత్మసంబంద పాత్రలు (Unconciousness) - అచేతన సంబందంగా విభజించు కోవాలి.

శరీరసంబందం - సమయపాలన, వ్యాయామశీలి, మితహారి, ఖర్చులేని లేద తక్కువ ఖర్చుతో కూడిన కృత్యాల నిర్వాహణ.

మనస్సుసంబందం - గ్రంథపాఠకుడు, చెస్ ఆట గాడు, వ్యాఖ్యాత, పర్యవేక్షకుడు, విశ్లేషకుడ, మనోవైజ్ఞానిక విద్యార్థి.

హృదయ సంబందం - మార్గదర్శి, సేవకుడు, సమాజ ప్రేమికుడు, దాత, వక్త.

ఆత్మ సంబందం - శాంతుడు, భక్తుడు, సిదాంత పరుడు మొదలగునవి.

ఈ పాత్రలు వ్యక్తిని ఎలా ఉండాలో నేర్పిస్తాయి తద్వారా వ్యక్తిత్వవికాసం అభీవృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. " విద్య యందు వాంఛ పరివృద్ధి యందు" అంటారు. ఇంజనీరు, డాక్టరు అవ్వడం తర్వాత మొదటగా మనిషిగా మారి ఆతర్వాత వృత్తిని గౌరవిస్తే సమాజంలో ఆ వ్యక్తి అందరిచేత గౌరవింపబడతాడు. లక్షమాటలు వ్యక్తం చేయలేని భావాన్ని ఒక్క మౌనం వ్యక్తం చేయగల్గుతుంది. అందుకే మౌనం చాలా గొప్పది. ఇటువంటి విషయాలన్నీ చదువుతోపాటే తెలుసుకోవాలి, నేర్చుకోవాలి అదే వ్యక్తిత్వవికాసం. ఎవరిని ఎలా ప్రేమించాలో ఏది నిజమైన ప్రేమో తెలుసుకోగలగాలి ఇదే వికాసానికి తొలిమెట్టు.

స్వామి వివేకానంద చిన్నపుడే తండ్రినుండి దానగునం అలవరుచుకున్నారు. ఐదేండ్ల వయస్సులో ఒంటిమీద గుడ్డని ఎదుటి వ్యక్తి తారాసపడితే నా ఒంటిమీద ఉంది, నీ ఒంటిమీద లేదు అని ఆ గుడ్డని ఆ వ్యక్తి మీద కప్పాడు అది బాలవివేకానందుడి త్యాగ గుణం, దాన గుణం అంటే. అందుకే పిల్లలకి చిన్నపటి నుండి త్యాగగుణం, దానగుణం వంటివి నీతి కథల్లో గాని, సబ్జెక్టులో భాగంగా కాని నేర్పాలి అంతే గాని స్వార్థగుణం నేర్పకూడదు.

**ఉదాహరణకు** : ఓ పాప అమ్మ లంచ్ టైంలో నా టిఫిన్ బాక్స్‌లో ఉన్న అన్నం నా ఫ్రెండ్ వెసుకుంది అంటే వాళ్ళమ్మ సమాధానం ఎందుకిచ్చావ్, నీ తిండి నువ్వు తినొచ్చుగా అని అనకూడదు రేపు ఇద్దరికీ పెట్టిస్తాలే అని

అమ్మ చేప్పాలి ఇదే వ్యక్తిత్వవికాసానికి నిదర్శనం. పిల్లల మనస్సులో గనక దానం, త్యాగం వంటి గుణాలు అల వడితే సమాజానికి ఉపయోగపడే మనిషిగా తయా రౌతాడు. అందుకే విద్యావ్యవస్థలో సాహిత్య, నైతికతకు సంభందించిన కథలు, నిజ జీవితానికి దగ్గరి అంశాలతో జోడించి చెప్పే ప్రయత్నం చేయాలి. ఒక మనిషి ప్రాణాలు కాపాడ్డం కోసం రంతిదేవుడు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డాడు, ఒక గోవు ప్రాణాలు కాపాడ్డం కోసం దిలీపుడు ప్రాణత్యాగా నికి సిద్ధపడ్డాడు, ఒక పావురం ప్రాణాలు కాపాడ్డం కోసం శిబిచక్రవర్తి ప్రాణత్యాగానికి సిద్ధపడ్డాడు, ఒక విషపు పురుగు పాము ప్రాణాలు కాపాడ్డం కోసం విద్యాధర చక్రవర్తి జీముతవాహనుడు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డాడు. వీరందరూ సామాన్యులు కారు చక్రవర్తులు వారి మనస్తత్వాలే అలా ఉన్నపుడు మనం సామాన్యులం వీరిని ఆదర్శంగా తీసుకొని మనం ప్రాణత్యాగానికి సిద్ధపడక పోయిన మన కర్తవ్యం మనం నిర్వర్తించుకుంటే చాలు అదే వ్యక్తిత్వవికాసం.

పది సంవత్సరాల లోపు పిల్లలకి ఇటువంటి చక్రవర్తుల కథలు చెప్పే ప్రయత్నం చేయాలి అందుకే ప్రాథమిక స్థాయిలో మాతృభాషలోనే బోధన జరగాలి అలా కాకుండా ఆంగ్లమాద్యమం అందించడం వల్ల వ్యక్తి వికాసం ఇలా తయారవుతుంది ఉదాహరణకు : ఓ తండ్రి తన పాపకు ఆంగ్లంలో ఓ కథ చెప్తున్నపుడు ఆపాప Who is Hanuma అంటే ఆ తండ్రి Hanuma is a big monkey అన్నాడంట అనగా ఇక్కడ హనుమంతుడు మహాయోధుడు, బలశాలి, కరుణామయుడు, భక్తుడు అని చేప్పకుండా ఉండడం వల్ల ఆ పాప మనస్సులో హనుమంతుడు పెద్ద కోతి అని ఫిక్స్ అయిపోతుంది. అందువల్ల చిన్నప్పటి నుండే అల్లరి లక్షణాలు, గుణాలు మలచవలసిన విధానం ఉపాధ్యాయులమీద, తల్లిదండ్రులమీద ఆధారపడి ఉంది. వ్యక్తి పుట్టాడు కాబట్టి వికాసం అవసరం మరియు తప్పనిసరి. ఏంతటి కష్టాన్నైనా తేలికగా తీసుకునేల స్ఫూర్తినిచ్చేదే వ్యక్తిత్వవికాసం. మనం తలపెట్టిన పనికి ఏదైనా నిగ్రహం ఏర్పడితే తేలిగ్గా తీసుకోవాలి, జీవితంలో ఎప్పుడు ఆపదలొచ్చినా వాటిని ఛలోక్తిగా తీసుకోవాలి, ఛమత్కారంగ దాన్ని పక్కకు సరిపెట్టే ప్రయత్నం చేయాలి, దాన్ని గంభీరంగ తీసుకొని ఏడుస్తూ కూర్చోవద్దు. జీవితంలో ఏప్పుడు నవ్వుతూ ఉండాలి, నవ్వడం నవ్విం చడం నేర్చుకోవలి. సభలో శత్రువును నిందించకూడదు అంటుంది చాణక్యనీతి.

తన శత్రువులో మంచి గుణాలు ఉన్నయెడల వాటిని గ్రహించాలి ఏ వ్యక్తులు శత్రువుల యెడల కూడా ఎప్పుడూ దోషాలు చెప్పక దానికి వ్యతిరేకంగా శత్రువుల్లోని మంచి గుణాములను వర్ణిస్తారో వరినె సంపూర్ణ వికాస వంతులుగా పేర్కొనవచ్చు. వ్యక్తివికాసం వల్ల నిన్న, నేటి అనుభవాలతో రేపటి స్వప్నాలను అనుసంధానం చేసి సిద్ధాంతాలకు రూపకల్పన చేస్తాడు, అత్మవిశ్వాసాన్ని పెంపొదిస్తాడు, నాయకత్వ లక్షణాలను పొందుపరుస్తాడు, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు బోధిస్తాడు. సాటి వ్యక్తిమీద సానుకూలదృక్పథం కల్గిస్తాడు. అందువల్ల సమజం సన్మర్గంలో నడవాలంటే వ్యక్తిత్వ వికాసమే తప్ప మరో మార్గం లేదని చెప్పవచ్చు.

★★★

# సాహిత్యం - స్త్రీ ప్రాముఖ్యం

**–శొన్నెల ఉపేందర్,** పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వ విద్యాలయం, మహబూబాబాద్, తెలంగాణ.

సాహిత్యం, సారస్వతం, వాఙ్మయం అనే పదాలు సామాన్యంగా ఒకే అర్ధంలో వాడబడుతూ వుంటాయి. భారతీయ ఆలంకారిక సంప్రదాయంలో వీటికి అర్ధ విస్తృతి కన్పిస్తుంది. సాహిత్యం అనే పదానికి "సహితస్యభావ: సాహిత్యమ్". "హితేనసహితం సాహిత్యమే" అని నిర్వచ నాలున్నాయి. సాహిత్యం రస ప్రధానమనీ, సృజనాత్మకత భాషాభివ్యక్తి అనీ చెప్పవచ్చు. చరిత్ర రచన మొదలైనవి సారస్వతానికి సంబంధించినవే. కాని సారస్వతం, వాఙ్మయం కన్న 'సాహిత్యం' అనే పధం బాగా ప్రసిద్ధి చెందింది. అన్ని అర్ధలను విస్తరింప జేసుకుంది. పైగా కథా సాహిత్యం, నవలా సాహిత్యం, లేఖా సాహిత్యం, వచన సాహిత్యం, జానపద సాహిత్యం అనే విధంగా బహుముఖాలుగా సాహిత్య పదం విస్తృతి చెందింది. ఇప్పుడు సాహిత్యం అనే మాట ఎక్కువగా వాడుకలో ఉంది. అంటే హితంలో కూడినది, హితాన్ని చేకూర్చేది అని ఆ నిర్వచనాలకు అర్ధం. సకల శాస్త్ర విషయాలతో కూడుకొన్నది కూడ సాహిత్యమే. సరస్వతి సంబంధమైనది సారస్వతం. అని విద్యలకు తల్లి వంటిది సరస్వతి కాబట్టి సారస్వతమైంది. వాక్ + మయం = వాఙ్మయం అయింది. అంటే వాక్కులతో కూడుకొన్నది అని అర్ధం. సాహిత్యం, సారస్వతం అనే పదాలకన్న వాఙ్మయం అనే పదం విశాలమైన అర్ధంతో వుంది. కేవలం రచనారూపమైనదే కాకుండా వాగ్రూపంలో వున్నా వాఙ్మయమే కావచ్చు. కవిత్వం, కథ, నవల, నాటకం మొదలైన వాటిని సాహిత్యంగా పరిగణిస్తాం. శాస్త్ర రచనలను కూడా పరిగణించినప్పుడు వాఙ్మయం అవుతుంది. అయితే కొందరు 'శాస్త్రవాఙ్మయం" అని పేర్కొంటారు.

సాహిత్యం అంటున్నప్పుడు అది నోటి సాహిత్యం కావచ్చు. రాత సాహిత్యం కావచ్చు. అయితే సర్వసాధారణంగా సాహిత్యచరిత్రకారులులిఖిత సాహిత్య చరిత్రనే ఎక్కువగా చర్చిస్తారు. చారిత్రకాధారాలు అందుబాటులో ఉంటాయి. కాబట్టి హితాన్ని చేకూర్చేది, మేలుతో కూడింది సాహిత్యం అని అన్నప్పుడు, ఏది హితం? ఎవరికి హితం? అనే ప్రశ్నలు ఎదురవుతాయి. వీటికి సమాధానాలు కాలాన్ని బట్టి, సంస్కృతిని బట్టి,దేశాన్ని బట్టి మారుతూ వుంటాయి. అయితే "విశ్వ శ్రేయ: కావ్యమ్" అని వుంది. సమాజానికి మేలు చేకూర్చేది సాహిత్యం అవుతుంది. సమాజంలో కొందరికి మేలు చేకూర్చేదో, కొందరి ఆధి పత్యాన్ని సూచించేదోసాహిత్యమనే భావం ఇప్పుడు లేదు. మానవతకు పట్టం కట్టేది సమభావనను కలగజేసేది మాత్రమే సాహిత్యం అవుతుంది.

ఇరుగు పొరుగును దూరం చేసిన భాషా సమస్య - రైలు పట్టాలు తెచ్చిన సామాజిక సాహిత్య చైతన్యం - బొంబాయి ప్రావిన్స్ ప్రత్యేకత - బ్రహ్మణవాద సాహిత్యం బెంగాలీ వారసత్వం - హిందీ సాహిత్యం హైదరాబాద్‌తో సంబంధం - జాతీయ స్థాయి కోల్పోయిన బ్రిటీష్ ఆంధ్ర సాహిత్యం, మరాఠా, నిజాం,టిప్పు సుల్తాన్ వైరుద్యాలు - శాతవాహన సామ్రాజ్యం - నైజాం ప్రాంత సంస్కరణోద్య మాలు - సంఘ సంస్కర్త మేదరి బాగయ్య - గ్రంథాల యోద్యమం ఆంధ్ర మహాసభ మొదలైన ఉద్యమ సాహిత్యం కూడా విస్త ృతమైనది అని తెలియుచున్నది.

## స్త్రీ ప్రాముఖ్యం :

తెలుగు సాహిత్యం క్రీ.శ. 11వశతాబ్దిలోనే ప్రారంభమై నప్పటికి స్త్రీల గొంతు వినబడడం క్రీ.శ. 20వ శతాబ్దిలోనే ప్రారంభమైంది. 15వ శతాబ్దిలో తాళ్ళపాక తిమ్మక్క నుంచి 19 శతాబ్దిలో తరిగొండ వెంగమాంబ వరకు చెదురు మదురుగా కవయిత్రులు కనిపిస్తారు. మొల్ల, రంగాజమ్మ, ముద్దుపళని వంటి వారరు సాహిత్య చరిత్రలోల విశిష్ట

స్థానం కూడా సంపాదించుకున్నారు. కానీ, ప్రాచీన సాహిత్యంలో కవయిత్రులు, తమ సమకాలీనులైన పురుషుల కవిత్వాపరిదాన్ అనుసరించారు. తమ సొంత మార్గాన్ని అన్వేషించే ప్రయత్నం చేయలేదు. అందువల్లనే భక్తి శృంగారం రెండే వారి కవితా వస్తువులయ్యాయి.

20వ శతాబ్ది ప్రారంభమైన తరువాత కూడా తమ కాలం నాటి కవితా ధోరణులకు ప్రతిధ్వనులుగానే వారు కనిపిస్తారు. సంస్కరణ, జాతీయ, కాల్పనిక, అభ్యుదయ ఉద్యమాల్లో కవయిత్రుల సంక్య పరిమితంగానే ఉన్నప్పటికి, ఆ కవిత్వం కూడా 'సొంత గొంతుకలో నుంచి వచ్చినది కాదు. పురుషుల బావజాలాన్ని, సిద్దాంతాలను కవితా రీతులు అనుసరిస్తూ వచ్చిన కవిత్వామే అని చెప్పవచ్చు.

స్త్రీ వాద కవిత్వం వ్యవస్థను ప్రశ్నించడంలో ప్రారంభమైంది. పితృస్వామ్య వ్యవస్థ కారణంగా సమాజంలో వేళ్ళునుకున్న ద్వంద్వ ప్రమాణాలను, స్త్రీ పురుషుల అసమానర్ధం "అతి సహజమని' పరిగణించే ఆలోచనా విధానిన్ని దాన్ని మార్చనవసరంలేదని బావించే జడత్వాన్ని ఈ కవిత్వం ప్రశ్నించింది. ప్రస్తుత వ్యవస్థను ప్రశ్నించడం, దిక్కరించడం, కొత్త దృక్పథాలను ప్రతిపాదించడం - స్త్రీ వాద కవిత్వం శక్తివంతంగా చేసిన పని. జీవితాన్ని, సమాజాన్ని, ప్రపంచాన్ని స్త్రీల దృక్పథం నుంచి చూడవ లసిన అవసరాన్ని ఈ కవిత్వం నొక్కి చెప్పింది.

స్థూలంగా చూసినప్పుడు స్త్రీలు ఎంతో మంది తమకు జరిగిన అన్యాయాలను, అక్రమాలను,అఘాయిత్యాలను, హింసను, లొంగుబాటులను, మడ్డరులు, మాన బంగాలను దృష్టిలో ఉంచుకొని స్త్రీలు ఉద్యమరూపంలో నవలలు, కథలు, నాటకాలు, వ్యాసాలు, రచనలు చేసారు. వారిలో ప్రాముఖ్యం పొందిన వారిలో ఎందరో ఉన్నారు. బండారు అచ్చమాంబ, వరలక్ష్మమ్మ, కుప్పిలి పద్మ, అబ్బూరి ఛాయదేవి, ఓల్గా, వసంత కన్నాబిరామన్, ఇల్లందల సరస్వతి దేవి, పొల్కంపల్లి శాంతాదేవి, రంగ నాయకమ్మ, మొల్ల, తాళ్ళపాక తిమ్మక్క, నాదేళ్ళ అనురాధ, జూపాక సుభద్ర మొదలైన రచయితలు తమ తమ నేపద్యంలో వారు రచనలు చేయడం జరిగింది. స్త్రీ వాద సాహిత్యం ద్వారా ఎన్నో ఉద్యమాలు నడిచిన రచనలు వచ్చినాయి. ప్రస్తుతం స్త్రీలు వాటి ద్వారా ఎంతో చైతన్యం పొంది అన్ని రంగాలల్లో ముందున్నారు అని స్త్రీ ప్రాముఖ్యత గురించి చెప్పవచ్చు.

1972లో ఓల్గా రాసిన 'ప్రతి స్త్రీ ఒక నిర్మల కావాలి' అన్న కవితలో స్త్రీ వాదం ప్రారంభమైందని చెప్పవచ్చు. అయితే అది ఉద్యమరూపం దాల్చి, ఒక ప్రభంజనంగా మారి సమకాలీన సాహిత్యాన్ని ఒక ఊపు ఊపడం 1977 తరువాత జరిగింది.

స్త్రీ పుట్టడమే శాపమని భావించేలా ఈ పితృస్వామ్య వ్యవస్థ చేస్తుంది. కనుక తమ ఉనికే నిషిద్ధమని చెబుతూ 'శ్రీమతి ఈ కవిత రాసింది. నేనమ్మలో ఉన్నప్పుడు, నేను కావాలని అమ్మకోరుకుంటున్నట్లు, నాన్నకు తెలియగానే, ఈడ్చి చెంపపగలగొట్టిన నాన్న దెబ్బకి, నేనెవరో నాకు తెలిసింది. స్త్రీ స్త్రీగా మాట్లాడడాన్ని సహించలేక పోవడం కూడా ఆమె అస్తిత్వాన్ని నిరాకరించడమే . తాము ఏది మాట్లాడాలో, ఏది మాట్లాడకూడదో నియంత్రించే పురుషస్వామ్య సంస్కృతిని రేవతీ దేవి ఇలా వ్యాఖ్యానించింది.

"ఇన్నాళ్ళూ గలగలా మాట్లాడితే, నే చెప్పాల్సిందేమీ లేనందున, నేనేం చెప్పినా విన్నారు, ఇప్పుడేమో నాకు చెప్పాల్సిందేదో ఉండి... స్త్రీల అస్తిత్వానికి సంబంధించిన ఇతర కవితలు వాణీ రంగారావు రాసిన 'ఆడది' వసంత కన్నాభిరాన్ 'అస్మిత' లో చూడవచ్చు.

### మాతృత్వం :

మాతృత్వ భావన గురించి పితృస్వామ్య వ్యవస్థ కల్పించిన అలౌకిక భావనను, ఆదర్శీకరణను స్త్రీ వాద కవిత్వం ఖండించింది. మాతృత్వంలోని ఆనందాన్ని అంగీకరిస్తూనే, దాని వెనక ఇమిడి ఉన్న శాంత

హింసనూ, స్త్రీల నిర్ణయాలతో, అభిప్రాయాలతో ప్రమేయం లేని మతృత్వ స్థితిని స్త్రీవాది కవయిత్రులు అద్భుతంగా చిత్రించారు.

కొండేపూడి నిర్మల 'లేబర్ రూం। కవితలో 'లేబర్ రూంలో అడుగు పెడితే చాలు, మీరంతా చెబుతున్న తెల్ల చీర మల్లెపూలు పాలగ్లాసు వరుసల్లో పరాధీనతా బానిస కన్నీరు ద్వీపాంతర వాసం.... కవితలో తెలిసి కోవచ్చు.

పునరోత్పత్తి హక్కుల గురించి మాట్లాడకుండా, స్త్రీని 'సంతానాన్ని కనే యంత్రంగా చూడటాన్ని - స్త్రీ వాద కవిత్వం నిరసించింది. వసంత కన్నాభిరాన్ ఇలా అంటుంది. 'శారీరం' అనే కవితలో 'దరిద్రుడు బిడ్డలలో నా శరీరాన్ని పుచ్చించి, తన జాతిని కొనసాగిస్తే, దనికుడు మరిన్ని మందులతో, నగరాలన్ని ఎడారిలో ఎండగడు తున్నాడు'.

## లైంగిక వివక్ష :

స్త్రీ పురుషుల మధ్యబాల్యం నుంచీ చూసే వివక్ష, ఆడపిల్లను పుట్టకముందే చూపడం వరకూ విస్తరించింది. 'వామనుడి మూడో పాదం'లో జయప్రభ ఇలా అంటుంది. 'విక్రమించే వామనుడి మూడో పాదమై పెరిగి, పెరిగి, ఆడజాతిపై, ఆఖరు అడుగు పెట్ట బోతుంది. అను కవిత్వం ద్వారా తెలుపుతుంది.

పుట్టిన తరువాత, ఆడపిల్ల వృద్ధాప్యం వచ్చే వరకు ఎలాంటి నియంత్రణలో, నిర్లక్ష్యంలో, చులకనలో బతుకు తుందో చెప్తుంది రజియాబేగం "బాల్యంలో,"చిన్న పిల్లవి నీకే తెల్సు కూర్చో" అన్నారు. యవనంలో ఉడుకు రక్తం మంచీ చెడూ తెలియదు కూర్చో అన్నారు. వృద్ధాప్యంలో ముసల్దానివి ఇంకేం చేస్తావు కూర్చో' అన్నారు, అవకాశం రానందుకు కోపంగా లేదు నాకు కూర్చోని, కూర్చోని బద్ధకం వచ్చినందుకు బాధగా ఉంది" అంటుంది.

ఇటువంటి వివక్ష వల్ల స్త్రీ పెద్దదైనా, ఆమెను నిశ్శబ్దం, మౌనం ఆవరిస్తాయి. పాటిబండ్ల రజని తన 'స్వర స్థానం' కవితలో "మౌనాన్ని ఆభరణంగా గూర్చి, అంగీకారంగా ముద్రించి, మూగ కాదనేందుకు పెళ్ళి చూపుల్లో పేరు చెప్పించి, పెళ్ళయాక సమాధానాన్ని కూడా తలుపు చాటునే నిలబెట్టి..." అని స్త్రీ జీవితం పురుషస్వామ్యం చూసే వివక్ష వల్లల, నియంత్రణ వల్ల ఎలా నిశ్శబ్దమై పోయిందీ వర్ణిస్తుంది.

## శరీర స్పృహ :

పురుషులు తరతరాలుగా తమ సాహిత్యంలో చేసే స్త్రీ శరీర వర్ణనకీ, స్త్రీలు చేసే వర్ణనకీ చాలా వ్యత్యాసం ఉంది. స్త్రీ శరీర సౌందర్యం వెనుక ఉన్న హింసనూ, శరీరం వల్ల స్త్రీ పొందే బాధలను స్త్రీ వాదులు చిత్రించారు. శరీరానికి సంబంధించిన కవితల్లో రజస్వల కావడం, అబార్షన్ చేయించుకోవడం, భోగవస్తువులా భావింప బడడం, సంభోగశృంగారంలో ఆనందం పొందడం -అనే అంశాలు ప్రదానంగా కనిపిస్తాయి. కొండెపూడి నిర్మల 'రహస్తంత్రి' కె.గీత నేను రుతువునైన వేళ రజస్వల అయినప్పటి ఆడపిల్ల మన:స్థితిని చిత్రించిన కవితలు.

కె.గీత - నాలో నేనే - ఘనం ద్రవమయ్యీ, మళ్ళీ గట్టిపడి, స్త్రీ శరీర హింసకూ, మనస్సుకూ ఉన్న సన్నిహిత మైన సంబంధాన్ని, అబార్షన్ స్త్రీలో కలిగించే ఆ వ్యక్తి వేదనను అద్భుతంగా చిత్రించిన కవిత పాటిబండ్ల రజిని రాసిన 'అబార్షన్ స్టేట్‌మెంట్'

'నాలోని అమ్మను పాతిపెట్టుకొని, చెఱకు పిప్పినై పారి పోతూ, కంసుడి కత్తిలాంటి ప్లాస్టిక్ బకెట్ మింగిన, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ముద్దలాంటి నిన్ను చూసి, అంటు రాస్తారూ.

మాత్రలుంటే ఎంత బావుండు' అని అగాధమైన ఆర్తినీ, ఆవేదననూ కవితాత్మకంగా వ్యక్తికరిస్తుంది.

స్త్రీల శరీరం ఒక భోగవస్తువుగా తీర్చిదిద్దడం వెనుక ఉన్న పితృస్వామ్యంలోని వ్యాపార భావజాలాన్ని విమల 'సౌందర్యాత్మక హింస'లో చక్కగా వర్ణించింది. "మామంతే 34, 24, 35 కొలతలమైన చోట మొటిమలు మొలవడం, జుట్టు రాలడం, నడం సన్నగా లేకపోవడమే మననిరంత

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

రాందోళనలైలన చోట.... వైహిక సౌందర్యాన్ని ద్వేషించడంతో పాటు, మార్క్సిస్టు సిద్ధాంత విలువలైన శ్రమ సౌందర్యాన్ని, మానవ విలువల్ని ప్రేమిద్దామని కూడా విమల ఈ కవితలో పిలుపునిచ్చింది. వైహిక సౌఖ్యాన్ని, సంభోగ శృంగారంలోని ఆనందాన్ని స్త్రీల పరంగా చెప్పడం స్త్రీ వాదానికి ముందు సాహిత్య చరిత్రలో కనిపించదు. ముద్దుపళని వంటి వారు దాన్ని వర్ణించినా, ఆధునిక కాలంలో దానికి దూషణె ఎదురైంది. శృంగారంలో స్త్రీ ఆనందాన్ని రసవంతంగా వర్ణించడం స్త్రీ వాదులు చేసిన సాహసం.

'అనురాగ దగ్ధ సమాధి' లో రేవతీదేవి - ''ఈ శరీరం మూగవోయిన శతతంత్రుల రసవీణా, ఈ శత సహస్ర ప్రకంపనల వెళ్ళు మీటనిదే, ఈ సెగ చల్లారదు.

## వివాహ వ్యవస్థపై :

పితృస్వామ్య వ్యవస్థలోని అణచివేత విశ్వరూపం దాల్చేది వివాహ వ్యవస్థలోనే 'పెళ్ళి' అనే రెండక్షరాల మాట ఎలా 'శిక్ష' గా పరిణమిస్తుందో, మన సంస్కృతిలో అను నిత్యం వాడే మాటలే. పెళ్ళంటే ఆడపిల్లకు 'శిక్ష' అనే బావాన్ని ఎలా కలిగిస్తున్నాయో అత్యద్భుతంగా చిత్రించిన సావిత్ర 'బందిపోట్లు' కవిత స్త్రీవాద కవితా స్వభావాన్ని పూర్తిగా అందిపుచ్చుకున్న తొలి కవితగా చెప్పవచ్చు.

'పాఠం ఒప్ప చెప్పకపోతే పెళ్ళి చేస్తానని, పంతులు గారన్నప్పుడే భయం వేసింది, ఆఫీసులో నా మొగుడున్నాడు, అవసరమొచ్చినా సెలవివ్వడని అంటు రాస్తుంది.

వివాహం, దాంపత్యం అనే పదానికున్న ఊహజనితమైన, ఆదర్శప్రాయమైన అర్థాలు దాని చుట్టూ అల్లుకున్న మిద్యావరణం వాస్తవిక జీవితంలో ఎక్కడా సరిపోలవని స్త్రీవాద కవిత స్పష్టం చేసింది. వివాహం అసమ సంబందాలపై విరుచుకుపడుతూ, సుధ 'లాంగు బాటు సంగీతానికి నేనులో ఇలా అంటుంది. 'లాంగు బాటు సంగీతాన్ని వినిపించినన్నాళ్ళూ, నేను నీ సహచరిని, తిరగుబాటు సంగీతాన్నయిన నాడు, నీ కంట్లో నలుసుని....

వివాహానంతరం స్త్రీ ఎన్ని రకాల అవతారాలు ఎత్తవలసి వస్తుందోచెప్తుంది. మందారపు హైమావతి కవితలో"కుక్కర్ విజిల్స్‌లోనే, మనోజ్ఞ సంగీతం వింటాను. పతిదేవుని టెబుల్‌పై, కాఫీ కప్పుగా, మీల్స్ కొరియర్‌గా

## కుటుంబ హింస :

కుటుంబంలో స్త్రీ నిర్వహించవలసిన అనేక పాత్రలు, ఆమె పై వాటి ప్రభావాలు, స్త్రీ వాద కవితకు ప్రధాన వస్తువులయ్యాయి. కుటుంబ వ్యవస్థలో కనిపించి కనిపించని అణచివేత దౌర్జన్యం, స్త్రీ అస్థిత్వాన్ని నిర్మూలించే వైనం - అనే కవితలో స్త్రీ ప్రాముఖ్యాన్ని చిత్రిపబడ్డాయి. ఇంటి చాకిరీ స్త్రీ జీవితాన్ని ఎలా పరిమితం సంకుచితం చేస్తుందో, ఆమె అస్తిత్వాన్ని ఎలా వారిస్తుందో విమల తన 'వంటిల్లు' కవితలో అద్భుతంగా వర్ణించింది. 'వంటింటి ఆటతో స్త్రీ బాల్యం ప్రారంభమౌతుందని చెబుతూ - మా అమ్మా మా అమ్మమ్మ ఇంట్లో అమ్మలంతా ఇక్కడ 'స్త్రీ' లయ్యారట... భయం, భయంగా, నిశ్శబ్దంగా, నిరాశగా, మా అమ్మొక ప్రేతంతో తెలుతూ వుంటుందిక్కడ.

## సామాజిక జీవితం :

ఇంటి నుంచి బయటకు వచ్చిన స్త్రీ ఎదుర్కొనే సమస్యలు,పురుషాధిక్య సమాజం, వారిని కించపరచి, అవమానించి, అణచివేసే విధానాలు కవితా వస్తువులయ్యాయి. జయ ప్రభ తన 'చూపులు' కవితలో ఇలా అంటు 'ఆ చూపుల్లో ఎప్పుడూ ఒక్కటే సంగీతం ఉంటుంది, చొంగ కార్చే కుక్కలాంటి ఆకలుంటుంది, వికృతమైన భల్లూకపు పట్టులాంటిదేదో...

స్త్రీలలపై రాజ్యం చేసే లైంగిక హింసను కొండేపూడి నిర్మల, వసంతకన్నాబిరాన్, తుర్లపాటి రాజేశ్వరి, చిల్లర భవానీదేవి కవితా వస్తువుగా చేసుకున్నారు. సమాజంలోని అన్ని వర్గాల పురుషులకు స్త్రీ ఎలా పెట్టుబడి అవుతుందో మందరపు హైమావతి 'నీలికవితలే రాస్తాము'లో చెబుతుంది. ''కవికి చిత్రకారుడికీ, నా శరీరమే గదా వర్ణనీయ వస్తువు, చలన చిత్రాలకు అంటుంది.

పితృస్వామ్య సమాజంలో స్త్రీల ఆత్మహత్య కూడా ఒక నిరసన అంటుంది. రావులపల్లి సునీత, ఇంట్లో భర్త నుంచి బయటి 'గుంటనక్కల' వరకూ కుటుంబం, సమాజం బతకనివ్వడం లేదని ఆమె ఆక్రోశిస్తుంది. "నాకూపిరి సలప నివ్వని సామాజిక న్యాయం మీద, కాండ్రించి వూసిన ఉమ్మిలా, నా ప్రాణాన్ని ఉరి తాడులో....

సామాజిక జీవనంలో వివిధ వృత్తులలో ఉన్న స్త్రీల బాదలకు కూడా స్త్రీ వాదులు అద్దం పట్టారు. మోహందీ స్త్రీల విజ్ఞప్తిలో ఓల్గా ఒక యువకుడి మరణం వల్ల మోహందీ స్త్రీలపై జరిగిన పోలీసుల దాడికి స్పందిస్తూ... 'ఓ మగ మద మృగాల్లారా, మీరు మాఇళ్ళల్లో చావండి... మాకు మిమ్మల్ని సుఖ పెట్టడమే తెలుసు, చావటానికి మా దగ్గరకు రాకండి.... వేశ్యలను దూరంనుంచే సానుభూతితో చూడడంకాక, వేశ్యా ఆత్మగౌరవాన్ని అవ హింస చేసుకుని, ఆర్తిగా ఆవిష్కరించడం స్త్రీ వాద కవ యిత్రికే చెల్లింది. ఘంటశాల నిర్మల ఏ కాల్ గర్ల్స్ - మొనోలాగ్' లో ఇలా అటుంది.

"కాంక్షల సర్ప పరిష్మంగాల నుంచి, అన్నమనే అమృతాన్ని ఆహ్వానిస్తున్న దాన్ని.

### ప్రపంచీకరణ :

మారుతున్న సామాజిక, ప్రాపంచిక జీవితాలతో పాటు తమ అవగాహనా పరిధిని, అనుభవాల విస్తృతం చేసు కుని, కొత్త వస్తువులను ఎప్పటికప్పుడు స్వీకరించడం ఈ కవయిత్రుల రచనలో వైశిష్టం ప్రపంచీకరణలో భాగమైన అందాల పోటీలు, శారీరక సౌందర్యం కాపాడుకోవడం కోసం ఈ నాటి యువతులు పడే యాతన ఇవన్నీ స్త్రీ పురుషుల సహజ సంబందాల్లో తీసుకు వచ్చిన కృత్రి మత్వం, కొండెపూడి నిర్మల 'మల్టీ నేషన్ ముద్దలో దర్శన మిస్తాయి. 'కళ్ళెత్తి చూసిన కనకాబిస్కాల్లేవు' అని ఎంకి పాటను గుర్తు చేస్తు ప్రారంభమయ్యే ఈ కవిత కళ్ళెత్తి చూస్తేనే కాస్మిటిక్ వర్షాలు తో ముగుస్తుంది.

### తిరుగుబాటు చైతన్యం :

స్త్రీ వాద కవిత్వం స్త్రీలు ఎదుర్కొంటున్న అణచి వేతనూ, దౌర్జన్యాలను, బేషజాలు మెరుగులు లేకుండా వాస్తవికంగా చిత్రించడమే కాదు, పితృస్వామ్య సంస్కృతిని ఎండ గట్టడమే కాదు. పురుషాధిక్య వ్యవస్థపై తిరుగు బాటును ప్రకటించింది. జయప్రభ 'పైటను తగ లెయ్యాలి' లో ఈ తిరుగుబాటుకు శక్తివంతమైన రూపాన్ని చ్చింది.

"నన్ను అబలని చేసిన, పితృస్వామ్యపు అదృశ్యహస్తం పైట దోపిడీ సంస్కృతి, నా వ్యక్తిత్వాన్ని శవంగా చేసి.... స్త్రీ వాద సాహిత్యం వచ్చిన తొలి రోజులలో కలిగిన కలవర పాటు, పడిన ఉలికిపాటు, "నీలి మేఘాలు" కవితా సంకలనం ప్రచురణ తర్వాత పోయాయి. స్త్రీలు చెపుతున్న విషయాలకు, అడుగుతున్న ప్రశ్నలకు ఒక సామాజిక సమ్మతి దొరికింది. దాని వల్ల స్త్రీ వాద కవయిత్రుల స్వరంలో కూడ తీవ్రత తగ్గి, ఒక సమతూకం ఏర్పడింది. ప్రస్తుతం ప్రవాహ గాంభీర్యాన్ని సంతరించుకున్నది. దానిని అర్థం చేసుకోలేని వారు స్త్రీ వాద సాహిత్యం వెనుక బడిందనే విమర్శలు లేవనెత్తారు. స్త్రీ వాద సాహిత్యం వెనుకబడిపోగా ప్రస్తుత ప్రపంచీకరణ సందర్భములో మరింత ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది.

స్త్రీ వాదాన్ని గురించిన అపార్థాలు, భయాలు, క్రమంగా పోయి స్త్రీ వాద సాహిత్యం సమానత్వాన్ని, శాంతిని, అభివృద్ధిని కోరుతుందనే విషయం అర్థమయ్యే విధంగా రచనలు వస్తున్నాయి. స్త్రీలు అన్నిరంగాలలో ప్రాధాన్యత సంతరించుకొని ముందుకు వెలుతున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో, రాజకీయ రంగంలో, విద్యా, వైద్య రంగంలో న్యాశాస్త్రంలోని ప్రాముఖ్యాన్ని స్త్రీలు సాధిస్తున్నారు.

### ఆదార గ్రంథాలు :

1. తెలుగు సాహిత్యచరిత్ర - ద్వా.నా. శాస్త్రి
2. తెలుగులో కవిత్వోద్యమాలు - తెలుగు అకాడమీ ప్రచురణ.

★

# "సమకాలీన కథా సాహిత్యంలో తపించే తల్లుల ఆత్మఘోష" సి.భవానీ గారి తప్తశిల

– **పోతురాజు దుర్గాదేవి,** పరిశోధక విద్యార్థిని, తెలుగు విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

ఆధునిక సాహిత్యాన్ని నవ్య సాహిత్యం, అభినవ సాహిత్యం అని కూడా అంటారు. కాని 'ఆధునిక' అనే పదమే స్థిరత్వాన్ని సాధించింది. 'ఆధునిక' శబ్దం కాలాన్ని సూచిస్తుందా? లేక స్వభావాన్ని సూచిస్తుందా అనే అను మానం కలగకపోదు. అయితే ఖచ్చితంగా చెప్పలేం కానీ 1875 నుంచి ఆధునిక యుగం ప్రారంభమైందని చెప్ప వచ్చు. అప్పటి నుండి వెలువడిన సాహిత్యాన్ని ఆధునిక సాహిత్యం అంటున్నారు. అయితే ఆధునిక భావాలు గలదే ఆధునిక సాహిత్యం అవుతుందనీ ఆధునిక కాలంలో వెలువడినంత మాత్రాన పురాణాలు, పద్య కావ్యాలు లాంటివి ఆధునిక సాహిత్యం ఎలా అవుతాయి? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అటువంటప్పుడు ఆధునిక యుగంలో సంప్రదాయ సాహిత్యంగా వాటిని పేర్కొన వలసి ఉంటుంది. మొత్తం మీద ఆధునిక అనే పదం కాలానికి, స్వభావానికి వాడుతున్నాం. పంతొమ్మిదో శతాబ్దం నుండి వెలువడిన 'సాహిత్యమే ఆధునిక సాహిత్యం' ఆధునిక సాహిత్య ప్రక్రియలలో ప్రముఖ మైనది కథా సాహిత్యము. ఈ కథా సాహిత్యము సర్వకాల సర్వావస్థలలో మానవుని జీవితంపై ఎంతో ప్రభావం చూపుతుంది. కేవలం ఆధునిక సాహిత్య ప్రక్రియ అనలేము. ఎందుకంటే ఎంతో ప్రాచీనతను, విశిష్టతను, పరిపుష్టిని పెంపొందించుకుంటుంది. కథను ఇష్టపడని మానవుడు ఉండడు అనుటలో అతిశయోక్తి లేదు.

## రచయిత్రి పరిచయం :

డాక్టర్ చిల్లర భవానీదేవి గారి జన్మస్థలం హైదరాబాద్. 5వ తారీఖు అక్టోబర్ నెల 1954వ సంవత్సరంలో జన్మిం చారు. వీరి విద్యాభ్యాసం గుంటూరు జిల్లా, బాపట్లలో జరిగింది. బి.ఎ. ఆంగ్లములో లిటరేచర్, యమ్.ఎ. తెలుగు మరియు హిందీ చేశారు. యల్.యల్.బి. కూడా చేశారు. "స్వాతంత్ర్యానంతరము తెలుగు - హిందీ కవిత తుల నాత్మక పరిశీలన" అను అంశాలపై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పి.హెచ్.డి. చేశారు. వీరు వివిధ సాహిత్య ప్రక్రియలు 39 వరకు రచించారు. వాటిలో కవిత్వం, గేయాలు, నానీలు, అనువాదాలు, కథా సంపుటాలు, నవలలు, బాల సాహిత్యం, నియో లిటరేచర్, వ్యాస సంపుటాలు రచించారు. కథలు అందించారు. కాన్సెప్టులు వ్రాశారు. ఆ ముద్రిత రచనలలో నాటికలు కూడా ఉన్నాయి. వీరికి సాహిత్యం పట్ల ఎనలేని ప్రేమ, సంగీతం, నృత్యం అంటే కూడా మక్కువ ఎక్కువ వీరి సాహిత్య సేవకు గాను సుమారు 25 వరకు వివిధ సందర్భాలలో పురస్కారాలందుకున్నారు.

## తప్తశిల కథ :

రాంబాబు, శిశిర భార్యాభర్తలు. నిండు నెలలలో రెండు బస్సులు మారి ఉద్యోగానికి వెళ్ళవలసిన పరిస్థితి శిశిరది. ఆఫీసులో నేమో మెటర్నిటి లీవ్ క్రింద వెళ్ళి పోతుందని ఎక్కువ పని చేయించే పై అధికారి. ఆరోగ్యం, ప్రయాణం మరియు పని బడలికలలో ఒకటే వాంతులు. ఇంటికి రెండు బస్సులు మారి వెళ్ళేసరికి ఇప్పుడా రావడం? వండేది ఎప్పుడు తినేది ఎప్పుడు? అని భర్త మరిది ఈసడింపులు. ఏదో ఒకటి తింటాంలే అని భర్త, మరిది వెళ్ళిపోతారు. నాకు నీరసంగా ఉంది ఏదో ఒకటి చేసిపెట్టి వెళ్ళండి. అంటే మీ అమ్మ వచ్చి చేసి పెట్టిద్దిలే అని భర్త నుండి వెక్కిరింత? అమ్మ అమ్మ వస్తుందా? అనే దైన్యస్థితిలో శిశిర.

ఆ ఊళ్ళో సరైన డాక్టర్ సౌకర్యం లేదని ఇక్కడే డెలివరి వరకు ఉంటానని అమ్మకి ఉత్తరం రాసింది. నీ ఇష్టం నేను మాత్రం మీ నాన్నని వదిలి రాలేను అని అమ్మ బదులు రాసింది.

తన తల్లిదండ్రికి ఏ ఇబ్బంది వచ్చినా మాటిమాటికి సెలవు పెట్టి పిచ్చిగా పరిగెత్తేది. కాని తనకు ఇంత తప్పని సరి అవసరమొచ్చినా తల్లి ఇలా మాట్లాడుతుంది. డాక్టర్ ముఖ్యమని తను ఇక్కడే ఉండిపోయింది.

తనలాంటి వాళ్ళు పెళ్ళి చేసుకోకూడదు. చేసుకున్నా పిల్లల్ని కనకూడదు. చిన్నప్పటి నుండి అమ్మ పడే బాధలు చూసి పెళ్ళి చేసుకోకూడదు అనుకునేది శిశిర.

అంతా నాన్నలా ఉండరమ్మా పైగా నువ్వు పెళ్ళి చేసుకోకపోతే నీ చెల్లెళ్లకు పెళ్ళికాదు అంటూ శిశిరకు తల్లి శిశిరకు నచ్చ చెప్పేది.

దూరపు బంధువుల సహాయంతో డెలివరి అయింది. మూడు నెలలు మెటర్నిటి లీవ్ తర్వాత పాపను నానా కష్టాలు పడి పెంచేలోపు రెండో పాప పుట్టింది. జీవితం ఎటులాక్కెళ్ళితే అటు పరిగెత్తింది శిశిర. పెద్దపాపకి ఆరేళ్ళు చిన్నపాపకి మూడేళ్ళు ఈసారైనా కొడుకుని కనకపోతే విడాకులు అంటున్నాడు భర్త. పూర్తిగా శిశిర కారణం కాదని అతనికి తెలుసు.

ఆఫీసులో టైపు చేస్తుందే గాని మనసంతా ఇంటిమీదే ఉంది. పిల్లలకు ఉదయం స్కూల్స్ 12 గంటలకు వస్తారు. తాళంచెవి పక్కింట్లో ఇచ్చి వచ్చింది. వాళ్ళకి అలవాటే. తాళం తీసుకొని తను ఇంటికి వెళ్ళేవరకు ఎంత జాగ్రత్తగా మసలుకోవాలో చెప్పింది. క్రింద ప్రమాదకర మయిన వస్తువులేవి ఉంచదు. అయినా మనసు ఇవ్వాళ ఎందుకో పనిమీద నిలవటంలేదు. అన్ని తప్పులు టైపు చేస్తున్నది. సాయంత్రం అయివుంటుంది గబగబా బస్ స్టాప్‌కి వచ్చి బస్‌కోసం ఎదురు చూస్తూ ఉండగా ఎదు రింటి కాలేజీ కుర్రాడు బైక్ మీద వచ్చాడు.

ఎక్కండి ఆంటీ..చాలా గాభరాగా ఉన్నాడు. తను సందేహించింది. పెద్ద పాపకి బాగోలేదు. త్వరగా ఎక్కండి. అన్నాడు బరువుగా అంతే ఎక్కేసింది. బైక్ గాంధీ హాస్ప టల్ ముందు ఆగింది. శిశిరకు గుండె దడదడలడు తోంది. బర్నింగ్ వార్డ్‌లో పాపని చూస్తూనే పడిపోయింది. శిశిర కొంచెం తేరుకున్నాక పాప కూడబలుక్కుంటూ చెప్పింది. "ఫ్లాస్క్‌లో పాలు చెల్లికి ఇచ్చి తాగానమ్మా. స్టౌల్ తలుపు దగ్గరకి లాగి పై గడియవేశాను. ఆయాసంలో ఆగి ఆగి మళ్ళీ చెప్పింది పాప.

చెల్లి బర్త్‌డే ఆట ఆడిందమ్మా....క్యాండిల్స్ జాగర్తగానే వెలిగించాను. ఎలా పడిందో నా నైలాన్ గౌను అంటు కుంది. గడియ తీయలేక అలాగే గోడకి నిలబడ్డాను చెల్లిని మాత్రం దగ్గరకి రానీయలేదు.

రొప్పుతూ శ్వాస తీస్తున్న పాపని చూసి గుండె బద్ద లయ్యేలా ఏడ్చింది శిశిర. అంత బాధలోను అమ్మ మెప్పు కోసం పాప ఆరాటం చూసి శిశిర విలవిల్లాడి పోయింది. మూడు రోజులు వరకు చూసి పాప అందని తీరాలకు పోయింది.

ఎవరెంత చెప్పినా శిశిర ఉద్యోగం మానేసింది. తల్లిగా ఓడిపోయాననుకుంటూ విపరీతమైన ఆత్మన్యూనతలో, కుంగిపోయింది. ఎవ్వరితోను మాట్లాడటం మానేసి తప్త శిలలా బతుకుతోంది.

శిశిర మనస్సులో రగిలే వేదనను అర్థం చేసుకోవాలంటే అమ్మ మనసుండాలి.

### ముగింపు :

రచయిత్రి ఈ కథ ద్వారా ఉమ్మడి కుటుంబం ఉంటే నష్టం వాటిల్లదని చెప్పారు. ఉద్యోగాలు చేసే స్త్రీల దయనీయ పరిస్థితిని చెప్పారు. తల్లిగా గెలవడానికి అమ్మతనం కోల్పోవడం తెలియచేశారు. తల్లి ప్రేమను అందించలేక ఉద్యోగ బాధ్యతలలో సంసార బాధ్యత లలో తల్లడిల్లే తల్లుల వేదనను 'తప్తశిల' కథ ద్వారా తెలియచేశారు. ఈ కథ చదివిన వెంటనే నా అమ్మ మనసు వేదనను అనుభవించింది. ఉద్యోగినిగా బిడ్డలకు 'దూరమై ఎవరి కోసం బరువు మోస్తున్నామో వారే మనకు

దూరంగా అయితే, పడే వేదనను శిశిర పాత్రలో కళ్ళకు కట్టినట్లు చూపించారు రచయిత్రి.

పూర్వం ఉమ్మడి కుటుంబాలు. బిడ్డల్ని ఎవరో ఒకరు చూసుకునేవారు కాని ఇప్పుడు లేవు.

పూర్వం స్త్రీలు ఉద్యోగం చేసేవారేకాదు. కాని ఇప్పుడున్న సమాజంలో కుటుంబం గడవాలి అంటే ఇద్దరు కష్టపడాల్సిన పరిస్థితి.

ఇటువంటి పరిస్థితులలో స్త్రీ ఎన్నో కోల్పోవలసి వస్తుంది. అన్నీ కోల్పోయినా శిలలా తప్తశిలలా నిలిచే ఉంటుంది.

కథలో అంతర్లీనంగా అమ్మతనంతో పాటు అంత రించిన సామాజికాంశాలను ప్రస్తావించారు రచయించారు. కథ చదివిన పాఠకుడికి కళ్ళు చెమర్చక మానవు. అందుకే ఉద్యోగాలు చేసే ప్రతీ తల్లి వేదన అంతర్లీనంగా దాగి ఉంటుంది. విషాదాంత కథ తప్తశిల. ఇన్ని కష్టాలకోర్చి కూడా స్త్రీ తన ఉనికిని చాటుతూ సమాజంలో ఎంతో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుంది. సమసమాజ నిర్మాణంలో తన వంతు కృషి సల్పుతుంది. సృష్టికీ మూలం అవుతుంది. అందుకే స్త్రీలను గౌరవించే సంస్కృతి మన సాంప్రదాయలలో భాగమైంది.

**“శిలలు లా బ్రతికే స్త్రీల వ్యథ తప్తశిల”**

## ఆధార గ్రంథ సూచిక :

1. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వా.నా.శాస్త్రి
2. తప్తశిల - సి.భవానీ గారు.

★★★

# కసిరెడ్డి సాహిత్యం - సామాజిక హితం

– నక్కల ప్రభాకర్, పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, ఆంధ్రవిశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

మానవుడు ఏ పని చేసినా అందులో పరసేవాచింతన, పరోపకారబుద్ధి ఉంటేనే సమాజం అతణ్ణి గుర్తుపెట్టు కుంటుంది. సాహిత్యకారులు కూడా తమ రచనలను సామాజిక దృక్పథంతో రాస్తేనే లోకం గుర్తిస్తుంది. ఈ భావాన్నే వ్యాసుడు 'శ్లోకార్థేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రంథ కోటిభిః పరోపకార పుణ్యాయ పాపాయ పరపీడనమ్...' అంటారు. కాబట్టి సాహిత్యం అనేది చదివిన వానికి విచక్షణా జ్ఞానాన్ని, సామాజిక స్పృహను కల్గించగల్గాలి, అదే సాహిత్యరచయిత ముఖ్యాలక్ష్యమై ఉండాలి. ఈ విషయాన్నే 'కావ్యప్రకాశం'లో మమ్మటుడు కావ్య ప్రయోజనాలను చెప్తూ

**"కావ్యం యశసే అర్థకృతే వ్యవహారవిదే శివేతర క్షతయే
సద్యః పర నిర్వృతయే కాంతాసమ్మితయోపదేశ యుజే"**

అంటారు.

మమ్మటుడు చెప్పిన కావ్యం యొక్క ఈ 6 ప్రయోజ నాలను సాహిత్యకారుడు పొందినా, వాటిలో మూడింటిని మాత్రం సమాజం అందుకునేలా ఖచ్చితంగా చేయగల్గాలి. అవి ఒకటి 'వ్యవహారజ్ఞానాన్ని తెలియజేయాలి' అనగా సమాజంలో ఏది మంచి ఏది చెడు అని తెలుసుకుని వ్యవహరించేలా చేయాలి(రామాదివత్ వర్తితవ్యం నతు రావణాదివత్), రెండు'శివేతర క్షతయే' అనగా సమాజం లోని చెడును దూరం చేయాలి, మూడవది 'కాంతా సమ్మిత ఉపదేశం' అనగా లోకంలో మంచిభార్య తన భర్తకు అన్నివిధాలా సహకరించి, అవసరమైనప్పుడు మంచి మార్గాన్ని ఎలా ఉపదేశిస్తుందో అలా సాహిత్యం కూడ పఠితకు ఆనందాన్ని కల్గిస్తూనే కర్తవ్యాన్ని బోధించాలి. అప్పుడే ఒకరచన నన్నయ చెప్పినట్టు విశ్వశ్రేయ మౌతుంది, హితేన సహితమౌవుతుంది.

ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి గారు ఇప్పటికీ ఎన్నో రచనలు చేశారు. అవన్నీ సామాజిక దృక్పథంతో రాసినవే అని చెప్పవచ్చు. పైన చెప్పిన మూడు ప్రయోజనాలను తన రచనల ద్వారా సమాజానికి అందిస్తున్నారు. తాను ఆచరించడమే కాకుండా సాటి కవులకూ తమ కవిత్వ రచన ఎలా ఉండాలో "వాజపేయి శతకం"లో తెలియ జేస్తున్నారు కసిరెడ్డి -

**"కవిత చెప్పరాదు గందరగోళాన
స్వీయ భావములను చేర్చికూర్చి
విశ్వహితము కొఱకు విబుధుడు చెప్పును
ప్రియము జయము వాజపేయి మాట"**

(వాజపేయి శతకం పుట 06, పద్యం 26) అంటారు.

కాబట్టి కవులు కవిత్వాలను మెప్పుకోసం కాకుండా విశ్వానికి, సమాజానికి హితాన్ని కల్గించేలా రాయాలని ఆశిస్తున్నారు కవి.

కసిరెడ్డిగారు ఇలాంటి భావాలతోనే రచనలను చేస్తా రని వారి రచనలను చదివితే అర్థమౌతుంది. వారు దేవుని పేరుతో శతకరచనలు చేసినా అందులో సామాజికాంశా లకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చినట్లు గమనించొచ్చు. ఉదా హరణకు కొన్ని

**"కరచరణాలు నుండి, తను కష్టము చేయగ శక్తియుండి తా
కరములు చాచి భిక్షమడు గంగ దలంచెడు బుద్ధియేల, సో
మరితనమున్న దేశ జన మద్భుతముల్ పచరించు
టెప్పుడో
సిరుసనగండ్లరామ! సిరి సీతమ రమ్య మనోభిరామా"**

(సిరసనగండ్ల రామశతకం పుట28, పద్యం 21) అంటారు.

కాళ్లూ, చేతులూ మంచిగా ఉండి ఆరోగ్యవంతుడైన మనిషి సోమరితనాన్ని అలవర్చుకోరాదని, అలాంటి మనుషులున్న దేశం అభివృద్ధి చెందదని, కాబట్టి వ్యక్తి

చైతన్యమే సమాజాభివృద్ధికి మూలమని కవి అంత స్పష్టంగా తెలియజేస్తున్నారు.

మనిషి పుట్టుకకు ఒక ప్రయోజనముంటుంది. అది గుర్తించక చెడు వ్యసనాలకు లోనై, చపలచిత్తుడై తిరిగితే మనిషికీ, పశువుకీ మధ్య తేడాలేనివాడుగానే మిగిలి పోతాడు. కాబట్టి మనిషై పుట్టినందుకు ఎంతోకొంత సేవాదృక్పథాన్ని కల్గి ఉండాలని కసిరెడ్డి ఉపదేశిస్తు న్నాడు -

**నీదు పుట్టుక నాదు పుట్టుక నీటుగా తినడానికా!**
**మాదకాలకు బానిసవ్వకు మట్టిగొట్టుక పోవనా!**
**మోదమంతయు నింద్రియమ్ముల మోజుకేయను వాదనా!**
**రా ధరిత్రికి సేవచేయక ప్రాపుగోరితి మారుతీ**

(శ్రీకర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి శతకం పుట29, పద్యం41) అంటారు.

ఇంకా చెప్తున్నారు మనిషి ఎలా ఉండాలని అను కోవాలో చెప్తున్నాడు-

**నేనొకభూరుహమ్మునయి నిచ్చలు నీడను పంచి పెట్ట- నా**
**పూనిన దివ్యదీక్ష పరిపూర్ణము నయ్యెడు జాడకన్పడున్**
**మ్లానజనాళి తన్పుటకు ప్రానుగ పుట్టిన చాలు చాలు, ఈ**
**మానవ జన్మమో! దురభిమాన పరంపరలందు మున్గెడున్**

(చైతన్య శ్రీ, ఖండిక నేను - పుట10)

అలసిపోయి వచ్చిన వారికి సేద తీర్చడానికి చెట్టై పుట్టినా బాగుండేదని, ఈ దురభిమాన, దురహంకార మనిషి(పరోపకారభావం లేని మనిషి)గా పుట్టినందుకు బాధపడ్తున్నాని కవి పై పద్యంలో చెప్తున్నాడు. కాబట్టి నిస్వార్థంగా పరోపకారం చేయడంలో ఒక చెట్టును, ఒక నదిని, ఒక పూవును, ఒక కాంతిరేఖను మొదలైన ప్రకృతి లోని వాటిని చూసి మనిషి చాలా నేర్చుకోవాలని కవి భావిస్తున్నారు.

మనదేశంలో పల్లెటూర్లనుండి పట్నం వచ్చి, లేదా ఇతరదేశాలకు వెళ్లి సంపాదించుకుని, తాను పుట్టిన గ్రామానికి ఎంతోకొంత సేవ చేయాలని వచ్చినవారిని తప్పుగా అర్థం చేసుకోకుండా సహకరించినప్పుడే అభివృద్ధి జరుగుతుందని చెప్తున్నారు కవి-

**ఊరు వదిలి వచ్చి ఉద్యోగములు చేసి**
**ఉడత సేవ చేస్తె ఊరిలోన**
**ప్రేమ కాదు ఊరి పెత్తనమ్మున కండ్రు**
**పిట్సు భర్గధీశ వేంకటేశ!**

(పిట్సుభర్గ వేంకటేశ శతకం, పుట31, పద్యం 96) అంటారు.

ఈ పద్యం ద్వారా సమాజం ఎలా వ్యహరించాలో తెలియజేస్తున్నారు.

మన దేశ, సమాజ అభివృద్ధికి అంటరానితనం ఒక అడ్డంకిగా మారిందని చెప్పాలి, దానికి ప్రధానకారణం కులరాజకీయలే అని చెప్పొచ్చు. ప్రతిఒక్కరూ కుల రాజకీయాలు ఉండకూడదు, అంటరానితనం నిర్మూలింప బడాలి, అందరూ సమానమే అని నోటిమాటగా చెప్తారె కాని ముందుకు వచ్చి ఆచరణలో పెట్టేవారు చాల తక్కువని చెప్తున్నారు కవి-

**అందరు నొక్కటే యనుచు నాడెడు మాటలు చాల ప్రాతవే**
**ముందుకు వచ్చి ఆచరణమున్నొనరించెడు వారు లేకనే**
**కొందరు పెద్దలైరి మరికొందరు వారికి దాసులైరి, ఆ**
**చందము మాన్పగాదగును స్వాగత వాక్యము పల్కగాదగున్**

(చైతన్య శ్రీ, ఖండిక కదలండి - పుట46) అని అంటారు.

మనదేశం సామాజిక అభివృద్ధిని సాధించడంలో వెనక బాటుతనానికి పై రెండు అవగుణాలతో పాటు స్త్రీ, పురుష అసమానత దృష్టి కూడ ఒక ప్రధాన కారణనమంటారు కసిరెడ్డి -

**తల్లిదండ్రులేల తనయుణ్ణి తనయను**
**ఒక్కరీతి చూడరక్కజముగ**
**పిల్లగాడు పుడితె ప్లెస్సంటు ఉంటారు**
**పిల్ల మైనసంటు కల్ల జగతి!**
**ఆడపిల్లయన్న ఆ మగపిల్లన్న**
**ఇరువు రొక్కటిగని ఈవు దలచి**
**వద్దెలన్ని నేర్పి విజ్ఞులుగా దీర్చి**
**సాగినపుడె జగతి సరిగ ప్రగతి**

(లేతమబ్బులు, ఖండిక ఆడపిల్ల పుట 55) అంటారు

ఈనాడు సమాజంలో సరైన ప్రోత్సాహం లభించిన ఆడపిల్లలు అన్నింటిలోనూ ముందుకెళ్లడం మనం చూస్తూనే ఉన్నాము. కాబట్టి ఇంట్లో తల్లదండ్రులతో పాటు బయటి సమాజంలోని ఉపాధ్యాయులు, ప్రభుత్వం మగ, ఆడ అనె వ్యత్యాసం చూపకుండా ఇద్దరినీ సమానంగా ప్రోత్సహిస్తుంటె సమాజంలో అస మానత దృష్టిపోయి తద్వారా దేశ ప్రగతి సాధిస్తుందిని కసిరెడ్డి భావిస్తున్నారు.

కావున ఏ సాహిత్యరచనైనా సమాజహితం అయి నప్పుడే ఆ సాహిత్యానికైనా, ఆ వ్యక్తికైనా విలువ ఉం టుందని చెప్పాలి, చివరగా వ్యాసుడి మాటలను కసిరెడ్డి తెలుగులో చెప్పిన తీరుని చూడండి-

**పరుల మేలు గోర పరమాత్ముడేవాడు**
**పరుల కీడు గోర పాపివాడు**
**పాప పుణ్యములను వ్యాసుడిట్లే చెప్పె**
**నాటి వేమన్న నేటి మాట**

(నేటి వేమన శతకం - పుట 25, పద్యం 68)

## ఉపయుక్త గ్రంథసూచి :

1. దివ్యభారతి (ఆచార్య కసిరెడ్డి సాహిత్య ప్రత్యేక సంచిక), ప్రచురణ జాతీయ సాహిత్య పరిషత్, భాగ్యనగర్ శాఖ, 2006
2. తెలుగులో కవిత్వోద్యమాలు ప్రచురణ తెలుగు అకాడమి, హైదరాబాదు, 2016
3. శ్రీకర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి శతకం, డా. కసిరెడ్డి, ప్రచురణ జాతీయ సాహిత్య పరిషత్, భాగ్యనగర్ శాఖ 2004
4. వాజపేయి శతకం, ఆచార్య కసిరెడ్డి, ప్రచురణ జాతీయ సాహిత్య పరిషత్, భాగ్యనగర్ శాఖ, 2019
5. నేటి వేమన శతకం -ఆచార్య కసిరెడ్డి, ప్రచురణ జాతీయ సాహిత్య పరిషత్, భాగ్యనగర్ శాఖ, 2015
6. పిట్సుభర్గ వేంకటేశ శతకం -ఆచార్య కసిరెడ్డి, ప్రచురణ జాతీయ సాహిత్య పరిషత్, భాగ్యనగర్ శాఖ, 2008
7. సిరుసనగండ్ల రామశతకం -ఆచార్య కసిరెడ్డి, ప్రచురణ జాతీయ సాహిత్య పరిషత్, భాగ్యనగర్ శాఖ, 2012
8. లేతమబ్బులు డా. కసిరెడ్డి, ప్రచురణ జాతీయ సాహిత్య పరిషత్, భాగ్యనగర్ శాఖ, 1994
9. ఆధునికాంధ్రకవిత్వముసంప్రదాయములు:ప్రయోగములు, సి. నారాయణరెడ్డి, విశాలాంధ్ర పబ్లికేషన్స్, 2007.

★★★

# మహాకవి గురజాడ - అభ్యుదయానికి అడుగుజాడ

– **సాలి రాజా,** పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం.

గురజాడ అప్పారావు పేరు తెలియని తెలుగు వారుండరు. గురజాడ గురించి తెలియచేయడం అంటే తెలుగు సాహిత్యాన్ని ఒక కొత్త కోణంలో చూడటమే అవుతుంది. తెలుగుజాతి ప్రగతి పథం వైపు నడిచే క్రమాన్ని తెలుపుట అవుతుంది. గురజాడ వారి పుట్టుక జన చైతన్యానికి శుభోదయం. గురజాడ కలం తెలుగు సాహిత్యానికి నవోదయం వంటిది.

దేశం అంటే మట్టికాదని, దేశం అంటే మనుషుల్యాను ఏలుగెత్తి చాటి దేశాన్ని ప్రేమించమని, హితవు పలికి తాను నమ్మిన మంచి కోసం సాటి జనుల కోసం సరికొత్త సాహిత్య ఉద్యమానికి సారధ్యం వహించిన సాహిత్య నిర్మాత. తేటైన తెలుగు మాటలతో ముత్యాలు సరాలు కూర్చి, జాతి జనులకు కానుక ఇచ్చిన మహాకవి. కేవలం కల్పనా కథలతో కృధత శైలితో కృత్రిమ వర్ణనలతో, అర్ధరహితమైన అలంకారాలతో, తనకు తానే పరాయినై డొల్లబారిన తెలుగు భాషకు జవసత్వాలు కల్పించిన మహాకవి గురజాడ. గిడుగు వారి వ్యవహారికి ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తూ సగటు మనిషికి సాహిత్యంలో స్థానం కల్పించి సత్య సాహిత్యానికి నాంది పలికిన నాటక కర్త. వాడుక భాషను ఉపయోగించడం ఎలాగో ప్రజలకు నేర్పిన ఆధునిక తొలి కవితా గురువు.

## ఉద్దేశ్యం :

గుజరాడ అప్పారావు తన రచనల ద్వారా సంఘ సంస్కరణ దృక్పధంతో సమాజహితం కోరుతూ చేసిన రచనల్లో కన్యక, పూర్ణమ్మ, లవణరాజుల కల గేయాలలో ఆనాటి సమాజంలో వేళ్ళూనుకున్న రాజరిక వ్యవస్థ, ధనం కోసం ఆశ పడిన తల్లిదండ్రుల మనస్తత్వం, కులం కంటే గుణం మిన్న అనే సందేశాలను అందించిన గొప్ప కవి గురజాడ.

## ముఖ్యాంశాలు :

కన్యక :

కన్యక కవితలో రాచరిక వ్యవస్థ లోపాన్ని, సమాజంలో స్త్రీ దుస్థితిని చక్కగా తీర్చిదిద్దారు. కన్యక శెట్టి కూతురు. అందానికి ప్రతిరూపం. ఆ అందమే ఆమె ప్రాణాలకు ముప్పు తెచ్చింది. సంపదతో తులతూగే కన్యక మహిళా వివక్షకు, రాచరికపు హింసకు పురుషాధికత్యకు, కాల పరిస్థితులకు గురికాక తప్పలేదు. తోటి వాళ్ళతో దుర్గను కొలవటానికి వెళ్తున్న కన్యకపై, రాచ వీధుల్లో విహరిస్తున్న రాజు కన్నుపడింది. ఆ వన్నె ఆమె ప్రాణాలను బలిగొన్నది. కానీ కన్యక రాజును ఎదిరించి ప్రజల కళ్లు తెరిపించింది. కన్యక చేసిన సాహసం పాఠకులను ఆలోచింపచేసేలా చేస్తుంది.

**కండ కావరమెకి నీవీ**
**దుండగము తలపెట్టినందుకు**
**వుండడా వొక దైవమంటూ,**
**వుండి వూర్కొనునా ?**

నీవు ఒక దేశానికి రాజు మాత్రమే. ఈ విశ్వాన్ని శాసించే దేవుడు అనేవాడు ఒకడు ఉన్నాడు. అతడు నీవంటి వాడు చేసే దుష్ట చేష్టను చూస్తూ ఉంటాడు. నీకు తగిన శిక్షను విధిస్తాడని రాజును ఎదిరిస్తుంది. కన్యకను ఇటు తండ్రి, అటు కులపెద్దలు ఎవరూ రక్షించలేరని, సమాజంలో మార్పు రావాలని, తనకు జరిగే అన్యాయాన్ని అవమానాన్ని ఎదురించే వాళ్లు ఏవరూ లేరా? అని రాజుతో

**పట్టమేలే రాజువైతే**
**పట్టు నన్నిపు డనుచు కన్యక**
**చుట్టి ముట్టిన మంటలోనికి**

మట్టిలా జనియెన్ అని పలికి కన్యక మంటలలోకి దూకింది. రాజుకు అపకీర్తి మిగిలింది. తను స్వేచ్ఛగా

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

ఆత్మాహుతి చేసుకొని, జనహృదయాలలో వీర వనితగా కీర్తించబడింది. అగ్ని ప్రవేశం ద్వారా రాచరికంలో బ్రతుకుతున్న వాళ్లలో మార్పు రావాలనీ, ప్రజలు బానిస సంకెళ్లు తెంచుకోవాలనీ కుల పెద్దల మూర్ఖత్వాన్ని నిరసిస్తూ కన్యక అగ్ని ప్రవేశం చేసింది.

**పూర్ణమ్మ :**

పూర్ణమ్మ కవితలో బాల్య వివాహాలను ఖండించాడు. ఇందులో పూర్ణమ్మ పేద పూజారి కూతురు. డబ్బు మీద ఆశతో ఆమె తండ్రి ముసలి వానికి ఇచ్చి పెళ్లి చేశాడు. ఆ దురాచారాన్ని ఖండించడమే ధ్యేయంగా గురజాడ "పూర్ణమ్మ" కథను పాఠకుల హృదయానికి హత్తుకునేలా చిత్రించాడు. డబ్బు మీద ఆశతో పూర్ణమ్మకు తన తండ్రి చేసిన ద్రోహాన్ని

**కాసుకులోన తల్లీ తండ్రీ**
**నెవరూ న్యాయం విడనాడి**
**పుత్తడి బొమ్మను పూర్ణమ్మను వొక**
**ముదుసలి మొగుడుకు ముడివ్రేసి**

కాటికి కాళ్లు చాచిన వానితో పెళ్లి చేసి, వాడు మరణించినప్పుడు ఇదంతా ఆమె తలరాత దురదృష్టం అని తప్పించుకొని తిరిగే వారినీ, సాంప్రదాయ ముసుగులనూ గురజాడ దుయ్యబట్టారు.

పూర్ణమ్మకు జరిగిన అన్యాయం, దురాచారం ఇతరులకు (బాలికలకు) జరగకూడదని చెప్తూ - పూర్ణమ్మను తలచుకోవాలి అని ఈ విధంగా చెప్తాడు.

**"నలుగురు కూచుకని నవ్వే వేళల**
**నా పేరొక తరి తలవండి**
**మీ మీ కన్న బిడ్డల నొక తెకు**
**ప్రేమను వ పేరివ్వండి"**

నలుగురూ ఒక్క చోట చేరి నవ్వుకునే సమయంలో "నా పేరొకరి తరి తలవండి" అంటూనే పూర్ణమ్మ నాలాగా చేయకండీ అని మనలో పరోక్షంగా అభ్యుదయ భావాలు నింపి, పూర్ణమ్మకు జరిగిన ద్రోహాన్ని తెలుపుతూ గురజాడ జాతిలో జాగృతిని మేల్కొలుపు చేశాడు. ఈ కథ ఒక పూర్ణమ్మది కాదు. వేల మంది పూర్ణమ్మల మనోవేదనకు మౌన వేదనలకు అక్షర రూపం.

**లవణరాజు కల :**

ఇందులో దళిత జీవితాన్ని ఉదాత్తంగా చిత్రించాడు. ఈ కవితలో కథానాయకుడు లవణరాజు. ఇతనిలో అభ్యుదయ భావాలు ఎక్కువ లవణరాజు నిండు కొలువును తీరి ఉండగా జాలికుడు ఒక గుర్రాన్ని తీసుకొని వస్తాడు. ఆ గుర్రాన్ని చూడగానే లవణునికి పూర్వం జ్ఞానం గుర్తుకు వస్తుంది. ఏడు నిమిషాలలో ఏడు ఏళ్ళుగా కలిగిన అనుభూతిని కథగా చెప్పాడు. ఈ కథ గతాన్ని తెలిపినప్పటికీ వర్తమానానికి ప్రగతి మార్గంగా నిలుస్తుంది.

లవణరాజు తాను ఇష్టపడిన దళిత అమ్మాయిలో వున్న వర్ణ (కల) భయాన్ని పోగొట్టేందుకు, మతాధిపత్యాన్ని నిరశించాడు.

**"మాలిన వృత్తులు మాల వారిని**
**కులము వేర్చిన బలియు రొక దే**
**శవమున కొందరి వెలికి దోసిరి**
**మలినమే మాల"**

మలినమైన వాళ్ళు అని వెలి వేస్తారు ఆ వెలివేసిన వారి శరీరమే మాల. ఇది అసాంఘిక చర్య, లవణరాజు ప్రజలందరూ సమానమేనని తెలుపుతూ మంచి, చెడూ అనే వాటిని గూర్చి తను ప్రేమించిన దళిత అమ్మాయికి తెలియజేస్తాడు.

**మంచి చెడ్డలు మనుజులందున**
**యెంచి, చూడగా, రెండె కులములు**
**మంచి యున్నది, మాలయైతే**
**మాలనే అగుదున్**

మంచి, చెడు అనేవి రెండు మనషుల్లో వున్న కులాలు. మంచిని పెంచుకుంటూ ప్రేమ, స్నేహంతో సహజీవనం సాగిస్తే చెడు అనేది లేకుండా పోతుందని తన ప్రియురాలికి "మాల" గొప్పదనాన్ని చెపుతూ కులాల పైన ఉన్న కుళ్లను తొలగించాడు.

ఈ కవిత ద్వారా గురజాడ సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలు, అంటరానితనాన్ని నిర్మూలించాడు. వీటిని నిర్మూలించాలంటే కులాంతర వివాహాల ద్వారానే సాధ్యమని తెలిపాడు. మనిసిని ఆలోచింపచేసే వాస్తవ గాథ. మనిషి మనిషిగా బ్రతకమని చెప్పే కవి. గురజాడ కన్న కల, తరతరాలుగా మానవ దళిత జాతి కంటున్న కల.

**ముగింపు :**

గురజాడ అప్పారావు కన్యక, పూర్ణమ్మ, లవణరాజు కల కవితలలోని ఆనాటి కాలంలో పేరుకు పోయిన వ్యవస్థలలోని లోపాలను ఎత్తి చూపుతూ లోకానికి వెలిగెత్తి చాటిన సంఘ సంస్కరణ వాదిగా నిలిచాడు. తన రచనతో సమాజ అభివృద్ధిని కాంక్షించిన మహా కవి. భావి తరాల అడుగుజాడ మన గురజాడ.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటం) - డా॥ జి. నాగయ్య
2. గురజాడ రచనలు
3. ప్రకాశిక - 1 - డా॥ టి. సత్యనారాయణ.

★★★

# భాష పరిణామం

– శిఖా స్వాతి, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు జిల్లా.

ఉయ్యలలో నెలల చిన్నారి కేర్‌మని అరిచింది.. అమ్మ పరిగెత్తుకుని వచ్చి పాలిచ్చింది.. ఆ అరుపులో అర్థం తల్లికి తెలిసింది.. అప్పటికి శిశువు తెలిసిన భాష అది.. ఆకలిని తెలిపే భాష అది..

నాగరికత నేర్చుకుంటున్న క్రమంలో ఆ ఆకలే భాషన పుట్టించిందా..? అప్పటి వరకు సైగలు చేసుకున్న ఆది మానవుడితో ఆ ఆకలే పదాలను పలకించిందా..? భాషా చరిత్రను లోతుగా పరిశీలిస్తే అదే నిజమనిపిస్తుంది. ఆది మానవులకు జంతువుల వేటతోనే కడుపు నిండేది. ఆ క్రమంలోనే మనుషులకు ఇతర జంతువులకు పోటీ ఏర్ప డేది. ఈ ప్రక్రియలో కొన్ని బలమైన జంతువులను చెదర గొట్టేందుకు, సమాచారాన్ని ఇతర సమూహాలకు చేరవేసేం దుకు భాష అవసరం ఏర్పడిందనేది ఓ వాదం. ఆహారం పట్ల తీవ్ర కాంక్ష, ప్రాణాలు నిలుపుకోవడానికి చేసే ప్రయత్నం వారిని మాట్లాడడానికి పురిగొల్పి ఉంటాయని పరిశోధకుల అభిప్రాయం. తన ఆలోచనలను ఇతరులకు తెలియజేయడానికి ఉపయోగించుకునే మాధ్యమమే భాష అనేది నిర్వివాదం. వేల భాషలున్నా దానికి మూలం ధ్వనే కదా..! ఆ ధ్వనిలో అర్థవంతమైన భావమే భాష. అందుకే అంటారు.. భాష మనిషికి శరీరం వంటిది అయితే భావం ప్రాణం వంటిది అని..! మరి సైగలకు ప్రాణం లేదంటారా..? సైగల ద్వారా అభిప్రాయాలను తెలియ జేయడం కూడా భాషే అవుతుంది. అందులోనూ అంతు లేని అర్థం ఉంది. బదిరులు సైగలతో తమ భావాలను వ్యక్తపరుస్తారు. అంతెందుకు కంటి చూపులోనూ, పెదవి విరుపలోనూ.. ముఖ కవళికలలోనూ కూడా ఉండేదీ ఓ విధమైన భాషే. అందులోనూ ఎన్నో భావాలు ఉంటాయి. కళా ప్రదర్శనలలోనూ ఎన్నో భావాలను వ్యక్తపరుస్తారు.

అయితే సైగలకు, భాషకు ఎంతో వ్యత్యాసం ఉంది. ఆధునిక మనిషి అవసరాలు, మార్పులు, అభి ప్రాయవ్యక్తీకరణలో చోటుచేసుకున్న ఉత్సాహం, భావోద్వే గాల సమ్మేళనం మాటలు ఆవిర్భావానికి కారణం అయ్యాయి. విశ్వ ఆవిర్భావ క్రమంలో ఇదొక అద్భుతం. భాష ద్వారానే మానవుని మానసిక, భౌతిక వికాసం కలిగాయనడంలో ఎటువంటి సందేహం లేదు. పశుపక్షా దులు కూడా భయం, కోపం, ఆకలి, ప్రేమ మొదలైన భావాలను సూచించడానికి అరుపులు అరుస్తాయి. అయితే మానవ భాషకీ పశుపక్షాదుల భాషకీ చాలా తేడా ఉంటుంది. మొత్తంగా భాష మానవునికి నాగరికతను నేర్పింది.

## భాష పుట్టుక :

ప్రపంచంలో ఇప్పటివరకు 2,900 వరకు భాషలున్నా యని సమాచారం ఉంది. ఒక్క భారతదేశంలోనే 200 వరకు భాషలు ఉన్నాయి. సంగ్రహంగా చూస్తే.. తొలి దశలో మానవుడు నోటిని తిండి తినడానికి, ముక్కుని గాలి పీల్చడానికి ఉపయోగించాడు. ఆ తర్వాతి కాలంలో అవి ధ్వని వ్యక్తీకరణకు తోడ్పడ్డాయి. ధ్వని క్రమంగా వర్ణాలు, పదాలుగా ఏర్పడ్డాయి. పదాల మధ్య ఓ క్రమం ఏర్పడి భాష రూపుదిద్దుకుంది. భాష అనేది జంతువుల అరుపుల నుంచి పుట్టిందని లిబ్నిజ్ అనే భాషావేత్త తన భౌ-మౌ వాదంలో తెలిపారు. ప్రతిధ్వని, శబ్దంలోనూ అజ్ఞాతమైన సంబంధం ఉందని మూక్స్‌ముల్లర్ తన డింగ్‌డాండ్ వాదంలో తెలిపారు. నోరి అనే భాషా శాస్త్రవేత్త బరువులు మోసేటపుడు వచ్చే ఉచ్ఛ్వాస నిశ్వాసల వల్ల భాష పుట్టిందని తన వాదంలో వినిపించారు. అతి పురాతనమైన భాషలుగా సంలిబ్నిజ్ అనే భాషావేత్త అన్ని భాషలకు హిబ్రూ భాషే మూలమనే వాదనను ఖండించి అన్ని భాషలకు ఒకటే మూలం ఉంటుందని ప్రతి పాదించాడు. మన దేశంలో వేదకాలం నుంచి భాషను

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

దైవంగా భావించేవారని దైవదత్త వాదం ద్వారా తెలుస్తోంది. వేదకాలపు భాష క్రమంగా మారుతూ ఉండడంతో వేద మంత్రాల ఉచ్చారణ వాటి శబ్దాల అర్థాలు తెలుసుకోవడం పండితులకు సులభం అయింది. దక్షిణ భారత దేశంలోని ప్రధాన భాషలలో వ్యాకరణ గ్రంథాలే ముందస్తుగా వచ్చాయి. తమిళ భాషలో తుల్కాపియం మొదటి వ్యాకరణ గ్రంథం. తెలుగులో భాషోద్యమాన్ని చేపట్టడం వల్ల వ్యవహారిక భాష ప్రామాణిక భాషగా రూపొందింది. స్కడటతం, బాబిలోనియా లేదా ప్రాచీన ఈజిప్టు భాషల పేర్లు చెప్పవచ్చు. దాదాపు 5 లక్షల ఏళ్ల క్రితమే భాష ఉందని కొందరు భాషా శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు. ప్రొఫెసర్ పోలే అభిప్రాయం ప్రకారం మనిషి కన్నా ముందు నియాండర్తల్ అనే మనిషిని పోలిన జాతి మాట్లాడి ఉంటారని, 6 లక్షల ఏళ్లపాటు జీవించి ఉంటారని అన్న విషయాన్ని గమనిస్తే మనిషి మాట్లాడడం ఎప్పుడు ప్రారంభమైందన్న అంశంలో కొంత స్పష్టత వస్తుంది. ఇదీ క్లుప్తంగా భాష పుట్టుక గురించి..! అటువంటి భాషలను బతికించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉంది. అందుకోసం భాషా ప్రియులు కృషి చేయవలసిన అవసరం ఉంది.

**ఆధార గ్రంథాలు :**

1. భాష సమాజం సంస్కృతి.. భద్రిరాజు కృష్ణమూర్తి
2. గుంటూరు మాండలికాలు.. బూదరాజు రాధాకృష్ణ

★★★

# జానపద కళలు

– **గుర్జకుంట స్వరాజ్,** నిజాం కళాశాల, హైదరాబాద్.

తెలంగాణ పసల పల్లెల్లో ఆటలకు, పాటలకు విడ దీయలేని బంధం ఉన్నది. ఇక్కడి సాహిత్యం ప్రజా సాహిత్యం. ఇక్కడి కళలు ప్రజా కళలు. పాటలు, గేయాలు, కథలు మొదలైన అపారమైన సారస్వతము అనేక కళారూపాల్లో వైభవాన్ని పల్లెప్రజలు నాయకుల మీద నాట్యమాడుతాయి. అవే జానపద కళలు. ఇవి తెలంగాణ ప్రజల కళాభిరుచికి చక్కని నిదర్శనాలుగా నిలుస్తున్నాయి.

జానపదులు అనగా పల్లె ప్రజలు. పల్లెల్లో అలరారు కళలను జానపద కళలు అంటారు. ఒగ్గు కథ, బుర్ర కథ, యక్షగానం, చిందు బాగోతాలు, చిడుతల రామా యణం, కోలాటం, భజన, తుపాకి రాముడు, పిట్టల దొర మొదలైనవి జానపద కళలకు ఉదాహరణలు.

పల్లె ప్రజలు నిరక్షరాస్యులు. అట్లాంటి కాలంలో వాళ్లకు వినోదంతో పాటు నీతి సూత్రాల ఆలోచనను కలిగించేందుకు జానపద కళలు ఉపయోగపడేవి.

**చిందు భాగవతం :**

కళారూపాల్లో అతి ప్రాచీనమైంది యక్షగానం. ఈ కళారూపాన్ని అనుసరించి నృత్యకేళిక చేసేవారే చిందు వారు. ఈ చిందులు దళితుల్లో ఒక తెగ అయిన మాదిగలు. రామాయణ, భారత, భాగవతాది కథల్ని నృత్య నాటకాలుగా ప్రదర్శించటం ఈ కళాకారుల ప్రత్యేకత. వీరి ప్రదర్శనలో చిందులు ఎక్కువగా ఉం డటం వల్ల దీనిని చిందు భాగవతం అని పిలుస్తారు. వీరు బృందాలుగా విడిపోయి అనేక గ్రామాల్లో ప్రదర్శనలు ఇస్తుంటారు. ఈ కళాప్రదర్శనకు కావలసిన వస్తువులు, అలంకరణ సామాగ్రి అన్నీ స్వయంగా తయారు చేసుకో గల నేర్పు నైపుణ్యం వీరికి కలదు. వీరు ఏ గ్రామంలో ప్రదర్శనలు ఇచ్చినా 'ఎల్లమ్మ ఆట' ఆడటం వీరి ప్రత్యేకత.

ఈ కళను ప్రదర్శించే కుటుంబాలు తెలంగాణ ప్రాంతంలోని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ మొదలైన జిల్లాల్లో జీవిస్తున్నారు. వీరిని చిందు మాదిగలు అని అంటారు. వీరు మోహినీ రుక్మాంగద, సారంగధర, చెంచులక్ష్మి, వీరాభిమాన్యు, సుందరకాండ, సతీ సావిత్రి, మైరావణ చరిత్ర మొ॥ ప్రదర్శిస్తారు.

ఈ కళారూపం వంశీ పారంపర్యంగా తరతరాలుగా జీవన వృత్తిగా నేటికి కొనసాగుతూనే వుంది. వీరి లక్ష్యం విశిష్ట కథలను సులభంగా ప్రేక్షకులకు అందించటం, అదే సమయంలో వినోదాన్ని చేకూర్చటం.

ఈ చిందు భాగవతంలో విశిష్ట కళాకారిణి చిందు ఎల్లమ్మ. ఈమె సారంగధరలోని చిత్రాంగి పాత్రకు చేసే నటన అద్భుతం. ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటుంది. పురుష పాత్రలను పోషించటంలో కూడా అంత ఆరితేరిన కళాకారిణి. ఇంకా చెప్పాలంటే ఈ కళారూపం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఎనలేని గుర్తింపును తెచ్చిన కళారూపంగా చెప్పవచ్చు.

**ఒగ్గు కథ :**

జానపద కళలో ఒగ్గు కథకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. నేడు తెలంగాణ ప్రాంతంలో ప్రజలను విశేషంగా ఆకర్షించబడుతున్న జానపద కళ ఒగ్గు కథ. దీనిని కురుమ, గొల్ల వారు ప్రదర్శిస్తారు. శివుని వాద్యమైన ఢమరుకాన్ని ఒగ్గు కథకులు 'ఒగ్గు' గా పిలుస్తారు. ఈ కళా ప్రదర్శనలో ఒగ్గును ఉపయోగంచటం వల్ల దానికి ఆ పేరు వచ్చింది. పూర్వం ఒగ్గు దీక్షను స్వీకరించిన వారే ఈ కథను చెప్పేవారు. శైవ క్షేత్రాలు అయిన కొమురవెల్లి, శ్రీశైలం, వేముల వాడల్లో వృద్ధులైన ఒగ్గువారు కొత్త వారికి ఒగ్గు దీక్షను ఇస్తారు. దీక్ష స్వీకరించినప్పటి నుండి వారు ఒగ్గు, పూజారులుగా పిలువబడుతూ బీరన్న, మల్లన్న కథలను ఒగ్గు కథలుగా చెబుతూ వుంటారు.

ఒగ్గు ప్రదర్శనలో 5 లేక 6గురు వ్యక్తులు పాల్గొం టారు. వీరిలో ఇద్దరు ప్రధాన కథకులుగా వుంటారు. వీరు ప్రదర్శనలో ఒగ్గు అనే వాద్యంతో పాటు డోలు కర్రలు, తాళాలు నపీర మొదలైన వాద్యాలను ఉప యోగిస్తారు. ఇదే విధంగా కట్లకోల, చేతిరుమాలు, గజ్జెలు కూడా వీరి ప్రదర్శనలో ఉపయోగిస్తారు. ప్రతి ఒక్కరు ఒగ్గు కథను ఒకసారైన చూచి ఆనందించవలసిన జాన పద కళ.

## తుపాకి రాముడు (పిట్టల దొర) :

వేషం చూస్తేనే నవ్వు వస్తుంది. మాటలు వింటే పగలబడి నవ్వాలనిపిస్తుంది. ఈ మాటలు సరిగ్గా 'తుపాకి రాముడి'కి సరిపోతాయి. గమ్మత్తుగా ఉండే వేషం, చిత్ర విచిత్రమైన మాటలు మాట్లాడుతూ... పైకి ఎన్నో డాంబి కాలు చెపుతున్నప్పటికి తన వెనకున్న లేమిని గుర్తించండని అందరిని నవ్విస్తూ, ఇంటింటికి తిరిగి యాచిస్తుంటాడు. ఇది పగటి వేషాల్లో ఒక రకమని చెప్పవచ్చు. ఎవరైనా వదులుగా అడ్డుదిడ్డంగా డ్రెస్సు వేసకుంటే 'ఏమిరా, తుపాకి రాముడి 'వేషముందిరా' అనే వాళ్ళు.

ఒక పక్క పైకి మడిచిన ఖాళీ ప్యాంటు, చినిగిన అంగి, తెల్ల ఈకతో కూడిన ఇంగ్లీషు దొరల టోపి, మెడలో రుమాలు, (స్కార్ఫ్), సన్నటి చిరుకత్తి మీసం, కాళ్లకు బూట్లు, భుజానికి కట్టె తుపాకీ, ముఖానికి తెల్ల రంగుతో చూపరులకు నవ్వు పుట్టించేదిగా ఉంటుంది. తుపాకి రాముని వేషం.

**పాట :**

మాటకు నేను నవాబును - పూటకు లేని గరీబుని
నేనే ఎంకట్రాముణ్ణి - నేనే పిట్టల దొరని ॥మాటకు॥

వ : మా రాజ మా రాజు ... నాకేం తక్కువ లేదు.

తీసుకతింటే తరుక్క పోతుందని అడక్కతింటున్న

ఇంతటి మంచి హాస్యాన్ని పండించే పిట్టల దొరలు ఇపుడు కనబడుట లేదు.

## కోలాటం :

ఇది వినోదాత్మకమైన ప్రదర్శన కళ. కోలలతో ఆడటం వలన ఇది కోలాటం అయింది. ప్రాచీనులు దీనిని దండనర్తనమని, దండలాస్యమని పిలిచేవారు. కోలాటం ఒక వ్యాయామం క్రీడ.

కోలాటంలో చేసే వివిధ నృత్యాలనే కోపులు అని పిలుస్తారు. సాధారణంగా కోలాటంలో ఎనిమిది లేక పన్నెండు మంది కళాకారులు సరి సంఖ్యలో పాల్గొంటారు. కోలాటంలో జట్టు నాయకుడు వుంటాడు. రాయల సీమలో మేళగాడు అయ్యవారు అని పిలువగా, మరికొన్ని ప్రాంతాల్లో కోలాటం పంతులు నాయకుడు అంటారు. వీరు ఎదురెదురుగా గుండ్రంగా నిలుచుంటారు. వెలపలి వారిని వెలియద్దులని, లోపల వైపు వున్న వారిని లోయద్దులు అంటారు. ఇందులో కోపుల ప్రదర్శన ఎంతో ఆకర్షణీయంగా వుంటాయి. ఈ కోపుల పేర్లు తెల్లకోపు, జడకోపు, కొలుపు కోపు, సింగారి కోపు, చుక్కల కోపు కళాకారుల అభిరుచులను బట్టి ప్రదర్శిస్తారు.

కోలాటాలు వినాయక పాటతో మొదలవుతాయి. ముందుగా తయ్యక తద్దిమిత అని మొదలు పెడతారు. ఈ కోలాటం పండుగలు, తిరునాళ్ళు, జాతర్లలో ప్రదర్శి స్తారు. ఈ కళలు ఇప్పటివి కావు, వందల సంవత్సరాలుగా వర్ధిలుతున్న ప్రజాకళలు పల్లె జీవనంతో సంస్కృతితో కలిసి పోయిన కళలు. జీవితంలో భాగంగా సాగి కదలి కది లించిన ఈ ప్రజా కళలు ఆదరణ లేక కనుమరుగై పోతు న్నాయి. వీటిని సంరక్షించుకునే బాధ్యత మనందరిది.

★★★

# సినీ గీతాలలో సామాజిక స్పృహ

– శ్వేత

## పరిచయం :

ప్రాచీన హోదా కలిగిన తెలుగులో అపారమైన సాహిత్య సంపద ఉంది. ఆ సాహిత్య సంపత కాలాను గుణంగా ఎంతో మార్పును సంతరించుకుంది. పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు ............ వచన కవిత్వం, మినీ కవిత్వం .......... ఇలా క్రమక్రమంగా ఎన్నో ప్రక్రియలు నెలకొన్నాయి. అలాంటి తెలుగు సాహిత్యంలో సినీ గీతం కూడా వచ్చి చేరింది.

20వ వతాబ్దంలో వచ్చిన సినిమా అనే సమహార కళ ద్వారా సినిమా పాటలు అనే కొత్త ప్రక్రియ ఊపిరి పోసుకుంది. అయితే ఇది కొత్త ప్రక్రియగా అనిపిస్తున్నప్పటికి ప్రాచీన సాహిత్యంలో దీనికి మూలాలు కనిపిస్తున్నాయి. సాహిత్యంలో తొలి సంపదైన జానపద, దేశి సాహిత్యాలలో కనిపిస్తున్న గొబ్బి, తుమ్మెద పదాలు .... మొదలైన వాటిని, వాగ్గేయకారుల పద సాహిత్యాన్ని పరిశీలిస్తే ఇవే నూతన ప్రక్రియగా భావిస్తున్న సినిమా పాటకు బీజం అని తెలుస్తుంది.

## సినిమా పాట :

లలిత కళలైన సంగీత, సాహిత్యాల మేళవింపు పాట. సంగీత సాహిత్యాలతో పాటు నాట్యం కూడా తోడైతే ఏర్పడే ప్రక్రియ సినిమా పాట. అలాంటి సినిమా పాట అటు సాహితీ ప్రియులకు ఇటు సాధారణ జనులకు కూడా ఆందాన్ని కలిగిస్తుంది. సాహిత్య సంపదలో భాగమైన సినిమా పాటని సాహిత్య ప్రక్రియగా నేటి సాహిత్య లోకం గుర్తించనప్పటికి సంగీత సాహిత్యాల కలయిక కావడం వల్ల సినిమా పాటలు జన బాహుళ్యానికి నాటి నుంచి నేటి వరకు ఎంతగానో అకట్టుకుంటాయి.

ఉరుకుల పరుగులతో నడుస్తున్న నేటి ఆధునిక జీవన పయనంలో దాదాపుగా ప్రతి ఒక్కరికి ఇష్టమైన ప్రక్రియ సినిమా పాట. మనోల్లాసమే కాకుండా పాటలో వున్న సాహిత్యాన్ని కూడా పరిశీలిస్తే ఆలోచనా ధోరణిని పెంచే అంశాలు కూడా ఉంటాయి.

సినిమా పాటల్లో అనేక భావోద్వేగాలకు సంబంధించిన అంశాలతోకూడిన పాటలుంటాయి. అన్ని పాటలు సాహిత్య విలువలతో, సామాజిక అంశాలతో కూడి ఉండకపోవచ్చు. కానీ కొన్ని పాటలు మాత్రం సమాజాన్ని జాగృతి పరిచి, మానవత్వాన్ని మనలో మేల్కొలిపే సాహిత్యంతో కూడిన పాటలు తెలుగు సినిమాలో అనేకం ఉన్నాయి.

## సినిమా పాటల్లో సామాజిక స్పృహ :

సినిమాలో మనిషి జీవన గమనంతో పాటు కల్పితంశాలుంటాయి. సినిమాలో కొంత నిజం, కొంత ఊహ ఉన్నప్పటికి తెరపై కనిపించే ప్రతి సన్నివేశం, పాత్రలు ప్రేక్షకుల్ని ఆనందింప జేయటమే కాకుండా, సమాజంలో జరిగిన జరుగుతున్న దృశ్యాల్ని కళ్ళకు కట్టినట్లు చూపిస్తుంది. అలా ప్రజల్ని ఆనందింపజేసీ ప్రభావితం చేయటంలో సినిమాలతో పాటు సినిమా పాటల పాత్ర కూడా ఉంటుంది.

సంగీతానికి రాళ్ళే జరుగుతాయి అంటారు. అలాంటిది సంగీతం - సాహిత్యం కలగలిపి వున్న పాట జన హృదయాలపై ఎంతటి ప్రభావాన్ని చూపిస్తుందో వేరే చెప్పాల్సిన పనిలేదు. అంతటి ప్రభావాన్ని చేపే సినిమాలో కథాంశానికి తగినట్లు సందర్భోచితంగా ఆయా అంశాలకు సంబంధించిన పాటలు ఉంటాయి.

ధనార్జనే ప్రధాన ధ్యేయంగా సాగే సినిమాలో కేవలం కల్పితాంశాలే కాకుండా సమకాలీన సమాజ స్థితిగతులను కూడా చిత్రిస్తారు. అలా సినిమా కథని సమాజపరం చేసినప్పుడు సామాజిక స్పృహ కలిగిన పాటల్ని సినిగేయ

కవి రాయాల్సి ఉంటుంది. సామాజిక స్పృహ కలిగిన సినిమా పాటల్ని ఇప్పుడు కొన్ని చూద్దాం -

సినిమా : మనుషులంతా ఒక్కటే
పాట : కాలం కాదు ....... కర్మ కాదు
రచన : రాజశ్రీ

**కాలం కాదు ... కర్మ కాదు...**
**విధి వ్రాసిన రాత కాదు .....**
**మనిషికి మనిషే ద్రోహం చేవాడు ....!**
**ఆశ నిరాశల అడకత్తెరలో తానే నలిగాడు ...!**

ఈ పాటలో చెప్పినది అక్షర సత్యం. ఎవరిని ఎవరు దోచుకుంటున్నారు? మనిషిని మనిషే. ఏం సాధించు కున్నారు? తాత్కాలిక సుఖం. ఏం మర్చిపోతున్నారు? మానవత్వం. చివరికి తాను చేసుకున్న ఉచ్చులో తానే చిక్కుకుంటున్నాడు అనే విషయాన్ని ఈ పాటలో కవి చెప్పాడు.

సినిమా : ఒకే కుటుంబం
పాట : మంచిని మరచి ...... వంచన నేర్చి
రచన : దాశరథి కృష్ణమాచార్య

**'చదువు తెలివి పెంచాడు .....**
**చంద్రలోకము జయించాడు .....**
**మెదడే పెరిగి ..... హృదయం తరిగి**
**నరుడే ఈనాడు వానరుడైనాడు....'**

ఈ పాటలో మనిషి ఎన్నో విజయాలను సాధిస్తున్న మనిషిలో ఉండాల్సిన మానవత్వాన్ని దూరం చేసుకుని తిరిగి కోతిలానే తయారువుతున్న స్థితిని అంత్యప్రాసతో చక్కగా కవి చెప్పాడు.

సినిమా : ఆకలి రాజ్యం
పాట : సాపాటు ఎటూ లేదు .....
రచన : శ్రీ శ్రీ

**'డిగ్రీలు పుచ్చుకుని చిప్ప చేత పట్టుకుని ....**
**దేహి దేహి అంటున్నాము ....**
**చదివేయ్య సీటు లేదు ...**
**చదు వొస్తే పనిలేదు ....'**

భారత దేశంలో నానాటికి పెరుగుతున్న పెద్ద సమస్య నిరుద్యోగం, నిరుద్యోగ సమస్య వల్ల సమన్య నిరు ద్యోగం. నిరుద్యోగ సమస్య వల్ల యువత పడుతున్న అవస్త గురించి ఈ పాటలో వ్యగ్యం, హాస్యం కలగలిపి వారి స్థితిని చిత్రించారు.

సినిమా : బంగారు మనిషి
పాట : నా దేశం భగవద్గీత ..... నా దేశం అగ్నిపునీత సీత .....
రచన : సినారె

**'మైమరపించే మద్యంలో .....**
**మనుష్యుల చంపే కల్తీలు ....'**
**'పరీక్ష రాసే చేతుల్లో కాపీ కల్తీలు'**
**'పార్టీల రంగులు ఫిరాయించే అవకాశవాదులు'**

దేశాన్ని తీర్చిదిద్దే రాజకీయ నాయకులు, వారివల్ల దేశంలో నెలకొన్న పరిస్థితులు, రాజకీయ తంత్రాలు - మతలముల గురించి పదాడంబదంతో కాకుండా అంబరాన్నంటే నిజాలతో ఈ పాటని రచించారు.

సినిమా : వరకట్నం
పాట : ఇదేనా మన సంప్రదాయమిదేనా .....
రచన : సినారె

**'వరకట్నపు పిశాచాల దురాంతాల కొరలలో ...**
**అన్నెం పున్నెం ఎరుగని ఆడబ్రతుకు ......**
**బలియేన'**

సమాజంలో ఇంకా వరకట్న దురాచారం సాగుతూనే ఉంది. ఈ దురాచారం వల్ల ఎందరి జీవితాలని బలి గొందో లెక్కేలేదు. అలాంటి వరకట్న పిశాచం గురించి ఈ పాటలో కవి కడిగిపారేశారు.

సినిమా : మంచి వాళ్ళకు మంచివాడు
పాట : లేనే లేదా ... అంతం లేనే లేదు.....
రచన : శ్రీ శ్రీ

**'తల్లి ఎదుటనే బిడ్డను నరికి**
**భర్త ఎదుటనే భార్యను చెరచి ....'**

**'పుస్తెలు తెంచి ఆస్తులు దోచే అమానుషులకు ....**
**అంతం లేదా ....!'**

మనిషి మానుషత్వాన్ని వీడి దానవత్వంతో చేస్తున్న ఘోరాల్ని, అన్యాయాన్ని దౌర్జన్యాల్ని ప్రశ్నిస్తూనే పాట చివరిలో 'ఒక వ్యక్తి రుద్రమూర్తియై రూపొందాలి ... క్షుద్ర శక్తులను హతమార్చాలని... పరిమార్చాలి...' అంటూ వ్యక్తిలో శక్తిని నింపి, వ్యక్తి శక్తిగా మారి చేయాల్సిన విధిని కూడా చెప్పారు.

సినిమా : మా దైవం
పాట : ఒకే కులం ... ఒకే మతం ....
రచన : రాజశ్రీ

**'నీతియే ఊపిరిగా సాగాలి .........**
**న్యాయమే బాటగా నడవాలి .....**
**ఒకే కులం ఒకే మతం.... అందరూ ఒక్కటే.....'**

మనుషులకు కులం, మతం వేరు వేరుగా కాకా ఒకటే ఉంటుందని చెప్తూ, మనిషి నీతి-న్యాయం అనే మార్గాలలో నడవాలని సరళమైన పదాలతో కవి గొప్ప భావాన్ని ఈ పాటలో చిత్రించారు.

సినిమా : పవిత్రబంధం
పాట : గాంధీ పుట్టిన దేశమా .....
రచన : ఆరుద్ర

**'అర్హత లేని ఉద్యోగాలకు లంచం ఇస్తే ఒ ఎస్ ...**
**సిఫార్సు లేనిదే శ్మశానమందు దొరకదు రవంత చోటు....**
**పేరుకి ప్రజలది రాజ్యం ...**
**పెత్తందార్లదే భోజ్యం ....'**

ప్రజాస్వామ్యదేశం అయినప్పటికి అధికారులకే భోగ భాగ్యాలు అందుతున్నాయి అని, లంచం ఇస్తే అర్హత లేని వారికి కూడా ఉద్యోగం వస్తుందని కవి నాటికి సమాజంలో జరుగుతున్న దుశ్చర్యలను ఈ పాటలో వెళ్ళగక్కారు.

సినిమా : భూమి కోసం
పాట : భూమి కోసం భుక్తి కోసం.... సాగే రైతుల పోరాటం ....
రచన : శ్రీశ్రీ

**'రాజులు మారి, రోజులు మారి ....**
**పాలన చేసే పద్ధతి మారి.... మారనిదొకటేరా ....**
**అది దున్నే రైతుల బ్రతుకేర..**
**అది పేదల ఆకలి మంటేరా....'**

ప్రతి మనిషికి నాలుగు వేళ్ళు లోపలికి వెళ్తున్నాయి అంటే దానికి కారణం రైతు అలాంటి రైతు బ్రతుకు కానీ, అకలి కానీ ఇప్పటికి తీరలేదు. ఇది నేటికి సమాజంలో కనిపిస్తున్న సత్యం. రైతుల దీనస్థితి గురించి కవి ఈ పాటలో చెప్పాడు.

సినిమా : రేపటి పౌరులం
పాట : రేపటి పౌరులం ... రేపటి పౌరులం
రచన : సినారె

**'చీకటి చీల్చుకు వెళ్తున్నాం ....**
**రేపటి ఎర్రటి వెలుగుల కోసం ....**
**నరకాసురుల పరివర్తన కోసం ....'**

భావి భావత పౌరులుగా యువత చేయవలసిన కర్తవ్యాన్ని గురించి సందేశాత్మకంగా పాటలో వివరించారు. 'ఎత్తిన నిప్పుల పిడికిళ్లలాగా' యువత ముందడుగు వేయాలని స్ఫూర్తినిచ్చిన గాంధీ, నెహ్రూ, సుభాష్, పటేల్ వంటి నాయకుల వారసులుగా మారి భారత భవితవ్యాన్ని మార్చాలని ఎంతో గొప్పగా ఈ పాటలో చెప్పారు.

సినిమా : శ్రీరాములయ్య
పాట : కర్మభూమిలో పూసిన ఓ పువ్వా ....
రచన :

'కన్నుల ఆశలు నీరై ఆరగ ...
కామాందులకి బలైపోయావా....'
'రాక్షస విలువలు రాజ్యమేలిన ....
నరకప్రాయపు సంఘంలోనా...'
'మానవధర్మం మంటగలిసేనా ....
మారణ హోమం జరుతున్నాదా...'

పెళ్ళి అయ్యి ఇంకా కాళ్ళ పారాణి ఆరాకముందే నవ వధువు జీవితాన్ని కారుమబ్బులు కమ్ముతున్న సంఘటనలు ఇంకా నేటి సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. అలాంటి నవవధువు గురించి ఈ పాటలో కవి ఎంతో ఆర్తిగా హృదయం ద్రవించుకునేల ఈ పాటని రచించాడు.

సినిమా : ఎర్రమల్లెలు
పాట : నాంపల్లి టేషన్ కాడా రజలింగో.....
రచన : ప్రభు

**'తిందామంటే తిండి లేదు ...**
**వుందామంటే ఇల్లు లేదు ...**
**పోదామంటే నెలవు లేదు ...'**

దేశంలో రోజు రోజుకి పేదరికం పెరిగిపోతూనే ఉంది. ఉన్నవాడు ఇంకా ఇంకా ధనవంతుడిగా మారుతుంటే పేదవాడు ఇంకా పేదవాడిగా మారుతున్నాడు. అలాంటి పేదవారి దారిద్ర్యస్థితి గురించి ఈ పాటలో కవి చెప్పారు.

సినిమా : వేగుచుక్కలు
పాట : నా సిట్టి చేతులు సక్కని రాతలు .....
రచన : చింతల యాదగిరి

**'నన్ను గన్న వాళ్ళకు ఏడేళ్ళప్పుడే దూరమైనను మూడు మూరల కర్రలతో ....**
**బిక్కు బిక్కు మంటూ ఏడ్వంగా ....**
**లేలేత కాళ్ళతో గుచ్చిరు ముళ్ళయ్యో ...'**
**వాళ్ళ గొడ్లకు ఉలవల తిండిద పెట్టి ముద్దుగా చూస్తారే.....**
**కడుపు గాలిన నాకు గొడ్డుకారం ముద్దలు వేస్తారే .....**

పేదరికం వల్ల బాలకార్మికులుగా ఎందరో చిన్నారులు నేటికి చదువుకు దూరమై, అమూల్యమైన తమ బాల్యానికి దూరమై అనుభవిస్తున్న కష్టాల గురించి ఈ పాటలో కరునరసాత్మకంగా రచించారు కవి.

సినిమా : ఎర్ర సైన్యం
పాట : ఊరు మనదిరా ... వాడ మనది రా .....
రచన : గూడా అంజయ్య

**'కయా కష్టం చేసి .... కాళ్ళు గుండి కాకుంటే ....**
**పసిబిడ్డ ఏడుపిని ... పాలీయా బోతుంటే ...**
**గట్టుమీద దొరలు ... సెట్టు పక్క నిల్సుంటే ...**
**ఆలీ నుండి అమ్మదాకా ... వాయి వరస లేకుండా....**
**ఆ తిట్టులేందిరో ... ఆ కొట్టుడేందిరో...'**

రోజువారీ కూలి పనులు చేసే వారిని యజమానులు పెట్టే హింసల గురించి, దొరల దౌర్జన్యాన్ని గురించి కడిగి పారేసిన గొప్ప పాట ఇది.

సినిమా : సంసారం ఒక చదరంగం (1987)
పాట : సంసారం ఒక చదరంగం ....
రచన : వేటూరి

**'స్వార్థాల మత్తులో ఆడే ఆటలో ....**
**ఆవేశాలు ఋణపాశలు టెంచే వేళలు ...'**
**'ప్రళయాలు రేగిన, తిమిరాలు మూగిన మమతా జ్యోతి వెలిగించాలి ...'**
**గుండెలే బండగా మారేటి స్వార్థం ...**
**ఆలీని... తల్లినీ .....తాళిని డబ్బుతో తూచు బేరం**

ఈ పాట కుటుంబాలలో నేడు కనుమరుగై పోతున్న అనుబంధాల గురించి, డబ్బే ప్రధానం అని భావించి తల్లిని, తాళిని కూడా దూరం చేసుకుంటున్న నేటి మనిషి దౌర్భాగ్య స్థితి గురించి చక్కగా కళ్ళకు కట్టినట్లు రచించారు.

## ముగింపు :

కమర్షియల్ పర్పస్ కోసమే సినిమా ఉన్నప్పటికి అందులో తప్పనిసరిగా సమకాలీన సమాజం ప్రతిబింబిస్తుంది. అలా సినిమాలో సామాజిక అంశాలు ఉన్నప్పుడు కథా సందర్భానికి తగినట్లుగా సినీగేయ రచయిత పాటలు రాయాల్సి వస్తుంది.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

వ్యాపారం కేంద్రంగా సాగే సినిమాలు, అందులో పాటలు కేవలం వినోదాన్ని మాత్రమే పంచుతాయా? అంటే కాదు. మనిషిలో నేడు లుప్తమవుతున్న మానవ విలువలు, సమ సమాజ నిర్మాణానికి దోహదపడే ఎన్నో సామాజిక అంశాలతో కూడిన పాటల్ని కొన్నింటిని మాత్రమే పైన ఉదహరించాను.

పాటలోని రాగాన్ని కమ్మగా పాడినప్పుడు మాత్రమే పాటకు తియ్యదనం వస్తుంది. మనస్సుకు ఆనందాన్ని కలిగిస్తుంది. అటువంటి పాటకు మంచి సాహిత్యం తోడైతే ఆ పాట ఒక మెట్టు పైన ఉంటుంది. పాటలకు ప్రభావం చూపే గుణం ఎక్కువ కాబట్టి అందులో మంచి సాహిత్యాన్ని పొందుపరచి ఉంచడం కవుల బాధ్యత.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# పర్యావరణ పరిరక్షణ - మన కర్తవ్యం

– తాటిపర్తి వెంకటేశ్వర్లు, సెకండరీ గ్రేడ్ టీచర్, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, వెంకన్నపురం, కొడవలూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ప్రకృతిలో అన్ని జీవులకు జీవించే హక్కు ఉంది. అన్ని జీవులు మానవునికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తోడ్పడు తున్నాయి. అలాంటి ప్రతి మొక్క, ప్రతి చెట్టు, వాగులు, వంకలు, చెరువులు, సరస్సులు, జలపాతాలు, కొండలు, పర్వతాలు, నదులు, సముద్రాలు, మైదానాలన్నీ ప్రకృతిలో వుండాల్సిందే. మానవుడు సకల జీవరాశిలో ఉన్నతుడు. అతడు లేని ప్రదేశాన్ని ఊహించలేము. మానవునితో సహజీవనం చేసే పక్షుల కిలకిల రావాలు, జంతువుల గమనం ప్రకృతికి అందం. కాని ఈనాడు నగరీకరణ, పట్టణీకరణ అంటూ అడవులు అంతరించి పోతున్నాయి. స్వార్ధంతో ప్రకృతి అందాలు నాశనమైపోతున్నాయి. ఇతర ప్రాణుల ఉనికి ప్రశ్నార్ధకమై పోతుంది. వ్యవసాయ భూములు తగ్గిపోతున్నాయి. ఆహారపు కొరత ఏర్పడు తున్నది. గ్రామాలలో, పట్టణాలలో వివిధ రకాల కాలుష్యంతో పౌరులకు ఎన్నో అనర్ధాలు వస్తున్నాయి. అందుకే ప్రకృతి పరిరక్షణకు మాటలకంటే ఆచరణ ముఖ్యం. ప్రపంచంలోని అందరిపైన ఈ బాధ్యత ఉంది. పర్యావరణ పరిరక్షణ మనందరి కర్తవ్యం.

## గాంధీజీ మాటల్లో :

భారత జాతిపిత మహాత్మాగాంధీ ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పారు. "సహజ వనరులు మన అవసరాల్ని తీర్చడానికే గాని, మన అత్యాశల్ని తీర్చుకోవడానికి కాదు". సహజంగా ప్రకృతిలో దొరికే నేలను, అడవులను, నీళ్లను, పక్షులను, గాలిని, జంతువులను తదితరాలవాటిని సంర క్షించాలి. మహాత్మగాంధీజీ ఎటువంటి భారతదేశాన్ని చూడాలని కలలు కన్నారో అది ఒక్క స్వాతంత్ర్య రాజ కీయ భారతమే కాకుండా పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన దేశం కావలనీ ఆయన సంకల్పించారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రకృతిని ప్రేమిద్దాం !. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగిద్దాం !!.

## గ్లోబల్ వార్మింగ్ :

భూగోళంపై వేడి గత 100 మిలియన్ సంవత్సరాలలో ఎప్పుడూ లేనంత వేగంగా ఇప్పుడు పెరిగిపోతోంది. 1990 వ దశకాన్ని 'అత్యంత సెగల పొగల దశకం' గా నిపుణులు గుర్తించారు. భూ వాతావరణం అనుకున్నదాని కన్నా వేగంగా వేడెక్కుతోంది. ఇది ఇలాగే కొనసాగితే సముద్ర మట్టం పెరిగి కోట్లమంది ప్రజలు వలస వెళ్ళాల్సి వుంటుంది. 2100 సంవత్సరం నాటికల్లా భూమి మీద ఉష్ణోగ్రత 60 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు పెరుగుతుందని వాతావరణ మార్పులపై నిపుణులతో ఏర్పడ్డ అంతర ప్రభుత్వ కమిటీ తెలియజేసింది. దీంతో సముద్ర మట్టం గణనీయంగా పెరిగి వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా వ్యవసాయము, మంచినీటి వనరులపై ఈ మార్పులు తీవ్ర ప్రభావం చూపిస్తాయి. ధృవప్రాంతాల్లో మంచు కొండలు కరిగి సముద్రమట్టం పెరుగుతూనే ఉంటుంది. గ్లోబల్ వార్మింగ్ వలన మన దేశంలో చాలా రాష్ట్రాలలో వేసవి ఉష్ణోగ్రతలు భయం కరంగా పెరిగిపోయాయి. ఆంధ్రప్రదేశ్‌లో గతంలో వర్షా కాలం అంటే భారీ వర్షాలు, చల్లని వాతావరణం ఉండేది. ఇప్పుడు వేసవి, వర్షాకాలానికి పెద్ద తేడా ఉండటం లేదు.

## రక్షణ కవచం- ఓజోన్ :

సూర్యుని నుండి వెలువడే ప్రమాదకరమైన అతి నీల లోహిత కిరణాలను భూమికి దరిచేరనీయకుండా కాపాడే సహజ సిద్ధమైన రక్షక కవచం ఓజోన్ పొర. ఈ పొర ఛిద్రమైతే పర్యవసాన ఫలితాలు దారుణంగా ఉంటాయని శాస్త్ర బృందాలు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటాయి.

పర్యావరణ కాలుష్యంలో భాగమైన జెట్ విమానాలు, ఎయిర్ క్రాఫ్టుల నుండి విడుదలయ్యే విషవాయువుల మూలంగా ఓజోన్ పొర అధికంగా దెబ్బతింటుంది. అందువల్ల ఓజోన్ పొరకు హాని కలిగించే రసాయన పదార్థాల వాడకం తగ్గించాలని నిపుణులు చెబుతున్నారు.

## మనం చేయవలసినవి :

**పర్యావరణాన్ని రక్షించేందుకు చేయవలసిన ముఖ్యమైన కర్తవ్యం :**

- 'చెట్లను నాటడం'. ఇవి కాలుష్యాన్ని తగ్గించి, వాతా వరణంలో గల కార్బన్‌డైఆక్సైడ్ స్థాయిలను తగ్గిస్తాయి. కిరణజన్య సంయోగ క్రియలో ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ఉష్ణోగ్రతలను తగ్గిస్తాయి. పక్షులు, క్రిమికీటకాలు, జంతువులకు నివాస యోగ్యంగా ఉంటున్నాయి. కాబట్టి చెట్లను నరకవద్దు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి. వాటిని సంరక్షించాలి.
- నీటిని పొదుపుగా వాడాలి. వృథా చేయరాదు.
- ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.
- జంతువులపై దయ చూపండి. వాటిపై ఎన్నడూ రాళ్లు విసురుట, కొట్టుట చేయరాదు.
- పాఠశాలలో పర్యావరణ క్లబ్బులు ఏర్పాటు చేసి విద్యార్థి స్థాయి నుంచే ప్రకృతిపై అవగాహన కల్పించాలి.
- విద్యుత్‌ను పొదుపు చేయాలి.
- కాగితం వినియోగాన్ని తగ్గించాలి.
- చెత్తా చెదారంలను ఇష్టానుసారంగా రోడ్లపై పారవేయరాదు.
- వాహన కాలుష్యాన్ని తగ్గించండి.
- బహిరంగ మల విసర్జన మానుకొని మరుగు దొడ్లను వాడండి.
- ఇంకుడు గుంతల ద్వారా నీటిని పొదుపు చేయండి.
- ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజిరేటర్లు, వాహనాలు, సెల్‌ఫోన్స్, టెలివిజన్ల వాడకాన్ని పరిమిత సమయాలలో మాత్రమే వాడుకొని పర్యావరణాభి వృద్ధికి కృషి చేయాలి.
- పొగ త్రాగరాదు.
- వ్యర్థాలను మండించరాదు.
- మురుగు కాలువలు చెత్త లేకుండా నీరు పారే టట్లు శుభ్రంగా ఉంచుకోవాలి.
- జనాభా నియంత్రణ పాటించాలి.
- ఓజోన్ పొరను రక్షించాలి.
- నేల సారాన్ని పరిరక్షించాలి.
- ప్రజలలో స్వచ్ఛత, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలి. ప్రజలను జాగృత పరచాలి.
- చెట్లను వంట చెరుకుగా వాడటం మానుకుని గోబర్ గ్యాస్, సోలార్ గ్యాస్‌లను వినియోగించాలి.
- వలసలు తగ్గించాలి.
- పర్యావరణానికి హానికరం చేసే కార్యక్రమాలకు స్వస్తి పలకాలి.
- చెట్లను తెగుళ్ళనుండి, చీడల నుండి రక్షించాలి. మానవావసరాల కోసం చెట్లను నరికినప్పుడు ప్రత్యామ్నాయంగా మరోచోట పెంచాలి.
- ఖనిజాలను, సహజ వనరులను జాగ్రత్తగా వాడాలి.
- పుష్పించే మొక్కలకై టెర్రస్ బాల్కనీ లేక కిటికీ బాక్సులను పెంచండి.

## ముగింపు :

పర్యావరణ పరిరక్షణకు మనందరం చెట్లను నాటుదాం. జంతువులను ప్రేమిద్దాం. పక్షులను ఆదరిద్దాం. నీటి వనరులను కాపాడుకుందాం. ప్రకృతిని రక్షిద్దాం. మానవాళికి కాలుష్యం లేని ప్రకృతిని అందిద్దాం. స్వచ్ఛభారత్‌కు కృషి చేద్దాం.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# సాహిత్యం - వ్యక్తిత్వవికాసం

- వాడ్రేవు నాగమణి, టి.పి.టి; ఎమ్.ఎ. తెలుగు, ఇంగ్లీషు, సంస్కృతం, రాజమహేంద్రి.

వాఙ్మయం, సారస్వతం, సాహిత్యం అనే మూడు పదాలను సామాన్య జనవ్యవహారంలో సమానార్థకాలుగా వాడుతున్నాం. కాని సూక్ష్మంగా పరిశీలిస్తే అర్థవిస్తృతిలో భేదం ఉంది. మౌఖికరూపంలో ఉన్నా, లిఖితరూపంలో ఉన్నా "వాఙ్మయం" గానే పరిగణింపబడుతుంది. లిఖిత మైన లేక అలిఖితమైన శాస్త్రాది గ్రంథాలు, వార్తాపత్రికలు, నిఘంటువులు మొదలైనవి "సారస్వతం" గానే పిలువ బడుతున్నాయి. ఇక సాహిత్యమనగా "సహితస్య భావ: సాహిత్యం". అనగా ధర్మాది సకలశాస్త్ర రహస్యములతో కూడుకున్నదని అర్థం. ప్రకృతి సత్యాన్ని సౌందర్యవంతం చేసి, ఆనంద పర్యవసాయిగా చిత్రించునది సాహిత్యం. "విశ్వశ్రేయ: కావ్యమ్" అనేది నన్నయోక్తము. "సాహిత్యం సమాజహితం" కోసం అనేది పండితులందరిచే అంగీక రింపబడిన విషయంగా భావింపవచ్చు.

సాహిత్యం సమాజ హితానికి దోహదం చేస్తుందన డానికి ప్రాచీనకాలం నుండి నేటి వరకు లభిస్తున్న సాహిత్యగ్రంథాలే నిదర్శనంగా చెప్పవచ్చు. ఎందు వలననగా ఒకవ్యక్తి సమాజంలో ఉన్నతస్థితిని పొందడానికి సాహిత్యం సహాయకారిగా నిలుస్తుందని భావించవచ్చు. నేటి సమాజంలో "వ్యక్తిత్వ వికాసం" అనే అంశం అందరినోటా వినిపిస్తూనే ఉంది. అసలు వ్యక్తిత్వం వికాసం అంటే ఏమిటి? అది మన సాహిత్యంలో ఏవిధంగా చెప్పబడింది అనే అంశాన్ని పరిశీలిస్తే, దీనిని గురించి నేటితరానికి కొంత సందేశాన్ని అందించే వీలు ఉంటుంది. ఒక వ్యక్తి తన జీవితాంతం వరకు కూడా వ్యక్తిత్వ వికాసాన్ని కలిగి ఉండాలి. వ్యక్తియొక్క "మాటతీరు, విలువలు, క్రమశిక్షణ, ధర్మబద్ధత, కార్యదక్షత, ఆత్మవిశ్వాసం, గెలుపు ఓటములపై సమాన భావన" మొదలైనవన్నీ వ్యక్తిత్వ వికాసంలోని అంశాలే. ఈ విషయాలు నేడు కొత్తగా పుట్టినవి కావు. పురాణ, ఇతిహాసాలు మొదలుకుని నేటి ఆధునిక రచనల వరకు అనేకచోట్ల వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాలెన్నో దర్శనమిస్తాయి.

## ఉద్దేశ్యం :

మన ప్రాచీన ఇతిహాసాల ద్వారా "సాహిత్యం - వ్యక్తిత్వవికాసం" అనే అంశాన్ని పరిశోధన విద్యార్థులకు, సాహితీ ప్రియులకు, భాషాభిమానులకు అందించి, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా ప్రోత్సహించటానికి మరియు కర్తవ్యోన్ముఖులుగా తీర్చిదిద్ద టానికి ఉపయోగపడుతుందనే ప్రయత్నమే ఈ పరిశోధన పత్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ఇందులో ప్రధానంగా "లోకంతీరు-మాటతీరు, కర్తవ్య నిర్వహణ, స్థిత ప్రజ్ఞత, గెలుపు ఓటములై సమభావన, సద్గుణాలను పెంపొందిచుకోవటం" అనే ఐదు అంశాలపైనే వివరించడం జరిగింది.

## లోకంతీరు - మాటతీరు :

"నోరుమంచిదయితే ఊరు మంచిదవుతుందంటారు" పెద్దలు. మనిషి మాట్లాడే మాటే తన స్థానాన్ని నిర్ణయి స్తుంది. అలా అని అన్ని సందర్భాలలోనూ లౌక్యంతో అందరి దగ్గర మాట్లాడటం కూడా నెగ్గుతుందనుకోవటం పొరపాటు. మాట నిజాయితీతో కూడుకుని ఉండాలి. "అశ్వత్థామ హత:" అన్నమాటలు ద్రోణాచార్యుని పతనానికి దారితీసాయి. ఇది అందరికీ తెలిసిన విషయమే. అంటే ఒక్కొక్కసారి మనం మాట్లాడేమాట ఆపదలను తెచ్చిపెట్టే అవకాశం కూడా లేకపోలేదు. ఈ సందర్భంగా రామాయణంలోని ఒక ఘట్టాన్ని ఉదా హరణగా చెప్పవచ్చు.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

శ్రీరాముని అనుగ్రహంతో సుగ్రీవుడు కిష్కింధకు రాజయ్యాడు. సీతాన్వేషణ విషయంలో సహాయం చేస్తానని రామునికి మాటిచ్చాడు. కానీ రోజులు గడుస్తున్నా సుగ్రీవుని నుండి ఎలాంటి సమాచారం లేదు. సుగ్రీవుని దగ్గరకు లక్ష్మణుని పంపి, కర్తవ్యానికి ఆలస్యం ఎందుకయిందో అడగమన్నాడు శ్రీరాముడు. లక్ష్మణుడు సుగ్రీవుని దగ్గరకు వెళ్ళగా, అతని రాకను గమనించి, తార లక్ష్మణుని దగ్గరకు వచ్చి, ఈ విధంగా చెప్పటం మొదలుపెట్టింది. ఓ రఘువంశ నందనా! ఎవరయ్యా నీకు ఆగ్రహం కలిగించినది? ఎండిపోయిన అడవిలో నిప్పుపెట్టి; అందులో ఉండిపోయే మూర్ఖుడికంటే పరమమూర్ఖుడు తప్ప నీకు క్రోధం తెప్పించడు. అంతటి అవివేకి ఎవరు? అని ప్రశ్నించింది. తారమాటలకు శాంతచిత్తుడైన లక్ష్మణుడు మీరు మాకిచ్చిన మాటను మర్చిపోయినట్టున్నారు. ఉపకారానికి ప్రత్యుపకారం చేయకపోతే ధర్మం నాశనం అవుతుందని, ఆడినమాటను మర్చిపోరాదని హెచ్చరించాడు. అకస్మాత్తుగా కలిగిన భోగాలకు సుగ్రీవుడు ఆకర్షించబడ్డాడని, నీవంటి వారు అనుగ్రహించాలని శాంతంగా సమాధానమిచ్చింది తార.

ఇక్కడ గమనించవలసిన విషయమేమిటంటే ఆగ్రహంతో బయలుదేరిన లక్ష్మణునిని శాంతపరచడానికి తార ఉపయోగించిన మార్గం ''మాటతీరే''. మాట మాత్రమే శుభాశుభాలను అందించగలదని మనం గ్రహించవచ్చు.

## కర్తవ్య నిర్వహణ :

కురుక్షేత్ర సంగ్రామం జరిగే సందర్భంలో కృష్ణుడు అర్జునునితో కౌరవ, పాండవ సేనలను చూపిస్తూ, ''అర్జునా! అరుగో యుద్ధసన్నద్ధులై ఉన్న మహానుభావులు చూడవయ్యా చూడు అన్నాడు. అర్జునుడు తనచుట్టూ ఉన్న బంధువర్గాన్ని, సోదరులను అందరినీ చూసి, వెంటనే జాలితో, విషాదంతో కృష్ణా! బంధువులైన వీళ్ళందరినీ చూస్తుంటే వీరితో యుద్ధం చేయాలనే కోరిక నశించింది, మనస్సు ఆధీనం తప్పుతుంది. బంధువుల్ని చంపడం శ్రేయోమార్గంగా కనిపించడంలేదు అన్నాడు. అందుకు శ్రీకృష్ణుడు, చిన్ననాటినుండి కౌరవులు మీ పాండవుల పట్ల అన్యాయాలు చేస్తూనే ఉన్నారు. అన్నింటినీ సహించి, శాంతంతో బ్రతుకుదామని పంపిన రాయబారాలు కూడా విఫలమయ్యాక యుద్ధం చేయాల్సిన అవసరం వచ్చింది అని చెప్పి; కర్తవ్యాన్ని బోధిస్తూ.....

**"కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన!**
**మా కర్మఫలహేతుర్భూ: మా తే సంగో2స్త్వ కర్మణి"**
**!!...... అంటూ**

అర్జునిని కర్తవ్యోన్ముఖునిగా చేయడానికి చేసిన ప్రయత్నంలో భాగమే భగవద్గీత పద్దెనిమిది అధ్యాయాల ద్వారా మానవుని స్థితిగతుల్ని గూర్చి; కర్మలు, కర్తవ్యాల గూర్చి చెప్పి, యుద్ధానికి సిద్ధం చేసాడు. నిజానికి భగవద్గీతలో ఉన్న సందేశం ఈనాటి తరానికి ఎంతగానో అవసరంగా భావించాలి. అన్యాయాలు, అక్రమాలు చేస్తూ ఎంతో ధైర్యంగా ఎంతోమంది ఈ సమాజంలో తిరుగుతున్నారు. ఇటువంటి అకృత్యాలవలన సమాజం నాశనం అవుతుంది. ఈ సందర్భంలో గీతాతత్త్వం యువతకు తప్పకుండా బోధించాల్సిన అవసరం ఉంది. గీతాసారాన్ని అర్థం చేసుకుంటే మనిషి చేసే తప్పులను సరిదిద్దుకునే వీలు ఉంటుంది. మనస్సును దృఢతరంచేసే శక్తి భగవద్గీతకు ఉందని తెలుస్తుంది.

## స్థితప్రజ్ఞత :

మనిషి జ్ఞానేంద్రియాల ద్వారా శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలను తెలుసుకుంటాడు. అయితే ఈ ఇంద్రియాలే అన్నింటికి మూలం కాబట్టి వాటిపై ఆసక్తి లేకుండా ఎప్పుడూ ఒకే విధంగా ప్రవర్తించటమే స్థితప్రజ్ఞత. కష్టంలోనూ, సుఖంలోనూ కూడా ఉద్రిక్తతను పొందకుండా సమానమైన బుద్ధిని కలిగి ఉండడం అన్నమాట. మనస్సును స్వాధీనంలో ఉంచుకుంటే ఇంద్రియాలు స్వాధీనంలో ఉంటాయి. బుద్ధిస్థిరంగా ఉంటుంది. చెడుపనులు చేయాలన్న ఆలోచన కూడా రాదు. అందుకే

నేటితరానికి కోరికలను విడిచిపెట్టి, అహంకారం లేకుండా, జ్ఞానంకోసమే ప్రయత్నించాలనే సూచనలను భగవద్గీత ద్వారా నేర్పించవచ్చు. అలా స్థితప్రజ్ఞతను పొందినవారు క్షణికావేశాన్ని పొందకుండా, విచక్షణ కలిగి ప్రవర్తిస్తారని భావింపవచ్చు. విషాదంలో ఉన్న అర్జునునికి శ్రీకృష్ణుడు ఈ విషయాన్ని బోధించి, యుద్ధం ఎందుకు చేయాలో, ఎలా చేయాలో తెలియచేసాడు.

**"దు:ఖేష్వనుద్విగ్నమనా: సుఖేషు విగతస్పృహ:!**
**వీతరాగభయక్రోధ: స్థితధీర్మునిరుచ్యతే"!!**

ఈశ్లోకం ద్వారా స్థితప్రజ్ఞత గురించి తెలుసుకోవచ్చు.

## గెలుపుఓటములపై సమభావన :

ఈతరంలో యువత ఆశించినట్టుగా జరగకపోయినా, గెలుపుఖాయం అనుకున్నప్పుడు ఓడిపోయినా తీరని ఆవేదన చెందుతున్నారు. కొందరు ఆత్మహత్యలకూ పాల్పడుతున్నారు. ఎందుకింత ఆత్మన్యూనతాభావం? ఇకపై గెలుపు పొందలేమా? ఇదే చివరి అవకాశమా? అనే ఆలోచన ఏమాత్రం చేయడం లేదు. ఆలోచనా విధానం మారాలి. మున్ముందుకి పోవాలంటే విరుద్ధ భావాలకి దూరంగా ఉండాలి. దాదాపుగా వరించింది అనుకున్న గెలుపు ఒక్కసారిగా ఓటమిగా మారిన సందర్భాన్ని సూచించే ఘట్టం "భాగవతంలోని గజేంద్ర మోక్షం" ద్వారా తెలుసుకోవచ్చు.

మొసలికీ, ఏనుగుకీ వెయ్యి సంవత్సరాల భీకర సంగ్రామం జరిగింది. ఏనుగు రోదిస్తూంది. మొసలి తన స్థానబలంతో నీటిలో పోరాడుతుంది. మొసలికి ఎలాగైనా గెలవగలనన్న నమ్మకముంది. అందుకే పట్టుదలతో ఉంది. ఈ సందర్భంలో పోతన ఒక వృత్తపద్యంలో మొసలిని ఇలా వర్ణిస్తూ........

**భీమంబై తలద్రుంచి ప్రాణములు బాపెం జక్రమాశు క్రియన్**
**హేమక్ష్మాధర దేహముం జకిత వన్యేభేంద్ర సందోహమున్**
**గామక్రోధన గేహముం గరటి రక్తస్రావగాహంబు ని**
**స్సీమోత్సాహము వీతదాహము జయశ్రీ మోహముం గ్రాహమున్" అంటారు**

"జయశ్రీ మోహమున్" అనే పదాన్ని విశ్లేషిస్తే, ఈ పద్యంలో దాదాపు గెలుపు ఖాయమనుకున్న మొసలి విష్ణువు చేతిలో మరణించింది. మరణమే శరణం అనుకున్న ఏనుగు విష్ణువుచేతి స్పర్శకు నోచుకుంది. పరాజయం, పతనం అనేవి మన ఆలోచనాధోరణిని బట్టే కలుగుతాయి. సానుకూల దృక్పథం; చేసే పనిలో నిజాయితీ మన గెలుపుఓటముల్ని నిర్ణయిస్తాయని తెలుస్తుంది.

## సద్గుణాలను పెంపొందించుకోవడం :

వ్యక్తి ఉన్నతమార్గంలో నడవాలంటే ముందు మంచిగుణాల్ని, అలవాట్లని కలిగి ఉండాలి. ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తూ ఎర్రన అరణ్యపరంలో సద్గుణాలను ఈ పద్యంలో వివరిస్తూ...

**"ఆలస్యంబొకయింత లేదు; శుచి యాహారంబు నిత్యక్రియా**
**జాలంబేమఱ మర్చనీయులతిథుల్ సత్యంబ పల్కంబడున్**
**మేలై శాంతియు బ్రహ్మచర్యమును నెమ్మిం దాల్తు; మిట్లౌట నె**
**క్కాలంబుం బటు రోగమృత్యు భయశంకం బొందం**
**మేమెన్నడున్"..... అంటారు.**

ఈ పద్యాన్ని పరిశీలిస్తే, ఉత్తమమైన ఏడుగుణాలు కనిపిస్తాయి.

1) ఆలస్యంబొకయింతలేదు : సమయపాలన పాటించడం ముఖ్యకర్తవ్యం.
2) శుచి యాహారము : పౌష్టికమైన ఆహారాన్ని మాత్రమే భుజించడం అనేది ప్రధానం.
3) నిత్యక్రియాజాలంబేమఱము : అనగా ప్రతిరోజు ఆచరించాల్సిన పనులను ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా, క్రమం తప్పకుండా ఆచరించాలనేది ప్రధాన ఉద్దేశ్యం.
4) సత్యంబ పల్కంబడున్ : ఎట్టి పరిస్థితులలోనూ అబద్ధాలను చెప్పకుండా, సత్యాన్ని మాత్రమే

చెప్పాలనేది అందరూ అలవరచుకోవాలనే విషయాన్ని గ్రహించాలి.

5) మేలైె శాంతియు : ఆవేశంతో ఏ నిర్ణయాల్ని తీసుకోకుండా నిదానంగా ఆలోచించి, శాంత స్వభావాన్ని అలవరచుకుంటే, అటు ఆరోగ్యానికి ఇటు సమాజానికి ఎంతో మంచిది.

6) బ్రహ్మచర్యము : బ్రహ్మచర్యాన్ని పాటించడం వల్ల ఏకాగ్రతతోపాటు; ఆత్మవిశ్వాసం, ఆధ్యాత్మికత పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుంది.

7) ఎక్కాలంబుం బటు రోగమృత్యుభయ శంకం బొందము : ఏకాలంలోనూ కూడా భీకరమైన రోగాలవలన మృత్యువును పొందక; భయం, అనుమానం లేకుండా నిశ్చలంగా బ్రతికే అవకాశం ఉంటుందనే విషయాన్ని గ్రహించాలి. ఇటువంటి ఉత్తమ గుణాలు కలిగి ఉన్నవారు జీవితంలో ఏదైనా సాధించగలరని దృఢవిశ్వాసం ఏర్పడుతుంది. ఈ లక్షణాలు అలవరచు కోకపోవడం వల్ల మనిషి పతనావస్థకు పోయే ప్రమాదం ఏర్పడుతుందని తెలుస్తుంది.

**ముగింపు :**

"వ్యక్తిత్వ వికాసం" అనే అంశాన్ని అందరూ ప్రత్యేకమైన శాస్త్రంగానో, విద్యగానో భావిస్తుంటారు. కానీ అది మనయొక్క నడవడిలో అంతర్లీనమై ఉంటుందని గ్రహించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు, పిల్లల విషయంలో పైన చెప్పిన విషయాలను పాటించే విధంగా చేయగలిగితే భావితరాలకు మంచిబాటలు వేసినట్టే అవుతుంది. ఇప్పటికే సమాజం ఎటుపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. పాత తరాలతో పోలిస్తే నేటితరం వారికి పెద్దలను గౌరవించటం, జాగ్రత్తగా చూసుకోవడమనే సాధారణ విషయాలు కూడా పాటించడం జరగట్లేదు. నేడు ఉన్న తరంతో భవిష్యత్తరాలను పోల్చిచూసేవీలు కూడా లేకుండా పోయింది. అప్పుడు పరిస్థితి ఇంకా చేజారిపోతుంది. తరాలు మారేకొద్దీ పెద్దలపై గౌరవభావం, వాళ్ళమాట వినడం అనేవి తగ్గిపోతూనే ఉన్నాయి. కాబట్టి యువత పెడత్రోవ పెట్టకుండా ఉండాలంటే మన పూర్వులు, అనేకమంది కవులు అందించిన సాహిత్యం ద్వారా యువతలో చైతన్యాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించవచ్చు. సాహిత్యాన్ని అందరూ కేవలం ఆనందం కోసమే కాకుండా, ఉపదేశంగానూ స్వీకరిస్తే మనదేశ మనుగడ యువతరం ద్వారా ఉన్నతస్థితికి చేరుకుంటుందని ఆశిద్దాం.

**ఆధార గ్రంథాలు :**

1. రామాయణ, భారతాల్లో వ్యక్తిత్వ వికాసం - వారణాసి. సుబ్రహ్మణ్యం
2. భగవద్గీత (తాత్పర్యసహితము) - గీతాప్రెస్, గోరఖ్‌పూర్.
3. "ఉషశ్రీ" రామాయణం - పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
4. శ్రీమదాంధ్ర మహాభారతం (తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి 2006) - అరణ్యపర్వం - ఎర్రన.

★★★

# సాహిత్యం - ధర్మపరిరక్షణ

– కనదుర్గ రోహిణి

“హితేన సహితం సాహిత్యమ్” అనగా మానవునికి హితమును చేకూర్చి, మానవ జీవితమునకు ఐహిక ఆముష్మిక సౌఖ్యమును కలుగజేయునదే సాహిత్యం అనబడును. “మమ్మటుడు తన కావ్యప్రకాశగ్రంధములో” “కావ్యంయశసే అర్థకృతే వ్యవహారవిధే శివేతరక్షతయే సద్యః పర నిర్వృతయే శాన్తా సమ్మితతయోపదేశయుజే” అను శ్లోకంలో కావ్య ప్రయోజనములను తెలుపుతూ శివేతరక్షతి (అమంగళము యొక్క నాశము), సద్యః పరనిర్వృతి (బ్రహ్మానంద సద్బ్రహ్మచారి యైన శాంతి) అనునవి కావ్యమునకు పరమ ప్రయోజనములుగా తెలిపినాడు.

అనాదిగా భారతీయ సాహిత్యానికి ప్రపంచంలోనే గొప్ప ప్రశస్తి కలదు-దీనికి ముఖ్యకారణము భారతీయ కవులందరూ భారతీయ సంస్కృతికి, వ్యక్తి ఆచరించ వలసిన ధర్మానికి ప్రాముఖ్యాన్ని ఇవ్వడమేకాక, ధర్మాన్ని ఆచరిస్తే సమాజానికి, మానవ మనుగడకి శాంతి భద్రతలు పుష్కలంగా ఉంటాయనీ తమ రచనల ద్వారా సాటి చెప్పడమే అనడంలో అతిశయోక్తి లేదు.

రామాయణ భారతాదులు, అష్టాదశ పురాణాలు, తమదైన ప్రత్యేకమైన శైలిలో ధర్మాచరణను నిర్దేశించి శ్రీరామచంద్రుడు, ధర్మరాజు వంటి ధీరోదాత్తనాయకుల ద్వారా ధర్మపరిరక్షణ ఏవిధంగా చేయాలో ప్రపంచానికి చాటి చెప్పారు. అనంతరము కాళిదాసు, భవభూతి మొదలగు సంస్కృతకవులు, నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రగడ, పోతన వంటి తెలుగుకవులు ఆ పురాణ ఇతిహాసాలనుండే కథలను గ్రహించినప్పటికీ తమతమ కాలాలలోని దేశ పరిస్థితులకు, మానవ స్వభావానికి ఉపయోగపడేలాగా చిన్న చిన్న మార్పులను చేయుచూ తమ గ్రంథనాయకుల ద్వారా ధర్మపరిరక్షణ చేసినారు. అటు పిమ్మట సాహిత్యంలో సుమారు 20వ శతాబ్దము మొదటినుండి చివర వరకు ఒక సాంప్రదాయమునకు దూరముకానిదే అయిననూ ఒక విలక్షణమైన రీతిలో సంస్కృతాంధ్ర గ్రంధాలు వెలువడినాయి. వాటిలో దేశభక్తిని పెంపొం దించే శివభారతం, విశ్వనాధ విజయం. ఆంధ్ర ప్రశస్తి, ఆంధ్ర పురాణం, శంకర విజయం మొదలైన పద్య కావ్యములు, సాక్షివ్యాసాలు, పురాణవైర గ్రంథమాల మొదలైన గ్రంథాలు వినూత్నమైన శైలిలో ధర్మ పరి రక్షణకు, ఆధ్యాత్మిక వికాసానికి తోడ్పడినవి. ధర్మార్థ కామమోక్షములనే నాలుగు పురుషార్థములలో ధర్మముగ అర్థము సంపాదించి, ధర్మమైన కోరికను తీర్చుకొనుటకే ప్రయత్నించి, ధర్మముగా వర్తించినట్లయితే మోక్షమునకు మార్గము సుగమమగును అని తెలుపుటలో పైన చెప్పిన భారతీయ సాహిత్యమంతా తమదైన పాత్రను పోషించి నది అని చెప్పక తప్పదు.

పైన చెప్పబడిన అన్ని గ్రంథాలకు మూలమైన బీజము లను ఆదికవి వాల్మీకి తనదైన శ్రీమద్రామాయణంలో చక్కగానాటినాడు.

మానవులు ఏస్థితిలో ఎవరితో ఎట్లు ప్రవర్తించాలో, ఏ విధముగ సత్యము, న్యాయము, సదాచారము ప్రతి జ్ఞాపాలన మాచరించి జీవనమును ఆదర్శప్రాయము గావించవలయునో అట్టి సామాజిక, నైతిక ధార్మిక శిక్షణకు భాండాగారము వంటిదే శ్రీమద్వాల్మీకి రామాయణము. ఇందలి శ్రీరామచంద్రుని పవిత్రగాథ, జగజ్జనని సీత యొక్క ఆదర్శపాతివ్రత్యము రామసేవకుడిగా లక్ష్మణుని ధర్మములు భరతుని అనుపమ భ్రాతృప్రేమ, త్యాగము, రామదాసాను దాసుడుగా శతృఘ్నుడు, రామభక్తుడుగా హనుమంతుని చరిత్రల ద్వారా ‘సాహిత్యంలో-ధర్మ పరిరక్షణ” గూర్చి వ్యక్తమగుచున్నది.

## శ్రీరామచంద్రుని ధర్మగుణములు :-

శ్రీరామునితో సమానుడైనవారెవరూ ఇప్పటి వరకూ ప్రభవించలేదనడంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. శ్రీరాముడు సద్గుణసాగరుడు సత్యసౌహార్ద్ర, దయా, క్షమ, మృదుత్వ, ధీరత్వ, వీరత్వ, గాంభీర్య, శాస్త్రజ్ఞాన, పరాక్రమ, నిర్భయత్వ, వినయ, శాన్తి, తితిక్ష, ఉపరతి, సంయమ, నిస్ప ృహత్వ, నీతిజ్ఞత, తేజోప్రీతి, త్యాగ మర్యాదరక్షణ, ఏకపత్నీవ్రత, ప్రజారంజకత్వం, బ్రాహ్మణ భక్తి, మాతృపితృభక్తి, గురుభక్తి, భ్రాతృప్రేమ, మైత్రీ భావము శరణాగత వాత్సల్యం, సరళత్వం, వ్యవహార కుశలత్వం, ప్రతిజ్ఞాపాలనం, సాధురక్షణం దుష్టదళనత్వం, నిర్వైరత్వం, లోక ప్రియత్వం, పరదోషాన్వేషణ రాహిత్యం, బహూజ్ఞత్వం, ధర్మజ్ఞత్వం, ధర్మపరాయణత్వం పవిత్రత-మొదలగు అనేకములైన సకలసద్గుణాలు శ్రీరామచంద్రునిలో పూర్ణంగా ఉన్నాయి. తల్లిదండ్రులూ బంధుమిత్రులూ, భార్యాబిడ్డలు, సేవకులు, ప్రజలూ - వీరితోటి అతని ప్రవర్తన అసాధారణమై, స్మరణ మాత్రముచే మనమనస్సు ఆనందమయం చేస్తుంది.

## శ్రీరాముని భ్రాతృప్రేమ :

సేనాసహితంగా భరతుడు చిత్రకూటానికి వచ్చెను, రామప్రేమ కారణంగా లక్ష్మణుడు క్షుబ్దుడై భరతుని గురించి అనరానిమాటలు అనగా అప్పుడు రాముడు సోదరుడైన భరతుని ప్రశంసిస్తూ -

**"ధర్మమర్థం చకామంచ పృథివీంచాపి లక్ష్మణ' ఇచ్ఛామి**
**భవతామర్థే ఏతత్ ప్రతిశృణోమితే॥**
**భ్రాతృణాం సంగ్రహార్థం చసుఖార్థం చాపిలక్ష్మణ।**
**రాజ్యమవ్య హమిచ్ఛామి పత్యేనాయుధమాలభే**
**యద్వినా భరతం త్వాంచశత్రుఘ్నం వాపిమానద॥**
**భవేన్మమ సుఖంకించిద్ భస్మతత్ కురుతాంశిఖీ**
**స్నేహేనా క్రాన్తహృదయః శోకేనాకులితేన్ద్రియః।**
**ద్రష్టుమభ్యాగతో హ్యేష భరతో నాన్యథా గతః॥"**

"లక్ష్మణా! నేను యదార్ధంగా నా ఆయుధంపై ప్రమాణంచేసి చెప్తున్నాను. నేను ధర్మార్థకామాలనే కాదు, యావత్ పృధ్విని కూడా మీ కోసమే కోరుతున్నాను. లక్ష్మణా! లక్ష్మణా! నేను రాజ్యాన్ని కూడా సోదరుల భోగ్యసామగ్రిగా వారి సుఖం కోసమే కోరుతున్నాను. వినయశీలుడవైన సోదరా ! నా వనాగమన వార్త విన్నవెంటనే భరతుని హృదయం స్నేహ సంభరితమై పోయిందని నాకు తెలుసు. అతని ఇంద్రియాలు శోకవ్యాకులమైపోయాయి. కనుకనే అతడు నన్నుచూడాలని వస్తున్నాడే కాని అన్యకారణమేమీలేదు." అని పలుకగా లక్ష్మణునకు భరతునిపైగల సందేహమంతా ఆమాటలతో దూరమైపోయింది.

అత్యంత దారుణ భయంకరంగా రామరావణయుద్ధం జరిగింది. ఓ నాడు రావణుని శక్తి లక్ష్మణుని మూర్ఛితుని చేయగా రాముడు విలపించిన తీరు చూస్తే అతనికి లక్ష్మణునిపై ఎంతప్రేమ ఉన్నదీ వ్యక్తమవుతుంది. అక్కడ రాముడంటాడు.

**"యద్యైవమాం ధనం యాన్తమనుయాతిమహాద్యుతిః**
**అహమప్యనుయాస్యామి తద్యైవైనం యమక్షయమ్।**
**ఇష్టబన్ధుజనో నిత్యం మాంపనిత్యమనువ్రతః!**
**ఇమామవస్థాం గమితో రాక్షసైః కూటయోధిభిః॥"**

"మహాతేజస్వి అయిన లక్ష్మణుడునేను అడవులకు వచ్చే వేళ నన్ను అనుసరించి వచ్చినట్లు నేనూ ఇతనితో యమలోకానికి వెడతాను. కపటయుద్ధాన్ని సాగించే రాక్షసులు నేడితణ్ణి యీస్థితికి తీసుకు వచ్చారు కదా!

## కృతజ్ఞత్వం :

సీతాన్వేషణలో రాముడు రావణుని ద్వారా యుద్ధంలో దెబ్బతినిపడిన జటాయుదశను తిలకిస్తాడు "నికృతపక్షం రుధిరావసిక్తం తం గృధ్రరాజం పరిగృహ్య రాఘవః। క్వమైధిలీ ప్రాణసమాగతేతి విముచ్చవాచం నిపపాత భూమౌ॥"

రెక్కలు తెగిపడిపోగా శరీరమంతా రక్తసిక్తమై పడి పోయిన గృధ్రరాజగు జటాయువును తన హృదయానికి హత్తుకుని "ప్రాణప్రియ అయిన జానకి ఎక్కడకు

పోయింది? అంటూ రఘునాథుడు నేలమీద పడిపోయాడు.

## సీతాదేవి ఆదర్శ జీవనం :

**"అహల్యా ద్రౌపదీ సీతాతారా మండోదరీ తథా
పంచకన్యా స్మరేన్నిత్యం మహాపాతకనాశనమ్"॥**

విశ్వంలోని పతివ్రతలలో సీతాదేవి స్థానము మహోన్నతమైనది. రామాయణంలో వర్ణించబడిన స్త్రీ చరిత్రలన్నింటిలోనూ సీతాదేవి చరిత్ర సర్వోత్తమమై, సర్వధా ఆదర్శమై అనుకరించదగినదై ఉంది. సీతవంటి అసాధారణ పాతివ్రత్యం, త్యాగం, శీలం, నిర్భయత్వం, శాంతి, క్షమ, సౌహార్ద, సహన శీలత్వ, ధర్మపరాయణత్వ, నమ్రత్వ, సంయమ, సేవ, సదాచార, వ్యవహారపటుత్వ, సాహస, శౌర్యాది గుణాలన్నీ కలిగి ఉన్న స్త్రీ ప్రపంచంలో లభించుట కష్టము.

## శ్రీరామునియందు సీతాదేవి ప్రేమ :

ఆదిలో హనుమంతుడు ప్రత్యక్షం కానిస్థితిలో అతనిముఖత : శ్రీరామచంద్రుల చరిత్రనాలకించిన ఆమె వివిధ కల్పనలు చేస్తూ స్వయంగా తన స్థితిని ఈ రీతిగా వర్ణించుకుంటుంది.

**"రామేతి రామేతి సదైవ బుద్ధ్యా విచన్త్యవాచా బ్రువతీ తమేవ।
తస్యానురూపంచ కథాంతదర్థామేవం ప్రవశ్యామి తథాశృణోమి॥
అహంహి తస్యాధ్య మనోభవేన సంపీడితాతద్గత పర్వబావా।
విచిన్తయన్తీ సతతం తమేవ తథైవ పశ్యామి తథా శృణోమి"॥**

నేను బుద్ధ్యా నిరంతరం శ్రీరాముడినే చింతిస్తున్నాను. వాచా అతడినే వర్ణిస్తున్నాను. తదనుసారమే అతని విషయమైన పలుకులేనాకు వినిపిస్తున్నాయి. అట్టి ఘటనలనే నేను తిలకిస్తున్నాను. నా భావాలన్నీ అతనియందే సమర్పితమై ఉన్నాయి. అతని అభిలాషతోనే నేను సంతప్తనై నిరంతరం అతనిని గురించియే చింతన చేస్తున్నాను, కనుక అట్టివే చూస్తూ వింటున్నాను.

## అగ్నిపరీక్ష :

అశోకవాటికనుండి మరలి వచ్చిన తరువాత హనుమంతుడు రామునితో ప్రభూ! జానకీదేవిమీ దర్శనార్థమై ఆతురపడుచున్నది'' అనగా శ్రీరాముడు సీతాదేవితో ''నాకు నీయందు ఆశక్తి లేదు. తేజస్వి అయిన పురుషుడెవడూ పరగృహంలో నున్న స్త్రీని ప్రేమలోభంలో పడి స్వీకరింపజాలడు కనుక మనసున్న చోటుకి నీవు వెళ్ళిపోవచ్చు'' అంటాడు. శ్రీరాముని అట్టి కఠోర వచనాలను ఆలకించిన సీతాదేవి లక్ష్మణునితో లక్ష్మణా! ఇక నేనీ జీవితమును అంతం చేసుకోవడానికి అగ్నిలో ప్రవేశిస్తాను. అని పలికి శ్రీరామునికి ప్రదక్షిణంచేసి ఆపై, దేవ బ్రహ్మణులకు ప్రణమిల్లి అంజలిఘటించి ఇలా పలికింది. అగ్నిలో ప్రవేశించగా ''అగ్ని భగవానుడు అకస్మాత్తుగా సీతాదేవిని వెంబడించుకొని ప్రత్యక్షమైనాడు సీతను రామునికి సమర్పిస్తూ ఇట్లు పలికినాడు.

**''ఏషాతే రామవైదేహీ పాపమప్యాం నవిద్యతే''
నైవవాచానమనసానైవబుద్ధ్యావ చక్షుషా।
మవృత్తావృత్తశౌటీర్యం నత్వామత్య చరచ్ఛుభా॥
రావణేనాపనీతైషా వీర్యోత్సిక్తేన రక్షసా।
త్యయావిరహితా దీనా వివశా నిర్జనే పతీ॥
రుద్ధాచాన్తః పురే గుప్తాత్వచ్చిత్తా త్వత్పరాయణా।
రక్షితారాక్షపీభిశ్చ ఘోరాభిర్ఘోరబుద్ధిభిః॥
ప్రలోభ్యమానా వివిధంతర్జ్యమానా మైథిలీ। నాచిన్తయత తద్రక్షప్వద్గతేనాన్తరాత్మనా విశుద్ధభావాం నిష్పాపాం ప్రతిగృహ్ణీష్వమైదిలీమ్ నకించిదభిదాతవ్యా అహమాజ్ఞాపయామి తే॥**

''రామా! ఇదిగో నీ సీత, ఈమెలో ఎట్టి పాపం లేదు ఈ సతీసాధ్వి మనసా, వాచా, బుద్ధ్యా, దృష్ట్యా ఎన్నడూ నీకు విపరీతంగా చరించి ఉండలేదు. సర్వధా ఈమె నిర్దోషురాలు, నీవు ఈమెను స్వీకరించు, ఈ విషయమై మరేమీ మాట్లాడవద్దు. ఇదే నా ఆజ్ఞ! అనిపలుకగా శ్రీరామచంద్రుడు

**"అవశ్యం చాపిలోకేషు సీతా పావనమర్హ తి।
దీర్ఘకా లోషితా హీయం రావణాన్తః పురే శుభా॥
బాలిశో బతకామాత్మా రామో దశరథాత్మజ।**

**ఇతి వక్ష్యతి మాంలోకో జానకీ మవిశోధ్యహి॥**
**అనన్య హృదయం సీతాం మచ్ఛిత్తపరిరక్షిణీమ్।**
**అహమప్యవ గచ్ఛామి మైథిలీం జనకాత్మజామ్॥**
**ఇమామపి విశాలాక్షీం రక్షితాంస్వేనతేజసా।**
**రావణో నాతివర్తేత వేలామివ మహోదధిః॥**
**నహిశక్తిః సుదుష్టాత్మామనసాపిహిమైథిలీమ్।**
**ప్రధర్షయితుమప్రాప్యం దీప్తామగ్నిశిఖామివ॥**
**నేయమర్హతి వైక్లవ్యం రావణాన్తఃపురే సతీ।**
**అనన్యా హిమయా సీతా భాస్కరవ్యప్రభాయధా॥**
**విశుద్ధాత్రిషులోకేషు మైథిలీ జనకాత్మజా।**
**న విహాతుం మయాశక్యా కీర్తి రాత్మవతాయధా॥**
**అవశ్యం చ మయాకార్యం సర్వేషాం వోవచోహిత।**
**స్నిగ్ధానాం లోకనాథానామేవం చ వదతాం హితమ్॥"**

"లోకందృష్ట్యా సీతయొక్క పవిత్రత్వాన్ని పరీక్షించడం ఆవశ్యకమే. ప్రభ సూర్యునికి అభిన్నంగా ఉన్నట్లే ఈమెకూ నాకూ బేధం లేదు. జనకుని ప్రియపుత్రి అయిన సీత జగత్రయంలో పవిత్రురాలు.

అశ్వమేధ యాగ వేళలో రామచంద్రులు కుశలవుల ద్వారా రామాయణ గానాన్ని వింటూ, ఆ బాలురు సీతా పుత్రులే, తెలియగానే సీతను అక్కడికి పిలవగా వాల్మీకి మహర్షి అని వెంట విలపిస్తూ రాగా వాల్మీకి మహర్షి చేసిన ప్రసంగంతో లోకాపవాదం తొలగిపోయింది. వాల్మీకి మహర్షి ఈ విధంగా అంటారు.

**"బహువర్ష సహస్రాణి తపశ్చర్యామయాకృతా।**
**నోపాశ్నీయాం ఫలంతస్యాదుష్టేయం యదిమైథిలీ॥**
**ఇయం శుద్ధ సమాచారా అపాపా పతిదేవతా।**
**లోకాపవాదభీతస్య ప్రత్యయం తవ దాస్యతి॥"**

''నేను వేలాది సంవత్సరాలు తపస్సు చేశాను. తచ్ఛక్తితో తపస్సుచేసి చెబుతున్నాను. సీత దుష్టాచరణ కలదియే అయితే నా దీర్ఘకాలతపః ఫలం నాకు లభించ కుండునుగాక. ఈ సీత భర్తనే దేవునిగా భావించునట్టిది. లోకాపవాదానికి నువ్వు భయపడుతున్నావు కనుక ఈమె నీకు విశ్వాసాన్ని కలిగిస్తుంది'' అని చెప్పుటచేత కుశలవులు నా పుత్రులే అని శ్రీరామచంద్రుడు అంగీకరించెను.

సీతాసాధ్వి తన జీవితంలో అనేక కఠోర పరీక్షలకు నిలబడి నారీలోకానికి అనేక విషయాలు ఉపదేశించింది. ఆపదలలో సయితం ధర్మాన్ని పాలించునట్టి స్త్రీ కీర్తి ప్రపంచంలో శాశ్వతంగా ఉంటుందనీ సువ్యక్తం చేసింది.

### లక్ష్మణుని భక్తి :

శ్రీరామచంద్రుడు అరణ్యమునకు పయనం కావడం చూసి, లక్ష్మణుడు శ్రీరాముని వియోగ దుఃఖాన్ని భరించలేక, అతని కళ్ళ నుండి అశ్రుధారలు ప్రవహించగా రామచంద్రుని చరణాలను పట్టుకుని, సీతారాములతో అంటాడు.

**"యదిగన్తుంకృతా బుద్ధిర్వనం మృగగజాయుతమ్।**
**అహంత్వానుగమిష్యామి వనమగ్రే ధనుర్ధరః॥**
**నదేవలోకాక్రమణం నామరత్వమహంవృణే।**
**ఐశ్వర్యం చాపిలోకానాం కామయే నత్వయావినా॥**

''ప్రభో! వేలాది అరణ్య జంతువులతో, మదగజాలతో నిండిన అరణ్యాలకు మీరు పోవనిశ్చయించి ఉంటే నేను కూడా ధనుర్బాణధారినై మీకు ముందుగా పురోగమిస్తాను. మీరు లేకుంటే నేను దేవలోకానికి వెళ్ళడానికి కానీ అమరుడనబడడానికి కానీ యిచ్ఛగించడంలేదు. అంతే కాదు సర్వలోకైశ్వరాన్ని పొందగోరడంలేదు. అని పలికెను. రామచంద్రుడు లక్ష్మణునితో ఒకనాడు లక్ష్మణా! నీవు అయోధ్యకు మరలి వెళ్ళి తల్లులకు సేవ చెయ్యి. అని పలుకగా లక్ష్మణుడు

**"నచసీతా త్వయా హీనా న చాహమపి రాఘవ।**
**ముహూర్తమపి జీవావో జలాన్మత్స్యావివోద్ధృతౌ॥**
**నహితాతం నశత్రుఘ్నం న సుమిత్రాం పరంతప।**
**ద్రష్టుమిచ్ఛేయమద్యాహం స్వర్గం చాపిత్వయావినా॥**

రఘునందనా! నీవు లేకుంటే సీతగానీ నేను గానీ నీటి నుండి తీసిన చేపలవలె ముహుర్తకాలంకూడా జీవించ

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

జాలము. పరంతపా! ఈ సమయంలో నేను మిమ్మల్ని విడనాడి తల్లిని గాని, తండ్రిని గాని, శతృఘ్నునిగాని, స్వర్గాన్ని గానీ చూడగోరడం లేదు. అని పలికెను.

ప్రపంచమంతా రామచంద్రుని గుణాలను గానం చేస్తూన్నది. రామచంద్రుడు భరతుని గుణాలను కీర్తించాడు. రామ, భరతులిద్దరూ కూడ లక్ష్మణుని కీర్తిగానం చేశారు. పరమార్థము ప్రేమ, ధీశక్తి, నిష్కపటత్వము, మంచి సలహానిచ్చుగుణము, ఆజ్ఞాపాలకత్వము, తేజస్సు, మైత్రీభావాలు, విలక్షణ సమన్వయం ఇతని చరిత్రలో లభించును.

## భరతుని చరిత :

భరతుని చరిత్ర మహోజ్జ్వలమై ఆదర్శవంతమైనది. ధర్మ నీతిశాస్త్ర కోవిదునిగా సద్గుణ సంపన్నునిగా, త్యాగిగా, శ్రద్ధాళువుగా, మహాధీశాలిగా భరతుని గురించి వర్ణనలు విశేషంగా లభిస్తున్నాయి. వైరాగ్య సత్య, తప, క్షమ, తితిక్ష, దయ, వాత్సల్య, ధీరత్వ, వీరత్వ, గాంభీర్య, సరళత్వ, సౌమ్య, మాధుర్య, సహృదయత్వాది గుణాలు ఆమహాత్మునిలో విలక్షణంగావికసించి ఉన్నాయి.

## భ్రాతృభక్తి :

**యోమే భ్రాతా పితాబన్ధుర్యస్యదాసోకస్మి సమ్మత:।**
**తస్యమాం శీఘ్రమాఖ్యాహి రామస్యాక్లిష్ట కర్మణ :॥**
**పితాహి భవతి జ్యేష్ఠో ధర్మమార్యస్య జానత:। తస్య పాదౌ గ్రహీష్యామి పహీదానీంగతిర్మమ॥**

శ్రీరామ చంద్రుడే నాకు సోదరుడు, తండ్రి బంధువు నేనతనికి పరమ ప్రియ సేవకుడను. ఆశ్రీరామ చంద్రునకు నా ఆగమన సమాచారం త్వరగా తెలియజేయండి. జ్యేష్ఠ భ్రాత పితృసముడు. అట్టి మహనీయుని చరణాలకు నేను ప్రణమిల్లుతున్నాను. అతడే నాకు ఆశ్రయుడు. అని భరతుడు పలుకుటలో శ్రీరాముని మీద ఉన్న భక్తి విదితముగును.

## శతృఘ్నుని సేవానిరతి :

లవణాసురుణ్ణి అంతం చేసి, మహర్షి ఆదేశానుసారం అయోధ్య చేరి, రాముని భవనంలో ప్రవేశించి, సింహాసనంపై విరాజిల్లుతూ రామచంద్రునికి ప్రణమిల్లి ఈ విధంగా అంటాడు.

**''ద్వాదశైతాని వర్షాణి త్వాం వినారఘునన్దన।**
**నోత్స్ హేయ మహం వస్తుం త్వయా విరహితోనృప॥**
**పవే ప్రసాదం కాకుత్స్థ కురుష్వామితవిక్రమ।**
**మాతృహీనో యథావత్సో న చిరం ప్రవసామ్యహమ్॥**

''రఘునాథ ప్రభూ! ఈ 12 ఏళ్ళూ నేను మీ వియోగంతో అతి కష్టం మీద గడిపాను. ఇక నేను మీరు లేకుండా అక్కడ నివసించగోరను. కనుక. తల్లి లేని పిల్లవాడు చిరకాలం ఉండజాలనట్లు నేను మీకు దూరంగా ఉండకుండా దయచూపండి॥ అని కోరుకొనుటలో శతృఘ్నునికి రామచంద్రుని పై ఉన్న ప్రేమ విదితమగును.

## ఉపసంహారం :

ఈ విధంగా వాల్మీకి రామాయంలో ప్రతీపాత్ర ద్వారా వ్యక్తిగత మరియు కుటుంబ ధర్మము ఏ విధంగా ఉండవలెనో తెలుపుట ద్వారా ధర్మపరిరక్షణ గావించబడినది.

## ఉపయుక్త గ్రంథములు :

1. వాల్మీకి రామాయణము.

★★★

# "రేలపూలు" కథ - గిరిజనుల జీవన చిత్రణ

– డా॥. జి. వెంకట లాల్, తెలుగు ఉపన్యాసకులు, వి.యస్.ఆర్. & ఎన్.వి.ఆర్. కళాశాల, తెనాలి.

తెలుగు సాహిత్యంలో కథ ఒక సాహితీ ప్రక్రియ. తెలుగు అకాడమీ నిఘంటువు ప్రకారం కథ ఒక సత్యాంశంతో కూడిన కల్పిత గద్య గ్రంథం. ఇతర భారతీయ భాషలలో కొత్త కథ పుట్టి సుమారు నూరేళ్ళ యింది. ఈ నూరేళ్ళల్లో సుమారు లక్షకుపైగా కథలు రచింపబడినట్లుగా ఒక అంచనా. ఎక్కువగా కథల్లో నీతి, ధర్మం, సాహసం, ఔదార్యం, శృంగారం వంటి విషయాలు ప్రధాన వస్తువుగా కనిపిస్తాయి. సాంఘీక జీవన చిత్రణకు ప్రతీక అయిన కథాసాహిత్యంలో నేడు గిరిజన జీవితాలు ఇతివృత్తాలుగా కథలుగా రాయడం కనబడుతున్నది. గిరిజన సాహిత్యాన్ని రెండు రకాలుగా విభజించాల్సి ఉంటుంది.

ఒకటి : గిరిజన భాషల్లో లభించిన మౌఖిక సాహిత్యం

రెండు : ఆ జీవితాలపై తెలుగులో వచ్చిన సృజన సాహిత్యం

ఇప్పటివరకు తెలుగు గిరిజన సాహిత్యంలో సహాను భూతికి చెందిందే ఎక్కువ. మొదటి గిరిజన కథను రాసింది చింతాదీక్షితులు అనుకుంటున్న సమయంలో గూడూరు రాజేంద్రరావు అనే రచయిత రాసారని "ఇప్ప పూలు" కథా సంకలనం ద్వారా ప్రపంచానికి తెలిసింది. ఈ సంకలనం ద్వారా గిరిజన కథలు రాసే రచయితలు బయటికొచ్చారు.

అందులో కరుణకుమార, సాహు, బి.ఎస్. రాములు, అల్లం రాజయ్య, పెద్దింటి అశోక్ కుమార్ మొదలైనవారు ఈ సంకలనంలోని కథా రచయితలు. వీరితోపాటు బమ్మిడి జగదీశ్వరరావు, పలమనేరు బాలాజీ, సమ్మెట ఉమాదేవి మొదలైనవారు గిరిజన కథలు రాశారు. భారత సమాజంలో ఆదివాసీలు మూలవాసులు. తమమీద జరుగుతున్న అణచివేతకీ, సంపదల పరిరక్షణ కోసం దోపిడి, పీడనలను ఎదుర్కొంటున్న పోరాట యోధులు. అదే సమయంలో ఆచారాలు, సంస్కృతీ, సాంప్రదాయాల ప్రత్యేక వారధులు. "సమ్మెట ఉమాదేవి" రచించిన "రేలపూలు" కథా సంపుటిలో గిరిజన తండా వాసుల జీవితాల్లోని ఎన్నో కోణాలను ఆవిష్కరించారు.

సమ్మెట పోతరాజు, లక్ష్మీ తులసీబాయి గార్ల కుమార్తె "సమ్మెట ఉమాదేవి". ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాల్లో ఉపాధ్యాయురాలుగా పనిచేసిన ఉమాదేవి గారి తొలిసంకలనం "అమ్మకథలు". రెండవది "రేల పూలు". ఇప్పటిదాక సుమారు డెబ్బై కథలు రాశారు. "రేలపూలు" కథలన్నీ గిరిజన నేపధ్యానికి సంబంధించినవి. గిరిజన తండావాసుల జీవిత విధానాన్ని, జీవన పోరాటా లను ఇందులో అక్షరీకరించారు. వారి స్థితిగతులను, జీవన నేపధ్యం తెలుపుతూ ఆలోచింపచేసే ఈ కథా సంపుటిలో మొత్తం 17 కథలున్నాయి. గిరిజనుల్లో అక్షరజ్ఞానం చేసేవారు తక్కువ. గుర్తింపు కార్డుల్లో పేరు నమోదు చేసుకునేటప్పుడు ఉన్న పేరే ఎవరైనా చెప్తారు. ఒక్క పేరు మార్పు వల్ల విద్య, వైద్య, వివాహ విషయంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులు కనిపించే కథ "అస్తిత్వం". ఈ కథలో లంబాడీల యొక్క సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతి బింబాలైన "దాటోడి" మరియు "తీజ్" పండుగల వైశిష్ట్యాన్ని చక్కగా చిత్రీకరించారు.

చిన్నారుల పాఠశాలకు వెళ్ళినపుడు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసే సమయం రాత్రి. ఈ సమయంలో "బిజిలి" లేకపోవడం వల్ల చిన్నారి సాల్కి సతమతమయ్యే తీరు కంటతడి పెట్టిస్తుంది. ఎన్నో ఆశలు, ఆశయాలు కలిగి ఉన్న చిన్నారి

జ్ఞానసముపార్జన కోసం పాఠశాలలో కంప్యూటర్ నేర్చుకుంటున్న సమయంలో "బిజిలీ" వల్ల ఆటంకం ఏర్పడితే చిన్నారి పడే మనోవ్యథ మాటల్లో చెప్పలేనిది. ఈ కథలోని సాల్కికి సోషల్ ఉపాధ్యాయురాలు ఎన్నికల గురించి పాఠం బోధిస్తున్న సమయంలో చిన్నారి అడిగే కొన్ని ప్రశ్నలు ఆలోచనల పర్వంలోకి తీసుకెల్తుంది. ముగ్గురున్న ఓటర్ల కోసం తొమ్మిది మంది ఉద్యోగులు పని చేయవలసి వచ్చిందని ఉపాధ్యాయురాలు చెప్తున్నప్పుడు.

మా తండాల్లో 80 మంది వరకు ఉంటాం. మా ఓటర్లు, మా జీవితాలు ప్రభుత్వానికి విలువైనవి కాదా? సర్కారు తండాలను రోడ్లు ఎందుకెయ్యదు? బిజిలీ (కరెంటు) ఎందుకియ్యదు? దావాఖానా ఎందుకు బెట్టదు. వారి తండాల్లో బిజిలి కారణంతో ఒక బాలుడు రాత్రి నడుచుకుంటూ వెల్తుంటే పాము కాటుకు గురై మరణించడం జరుగుతుంది. అదే బిజిలీ కారణంతో సాల్కి ఒక కన్ను పోగొట్టుకోగా వారి కుటుంబ సభ్యులు ఏడుస్తుంటే "దేవుడు నాకు ఒక కంట్లనే బిజిలీ తీసిండు గానీ ఇంకో కన్ను ఉన్నదిగా ! సుక్కలు సూడనీకి, పాఠాలు సదవనీకి" అంటూ తండావాసుల బిజిలి కష్టాలను వివరిస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన కథ "బిజిలి".

"చాంది" కథలో చాంది అనారోగ్యంతో తన తల్లిని పోగొట్టుకున్న ఐదవ రోజే తన తండ్రికి మరోపెళ్లి చేస్తామన్న పెద్దలకు కష్టం చేసి మమ్ముల సాదుడు రాదుగాని, తాగుడుకు బానిసైన వ్యక్తి మళ్లీ పెళ్లి చేసుకొని మరో ఆడదాన్ని సాదుతడా...? అంటూ పెద్దలను ధైర్యంగా ప్రశ్నిస్తుంది. చాంది పెండ్లి సంబంధానికి తనను చూడడానికి వొస్తున్న వారు ఇంటికి రాకముందే వారికి ఎదురుగా ధైర్యంగా వెళ్లి పూర్యా కూతుర్ని చేసుకోను వొస్తున్నది మీరేనా ? పూర్యా కూతురు చాంది నేనే. మా తండాను వొదిలి నేనాడికీ రాను. మా తమ్ముడు చెల్లెళ్లని చూసుకోవాలే. అంటూ వొచ్చిన వారిని వెనక్కి పంపిస్తుంది. బడికి వెళ్తూ చదువుకుంటూనే బాధ్యతగా ఆలోచిస్తూ తన తోబుట్టువులను విద్యావంతుల్ని చేసే ఆలోచనను ఆదర్శవంతంగా చిత్రీకరించారు. స్కూల్ విద్యార్థిని తీసుకున్న ఈ నిర్ణయం పాఠకుని హృదయాన్ని పులకించేలా చేస్తుంది "చాంది" కథ.

ప్రకృతి అందాలను ఆరాధించే అమాయకమైన లేడి కూన కథ "దివిలి". పురుషుడు స్త్రీని నయవంచన చేసి పెళ్లి కాకుండానే తల్లిని చేస్తే, ఆ స్త్రీ పడే మానసిక క్షోభ మరియు కుటుంబ సభ్యుల కృంగుబాటు "దివిలి" కథలో కనిపిస్తుంది. మరియు అస్పష్టంగా, తండా ప్రజల ఆర్థిక అవసరాలను, జీవన సంవేదనల్ని తగ్గించేందుకు జరిగే మతమార్పిడిలోని సంఘర్షణను పార్వతి పాత్ర ద్వారా చక్కగా వివరించారు రచయిత్రి.

నర్సుగా పనిచేస్తున్న రజని ఆమె జీతంతో సంబంధం లేకుండా చుట్టుపక్కల తండావాసుల ఆరోగ్య అవసరాలను చూసుకుంటూ వారి కష్ట సుఖాలను ఆలకిస్తూ అందరికీ సహాయం చేసే మనస్తత్వం. ఒకరోజు ఆక్సిడెంట్‌కి గురైన రజనికి డబ్బులు అవసరమైనపక్షంలో గణేష్ పండుగను పురస్కరించుకుని పోగు చేసిన డబ్బులను ఆమె ఆరోగ్యం కుదుటపడడం కోసం ఖర్చు చేయడం. తాండావాసుల ఆత్మీయత, అనురాగాలకు అద్దం పడుతుంది. ఒకరికొకరికి కష్టాలు ఎదురైనప్పుడు మానవుడే దేవుడవుతాడని నిరూపించిన కథ "జై జై గణేశా !!".

గిరిజన యువకుడు ఎన్నో కష్టాలను అనుభవించి బ్రతికుండగానే సజీవదహనంతో నరకయాతన అనుభవిస్తున్న కేస్లాకు తన మిత్రులు ప్లాస్టిక్ సర్జరీ చేపించి మనోధైర్యాన్ని కోల్పోకుండా గమ్యాన్ని చేరే విధంగా రచయిత్రి చిత్రీకరించిన కథ "కేస్లా" కథ.

గిరిజనవాసుల్లో ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడే వారే ఎక్కువ. ఏ పంట వేసినా నాటు నుండి కోత వరకు పంటను చమటోర్చి కాపాడుకుంటుంటే, చేతికొచ్చిన మొక్కజొన్నలను దొరకు ఎదురు చెప్పకుండా ఇవ్వవలసి వస్తే, వాటికి సరైన గిట్టుబాటు ధర లేకపోతే రైతు పడే బాధను వివరిస్తూ "మనుషుల కంటే

మూగప్రాణులు మిన్న'' అనే సందేశాన్ని ''తావుర్యా'' కథలో ఇచ్చారు రచయిత్రి.

ఒక విద్యార్థి ఇంటి పనులు, పొలం పనులు చూసుకుంటూ బడికి వెళ్లి చదువుకోడం కష్టం. బాగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగం చేయాలనే ఆశయాన్ని కలిగిన దేవ్లా ఇంటి ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో చదువుకోవాలన్న తపనకు, బ్రతుకు అగచాట్లకు మధ్య గుండెల్లో రేగే సంఘర్షణ ''ఓ. పాలబుగ్గలా చిన్నిరైతా.! కథ.

ఉప్పొంగిపోతున్న వానలో మాలవాడకు చెందిన పిల్లలు తడుస్తూ ఉంటే తట్టుకోలేకపోయిన సోమ్లా తండాలోని వారి ఇంట్లో ఆశ్రమం కల్పిస్తే ఆ పసి మొగ్గలు వేరే కులానికి చెందిన వారని తండావాసులు చూపించే వర్ణవివక్షత కలిగిన కథ ''వాన''.

ఆడ, మగ మధ్య వివక్ష పూరితమైన ధోరణి సమాజంలో ఎక్కడ చూసినా కనిపిస్తుంది. గర్భంలో ఉన్నది అమ్మాయి అని తెలియగానే పసికందుల్ని బయటికి రాకుండానే చిదిమేస్తున్నారు. ఈ రకమైన హింస వివాహానంతరం కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరి వల్ల మహిళలు అనుభవిస్తూనే ఉన్నారు. ఈ రకమైన హింస ''కమ్లి''కి అత్త ''మాన్సీబాయి'' వల్ల వేధింపులను కలగజేస్తే, భర్త చూపించే ప్రేమ వల్ల ఆ బాధ నుండి విముక్తి పొందే దిశగా ''కమ్లి'' కథను చిత్రీకరించారు రచయిత్రి.

ఒక స్త్రీ పెళ్లికి ముందు తల్లిదండ్రుల వద్ద అల్లారు ముద్దుగా పెరిగి, తన కన్నవాళ్ళు ఏ ప్రేమైతే చూపించారో అదే ప్రేమను తన భర్త దగ్గర ఆశిస్తుంది. పెళ్లయ్యాక ఎప్పుడో ఒకసారి ''జాలా'' తనను చూడటానికి వొచ్చిన తమ తండా వాసుల మీద తన భర్త తార్యానాయక్ చూపించే వివక్ష వల్ల తట్టుకోలేకపోయిన 'జాలా' ఆధునిక పోకడలకు మక్కువ చూపించే భర్తతో విడిపోవడానికి సిద్ధపడి పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ పెడితే వారు అడిగిన ప్రశ్నలకు ''అతను మగవాడే కాని మనవాడు కాదు'' అని జాలా చెప్పే సమాధానం పాఠకుల్ని ఆలోచించేలా చేస్తుంది ''గిరికానదీపం'' కథ.

చిన్నప్పుడు అమ్మనాన్నలకు దూరమైన చీనా. తన చెల్లెలు తాన్యను పోగొట్టుకోవడం వల్ల తన చెల్లెలి పిల్లలను చూసుకునే బాధ్యతను తీసుకోవడంతో తన భార్య తాన్యకు నచ్చకపోవడం వల్ల ఇద్దరు ఒకరికొకరు దూరంగా ఉండటం జరుగుతుంది. చివర్లో తాన్య ఆ చిన్నారులను తనపిల్లలుగా స్వీకరించే మనసున్న మనుషుల గురించి వివరించిన కథ ''చీనా'' కథ.

స్వచంద సంస్థలు ఎన్నో ప్రభుత్వ పాఠశాలకు విరాళాలు ఏదో ఒక రూపంలో అందజేస్తుంటాయి. అమెరికా నుండి తమ పాఠశాలకు ఒక సంస్థ వారు బూట్లు పంపిస్తున్నారని ఎంతో ఆశతో ఎదురు చూసిన చిన్నారులు దానిలోని నాణ్యత లోపిస్తే వారు పడే బాధ ఈ కథలో కనిపిస్తుంది. విద్యార్థుల కోసం సేవ చేసే కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ఎంతవరకు వారి అవసరాలు తీర్చుతున్నారు అనే దిశగా ''ఆశలు'' కథ ద్వారా వివరించారు రచయిత్రి.

''మూగజీవాలు'' ఈ పేరు వినబడితే చాలు వాటి మీద మానవత్వం చూపించే వారే కరువైపోయారు. ఒక వ్యక్తి చేసే మంచి నలుగురిని ప్రేరేపితం చేయాలి. ఆ మనస్తత్వమే మనకు ''హథీరామ్'' వల్ల తండావాసులను మార్చి అందరూ కలిసికట్టుగా ''వాంద్రి బచావో..కోతులను కాపాడండి'' అనే నినాదంతో చక్కని సందేశం ఇచ్చిన కథ ''హథీరామ్'' కథ.

అమ్రు భర్త మంగ్యా సూపర్డేంటుగా పని చేస్తున్న సమయంలో అనారోగ్యరిత్యా చనిపోవడం వల్ల ఇద్దరు ఆడపిల్లలు కలిగిన అమ్రు తన భర్త స్థానంలో వాచ్మెన్ పోస్టులో చేరిన తర్వాత వేటకుక్కల్లా మారిన మగబంధీ జనం వల్ల లైంగిక వేధింపులను అనుభవించి, చాకచక్యంగా వారి నుండి తప్పించుకొని తన పిల్లల సహకారంతో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి, వాచ్మెన్ స్థాయి నుండి అటెండర్ ఉద్యోగాన్ని సంపాదించి, మహిళా

నాయకురాలిగా ఎన్నికై, స్త్రీలందరికీ ఆదర్శంగా నిలిచి, వారి మీద జరిగే ఆగడాలను ఎదిరించి మహిళల్లో ఆత్మస్థైర్యం కలిగించిన కథ "అమృ" కథ.

సమ్మెట ఉమాదేవి రచించిన "రేలపూలు" కథలోని కథలు దిగువ తరగతి గిరిజన తండాల్లోని జీవిత చిత్రణతో పాటు ఒక ఆర్ద్రత, ఒక ఆవేదన, ఒక ఆస్థిత్వ పోరాటం పరుచుకొని పాఠకుని మనసులో ఒక సంచాలనాన్ని కలిగించాయి. గిరిజన తండా వాసుల బతుకు వెతలు ప్రతీ పాఠకుణ్ణి కన్నీటి పర్యంతం చేస్తాయి. కథల్లోని ప్రకృతి అందాల వర్ణన మంత్రముగ్ధుల్ని చేస్తాయి. తన కథల శైలిని పదునుపెట్టుకుంటూ మాండలికంలో సరళమైన బాడీలో అక్షరీకరించారు. బంజారేతర రచయిత్రి ఐనప్పటికీ, బంజారుల జీవన చిత్రణను ఇంత చక్కగా చిత్రించిన సమ్మెట ఉమాదేవి గారికి ఆవత్తు బంజార జాతి ఋణపడి ఉంటుంది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. అడవిలో వెన్నెల గిరిజన పోరాట కథలు, కరీంనగర్ బుక్ ట్రస్ట్, 1985.
2. ఉమాదేవి, సమ్మెట., రేలపూలు కథాసంపుటి, 2015.
3. జగదీష్, మల్లాపురం., గిరిజన సాహిత్యం, ప్రజాశక్తి ప్రచురణలు, 2019.

★ ★ ★

# సాహిత్యం - సమాజ హితం

# సాహిత్యం - స్త్రీ ప్రాముఖ్యం

- ఆలూరు నటరాజకుమారి, తెలుగు అధ్యాపకురాలు, హిందూ కళాశాల, గుంటూరు.

స్త్రీని పబ్లిక్ ప్రపంచంలోకి ప్రవేశించకుండా ప్రయివేటు జీవితానికి పరిమితం చేసింది పితృస్వామ్య వ్యవస్థ అనటం వాస్తవం. స్త్రీ వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని కోల్పోయి స్వేచ్ఛగా ప్రవర్తించటానికి అడ్డంకులు కుటుంబ గౌరవం, వంశాచారాలు, సంసారంలో బరువు బాధ్యతలు మొదలైన భావనలు. ఈ నేపథ్యంలో పురుషులు స్త్రీలపై పెత్తనం సాగించటం మొదలైంది. స్త్రీ పురుషుల మధ్య ఉండ వలసింది సమానత్వం. సమానత్వాన్ని కోరడమంటే విప్ల వాన్ని కోరడమే. అందుకు కూడా ఆధునిక మహిళ సిద్ధంగా ఉంది. స్త్రీ సాధికారత ముఖ్యంగా ఆర్థిక రాజకీయ రంగాలను స్వావలంబనగా చేసుకుని సాగుతున్నది. ఆధునిక యుగ పరిణామాలలో స్త్రీ సమస్య సమాజ అవ గాహనలో భాగమై చైతన్యస్రవంతిగా మారింది. భిన్నభిన్న దృక్పథాలలో స్త్రీ సమస్యలను అధ్యయనం చేసి స్త్రీల అభ్యుదయం కోసం అంతర్జాతీయ, జాతీయ ప్రాంతీయ స్థాయిలలో సాహిత్య చైతన్యం విస్తరిస్తుంది. కొన్ని దేశా లలో ఓటు హక్కు, విద్యాహక్కు, విడాకుల హక్కు వంటి వాటికోసం స్త్రీలు ఉద్యమాలు చేపట్టారు. వాటిని సాధించుకోగలిగారు. వివాహ విషయంలో, వివాహాన్ని రద్దు చేసుకోవటంలో, చదువుకోవటంలో, ఇష్టమైన వృత్తిని చేపట్టే విషయంలో, స్వార్జితం విషయంలో అన్ని రంగాలలోను పురుషులతో సమానంగా స్త్రీలు సంపూర్ణ సమానత్వాన్ని కాంక్షించారు. రాజకీయ హక్కులను ఆశిం చారు.

భారతదేశంలో స్త్రీ పురుష అసమానతలను కౌటు ల్యుని అర్థశాస్త్రం, మనుధర్మశాస్త్రం నిదర్శనంగా చూపాయి. ఆధునికీకరణలో భాగంగా 19వ శతాబ్దంలో సాహిత్యంలో స్త్రీల సమస్యలు చర్చనీయాంశాలుగా మారాయి. విద్యావంతులలో ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసింది. హేతువాద దృష్టిని పెంపొందించింది సాహిత్యం. ఈ క్రమంలో సాహిత్యం స్త్రీ వెనుకబాటు తనాన్ని గుర్తించి స్త్రీల అభ్యుదయానికి ప్రాముఖ్యత నిచ్చింది. వ్యాసం, కథ, కథానిక, నాటకం, నవల మొదలైన సాహిత్య ప్రక్రియలలో స్త్రీ ప్రత్యేక స్థానాన్ని పొందింది. స్త్రీ సమస్యలతో మొదలైన చర్చలు, భావజాలం, సామా జిక, రాజకీయ, మానవీయ విలువలతో కూడిన అభి వృద్ధిని కాంక్షిస్తూ రచయితలకు సాహిత్యవస్తువుగా మారింది. ఉన్నవ లక్ష్మీనారాయణ, విశ్వనాథ, అడివి బాపిరాజు, చలం, ఓల్గా, కందుకూరి, గురజాడ శ్రీ పాద సుబ్రహ్మణ్యశాస్త్రి, కొడవటిగంటి, రంగనాయకమ్మ వంటి వారు స్త్రీలు అనేక విషయాలలో అణచివేయబడటాన్ని ప్రశ్నిస్తూ, లైంగిక వివక్షకు గురయిన స్త్రీలు పురుషులతో సమానమని ఏ విషయంలో తీసిపోరని తమ రచనలతో స్త్రీ చైతన్యాన్ని పెంపొందించారు. స్ఫూర్తిని కలిగించారు. ఈ నేపథ్యంలో నవలా సాహిత్యం స్త్రీ ప్రాముఖ్యతను గుర్తిస్తూ సమాజాన్ని చైతన్యపరిచింది.

**నవల :**

పుట్టుకతో పాశ్చాత్యమైనప్పటికీ నవల అనేక భారతీయ భాషలలోకి వ్యాపించింది. తెలుగులో నవలగా వ్యవహారిక మైంది. వచన ప్రబంధమని, చిత్రాఖ్యానము అనీ, పాశ్చాత్య పద్ధతి ఆఖ్యాయిక అని, నవల అనీ ఎన్ని విధాలుగా చెప్పినప్పటికీ దీని అర్థం మాత్రం నవ్యరీతిలో చెప్పడిన కల్పిత కథ. విశిష్ట, విలక్షణ వచన ప్రక్రియ,

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

కొద్దిపాటి కల్పనలతో కూడి వాస్తవికా చిత్రణతో, సంభాషణాచాతుర్యంతో, సమకాలీన సమాజ చిత్రంతో పాఠకులను రంజింపచేసే గద్యరూపం. విజ్ఞానదాయకం కూడా అయి ఉండాలన్నది నవలా లక్షణాలలో ఒకటి. ఇటువంటి నవలలు తెలుగు సాహిత్యంలో అనేకం. ముఖ్యంగా 1. చలం - శశిరేఖ, 2. కొడవటిగంటి - పంచ కల్యాణి, 3. డా॥. పి. శ్రీదేవి - కాలాతీత వ్యక్తులు, 4. ఓల్గా - స్వేచ్ఛ, 5. రంగనాయకమ్మ - జానకి విముక్తి వంటి నవలలు స్త్రీ ప్రాముఖ్యతను కలిగివున్న నవలలు.

## 1. చలం – శశిరేఖ :

మాతృస్థానంలో ఉండి కుటుంబ నిర్వహనలో బాధ్యతాయుత స్థానంలో ఉండేది స్త్రీ. అటువంటి స్త్రీ పాత్ర ఏ ఒడిదుడుకులు లేకుండా సవ్యంగా సాగితేనే సాంఘిక జీవనం సుసాధ్యమౌతుంది. స్త్రీలను, వారి సమస్యలను అర్థం చేసుకోవటంలో చలం నవలలు ఎంతగానో తోడ్పడతాయి. చలం మొదట నవల శశిరేఖ. ఈ నవలలో అక్రమం సంబంధాలు స్త్రీ పురుషుల మధ్య ఎటువంటి పర్యవసానాలు కలిగిస్తాయో ఎటువంటి దారుణాలు శశిరేఖ పాత్ర ద్వారా తెలియజేశారు. ఈ నవలలో నాయిక శశిరేఖ. ఏమీ తెలియనితనంతో తనకు తోచినది బయటకు మాట్లాడే స్వభావం. సాంప్రదాయా లను లక్ష్యపెట్టదు. విప్లవాత్మకంగా ఆలోచిస్తుంది. తల్లిదండ్రులు చూపించిన సంబంధం వద్దనడం స్వేచ్ఛా ప్రవృత్తికి, తండ్రి శిక్షించినా నిరాకరించటం అవె తిరుగుబాటు ధోరణికి, కృష్ణన ఉద్యోగం చేయమనటంలో ఆమెకు బ్రతుకుపట్ల గల ఆశ, అందం అలంకరణలపట్ల ఆసక్తి ఈ పాత్ర ద్వారా రచయిత ఒక ఆడపిల్ల మనస్తత్వాన్ని అద్భుతంగా మలిచారు. తను చేసిన తప్పుకు పశ్చాత్తా పడటం ఆమె నిజాయితీకి నిదర్శనం. మలిన దేహంతో కృష్ణతో కలిసి ఉండలేకపోవటం ఆమె నిర్మల హృద యానికి నిదర్శనం. సౌందర్య పిపాస, ఆత్మాభిమానం, ప్రేమతత్త్వగల శశిరేఖ పాత్రను చలం స్త్రీ మనోభావాలను చక్కగా ఆవిష్కరించారు.

## 2. కొడవటిగంటి కుటుంబరావు – పంచకల్యాణి:

సామాజిక దార్శనికుడు, ప్రముఖ రచయిత కొడవటి గంటి వివాహ వ్యవస్థలో గొప్ప మార్పు కలిగితే తప్ప స్త్రీ పురుషుల మధ్య సమానత్వం సాధ్యంకాదని వారి మధ్య ఉండే బంధం కేవలం వ్యక్తిగతం కాక సామాజిక పరమైన దని తన అభిప్రాయాన్ని ప్రకటించిన కొడవటిగంటి 'పంచ కల్యాణి' నవలను వాస్తవికతావాదంతో తీర్చిదిద్దారు. ఈ నవలలో ఐదుగురు ఆడపిల్లలు లలిత, సుశీల, జానకి, తాయారు, లక్ష్మి మంచి స్నేహితులు. ఒక్కో పాత్రను ప్రతిభావంతంగా ఆయా మనస్తత్వాలను తెలుపుతూ అద్భుతంగా చిత్రించారు.

లలిత దృష్టిలో ప్రేమ ఒక ఊబిలాంటిది. రామా రావును పెళ్ళి చేసుకొని సరియైన ప్రేమాభిమానాలన పొందలేకపోయింది. దానితో ఇద్దరి ఈజవిఆలు దుర్భరమయ్యాయి.

సుశీల సవతి తల్లి పెంపకంలో పెరిగింది. పిన్ని సుంద రమ్మ బ్రతుకును చూసి బెదిరిపోయింది. తోటి దుర్గాంబ సుఖంగా బ్రతకటం చూసింది. పిన్నలనుకుంది. తన దూరపు బంధువు రామకృష్ణారావుకు రెండో భార్యగా ఉండిపోయంది.

తాయారు మరో అమ్మాయి, పెళ్ళి విషయంలో సొంత అభిప్రాయమమంటూ లేదు. ఎవరినీ ప్రేమంచలేదు. ఎవరి ప్రేమను ఆశించలేదు. లలిత అన్నయ్య నారా యణను పెళ్ళి చేసుకుంది.

మరో ఆమె జానకి. ఈమెకు ఇంగ్లీషు లెక్చరర్ సుధాకర్మూర్తితో పెళ్ళి జరిగింది. అతను ఆమెనొక విద్యార్థినిలాగా ఆమెతో తనొక అధ్యాపకునిలా ప్రవర్తి స్తాడు. ఆమె భర్త సుఖాన్ని పొందలేకపోయింది. ఎటు వంటి ఆనందాన్ని ఇవ్వని భర్తను వదిలేసింది. అనేక అప వాదుల్ని, అవమానాలను ఎదుర్కొంది.

ఒక మరొక పాత్ర లక్ష్మి, ఆమెకు పెళ్ళి చేసేందుకు ఆమె అన్నలిద్దరూ పత్రిక ప్రకటనలిచ్చారు. ఇక్క వరుణ్ణి కూడా సంపాదించలేకపోయారు. చివరికి జానకి సోదరుడు

కమలాకర్‌ను పెళ్ళాడింది. ఆడ లక్షణాలున్న కమలాకర్ భార్యను కొందరు దుర్మార్గపు మగాళ్ళలాగా హింసించాడు. చెప్పినట్లు వింటాడు అనుకుని అతన్ని పెళ్ళిచేసుకుంది లక్ష్మి.

ఈ విధంగా ఐదుగురు ఆడపిల్లల విభిన్న మనస్తత్వాలను వీరి చుట్టూ తిరిగే పురుష, పాత్రలను వాస్తవికతా వాద దృక్పథంతో చిత్రంంచారు రచయిత శ్రీ కొడవటి గంటి కుటుంబరావు.

### 3. డా॥. పి. శ్రీదేవి – కాలాతీత వ్యక్తులు :

నవలకు ఇతివృత్తం ప్రధానం. శిల్పం ప్రాణం. ఇతి వృత్తముంటే కథా వస్తువు. శిల్పమంటే ఆ కథా వస్తువును ఆవిష్కరించే సుందరమైన భాష సంభాషణలు. ఈ రెంటి మధ్య సమన్వయం సాధించినపుడే అది గొప్ప నవల అవుతుంది. అటువంటి నవల కాలాతీత వ్యక్తులు రచయిత్రి డా॥. పి. శ్రీదేవి. చక్కని శైలి ఆమె సొంతం. గొప్ప సాహిత్య విమర్శకురాలు. తెలుగు సాహిత్యంలో కాలాతీత వ్యక్తులు నవల ఒక విశిష్ట స్థానం సంపాదించుకుంది. స్త్రీ జాతి చైతన్యానికి ప్రతీక. ప్రగతి శీలా భావాలు కలిగిన రచయిత్రి, ప్రముఖ సాహితీవేత్త.

ఆంగ్ల విద్యావిధానం వల్ల ఆడపిల్లలు ఉన్నత విద్యలు అభ్యసించటం, ఉద్యోగాలు సంపాదించడం, ఆర్థిక స్వాతంత్రాన్ని పొందటం ఈ నవలలో కనిపిస్తుంది. స్త్రీలు ఆర్థిక స్వాలంబన కోసం ఉద్యోగాలు చేసే స్థాయి నుండి సోమరులైన తండ్రుల మూలంగా కుటుంబ బరువు బాధ్యతలు నెత్తికెత్తుకోవటం ఈ నవలలో ఇందిర పాత్రలో చూస్తాం. ఆర్థిక సంక్షోభాలు, విభిన్న మనస్తత్వాలు, డబ్బు ఖర్చు చేస్తూ విలాసవంతమైన జీవితం గడపటం వంటి విషయాలను ఆయా పాత్రల ద్వారా తేటతెల్లపరిచారు రచయిత్రి.

ఈ నవలా నాయిక ఇందిర. ఏ ఆదర్శాలు లేకుండా హాయిగా బతకాలనుకునే పాత్ర ఇందిర. తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవటానికి ఏది అడ్డొచ్చినా ఆమె లెక్క చేయక పక్కకు తోసేస్తుంది. 'ఆశలు, స్వప్నాలు, అనురాగాలు, అభిమానాలు అన్నీ పెంచుకో. కానీ ఇంటికి శస్త్ర చికిత్స అవసరమైనప్పుడు ఏ సంకోచం లేకుండా కోసి అవతల పారేయ్, మనసు తేలిగ్గా ఉంటుంది. జీవించినంతకాలం నిండుగా హాయిగా బతుకు. నిర్భయంగా బతుకు. ఇది ఇందిర జీవన సిద్ధాంతం, వ్యక్తిత్వం. ఈ విధంగా ఈ నవలలో సంప్రదాయ బంధాలను ఛేదించిన ఒక వింత ప్రపంచం ఉంది. అందులో కోరిక, ప్రేమ, బాధ, సంతోషం, నిజం, అబద్ధం అన్నీ ఉన్నాయి. విభిన్న పార్శ్యాలున్నాయి. కనుకనే "కాలాతీత వ్యక్తులు" నవలా ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది.

### 4. ఓల్గా – స్వేచ్ఛ :

స్త్రీ వాదానికి, స్వేచ్ఛకు, సరియైన అర్థాన్ని తెలియ చెప్పే నవల 'స్వేచ్ఛ'. స్త్రీల కష్టనష్టాలను వివరిస్తూ, అనుకూల ప్రతికూల వాదనలతో, వాదోపవాదాలతో చర్చలతో నవలా సాహిత్యానికి లక్ష్యప్రాయంగా నిలచినదీ నవలా ఓల్గా - స్వేచ్ఛ.

ఈ నవలలో సగటు సాధారణ కుటుంబంలో పుట్టిన ఆడపిల్ల అరుణ ప్రధానపాత్ర ఆమెకు చిన్నతనం నుండీ స్వేచ్ఛ లేదు. తల్లి, తండ్రి, వదిన, మేనత్త అందరూ ఆమెను ఆమె అదుపాజ్ఞలలో మెలిగే యంత్రంలా భావించారు. సూటి పోటీ మాటలు, అర్థంలేని ఆంక్షలతో ఒక సినిమా, షికారు ఏ సరదా లేకుండా అరుణ బాల్యం గడిచిపోయింది. అరుణకు ఆ ఇల్లు నరకంలా అన్పించి విసుగు పుట్టింది. వీలైనంత త్వరగా ఆ ఇంటి నుంచి విముక్తి పొందాలనుకుంది. ఈ నేపథ్యంలో అరుణకు ప్రకాశంతో పరిచయమైంది. ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంది. ప్రకాశం ఇష్టానికి వ్యతిరేకంగా ఒక పాపకు తల్లయింది. పిల్లను అత్తగారికి అప్పగించి కాలేజికి వెళ్ళింది. పాప బాగోగులు భర్త చూసుకోవాల్సి వచ్చింది. ఆమెను విసుక్కునేవాడు. లెక్చరర్‌గా ఆమె చేసే దీక్షలు, సమ్మెలు, మీటింగులకు వెళ్లటం, ఇంటికి ఆలస్యంగా రావటం నచ్చలేదు. అతనికి ఇష్టంలేని పనులు ఆమె

చేస్తూనే ఉంది. ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. అరుణ జీవితంలో మళ్ళీ ఆమె స్వేచ్ఛను అరికట్టే పరిస్థితులు ఎదురయ్యాయి. మానసిక ఆలోచనలు, సంక్షోభం, భరించలేక భర్తను వదిలేసింది.

ఈ నవలలే స్వేచ్ఛగా బ్రతికే పాత్రలు ఉమ, సుధీర్ ఇద్దరూ ప్రేమించుకున్నారు. కాలాలనుకున్నప్పుడు కలి సుంటారు. వద్దనుకున్నప్పుడు ఎవరింట్లో వాళ్ళుంటారు. ఆడా మగ కలిసుండటానికి పెళ్ళి తంతు అనవసరం అనుకున్న ఉమ తన యిష్ట ప్రకారమే జీవితం గడుపు తుంది.

ఈ నవలలో మరో ఆసక్తికరమైన స్త్రీ పాత్ర కేశవరావు భార్య పాత్ర. కేశవరావు సంఘంలో ప్రగతిశీల వాదిలా ఉంటాడుగానీ ఇంట్లో భార్యను మాత్రం కనీసం పేరుపెట్టి పిలవడు. మళ్ళీ అతని అవసరాలన్నీ బ్రష్‌మీద పేస్ట్ వేయటం దగ్గర్నుంచి ఆమే చేయాలి. ఈ విధంగా కేశవ రాలు వంటి భర్తలతో భార్యలు ఎటువంటి ఇబ్బందు లెదుర్కుంటున్నారో తనదైన శైలిలో ఈ నవలను రూపొం దించారు.

## 5. రంగనాయకమ్మ - జానకి విముక్తి :

స్త్రీలే రచయిత్రులయినప్పుడు స్వానుభవాల్లో, వినడం వల్లో, చూడటం వల్లో స్త్రీ సమస్యలను మరింతగా వ్యక్తం చేసే అవకాశం ఉండటం సహజం. "జానకి విముక్తి" నవలా రచయిత్రి రంగనాయకమ్మ. ఆమె రచనలన్నింటికీ స్త్రీయే కేంద్ర బిందువు. ఆధునిక స్త్రీ వ్యక్తిత్వ స్పృహ కలిగి జీవితంలో పడే ఘర్షణ ఈ నవలకు ఇతివృత్తం. భార్యాభర్తల సహజీవనంలో సమానత్వం పట్ల ఆకాంక్ష ఈ నవలలో జానకి పాత్రలో కనిపిస్తుంది. నిరంతరం ఆ కాంక్షను నెరవేర్చుకోవటం కోసం ఆమె పడే తపన, గెలుపు, ఓటమిలు కనిపిస్తాయి. పురుషాధిక్య ప్రపంచంలో కుటుంబ వ్యవస్థలోని స్త్రీ భర్త పెత్తనంలో బ్రతుకుతూ, వ్యక్తిత్వాన్ని చంపుకుంటూ విముక్తి కోసం ఎదురు చూడటం ఈ నవలలో చూస్తాం. ఈ నవలలోని పాత్రలు వర్తమాన జీవన స్థితిగతులు పట్ల విమర్శనాత్మక దృష్టితో ఉంటూ ఆత్మగౌరవంతో, విలువలతో కూడిన జీవితం గడపాలనుకునేవే. కుటుంబంలోని అసమానలు, అధి కారాలు, వాటిని అనుభవించి వేదనపడే మనసు, దాని ద్వారా మానసిక చైతన్యం కలిగి ఆలోచనలు వికసించటం ఇవన్నీ జానకి పాత్రను మలచటం ద్వారా ఒక స్త్రీ పాత్రలను మరింత పదునుగా స్త్రీ సమస్యను విశ్లేషించిన తీరు ఒక స్త్రీ రచయిత్రికే సాధ్యమనిపిస్తుంది.

జానకి, శాంతి, విశాలాక్షి పాత్రల ద్వారా స్త్రీ సమస్యలతోబాటు వాటికి పరిష్కారాలు ఎంతవరకు వెదుక్కోగలరో, వాటిని ఎంతవరకు ఆచరణలోకి తేగలరో ఈ నవలా రచయిత్రి రంగనాయకమ్మ చక్కగా విశ్లేషణా త్మకంగా వివరించారు. జానకి సమస్య భర్త ప్రేమ. ఆమె భర్త నుండి ఆశించింది కాస్త ప్రేమ. కాస్తంత మెప్పు. దాని కోసం ఆమె ఎంతయినా కష్టపడగలదు. కానీ ఆమెకు అవి లభించలేదు. ఆమెకున్న అందం, ఆకర్షణ, శుభ్రత ఇవేమి అతనిని ఆకర్షించలేదు. ఆమెనెప్పుడూ ఆంక్షల్లో పెట్టాలనే చూస్తాడు. అవమానపరుస్తాడు. దుఃఖపెడితే గానీ తనొక నిజమైన భర్త అనుకోడు. భార్యను కొట్టడం, తిట్టడం, అబద్ధాలాడటం, అవసరాలకోసం నటించడం, స్త్రీలపట్ల చులకనభావం కల్గి ఉండటం, పరస్త్రీలతో సంబంధాలు ఇవన్నీ జానకి భర్తలో చూసింది. ఇన్ని దుర్గుణాలున్న భర్తతో విడిపోవటమే మంచిదనుకుంది. అదే తన సమ్యలకు పరిష్కారంగా భవించి భర్తను వదిలేసింది. పాత పద్ధతులను, ఆచార వ్యవహారాలను మానసిక సంఘర్షనతో ఎదుర్కొన్నది. కొత్త జీవితాన్ని నిర్మిం చుకోవాలనుకుంది. ఆమె చక్కని ఆలోచనలతో రహ దారిని నిర్మించుకుంటూ ముందుకు సాగాలనే ఆచ రణలోకి పూనుకుంది.

ఈ విధంగా తెలుగు సాహిత్యం స్త్రీకి ప్రాముఖ్యత నిచ్చింది. స్త్రీల సమస్యలు, అనుభవాలు విభిన్నంగా ఉంటాయి. కనుక వాటిని బట్టే ఆ స్త్రీలలో చైతన్యం కలుగుతుంది. వాటికి తగ్గట్టుగానే విముక్తి మార్గాలను

వెతుక్కుంటారు. ఇటువంటి ఆలోచనా కోణం వల్లే రంగనాయకమ్మ గారు జానకి, విశాలాక్షి, శాంత వంటి పాత్రలను వాస్తవానికి దగ్గరగా చిత్రించగలిగారు.

బానిసకు బినసనన్న గ్రహింపు కలగటమే బానిస విముక్తికి మొదటి మెట్టు అన్నలెనిన్ మాట ఇక్కడ వర్తిస్తుంది. ఇటువంటి ఆలోచనను స్పృహను స్త్రీలకు తెలియజేయటమే రచయిత్రి ఉద్దేశం కావచ్చు.

**ముగింపు :**

స్త్రీలను మరబొమ్మలుగా చేసే పురుషాధిక్య సమాజంలో స్త్రీలే చైతన్యవంతులై వారి సమస్యలను వారే పరిష్కారాలు సరియైన పద్ధతిలో వెతుక్కుంటూ అన్ని రంగాలలో పురుషునితో స్త్రీలు ఏ విధంగానూ తీసిపోరని నిరూపిస్తూ వారి మెరుగైన మనుగడ వైపే సాహితీవేత్తల మేథోమథనం జరగటం ఎంతో ఆవశ్యకం అని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**

1. చలం - శశిరేఖ
మైదానం
2. ఓల్గా - స్వేచ్ఛ
3. కొడవటిగంటి కుటుంబరావు - పంచకల్యాణి
4. డా॥ పి. శ్రీదేవి - కాలాతీత వ్యక్తులు
5. రంగనాయకమ్మ - జానకి విముక్తి
6. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి
7. విశ్వనాథ సత్యనారాయణ - ఏకవీర
8. అడవి బాపిరాజు - హిమబిందు
9. మాలతీ చందూర్ - హృదయనేత్రి
10. చిలకమర్తి లక్ష్మీనరసింహారావు - హేమలత
11. గురజాడ రచనలు - దిద్దుబాటు, కన్యాశుల్కం, కన్యక మొ॥
12. కందుకూరి జీవిత చరిత్ర, రచనలు
13. కాళ్ళకూరి నారాయణరావు - వరవిక్రయం మొదలైనవి.

★★★

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# మహాభారతము - మార్గదర్శనము

– పఠాన్ ఖాసిం ఖాన్, సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, ఆధునిక భారతీయ భాషలు,
ఆలిగర్హ్ ముస్లిం విశ్వవిద్యాలయం, ఆలిగర్హ్, ఉత్తరప్రదేశ్.

విశ్వశ్రేయఃకావ్యమ్ అని వాగనుశాసనుడు వక్కాణించెను. నన్నయ్య భట్టారకుడు జగద్ధితము కొఱకు మహాభారతమును ఆంధ్రీకరించెనని నడివెను. ఏతమ్మాలమున సర్వసమాజ హితము కొఱకు సాహిత్యమని అవగతమగుచున్నది. తద్విధా సాహిత్యములో భాతరమును ప్రధానముగ సంగ్రహించుట ప్రస్తుతము. ధర్మార్థకామమోక్షముల గురించి ఇందున్నదియే వేరొకదానియందున్నది. ఇందులేనిది మరొకదానియందు లేదని మహాభారతము నందు విరచితము. మానవుడు సాధించవలసిన పురుషార్థములకు మార్గదర్శనము మహాభారతమని సుస్పష్టము.

తిక్కన ధర్మమును గూర్చి ప్రధానముగా...

**ఒరులేమేమి యొనర్చిన**
**నరవరయప్రియము తనమనంబున కగుఁదా**
**నారులకునని చేయకునికి**
**పరాయణము పరమ ధర్మపథమలకెల్లన్**

ఇతరులేమేమి చేస్తే తమ కిష్టముందదో అని ప్రవచించెను. అవి ఇతరులకు చేయకుండుటయే పరమ ధర్మము. ఏతద్ధర్మము సర్వకాల సర్వదేశ సర్వవర్గ జనులకు సమనుష్ఠింపదగినది. ఈ సమనుష్ఠానైకముతో సర్వజని హితము సాధితమగునని సంవిదితము. బహుడు జాగ్రస్తమైన ఈ సమాజములోని సమస్యలకు భారతము ద్వారా పరిష్కారములను సూచించుటకు సాగించే ప్రయత్నమే ప్రస్తుత వ్యాసము.

పరమత సహనము క్షీణిస్తూ స్వమతదురభిమాన మధికమగుచున్నది. అట్టి అవసరమున మత సామరస్యార్థము మహాభారతము ప్రయత్నము చేయుచున్నది. ఆదికవి నన్నయ ఆంధ్రమహాభారతనాందీ శ్లోకములోనే త్రిమూర్తులను వారి సతులను వర్ణించి సర్వజన శ్రేయోకర్థము వారిని అర్థించి మతసామరస్యమును చాటెను. వీరశైవ వైష్ణవములు పెచ్చరిల్లినప్పుడు తిక్కన హరిహర నాథుని వర్ణించి మత ఘర్షనలను మటుమాయము చేయుటకు యత్నించెను.

ప్రస్తుత సమాజములో ప్రేమ పేరుతో సాగుచున్న మారణకాండకు మహాభారతములోని ప్రమద్వారారురుపుల ప్రణయ వృత్తాంతమునందు పరిష్కారములను పరిశోధిద్దాము.

స్థూలకేపడను మహర్షి నదీతీరములో ఒక అమ్మాయిని చూసి కృపావిష్టుడై సంతోషముతో ఆమెను తన ఆశ్రకమునకు తీసకొనివెళ్ళి పెంచి పెద్దచేసెను. ఆమెకు ప్రమద్వర అని పేరు పెట్టెను. ఆ ఆశ్రయము నందు ప్రమతి కుమారుడు రురువు ఆమెను చూసి మదనోపహతుడయ్యెను. అతడు తన స్నేహితుల ద్వారా తద్విషయమును తండ్రికి తెలియపరిచెను. ప్రమతి సహితం తన సుతుని కొఱకు ప్రమద్వరనిమ్మని స్థూలకేవుని అర్థించెను. స్థూలకేశుడు ప్రమద్వరను రురువునకిచ్చి పరిణయము చేయుటకు నిశ్చయించెను. వివాహమునకు కొన్నిదినములుండగా ఒకరోజు విధివశాత్తు సర్పము ఆమెను కాటు వేసెను. అసువులు బాసిన ఆమెను ద్విజవరులందరు వచ్చి చూడసాగిరి.

రురువు ప్రియసఖజని వీక్షించి శోకమగ్నుడై ఒంటరిగా గవానవనములోనికి వెళ్ళి విలపించుచుండెను. తాను ఆజన్మము నియబద్ధమైన జీవితము గడపినట్లనచో ప్రమద్వర బ్రతకాని ఆక్రోశించుచుండెను. దేవదూత వచ్చి

రురువు తన అర్థాయుష్షునొసంగినట్లయితే ప్రమద్వర బ్రతుకుతుందని వివరించును. వెంటనే రురువు తన అర్థాయుష్షునర్పించి ప్రమద్వరను బ్రతికించుకొని పరిణ యమాడును.

ఏతదుపాఖ్యానము నందలి కొన్ని ఘట్టములు మనకు మార్గదర్శకత్వము నెఱపుచున్నవి. అమ్మాయిల పోషణము భారముగా తలంచు దంపతలుకు స్థూలకేశ మహర్షి ఆదర్శప్రాయుడు. ప్రమద్వరను ప్రేమించిన రురువు తద్విషయమును స్వయముగా తన తండ్రికి తెలియ జేయక తన మిత్రుల ద్వారా తెలియజేస్తాడు. రురువు తండ్రియే తన పుత్రునకు ప్రమద్వరనిమ్మని అర్థించెను. కాని రురువు స్వయముగా తన ప్రణయమును గూర్చి ప్రమద్వరకు ప్రవచించడు. తగిన వరుడు లభించిన తదుపరి తరుణీ పరిణయమును గూర్చి తడవు చేయక స్థూలకేశుడు వెంటనే వివాహ నిశ్చయము చేయుట జరిగినది.

మరణించిన ప్రమద్వరను పరికించిన రురువు పలు వురి ఎదుట రోదించక ఏకాంతముగ కీకారణ్యములో శోకిస్తాడు. పరమాత్ముని ప్రార్థించినప్పుడు తన నియమ బద్ధ జీవితమును నిబంధనగా ఉంచి ప్రమద్వరకు ప్రాణప్రదానము చేయమని వేడుకొంటాడు. తన అర్థా యుష్షును అర్పించి ప్రయణవతిని బ్రతించుకొని అర్థాంగిని చేసుకొంటాడు. ఈ వృత్తాంతంలో ప్రధానముగా గమనించ వలసినవి ప్రాణసఖి ప్రాణార్థము రురువు ఆత్మార్థా యుష్షును సమర్పించుటము. ప్రేమించకపోతే ప్రాణం తీస్తాననటము ప్రస్తుత సమాజములో బహుళంగా కన్పి స్తుంది. ఇట్టి ప్రవృత్తి కలవారికి ప్రకృతోపాఖ్యానము ప్రబో ధము చేయుచున్నది.

వ్యక్తి తన దురాలోచనలను, దురాలోకములను నియంత్రించుటకు ప్రబల సాధనము పరిణయము. వ్యభిచారాన్ని వారించటానికి, సదాచారణను సమృద్ధిగా వించటానికి, వ్యక్తిశాంతి నుండి విశ్వశాంతిని వృద్ధి చేయటానికి వివాహ వ్యవస్థ సర్వసమాజానికి సమ్యగవస్థ. నేడు వ్యభిచారము విస్తరిస్తుంది.

పరదారగమనమును గూర్చి తిక్కన –

**పరదారగమునమెప్పుదు**
**పురుషునకది యెల్లపాపములకంటె నరే**
**శ్వరవరయాయుస్సంక్షయ**
**కరంబు తద్వర్జనంబు కడుమేలయ్యన్** అని

ప్రవచించెను.

ఆయుస్సంక్షయకరమైన ఎయిడ్స్ వ్యాధికి మూల మిందుక్తము. పరదారయే కాదు పరస్త్రీ సంగమము సహితము పరిత్యజించదగినది.

మహాభారతము సప్తవ్యసనముల గూర్చి..

**వెలది, జూదంబు, పానంబు, వేట, పలుకు**
**ప్రల్లదంబును, దండంబుపరుసదనము**
**సొమ్మునిప్రుయోజదముగవమ్ముసేత**
**యనెడు సప్తవ్యసనములజనదుగతుల**

అని మహోపదేశము చేయుచున్నది.

ప్రస్తుత సమాజములో జూదము, పానము సమధికమై సమ్మానముగా సంగ్రహితమై సర్వనాశనము గావించు చున్నది. జూదము వలన ధన, మాన, దార, సోదర, మాతృ, మిత్ర ప్రభృతులకు కలిగన సంకట స్థితులకు మహాదృష్టాంతము మహాభారతము. పలుచోట్ల భారతము నందు జూదపానములు రెండిటిని కలిపి ప్రవచించుట జరిగినది.

పరసతీ సంగమము గూర్చి సుదేష్ణకీచకునితో...

**ఆయురైశ్వర్య కీర్తుల నపహరించు**
**పరసతీసంగమము ధర్మపథము నందు**
**బరగువారలు పరిహరింపగ గనియు**
**వినియుదెలియవె యిది దుర్వివేకమగుట**

అని హెచ్చరించుచున్నది.

ధర్మవర్తనులను కని, విని తెలుసుకోవలసిన విష యాలు చాలా ఉంటాయి. అన్ని విషయాలు అనుభ వించియే అవగతము చేసికోవలసిన అవసరమే లేదు.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

పాము కాటు, పిడుగుపాటు ప్రభృతులు కనివిని తెలిసికోవలసినవి. ఇట్లే దురభ్యాసములు.

పరిసరముల ప్రభావమునకు పలువురులోనగుట బహుసాధారణము. మహాశాంతులైనవారు. జితేంద్రియులైనవారు సహితము మిక్కిలి ఏకాంతములో సతుల గోష్ఠితో చిత్తచలనము పొందుతారు. అందువలన సతుల గోష్ఠికాదు. సజ్జనగోష్ఠి కావాలి. జ్ఞానుల చరితలను నేర్చుకొనుచు, సజ్జనుల గోష్ఠియందు ఉండి ఏకాగ్రతతో ధర్మము తెలిసికొనుచు, తెలిసికొన్నది మరచిపోకుండా సమంజస బుద్ధితో ఆచరిస్తుండాలి. నేటి సమాజంలో ఈ సూక్తుల ఆవశ్యకత ఎంతైనా యున్నది.

చరవాణులతో, నెట్‌సెంటర్లలో ఏకాంతంలో ఏకాగ్రచిత్తుతో సతులగోష్ఠి పురుషులకు సర్వసాధారణమై సమధికమగుచున్నది. ఏతమ్మూలమున మనశ్శాంతి మఱుగై మనోవాంఛలు మిక్కుటమై మానభంగాలు ప్రళయ తాండవము చేస్తూ మానవత్వం మసి అయిపోతుంది. కావున మానవులు సజ్జనగోష్ఠులలో సమయమును వెచ్చిస్తూ, సద్భావాలను పెంపొందించుకుంటూ, సహానుభూతులను పొందుచూ సచ్చిదానందమను పంచుతూ, చిత్తశాంతిని సాధించుచూ, విశ్వశాంతిని వర్ధిచేయుచూ విశ్వశ్రేయస్సుకై పాటుపడాలి.

శరణాగతరక్షణము మానవధర్మమునకు మకుటాయమాను. దీని అత్యావశ్యకతను తిక్కన ఆడపావురము ద్వారా...

**శరణము చొచ్చినందగఁబ్రసన్నతఁగొకొని రక్షణంబు సా**
**దరముగఁజేయుట త్యధికధర్మముగా బుధకోటి చెప్పు నీ**
**వరసిమహార్తుతీని శరణాతగు నోపినభంగి నాపదం**
**బొరయక యుండఁజేయము ప్రభాతపుసీతునగొంకు పోమెడున్**

అని పల్కించి మానవులకు మహోపదేశము గావించుచున్నాడు.

కిరాతబంధితురాలైన స్త్రీ కపోతము తన ప్రాణసఖునకు చేస్తున్న ప్రబోధమిది. ఆ మగసావురము కూడ సత్యుపదేశానుసారము మంట రాజేసి బోయవాని చలిబాధను, ఆ మంటలో తనను తాను అర్పించుఒకిన అతని ఆకలిమంటను తొలగించెను. శరణాగతరక్షణము తుదకు ఆత్మార్పణము ద్వారా సహితము కరణీయమని మహాభారతమహద్బోధము.

కుల, మత, వర్గ, వర్ణ, ఆత్మ, పర, మిత్ర, శత్రు, లింగ, ప్రాణి, భాష, ప్రాంత, స్వదేశ విదేశాది భేదాలు లేకుండ ఎవరినైనను రక్షించుట సద్ధర్మపరుల కర్తవ్యమనతగును. మానవ సేవయే మాధవసేవ అన్నారు మహాత్ములు కాని ప్రాణిసేవయే పరమాత్మసి సేవయనుట పరమోత్తమము.

"శరణమని వచ్చిన భీకర శత్రువునయిననూ ప్రేమతో కాపాడవలయును. ఇది కరుణాపరుల తెఱంగు. స్థిరముగా దీనికే ధర్మములు కూడా సరిపోవు". అనేది భారతోక్తి. ప్రస్తుత భారతదేశ పరిస్థితులకు భారతసూక్తి దిశానిర్దేశము చేయుచున్నది.

'సత్యంవద ధర్మం చర' అను తైత్తరీయొపనిషత్తులోని ప్రవచనములు పాటించువారికి శ్రేయోరక్షణములు చేకూర్చును. 'ధర్మోరక్షతిరక్షితః' అని ఆర్యోక్తి. ఇట్టి త్యధర్మములను గూర్చి సంధ్యర్థం విచ్చేసిన సందర్భంలో శ్రీకృష్ణుడు..

**సారపుధర్మమున్ విమలసత్యముఁ బాపముచేతఁబొంకు చేఁ**
**బారముఁబొందలేక చెడఁబాతిన దైనయవస్థదక్షులె**
**వ్వారలుపేక్ష చేసిరది వారల చేటగుఁగాని ధర్మని**
**స్తారకమయ్యు సత్యశుభదాయకమయ్యును**
**దైవముండెడున్**

అని ధృతరాష్ట్రునికి చేసిన ప్రబోధమిది.

సతతము, సర్వజనులు నిశ్చయముగా సమనుష్ఠింపవలసిన సదోభధమిది. ఏతద్వ్యవస్థలోని చెడబాఱుతున శ్రీన అవస్థలను ఆలోకించ మనకెందుకులే అని ఉపేక్షిస్తే తన్మూలమున మనకే కీడు కలుగుతుంది. మనము ప్రయాణిస్తున్న నౌకకు క్రింది భాగములోని వారు రంధ్రము చేస్తుంటే పై అంతస్థులలోని వారు మనము పైన ఉన్నాము కదా అని వారిని వారించకుండా ఉపేక్షిస్తే

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

నౌకలోని మనమందరమ మునిగిపోతామని సదవగాహ నను కల్గిస్తుంది సనాతనమైన ఇస్లాంధర్మము. ఏ తదార్థర్మానుసారము రక్షిత్ అనునది రతివిధములని అవగతమగుచున్నది. కార్యదక్షత ఉంటే దురవస్థలను చేతితో అడ్డుకోవాలి. లేదా వాగ్దక్షత ఉంటే వాక్కుతో వారించాలి. అదీ లేకపోతే చివరిగా చిత్తములోనరైనా చెడ బాఋతున్న అవస్థను గురించి చింతించాలి. దీనిని మనో దక్షత అనవచ్చును.

జగద్ధితమును కాంక్షించు సాహిత్యము సహితము సమాజములోని దురవస్థలను రూపుమాపుటకు సర్వవిధ ప్రయత్నములు చేయదగును. అప్పుడు విశ్వశ్రేయస్సు చేకూరును. జగద్ధితము చాలా విస్తృత పరిధి కలది. ఇందులో శ్రామికులు, కార్మికులు, స్త్రీలు, పురుషులు, దళితులు, అల్పసంఖ్యాకులు, కర్షకులు, స్వదేశీయులు, విదేశీయులు సర్వజన సముదాయములు పరిగణితమగును. విశ్వంలో ఏవర్గానికి హితము చేకూరక పోయిననూ ఆ వర్గముద్యమిస్తుది. తదుద్యమి ప్రభావముతో తత్సాహిత్యముద్భవిస్తుంది. ఉదాహరణకు స్త్రీవాదము, దళితవాదము, ముస్లిం వాదము మొదలైనవి. అందువలన ఏవర్గ హితమును నిర్లక్ష్యము చేయక సర్వజగద్ధితమును సాధించు సత్సాహిత్యము ప్రభవించాలి. అప్పుడది సార్వజనికము సార్వకాలికమగుననుట సత్యసమీచీనము.

★★★

# ప్రపంచీకరణ నేపథ్యంలో తెలుగు భాష

– డా॥. వెంకటరామయ్య గంపా

నేడు భాషాభిమానులకు, భాషావేత్తలకు భాషపట్ల జాగురూకత, చైతన్యం ఎక్కువగా కనిపిస్తుంది. భాష పట్ల ఇంత జాగురూకత రావడానికి ప్రధాన కారణం ప్రపంచీ కరణ. ఇది భాషపై కూడా ప్రభావం చూపుతున్నది. ప్రపంచీకరణకు భాషకు ఉన్న సంబంధం ఏమిటి? అనేది ముఖ్యమైన ప్రశ్న. ఇంతకు ముందే చెప్పుకున్నట్లు ప్రపంచీకరణ ముఖ్య లక్షణం వ్యాపారం. బహుళజాతి సంస్థలు తమ వస్తువులను ప్రపంచ వ్యాప్తంగా అమ్ము కోవడానికి ఒక ప్రపంచ భాష అవసరం. ఆ భాష ఆంగ్లం. అందుకోసం ఆంగ్ల భాషను అందరి దగ్గరకు తీసుకెళ్ళాలి. అందుకు అవకాశాలను సృష్టించాలి. ఈ నేపథ్యంతో ప్రారంభమైనటువంటిదే ఆంగ్ల భాషా వ్యామోహం. ఆంగ్లేయుల కాలం నాడు బీజ ప్రాయంగా ఉన్న ఆంగ్ల భాషా వ్యామోహం ప్రపంచీకరణ ప్రవేశంతో పతాకస్థాయికి చేరుకుంది. అక్షరాస్యుడు, నిరక్షరాస్యుడు అనే భేదం లేకుండా అందరూ ఆంగ్లభాష పట్ల వ్యామోహం కలిగి వున్నారని భాషాభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో గత రెండు శతాబ్దాల కాలంలో ప్రాంతీయ భాషాభిమానులు వారి భాషల పరిరక్షణ కోసం తీవ్రంగా ఉద్యమాలు చేస్తున్నారు. దానికి కారణం ప్రాంతీయ భాషల్లో భాషా పరిరక్షణ చర్యలు తీసు కుంటున్నవారికి తమిళులు ఆదర్శప్రాయులని పేర్కొం టున్నారు. తక్కిన ప్రాంతీయ భాషల వారు కూడా తమిళు లను అనుకరించడానికి ప్రయత్నిస్తున్నారు. తెలుగు భాషాభిమానులు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, తెలుగు భాషా దినోత్సవం నాడు తెలుగు భాష సంరక్షణకు తీసుకోవలసిన చర్యల గురించి పలు సదస్సులు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొంత మంది తెలుగు భాష ఆంగ్లభాషా ప్రభావం వలన అంతరించి పోయే అవకాశం ఉందని వాదిస్తున్నారు. వీరి వాదన ప్రకారం తెలుగు భాషకు అతి తక్కువ కాలంలోనే ప్రమాదం పొంచి ఉంది. తెలుగు చదువుతున్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతూ ఉంది. భాషలో కొన్ని పదాలు పూర్తిగా ఆంగ్లంలోనే ఉన్నాయి. వాటికి తెలుగు పదాలు లేవు. పిల్లలు తమ ఇంట్లో కూడా తెలుగు మాట్లాడటం మానేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆంగ్ల భాషా మాధ్యమాన్నే ప్రోత్సహిస్తున్నారు. దీని వలన క్రమంగా తెలుగు భాష కనుమరుగవుతుందనే వాదన వినిపిస్తుంది.

ఈ నేపథ్యంలో తెలుగు భాష స్థితి ఎలా ఉంది? అనే విషయాన్ని ఒకసారి పరిశీలించాలి. గతంలో భారతదేశంలో హిందీ తరువాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగు. కానీ ఆసియాలో అత్యధికులు మాట్లాడేవారి భాషలో తెలుగు స్థానం ఏడు. ప్రపంచ భాషల్లో ఎక్కువ మంది మాట్లాడేవారిలో తెలుగు స్థానం పద్నాలుగు. భాషకు సంబంధించిన వాస్తవాలను గమనిస్తే ఒక భాష మనుగడ అనేది ఆ భాష మాట్లాడేవారిపై ఆధారపడి ఉంటుంది. ఆ విధంగా చూసినప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా ఎనిమిది కోట్లా నలభై ఆరు లక్షలు. తెలుగేతర ప్రాంతాల్లో తెలుగు భాష మాట్లాడేవారి సంఖ్య దాదాపు నాలుగు కోట్లకుపైగానే ఉంటుందని అంచనా. ఆ లెక్కన తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య దాదాపు పన్నెండు కోట్లకుపైగానే ఉంటుంది. ప్రపంచంలో పన్నెండు కోట్లకుపైగా జనాభా ఉన్న దేశాలు పది మాత్రమే ఉన్నాయి. ఇంత మంది ప్రజలు మాట్లాడే భాషకు ఇతర భాషల నుంచి ప్రమాదం ఉందని చెప్పటం కొంత ఆలోచించవలసిన విషయం. 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క అక్షరాస్యత 72.5%. ఇది అధికార లెక్కల ప్రకారం ఉన్న అక్షరాస్యత. ఇందులో

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

కేవలం సంతకం తప్ప రాయటం, చదవటం రానివారు దాదాపు 10%పైగానే ఉంటారు. ఈ విధంగా దాదాపు ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత 60% కంటే కొంచెం ఎక్కువగా ఉంటుంది. అంటే 40% నిరక్షరాస్యులకు తెలుగు తప్ప మరొక భాష తెలియదు. ఇక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జనాభా అయిదు కోట్ల అరవై మూడు లక్షలుకాగా, పట్టణ జనాభా రెండు కోట్ల ఎనభై మూడు లక్షలు. దాదాపు 75% విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లోనే చదువుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసిస్తున్నప్పటికీ వారి పరీక్షలు తప్ప తక్కిన చదువంతా తెలుగులోనే ఉంటుంది. ఇక పట్టణ ప్రాంతాల్లో చదువుతున్న వారు 25% విద్యార్థులు. వీరు ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నప్పటికీ పదవ తరగతి వరకు తెలుగు తప్పనిసరిగా చదవాలి. సి.బి. యస్.సి.లో కూడా తప్పనిసరిగా మూడు భాషలు చద వాలి. వాటి నుంచి తెలుగును కూడా ఎంచుకోవచ్చు. అంటే తెలుగు భాషను విద్యార్థి తప్పనిసరిగా చదివే అవ కాశం ఉంది. ఈ విధానాల వలన తెలుగువాడైన ప్రతి విద్యార్థి తెలుగు చదవటానికి, రాయటానికి అవకాశం ఉంది. ఈ విధానాల వలన ప్రస్తుత తెలుగు భాష స్థితి తక్కిన భాషలకంటే కొంత మెరుగ్గానే ఉంది. అయితే విద్యార్థుల్లో తెలుగువాడకం కొంత తగ్గింది. ఆంగ్ల పదాలు కొన్ని పూర్తిగా వాడుకలోకి వచ్చాయి. ఒక భాష నుంచి మరొక భాషలోకి పదాలు ప్రవేశించడం అనేది సహజం. ఒక భాషలో ఉన్న ఒక పదానికి ఇతర భాషల్లో సమానార్థకం లేనప్పుడు ఇతర భాషల వాళ్ళు మూల భాషా పదాన్నే వాడుతున్నారు. అధికార భాషా సంఘం వారు కూడా తెలుగులో పదాలు లభించనప్పుడు ఆంగ్ల పదాలను యథాతథంగా తెలుగులిపిలోనే రాయవచ్చునని పేర్కొన్నారు. ఆ విధంగా చాలా ఆంగ్ల పదాలు తెలుగులో వాడుతున్నారు. భాషా పండితులు చాలా ఆంగ్ల పదాలకు తెలుగులో సమానార్థక పదాలను సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ పదాలను కొన్ని పత్రికలు జన వ్యవహారంలోకి తీసుకొచ్చే ప్రయత్నమూ చేస్తున్నాయి. గత్యంతరంలేని సమయంలో ఆంగ్ల పదాలను యథా తథంగా వాడుతున్నారు. ప్రస్తుతం తెలుగు భాషలో కొన్ని వేల సంఖ్యలో ఇతర భాషల నుంచి వచ్చిన పదా లున్నాయి. తెలుగులో ఉన్న పదాల్లో సంస్కృతం వాటా 60% పైగానే ఉన్నట్లు భాషాశాస్త్రవేత్తలు నిరూపిం చారు. సంస్కృత పదాలు లేకుండా ఒక్క వాక్యం కూడా రాయలేం. కాబట్టి తెలుగులో సమానార్థకాన్ని సృష్టించలేని ఆంగ్ల పదాలను యథాతథంగా వాడటం వల్ల తెలుగు భాషకు వచ్చిన ముప్పేమి లేదు.

భాష వ్యాప్తి యొక్క పురోగతి లేదా తిరోగతి అనేది ఆ భాషలో వచ్చే సాహిత్య రచనలపై కూడా ఆధారపడి ఉంటుంది. శతాబ్దాల కాలం వరకు ఒకటి రెండు తెలుగు రచనలు మాత్రమే చలామణిలో ఉన్నాయి. అతి తక్కువ మంది పాఠకులు మాత్రమే ఉన్నారు. సాహిత్య రచనల సంఖ్య క్రమంగా పదుల సంఖ్యలో పెరగడానికి కొన్ని శతాబ్దాల కాలం పట్టింది. పాఠకుల సంఖ్య కూడా చాలా కొద్దిమందికే పరిమితమై ఉండేది. కానీ ప్రస్తుతం తెలుగులో ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో సాహిత్య రచనలు వెలువడుతున్నాయి. కొన్ని వేల సంఖ్యలో సాహిత్య పాఠకులు ఉన్నారు. ఈ గణాంకాల ద్వారా ప్రస్తుత తెలుగు భాష పురోగతి తెలుస్తుంది. నాడు కొద్ది మంది మాత్రమే తెలుగు భాషా సాహిత్యాలను అభ్యసించేవారు. కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పద హైదుకు పైగా విశ్వవిద్యాలయాల్లో తెలుగు ఎం.ఎ. పాఠ్యాంశంగా ఉంది. ప్రతి విశ్వవిద్యాలయంలో సగటున వందమంది విద్యార్థులు ఉన్నారు. ఈ లెక్కన సంవత్స రానికి పదహైదు వందల మంది విద్యార్థులు తెలుగును విశ్వవిద్యాలయ స్థాయిలో చదువుతున్నారు. ఇంతకు పూర్వం ఉన్న తెలుగు విద్యార్థులతో పోలిస్తే ఈ సంఖ్య చాలా ఎక్కువనే చెప్పాలి.

పై అంశాల వలన తెలుగు భాష స్థితి స్పష్టమవు తుంది. కానీ మరి కొంతమంది అభిప్రాయం ప్రకారం

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

తెలుగు భాష స్థితి కొంతవరకు ప్రమాదంలో ఉంది. అంటే తెలుగు భాష గమనం ఆంగ్లంవైపు పయనిస్తుంది. భాష అభివృద్ధి అనేది ఆయా భాషా సంబంధీకులపై ఆధారపడి వుంటుంది. ఒక భాష వ్యాప్తిలో ఆయా భాషా సంబంధీకులు పలు పాత్రలు పోషిస్తున్నారు. విద్యనభ్యసించే విద్యార్థులుగా, భాషను బోధించే ఉపాధ్యాయులుగా, ఆ భాషకు చెందిన ప్రజలను పాలించే పాలకులుగా... ఇలా పలు విధాలుగా కొనసాగుతున్నారు. ఏ భాష అయినా కొనసాగాలంటే వీరందరు భాష మనుగడకు అవసరమైన చర్యలు చేపట్టాలి.

## తెలుగు భాష గమనం ఆంగ్లంవైపుకు కాకుండా ఉండటానికి చేపట్టవలసిన చర్యలు :

**తెలుగు అధ్యాపకుల బాధ్యత :**

ప్రస్తుతం పదవ తరగతి వరకు తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులకు తెలుగు చదవటం, రాయటం సరిగా రావటం లేదు అనే పరిస్థితి నెలకుని ఉంది. అందుకు కారణం ఏమిటి? అనే విషయాన్ని అందరూ ఆలోచించాలి. విద్యార్థులు తెలుగు సరిగా చదకపోవటం వలన వారికి తెలుగు రావటం లేదా? లేక తెలుగు పాఠాలు బోధించే ఉపాధ్యాయులు సరిగా చెప్పక పోవటం వలన విద్యార్థులకు తెలుగు సరిగా రావటం లేదా? అని ఆలోచించాలి. ఒక విద్యార్థి లేదా కొంత మంది విద్యార్థులు తెలుగు సరిగా రాయటం, చదవటం లేదంటే అది విద్యార్థుల తప్పు. కానీ అధిక శాతం మంది విద్యార్థులకు తెలుగు చదవటం, రాయటం రావడం లేదంటే అది తెలుగు నేర్పే ఉపాధ్యాయుడి తప్పు. పదవ తరగతి తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థుల్లో తక్కిన పాఠ్యాంశాల్లో పాసై తెలుగు మాత్రమే ఫెయిల్ అయినవారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ఇందుకు కారణాలు చాలా ఉన్నాయి. కొంతమంది విద్యార్థులకు తెలుగు పాఠ్యాంశం అంటే భయం. ఇందుకు కారణం ఉపాధ్యాయులే. ఇప్పటికీ చాలామంది తెలుగు ఉపాధ్యాయుల దృష్టిలో తెలుగు పాఠ్యాంశం అంటే తెలుగు పద్యాలు మాత్రమే అనే భావన ఉంది. వారి దృష్టిలో విద్యార్థులకు తెలుగు నేర్పడమంటే తెలుగు పద్యాలను కంఠస్థం చేయించడమే. తెలుగు పద్యాలను తప్పులు లేకుండా రాస్తేనే విద్యార్థులకు మంచి మార్కులు వేస్తారు. తక్కిన పాఠ్యాంశాలు చదవడానికి ఇబ్బంది ఉండదు. పూర్తిగా ప్రతి అక్షరాన్ని కంఠస్థం చేయవలసిన అవసరం ఉండదు. సమాధానాలలో ఒకటి రెండు విషయాలు గుర్తుకు రాకపోయిన సమాధానాన్ని పూర్తిచేయవచ్చు. మార్కులూ వస్తాయి. కానీ తెలుగు పద్యంలో ఏ ఒక్క అక్షరం తప్పు పోయినా పూర్తి పద్యాన్ని తప్పుగా గుర్తించి తక్కువ మార్కులు ఇచ్చే ఉపాధ్యాయులు నేటికీ ఉన్నారు. దీని వలన చాలామంది విద్యార్థులు తెలుగు పాఠ్యాంశాన్ని కాదని సంస్కృతమో లేక హిందీనో తమ ద్వితీయ భాషగా ఎంచుకుంటున్నారు. కొన్ని చోట్ల తెలుగు ఉపాధ్యాయులే లేనటువంటి పరిస్థితి కూడా ఉంది. మరికొన్ని చోట్ల కొంతమంది తెలుగు ఉపాధ్యాయులు తెలుగును ప్రత్యేకంగా చెప్పేదేముంది? అని చెప్పి విద్యార్థులకు గైడ్ ఇచ్చి చదువుకోమని చెప్పేస్తున్నారు.

**తల్లిదండ్రుల పాత్ర :**

పిల్లలకు భాషను నేర్పే గురువులు తల్లిదండ్రులే. ప్రతి కుటుంబం వారి మాతృభాషలోనే ఇంట్లో మాట్లాడుకుంటారు. ఈ విధానం వలన పిల్లలు తెలుగు మాధ్యమంలో చదవక పోయినా తెలుగు మాట్లాడటం వస్తుంది. తెలుగు మాట్లాడటం రాని పిల్లల కంటే మాట్లాడటం వచ్చిన పిల్లలకు ఆ భాషలో చదవటం, రాయటం నేర్పించడం చాలా సులభమవుతుంది. ఈ రోజు పిల్లలు ఏ ప్రాంతంలో ఉన్నా తల్లిదండ్రులే వారి పిల్లలకు తెలుగులో చదవటం, రాయటం వచ్చేవిధంగా తెలుగును నేర్పించవచ్చు. వారికి భాషమీద పట్టు వచ్చేంత స్థాయిలో తెలుగును నేర్పవలసిన అవసరం లేదు. తెలుగు పత్రికలు చదవగలిగే స్థాయిలో పిల్లలకు తెలుగు నేర్పితే చాలు. కొన్ని పత్రికలు చాలా చక్కటి తెలుగును వాడుతున్నాయి. కానీ కొంతమంది తల్లి

దండ్రులు తమ పిల్లలకు ఆంగ్లం తొందరగా నేర్పించాలనే భావనతో పిల్లలతో ఆంగ్లంలోనే మాట్లాడుతున్నారు. పిల్లలకు మాతృభాషను నేర్పించకపోవటం వలన వారు భాషకు మాత్రమే కాక ఆ భాషకు సంబంధించిన సంస్కృతికి దూరమవుతున్నారు. దీని వలన భవిష్యత్‌లో పిల్లలకు తమ సంస్కృతికి దూరమయ్యామనే భావన కలుగుతుంది. ఈ భావనను తొలగించడానికి తెలుగేతర ప్రాంతాల్లో స్థిరపడినవారు తెలుగు సంస్కృతి సంప్ర దాయాల పరిరక్షణ పేరుతో తెలుగు సంఘాలను స్థాపించి, వారి పిల్లలకు తెలుగు భాషను, సంస్కృతిని పరిచయం చేస్తున్నారు.

## పత్రికలు/ ప్రసార సాధనల పాత్ర :

1838 ప్రాంతాల్లో ప్రారంభమైన పత్రికల భాషకు, నేటి పత్రికల భాషకు ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది. గ్రాంథిక భాషలో పత్రికా రచన ప్రారంభమైనప్పటికీ తరువాత శిష్టవ్యావహారికంలో పత్రికా రచన కొనసాగింది. ప్రస్తుతం అన్ని ప్రాంతాల వారికి అర్థమయ్యే భాషలో పత్రికా రచన కొనసాగుతూంది. దానికే మన వాళ్ళు ప్రామాణిక భాష అని పేరు పెట్టారు. ప్రస్తుతం పత్రికలన్నీ అందరికీ అర్థమయ్యే భాషలోనే రాస్తున్నాయి.

ప్రస్తుతం పత్రికల ద్వారా భాష కొంత స్థిర రూపాన్ని పొందుతున్నది. కానీ దృశ్యమాధ్యమాల వలన భాషకు ప్రమాదం ఏర్పడుతున్నది. దృశ్యమాధ్యమాలు కేవలం సమాచారాన్ని మాత్రమే ఇవ్వడం లేదు. ఇది ఒక కొత్త భాషను సృష్టిస్తున్నాయి. వివిధ ఛానళ్ళలో సగం తెలుగు సగం ఆంగ్లంతో కూడిన భాషను మాట్లాడుతున్నారు. ఈ భాష వలన ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న సంభాషణ సంస్కృతి మారిపోతున్నది. ఈ పద్ధతి వ్యక్తుల మధ్య కృతక సంభాషణను అలవాటు చేస్తుంది. నడక అంటే క్యాట్‌వాక్ అని ఫ్యాషన్ రంగంలోని వ్యక్తులు అనుసరించినట్లు భాష అంటే టీ.వీ.లో వచ్చేది అనే పరిస్థితులు నెలకొన్నాయి. భాషలో ఉన్న యాస, మాండలికాలన్నీ కూడా కను మరుగవుతున్నాయి. ఛానెల్ ఉపయోగించే భాష కొన్ని కోట్లమందిపై ప్రభావం చూపుతుందనే విషయాన్ని ఛానెల్ యజమానులు గమనించాలి.

## ప్రభుత్వం చేపట్టవలసిన కార్యక్రమాలు :

ప్రభుత్వం అధికార భాషా సంఘాన్ని స్థాపించి ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగు అమలుకు కృషి చేస్తున్నప్పటికీ భాషను వ్యాప్తి చేయటంలో తగినంత ముందుకు వెళ్ళలేదని చెప్పవచ్చు. 1988 - 89 ప్రాంతంలో తెలుగు భాష ప్రభుత్వ కార్యాలయాల్లో అమలుకు పలు చర్యలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఆంగ్ల, హిందీ భాషల్లో ప్రావీణ్యత అనేది తప్పనిసరి చేసింది. హిందీ భాష వ్యాప్తికోసం పలు చర్యలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యకలాపాలన్నీ తెలుగులో జరగాలని చెప్పారు. కానీ నేటికీ ముఖ్యమైన ప్రభుత్వ కార్యకలాపాలన్నీ ఆంగ్ల భాషలోనే జరుగుతున్నాయి.

★★★

# హరికథా సాహిత్యం - సామాజిక ధృక్కోణం

- చల్లా నరేందర్, తెలుగు టి.పి.టి., హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

## పరిచయం :

సమాజానికి, సంసకృతికి నిజమ ట్కన దర్పణం సాహిత్యం. సాహిత్యం వెలసింది సమాజం కోసమే. అయితే ఈ సాహిత్యం కేవలం ఉపదేశమే కాకుండా , ఆనందానికి కూడా అందిస్తుంది. అందుకే లలిత కళలలో పర మోత్కృష్టమైన స్థానాన్ని సాహిత్యం సంపాదించుకుంది. అలాంటి సాహిత్యం నేడు ఎంతో విశాలమైన పరిధిని పొందింది. సాహిత్యం భిన్న రూపాలతో విభిన్న ప్రక్రియ లతో కూడుకుని తెలుగు సాహిత్యాన్ని మరింతగా పరిపుష్టం చేసింది. ఇన్ని ప్రక్రియలతో కూడి ఉన్న సాహిత్యంలో 'హరికథ' అనే ప్రక్రియ ద్వారా సమాజానికి కలిగే ప్రయో జనం, సామాజిక ధృక్కోణం గురించి ఈ పరిశోధన పత్రంలో వివరించడమే ఈ వ్యాస ముఖ్య ఉద్దేశ్యం.

## ప్రస్తావన :

సమాజ శ్రేయస్సు, సర్వజన ప్రయోజనము, సకల జనాకర్షకము, నవరసభరితము, తౌర్యత్రికము , ఏకపాత్ర ఆశ్రయము అయిన హరికథా గానం విశిష్ట కళ. వినూత్న ప్రక్రియ. సంగీత, సాహిత్య, నృత్య, నటన మున్నగు లలిత కళల సమాహారం మరియు ఉత్కృష్ట కళారూప విశేషము హరికథాగానము. భగవంతుని కథాగానము హరికథలో ఉంటుంది. భక్తిని భక్తిలో అనురక్తిని కల్పించ గల ప్రక్రియా విశేషము ఈ హరికథ. ఆధ్యాత్మిక, ధార్మిక, నైతిక, సాంఘిక విలువలెన్నో ఈ ప్రక్రియలో ఇమిడి ఉన్నాయి.

ఒకప్పుడు కేవలం భగవత్కథలకు మాత్రమే పరిమిత మైన ఈ హరికథ ఇప్పుడు ఒక విస్తృతమైన పరిధిని ఏర్పరచుకున్నది. భగవత్కథల నుంచి భక్తుల చరిత్రలు అక్కడినుంచి దేశనాయకుల జీవిత గాథలు క్రమగా ఆద ఈనాటి ఎన్నో సామాజిక సమస్యలను కూడా ఇతివృత్తా లుగా చేసుకుని హరికథలుగా ప్రచారం చేయవలసిన ఆవవ్యకత ఉందని కవులు కథకులు భావించి ప్రబల ప్రచార సాధనంగా వినియోగిస్తున్నారు.

"HariKatha kalakshepam is a divine service. It is the right it means of adult education inculcating the genuine spirit of discipline amongst the younger generation with devotion to the Lord" అని ఈ ప్రక్రియ సాంఘిక పారమార్థిక ప్రయోజకంగా కూడా చెప్పబడింది.

### విషయం : హరికథ -సామాజిక దృక్కోణం

సాహిత్యం అనేది సమాజాన్ని పూర్వరంగంగా గ్రహించి ఈ పరిధిలో సృష్టించబడుతుంది. అలాంటి సాహిత్యం సర్వసమృద్ధం, సుసంపన్నం కూడా. "కాదేది కవితకనర్హం" అని శ్రీశ్రీ చెప్పినట్లు ఏదైనా విషయాన్ని హృదయాన్ని హత్తుకునేలా, హృదయాన్ని కదిలించేలా చేయగల సత్తా సాహిత్యానికి ఉంది. ఇలాంటి సాహిత్యాన్ని ఆధారంగా చేసుకుని హరికథ ఉంటుంది. హరికథను హరి కథకుడు తాను ప్రతిపాదించదలచిన విషయాన్ని సామాజికుల ముందు ఉంచడానికి ప్రయత్నిస్తాడు. సామాజికులు మెచ్చేలా వారికి నచ్చేలా అందించే ప్రయ్నతం చేయాలంటే అందుకు సాహిత్యాన్ని వారధిగా చేసుకుని తీరాలి. అప్పుడే సత్ఫలితాన్ని ఇవ్వగలుగుతుంది.

ఒకనాటి హరికథ కేవలం జీవనోపాధికి ఆధారం మాత్రమే. కానీ ఈనాడు అలా కాదు. ఆధ్యాత్మిక తత్వాన్ని అందించడంతోపాటు సామాజిక ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. హరికథను భారతీయ గొప్ప సంస్కృతికి పట్టు కొమ్మగా భావించవచ్చు. సంస్కారవంతమైన మానవ మనుగడను తీర్చిదిద్ది గొప్ప లక్షణం దీనికి ఉంది. పూర్వం

హరికథకు పురాణాలు, వేదాలు, ఇతిహాసాలు మొదలైన మన భారతీయ ప్రాచీన సాహిత్యంతో అవినాభావ సంబంధం ఉన్నప్పటికీ నేడు వాటితోనే కాకుండా సమాజంలో నేడు ఉన్న అనేక సాంఘిక సమస్యలను కూడా ఇతివృత్తాలుగా కలిగి ఉంది.

సమసమాజ నిర్మాణానికి అనగా కుల - మత - వర్ణ - వర్గ - సామ్యవాద సమాజ నిర్మాణం లక్ష్యంగా చేసుకుని దానికి సంబంధించిన ఇతివృత్తాలతో కూడుకుని ప్రధాన కథలో చొప్పించి సామాజికులలో ఏకతాభావాన్ని కలిగించే విధంగా సాహిత్యాన్ని మలచుకుని హరి కథకుడు హరికథను వినిపించగలిగితే తద్వారా సామాజిక ప్రయోజనాన్ని, సమ సమాజాన్ని సాధించగలగుతాం. హృదయ వికాసానికి, భావ పరివర్తనకు, మనోల్లాసానికి సాహిత్యం తోడ్పడినంతగా మరేదీ తోడ్పడలేదని గట్టిగా చెప్పవచ్చు. కాబట్టి హరికథకులు ప్రతి విషయానికి తగిన పురాణ అంశంతోపాటు అందులో సామాజిక చైతన్యాన్ని కలిగించే విషయాన్ని కూడా చేర్చి చెప్పవచ్చు. సాహిత్యం యొక్క విలువ దిగజారకుండా సామాజిక దృక్పథం ఉండేటట్లు ఇతివృత్తాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.

హరికథ కేవలం హరి గుణాగానమే కాక దేశ అభ్యుదయానికి, సంఘ సంస్కృతికి సహాయకారిగా కూడా ఉపయోగపడేట్లు ఉంటుంది. హరికథ భగవద్భక్తి ప్రబోధమే కాదు దేశభక్తి ప్రచురితమైనది కూడా. ప్రజా జీవితాన్ని చైతన్యవంతం చేసి సాంఘిక దురాచారాలను అణచి సామాజిక ప్రయోజనాన్ని సాధించగల గొప్ప సాధనం ఇది. దీనిని బట్టి భగవద్భక్తి, సామాజిక చైతన్యం, జాతీయ సమైక్యస్థితిని కూడా సాధించటం వీలుపడుతుందన్న విషయం స్పష్టం. హరికథకులు తమ భాషా పటిమతో కథను శ్రోతల మనసుకు హత్తుకునేటట్లు చెప్పగలుగుతారు. కాబట్టి వారి ద్వారా అందించే ఎలాంటి సామాజిక అంశమైన త్వరగా వారికి చేరుకుంటుంది. తద్వారా శ్రోతలతో సామాజిక చైతన్యం త్వరగా కలుగుతుంది.

"కవయః నిరంకుశః" అంటే సాహిత్య ప్రపంచానికి కవే సృష్టికర్త. కవులు త్రికాలాలకు అనుగుణంగా కావ్య వస్తువును ఎంచుకుంటారు. రానురాను దేశకాల పరిస్థితులను అర్థం చేసుకున్న కవులు కేవలం దైవభక్తి కలిగిన ఇతివృత్తాలనే కాక దేశభక్తి కలిగిన, సాంఘిక అంశాలతో ఉన్న ఇతివృత్తాలను కూడా హరికథల్లో పొందు పరుస్తున్నారు. గాంధీజీ, నేతాజీ, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్‌సింగ్ మొదలైన త్యాగమూర్తుల దేశభక్తిని ప్రకటించే చరిత్రలు, స్వామి వివేకానంద, శంకరాచార్య, రామకృష్ణ పరమహంస, ఏసుక్రీస్తు, మహమ్మద్ వంటి మత ప్రవక్తల పవిత్ర జీవితాలను కూడా హరికథకులు ఇతివృత్తాలుగా మార్చుకుని ప్రజల్లో దేశభక్తిని, సర్వమత సామరస్యాన్ని కలిగించటానికి విశేషమైన కృషిని చేశారు.

భగవంతుని కథాగానం హరికథలు తీసుకున్నప్పటికీ అందులో కూడా ఎన్నో సామాజిక దృక్పథాలు కనిపిస్తాయి. పురాణగాథల ద్వారా కూడా ఎన్నో మానవీయ విలువలు మనిషిని మహోన్నతంగా తీర్చిదిద్ది మనో విశ్లేషణాత్మక అంశాలు ఉంటాయి. ఉదాహరణకు రాముడు జటాయువు, గుహుడు, శబరి వంటి వారిని గౌరవించటం, ఆదరించటం కనిపిస్తుంది. మన జీవితం సుఖ సంతోషాలతో జీవనం సాగించటానికి రాముని కథ ఎంతో ఉపయుక్తమైనది. అదేవిధంగా ధర్మరాజు వంటి వ్యక్తిత్వం, పాండవుల నీతి నియమాలు, కర్ణుని త్యాగశీలత్వం మున్నగు విషయాల ద్వారా ప్రజల్లో ఉన్నతమైన విలువలను కలిగించటానికి హరికథ ఉపయోగపడుతుంది.

రామాయణం, భారతం మున్నగు గాథల ద్వారా సమాజంలో నైతిక విలువలను సమాజంలో కలిగించే తద్వారా సామాజిక ప్రయోజనాన్ని హరికథ ద్వారా పొందడం వీలుపడుతుంది. హరికథ అనేక వేదాంత విషయాలను సమీకరించి దానినుండి ప్రస్తుత సమాజానికి అనువర్తింపజేసి హరికథలో వాటిని చొప్పించి మానవుని

సాంఘిక జీవన విధానమును, ప్రపంచ స్థితిగతులను విపులంగా అందించడంలో ఎంతగానో తోడ్పడుతుంది. కేవలం అదే కాకుండా హరికథ అనేది పామరుల హృదయాలను కూడా రంజింప చేయడంతో పాటు వారికి అర్థమయ్యే రీతిలో విషయం చెప్పడం సాధ్యమవుతుంది.

నవరసభరితంగా కథలోని అంశాలకు హరికథకుడు తాను గడించిన శాస్త్రము, పురాణగాథ సారము కలిపి శ్రోతలకు విషయపరిగ్రహణ సారాంశమును మధురమైన పదాలతో కూర్చి హృదయ రంజకంగా భావనాపరంపరను సాహిత్య సంపదతో అందించగల గుణము ఈ హరికథకు ఉంది. అంటే సామాజిక జాతీయ ప్రయోజనాలను సాధించటానికి ఎంతో అవకాశం ఉన్న ప్రక్రియ హరికథ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

స్వతంత్ర పోరాట కాలంలో దేశభక్తిని కలిగించే ఎందరో దేశభక్తుల జీవిత చరిత్రలను హరికథాగానం ద్వారా ప్రజల్లో దేశభక్తిని ప్రబోధించి, ప్రజలను రాజకీయంగా చైతన్యవంతులను చేయటం, వారిలో అంతర్లీనంగా ఉన్న జాతీయ భావాన్ని మేల్కొల్పి ఆ విధంగా కూడా సామాజిక చైతన్యాన్ని కలిగించిన హరికథలు, హరికథకులు కూడా అనేకులు ఉన్నారు. హరికథను మతాతీతంగా భావిస్తే ఎంతో మేలును పొందవచ్చు. దీనిని ఒక మత ప్రచార సాధనంగాకాక సామాజిక ప్రయోజనంగా చూసి నట్లయితే ఎంతో ఉపయుక్తమైన ప్రక్రియగా ఉంటుంది.

## ముగింపు :

"విశ్వ శ్రేయః కావ్యం" అని నన్నయ్య చెప్పినట్లు ఏ సాహిత్యమైనా సమాజానికి శ్రేయస్సును కలిగించేలా ఉండాలి. హరికథను ఒక సాహితీ ప్రక్రియగా పేర్కొంటూ ఆచార్య శ్రీ ఎస్.వి. జోగారావు గారు తమ అభిప్రాయాన్ని ఈ విధంగా చెప్పారు - "సామాజికునికీ, కథకునికీ మధ్య నిజమైన ఆలంబనం సాహిత్యం. తాను చెప్పదలచుకున్న ధర్మ సూత్రాలను లేదా నైతిక విలువలను శ్రోతలకు అర్థమయ్యేలా కథకుడు చెప్పాలంటే సాహిత్యానికి భాష తోడుగా చేసుకుని చెప్పడం కంటే మరో మార్గం లేదు. కనుక సామాజికునికి కథకులకు పరస్పర అవగాహన కలిగించేది సాహిత్యం మాత్రమే. అందులో హరికథలో సాహిత్యానికి అగ్రస్థానం ఇచ్చి తీరవలెను" అని హరికథలో సాహిత్యం ఎంతటి ప్రాధాన్యతను కలిగి ఉన్నదో వివ రించారు. ఎస్.వి. జోగారావు గారి మాటల ద్వారా హరికథా ప్రాధాన్యత ఇంకా ప్రయోజనం ఎంతటిదో స్పష్టంగా తెలుస్తున్నది.

## ఆధార గ్రంథాలు :

1. దోణప్ప టి, తెలుగు హరికథా సర్వస్వం : తెలుగు అకాడమీ, హైదరాబాద్, 1978.
2. కరుణదేవి పుట్టపర్తి, హరికథ సుధా భాగవతకథా సంకలనం, పి. కరుణదేవి, ఆదోని, 2006.

★★★

# మను చరిత్ర - ప్రవరుని కుటుంబ జీవన చిత్రణం

– ఎం. రోహిణి, పార్ట్ టైం తెలుగు లెక్చరర్, మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల.

## పరిచయం :

"దేశభాషలందు తెలుగు లెస్స" అని కొనియాడిన శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగుకు పెద్దపీట వేయ బడింది. తెలుగు కవులకు, తెలుగు రచనలకు అది స్వర్ణయుగం. ఆ స్వర్ణయుగంలో మెరిసిన మరకతమణి మనుచరిత్ర. మనుచరిత్రకు మరో పేరు 'స్వారోచిష మనుసంభవము'. శ్రీకృష్ణదేవరాయల భువన విజయం అనే సభామందిరంలో అగ్రగణ్యుడు అల్లసాని పెద్ద నామాత్యుడు. ఈయనచే విరచితమైనది మనుచరిత్ర. ఇది పంచ మహాకావ్యాలలో మొదటిది. శ్రీకృష్ణదేవ రాయలు అల్లసాని పెద్దనామాత్యున్ని రచన చేయమని అడుగగా, "ఊరక కృతులు రచింపమనంగా సత్యమే" అని అంటూనే తన రచనా పాటవంతో చమత్కృతితో శ్రీకృష్ణదేవరాయల కావ్య పిపాసను తీర్చెను. స్వయంగా శ్రీకృష్ణదేరాయలే పెద్దనామాత్యునికి గండపెండేరము తొడిగెను.

మనుచరిత్రకు మూలం మార్కండేయ పురాణం. సంస్కృతం నుండి తెలుగులోకి మారన అనువదించాను. ఇదే తెలుగులో మొట్టమొదటి పురాణం. 6 అశ్వాసాలతో, అష్టాదశ వర్ణనలతో కూడిన ఈ మనుచరిత్ర అల్లసాని వారి జాతిని అజరామరం చేసింది. అందుకేనేమో తెలుగు కావ్య ప్రపంచం ఆయనను 'ఆంధ్ర కవితాపితామహుని'గా శ్లాఘించారు. "అల్లసాని వారి అల్లిక జిగిబిగి' అని కాకుమూర్తి కవి పెద్దనామాత్యుని కవిత్వమును కొని యాడెను. ఇందులో అంగ రసం ధర్మ వీరము. అల్లసాని పెద్దన కవితా ప్రతిభకి గీటురాయి అనదగిన మను చరిత్రలో సిద్ధుని వృత్తాంతం. మనోరమ, వృత్తాంతం, ఇందీవరాక్షుని వృత్తాంతం, విభావసీ కళావంతుల వృత్తాంతం మొదలైనవి ఉన్నాయి. అయినా అందరినీ అలరించి పెద్దనకు పేరు తెచ్చిపెట్టింది మాత్రం వరూధినీ ప్రవరాఖ్యుల ఘట్టం.

## మానవుడు - నాలుగు ఆశ్రమాల ధర్మములు :

ప్రతి మానవుడు తన జీవితంలో 4 ఆశ్రమాలలో జీవించాలని వేదాలలో చెప్పబడింది. అవి :

**1. బ్రహ్మచర్య ఆశ్రయం :** ఇందులో బాలుడు సకల విద్యాల పట్ల ఆసక్తితో అభ్యసించి ప్రావీణ్యం సంపా దించుకుని జ్ఞానోపార్జన చేస్తాడు.

**2. గృహస్థ ఆశ్రమం :** ఇందులో యువకుడు కుటుంబ నిర్వహణతో పాటు సమాజ రుణం కూడా తీర్చుకోవడానికి అవసరమైన అర్హతలను సంపాదించి కుటుంబ పెద్దలకు కుటుంబ బాధ్యతల నుండి విముక్తి కలిగిస్తాడు.

**3. వానప్రస్థ ఆశ్రమం :** ఇందులో కుటుంబ సుఖ సమృద్ధ విషయంలో తమకంటే చిన్నవాళ్లకు మార్గదర్శనం చేస్తూనే స్వయంగా వీలైనంత ఎక్కువగా తమ సమయాన్ని సమాజ కార్యం కోసం వినియోగిస్తారు. ఈ విధంగా మూడు ఆశ్రమాలలో వ్యక్తి క్షేత్రం కుటుంబం నుండి సమాజం వరకూ వ్యాపిస్తుంది.

ఈ విధంగా నాలుగు ఆశ్రమాలకు వెన్నెముక వలె ఆధార భూతమైనది కుటుంబమే. 'ఆసమంతాత్ ఆశ్రమం' అంటే అన్ని సమయాల్లో ఎక్కడా అజాగ్రత్త. సోమరితనం లేకుండా కర్తవ్యాన్ని నిర్వహిచంటం. ఈ నాలుగు ఆశ్రమాలను కుటంబమే పునాది.

## ప్రవరుని కుటుంబ జీవన చిత్రణం :

మనుచరిత్రలోని ప్రథమాశ్వాసము అరుణాస్పదపుర వర్ణనతో ప్రారంభమైంది. ఈ పురము వరుణా నది ఒడ్డున గల గొప్ప పట్టణము. ఇది ఆకాశమును తాక గల ఎత్తయిన ప్రాకారం పక్కన కలదు. ఈ పట్టణములో

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

మేడలు తెల్లని కాంతులతో మిక్కిలి ఎత్తుగా ఉండి చంద్రునిలోని జింకను కూడా తెల్లని కాంతులతో ప్రకాశింప చేయుచుండెను. ఈ ప్రాంతము అన్ని విధములుగా ప్రజలకు నివాసయోగ్యమైనది. మానవుడు సుఖంగా సంతోషంగా జీవించుటకు అన్ని సౌకర్యాములు కలవు. ఈ ప్రాంతంనందు బ్రాహ్మణుల నిష్ఠ అనుష్ఠ మంత్ర యాగ స్తోత్రములు చక్కగా నిర్వహించబడుచుండెను.

ప్రవరుడు సకల సద్గుణ సంపన్నుడు. ప్రవరుడు మన్మథుని వలె, ఇంద్రుని వలె మనోహరమైన రూపము కలవాడు. మాట్లాడుటలో చక్కని నేర్పరితనము కలిగిన వాడు. బహు విధములైన యజ్ఞయాగాదులు నిర్వహించే విద్యను అభ్యసించినవాడు. పుణ్యకర్మలను చేయుటలో మిక్కిలి శ్రద్ధ కలిగినవాడు. బ్రాహ్మణుల కులానికి చంద్రునివలె శోభిస్తూ వెలుగొందుతున్నాడు.

**"ఆ పురి బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి భా**
**షాపర శేష భోగి వివిధాశ్వర నిర్మల ధర్మ కర్మ దీ**
**క్షాపర తంత్రుండం బురహ గర్భ కులాభరణం బనరతా**
**ద్యావన తప్పరుండు ప్రవరాఖ్యుడలేఖ్య తనూ**
**విలాసుడై"**

వికసించిన సంపెంగ విలాసము ఆడ తుమ్మెదలకు దక్కనట్లు అదేవిధంగా ప్రవరుడు పరస్త్రీ వ్యామోహంలేని వాడగుటచే ఆ పురము నందు కాంతలు ఎంత ప్రయత్నిం చినా ప్రవరుని పొంద లేకుండెను. ప్రవరాఖ్యుడు చిన్న వయస్సులోనే యజ్ఞయాగాదులు చేసి ధనవంతుడు అయ్యెను. తనకు తగిన కుల స్త్రీని వివాహ మాడెను. ఆమె పేరు సోమిదేవమ్మా. తన భార్యను సుఖ పెట్టుచూ, పార్వతీ పరమేశ్వరుల స్వరూపులయిన తన తల్లిదండ్రుల యోగక్షేమాలు చూస్తూ చక్కగా తన గృహ కృత్యములు నెరవేరుస్తూ సౌఖ్యంగా కాపురం చేయసాగెను. వామన మూర్తి ధ్యానమందు ఆసక్తి కలవాడై ప్రాతఃకాలమునదు శయ్యను విడిచి నిద్రలేచి, విష్ణుమూర్తిని స్మరించు కునుచూ తన శిష్యులతో కూడి ఆ వరునా నదికి పోయి అందరి పాపమును పోగొట్టు ఆగమహర్షణమంత్ర జపములను పాటిస్తూ స్నానము, సంధ్యావందనము సూర్య నమస్కారము చేయుచుండెను. నది నుండి తిరిగి వచ్చు సమయంలో పండ్లు, సమిధలు, దర్భలు, పువ్వులు మొదలగు వస్తువులను మడి వస్త్రములతో వెంట విద్యార్థులతో కలిసి వచ్చుచున్న ప్రవరాఖ్యుని చూసి జనులందరూ కొనియాడసాగిన ఇంతలో ఇంటికి చేరును.

ప్రవరుని సదర్వర్తనము, సద్వంశమును, బాహ్య ఇంద్రియ నిగ్రహమును, అందరింద్రియ నిగ్రహమును, సొగసుదనమును చిరుత వయస్సు నుండి కూడి ఉం డగా చూసి దానానుగ్రహమునకు తగిన సమస్త యోగ్యత కలవాడని ప్రవరాఖ్యునికి అర్హత కలదని భావించి ఏ రాజైనను తమకై తాము దానమోసంగా ఇంటికి వచ్చిన ఏమీ పరిగ్రహించువాడు కాడు. మాన్యం భూములు తప్పక పండు చుండును గావున అతని ఇంటి పాడి పంటలకు కొరత లేకుండును.

**"పండనలయదు వేపూరు వచ్చి రేని**
**నన్న పూర్ణకు నుద్ధి యవౌనాతని గృహిణి**
**సతిథులేతేర నడికి రేయైనా బెట్టు**
**వలయు భోజ్యంబు లింట నవ్వారి గాగ"**

ప్రవరుని భార్య అతిథులకు వడ్డించుటలో అన్నపూర్ణా దేవికి సమానురాలు. అర్థరాత్రి ఏ వేళలో అతిథులు వచ్చిన వారి వారికి ఇష్టమైన పదార్థాలను అలసిపోకుండా వండి పెట్టును.

ఆ లేత వయస్సు నందుగల ప్రవరాఖ్యుడు అగ్ని హోత్రియై యజ్ఞ అనంతరం చేయు విధిని అనుసరించి నియమములతో అగ్నిహోత్రము వేల్చుచుండెను. పుణ్యతీర్థాల నుండి యాత్రికులు వస్తున్నారని తెలిసి వెంటనే ఎదురేగి వారి అడుగులకు నమస్కరించి భక్తితో అతిథి సత్కారము చేయుచుండెను. ఈ విధంగా అతిథ్యం ఇచ్చి హితకరమైన భోజనము చేసి తృప్తి చెందిన వారిని ప్రశాంతంగా కూర్చున్నప్పుడు వారి యొక్క తీర్థయాత్రల

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

విశేషాలను గూర్చి తెలుసుకొనుటకు మిక్కిలి ఆసక్తి కలవాగుచుండెను. పుణ్యక్షేత్రయులను చూడలేదని నిట్టూర్చుచుండెను.

**కుటుంబ వ్యవస్థ - సమాజ జీవనం :**

కుటుంబం ఒక కొలను వంటిది. ఏ మానవుడైనా మొదట ఈత కొలనుకలోనే నేర్చుకుంటాడు. తర్వాత నదీ ప్రవాహం వైపు వెళతాడు. మానవుని జీవనం కూడా అటువంటిదే. మొదట సంసార సాగరంలో ఈద గలిగే శక్తిని సంపాదించి కుటుంబంతో మంచి ప్రవర్తన కలిగి ఉంటాడు. తర్వాతి కాలంలో సమాజంలోకి ప్రవేశిస్తాడు. కుటుంబంతో సత్ప్రవర్తన కలిగి అందరితో సఖ్యంగా మెలిగేవాడే సమాజంలో కూడా రాణించగలడు. కుటుంబ జీవనం సరిగా లేనిచో అతని భవిష్యత్తు అంధకారమయం అగును. ఒక పిల్లవాని మంచి భవిష్యత్తు సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్నాడంటే అతని కుటుంబ జీవనం పైన ఆధారపడి ఉంటుంది.

**ముగింపు :**

పూర్వకాలపు కావ్యాలు అన్ని కూడా ఆ కాలం నాటి సాంస్కృతిక, సాంఘీక జీవనాన్ని ప్రతిబింబిస్తాయి. సమతుల్య కుటుంబ జీవనానికి కావ్యాలు ప్రతీకలు. కవులు కావ్యాల ద్వారా ఉత్తమ కుటుంబ జీవన లక్షణాలను, లక్ష్యాలను తెలియజేశారు. ప్రస్తుత కాలంలో సమిష్టి కుటుంబాలు పోయి వ్యష్టి కుటుంబాలు ఏర్పడ్డాయి. ఇంకా శృతిమించి కుటుంబాలు సైతం చిన్నాభిన్నం అవుతున్నాయి. కారనం ఏదైనప్పటికీ ప్రపంచం మొత్తం తలవంచి నమస్కరించిన మన భారత కుటుంబ వ్యవస్థను కోల్పోతున్నాం. ఇకనైనా మేల్కొని మన కర్తవ్యాన్ని కవుల రచనల ద్వారా తెలుసుకుని వాటిని ఆస్వాదిస్తూ ఆచరిద్దాం. మన భారతీయ కుటుంబ వ్యవస్థ యొక్క ఖ్యాతి దిశదిశాంతల వరకు వ్యాపింపచేద్దాం.

**ఆధార గ్రంథాలు :**

1. అల్లసాని పెద్దనామాత్యుడు ప్రణీత 'మనుచరిత్రము'. బ్రహ్మశ్రీ వావిళ్ళ రామస్వామి శాస్త్రులు వారిరుచి సమానంబగు వ్యాఖ్య, ప్రతి పద టీకా తాత్పర్య సహితము.

★★★

# సాహిత్యంలో వ్యక్తిత్వ వికాసం

– **కవాడపు లలిత,** తెలుగు అధ్యాపకురాలు, (మరియు రాయలసీమ విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థి),
సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కళాశాల, సుంకేసుల రోడ్, కర్నూలు.

వ్యక్తిత్వం అంటే వ్యక్తి యొక్క స్వభావం. వ్యక్తి సమూహం పట్ల ప్రతిస్పందించే తీరు మన చుట్టూ ఉన్న సమాజంతో మనం ఏర్పరుచుకునే ఆరోగ్యకరమైన సంబంధమే మన వ్యక్తిత్వం.తన యొక్క ఇతరుల యొక్క స్వేచ్ఛకు అభివృద్ధికి, భద్రతకు, సుఖశాంతులకు, వికాసానికి, బంధాలకు, అనుబంధాలకు దోహదపడే స్వభావాలయైన శాంతం, దానం, ధర్మం,సత్యం దృఢ సంకల్పం, సహనం, సహకారం, పరోపకారం మొదలగు సాత్వికమైన గుణాలను కలిగియుండటమే మంచి వ్యక్తిత్వమంటారు.

**దానం** : మానవీయతలను పోషించగల్గుటకు మనకున్నంతలో శక్తి,సంపదలను అర్హులగు వారికిచ్చి సహకరించవలెను దానినే దానమందురు.

శ్లో. "దక్షిణావంతో అమృతం భజంతే "(ఋగ్వేదము)
దాతయైనవాడు అమృతము(స్వర్గము)ను పొందును.

"పాత్రయెరిగి దానం చెయ్యాలి, క్షేత్రమెరిగి ధాన్యం వెయ్యాలి" పెద్దలు అంటారు. దానమెప్పుడైనా అవసరమైన వారికి, యోగ్యులకు మాత్రమే చెయ్యాలి. అయోగ్యులకు దానం చేస్తే వారు దానిని పాపకార్యాలకు వినియోగిస్తారు. పాపానికి కారణ భూతులలో ఈ దాత కూడా ఒకడవుతాడు. పుణ్యానికి పోతే పాపం ఎదురవుతుంది.

శ్లో. యత్కించిదపి దాతవ్యం యాచితేనానసూయమా
ఉత్పత్స్యతే హి తత్పాత్రం యత్తారయతి సర్వత:
(మను.4అ- 228)

తనను ఎవరైనా యాచిస్తే అసూయలేక తన శక్తికొలది దానం చేయవలెను.ఆ విధంగా దానం చేస్తున్నప్పుడు యోగ్యుడైనవాడు దాత దగ్గరకు వచ్చి దానము అడగవచ్చును. ఆదానం వల్ల దాత పుణ్యలోకాన్ని పొందుతాడు.

దానాలలో ఫలానా దానం గొప్పది శ్రేష్ఠమైనది అని చెప్పలేము.అవసరమున్న వారికి సమయానికి అందితే అదే శ్రేష్ఠమైనది. ఎవ్వరికి ఎలాంటి బాధలు దాపురిస్తాయో చెప్పలేము కాబట్టి శక్తి వంచన లేకుండా తనకు తోచిన విధంగా సద్బుద్ధితో నిరాడంచరంగా దేవుని సేవగా భావించి చేసిన దానం ఏదైనా అత్యంత శ్రేష్ఠమైనదే.

ఒకనాడు ద్రౌపది సముద్ర స్నానానికి వెళ్ళెను ఒక సాధువు గోచి (కాపీనం) అలల వేగానికి కొట్టుకొని పోయింది. దూరం నుండి ద్రౌపది అతని అవస్థను గమనించి. వెంటనేతన చీరలోని కొంత భాగాన్ని చించి సాధువు దగ్గరకు విసిరింది సాధువు సంతోషించి మనసులో ధన్యవాదాలు తెలుపుకున్నాడు. ఈ స్వల్ప వస్త్రదానమే నిండుసభలో దుశ్శాసనుడు ద్రౌపదిని అవమానించినప్పుడు కాపాడింది.

దానం చేసే దాతలు రెండు రకాలుగా విభజించుకోవచ్చు.

**ఒకరు మహాదాతలు** : వీరు అడిగినవారికి దానం ఇవ్వకుండా దానధర్మాలు చెయ్యకుండా పరమలోభి తనంతో దాచిపెట్టి తాను చచ్చిన తర్వాత ఏకమొత్తంగా ఒక్కసారిగా వారసులకిచ్చి వెళ్ళే వారినే 'మహాదాతలు' అంటారు.

**రెండవవారు 'నిత్యదాతలు'** : వీరు జ్ఞానం కలిగిన ధనికులు దానధర్మాలు చేస్తూ నిజమైన ఆనందాన్ని అనుభవిస్తూంటారు.దానం తీసుకున్నవారు వీరిని 'దాతసుఖీభవ' అని నూరు సంవత్సరాలు జీవించాలని దీవెనలు అందజేస్తారు.

ఇలా 'మహదాతలు' శాపాలకు అర్హులు. 'నిత్య దాతలు' దివెనలకు అర్హులు.

నిత్యదాతలు ఎందరోపురాణాలలో, వేదాలులో, ఇతిహసాలలో, శతకాలలో, గ్రంథాలలో కానవస్తున్నారు వారిలో ఇచ్చిన మాటకు కట్టుబడి దానం చేసిన రాక్షస రాజు బలిచక్రవర్తి ఎన్ని కష్టాలకు గురైన, పేదరికం వచ్చినా, మరణమే వచ్చినా దానం చేస్తానని చెప్పడం దానశీలతను నిరూపిస్తుంది.

ఆ. బ్రదుకవచ్చు( గాక బహుబంధనములైన
వచ్చు(గాక లేమి వచ్చు(గాక
జీవధనములైన( జెడు(గాక పడు(గాక
మాట దిరుగలేరు మానధనులు
(భాగ.అ.స్క -603 ప)

ఉ. దానముచేయకోరిన దాన్యున కీయక శక్తిలేనిచో
నైన పరోపకారమునకై యొక దిక్కున తెచ్చియైన ఈ
బూనను.......................................... (భాస్క.ర.శ)

కొందరు స్వస్తుతి కొరకై పేరు ప్రఖ్యాతల కొరకు సత్రములు కట్టింతురు, అన్న, వస్త్రా దానములు చేయుదురు. ఇలా స్వార్థబుద్ధితో చేయుదానమును దానమనరాదు. స్వచ్ఛమైన హృదయంతోదానము చేయువారే ఉత్తములు అదియే దాతలక్షణం.

## క్షమ (ఓర్పు) :

ప్రతి మానవుడు తగినంత శక్తి సామర్థ్యములు ఉన్నప్పటికి తప్పు చేసిన వానిని సరిదిద్దు కొనుటకు అవకాశమిచ్చి కఠినోక్తులు పలుకకుండుట, దండించ కుండుటయే 'క్షమ'అనబడును ఈ గుణము వల్ల మానవుడు దేవత్వమును కూడ దర్శింపజేయును.

కం. క్షమ బలహీనులకు బలమా
క్షమ బలవంతులకు( దోడవు సత్యముగా( గన్
క్షమచే లోకము వశమగు
క్షమచే లోకమున నేదియ సాధ్యముతండ్రీ !
(నీతిగుచ్ఛము - 55వ)

క్షమ అను పదానికి సహించుట అని అర్థము. సహనశీలత, సహిష్ణత, తాలిమి, తాల్మి, ఓర్పు, ఓరిమి పర్యాయ పదములు.

భోగవిలాసములు విశ్వమానవజీవితమున ప్రవేశించి నప్పటి నుండి క్షమయను దైవిక సంపత్తి మనుష్యజాతిని వీడిపోయినది.పవిత్రుడై, పుణ్యాత్ముడయి జీవితయాత్ర గడుపవలసిన మానవుడు నేడు విలాస పురుషుడయి క్షమాది సద్గుణము మరచినాడు.

భక్తుడైన ప్రహ్లాదుడు పరమదుష్టరాక్షసుడగు తన తండ్రి తన్నెంత బాధించినను,దూషించినను, హింసించి నను అన్నింటిని ఓర్పుతో జయించెను. క్షమ యొక్క దివ్యప్రభావమునచే దుష్టులను ఎందరినో మంత్ర ముగ్ధులను కావించెను. ప్రహ్లాదుని సహచరులు ఉపాధ్యాయుని మాట దిక్కరించినను పరమ సహన శీలుడగు ప్రహ్లాదను ప్రబోధము పాటించేవారు. మిక్కిలి క్రోధుడైన తండ్రియందు దయదలచి క్షమనుగూర్చి ఇటులతనికి ఉపదేశించెను.

కం. క్షమ గలిగిన సిరి గలుగును
క్షమ గలిగిన వాణిగలుగు సౌరప్రభయున్
క్షమ గలుగ దాన గలుగును
క్షమ గలిగిన మెచ్చు శౌరి సనయుడు తండ్రి!
-భాగవతము

వేమనాది మహత్ములు నయితము ప్రాణము పోవుచున్నను శత్రువునకు ఏవిధమగు హనిచేయరాదని చెప్పియుండెను.కాని నేడు జనులకు ఇది సాధ్యము కాదనుట రూఢీ.

ఆ. "చంపదగినయట్టి శత్రువు తనచేత జిక్కెనేని కీడు
సేయరాదు....

'క్షమయందే జగము నిలుచునన్న' భాస్కర రామాయణ కర్త వాక్కులు నవామృత గుళికలు. ఆ పురాణ కథానాన్ని పరిశీలిస్తే అనుమానమే పెనుభూతంగా మారిన స్థితిలో సోదరుడగు సుగ్రీవుడితో తలపడ్డాడువాలి. ఎక్కడి

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

నుండో తోకచుక్కలా దూసుకొచ్చిన బాణం క్షణాల్లో అతడి గుండెను గుచ్చింది. రామచంద్రున్ని చూసి నీకిది ధర్మమా! అని అడిగితే దుష్టశిక్షణ, శిష్టరక్షణకు వధ తప్పలేదన్న రామునిచూసి నా మూర్ఖత్వం అంతరించింది క్షమించు నన్ను అంటూ కన్నీటితో చెతులు జోడించి తుది ఘడియల్లో అర్థించాడు. ఆ క్షణాన రాముని హృదయం క్షమ ప్రపూర్ణం.

'ఓర్పువంటిది నరునికింకొకటి లేదు' అన్నారు. పానుగంటి ఓరిమికి పేరొందిన సీత. ఆమె మాత భూదేవి. పాండవులు ద్రౌపది అరణ్య అజ్ఞాతవాసాలు వారి సహనశీలతకు ప్రతీకలు. పురాణకాలల్లో విభిన్న వేళల్లో మునుల శాపాలు ఆ ఆగ్రహలు తీరాక తెలిపిన విమోచన మార్గాలు క్షమతకు అక్షరసాక్షాలే. క్షమాచరణే ధ్రువుణ్ని తారామండలాన నిలిపింది హరిశ్చంద్రుణ్ని చరిత్ర ప్రసిద్దున్ని చేసింది.

'క్షమ ఉన్న హృదయమే దైవమందిరం' మన్నింపు గుణం భారతీయ జీవనరీతికో సహజా భరణం. వాల్మీకి అన్నట్టు 'లోక వశకరి' చిటికెడు క్షమ బోలేడంత పగనైనా చల్లార్చి ప్రేమమయంగా మారుస్తుంది. ఐతే క్షమశీలత అవతలి వ్యక్తిలో నేర ప్రవుర్తిని ప్రోత్సహించడం కానేకాదు.క్షమించడం అంటే అవతలి వాడు పాపం చేస్తే ఆ పాపంలో మనం కూడ భాగస్వాములం కావడం కాదు.నైతిక పతనానికి ఎప్పుడు ఎన్నడు క్షమ అర్హత లేదు, ఉండకూడదు.

**శాంతం :**

మనుష్యుని మానసిక శక్తులను వృద్ధినొందించుటలో శాంతము చాల ఉత్తమమైనది దీనివల్ల మానవీయత విలువలు త్వరగా మనలో వికసించగలవు. కావున మనమే శాంతము గలవారము కావలెను.

శాంతములేని మనుష్యుడు సత్యమునెఱుంగజాలక, ధర్మా ధర్మవిచక్షణ జ్ఞాన శూన్యుడయి. అనేకములగు దుష్కృతములు కావించి వాని దుష్టపరిణామము అనుభవింప వలసి వచ్చినపుడు మిక్కిలి దు:ఖితుడగుచున్నాడు. శాంతము స్త్రీపురుషులకు శాశ్వతమగు భూషణమని గురుజనులు నుడివియున్నారు. జీవితాలంకారమగు.ఇట్టి పవిత్రసుగుణము నేడు మనుష్య జాతియందు కేవలము లోపించి పోయినది. శాంతముగలవాని హృదయమందు దైవికశక్తి మూర్తి భవించియుండి సమస్తమానవుల హృదయముల ఆకర్షించుచుండును. శాంతముచే లోకమునకు కలుగు ప్రయోజనములు అసంఖ్యాకములు

తే.గీ సర్వధర్మంబులకు నొక్క శాంతగుణమె
వన్నె( దెచ్చును భూషలెన్నెన్ని యున్న
ఎన్నిపాటులు పడియైన నెల్లవారు
శాంతమును దాల్చుయత్నంబు సలుపవలయు
(-నీతిదీపిక)

భూలోకము శాంతముచే స్వర్గతుల్యమగును ఎవ్వాని హృదయము శాంతమునకు ఆలవాలమై ఒప్పుచుండునొ వానిచేష్టలన్నియు ధర్మముక్తములై ఉండగలవు.

తన శాంతమే తనకు రక్ష
శాంతము లేక సౌఖ్యము లేదు సార సదళనయనా
ధాంతునికైనా వేదాంతునికైనా
దార సుతులు ధనధాన్యములుండిన
సారెకు జపతప స్సంపద గలిగిన
యాగాది కర్మములన్నియు చేసిన
బాగుగ సకల హృద్భావము తెలిసిన
ఆగమ శాస్త్రములన్నియు చదివిన
భాగవతులను బాగుగ పేరేని !!శాంతము!!

ఇది త్యాగరాజస్వామి వారి సుప్రసిద్ధ కీర్తన మానవ జీవితంలో శాంతం ఎంత ముఖ్యమో తెలియజెప్పే కీర్తన.సామాన్య మానవుడికే కాదు.తపస్వికైనా,వేదాంతికైనా శాంతం ఎంతో ముఖ్యమని, భార్యాబిడ్డలున్నా ధనధాన్యాలున్నా, జడతపస్సంపదలున్నా, యుజ్ఞయాగాది కర్మలన్నీ చేసినా, హృదయ భావాలన్నీ తెలుసుకొన్నా, అగమ శాస్త్రాలన్ని చదివినా, భాగవతులన్న పేరున్నా శాంతం లేకుంటే సుఖం లేదట.

### ధృఢసంకల్పం :

మనిషి జీవితం ఆటు పోట్లకు లోనౌతూ,సాగిపోతూ ఉంటుంది. మానవ సంబంధాలతో కలిగే మానావమానాల కారణంగా మనిషి బలహీనతలకు లోనౌతూ ఉంటాడు. బలహీనతలు బలపడి శృతిమించితే దుర్వ్యసనాలకు దారితీస్తాయి. దీనికి ఆడ-మగ అనికానీ, పెద్ద-చిన్న అని కాని ఎవరూ అతీతులు కారు.

ప్రతివారి జీవితంలో పడటం, లేవటం, గౌరవింపబడటం, నిందింపబడటం లాంటి సంఘటనలు సహజం. ఆనందంలో పొంగిపోకు, ఆవేదనలో కృంగిపోకు అనేది అందుకే. కష్టాలు - సు:ఖాలు చీకటి వెలుగుల్లాగా ఒకదాని వెనుక మరొకటి వస్తూ - పోతూ ఉంటాయి ఏది ఎల్ల కాలము ఉండదు. దీనికి ఉదాహరణ పోతన మహాభాగవతంలో బలి చక్రవర్తి పాత్ర ద్వారా ధృఢసంకల్పం గురించి చక్కగా వివరించారు.

మ. నిరయంబైన నిబంధనమైన ధరణీ నిర్మూలనంబైనదు
ర్మరణంబైన గులాంతమైన నిజమున్ రానిమ్ము కానిమ్ముపో
హరియైన హరుడైన నీరజభవుండభ్యాగతుండైన నౌ
దిరుగ నేరదు నాదుజిహ్వ వినుమా ధీవర్యవే యేటికిన్
(భాగ.అ.స్క -597ప)

- ఇలా బలిచక్రవర్తి తనకు మరణమే ప్రాప్తించిన తను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ధృఢ సంకల్పాన్ని విడువలేదు.

ధృఢసంకల్పశక్తి తీవ్రతననుసరించి మాత్రమే వేగవంతమైన, పటిష్ఠమైన ఫలితాలు ఆవిష్కరింపబడతాయి. ఆలోచనలు బాహ్యాప్రపంచంలో సాకారమవడానికి, వాస్తవరూపం దాల్చడానికి ఎంత తీవ్రంగా సంకల్పించారు? మనసులో ఎంత తీవ్రంగా వాంఛించారు అన్న దానినిబట్టి మాత్రమే ఉంటుంది. దేవతలు కూడా అమృతం కోసం సంకల్పంతో కృషి చేశారు. అందుకు ఈ క్రింది పద్యమే తర్కాణం.

తే.గీ. తనిసిరే వేల్పు లుదధి రత్నములచేత?
వెఱచిరే ఘోర కాకోల విషములచేత?
విడిచిరే యత్నమమృతంబు వొడముదనుక?
నిశ్చితార్థంబు వదలరు నిపుణమతులు
(భర్తృహరి.సు-72ప)

- పాల సముద్రాన్ని దేవతులు మదించారు అప్పుడు ముందుగా పుట్టినమణులకే వారు సంతోషపడలేదు భయంకరమైన విషం పుట్టిన భయపడిపోలేదు.అమృతం పుట్టేవరకు ప్రయత్నాన్ని మానుకోలేదు. నిపుణులైన బుద్ధిమంతులు సంకల్పించిన పని సక్రమంగా పూర్తయ్యేవరకు వదలిపెట్టరు.

### ధర్మం :

జీవితాన్ని సార్థకం చేసుకునే దిశలో ప్రయాణించే మనిషి సాధించవలసిన పురుషార్థం -'ధర్మం' సందర్భాన్ని బట్టి ధర్మానికి పలు అర్థాలున్నాయి.ఇది.నీకు ధర్మమేనా అంటే? నీవు చేస్తున్న పని సరి అయినది కాదు అని అర్థం. బాబూ....ధర్మం చేయండి అని ఎవరైనా అడిగితే ధనం, ధాన్యం,వస్త్రం ఇవ్వమని అర్థం.దానం ఇవ్వండి అని అడగడానికి బదులుగా కొంత మంది ధర్మం చెయ్యండి అంటారు.ధర్మం ఎంతటి ప్రశస్తమైందో శాస్త్రాలు ఇలా చెబుతున్నాయి. ధర్మాన్ని ఎవరు నాశనం చేస్తారో అది వారినే శిక్షిస్తుంది.ఎవరు ఆచరిస్తారో వారిని రక్షిస్తుంది. ఈ మాట వినగానే చాలా మందికి ఒక సందేహం కలుగుతుంది. కంటికి కనబడని ధర్మం మనిషిని ఏ విధంగా రక్షిస్తుంది? అనేది దీనికి ఉదాహరణ మహాభారతంలో అరణ్యావాసంలో ఉన్న సమయంలో పర్ణశాలలో ద్రౌపదిని ఒంటరిగా వదిలి ఆహరాన్వేషణలో తలా ఒక దిక్కుకు వెళతారు పాండవులు. ఆ సమయంలో సైంధవుడు ఏకాంతంగా ఉన్న ద్రౌపదిని చూసి దుర్బుద్ధితో బలాత్కారం చేయడానికి పూనుకుంటాడు.అప్పుడు ద్రౌపది నేను పతివ్రతను నా పాతివ్రత్యధర్మం నన్ను ఎల్లవేళలా రక్షిస్తూ ఉంటుంది. నా జోలికి రావద్దు అని హెచ్చరిస్తుంది. అదే సమయంలో వేట ముగించుకొని

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

వస్తున్నా పాండవులలో ధర్మరాజు మనసెందుకో కీడు శంకిస్తుంది. ఆశ్రమానికి వెళ్ళిచూసి సైంధవుడిని వెంబడించి పట్టుకొని వాడికి తగిన శాస్తి చేసి ద్రౌపదిని రక్షిస్తాడు.

ద్రౌపదికి ఆపద కలుగగానే అడవిలో ఉన్న ధర్మరాజుకు మనసులో ఆందోళన కలిగింది. ధర్మరాజుకు ప్రకృతి అనే ధర్మదేవత సమాచారం అందించింది.ఇలా ఆమె పాతివ్రత్య ధర్మమే ఆమెను రక్షించింది.

## సత్యం :

సత్యమనునది ఏవిధంగ వీక్షించితివో,ఏ రీతి నాలకించితిమో, ఏ విధమున సంకల్పించితిమో అలాగే హితము కలిగించునట్లు పలుకుటచే సత్యమని పెద్దలు నుడువుచున్నారు.దీని నిర్ణయము అతి సుక్ష్మము. సత్యము భగవత్స్వరూపము అందరు. సత్యమైన వాక్కులు పలుకుట వల్ల మానవుడు దివ్యమైన శక్తిఇగలవాడగును. త్రికరణశుద్ధిగావమానవునియందు (గాననగు)కనిపించు సద్వర్తనమే సత్యము."జగన్మిథ్యా, బ్రహ్మంసత్యమ్మని" ఋషులు నుడివియున్నారు.

శ్లో. సత్యబ్రూయాత్ప్రియం బ్రూయాన్న
బ్రూయాత్సత్య మప్రియమ్
ప్రియుచనానృతం బ్రూయాదేష ధర్మస్సనాతన:
(మను.4అ. 138)

- సత్యాన్ని పలుకవలెను. ప్రియమైన మాటలు పలుకవలెను కాని ఎవరికి రుచించని సత్యమును మాత్రము ఎప్పుడు పలుక కూడదు.ప్రియమైన వాక్కు కూడ అబద్ధమైనది కారాదు.ఇది సనాతన ధర్మము.

## జీవితం :

శ్రీమంతులకైనా, పేదవారికైనా జీవితం ప్రకృతి ప్రసాదించిన వరం.చేజారిపోయిన జీవితం మరలా రాదు. ఎవరూ దానిని తిరిగి సాధించలేరు. దేని జీవితం దానికి విలువైనది, పుట్టినందుకు గిట్టేంతవరకు జీవించాలి.

మానవ జీవితం రెండు విధాలుగా సాగుతోంది:

**భౌతికవాద జీవితం** : అంటే ఖరీదైన జీవితం. ఉదా : ధనం,మద్యం,మానం,స్థానం.

**అధ్యాత్మిక జీవితం** : అంటే విలువలతో కూడిన విలువైన జీవితం. ఉదా: సహజ,సహన,సత్య,సరళ జీవితాలు.

కాలం విలువైనది కానీ, జీవితం ఇంకా విలువైనది. జీవితకాలం అల్పమైనది,అపురూ పమైనది.జీవితంలో పొరపాట్లు తప్పులు జరగడం, పడటం, లేవడం, జయం, పరాజయం, అతిసహజం. ప్రతి మనిషి జీవితంలో చివరి శ్వాసదాకా విద్యార్థే! తప్పులు సరిదిద్దుకుంటూ తననుతానే ఉద్ధరించు కుంటూ జీవించాలి అంతేగాని ఇక మనకు జీవితం శూన్యమనుకుంటూ క్రుంగిపోవడం మానసికంగా నలిగిపోవడం వివేకమనిపించు కోదు 'అపజయం విజయానికి నాంది' గా తీసుకో గలిగినప్పుడే నీవేదైనా సాధించగలవు,సు:ఖ-దు:ఖాల కలయికే మధురుమైన జీవితం. జీవిత మాధుర్యం చవి చూడలంటే అన్నింటిని భరించాలి. అప్పుడే మనిషి పరిపక్వత చెంది అన్ని విషయాలను సానుకూలంగా పరిష్కరించుకునే నైతిక బలం వస్తుంది.తనువు పోయినా,తాను ఉండేటట్లుగా జీవించాలి. సుమతిశతకకర్త 'బద్దెన' పద్యంలో జీవితం గురించి ఇలా తెలియజేశారు.

కం. ఉడుముండదె నూఱేండ్లును(
బడియుండదె పేర్మి( బాము పదినూఱేండ్లున్
మడువున( గొక్కెర యుండదె
కడునిల( బురుషార్థ పరు( డుగావలె సుమతీ
(సుమతి.శ)

- మంచిపనులు చేయుటమందు అనురక్తి కలిగి ధర్మార్థకామమోక్షాలను చతుర్విధ పురుషార్థములను సాధించగలిగిన వ్యక్తి జీవితమే సార్థకము అలా చేయలేని మనిషి ఎన్నేళ్ళు ఉడుము, పాము, కొంగలా జీవించినా వ్యర్థుడే.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

సమాజం అర్థికంగా ఏంత ప్రగతి సాధించినప్పటికి గొప్ప వ్యక్తిత్వ వికాసం నశించిపోతే అశాంతి రాజ్యమేలుతుంది. మానవ సంబంధాల స్థానంలో ఆర్థిక సంబంధాలు బలపడుతున్న ఈనాటి ఆధునిక సమాజంలో వస్తు సంస్కృతికి ధన సంపత్తికి ఇస్తున్న విలువ మనిషికి ఇవ్వకపోవడం శోచనీయం. రాక్షసుడుగా ఉండే మనిషి మహనీయుడిగా మార్చే శక్తి మంచి సాహిత్యానికి కలదు.సాహిత్యంలో వ్యక్తి వికాసంచెంది గొప్ప వ్యక్తిగా కుటుంబానికి, సమాజానికి, దేశానికి ప్రయోజనాకారిగా నిలుస్తాడు.

**ఆధారా గ్రంథాలు :**

1. జీవిత ధర్మం : విజయవాడ ప్రచురుణ
2. వ్యక్తిత్వ వికాసం : టి.యస్.రావ్
3. శతకాల్లో రత్నాలు : డా.ఆర్.కమల
4. దినవార పత్రికలు

★★★

श्रीः

# साहित्यम् समाजहितम्

यविभागे - सहित्यम् - कुटुम्बजीवनम्''

ालिदास महाकवि नाटकेषु - **''अभिज्ञानशाकुन्तले कुटुम्बजीवनम्''**

लेखकः - सहित्यविद्याप्रवीण, पौराणिकाशिरोमणि श्रीमान् गुदिमेल्ल रङ्गाचार्यः,
एम् ए, (सं) एम्.ए(ते), शिक्षाशास्त्रि, एम् इडि - संस्कृताध्यापकः - एपिआर् जुनियर कलाशाला
नागर्जुनसागरः, गुण्टुर् मण्डले, दूरवाणिः - **9440887678**

**कालिदासमहाकवि :-** महादेवी काल्याः दासः एव अयं कालिदासः । देव्याः कृपया एव महाकविरुपेण प्रसिद्धः अभवत्। ''माणिक्यवीणामुपलालयन्ती'' इत्यादि स्त्रोत्रेः काल्याः अनुग्रहं प्राप्तवानयं कविः । कविरयं संस्कृतसाहित्ये चत्वारि श्रव्यकाव्यानि । त्रीणि दृश्यकाव्यानि रचयामास । ''कवृ'' वर्णने इत्यस्माद्धातोः निष्पन्नः शब्दः एव कवि इति शब्दः । कवेःकैर्मैव काव्यम् । नाम यत्रकुत्रापि वा वर्णनमेव भवति ।

**भरतमुनिप्रतिपादितनाट्योत्पन्तिः** - भरतः स्व नाट्यशास्त्रे नाट्योत्पत्तिं प्रतिपादितवान् । त्रेतायुगे देवाः सर्वेऽपि ब्रह्मसमीपं गत्वा शूद्राणां कृते वेदरचनां करोतु इति प्रर्थिताः । तदा ब्रह्मात्रृग्वेदात् पाठं, समवेदात् गानं, यजुर्वेदात् अभिनयं, अधर्वेणवेदात् रसं च स्वीकृत्य पञ्चमवेद इव नाट्यवेदं सृष्टवान् । नाटकपूर्वरुपमेव नाट्यम् । भरतः एवं उक्तवान्

**''दुःरवार्तानां श्रमार्तानां शोकार्तानां तपस्विनाम् ।**
**विश्रान्तिजननं काले नाट्यमेतत् मयाकृतम् ।।**

पाणिनि अष्टाध्याय्यामपि ''पाराशर्य शिलालिख्यां भिक्षुनर सूत्रयोः'' इति शिलालि, भिक्षुभिः लिखित नरसूत्रान् प्रतिपदितवान् - आरोपात् रुपकं इति । नाटकपदस्य रुपकं इति पर्यायपदप्रयोगं अस्माभिः द्रष्टुं शक्यते । श्रव्यकाव्य दृष्ट्रया दृश्यकाव्यस्यैव अत्यन्तं प्राधान्यं वर्तते । अपण्डितोऽपि अविद्यावानपि नटनं दृष्ट्वा स्व जीवने तदापारितुं प्रयतते । तादृश जनानापि ज्ञानप्रतिपादकमेवनाटकम् ।

कालिदासविरचितानिनाटकानि :- महाकविकालिदासेन त्रीणि नाटकानि रचितानि इति चरित्रकारैः निरुपितमासीत् । ते च मालविकाग्निमित्रम्, विक्रमोर्वशीयम् अभिज्ञानशाकुन्तलम् इति । त्रिषु नाटकेषु अपि नायिकानायकयोः प्रेम रुपमेव मूलकथारुपेण वर्णितम् ।

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

1. मालविकाग्निमित्रे- अग्निमित्रः नायकः, मालविका नायिको ।
2. विक्रमोर्वशीये - विक्रमः नायकः, उर्वशी नायिका ।
3. अभिज्ञानशाकुन्तले - दुष्यन्तः नायकः, शकुन्तला नायिका । त्रिषु नाटकेष्वपि, स्त्रीपुरुषयोः सम्बन्धं मानसिक बन्धमिव प्रेमरुपमिव, अनुरागरुपमिव प्रतिपादितवान् ।

**कालिदासनाटकेषु कुटुम्बजीवनम् :-** कुटुम्बम् नाम ''उदारचारितानां तु वसुधैव कुटुम्बकम्'' इति उक्तत्वात् वसुधायां स्थिताः सर्वेऽपि कुटुम्बवासाः तेषु माता, पिता, भ्राता, भगिनी, पति, पत्नी, पुत्राः, पितामहः, पितामही, मातामह, मातामही, श्यालः इत्यादि अनुबन्ध व्यवस्था प्रत्येकशः भारतदेशे अस्माभिः दृदं शक्यते । अरण्यस्थानां मानवानां हृदयेऽपि तादृश अनुबन्ध बन्धनानि कविनाम प्रतिपादितमासीत् ।

भारते विवाहव्यवस्था कुटुम्बजीवने अन्तर्भवति ''प्रजतन्तुं मा व्यवत्सेत्सीः'' इति उपनिषदुक्त वाक्यमाधारीकृन्य, सन्तानोत्पत्यर्थ विवाह व्यवस्थां कृतवन्तः अस्माकं प्राचीनाः ऋषयः अमुं सिद्धान्त एव प्रतिपाद कुटुम्बजीवनाय मार्गं सुगम कृतवन्तः ।

**काव्येषु नाटकं रम्यं नाटकेषु शकुन्तला ।**
**तत्राऽपिच चतुर्थोङ्कः तत्र श्लोकचतुष्टयम् ।।**

अनेन श्लोकेन ज्ञायते यत् काव्येषु नाटकं रम्यं इति नाठकेष्वपि कालिदास प्रणीतं शाकुन्तलं अत्यन्त रमणीयमिति, तस्मिन् नाटके चतुर्थाङ्क अत्यन्त रम्यः इति, तत्रापि श्लोकचतुष्टयम् मानव जीवनविकासाय अत्यन्तमुपकुर्वन्तीति ज्ञायते ।

**पुस्तुतकथावस्तुं परिशीलयाम :-** नाटकेऽस्मिन् दुष्यन्तः महाराजः, कण्वः महार्षिः, शकुन्तला विश्वामित्रस्यमेनकयोः संजाता सुता । किन्तु ''शकुन्तैः नाम पक्षिभिः अनीता कण्वमहार्षिणा वर्धिता अतएव सा शकुन्तलाऽभवत् । कण्वमहर्षी आश्रमे शकुन्तलां दृष्टवा अनुरक्तः राजा दुष्यन्तः तस्याः सौन्दर्येण मुग्धः, आकृष्टश्च तां गान्धर्वेण विवाहेनपरिणीतवान् ''राजमुद्रितं अङ्गुलीयकं दत्वा स्वज्ञापनस्य राज्यं प्रति प्रतिनिवृतवान् अत्रान्तरे कण्वाश्रमं दुर्वास महार्षि आगतवान् । तदा कण्वः आश्रमे नासीत । शकुन्तला दुष्यन्तानुरक्तचित्ता भूत्वा आगतं तं विस्मृतवति । तदा दुर्वासः तस्याः ''यं प्रतिचिन्तयन् मां विस्मृतवति सः त्वांविस्मरेत्'' इति तां शशाप । यात्रानन्तरं आगतः कण्वः शकुन्तलादुष्यन्तयोः स्वतपश्शक्त्या ज्ञात्वा गर्भवतीं शकुन्तलां दुष्यन्तं प्रति प्रेषयितुं स्व समीपस्थं गौतमी इति शिष्यां, शङ्गरव, कास्यप शारद्वतीति शिष्यैः सहाय्यं दत्वा तां तस्याः पतिगृहं प्रति प्रेषयन् एवं वक्ति

**यास्यत्यद्यशकुन्तलेति हृदयं संस्पृश्यमुत्कण्ठया**
**कण्ठस्तम्बितबाष्पवृत्तिकलुषः चिन्ता जडं दर्शनम् ।**

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

**वैकलम्ब्यं मम तावदीदृशमहो स्नेहादरण्यौकसः**
**पीड्रयन्ते गृहिणः कथंनु तनया विश्लेष दुःखैर्नवैः ।।**

अरण्यस्थं मामेव इत्यस्मिन् एतदृशोभवति किन्तु गृाहिण्यः नगरस्थाः कथं वा बाधां अनुभवेयुः इति स्व वाधां व्यक्तीचकार । नाम कुटुम्ब व्यवस्थायां एतादृश अनुबन्धः आधुनिके काले दूरीभवन्ति । अपिच अन्यानि अपि परिशील्यते ।

चतुर्षश्लोकेष्वपि कण्वमहार्षः शकुन्तलायाः उपदेशं कृतवान् । तथैव दुष्यन्तं प्रतिच सन्देशमपि प्रेषितवान् शकुन्तलायाः गमनसमेय प्रकृतिरापि - '' पातुं नः प्रथम'' इत्यास्मिन श्लोके पादपाः कथं बाधां अनभूताः इति वर्णयति - तृतीय श्लोके दुष्यन्तं प्रति ''अस्मान् साधुविचिन्त्य इत्यादि श्लोके '' सामान्य प्रतिपत्ति पूर्वकमियं'' इत्यन्त सा - मा - अन्य इति, सा, मान्य इति, सामान्य इति पदप्रयोगेण कालिदासमहाकवेः प्रतिभा नितरां प्रतिभाति । अन्ततो शकुन्तलायां प्रति ''शुशूष'' श्लोकेऽपि किं करणीयमिति उपदिशति ।

एवं रुपेण अभिइानशकुन्तल नाटके कुटुम्ब जीवनं केवलं नागरिकाणामेव न, किन्तु अरण्यस्थां आश्रमस्थानामपि सम्यग् विवृतम् । संस्कृतसाहित्य द्वारा ''कुटुम्ब जीवनम्'' तस्याः व्यवस्था सर्वेरपि आदरणीयमेव इति शम् ।।

**जी.रंगाचार्युलु**
**एपि.आर्.जे.सि.अध्यापकः**
**नागर्जुनसागर्,आं.प्र.**

*****

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# रघुवंश काव्ये सुपरिपालना व्यवस्था

**डा. चुक्का प्रवीण:**
**रीडर् , संस्कृत विभाग: ,**
**आन्ध्रा क्रिस्टियन् कलाशाला ,**
**गर्तपुरी , आन्ध्रप्रदेश: ।**
**चरवाणी - 9949677689**
**विद्युल्लेखा** - chukkapraveen689@gmail.com

प्राचीन भारतदेशे कीदृशी पालना व्यवस्था आसीदिति ज्ञातुं रघुवंशमहाकाव्यम् सम्यगुपयुज्यते। वेदकाले अर्थात् कृतयुगे शासनव्यवस्था एव नासीत्। तस्य तात्पर्यं " राज्यं अराजकं बभूव " इति वक्तुं न शक्यते। अति प्राचीनकाले प्रजा: सर्वे सत्त्वगुणसम्पन्ना: धर्मप्रधानाश्च आसन्। न कश्चित् कस्यचित् परस्य वित्तं योषितं वा नाभिलषति स्म। तदभावात् अन्योन्याक्रमणेच्छा नाभूत्। एवं सर्वा: प्राणिन: धर्मवर्तिन: ज्ञात्वा देवा: अपि सन्तुष्टा: आसन्। युगपरिवृत्तौ वृत्या क्रमेण प्राणिषु अन्यद्रव्योपेक्षा समजनि। आशया सममेव व्यवहारोऽपि उत्पन्न:। तदैव धर्माधर्मयो: निर्णायकस्य अवसर: अपि अभूत्। तदा देवा: सर्वे सम्भूय ब्रह्माणं प्रार्थयामासु:। ब्रह्मा स्वायंभूवं मनुम् उत्पाद्य धर्मरक्षणार्थं , धर्मशासनार्थं च अधिकरणमकरोत्। तत: स्वायंभुवेन मनुना उक्त: एव धर्म: मन्वन्तरेषु इतरै: मनुभिरपि अनुसृत:। कालानुसारेण तदानीं मनुना प्रोक्ता: केचन धर्मा: अनुष्ठाने असध्या: यद्यपि बभूवु:, तथापि मौलिका: धर्मा: मानवीयमूल्यानि इत्येतद्द्वयं अद्यापि मनुप्रोक्तमेव अनुश्रियते।

मनुस्मृतौ इतरेषु धर्मशास्त्रेषु ये धर्मा: मानवीयमूल्यरूपा: उपदिष्टा: ते सर्वे रघुवंशेऽपि दृश्यन्ते। राजा दण्डस्य धर: रक्षिता च। दण्डभयादेव इदानीमपि प्रजा:

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

सर्वाः स्वपथे वर्तन्ते। दण्डस्याभावे भीतेरभावात् सर्वे जनाः अधर्ममाचरन्ति। तच्च दण्डस्वरूपं धर्मशास्त्रोक्तं रघुवंशमहाकाव्ये सम्यक् निरूपितम्।

**'' स राजा पुरुषो दण्डस्स नेता शासिता च सः।**

**चतुर्णामाश्रमाणां धर्मस्य प्रतिभूः स्मृतः॥**

**दण्डश्शास्ति प्रजास्सर्वा दण्ड एवाभिरक्षति।**

**दण्डस्सुप्तेषु जगर्ति दण्डं धर्मं विदुर्बुधाः॥**

**समीक्ष्य स धृत स्सम्यक् सर्वा रञ्जयति प्रजाः।**

**असमीक्ष्य प्रणूतस्तु विनाशयति सर्वतः॥ ''**

-- मनुस्मृतिः - अध्यायः - 7, श्लोकः - 17,18,19.

1 . दिलीपः कथं प्रजाः पालयामास इति वर्णने प्रथमं सूर्यवंशजानां राज्ञामव प्रजारञ्जकं लक्षणमभूदिति .....

**'' यथाविधि हुताग्नीनां यथाकामार्चितार्थिनाम्।**

**यथापराध दण्डानां यथाकासप्रबोधिनाम्॥ ''**

--- रघुवंशमहाकाव्यम् - प्रथमसर्गः - 6 श्लोकः .

सूर्यवंशजाः राजानः यथापराधदण्डाः। यथा शब्दस्य योग्यता , वीप्सा पदार्थानुवृत्तिः , सादृश्यं इत्येते चत्वारः अर्थाः। अत्र योग्यता पदार्थानतिवृत्तिः इत्यर्थ द्वयं अन्वेति। अपराधयोग्यं अपराधानुरूपं च तदानीं राजानः विदधतेस्म। यथा कश्चन यत्किञ्चित् द्रव्यस्य चोरः भवति , तत् च अपि चौर्यं उदरपोषणार्थं चेत् ईषत् दण्डेन स दण्ड्यः। विलासकृते , परद्रोहचिन्तया च प्रभूतमपहरति तदङ्गत्वेन हिंसां करोति स महता दण्ड्येन दण्ड्यः। एवं दण्डितं दृष्ट्वा अन्ये तथाकर्तु कामाः चौर्यात् विरमन्ति। तथैव लोकस्य स्थितिः भवति। अत एव दिलीपोऽपि अहं दण्डधरः कोऽपि केनापि दण्डेन मया दण्ड्यः

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

को मां पृच्छति इति गर्वमकृत्वा लोकस्थिति रक्षणार्थमेव दण्डं धृतवानिति रघुवंशे वर्णितम्।

सर्वेषां आधुनिकानामपि पालकानामनुष्ठेयः धर्मः। तदुक्तं रघुवंशे --

**'' स्थित्यै दण्डयतो दण्ड्यान् परिणेतः प्रसूतये।**

**अप्यर्थकामौ तस्यास्तां धर्म एव मनीषिणः॥ ''**

--- रघुवंशमहाकाव्यम् – षष्ठसर्गः – 25 श्लोकः .

2 . राजा प्रजाभ्यः धनं आददाति एव। किन्तु तत् धनं किं करोति इति प्रष्टुं कोऽपि साहसं न करोति। इदेनीमपि आयकरादि रूपेण बहुधनं सर्वकारेण गृह्यते। तदेवं व्ययितमिति पत्रेष्वपि प्रदर्श्यते। एवं व्ययितं चेत् महती वृद्धिः द्रष्टव्या स्यात्। अद्य तत्फलं अनुकूलं न दृष्टम्। दिलीपः प्रजाक्षेमार्थमेव धनं गृहीत्वा ततो अधिकं धनं प्रजाक्षेमार्थं व्ययितं करोति स्म।

**'' प्रजानामेव भूत्यर्थं स ताभ्यो बलिमग्रहीत्।**

**सहस्रगुणमुत्स्रष्टुमादत्ते हि रसं रविः॥ ''**

--- रघुवंशमहाकाव्यम् – प्रथमसर्गः – 18 श्लोकः .

3 . प्रजासु राज्ञः कर्तव्यं किमिति रघुवंशकाव्ये स्पष्टं निरूपितम्। राज्ञा प्रजाः प्रथमं विनेयाः ततो रक्षणीयाः , भर्तव्यश्च। एवं स्त्रीरक्षणमपि राज्ञः विशेष कर्तव्यमासीत्। दिलीपः तत् कर्तव्य त्रितयं सम्यगनुष्ठितवान्।

**'' प्रजानां विनयाधानाद् रक्षणाद् भरणादपि ।**

**स पिता पितरस्तासां केवलं जन्महेतवः॥ ''**

--- रघुवंशमहाकाव्यम् – प्रथमसर्गः – 24 श्लोकः .

दिलीपे राजनि स्त्रीणां रक्षा दृढाआसीदिति षष्ठे सर्गे सम्यक् निरूपितम्। तस्मिन्

शासितारि स्वैरिण्यः अपि युवत्यः राजमार्गेषु प्रासनिद्राः। तथापि ताः स्प्रष्टुं वायोरपि शक्तिर्नासीत्। किं पुनः इतरस्य इति कविः चमत्करोति। इदानीं कालोऽपि सर्वकारेण तथाविधाः रक्षा स्त्री विषये अवश्या करणीया।

**" यस्मिन् महीं शासति वाणिनीनां निद्रां विहारार्धपथष गतानाम्।**

**वातोऽपि नास्त्रंसयदंशुकानि को लम्बयेदाहरणाय हस्तम्॥ "**

--- रघुवंशमहाकाव्यम् – षष्ठसर्गः – 75 श्लोकः .

न केवलं दिलीपः तद्वंशजाः इतरेऽपि राजानः प्रजारञ्जकाः आसन्। दिलीपपुत्रः रघुः पितेव प्रजाः रक्षति स्म। " **रञ्जनात् राजा** " इति राजन् शब्दार्थः। रघुरपि चन्द्रः इव प्रजारञ्जकः अभूत्। रघुरपि पितेव युक्तदण्डः प्रजारञ्जकश्च आसीत्।

**" स हि सर्वस्य लोकस्य युक्तदण्डतया मनः।**

**आददे नातिशीतोष्णो नभस्वानिव दक्षिणः॥ "**

--- रघुवंशमहाकाव्यम् – चतुर्थसर्गः – 08 श्लोकः .

**" यथा प्रह्लादनानाच्चन्द्रः प्रतापात्तपनो यथा।**

**तथैव सोऽभूदन्वर्थो राजा प्रकृतिरञ्जनात्॥ "**

--- रघुवंशमहाकाव्यम् – चतुर्थसर्गः – 12 श्लोकः .

अष्टमसर्गे वशिष्ठः रघोः पुत्रं अजं राज्ञां कर्तव्यं उपदिशति। राजा अभ्युदय काले गर्वरहितो भवेत्। सदा प्रजाक्षेमतत्पराः राज्यमेवकुटुम्बं मत्वा स्वीयमपि सुखदुःखादिकं प्रजारक्षणे न गणयेदिति वशिष्ठः सन्दिशति। तदेव राज्ञः कर्तव्यम् , इदानीं पालकेयैरपि अनुष्ठेयम्।

**" तदलं तदपायचिन्तया विपदुत्पत्तिमतामुपस्थिता।**

**वसुधेयमवेक्ष्यतां त्वया वसुमत्या हि नृपाः कलत्रिण॥**

**उदये मदवाच्यमुज्झता श्रुतमाविष्कृतमात्मवत्वया।**

**मनसस्तदुपस्थिते ज्वरे पुनरक्लीबतया प्रकाश्यताम्॥ ''**

-- रघुवंशमहाकाव्यम् - अष्टमसर्गः - 83,84 श्लोकाः .

राज्ञि धार्मिके प्रजानां रोगादि पीडाः न भवन्ति , सस्यादिकमपि बहुधा फलतीति दशरथपालने नवमसर्गे निरूपितम्। पालकः स्वयं व्यसन वर्जितः चेत् , सत्यवाक् भवेत् चेत् प्रजाः अपि राजानं आदर्शरूपेण मार्गदर्शकं अङ्गीकुर्वन्तीति दशरथपालनेन निरूपितम्।

**'' न मृगयाभिरतिर्न दुरोदरं न च शशिप्रतिमाभरणं मधु।**

**तमुदयाय न वा नवयौवनां प्रियतमा यतमानमपाहरत्॥**

**न कृपणा प्रभवत्यपि वासवे न वितथा परिहासकथास्वपि।**

**न च सपत्नजनेष्वपि तेन वागपुरुषा परुषाक्षरमीरिता॥ ''**

--- रघुवंशमहाकाव्यम् - नवमसर्गः - 7,8 श्लोकाः .

रामः स्वयं विग्रहवान् धर्मः इति श्रीमद्रामायणे यदुक्तं तत्सर्वं राजधर्मं रामे कालिदासेन वर्णितम्। सत्यात् अनपतः रामः स्वयमादर्शभूतः राजा भवितुं प्राणाधिकां सीतामपि त्यक्तवान्। अतएव इदानीमपि रामराज्य पदं धर्मराज्य सूचकम्। अधर्म लोशोऽपि न तत्र भम्भवति।

चतुर्दशसर्गे सीताप्रत्यागम समये रामवाक्येपु स्पष्टमिदम्।

**'' तस्यापनोदाय फलप्रवृत्तावुपस्थितायामपि निर्व्यपेक्षः।**

**त्यक्ष्यामि वैदेहसुतां पूरस्तातत्समुद्रनेमिं पितुराज्ञयेव॥ ''**

--- रघुवंशमहाकाव्यम् - चतुर्दशसर्गः - 39 श्लोकः .

सीता परित्यागः अद्यतन दृशा अधर्मः एव। तदानीमपि तत्परित्यागः वाल्मीकिना अधर्मः इत्येव स्पष्टमुक्तवान्।'' उत्खातलोकत्रयकण्टकेऽपि ... '' इति श्लोके रामे अहं

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

समन्युः इत्यन्यधा न वहति किल , तथापि प्रजा रक्षायै राज्ञा क्वचिदधर्ममपि , क्रूरमपि कर्म करणीयमेव इति रघुवंशे निरूपितम्।

यदाहुः --

**" नृशंसमनृशंसं वा प्रजारक्षणकारणात्।**

**पातकं वा सदोषं वा कर्तव्यं रक्षता सदा॥ "**

---श्रीमद्रामायणम् - बालकाण्डः - ताटकवधा .

एवं सप्तदशे सर्गेऽपि परियात्रानामकस्य राज्ञः शासनं प्रजारञ्जकमासीदिति महता विस्तरेण वर्णितम्। पालकेन सदा मन्त्रिभिः आलोच्य कर्मभिः करणीयं , रहस्य भंगः न कादापि कार्यः इतितत्र प्रतिपादितम्। अननुशासनं सार्वकालिकमेव।

**" मन्त्रः प्रतिदिनं तस्य बभूव सह मन्त्रिभिः।**

**स जातु सेव्यमानोऽपि गुप्तद्वारो न सूच्यते॥ "**

---रघुवंशमहाकाव्यम् - 17 सर्गः - 50 श्लोकः।

एवं राजा नातिकठिना भवेत् , न च क्रूरः , न वा मृदुः भवेदिति वचनं अद्यापि पालकानां आदर्शभूतमेव।

**" कातर्यं केवला नीतिः शौर्यं श्वापदचेष्टितम्।**

**अतः सिद्धं समताभ्यामुभाभ्यामन्वियेष सः॥ "**

---रघुवंशमहाकाव्यम् - 17 सर्गः - 47 श्लोकः।

सप्तदशे सर्गे विंशतयधिकाः श्लोकाः अनुशासन निरूपकाः वर्तन्ते। सारांशस्तु राज्ञा अपधप्रवृत्तेन कदापि न भाव्यमिति। एवं रघुवंशकाव्ये उपदिष्टाः सर्वे राजधर्माः सुपरिपालनव्यवस्थायाः निरूपकाः , परीक्षा सहाः सार्वकालिकाः विश्वजनीनाश्च।

- 0 (0) 0 -

ఫిబ్రవరి 2020 భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

సాహిత్యం - సమాజ హితం
జాతీయ సదస్సు




# తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల

గుంటూరు, ఆంధ్రప్రదేశ్.